AH 139.

కుక్కపిల్ల



a23.2
ప.కు-౪
-,09.

C1

REL0100462

THE HISTORY OF THE KAMMAS

(POLITICAL AND SOCIAL)

కమ్మవారి చరిత్ర

By

Kotta Bhavaiah Choudary,

Under the Control of

Author of Devarahasyalu and Histories of
Kashmir, Nepal, Reddi, Kakatiya,
Eastern and Western Chalukyas etc.,

WEST GODAVARI DISTRICT.

గ్రంథకర్త:

కొత్త భావయ్యచౌదరి,

దేవరహస్యాలు, కాకతీయ, రెడ్డి, వేంగీచాలుక్య, పశ్చిమచాళుక్య,
కాశ్మీరు, నేపాలుచరిత్రలు, కల్పవల్లి, ప్రబోధకుసుమావళి,
సగరపట్టాభిషేక, పరశురామనాటకాది గ్రంథరచయిత.

Revised Edition.



ది
2071

ప్రథమ ముద్రణము :

ప్రథమ భాగము : 1939

ద్వితీయ భాగము : 1940

తృతీయ భాగము : 1942

Revised Edition : 1962

Branch Library, Gundugolanu
Under the Control of
LOCAL LIBRARY AUTHORITY
WEST GODAVARI DISTRICT.


చరిత్రా సూక్తులు

"వినఁదగు నెవ్వరుసెప్పిన । వినినంతనె వేగపడక వివరింపఁదగున్
గనికల్ల నిజముఁదెలిసిన । మనుజుఁడెపో నీతిపరుఁడు మహిలోసుమతీ॥"

"వీలిని పూతమెఱుంగులు । వేలుంచిననేమిఫలము వెలవెలబోవన్
మేలిమి చెడదెపుడటులే । కాలమున జరిత్రలన్నఁ గౌరవమెసఁగున్॥"

"Guilt will disappear and the solid gold
will remain ever."

"All that glitters is not gold."



అంకితము

కమ్మవారి చరిత్రము మూడు భాగములు పూర్తియై ముద్రణము 1942 లో పూర్తిచేయబడినపుడు దానిని తిరుపతి శ్రీ వెంకటేశ్వరునకు సమర్పించితిని. ఈ పున ర్ముద్రణ సంక్షిప్త చరిత్రగూడ శ్రీ వెంకటేశ్వరుని పాదారవిందములకే భక్తిపూర్వక ముగా సమర్పించుచున్నాను.

ఇట్లు,

కొత్త భావయ్యచౌదరి,

గ్రంథకర్త.


కమ్మవారి చరిత్ర

పీఠిక.

1939-42 సంవత్సరముల మధ్య నాచేత రచింపఁబడి ప్రకటింపబడిన కమ్మవారి చరిత్ర మూడు భాగములను నేటివరకుగల విశేషములను జేర్చి పరిష్కరణజేసి, సంస్కరించి, యీరీతిని తమకు జమీందారులు సారస్వత సేవాపరాయణులునగు శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారి సహాయ ప్రోత్సాహములవల్లప్రచురింపఁబడుచున్నది. పరమప్రమాణములైన పూర్వశాసనములు, గ్రంథములసహాయముతోనిది ముద్రింపఁబడినది. వానినక్కడక్కడ యుదాహరించితిని. ప్రకృతకాలపు ప్రముఖుల చరిత్రలనన్నిటినీ యిది చెప్పుచుండలేదు. కాని కొంతవరకిది దిఙ్మాత్రముగ తెలిసినంతవరకు నుడువుచున్నది.

ఇందు కేవల రాజ్యపరిపాలన చరిత్రగాక సాంఘికచరిత్రము గూడ కలిపిచెప్పబడినది.

దీనివల్ల కమ్మవారు ప్రాచీనకాలమునుండియు దేశరక్షణ, పాలనావ్యవహారములందు పాల్గొనుచు, దేవబ్రాహ్మణులను, విద్యలను పోషించుచువచ్చినట్లు స్పష్టపడుచున్నది. కృషి, వాణిజ్యాదులందుగూడ పలువురు పనిచేయుచున్నట్లు తెలియుచున్నది. గ్రంథము మిక్కిలి బాహుళ్యమైనందున పూర్వముద్రణములోనుండిన విషయములు కొన్ని యిందుతగ్గింపబడినను వివిధరంగములలోను ప్రసిద్ధిచెందినవారిని గురించి విస్తరింపబడినది. ఈ ముద్రణము కేవలము



శ్రీ కొత్త భావయ్య చౌదరి

గ్రంథకర్త.

జననం : 2—6—1897.

(ବାମ୍ଭ

సంఘజుల కేగాక, చరిత్రాజిజ్ఞాసులగు నాంధ్రులందరికి ఆహ్లాదము గూర్చునని తలంచెదను. శ్రీ తిమ్మరాజుగారు నన్ను నత్తిడిజేయనిచో నిది యిపుడు వెలుగునకువచ్చెడిదిగాదు. అందులకు వారికి మిక్కిలి కృతజ్ఞత తెలుపుచున్నాను. శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి వారీ గ్రంథమును మండలిపత్రమున చక్కగాముద్రించి ప్రకటించుట ముదావహము. వారికికూడ నా ధన్యవాదములు. ఈచరిత్రాయటలో తోడ్పడిన గ్రంథములు రచించిన గ్రంథకర్త లందరికిని కృతజ్ఞుడను. ముఖ్యముగా ఆంధ్రదేశ చరిత్రారచయితలలో శ్రీ చి॥ వీరభద్రరావు, మ॥ సోమశేఖరశర్మ, బి॥ హనుమంతరావు, డా॥ యశోదాదేవి మున్నగువారికి నా ప్రత్యేకాభివందనములు.

ఇట్లు,

గ్రంథకర్త.

విషయసూచిక.

౮. కమ్మవారి పుట్టు పూర్వోత్తరాలు.

కమ్మవారాంధ్రులు 1, వారి యుత్పత్తి 5, పూర్వీకులు 10, గృహనామముల యుత్పత్తి 24, గృహనామ గోత్రనామములు 25, మూలపురుషులు 59, బిరుదావళి, ఆచారములు, జనసంఖ్య 60 ... 1-68

౭. కమ్మవారి పూర్వీకుల పాలన.

తూర్పుచాలుక్యులు 69, హైహయరాజులు 72, వెలనాటి రాజులు 74, కొండపడమట, ధరణికోటరాజులు 77, దుర్జయులు కొందరు 80, కమ్మనాటి తెలుగు చోడరాజులు 81, గుడిమెట్ల చాగిరాజులు 86, పరుచూరి కేతినాయుడు 86, కోన, యీమని కంఠవాడి రాజులు 88, అయ్యవంశము 90, ఆలూరి పోతి నాయుడు మొదలగువారు 92, పన్నెండవ శతాబ్ది 105. 69-106

౩. కాకతీయ, ముసునూరి రాజ్యములు, కమ్మవారు.

కాకతీయులపాలన 107, కోటవారు 113, సాగివంశీకులు 121, గురిజాలవంశము 123, ముసునూరివారి పాలన 125, మంచి కొండవారి రాజ్యము 128. 107-130

౪. రెడ్డి రాజపతుల కాలపు కమ్మవారు.

వాసిరెడ్డి పోతినీడు మొ॥ పాలకులు 135, మంచెల్ల నరహరినేని మున్నగువారు 136. ఎరువవారి రాజ్యము 139, మచ్చవారు 146, కొండవారు 149. సమ్మెటవారు 150, చోడెవారు 152, సాయపనేని వెంకటపతి 153, మేదరమెట్టవారు 155, దాసరివారు 160, ఆలమందలవారు 166 ఇతరులు. 131-163

౫. విజయనగర రాజ్య సామంతులు.

పెమ్మసానివారు, గండికోట 168, రావెళ్లవారు, పెదారికట్ల, పొదిల, తిరుమణికోట, సర్వేపల్లి సీమలు 193, దూపాటిసీమ, సాయపనేనివారు 201, కొండవీడుసీమ వాసిరెడ్డివారు 210, పులివర్తిసీమ, సూర్యదేవరవారు 211, అమ్మనబోలుసీమ 216. ఇతరులు 216, నన్నెనంచలిలో పాలకులు గోళ్ళవారు 219, కార్యకర్తలు 221, కొచ్చెర్లకోట, శ్రీగిరి, దూపాటిసీమలు, రావెళ్ల, సాయపనేనివారు 223. యితర ప్రముఖులు 224, సింహళ 161-
ద్వీప యుద్ధము 226 దూపాటిలో మరికొందరు 227. 228

౬. మహమ్మదీయ పాలనలో కమ్మసామంతులు.

దూపాటిసీమ 230, గండికోటరాజ్యం 233 కొండవీడుసీమ 231, కొచ్చెర్లకోట, సర్వేపల్లి సీమలు 235, రొంపిచెర్లదుర్గము 236, పొత్తపి, పులుగులనాడుల చుండూరివారి దివాన్‌గిరులు 237. చెరుకువారు 238, నందిగామ పరగణా వాసిరెడ్డివారు 239, అసఫ్‌జా వంశపాలన 241, వెలిసేటివారు 244, కొందరుప్రముఖులు 245, దేవరకోట పాలన 246, పులివర్తి సీమ 248, 229.. మేడూరు, కల్లిండి సీమలు 249, ఇతర ప్రముఖులు 249. 259

౭. బ్రిటిషు పాలనలో కమ్మసామంతులు.

వాసిరెడ్డివారు, చింతపల్లి, నందిగామపరగణాలు 253, ముక్త్యాల జమీ 266, దేవరకోట పాలన, యేర్లగడ్డవారు 268, కురివికులం పెమ్మసానివారు 270, ఇలయరసనందల్, రావిళ్లవారు 271, సెవ్వల్‌పట్టి జమీ బెల్లంవారు 272, కపిలేశ్వరపురం, కేసనకుర్రు బలుసువారు 273, ఉండ్రాజవరం జమీ, ముళ్ళపూడివారు 275, దొమ్మేరు పెండ్యాలవారు 276, తిమ్మరాజుగారు 278, శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి 280, రెడ్డిగూడెం రంగాపురం

జమీ 284, కాటూరుజమీ 284, వేలుపుచెర్ల, సూరేపల్లి, చెరుకూరు మొఖాసాలు 285, ఇతర ప్రముఖులు 286, పేరంటాండ్రు, దేవతలు 289, భాషాపోషణ 291. మరికొన్ని జమీలు 292. గ్రామయిజారాలు 292, కమ్మవారిలో క్రైస్తవులు 293, శాసన సభలు 294. గవర్నర్ రాఘవేంద్రరావుగారు 295, ప్రధానమంత్రి మునుస్వామినాయుడుగారు 296. సత్యాగ్రహోద్యమము 297, న్యాయవాదులు, డాక్టర్లు 297, కాంగ్రెసులో కమ్మవారు 298, బ్రిటిషు ప్రభుత్వ బిరుదాంకితులు 299, సైనికోద్యోగములు, ఉన్నతోద్యోగులు 300, కొందరు ప్రజాసేవకులు 303, మరికొంచరు 260-ఉద్యోగులు 305, స్వరాజ్యావతరణము 307. 309

౯. ఇప్పటి ప్రముఖ వర్గము, వారి చర్యలు.

ప్రముఖనాయకులు 310, ఉన్నతోద్యోగులు 312, వ్యాపార సంస్థలు 317, విద్యాసక్తి, అభివృద్ధి ప్రయత్నాలు 320. బహుముఖదానములు 323, కొందరు దాతలు, ప్రముఖులు 324 విశ్వవిద్యాలయ దానములు 328, మరికొన్ని దానములు ,మతాభివృద్ధి కార్యములు 329, గ్రంథరచనము 330, భాషాసమితి, వ్యావహారిక భాషారచయితలు 341, బహుమతులు 345, సినెటు మెంబర్లు, సన్మానాలు 346, విదుషీమణులు 347, గ్రంథాలయ సంఘములు 349, పత్రికాధిపతులు రచయితలు 550, రాయలసీమ, మైసూరు ప్రముఖులు 354, ఉపసంహారము 354 310-

పరిశిష్టము. 358

అనుబంధములు. ... 358-367

ఇందుపయోగించిన గ్రంథముల సాంకేతికపదముల పట్టిక.

Ind. Ant.	... Indian Antiquities.
S. I. I. Vol.	... South Indian Inscriptions volume.
A. R. No.	... Annual report of Madras.
no.	
Ep. Colle.	... Epigraphy and its inscription number.
J. A. H. R. S.	... Journal of Andhra Historical Research Society, Rajahmundry.
J. A. H. C.	... Journal of Andhra History and Culture, Guntur.
L. R.	... Local records of C. P. Brown or Meconzee records.
Ep. Ind.	... Epigraphia Indica.
E. P. Car.	... Epigraphia Carnatic.
N. I.	... Nellore Inscriptions.
T. T. Ins.	... Tirumala Tirupati Devastanam Inscriptions.
J. A. S. B.	... Journal of Asiatic Society, Bombay.
J. B. B. R. A. S.	... Journal of Bombay Royal Branch Asiatic Society, Bombay.
Q. J. M. S.	... Quarterly Journal of Mythic Society Bangalore.
Ins. No.	... Inscription number.
తె. శా.	... తెలంగాణా శాసనములు.
శా. శ.	... శాలివాహనశకము.
క్రీ. శ.	... క్రీస్తుశకము.
C. P.	... Copper Plates.
Ibid.	... డిటోయనుటకు.

మరికొన్ని గ్రంథముల పేర్లు పూర్తిగానే గ్రంథ మధ్యమున వ్రాయబడినవి.

పూర్వముద్రణపై కొన్ని పెద్దల అభిప్రాయములు.

---

(1) ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, యం. ఎ గారు.
"మన ప్రాచీన చరిత్రములోని యొక ప్రాముఖ్యభాగమునకిది చాల శోభ నొడగూర్చు ననియే నానిశ్చయము."
(1వ భాగము)

(2) శ్రీ జయంతి రామయ్య పంతులు బి. ఏ, బి. యల్., రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు, చారిత్రక పరిశోధకులు
"It undoubtedly shows much Historical Research"
(పార్టు 2)

(3) చారిత్రక పరిశోధకులు శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు
"ఈ గ్రంధము మీ పరిశోధనా పరిశ్రమను, నైపుణ్యమును ప్రస్ఫుటము చేయు చున్నది"
(1వ భాగము)

(4) శ్రీ అడిదము రామారావు పంతులుగారు, విజయనగర మహారాజా కాలేజి సీనియ తెలుగు పండితులు.
"మీ గ్రంధము ఒక్క కమ్మవారికేకాదు ఆంధ్రులెల్లరను సమాదరణీయమైనది. మీరుగావించు భాషాసేవ సర్వపండిత శ్లాఘ్యమైనది". (పార్టు 1.)

(5) జయపూర్ మహారాజా, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రోఛాన్సలర్ శ్రీ విక్రమదేవవర్మగారు.
"Its production shows that you have taken much trouble in the research work, which I appreciate."
(3 భాగములు)

(6) హిందూపత్రిక (4-4-43)
(Part 3)
"This volume brings to fruition the patriotic labours of Mr. Choudary. They will certainly serve as the foundation for further studies in Andhra feudal and tribal chronicles"

(7) ఆంధ్రపత్రిక (10-1-43)
"ఒకప్పుడు కమ్మవారు పాలెగార్లుగానూ, సేనాపతులుగానూ, సర్దారులుగానూ, సైనికులుగానూ, సంస్థానాధీశ్వరులుగానూ, కార్యకర్తలుగానూ, జాగీరుదారులుగానూ, ఉద్యోగులుగానూ, వైతువర్గంవారుగానూ, మెలగుతున్నట్లు తెలిపేచరిత్ర ఇది. విశేషముగా శ్రమించి, పరిశ్రమించి, గ్రంధకర్త రచించినారు."

(ఇట్లే మరికొన్ని యున్నను గ్రంధ విస్తరభీతి వివరించుటలేదు.)



అమరజీవి:

శ్రీ ముళ్ళపూడి నరేంద్రనాథ చౌదరి

శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి.



"ఇలను బాలించెడి నరేంద్రు లెందరున్న
ఎదల బాలించెడి నరేంద్రు డితడు నిజము".

ఈ పేరు చూడగనే...వింత వింత భావములుదయించును.

ఇది రాజుల జమీందారుల సాహిత్యసంస్థయా — అని మొదటి యూహ. కాని ఇందట్టి ఆడంబరములు, అతిశయములు వాసనకేని పొడగట్టకుండుటచే ఇదియొక పుణ్యస్మృత్యంకమని ఇంచుక యాలోచించినమీదట స్పష్టమగును.

భారత విజ్ఞాన ప్రదీపమై, ఖండాంతరముల తన తేజఃపుంజ ములు వెదజల్లి, ఆర్యకీర్తి కర్పూరపతాకమును స్థాపించి వచ్చిన శ్రీ వివేకానందుని పూర్వాశ్రమ నామధేయము నరేంద్రుడు. ఆ పవిత్ర నామమందలి అఖండ గౌరవాదరముల ఫలితముగా శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారింట నుద్భవించిన చిన్ని ముక్తాఫల మీ బాలనరేంద్రుడు.

బాల్యదశలోనే ఈ జాతిరత్నము వయస్సునకు మించిన కాంతులను విరజిమ్మినది.

రేకులు పూర్తిగ విచ్చికొనకనే అపూర్వసువాసనల విసరిన దీ చిన్ని పూవు.

పూపప్రాయమునసే వింత మాధుర్యము నందిచ్చిన దీ తీయ మామిడి పసికాయ.

తల్లిదండ్రులేకాదు — ఆప్త స్వజనమేకాదు — తోడివిద్యా ర్థులేకాదు — ఆతని సౌజన్య సౌశీల్యముల చవిచూచిన ప్రతి

ప్రాణియు ఆ బాలనరేంద్రునిపై ఎన్నియో ఆశలు పెట్టుకొని మమత పెంచుకొన్నది.

ఈ నరేంద్రుడు ఋషీవాలి గురుకులమున విద్యార్థిగా నున్న ప్పుడే కొందరాతని ముఖముపై దానవీరుడగు జీమూతవాహనుని, దయావీరుడైన బుద్ధదేవుని పసిగట్టిరి. కొందరు విజ్ఞానమూర్తియైన వివేకానందుని భావించిరి. మరికొందరు జాతిపురోభివృద్ధికి అగ్రగామి యైన దేశనాయకుని పొడగాంచిరి.

అందరు మనసున నెంచినదొకటి, దైవము నిర్ణయించినది వేరొకటి. ఆ పసి యాణిముత్యము కాలసముద్రమున లీనమైపోయి నది. ఆ చిన్ని పూవు నొక యీదురుగాలి తుంచివేసినది. ఆ రసాల శలాటు వొకనాడు హఠాత్తుగా నేలగూలినది.

ఆప్తుల యాశలన్నియు కలలైపోయినవి. తక్కిన యందరి మాట నట్లుంచి ప్రాణములన్నియు నాతనిపై బెట్టుకొన్న నా తల్లి దండ్రుల కేమిమిగిలినది? అమృతమును హాలాహలమును సెనిచి ముద్ద చేసిన ఆ బాలసుకృతి స్మృతిలోనే వారి శేషజీవితము నిండి పోయినది.

బాలనరేంద్రుడు ఋషీవాలిలో విద్యానిమిత్తమై తనవద్దకు వచ్చి చేయిచాచిన హరిజనబాలకునకు తడవుకొనకుండ ఇచ్చివేసిన పొళ్ళయుంగరపుకథ, వినోదయాత్రకై ఢిల్లీ వెళ్ళి వచ్చుచు చలికి వణకు ముదుసలికి కాశ్మీరుశాలువను, ఒడలినిండ బట్టలేని ఇరువురు పేదవాండ్రకు తన అక్కలకై కొన్న పట్టుచీరలను నిశ్చింతగ దానముచేయుటయు, ఆటలో నుదురుపగిలిన మిత్రునకు తిలునైన చొక్కా చించి కట్టుకట్టుటయు ఆ స్మృతిలోని విస్ఫులింగములు.

శ్రీ తిమ్మరాజుగారు అతిప్రేమాస్పదుడైన తన చిన్ని నరేం దుని స్మృతిచిహ్నముగ నెట్టి ధర్మసంస్థనైన అవలీలగ నిర్మింపగల

శ్రీమంతులు. కాని ఇతర సంస్థలన్నింటికన్నను అఖండ విజ్ఞాన ప్రచారదీక్షితుడైన పూర్వనరేంద్రుని నామధారియగు బాలనరేంద్రునికు తగిన స్మృతిచిహ్నము ఒహ్వగ్రంథ ప్రచార ప్రయోజకమైన ఈ సాహిత్యసంస్థయే యని ఆయన భావించి 29–1–1947 తేదీని శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి అను నొక సాహిత్య సంస్థను స్థాపించిరి. దానికి నాటి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు అధ్యక్షత వహించుట ఒక విశిష్టసంఘటనము.

ఈసంస్థకు శ్రీ తిమ్మరాజుగారు 6000 రూపాయలు రొక్కమును 50,000రూప్యముల విలువజేయు రాయల ముద్రణాలయమును మూలబలముగా నిలిపిరి.

నాటినుండి ఉత్తమగ్రంథ ప్రచురణ శ్రద్ధగలిగి - చాణక్యుడు, ఆదర్శగృహిణి మున్నగు చక్కని గ్రంథములెన్నియో వెలువరించినారు. ఇంకను అపూర్వములును, ప్రయత్నసాధ్యములును అగు గ్రంథముల నెన్నింటినో ప్రచురింపనైయున్నారు.

శ్రీ తిమ్మరాజుగారికి చరిత్రరచనమనిన మిక్కిలి మక్కువ. ఎంతదూరమునుండియైనను ఉద్గ్రంథములను, చరిత్రజ్ఞులను తమవద్దకు రప్పించుకొనసమర్థులైనను అయన స్వయముగా ఆయాస్థలములకు వెళ్ళి విద్వాంసులను కలసి వారితో చర్చించి గ్రంథములు పరిశీలించి సత్యవిషయముల నిర్ణయించుకొనుట ఆయనకు పరిపాటి.

ఈ సాహిత్యమండలి ముఖ్యాశయము సద్గ్రంథప్రచురణమే యైనను దీని యూజమాన్యమున తరచుగ సమర్థులగు పండితుల యుపన్యాసములును సారస్వత గోష్ఠులునుగూడ నిర్వహింపబడుట చేర్కొనదగిన యంశము.


పుస్తకప్రచురణసంస్థ యనగనే ధనాపేక్షలేకుండ కేవల విజ్ఞానప్రచారమునకే వ్యవహరించుటయన్నది మిక్కిలి యరుదైన విషయము. కాని ఈ సాహిత్యమండలి ఏకైకలక్ష్యము లాభ మపేక్షింపని విజ్ఞానగ్రంథ ప్రచారమే యని నిశ్చయముగ తెలుప వచ్చును. ఆదృష్టితోనే ఇది ఇంతవరకును వ్యవహరించుచున్నది.

ఆంధ్రభాషలో అమూల్యగ్రంథముల వెలువరించి ధనిక నిర్ధన భేదములేకుండ సర్వపాఠకులను పుస్తకపఠనమునకు ప్రోత్స హించుటయే ఈసంస్థ పరమాదర్శము. ఈ లక్ష్యసాధనముకకు ఎంత ధనవ్యయమైనను ఎంత శ్రమపడవలసివచ్చినను ఈమండలి వ్యవస్థా పకులు వెనుకాడరు.

ఇట్టి భాషాసేవాదృష్టిని, ఉన్నతాశయములను గుర్తించి ఆంధ్రప్రజానీకము చేయూత నొసంగినకొలదియు ఒక పవిత్రశీలుని స్మృతిచిహ్నమైన ఈ సాహిత్యసంస్థ ఇతోధిక సాహిత్యసేవచేయుచు తన ప్రయత్నమును సఫలము చేసికొనును.

రామచంద్రపురం,
30—5—1962.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.



శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు

గ్రంథ ముద్రాపకులు,

తణుకు.

పీఠిక.

శ్రీ కొత్త భావయ్య చౌదరిగారు ఆధుని కాంధ్రచారిత్రక పరిశోధకులలో పేరుపొందిన వారలలో నొకరు. వీరిదివరలకు ప్రకటించిన కమ్మవారి చరిత్రము - మూడు భాగముల గ్రంధమునకీ కృతి సంక్షిప్త చరిత్రము.

చరిత్ర పరిశోధనము సులభమైన పనికాదు. పురాణేతి హాసములు, ప్రాచీన శాసనములు సంస్కృతాంధ్ర కావ్యములు, ఆంధ్ర ఆంగ్లచరిత్రకారులు వ్రాతలు, స్థానిక చరిత్రములు మొదలగు నవి యెన్ని యో పరిశోధించి, కావలసిన విషయసామగ్రిని క్రోడీకరించి వివిధ సిద్ధాంతముల సమన్వయించి, సత్యమైన వృత్తాంతము సమ కూర్చుట చాలకష్టము. అందును స్వీయకుల రాజకీయ సాంఘిక చరిత్రము వ్రాయగడంగుట కష్టతరము. శ్రీ భావయ్య చౌదరిగారు నిరాడంబరముగ నిరంతర దీక్షతో, నిష్పక్షపాతముగ నీకార్యమును నిర్వహించిరనుటలో నతిశయోక్తి లేదు. వీరికృషి కమ్మకుల చరిత్రకు ఘంటాపధము.

కమ్మనాడాంధ్ర దేశములో నత్యంత ప్రాచీనమైన నాడీ విభాగములలో నొకటి. ప్రాచీనప్రాకృతాంధ్ర శాసనములలో పేర్కొన బడినది. ఇది కమ్మకరట్టమని, కమ్మాంకరాష్ట్రమని, కర్మరాష్ట్ర మని, కమ్మనాడని వివిధ నామములతో వెలయుచుండెను. నేటి గుంటూరు మండలములోని నరసారావుపేట, సత్తెనపల్లి, బాపట్ల, ఒంగోలు తాలూకా; అద్దంకి ప్రాంతములోని గ్రామములు కమ్మ నాటులోని వని శాసనములలో నుదాహరింప బడినది. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము ననుసరించి శ్రీశైలమునకు దూర్పు భాగమున పలనాటికవి, వెలనాటుకవి దక్షిణమున, గుండ్లకమ్మనది కుత్తరమున,

తూర్పు సముద్రము నంటియున్న భూభాగమునకు కమ్మనాడు వర్తించును.

కన్నడ భాషలో పొన్నకవి శాంతిపురాణములో కమ్మ నాటినిట్లభి వర్ణించెను.

ఉ॥ ఆధరణీవధూతిలక మాధరణీ లలనోముఖాబ్జమం
తాధరణీరమైక నవ యౌవన మాధరణీ ప్రియాకటా
క్షాదర విభ్రమ భ్రమణ మంగళ వగ్గదె కమ్మనాడు వి
ద్యాధర లోకమేనదఱి పోల్వగ బర్కమె పోలదిర్కుమే॥

ఆపురాణములోనే తాను వేంగిదేశములోని కమ్మనాటి యందలి పుంగనూరు వాసినని చెప్పుకొనెను. పుంగనూరు చిత్తూరు మండలములోని పుంగనూరు గ్రామమేయై యుండునని యూహించు చున్నాను. ఈకవి పదియవ శతాబ్దము వాడు. ఆశతాబ్దమున కమ్మవారు దక్షిణమున చిత్తూరు మండలము వఱకు వ్యాపించి యుండవచ్చును. శాసన ప్రమాణాలు కనబడలేదు.

ఇట్టికమ్మనాటిలోని కాపవరేణ్యులు సామంత మండలేశ్వరులై ప్రథమమున క్షత్రియులై ప్రభువులకు కయ్యములందు సాయపడి, వారితో వియ్యమంది, రానురాను క్షత్రియోపేతులై చతుర్థాన్వయు లనిపించుకొనిరి. కాపుపదమునకు కర్షకుడనియే యర్థము. కమ్మవారి చరిత్రము ప్రథమ భాగము పుట 156 లో నుదహరింపబడిన ఆంధ్ర భారతములోని పద్యమునకు సంస్కృత భారతములోని మూలము గమనించిన యెడల కాపుపదము కర్షకునకు ఆంధ్రీకరణమని తెలియనగును –

సువృష్టేచ యథాదైవే సమ్యక్షేత్రేచ కర్షితే।
బీజం మహాగుణాం భూయాత్తథా సిద్ధిర్హిమానుషే॥

తీయోగైనం వినిశ్చిత్య స్వయంచైవ పరివర్తతే।
ప్రజ్ఞా పురుషకారేతు వర్తతే దాక్ష్యమాశ్రితాః!

సౌప్తిక పర్వము, ద్వితీయాధ్యాయం
శ్లో. 7-8.

ఈ కమ్మసామంత మండలేశ్వరులు కాకతీయుల కాలములో విఖ్యాతులై వారితో సంబంధ బాంధవ్యముల నెరపి, తర్వాత, రెడ్డి ప్రభువుల పరిపాలనములో విగతులై మరల విజయనగర సామ్రాజ్యమునందలి తుళువ అరవీటి మహారాజుల కాలమున వీర్య, వైభవోపేతులై విరాజిల్లిరి. తర్వాత బ్రిటిషు పరిపాలనము నందును, ప్రఖ్యాతిని గడించి, స్వరాజ్య సంపాదన మందు గాంధీ మహాత్మునకు సహాయపడి, స్వార్థత్యాగులై సహాయ నిరాకరణోద్యమము నందు ఆంధ్రములోని నాల్లు వర్ణముల వారికిని దీసిపోక వాసికెక్కిరి. శ్రీ భావయ్య చౌదరి గారు ఆధునిక కమ్మకుల వరేణ్యుల సంగ్రహ జీవితముల సహితము గూర్చి, తమకులము వారికేగాక, నితర కులము వారికిని వారి నాదర్శపాత్రయులనుగా జేసిరి.

ఈ సంక్షిప్త చరిత్రము శ్రీ నరేంద్రనాథ సాహిత్య మండలి వారి గ్రంథమాలలో నొక గ్రంథముగ ప్రకటించుటకు శ్రీ భావయ్య చౌదరిగారి చారిత్రిక పరిశోధనా నైపుణ్యమును, శ్రీ తిమ్మరాజు చౌదరిగారి వదాన్యమును గారణములు.

కాకినాడ
26—4—62

కుందూరి ఈశ్వరదత్తు.

1

తొలిపలుకు.

భారతదేశంలో అనాదినుండి, వివర్శలకు గురియగుచూ వచ్చిన సంస్థలలో వర్ణవ్యవస్థ ఒకటి. హైందవసంస్కృతికి, సమాజ స్వరూపమునకు, వర్ణములు విశిష్టమైన స్థిరత్వాన్ని చేకూర్చినవి. కాని కులములు భారతదేశము గుత్తకొన్న సొత్తుమాత్రము కాదు. అతి ప్రాచీనకాలమున, నాగరికతాకేంద్రములైన ఈజిప్టు, బాబిలోనియా, చైనాలలోకూడ పూజారులు (Priests), పాలకులు (Rulers), వర్తకులు (Artisans or Marchants), బానిసలు (Slaves) అని వృత్తులాధారముగ సామాజిక విభజన జరిగినట్లు చరిత్రలో చదువుచున్నాము. "గుణకర్మ విభాగసః" అను గీతావాక్యమున బట్టి మన దేశమునసైతము, గుణము (స్వభావము), కర్మ (వృత్తి) అనుసరించియే నాల్గువర్ణము లేర్పడినట్లు తెలియుచున్నది. ఇతర ప్రాంతములందు, సమాజ పరిణామక్రమంలో నీ వృత్తివిభజన ఎప్పుడో అంతర్ధానమైనది. కాని ఇండియాలోని పూజారుల (Brahmins) వర్ణవ్యవస్థకు దివ్యత్వాన్ని ఆపాదించి కాపాడుకుంటూ వచ్చారు. అంతేగాక, భారతసమాజానికి బాహ్యప్రపంచ ప్రభావాలు సోకకుండ హిమాలయపర్వతములు చల్లని రక్షణకల్పించినవి తత్ఫలితముగా ఇండియాలో వర్ణవ్యవస్థకు శాశ్వతత్వము సిద్ధించెను దీనివలన ప్రజలలో కృత్రిమవిభేదాలేర్పడి, జాతీయజీవనమున జరుగుచున్న అపకారాన్ని గుర్తించి మహావీరుడు, గౌతమబుద్ధుడ బసవేశ్వరుడు మొదలైన దార్శనికులు, సంస్కర్తలు కులాలమీ దండయాత్రలు చేసిరి. ఐననూ, వర్ణవిభేదములు, వానివల కలిగే వైమనస్యములూ, ఈనాటికీ మనదేశమున ప్రధాన సాంఘి

సమస్యగా నిలచియుండుట, భారతజాతీయ సంస్కృతిలోని వైశిష్ట్యమో, దౌర్బల్యమో, దౌర్భాగ్యమో పరిశీలించవలసిన అవసరము నేడెక్కువగా కన్పించుచున్నది. అంతేగాదు; ప్రజాస్వామ్య సూత్రములపై సమతాసమాజమును (Egalitarian Society) సాధింప సంకల్పించిన నేటి భారతీయులు, జన్మహక్కుల తత్వముపై రూపొందిన వర్ణవ్యవస్థను పునఃపరిశీలించి, వర్ణవిభేదములలోని జాతీయ విద్రోహకరశక్తులను గుర్తించి వానికి శాశ్వతసమాధి నిర్మించుట కూడ నేటి జటిలసమస్యలలో నొకటి.

క్రీస్తుశకారంభమున దక్షిణాపథము నేకచ్ఛత్రముగా నేలిన గౌతమీపుత్రశాతకర్ణికి (క్రీ. శ. 78–102) "వినివర్తిత చాతుర్వర్ణ సంకరస్య" అను బిరుదమున్నట్లుగాని మాతృదేవి గౌతమీబాలశ్రీ నాసికలో వేయించిన శాసనమువలన తెలియుచున్నది. గౌతమీపుత్రునకు ధాన్యకటకము (గుంటూరు జి.) ప్రధాన రాజధాని. కాబట్టి క్రీస్తుశకారంభమునాటికే ఆంధ్రదేశమున వర్ణములు పాదుకొనినట్లును, ఏవో అవాంతరములవలన వర్ణసాంకర్య మేర్పడుటచే గౌతమీపుత్రుడు నివారించినట్లును స్పష్టమగుచున్నది. గౌతమీపుత్రుడు "ఆగమానాం నిలయస్య" అనికూడా సంబోధింపబడినాడు. అందుచేత వైదికధర్మమునకు, వర్ణవ్యవస్థకు అవినాభావసంబంధము కూడ నాటికే కల్పింపబడినట్లు గ్రహించవచ్చును. ఈ పరిణామముల ఫలితముగ వైదికకర్మలకు అర్హతగల అగ్రివర్ణములవారు ఆర్యులనియు, అనర్హులు ఆర్యేతరులనియు అభిప్రాయము నెలకొనెను. కాని వర్ణవ్యవస్థ ఆర్యనిర్మాణమను విషయము అనుమానాస్పదము.

ఆర్యులు ఇండియాలో ప్రవేశించినప్పుడు పశుపాలకులుగా నున్న సంచారజీవనులు; గుడారములే వారి గృహములు. ఇట్టి ప్రజలలో వర్ణవ్యవస్థవంటి సుస్థిర సాంఘిక సాంప్రదాయనులుగాని

సంస్థలుగాని యేర్పడగల అవకాశములు చాలతక్కువ. ఆర్యులు ఇండియాపై దండెత్తి, స్థానికులైన ప్రజలతో పోరాడి, వారినోడించి దేశము నాక్రమించిరి. ఈ ఆదిమభారతీయులే మహోజ్జ్వల హరప్పా సంసృతీ నిర్మాతలైన సింధుప్రజలు. సురక్షితమైన కోటలను నిర్మించుకొని ప్రశాంతజీవితము గడుపుచున్న సింధుపజలలోగూడ ఈజిప్టు, బాబిలోనియాలలోవలె వృత్తివిభజన జరిగినట్లు నిదర్శనము లున్నవి. కాబట్టి విజేతలై భారతదేశము నాక్రమించిన ఆర్యులు స్థానికముగనున్న వృత్తివిభజనతో జాతీయాధిక్యతను, (శ్వేత, కృష్ణ) వర్ణప్రాశస్త్యమునుచేర్చి కులములను కూపొందించిరి.

ఆర్యుల అధికారము, వైదికమతములతోబాటు నూతనవర్ణ వ్యవస్థసైతము దక్షిణాపథమునకు విస్తరించినది. కాని, దక్షిణదేశమునందలి బ్రాహ్మణులు, క్షత్రియులు, కేవలము ఆర్యావర్తము నుండి వలసవచ్చిన వైదిక సంస్కృతీ నిర్మాతలనుకొనుట చారిత్రక సత్యము కాజాలదు. ఆర్యసంస్కృతి నవలంబించిన దాక్షిణాత్యజాతులలోని పూజారులే బ్రాహ్మణులైరి; ఆ జాతుల నాయకులే క్షత్రియులైరి. కాలక్రమమున వైదికసంస్కృతి నారాధించు వీరందరును తాము ఆర్యులమని భావించుటలో విచిత్రములేదు. అందుచేతనే దాక్షిణాత్యబ్రాహ్మణులు వైదికఋషిగోత్రములను ధరించిరి; దక్షిణ దేశ రాజవంశములు, కురు కోసలరాజ్యములనేలిన ఐతిహాసిక చంద్ర సూర్యవంశ క్షత్రియులతో తమకు సంబంధమును సూచించు కథలు, గాథలు కల్పించుకొనిరి. క్రీస్తుశకారంభకాలమున, విదేశీయులైన పహ్లవులు సైతము భారద్వాజగోత్రజులైన పల్లవులుగా మారిపోయి దక్షిణాపథము నేలిరిగదా !

ఆంధ్రదేశములో పెక్కు రాజకీయ సాంఘిక పరిణామములు జరిగినవి. వీటిని సమన్వయపరచి నిర్వివాదమైన చరిత్రను రచించు

టకు ఉపలభ్యములగు ఆధారములు చాలతక్కువ. అవికూడ అసంబద్ధములై, పరస్పరవిరుద్ధములై చరిత్రకారులను తలపట్టులు పట్టించునవిగా నున్నవి. వీనికితోడుగా స్థానిక దురభిమానములు చేరుచున్నవి. ఇక, చరిత్రకుపట్టగల దుర్గతి వేరె చెప్పవలయునా? ఈసందర్భమున మనదేశమున వర్ణములకు సంబంధించిన కొన్ని విరుద్ధ ఆధారములను పరిశీలింతము :

(1) సాతవాహన చక్రవర్తులు బ్రాహ్మణులుగా పరిగణింపబడు చున్నారు. అందులకు, గౌతమీపుత్రుని 'ఏక బ్రాహ్మణస్య' అను బిరుదమువినా యోగ్యముగ మరొక ఆధారము గన్పిం పదు. గౌతమీపుత్రుడు వర్ణసాంకర్యమును మాన్పినట్లు చెప్పబడినది. కాని ఆతని కుమారుడు వాసిష్ఠీపుత్ర శివశ్రీ శాతకర్ణి శకరాకుమారియైన రుద్రదమనికను వివాహమాడి నట్లు తెలియుచున్నది. శ్రీపర్వత ఇక్ష్వాకువంశస్థాపకుడైన శ్రీ శాంతమూల మహారాజు అశ్వమేధాది యజ్ఞములొన ర్చిన వైదికమతోద్ధారి. ఆతని కుమారుడైన వీరపురీష దత్తుడు ఉజ్జయిని (శక) రాకుమార్తె రుద్రధరభట్టారికను భార్యగా స్వీకరించినాడు. ఇట్టి వివాహమునలన వర్ణసాంకర్య మెట్లు నివారింపబడును? ఇక, శకరాజవంశముకూడ తనవై దేశిక స్వభావమును గోల్పోయి, స్థానిక సూర్య, చంద్ర వంశము లలో నొకదానియందు లీనమైపోయి యుండును. కాబట్టి ఏవి ప్రాచీన క్షత్రియరాజవంశములో, కానివేవో పరిశోధింప బూనుట కేవలము ఎండమావుల వేటవంటిది.

(2) పై అంశము చాళుక్యుల విషయమున మరింత స్పష్టము కాగ లదు. చాళుక్యులు బ్రహ్మచుళుకమునుండి ఉద్భవించిన వీరా వతంసుని సంతతివారని యొకగాథలో నున్నది. కాని వేంగి

చాళుక్యులు తాము చంద్ర వంశజులమని వర్ణించుకొన్నారు. నన్నయభట్టారకుని ఆంధ్రమహాభారతావతారికయే అందుకు నిదర్శనము. మరియొక గాథలో అయోధ్యాధిపుడైన జయ సింహుడు దక్షిణాపథమునకు వలసవచ్చి చాళుక్యుల మూల పురుషుడైనట్లు చెప్పబడినది. ఐనచో, చంద్రవంశస్థులైన చాళుక్యులు సూర్యవంశస్థుల రాజ్యమైన అయోధ్యనుండి వలస వచ్చుటయేమి? అను సందేహము రాకమానదు. ఇదియిట్లుండ, సౌరాష్ట్రము నేలిన చాళుక్యులు తాము అగ్ని కుల క్షత్రియులమని చెప్పుకున్నారు. వీరినే సోలంకీలు అని అంటారు. అగ్నికుల ప్రశస్తి చందుకవి రచించిన "పృథ్వీ రాజ రాసో" అను హిందీ కావ్యములో కన్పించును. పరశు రాముడు సర్వక్షత్రాంతకుడై, యజ్ఞమొనర్చి, హోమాగ్ని నుండి ఉద్భవించిన మహాపురుషునకు భూమిని దత్తమొనర్చి తపోవనమున కేగెనట. ఆతని సంతతివారైన ప్రతీహార, పరమార, చౌహాన, చాళుక్య రాజవంశములవారు తాము అగ్నికుల క్షత్రియులమని చెప్పుకొనిరి. ఐనచో చాళుక్యులు బ్రహ్మజులా? చంద్రవంశజులా? అగ్నికులజులా? నిజానికి చాళుక్యులు దక్షిణాపథమునకు స్థానికులై, అతి ప్రాచీనులైన 'చలికి' వంశమునకు చెందినవారు; 'చలికి' వంశస్థులు హిరణ్య రాష్ట్రాధిపతులైనట్లు నాగార్జునకొండ శాసనములు చాటు చున్నవి. చలికియే చాళుక్యగా మారి కాలక్రమమున వైగాధలన్నియు కల్పింపబడినవి.

(3) ఇదేవిధముగ కాకతీయులేవర్ణజులు? అను సమస్య. విద్యా నాథుని ప్రతాపరుద్రయశోభూషణ కావ్యములోని "అత్యా ర్కేందుకుల ప్రశస్తి మభిజదద్యమ్ కాకతీయాన్వయమ్" అను

శ్లోకపాదాన్ని ఆధారముగా చేసికొని కొందరు పండితులు "అత్యర్కేందుకులము" అనేది ఒకటి ఉన్నట్లు నిర్ణయించు చున్నారు. చందుకవి సృష్టించిన అగ్నికులము వంటిదే ఈ "అత్యర్కేందుకులము". సూర్య చంద్ర వంశములలో దేనికిగాని చెందని రాజులకొరకై వారి పోషణలో కావ్య ముల నల్లిన వందిమాగధ కవుల శ్రమఫలితముగా ఇటువంటి గాధ లుత్పన్నమై పురాణములలోగూడ ప్రవేశించినవి. ఇట్టి ప్రక్షిప్తముల వలననే చారిత్రక ఆధారములుగా పురాణ ముల విలువ నశించిపోయినది. పైన పేర్కొన్న అత్య ర్కేందు కులానికి చెందిన "కమ్ము" డను రాజు సంతానము లోని చాళుక్య, కాకతి, రాయ అను వారలా యా పేర్లుగల రాజవంశములకు మూలపురుషులైనారు. అని ఒక పురాణ గాధ. ఈగాధాప్రస్తప ఇందలి అసందర్భమును గ్రహించలేదనుట స్పష్టము! చాళుక్య, కాకతి అనునవి వంశనామములే; కాని 'రాయ' అనునది వంశనామముకాదు. రెడ్డి, రాజు, నాయక, పదములవలె గౌరవనామము; రాజశబ్దమునకు పర్యాయ పదము. విజయనగర సామ్రాజ్యాధీశులు రాయశబ్దాన్ని ధరిం చారు. వీరు సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి వంశముల వారు. వీరెవరును తాము 'రాయ' వంశస్థులమని చెప్పుకొన లేదు. ఇది యిలా ఉండగా, పైగాధలనుబట్టి వీరందరును అత్యర్కేందు కులజులగుచున్నారు. కాని శ్రీకృష్ణదేవ రాయలు చంద్రవంశస్థుడని అల్లసాని పెద్దన పేర్కొన్నాడు. ఐనచో పౌరాణిక గాధ సత్యమా? రాయలి సమకాలికు డైన ఆంధ్రకవితా పితామహుని సృష్టి సత్యమా? మరొక విశేషము: అసలు శ్రీకృష్ణరాయలు ఆంధ్రీకుకాడుగదా?

కన్నడిగుడు ! కాబట్టి పై గాథలన్నియు క్రీ॥ త॥ 15, 16శతాబ్ది ములలోనో, తరువాతనో కల్పింప బడెనని తేలుచున్నది. ఇట్టి గాథలనుగురించి సుప్రసిద్ధ చరిత్రకారుల అభిప్రాయమును పరిశీలింపుడు. "The Rajputs no doubt ranked as Kshatriyas, but they had no glorious traditions behind them, and their recent origin obliged them to look upto Brahmins for the social prestige and status which was in the power of the Brahmins alone to give" (Dr. R. C. Majumdar). వ్యూన్యము లనుభవించుచు విశ్వాసపాత్రులైన పూజారి కవులు కల్పించిన గాథలవలన చారిత్రక సత్యములను కను గొనుట ఎంతటి కష్టసాధ్యమో తెలియుచున్నదిగదా !

మరియొక విషయము. వృత్తులనుబట్టియే వర్ణము లేర్పడినట్లు అందరు నంగీకరింతురు. చిరకాలమువరకును వృత్తులనుబట్టి వర్ణముల మార్పుకూడ జరుగుచుండెననుటకు నిదర్శనములున్నవి. "భారద్వాజ గోత్రానామ్ పల్లవానామ్" అని చాటుకొన్న పల్లవులు కాలక్రమమున క్షత్రియులుగా పరిగణింపబడినారు. అందులకు వారు చిరకాల మనుసరించిన క్షాత్రధర్మమే కారణము. కర్ణాటరాజ్యము నేలిన కదంబవంశస్థాపకుడైన మయూరశర్మ బ్రాహ్మణవీరుడు. అతని సంతతివారు రాజ్యపాలకులై వర్మలైనారు ! ఇదేవిధమున చతుర్థా న్వయులైయుండియు క్షాత్రధర్మము ననుసరించి ప్రజారంజకులైన వారిని క్షత్రియులుగా పరిగణించుటలో వైపరీత్యము కన్పింపదు; అది ధర్మవిరుద్ధముకాదు. విద్యానాథుడు కాకతీయులను "సూర్య చంద్ర వంశముల పరిష్కస్తినిమించిన పరిష్కస్థిక వంశమువారు" అని పరిస్తుతించుటలోని ఆంతర్యముకూడ అదియే ! మరియు సమాజము విస్తరించినకొలది, నాలుగువర్ణములవారును తమతమ ఆదివృత్తు లనే అంటిపెట్టుకొని యుండుటకు పరిస్థితు లనుకూలింపలేదు. ఉపవృత్తు

లేర్పడి వర్ణములు శాఖోపశాఖలైనవి. పెక్కు బ్రాహ్మణకుటుంబ ములవారు రాజాస్థానములందు మంత్రి, సేనాపతి, దుర్గాధ్యక్షాది పదవులలో నియుక్తులైరి. ఆంధ్రదేశములో నియోగులని వ్యవహరింపబడుచున్న బ్రాహ్మణు లట్టివారే! తామనుసరించుచున్న ధర్మమును సూచించుటకు గాబోలు కొందరు నియోగులు కొమ్మరాజు, మాచిరాజు, అన్నంరాజు మొదలైన వంశనామములను ధరించిరి. అంతమాత్రమున వీరిని రాజులనిగాని, బ్రాహ్మణేతరులనిగాని నిర్ణయించుట పొరబాటు *. క్రీ. శ. 14, 15 శతాబ్దములనాటికి ఆంధ్రదేశమున వృత్తులు నశించిపోయినవి. బ్రాహ్మణులు సైతము నీచవృత్తులకు బాల్పడి అపహాస్యములకు గురియైనట్లు, భట్టుమూర్తి దని ప్రచారములోనున్న ఈక్రింది చాటువుద్వారా తెలియుచున్నది:

గుత్తిన్ బుల్లెలుగట్టి, చంద్రగిరిలో
గూడెత్తి, పెన్గొండలో
హత్తిన్ సత్రిమునందు వేడి, బలు
కర్దాధీశ తాంబూలఘన్
దిత్తుల్ మోసి, పదస్థులైన ఘనులన్..."

వర్ణములన్నిటికి ఇంచుమించు ఇట్టిగతియే ప్రాప్తించియుండును.

---

* ఇటీవల ప్రచురింపబడిన ఒక తెలుగునవలలో ఒక నియోగితో జరిగిన సంభాషణ సారాంశము :

నియోగిని అడిగిన ప్రశ్న : మీరు బ్రాహ్మణులా?

నియోగి ఇచ్చిన సమాధానము : కాదు, నేను నియోగిని.

ఇట్టి రచనకు కారణము సమాజ పరిణామచరిత్రను గురించిన పూర్తి అజ్ఞానము. లేదా, కరడుగట్టిన శాఖాద్వేషమువలన సంభవించిన వక్రదృష్టి. వర్ణవిద్వేషములను రెచ్చగొట్టు నిట్టి విపరీతరచనలు సామాజికశాంతికిగాని, ప్రజాస్వామ్య సిద్ధాంత ఆచరణకుగాని, జాతీయభావ సమైక్యతకుగాని గర్భశత్రువులు. సంస్కారముగల ప్రతియొక్కరు నిట్టి రచనలను బహిష్కరింపవలసియున్నది. కాగా పైనవల పారితోషికమును పొందుటేగాక విద్యార్థులకు పాఠ్యగ్రంథముగాకూడ నిర్ణయింపబడినది. ఇది చాల శోచనీయము.

కాకతీయ (క్రీ. శ. 11వ శతాబ్ది), కుతుబ్ షాహీల (15వ శ.) యుగములందునా, ఆంధ్ర దేశమునకు మహోన్నతమైన రాజకీయ సమైక్యత లభింపలేదు. సాతవాహన పతనకాలమునుండియు (క్రీ. శ. 200 ప్రాంతము) ఆంధ్ర దేశమును పెక్కు రాజవంశములవారు పరిపాలించిరి. వీరు అంతఃకలహములలో మునిగియుండిరని వేరుగ చెప్పనక్కరలేదు. దీనికిత్తోడు, కళింగమునుండి గాంగ, గజపతి వంశజులు మహారాష్ట్రమునుండి రాష్ట్రికూట, యాదవచక్రవర్తులు, కర్ణాటక మునుండి చాళుక్యులు, ద్రావిడ దేశమునుండి పల్లవ, చోళ, పాండ్య ప్రభువులు తరచు ఆంధ్ర దేశముపై దండయాత్రలు సాగించిరి. తెలంగాణము, రాయలసీమ ప్రాంతములు చాలకాలము ఆంధ్రేతర రాజవంశముల పరిపాలనలో మగ్గుచుండెడివి. అంతఃకలహముల వలన, దండయాత్రలవలన రాజులకు పెద్దపెద్ద సైన్యములు అనసరమైనవి. తత్ఫలితముగ మధ్యయుగ ఐరోపా రాజ్యములలో నేర్పడిన భూస్వామ్యవిధానము (Feudalism) అనగా భూస్వాములే సేనానాయకులై, రాజులకు తోడ్పడుచుండెడి సాంఘిక రాజకీయపద్ధతి ఆంధ్ర దేశములో నేర్పడెనని చెప్పవచ్చును. నాటి సైన్యములు క్షత్రియ వర్ణమునకే పరిమితమైయుండగల అవకాశము క్షీణించినది. అధిక సంఖ్యాకులుగా చతుర్థకులజులు సైన్యములో చేర్చుకొనబడిరి. వీరు శాంతి సమయములలో వ్యవసాయముచేయుచు, అవసరమైనప్పుడు యుద్ధభూమికి వడచుచుండెడివారు. అనగా, మధ్యయుగమున ఆంధ్ర దేశములో ఆయుధధారణ ఉపవృత్తిగానున్న పొలమువాళ్ళవర్ణ మేర్పడినది. ఆంధ్రబ్రాహ్మణులలో రాష్ట్రీయుల ననుసరించి "నాడీభేదము" లేర్పడివట్లులే, నీకాపు క్షత్రియ - వర్ణములోగూడ ప్రాంతీయ విభేదము లేర్పడినవి. తెలంగాణములోనివారు తెలగలు, కమ్మనాటి వారు కమ్మవారు, వెలనాటివారి వెలమలు — ఐనారు. తెలగాలలో

కొందరు బలిజలైనారు. అనగా బలిచక్రవర్తి సంతానమని ఒక ఊహ. కాని వాణిజ్యవృత్తి ననుసరించిన తెలగలే (వణిజ) బలిజలైనారనుట సమంజసముగా కన్పించుచున్నది. ఈ మూడువర్ణము లతో రెడ్లను చేరినారు. రెడ్లది ఒక ప్రత్యేకచరిత్ర. 'రెడ్డి' అనునది ఉద్యోగనామమనియు, దానికి 'రాష్ట్రికూట' పదము మూలమనియు చరిత్రికారులు నిర్ణయించుచున్నారు. రాష్ట్రికూటరాజులు మాన్య ఖేటము రాజధానిగా దక్షిణాపథమున గొప్ప సామ్రాజ్యమును స్థాపించి పాలించిరి (క్రీ. శ. 8, 9 శ.). పశ్చిమ, దక్షిణ ఆంధ్రదేశ భాగములను రాష్ట్రికూటులు జయించి తమ సామ్రాజ్యములో కలుపుకొనిరి. ఆయా ప్రాంతములలో రాష్ట్రికూటులు తమవారినే భూస్వాములుగను, పన్నులు వసూలుచేయు నుద్యోగులుగను నియమించియుందురు. వీరే కర్మమున రెడ్లు అని ప్రసిద్ధిచెందిరి. నేటికిని తెలంగాణము, రాయలసీమ ప్రాంతములలోనే అనగా ఒకప్పుడు రాష్ట్రికూటులచే నాక్రమింపబడిన ప్రాంతములలోనే రెడ్లు అధిక సంఖ్యాకులుగ నున్నారు. క్రమముగ నియోగి అను పదమువలెనే 'రెడ్డి' కూడా వర్ణనామముగ స్థిరపడిపోయినది. చిరకాలమువరకును ఈ నాల్గువర్ణములును ఒకేవర్ణము కాపు - క్షత్రియ వర్ణము శాఖలుగా భావింపబడిరి.

క్రీ. శ. 11, 12, శతాబ్దముల నుండియు నీ నాల్గువర్ణములు ఆంధ్రదేశమున కన్పించుచున్నవి. ఆంధ్రరాజకీయములు అల్లకల్లోల ముగనున్న యుగముకూడ నదియే. చాళుక్య, కోట, చాగి, తెలుగు చోడ, హైహయాది మాండలిక వంశములవారు నిరంతరపు యుద్ధములలో మునిగితేలుచుండిరి. అట్టి పరిస్థితులలో, తమ అధికారమును పటిష్ఠమొనర్చుకొనుటకై, మాండలిక ప్రభువులు స్థానికులై బలవంతులైయున్న తమ సేనాపతుల కుటుంబములతో వైవాహి

కొ గ్రంథాలయం, గుండుగొలను
II
2041
913.81

కాది సంబంధము లొనర్చుకొని, వారి విశ్వాస సహకారములను బడయుటకు ప్రయత్నించిరి. ఇట్టి పరిణామములు కారణముగా, యుద్ధము వృత్తిగానున్న వర్ణములన్నియు సమ్మిళితములైనవి; ప్రాచీన క్షత్రియవంశములు అంతర్ధానమైనవి. కాపు-క్షత్రియ వర్ణమున, ముఖ్యముగ కమ్మవారిలో సూర్యచంద్ర వంశములవారుభయులు కన్పించుటకు కారణముకూడ నదియే!

ఆంధ్రుల దురదృష్టమో అన్నట్లు, క్రీ॥ శ॥ 11వ శతాబ్ది నుండియే నీవర్ణములమధ్య రాజకీయాధిక్యమునకై స్పర్ధ ప్రారంభమైనది. పల్నాటి యుద్ధమే ఇందలి ప్రథమాంకము. తరువాత రెడ్డి, వెలమల స్పర్ధ ఫలితముగనే క్రీ॥ శ॥ 15వ శ॥ నాటికి తెలంగాణామును బహమనీసుల్తాను లాక్రమించిరి. వీరితో సమకాలికులేయైనను కమ్మవారు విజయనగర యుగమునసే పూర్తిగ విజృంభించిరి. పెమ్మసాని, రావెళ్ల, సూర్యదేవర, సాయపనేని కుటుంబములవారు విజయనగర రాజ్యచరిత్రలో శ్లాఘ్యమైన పాత్రను నిర్వహించిరి. ఈ యుగమున కమ్మవారి విజృంభణకొక ప్రత్యేక కారణముకూడ లేకపోలేదు. విజయనగరాధీశుల కొకవైపున వెలమలు, మరియొకవైపున రెడ్లు విరోధులైరి. అందుచే వారు కమ్మ, తెలగ వర్ణములను నాదరించి సేనాధిపతులుగా, అమరనాయకులుగా, దుర్గాధీశులుగా నియమించిరి. తరువాత కుతుబ్‌షాహీల కాలములో ఆంధ్రదేశములో చాలభాగమునకు కమ్మవారు పాలకులై (క్రీ॥ శ॥ 1580) 'చౌదరి' బిరుదము ధరింపసాగినారు. 'చౌదరి' అనగా పన్నువసూలు చేయు నధికారి. రెడ్లు, బ్రాహ్మణులు మొదలైనవారు కూడ చౌదరి పదవులలో నియుక్తులైనారుగాని ఈ గౌరవనామము కమ్మవారికే రూఢియైనది. కుంభినీయుగములో కూడ కమ్మవారు ముఖ్యముగా సర్కారు జిల్లాలలో జమీందారీలను బడసి పరిపాలన సాగించిరి.

కాని, వీరు విజృంభించునాటికి దేశము అన్యాక్రాంతమగుట కారణముగ, రెడ్లవలె, కమ్మవారు, ఆంధ్రదేశ చరిత్రలో "కమ్మయుగమును" సృష్టింపలేకపోయిరి.

ఇట్టి కమ్మవారి చరిత్రను శ్రీ కొత్త భావయ్య చౌదరిగారు రచింపబూనుట చాలముదావహము. శ్రీ చౌదరిగారు చిరకాలము నుండియు చరిత్ర, సారస్వత రంగములలో చేయుచున్న కృషి ఆంధ్రలోకమెరింగినదే ! సంస్కృతాంధ్ర భాషాసాహిత్యములను, నేటివరకు లభించిన శాసనములను పరిశీలించి కమ్మవారి చరిత్రను; ఇంతకు పూర్వమే శ్రీ చౌదరిగారు పరిచరించియున్నారు. దానికి సంగ్రహరూపమే పరిస్తుత గ్రంధము. ఐనప్పటికీ, పుట్టుపూర్వోత్తరములనుండి ఈనాటివరకు కమ్మవారి చరిత్రను అందింపగలుగుటయే ఈగ్రంధములోని విశేషము.

ఆంధ్రదేశమున చరిత్ర రచనకు ఆదరణము చాల తక్కువగానున్నది. ఇట్టి నిరుత్సాహకర వాతావరణములో, శ్రీ చౌదరిగారు పెక్కుమంది విస్మృతాంధ్ర నాయకుల నుద్ధరించి చరిత్ర కెక్కించిరి. ఇందు వీరొనర్చిన కృషి, చరిత్రకు చేసినసేవ ప్రశంసనీయమైనది. కాని వీరి సిద్ధాంతములను, నిర్ణయములను చారిత్రకులందరు అంగీకరింపకపోవచ్చును. మన చరిత్రలో ఇంచుమించు వివాదగ్రస్తముగాని విషయమే లేదుగద !

ఇది ఆంధ్రులలో ఒక కులమువారి చరిత్రయేగావచ్చును. ఐననూ, గడచిన వేయి సంవత్సరాలుగా ఆంధ్రదేశ రాజకీయ సాంస్కృతిక పరిణామ వికాసములతో సన్నిహిత సంబంధముగల కమ్మవారి చరిత్రయగుటచే, నీగ్రంధము చరిత్ర ప్రియులందరి ఆదరణను పొందగలదని నా నమ్మకము.

"కమ్మవారి చరిత్ర" ప్రస్తుతరూపములో వెలువడుటకు కారకులైన శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు చౌదరిగారు అభినందనీయులు. శ్రీ తిమ్మరాజు చౌదరిగారు "జగమెరిగిన బ్రాహ్మణులు". చరిత్రలో, అందునూ ఆంధ్రుల చరిత్రలో వారికిగల శ్రద్ధ, అభిమానము సాటిలేనివి. తమ "శ్రీ రేంద్రినాథ సాహిత్యమండలి" పక్షమున శ్రీ తిమ్మరాజుగారిప్పటికే పెక్కు చారిత్రక గ్రంథములను వెలువరించి ఆంధ్రుల కృతజ్ఞతల నందుకొనియున్నారు. వీరిపోషణలో, అచిరకాలమునలే, సమగ్రమైన ఆంధ్రుల చరిత్ర తయారుకాగలదని నా ఆశ, విశ్వాసము. సెలవు.

త్రిపురసుందరి,
బ్యాడీపేట, గుంటూరు.
10—3—1962.

భట్టిప్రోలు హనుమంతరావు.

౧ కమ్మవారి పుట్టుపూర్వోత్తరాలు.

కమ్మవారాంధ్రులు - ఆంధ్రుల ప్రారంభదశ.

కమ్మవారొక్కడనున్నను, శతాబ్దములనుండి మాతృభాష యాంధ్రముగా గల్గియున్నారు. ఆంధ్రులకు తెలుగువారను మరియొక నామమున్నది. వీరికాదిలో నచ్చ తెలుగుభాష వాడుకలోనుండి క్రమముగా నాంధ్రము వాడుకొన్నట్లు చెప్పవచ్చును. ఆంధ్రుల ప్రశంస చాల పురాతనమైనది. క్రీస్తుపూర్వము చాల దశాబ్దములనుండి యాంధ్రులున్నారు. వీరు చక్షునదీతీరమున (మధ్యఆసియా) నుండి క్రమముగా మనదేశమునకు వలసవచ్చిరట. ఐతరేయ బ్రాహ్మణమునందు, మనుసంహిత, భారతము, మత్స్యపురాణము, మహాభాగవతము, కథాసరిత్సాగరము, బుద్ధఘోషుని అర్ధకథలందును, ఆంధ్రుల ప్రశంసయున్నది. విశ్వామిత్రసంతతి కొందరు వీరిలోగలిసిరని బ్రాహ్మణములును, మ్లేచ్ఛ (ఆర్యేతర) జాతులలోనివారని మనుసంహిత, మత్స్యపురాణాదులు చెప్పుచున్నను, మహాభాగవతములో బలి యను రాజునకు జనించినవారిలో నాంధ్రుడొకడనియు, నాతని సంతతియే యాంధ్రులని నుడువును. క్రమముగా వీ రార్యులలో జేరిపోయిరి. ఆర్యులు దక్షిణాపథమునకు వచ్చుసరికి నేటి యాంధ్ర ప్రాంతమున నాగులు, యక్షులు, దానవులు, తెలుగులు మొదలగు వారుండిరి. పహ్లవులుగూడ నాంధ్రులతో వచ్చి స్థిరపడిరి. వీరంద రాంధ్రులుగా మారిపోయి, తెలుగు లేక యాంధ్రము మాతృభాషగా గలవారైరి. ఆంధ్రులు వసించు దేశమాంధ్రపథమైనది. నాగులు, యక్షుల రాజ్యములు క్రమముగా నాంధ్రులలోని శాతవాహను లను వారికి స్వాధీనమయ్యెను. వీరంద రార్యమతమునజేరి, యందలి చతుర్వర్ణములతో గలసిపోయిరి. ఆర్యులలోని కొందరు అన్నివర్ణముల

వారును నేటి యాంధ్రభూమికి వలసవచ్చి యిందలిశాఖలలో కలిసిపో యిరి. ఇట్లు కలిసినవారిలో ఆర్యబ్రాహ్మణులు, ఇక్ష్వాకురాజులు, చంద్రవంశజులు, హైహయరాజులు, దుర్జయవంశీకులు, కుబేరసంతతి యక్షులు (వీరే తర్వాత వైశ్యులనబడిరి). యాదవరాజులు మొద లగువారుండిరి. దక్షిణదేశములోని (నేటి ఆంధ్ర) చాలుక్య, చోళ మున్నగు క్షత్రియవంశములుగూడ నందంతర్భూతమైనవి. కైవర్తుల వంటివారుసైతము బ్రాహ్మణులుగా పరశురామునిచే జేయబడిరి. రాజులకు, వైశ్యులకు పూర్వము వేదదీక్షనిచ్చి క్రమముగా బ్రాహ్మ ణులుగా మార్చుటయుండెను[1]. ఇట్లు ఆంధ్రులుగూడ యార్య జాతిలో కలిసిపోయిరి (కణ్వశతపథబ్రాహ్మణము).

ఋగ్వేదారంభకాలమునుండి ఆర్యజాతి మొదట గుంపులు గుంపులుగా నివసించుచున్నప్పుడు గోత్ర సూత్ర ప్రవర లేర్పడెను. గుంపులోని పెద్ద గోత్రఋషి. సూత్రఋషి యాతనిపైవాడు. పరివర ఋషులు గుంపులోని పరిముఖులు. గోత్రఋషి సంతతి యేగుంపుగా నేర్పడినను, క్రిమముగా నందులో (శిష్యవర్గము) నితరులుగూడ కలియుచుండిరి. సూర్యవంశ క్షత్రియులకు వేదకాలపు 12 ఋషి గోత్రికులు, చంద్రవంశీయులకు 25 ఋషిగోత్రములు నుండెను. ఇట్లే తక్కినవారికుండెను. సూత్రఋషులలో ఆపస్తంభుడు, అశ్వలాయనుడు, బౌధ్ధాయనుడు మున్నగువారున్నందున వారికాలమునందే యవి యేర్పడినట్లు కనబడును. వీరు క్రీస్తుపూర్వము కొన్ని శతాబ్దముల నాటివారని పండితుల యభిప్రాయము. రాజులకు, వైశ్యులకు పురో హితగోత్రపరివరలనే జెప్పవలసినదని ఆపస్తంభప్రవర కాండలోను సంకరులగువారికిగూడ నట్లే చెప్పవలెనని అగ్నిపురాణములోను బ్రాహ్మణుడొకవేళ రాజైనను అతనికిగూడ పురోహిత ప్రవరలే

---

[1] విశ్వామిత్ర, వేదవ్యాస, శుకాదు లిట్టివారే.

చెప్పవలెనని ఆపస్తంభసూత్రములందును, గోత్రములు తెలియని వారందరును కాశ్యపగోత్రము ధరింపవలెనని శూద్రకమలాకరాది స్మృతులలోను చెప్పబడినది. ఆర్యులు మొదట మూడువర్ణము లేర్పరచుకొనిరి. కాని వారిలోగలిసిన యనేకులకొరకు చతుర్థవర్ణమేర్పరచిరి.

ఈ నాల్గువర్ణములలో నంతర్వివాహములు మెండై, యనేక శాఖలేర్పడెను. ఒక్కొక్కవర్ణముసందు అనేకశాఖలు కల్గెను. వృత్తి ప్రధానముగ ననేకనామములు వీరి కేర్పడెను. క్షత్రియు లనేక శాఖీయులైనను వారిలోవారు సంబంధములు చేయుచుండిరి. అన్యులై తక్కినజాతులవారును చేయుచుండిరి. దేశభేదముచేత నీ శాఖలు పలువిధములైనను భాషచేతను, స్థానముచేతను ఆంధ్రపథములోని వారంద రాంధ్రులుగనే పేరొందుట గమనార్హము.

ఇక్ష్వాకురాజు లాంధ్రదేశమున స్థిరపడినకాలమునకే వారిలోను వారి బందుగులలోను యిక్ష్వాకు, పూకియ, కులక, ధనిక, హిరణ్యక, సగర మున్నగు నంతశ్శాఖ లేర్పడి వారిలోవారు సంబంధులగుచుండిరి. చంద్రవంశీయులైన చలికి శాఖతో వీరు బంధుత్వములను గల్గియుండిరి. శూద్రకులను వీరజాతిని యార్యులు జయించి శూద్రులుగా మార్చిరని యొక యభిప్రాయమున్నది. అలెగ్జాండరు కాలమువరకు వీరున్నారు. ఇట్లేర్పడిన యాంధ్రులు క్రీస్తుపూర్వము దాదాపు 5వ శతాబ్దినుండి బౌద్ధ, జైన మతములలో విస్తారముగా కలిసిపోయిరి. వీరిలో కులభేదములులేవు. ఆంధ్రదేశమున నెన్నో బౌద్ధ స్తూప, చైత్య, విహారములేర్పడి, జాతి సమత్వము, అహింస, ప్రేమ, సచ్ఛీలము మొదలగు విషయములందు బోధింపబడుచుండెను. ఈ మతములు 10వ శతాబ్దమువరకు

ప్రాబల్యము వహించెనుగాని తర్వాత తగ్గిపోయి, హిందూమతము ననే లీనమయ్యెను. బౌద్ధ, జైన మతములలో నుండినవారి గోత్ర సూత్ర పరివర లదృశ్యమయ్యెను. 12వ శతాబ్దినుండి మరల హిందూ, శైవ, వైష్ణవ మతములు విజృంభించి, యందు మతాంతరులను గ కల్సుకొనజొచ్చిరి. గ్రామనామములే ఆకాలమునుండి చాల శాఖల వారికి గోత్రములుగా నేర్పడెను. ద్విజులుమాత్రము ఋషిగోత్రములు ధరించిరి. వైశ్యులు చాలమందికి "కులశ్రాంత" గోత్రములున్నవి. ఇవి వారిలోగల నానాకుల శాఖీయులను తెల్పుచున్నవి. మన దేశములో ముఖ్యముగా అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలు మున్నగు ప్రాంతములందు వెలువడిన బౌద్ధస్తూపములు క్రీ॥ పూ॥ 3వ శతాబ్దినుండి వర్ధిల్లుచు, ననేక శిల్పములకు, విద్యాభివృద్ధికి, విజ్ఞానమునకు, మతోద్ధరణకు నిలయములైయుండి ప్రపంచఖ్యాతి నార్జించుకొన్నవి. ఇట్టి మతానుయాయులై కమ్మవారి పూర్వీకులుండిరనుట.కనేక నిదర్శనములు గలవు. ఆంధ్రపథమును క్రీ॥ పూ॥ 3వ శతాబ్దమునుండి క్రీస్తు తర్వాత 3వ శతాబ్దివరకు శాతవాహ నాంధ్రులు 30 మంది వరుసగా పాలించుచు (శ్రీముఖుని మొదలు మూడవ పుల[illegible] వరకు), మిక్కిలి ప్రసిద్ధులై యజ్ఞయాగాది క్రతువుల గావించుచువచ్చిరి. వారికాలములో దాదాపు 500 సం॥లు హిందూ, బౌద్ధమతములను సమానముగా నాదరించిరి. ఆంధ్రదేశములోని ప్రజలు హెచ్చుగా బౌద్ధులుగానుండిరి. ఆకాలములో కమ్మవారి పూర్వీకులట్లే యుండిరనవచ్చును. చాల విదేశములనుండిగూడ బౌద్ధ విశ్వవిద్యాలయములగు అమరావతి, నాగార్జునకొండలవద్ద నేర్చు కొనుట కనేకవిద్యార్థులు వచ్చుచుండెడివారనిన, నాటి బౌద్ధమత ప్రాబల్యమును మన మూహింపవచ్చును.ఇప్పటి త్రవ్వకాలలో దొరుకు చుండిన శిలాఫలకములు, శాసనాలు, కట్టడములు, నానావిధ చిత్ర

శిల్పములు యీవిషయమును రుజువుపరచుచున్నవి. నాటి యాంధ్ర దేశపు నాగరికతను ఇవి స్పష్టముచేయుచున్నవి.

ఆంధ్రదేశములో (ముఖ్యముగా కళింగలో) కొన్ని చోట్ల అన్నివర్ణములవారిలోను ఋషిగోత్రముల వాడుక శాసనములందు కనబడుచున్నది. అందుచే గోత్రములనుబట్టి కులవిచారణ చేయుట భావ్యముగా గనబడదు.

కమ్మశబ్దము - కమ్మవారి యుత్పత్తి.

కమ్మశబ్దము ఆంధ్రపథములోని "కమ్మకరాటమ"ను పేరు మొదటగా 3వ శతాబ్దిని మనదేశమున పాలించిన ఇక్ష్వాకువంశ వీరపురుషదత్తుని జగ్గయ్యపేట (బేతవోలు) ప్రాకృతశాసనమున కనబడుచున్నది♦1. సంస్కృతమున నిది కర్మరాష్ట్రమని వాడుచువచ్చిరి. పల్లవరాజులలోని కుమారవిష్ణు చందలూరుతామ్రశాసనమందును♦2, విజయస్కందవర్మ ఒంగోలుతామ్రశాసనమునందును♦ 3, విష్ణుగోపుని చూరశాసనమునందును♦ 4, కర్మరాష్ట్రపరిశంసగలదు. విష్ణు కుండరాజులలో మాధవవర్మ III పొలంబూరు శాసనములో♦ 5, కమ్మరాష్ట్రము పేరున్నది. ఇదిగాక 7వ శతాబ్దములోని రెండవ పులకేశి కొప్పరపు తామ్రశాసనములోను♦6, 8వ శతాబ్దిలో నుండిన రెండవ జయసింహుని పెణుకపర్రు శాసనమునందును♦7, కర్మరాష్ట్రిప్రశంస యున్నది. ఇట్లు కమ్మరాష్ట్రిము, కర్మరాష్ట్రిముగా పేరొందిన దేశము కృష్ణానదికి దక్షిణభాగమై యుండెను.

♦1. Burgess - Bud. Stupas of Amar and Jag P. 110. ♦2. Ep. Ind. VIII P. P. 233-36. ♦3. Ep. Ind. XV P. P. 249-252. ♦4. Ep. Ind. XXIV P. P. 137-43. ♦5. C. P. No. 7 of M. E. R. 1914. ♦6. Ep. Ind. XVIII P. 250. ♦7. Bharati Srimukha and Ibid.

కొద్దిగా నుత్తరమున గలదు. ఇది రెండు నాడులుగా విభజింపబడెను. కమ్మనాడు, వెలనాడు అను పేర్లతో నీ విభాగముల మహమ్మదీయ పాలన 14వ శతాబ్దము వచ్చువరకు అమలునందుండెను. ఈ పేర్లు అనేక శాసనములందు వ్రాయబడినవి. [S. I. I. వాల్యూములు IV and VI చూడుము]. క్రీస్తుపూర్వము నాల్గుశతాబ్దములనుండి బౌద్ధ మతగురువులలో మహానవకమ్మలు, నవకమ్మలను తెగలున్నట్లు అమరావతి శాసనములవల్ల తెలియుచున్నది. ఈ తెగలే యొకవేళ కమ్మలుగా ప్రసిద్ధిచెందిరేమో శోధించుట కాధారములు లేవు. కమ్మ శబ్దము దేశసంబంధమునుబట్టియే క్రమముగా కులములకు వ్యాపించి యుండును. ఇది 10యవ శతాబ్దినుండి యమలునకువచ్చిన దృష్టాంతములు లభించుచున్నవి. పదియవశతాబ్దినాటి రెండవ అమ్మరాజ విజయాదిత్యుని కురవాడ శాసనములోను•1, క్రీ. శ. 1011 సం॥నాటి పశ్చిమచాళుక్య అయిదవ విక్రమాదిత్యుని ఆలూరి శాసనములోను•2, కమ్మకులజులైన విప్రులగురించి చెప్పబడినది. ఇందు కమ్మకులజులని చెప్పబడినను, వారు కమ్మరాష్ట్ర బ్రాహ్మణులను భావమునే అట్లు వ్రాయబడిరని కొందరు చరిత్రజ్ఞులు తలంచుచున్నారు. క్రీ. శ. 673 లోని సర్వలోకాశ్రయవిష్ణువర్ధనుని చందలూరు శాసనములో•3, బోయబ్రాహ్మణుల ప్రశంస గలదు. కమ్మకులోద్భవులనబడిన భూసురులనుగురించి అమరావతి శాసనములో జెప్పబడియున్నది•4. అట్లే పల్లవబ్రాహ్మణులను గురించి ఆరుంబాక శాసనమునను•5, కుప్పనయ్య శాసనములోను ఉన్నది•6. అందుచే పైన నుడివిన కమ్మకులజులైన విప్రులు కమ్మవారినుండి ఏర్పడిరని తలంచు

•1. Sarada vol. II and E. P. Ind. XVIII •2. E. P. Ind. XVIII P. 27. •3. E. P. Ind. VIII P. 236. •4. S. I. I. Vol. IV - P. 235. •5. ఆంధ్ర సం. పంచిక 12. •6. Ep. Ind. IX P. 131.

టకుగూడ అవకాశమున్నది. క్షత్రియ వైశ్యులు క్రమముగా బ్రాహ్మణులు కావచ్చునని ధర్మశాస్త్రములందున్నది♦1. క్రీ. శ. 1068 సం॥నాటి ద్రాక్షారామశాసన మొకదానిలో కమ్మకోమటి పాపయ్య యనునతడును♦2, క్రీ. శ. 1150 సం॥నాటి ద్రాక్షారామ శాసనమొకదానిలో కమ్మకోమటి కొమ్మిసెట్టి యనువాడును♦3, క్రీ. శ. 1201 సం॥నాటి సరసీపురి (ఏలూరు) శాసనమొకదానిలో కమ్మ కోమటి అయితమసెట్టి యనువాడును♦4, కనబడుచున్నారు. వీరు కమ్మవారిలో జేరిపోయిన కోమట్లుగాని, లేక కమ్మరాష్ట్రీకు కోమట్లు గాని అయి యుండరు. కోమట్లు 200 మంది కమ్మవారిలో విష్ణు వర్ధనరాజు III తో విరోధమువచ్చినపుడు జేరిపోయినట్లు కన్యకాపురా ణమున నున్నది. బ్రాహ్మణులలో బొజ్జాబరి కమ్మలు, ఆరువేల కమ్మలు, కరణ కమ్మలు అను శాఖలవారున్నారు. లింగాయతు లలో కమ్మకులజులైనవారు, బ్రాహ్మణులుగను, రాజశబ్దమునకు రస శబ్దము వాడుకొనువారును కొన్ని శాసనములందు గాననగుచున్నారు. 19వ శతాబ్దిని వ్రాయబడిన ధర్మనందన విలాసమను గ్రంథములో కమ్మవారు చతుర్వర్ణములందున్నారని చెప్పబడినది. ఇది కాళ్ళ కూరి గౌరీకాంత విరచితము. బ్రాహ్మణ, వైశ్యవర్ణములను వదలి యితరుల కీ కమ్మశబ్దము వచ్చినదెప్పుడని పరిశీలించినచో, పద్మనా యక చరిత్ర ప్రమాణమునుబట్టి కమ్మనాడు లేక రాష్ట్రీకు కాపులకు ఓరుగల్లు పాలకుడగు పృథ్వీశ్వర ప్రతాపరుద్రుని కాలమునుండి అనగా 12వ శతాబ్దినుండి వచ్చినట్లు కనబడుచున్నది. అందులో కాపులెల్ల వెలమ, కమ్మలైరని వ్రాయబడినది. ఈ కాలమువరకు జైన, బౌద్ధమతములలో నుండిన కమ్మరాష్ట్రీయులవారు కొందరు (కాపు)

♦1. కాణ్వశతపథబ్రాహ్మణము 34–2–1–27 and ఆపస్తంభ సూత్రములు.

♦2. 3. 4. S. I. I. Vol. IV.

వృత్తిలోనివారు) ఆతని యాజ్ఞానుసారము కమ్మ, వెలమ నామములు ధరించిరనవచ్చును.

కమ్మనాటి నాయకులు, కమ్మనాయకులని మొదట కొందరు పిలువబడి, కమ్మదొరలనిగూడ చెప్పబడిరి. క్రమముగా కమ్మవారుగా ప్రసిద్ధపడిన వారు కమ్మరాష్ట్రములోని పాలకవర్గము, కాఫువర్గమువా రనవచ్చును. ఏలన, వెలుగోటివారి వంశావళిలో కమ్మనాయకుల విషయము ప్రస్తావింపబడినది. వారు యుద్ధానులందు చాళుక్యాది రాజులకు సాయపడుచు 14వ శతాబ్దిలో నున్నట్లు వ్రాయబడినది. ఒక వెలమవీరుని బిరుదావళిలో "కమ్మదొరలమోదిన కాలదండ' మనునది కలదు—

అందుచే కమ్మరాష్ట్రీకు సేనానాయకులు కొందరు కమ్మవారిలో నున్నట్లు తెలియుచున్నది. కాఫులు కమ్మవారైరని పైన నుడివితిమి— దీనినిబట్టి కమ్మరాష్ట్రీకు నాయకులు, రాజులు, కాఫులు కమ్మవారుగా క్రమముగా 12వ శతాబ్దమునుండి పేరొందినట్లు స్పష్టము—

ఇక నీ కమ్మశబ్దము యిప్పటి కమ్మవారి కెట్లువచ్చినదను విషయమై యనేక గాథలు గ్రంథములలో ప్రచారమందున్నవి. వానిని గూడ యిచట వ్రాయుచున్నాను.

(1) డొర్వాసదేవీ పురాణములో కమ్మ మహారాజు సంతతి కమ్మవారైరని, అతడు చంద్రవంశీకుడని వ్రాయబడినది. ప్రతాప రుద్రుడు కమ్మవారి పూర్వీకుడని యిందున్నది.

(2) ప్రతాపరుద్రరాజు కమ్మ శత్రురాజులు హరింపగా దానిని దెచ్చినవారు కమ్మవారైరని, తేజాలనివారు వెలమవారైరని యీగాథ 1891 సం॥ జనగణిత రిపోర్టులో నున్నది.

(3) వీర నరసింహరాయల కాలములో స్త్రీలకు ఘోషా అక్కరలేదన్నవారు కమ్మలో చేర్వాలు చేయగా కమ్మవారైరని,

ఘోషా కావలెనన్నవారు వెలమవారైరని– ఇది చిత్తూరుజిల్లా మ్యానూల్స్‌లో గలదు.

(4) కృష్ణదేవరాయల కమ్మను పరరాష్ట్ర రాజులకిచ్చి వచ్చు వారిని కమ్మవారని చెప్పిరనుట– ఇది ప్రౌఢ ప్రబంధమున నున్నది. ఇంతకు చాలకాలమునకు పూర్వమే కమ్మవారుండిరి గాన ఇది అసంగతము– శివ విషయమంతే.

(5) కమ్మవారు చంద్రవంశములోని యయాతి సంతతిలో నందుడనువాని వంశీకులని, కులగురువు బలభద్ర భాస్కరయ్య యని ద్రావిడ కమ్మపురాణమున నున్నది.

(6) దిలీపరాజు సూర్యవంశీకుడని, అతని సంతతివారు చంద్ర వంశీకులతో సంబంధములు చేసినారని, వీరికి మూలపురుషుడు ధర్మ పాలుడని, గురువు ధర్మశీలుడని, ఈతడు పినాకినీ నది దాటివెళ్ళెనని వీరు పరశురామ, రేణుకాదేవి, జమదగ్నులను పూజింతురని, రేణుక చెవికమ్మనిచ్చి, నది దాటించెనని, అందుచే కమ్మవారనబడిరని ఈ గాథ బ్రాహ్మణపురాణాంతర్గతమైన యొక సంస్కృతగ్రంథములోని దని బలిజపురాణమున చెప్పబడినది.

(7) కామాదికరుషి తపోభంగము గాకుండ లక్ష్మీదేవి యిచ్చిన చెవికమ్మనుండి 500 మంది పుట్టి కమ్మవారనబడిరని– ఇది చిత్తూరు జిల్లా మ్యానూల్స్‌లో వ్రాయబడినది. పైగాథ (Legends) లన్నియు నూహలతో చెప్పబడినవైనను, కమ్మవారు క్షత్రియులనుండి ఏర్పడి నారనుటకు కొన్నిగుర్తులు యిందున్నవనవచ్చును.

కమ్మశబ్దము నేటి కమ్మవారి పూర్వీకులకు విరివిగా వ్యాపకము నకు వచ్చినది, 12, 14 శతాబ్దములనుండియే. ఆవివరములుముందు వ్రాయబడును. శాసనప్రమాణములరీత్యా కమ్మవారు కొందరు

కాకతీయ ప్రతాపరుద్రాదుల వలె దుర్జయాన్వయులని దృఢపడు చున్నందున దౌర్వాసదేవీపురాణకథ నిజమగుచున్నది.

కమ్మవారి పూర్వీకులు.

కమ్మరాష్ట్రములోని ముఖ్యముగా కమ్మనాడులోని రాజులు, సేనానాయకులు, రాజ, నాయకశబ్దములు ధరించి 12 మొదలు 14 శతాబ్ది వరకు అనేక శాసనములు వ్రాయించియున్నారు. కమ్మవారి గృహనామములు దాదాపు 1200 గలవు. ఇవియన్నియు 12వ శతాబ్దమునుండి యున్నవి. కమ్మవారి గృహనామములు, గోత్రములపట్టిక యొకటి వెలమవారితోబాటు క్రీ॥ శ॥ 1098 లో బడబొనలభట్టు అను నతడు తయారుచేసినట్లు, వారి పూర్వీకు లేగ్రామనివాసులో ఆగోత్రము వాడబడినట్లును, పద్మనాయకచరిత్రలో నున్నది. తర్వాత కాలపు శాసనములలో అవియే వాడబడినవి. ఈ యింటిపేర్లు, గోత్రములు గల శాసనములు పెక్కింటిని పరిశోధించినమీదట కమ్మవారు ఓరుగంటి పాలకులగు ప్రతాపరుద్రాదులవలెనే తామును దుర్జయవంశీకులమని చెప్పుకొన్నట్లు దృష్టాంతములు లభించినవి. కమ్మవారు ప్రతాపరుద్రవంశీకులని దౌర్వాసదేవీపురాణము చెప్పుట గమనించవలెను. ఇక కమ్మనాటిలో నప్పటికుండిన తెలుగు చోళ రాజులుకూడ క్రమముగా కమ్మవారిలో కలసిపోయిరి. దీనికి కమ్మవారిలో గల చోడ గృహనామస్థులే నిదర్శనము. ఈ చోడరాజులు తాము కరికాలవంశజులమని చెప్పుకొనిరి. కొన్ని దృష్టాంతములను దిగువ నిచ్చుచున్నాను.

(1) ఆలూరి పోతినాయుడు– శ్రీకాకుళములో ఒక శాసనము వ్రాసెను. దీనిలో తాను చతుర్థవంశీకుడనని, దుర్జయవంశస్థుడనని వ్రాసెను. ఇతనికి కాకతీయరాజులకున్న చలమర్తిగండబిరుద మున్నది. ఇతడు కులోత్తుంగ చోడచక్రవర్తికి సామంతుడు. ఈతని శాసనములో తేకీలేనందున ఎన్నవకులోత్తుంగుడో తెలియదు. కాని యితడు కమ్మరాష్ట్రములోని నాయుడని, కమ్మవారిలోనివాడని గుర్తింపబడినది—♦1.

(2) విప్పర్ల అమరినాయకుడు– క్రీ॥ శ॥ 1236 బెజవాడ శాసనం♦2. దీనిలో తాను దుర్జయకులవిభూషణుడని వ్రాయించెను. ఇతడు వెలంకోట మత్తాన్వయుడనని వ్రాసుకొనెను. ఇతడొకవేళ వెలమవారిలోనివాడైనను వెలమ, కమ్మ వంశములు రెండును కాపు వర్ణమునుండి యేర్పడినట్లు పద్మనాయక చరిత్రలో నున్నందున కమ్మ వారు దుర్జయాన్వయులలోని వారనుట కిదిగూడ ప్రమాణముగనే యున్నది. వెలమవారు దుర్జయాన్వయులేనని కాకతిబేతరాజు II కాలములోని విరియాలవారి శాసనమొకటి వచించుచున్నది.♦3.

(3) రుద్రమదేవి చక్రవర్తిని కంగరక్షకులైన ప్రోలరాతు కుమార్తె. 1. ఎక్కినాయుడు, 2. రుద్రనాయుడు, 3. పినరుద్రనాయుడు, 4. పోతినాయుడు మొదలగువారు వలవుట్లగోత్రకులమని, దుర్జయాన్వయులమని రాఫూరులో ఒక శాసనమున వ్రాయించి యున్నారు ♦4.

కమ్మవారిలో చాలమంది వలవుట్లరూపాంతరమగు వల్లుట్ల గోత్రములు ధరించియున్నారు. నాయుడు బిరుదాంకితులు, దుర్జయా

♦1. S. I. I. Vol. పుట 317. ♦2. S. I. I. Vol. పుట 243. ♦3. తెలంగాణా శాసనములు and A corpus of Telangana inscriptions by Hyderabad State. ♦4. A. R. No. 333 of 15 and A. R. of 1916 P. 135.

న్వాయులు, కమ్మనాటివారు నగు వీరు దుర్జయవంశీకులని, అందుచే కమ్మవారట్టివారేనని తేలుచున్నది.

(4) కమ్మనాటిలోని మాదల గ్రామమందలి సాగరేశ్వరాలయ శాసనములో పిన్నమనాయుడు, దుర్జయవంశీకుడని, వలరట్లకులజుడ నని వ్రాయించెను •1. ఇది క్రీ॥ శ॥ 1125 నాటిది. ఇచటనే క్రీ॥ శ॥ 1282 లో దేవినాయని యెఱ్ఱనాయుడు, కొమ్మినాయుడు, పోతినాయుడను వారలు బుద్ధవర్మసంతతివారమని వ్రాసియున్నారు •2. మల్ల వర్మ, బుద్ధవర్మాదులు త్రిలోచనపల్లవుని కాలములో కమ్మరాష్ట్రమున బాలించిన దుర్జయాన్వయులగుటచే వారలలోని బుద్ధవర్మను వీరు మూలకుడుగా చెప్పుకొన్నారు. వలరట్లకులజులుగూడ బుద్ధవర్మ వంశీకులేనని మరియొక శాసనమున నున్నది •3. ఈ వలరట్ల వంశీకులలో పరుచూరి కేతినాయుడను నతడు క్రీ॥ శ॥ 1163 ప్రాంతమున నుండి, శాసనములు వ్రాసెను •4. కమ్మనాటిలోని పరుచూరి గృహ నామము ధరించిన యితడు యిప్పుడు కమ్మనారిలోనున్న పరుచూరి వారి పూర్వీకులలో నొకడనవచ్చును. దేనినేనివారుగూడ కమ్మ వారిలో వున్నారు.

(5) మల్యాలగుండ దండనాథుడు తాను దుర్జయవంశీకుడనని చెప్పుకొన్నాడు •5. ఇతడు 12వ శతాబ్దివాడు. కమ్మవార్లలోని మల్లెలవారీ వంశీకులేనని తలపబడుచున్నది. పై యంశములవల్ల కమ్మవారిలో చాలమంది దుర్జయాన్వయులని తేలుచున్నది. రావెళ్ళ వారు చంద్రవంశీకులనియు, చలమర్తి గండబిరుదాంకితులనియు సౌగంధిక పరిసవాపహరణమున నున్నది. వీరు కమ్మవారు. ఈ

•1. A. R. No. 346 of 38. •2. A. R. No. 348 of 38.
•3. J. A. H. C. Vol. No. 1 No. 2. •4. Ibid. •5. తెలంగాణా శాసనములు.

బిరుదము కాకతీయరాజులు హెచ్చుగా వాడుకొనియున్నారు. వారు దుర్జయాన్వయులు.

(6) క్రీ॥ శ॥ 1121 సం॥నాటి ఎరువతొండయరాజొక మహా మండలేశ్వరుడు. కరికాలాన్వయుడు. సూర్యవంశీకుడు. ఈతని శాసన మొకటి ద్రాక్షారామభీమేశ్వరాలయమున నున్నది •1. దీనిలో నాతడట్లే చెప్పుకొనెను. ఎరువభక్తిరాజు, అనవేమరాజు, భీమరాజు, మల్లదేవచోడుడు మొదలగువారీ వంశీకులే. వారి శాసనములు చాల గలవు •2. అందు సూర్యవంశీకులమని, కరికాలాన్వయులమని చెప్పుకొనిరి. వీరు రెడ్డిరాజులతో బంధుత్వములొనరించిరి. భీమరాజు అనవేమారెడ్డి (కొండవీటిరాజు) కుమార్తెను పెండ్లాడెను •3. ఈ ఏరువవారిప్పుడు కమ్మవారిలోను, రెడ్లలోను వున్నారు. అందుచే కమ్మవారిలో కొందరు కరికాలాన్వయులని ధృవపడుచున్నది. ఇతర చోడరాజుల గురించి మున్ముందు చెప్పబడును.

(7) క్రీ॥ శ॥ 1152 ప్రాంతీయుడు హైహయవంశీకుడగు కోన ముమ్మిడి భీమరాజు కొడుకులలో మల్లిన సోమినాయుడు, లోకరాజు మొదలగువారుండిరి. వీరి శాసనములు 1152 and 1172 నాటివి. వీరు రాజు, నాయడు బిరుదములు ధరించిరి. మల్లినవారు కమ్మవారిలో నున్నారు. సేనానాయకపదవిలోనివారే అప్పుడు నాయడు బిరుదము ధరించుచుండిరి (A. R. 1933 & Anr.). గోన గన్నారెడ్డి హైహయవంశీకుడని రంగనాథరామాయణము జూపుచున్నది. అందుచే రెడ్లలోగూడ హైహయులున్నట్లు స్పష్టము.

•1. S. I. I. Vol. IV Page 420.
•2. Ibid. " 474.
•3. Ibid కోరుమిల్లి శాసనం " 1348.

(3) 1255 లో బెజవాడ కండివాడి మన్యప్రురవరాధీశ్వరుడగు కాలనసీయని ఇనుమెళ్ళశాసనములో నతడు మన్మకులస్తుడనని వ్రాసు కొనెను. ఈతడు కమ్మరాష్ట్రీయ నాయకుడు, మన్మకులమనగా మనువు కులము. అందుచే నీతడు సూర్యవంశోద్భవుడైయున్నాడు. బెజవాడ వారిప్పటికి కమ్మవారిలోను, రెడ్లలోను కనబడుచున్నారు. ఇట్లే వెలి చర్ల సురాధీశ్వరుడగు మల్లినాయకులు 1159 లో మన్మకులస్థుడనని చెప్పుకున్నాడు. ఈ వెలిచర్ల గోత్రీజులు కమ్మవారిలో గలరు. కొండవీటి రెడ్డిరాజుల గోత్రముకూడ నిదియే. కమ్మనాటిలోని తెలుగు చోడరాజులు, కరికాలాన్వయులైయుండి, తూర్పుచాళుక్య రాజులతో బంధుత్వములు హెచ్చుగా కల్గియుండిరి. అందుచే చాళు క్యులు కొందరును, కమ్మనాటి తెలుగుచోడులును కమ్మవారిలో జేరిపో యినట్లు స్పష్టపడుచున్నది. కమ్మవారిలోని ఎలమంచి, గొల్లపూడి, యలంపాటి లేక వెల్మపాటి, సమ్మెట, మచ్చ, కొండ, చోడ, వాసిరాజు లేక వాసిరెడ్డి, కట్ట, అడపా, నిడదవోలు వంశీకులు యీ చోడ, చాళుక్య శాఖలకు చెందినవారైనట్లు, చోడ చాళుక్య శాస నములలో గల యీ గృహనామములవల్లను, వెలుగోటివారి వంశా వళివల్లను, స్పష్టపడుచున్నది. కమ్మవారిలోని వాసిరెడ్డివారికి "చాళుక్యనారాయణ" బిరుదమున్నట్లు అహల్యాసంక్రందనవిలాస ములో జెప్పబడుటవల్ల నీవిషయము దృఢమగుచున్నది. చోడవా రింకనూ కమ్మవారిలో నున్నారు. ఈ చోళ, చాళుక్యులు నివసించిన యనేక చోట్లనుబట్టి క్రమముగా ననేక గృహనామము లేర్పడెను. గ్రంథవిస్తరభీతి వాని నిచట వ్రాయమానితిని. కరికాలాన్వయులు ప్రాచీనకాలమునుండియు సూర్యవంశీకులనియే చెప్పుకొనుచున్నారు. సంగంవాఙ్మయములో కరికాలుని గురించి యల్లేయున్నది. 7వ శతా బ్దపు పుణ్యకుమారచోళుని మూలెపాటి తామ్రశాసనములోగూడ

నష్టమైయున్నది♦1. తూర్పుచాళుక్యరాజులు చంద్రవంశీకులగుటవల్ల తెలుగుచోడులతో బంధుత్వములుసల్పిన తర్వాత సూర్యచంద్ర వంశములు కలసిపోయినవనియు, వానిలో కొందరు కమ్మవారిలో నున్నట్లు చెప్పవచ్చును. వీరి బంధుగులగు హైహయాన్వయులుగూడ చంద్రవంశీకులగుటచే వారిలో కొందరుకూడ కమ్మవారిలో జేరి రనుట స్పష్టమే. పైననుడివిన దుర్జయుడుగూడ హైహయవంశీకు డనియే పురాణములందును, సూర్య లేక చంద్రవంశీకుడని కొన్ని శాసనమ్ములందును కలదు. కృష్ణకు దక్షిణమున పాలించిన సామంత రాజులు కొండరాతని వంశీకులు. కొండపడమటిరాజులు మొదలగు వారు చతుర్థాన్వయులమని చెప్పుకొన్నారు. కాని ఆకాలములోనే కృష్ణకు ఉత్తరమున పాలించిన సాగివారు మొదలైనవారు దుర్జ యుడు సూర్యవంశీకుడనియే చెప్పినారు♦2. కాకతీయరాజులాతడు సూర్యచంద్రరాజులలో వాడనియే వాసికొనిరి♦3. దీనికి కారణ మేమన, త్రిపురప్రాంతమునుండి బుద్ధవర్మాదులు పశ్చిమ చాళుక్య మంగలేశునిచే పారదోలబడినపుడు దుర్జయవంశీకులు కొందరు (6వ శతాబ్ది) త్రిపురప్రాంతములనుండి తమ పరివారముతోవచ్చి ఆంధ్రరాజ్య భాగములు ముఖ్యముగా కమ్మరాష్ట్ర భాగములను ఆక్రమించిరి. కొందరంతకుపూర్వము త్రిలోచనపల్లవుని కాలములో వచ్చి కమ్మనాటిలో స్థిరపడిరి. వీరు జైన, బౌద్ధ మతములలో నుండినవారు. వీరు తర్వాత చతుర్థులుగా పరిగణింపబడిరి. కాని వీరు కృష్ణకు ఉత్తరమునగల తమ వంశీకులగు సాగివారిత్రోను, కాకతీ యులతోను వివాహములు సల్పుచుండిరి. ఐనను కృష్ణకు దక్షిణ ప్రాంతీయులందరు చతుర్థులుగనే నిలచిపోయిరి. కాని ఉత్తరపు

♦1. Ep. Ind. XI. ♦2. A. R. of 1924 చూడుడు 283 etc.
♦3. E. P. Ind XVIII P. P. 346–55 కాకతీయసంచిక J. A. H. R. S. vol. IV.

వారు క్షత్రియధర్మములు, జన్నగధారణాదులు రాజశబ్దమును వర్జించక, క్షత్రియులుగా వ్యవహరించుసట్లు అనేక శాసనములవల్ల తేలుచున్నది. దుర్జయాన్వయులగు కాకతీయరాజులు, తమ జాతివారితోనేగాక హైలుగుచోడులతోను, చాళుక్యులతోను సంబంధములు గగ్గించుకొన్నంచున చాదాపీవంశములన్నియు ఒకే తెగగా మారినను, కమ్మరాష్ట్రీకులవారు కమ్మవారుగను, ఉత్తరముననున్నవారు క్షత్రియులుగను క్రమముగా స్థిరపడిరి. గాని కత్తియనాడు వైశ్యులవలె యీ జాతివారు కొందరు జండెములు విసర్జించిరి.

దుర్జయవంశీకుడగు మొదటి పరితాపరుద్రుడు కందూరి ఉదయచోడుని కుమార్తె పద్మావతిని ♦1, గణపతిదేవచక్రవర్తి కమ్మరాష్ట్రీములోని పిన్నచోడుని కుమార్తెలగు నారమ్మ, పేరమ్మలను పరిణయమ్మొరి ♦2. ఇవి జరిగినపిమ్మటనే వారి శాసనములందు కరికాలుపుగూడ మూలపురుషులలో ఒకడుగ వారు వ్రాసుకొనిరి. కమ్మనాటిలోని వారందరినిట్లు ఒకే శాఖీయులుగా చక్రవర్తి మార్చివేసెను.

కమ్మవారికిట్లు దుర్జయ, చోడ, చాళుక్య, హైహాయవంశముల పూర్వోకత (ancestry) కల్గినను, వృత్తినిబట్టి వీరు కమ్మ, కాపు లని గూడ వ్యవహరించుచు వచ్చిరి. సేనాధిపతుల వంశీకులు నాయక, నాయుడు బిరుదములు ధరించుచురాగా, రాజులు రాజశబ్దము ధరించిరి. వీరికి రాష్ట్రీకూట వంశోద్భవులగు రెడ్డిరాజులకుగూడ 14వ శతాబ్దినుండి కొన్ని సంబంధములున్నట్లు కనబడుచున్నవి♦3. కమ్మవారిలోని నాసిరెడ్డి, తమ్మారెడ్డి, సూరారెడ్డి, కొమ్మారెడ్డి,

---

♦1. తెలంగాణా శాసనములు. ♦2. జాయపనాయకుని చేబ్రోలు శాసనము (E. P Ind V Part V.) ♦3 ఎరువవారి సంబంధములనుబట్టి.

గంగిరెడ్డి, పాతరెడ్డి, పల్లంరెడ్డి, భోగిరెడ్డి, వల్లభరెడ్డి, సన్నపరెడ్డి, సాదిరెడ్డి మున్నగు గృహనామము లీయంశమును బలపరచుచున్నవి. వాసిరెడ్డివారు చాళుక్యరాజులలోనివారయ్యును, రాజమహేంద్ర పాలకులగు వేమారెడ్డి, వీరభద్రారెడ్డి పాలనలోనే వాసిరెడ్డివా రైనట్లు శృంగారధామమను గ్రంథములో వ్రాయబడుటవల్ల యీ గృహనామములట్లే వేరుకారణములచే గూడ నేర్పడియుండవచ్చును. కాని కమ్మనాటిలోని రెడ్లు కమ్మవారుగా చెప్పుకొనియుండవచ్చు నని చరిత్రకారులు కొందరభిప్రాయము. అయితే రెడ్లుగూడ సూర్య, చంద్ర వంశీకులమని, చతుర్థులమని చెప్పుకున్నవారేయైనందున కమ్మవారికి, రెడ్లకుగూడ సంబంధములుండి యుండవచ్చును. పిచ్చు కుంటలవాళ్ళు చెప్పే గాథలలో నిట్లే యున్నది. చాల యింటిపేర్లు రెడ్లకు, కమ్మవారికి కలసినవి కలవు. వీనినిబట్టి కమ్మవారిలో కొందరు పూర్వం రెడ్డినామధారణులుగా నుండియుందురనుట కవకా శముగలదు. ఇట్లే వెలమవారిలోని యింటిపేర్లు, గోత్రములు కమ్మ వారిలో నున్నవి. వారు కమ్మనాటినుండియే విడిపోయియుందురు. పైవిషయములనుబట్టి కమ్మవారు, దుర్జయ, కరికాలాన్వయులని తేలుచున్నది. దుర్జయుడు హైహయ వంశీకుడైనందున, నా సంతతి లోని వా రార్యులనియే నిశ్చయమగుచున్నది. వీరి బంధువులగు చాళుక్యులు చంద్రవంశీకులైనందున వారుగూడ ఆర్యశాఖీయులే. ఇక కరికాలుడు ద్రావిడదేశవాసియైనను, ప్రాచీనమునుండి సూర్య వంశీకుడుగానే చెప్పబడినాడు. ఈతని వంశీకులు చాలశతాబ్దములు ద్రావిడాంధ్రదేశములలో స్థిరపడి, యచటి భాషాసంప్రదాయము లలవరచుకొన్నను ఆర్యసంతతియే యనవచ్చును. కరికాలునికి పూర్వమే యెన్నియో శతాబ్దములకిందటనే అగస్త్యునికాలము నుండి యార్యులు ద్రావిడదేశములకు వచ్చుట కారంభించి ద్రావిడ ములలో జేరిపోయిరి.

మనుమకులవంశీకులు కొందరు.

ప్రాచీన శాసనములలో నాయకుడు, నాయము బిరుదములు ధరించి, చతుర్థవంశమువారమని చెప్పుకొనుచు మనుమకులవంశజులుగా చెప్పుచు నుండినవారు కొందరు కనబడుచున్నారు. కమ్మనాటి లేక రాష్ట్రమునందలి యిట్టివారెవ్వరైయుందురో ఆలోచించవలసి యున్నది. మనుమకులమనగా మనువుకులము. ఇదియే సూర్యవంశము. దీనినుండి చ్యుతులై చతుర్థవంశములో జేరినట్లు వీరినిగురించి చెప్పవచ్చును. కమ్మనాటిలోని యిట్టివారు కమ్మవారుగానే క్రిమముగా మారియుందురనుటలో నసత్యములేదు. అట్టినారిని కొందరి నిచట బేర్కొనెదను.

(1) క్రీ. శ. 1160 సం॥లో మన్మకులవాస్తి వర్ధనపురాధీశ్వర వెలిచెర్లపుర శాసన మున్నగు బిరుదములు ధరించిన మల్లినాయకులు •1. ఇతడు వెలిచెర్ల గృహనామము లేక గోత్రిము క్రిమముగా ధరించియుండవలెను. కమ్మవారిలో నివి కలవు.

(2) క్రీ. శ. 1254 సం॥లో మన్మకులాభరణుడనని చెప్పుకున్న కాలపనాయడు, ఇతడు బెజవాడ కండవాడి మన్యపురవరాధీశ్వరుడు. ఇతని శాసనము ఇనుమెళ్ళ గ్రామములోనిది •2. బెజవాడవారు కమ్మవారిలో నున్నారు.

(3) మనుమకుల వంశీకుడగు వల్లూరి పురవరాధీశ్వర గుండపనాయనింగారు •3.

ఇట్టివనేకము రెడ్లనుగూర్చి గూడ దొరకుచున్నవి. రేచెర్ల బేతిరెడ్డి, నామిరెడ్డి, గోన గన్నారెడ్డి మొదలగువారందరి కీ మనుమకులవంశ బిరుదమున్నది •4. దీనినిబట్టి రెడ్లును, కమ్మవారిలో

•1. S. I. I. Vol. VI No. 649. •2. S. I. I. Vol VI No. 602.
•3 & 4. తెలంగాణా శాసనములు.

కొందరును పూర్వము సూర్యవంశీకులైయుండి క్రమముగా చతుర్థులైనట్లు స్పష్టపడుచున్నది. అంతేగాని యెవ్వరో కొందరు దుర్జయాన్వయులు చతుర్థులుగా తర్వాత వ్యవహరించినంతమాత్రమున, వారి ప్రాచీన కులము లేక వంశము అట్లే యనరాదు. మతాంతరులై క్రిమముగా చతుర్థవర్ణములో జేరిపోయి రనవలెను. పురాణములలో క్రీస్తుపూర్వము పాలించిన మహాపద్మనందుని కాలమునుండి చాలమంది క్షత్రియులు శూద్రప్రాయులైరని వ్రాయబడినది. నందులు జైనమతస్థులగుటయు నప్పటినుండి క్షత్రియులు సంస్కార శూన్యులగుటయు సంభవమే.

క్షత్రియశాఖలోని దుర్జయుడొకడును, చతుర్థవంశములో నొకదుర్జయుడును కలరని, ఆ యిర్వురి వంశములవారు మనయాంధ్రలో పాలించిరని కొందరు చరిత్రజ్ఞులు తలంచిరిగాని యిది కేవలము తప్పుగానేయున్నది. ఒకేదుర్జయుని కొందరు చతుర్థవంశీకుడని, కొందరు క్షత్రియుడని వాసిన దృష్టాంతము లున్నవి. కాకతీయుల కాలపు శాసనాలలో కాకతీయులను గురించి చెప్పిన పలు శాసనములలో నిట్లు ద్వివిధములుగా వ్రాయబడెను. చతుర్థులమని చెప్పుకున్న కోటరాజులతో కాకతీయులును, అట్లే వెలనాటి రాజులతో హైహయాన్వయులగు పలనాటి చాగివారును సంబంధములొనర్చిరి. మతాంతరభేదమున వారు ద్వివిధములుగా వ్రాసుకొన్నను నిజమునకు వారంద రొకేదుర్జయవంశీకు లనదగియున్నది. దుర్జయాన్వయులు చాల శతాబ్దములు బౌద్ధ, జైన మతములలోనుండి కుల ప్రాముఖ్యత జూపక, ముఖ్యముగా తమ వంశప్రాముఖ్యతనే చూచి బంధుత్వము లొనరించిరి. తక్కిన క్షత్రియశాఖలతో గూడ వీరు చుట్టరికములు సల్పిరి. కాకతి రుద్రదేవ, గణపతిదేవు లొనర్చిన సంబంధములే దీనికి నిదర్శనము.

చోడ, చాళుక్య, హైహయ, దుర్జయ వంశజుల గుర్తింపు.

కమ్మరాష్ట్ర నివాసులైన చోడ, చాళుక్య, హైహయ, దుర్జయవంశరాజులు క్రమముగా నాపేరులు తగ్గించుకొని కమ్మవారుగా ప్రసిద్ధిపడిరని లోగడ తెలిపితిమి. ఇట్టివారిని శాసనములనుబట్టియు, పూర్వ గ్రంథములనుబట్టియు కొంతవరకు గుర్తింపవచ్చును.

దుర్జయవంశీకులు:—ఆలూరి పోతినాయని శాసనముప్రకారము ఆలూరివారును, విప్పర్ల అమరినాయకుని శాసనముప్రకారము విప్పర్ల వారు, ఎపిగ్రాఫికారిపోర్టు 283 of 24 ప్రకారము విప్పర్లగోత్రీకులును, ఎపిగ్రాఫికారిపోర్టు 1916 పుట 135 నుబట్టి వలపుట్ల లేక వల్లుట్లగోత్రీకులును, గూడూరి శాసనముప్రకారము విరియాలవారు, తెలంగాణా శాసనములనుబట్టి మల్యాలవారు (మల్లెల). కమ్మవారిలోని పండా వారు, మండావారు (దుర్జయాన్వయులలోని పేర్లనుబట్టి) .బుద్ధవర్మ వంశీకులైన పరుచూరివారు, రాంకివారు (రాయంకి) (J. A. H. C. 1 and 2 లోని శాసనాలు) దేవినేనివారు (మూదలశాసనాలనుబట్టి), దుర్జయాన్వయులైయుండిరి. వీరు కమ్మవారిలోను, వెలమవారిలోను వున్నారు.

ఇంకను నేటి యాంధ్ర క్షత్రియులలోని మందపాటి, పూస పాటి, సాగి, వత్సవాయ, ఉప్పలపాటి, సయ్యపరాజు, నంబూరి, గుండాజు, పాతపాటి, ఈదరపల్లి, కఠారి, వెల్లంకొండ, కనుమూరి, లకంరాజువారు మొదలైనవారు దుర్జయాన్వయులైనట్లు సోమదేవ రాజీయము, రామవిలాసము, పూసపాటిరాజుల వంశావళి, సాగివారి శాసనాలవల్ల విదితమగుచున్నది. ధరణికోట రాజులలోని కోటవారి వంశీకులే కమ్మవారిలోజేరి కోటవారుగా పేరందిరి. దంతులూరి వా రాంధ్రక్షత్రియులలో నుండిరి. వీరుగూడ నీ కోటవంశీకులేనందురు.

తెలుగుచోడరాజులనుండి కమ్మవారిలో ఎరువవారు, ఆలమండల వారు, చోడవారు, కొణిదెనవారు ఏర్పడియుండిరని వీరందరి శాసనములవల్ల స్పష్టము.

తెలుగుచోడులు నివసించిన ప్రదేశములు మోపూరు, బొప్పూడి, వల్లూరు, మాలెంపాటి, కంచెర్ల, పొందూరు, నెకొక్కండ, కందార, కట్టా మున్నగు పేర్లతో కమ్మవారి గృహనామములు కొన్ని యేర్పడెను. ఒరయూరు పురవరాధీశ్వర బిరుదము ధరించిన తెలుగు-చోడులనుండి సూర్యదేవర, కట్టా, గొల్లపూడి మున్నగువారు కమ్మవారిలో నేర్పడిరి. ఇంకనూ కొండ్రాజు, మట్ల, పొత్తూరి, కొంపూరి, రాచిరాజు, మంచిరాజు, గొట్టికంటి, వంగలి, మాద్రాజు, కాలువబోడి, గురురాజు, కీర్తిరాజు, బద్య మొదలైనవారేర్పడి క్షత్రియులుగా నితరచోట్ల వ్యవహరించిరి.

చాళుక్యవంశములనుండి మచ్చవారు, కొండవారు, అడపావారు, వాసిరాజువారు (తర్వాత వాసిరెడ్డివారైరి), యలమంచిలివారు, సమ్మెటవారు, నిడదవోలువారు మొదలైనవారు కమ్మవారిలో నేర్పడిరి. వెలుగోటివారి వంశావళి వీరందరు చాలుక్యవంశీకులని నుడువుచున్నది.

హైహయవంశీకులనుండి కోనవారు, మల్లినవారు, సాగివారు, విప్పర్లగోత్రీజులు మొదలైనవారేర్పడినట్లు వారి శాసనములవల్ల స్పష్టము. ఈ హైహయరాజులలోను, కోటవారిలోను క్రమముగా నాయడు బిరుదాంకితులు కొందరున్నటు శాసనములనుబట్టి విదిత మగుచున్నది. ఈరీతిగా కమ్మనాటిలోని రాజవంశీకులందరును, కమ్మవారుగా పేరుగాంచుటవల్లనే వారిని "కమ్మదొరలని, కమ్మనాయకు" లని వెలుగోటివారి వంశావళి నుడువుచున్నదని గ్రహింపవలెను.

2091.
గ్రంథ-

నెల్లూరిప్రాంతపు చోడరాజులు యాదవరాజులతో సంబంధ ములుచేసి, వారిలో నైక్యమైరి. పిళ్ళయూరులనుని, మొదలియూరుల మని గూడ వీరు చెప్పుకొనిరి. (T. T. ins Vol. I.)

ఇతరాభిప్రాయములు.

కమ్మవారు సురాష్ట్రములో పాలించిన వల్లభులు; కుంతల, వేంగీదేశములందు పాలించిన చాలుక్యులు, బుద్ధవర్మాదులు, కాకతీ యులు, ఇక్ష్వాకులు మొదలైనవారినుండి యేర్పడినట్లు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి యభిప్రాయము (ఆంధ్రులచరిత్ర). స్వామిజి యస్. బి. సరస్వతీ స్వాములవారు గూడ కమ్మవారు ప్రాచీన క్షత్రియ వంశములలోని వారనియు నుత్తర దేశమునగల కూర్మ, కుంబి, మహా రాష్ట్ర వంశజులే తెనుగు దేశములో కమ్మవారుగా పేరొందిరనియు, కూర్మ, కుంబి వంశము లొకేజాతి యనియు, వేదకాలములోని పురూరవ వంశములోని గృత్సమదరుషి కుమారుడు కూర్ముని సంతతి యనియు, నందుచే చంద్ర వంశీకులనియు, శివాజి చక్రవర్తి, గ్వాలి యరరాజా, సతారారాజు, అయోధ్యరాజులు మొదలగు వారీ కూర్మ వంశీకులనియు, వారును కమ్మవారివలె చౌదరీ బిరుదము ధరింతురనియు, కుంబీలన వారిలోని వ్యావసాయక వృత్తివారనియు, ఆ రెండు తెగలకు సంబంధము లున్నవనియు పద్మనాయక చరిత్ర దీనిని బలపరచుచున్నదనియు బొంబాయిగజెటీరువంటి సర్కారు గెజెట్లనుబట్టిగూడ నిది స్పష్టపడుచున్నదనియు నుడివియుండిరి. కూర్మలు మనదేశములోని కమ్మవారిలోవలె మహారాష్ట్రములో నుండి చంద్ర వంశీకులే యట్లు పేరొందిరను, కమ్మవారికి మూల పురుషులు కాకపోయిరను, ఒకే ప్రాచీన క్షత్రియవర్గము వారని పైయంశములవల్ల స్పష్టము.

కమ్మవారికి మూల పురుషుల వివరము లోగడ పేరొక్కొన బడియే యున్నది. తూర్పు చాలుక్యులు, వారి బంధువులనుండి కమ్మవారేర్పడగా, పశ్చిమ చాలుక్యులు వారి వంశీకులగు నరపతి రాజులనుండి (విజయనగర, ఆరవీటి, తులువ వంశములు) వారి బంధువులగు కోటబలిజ వారేర్పడిరనియు, కమ్మవారును, బలిజవారును పూర్వ మొకేవర్గము వారనియు, దేశభేదముచే కమ్మవారనబడిరని శ్రీ చి. వీరభద్రరావుగారు వ్రాసిన దానిని పద్మనాయక చరిత్ర బలపరచుచున్నదనియు (కాపులెల్ల వెలమ కమ్మలైరి) బలిజకుల చరిత్రలో నిటీవల వ్రాసినారు గాని లోగడ శాసనముల రీత్యా కమ్మవారి పూర్వీకు లుదాహరించిన దుర్జయ, కరికాలాదులను బలిజ శాఖీయులలో పూర్వీకు లెవ్వరు నుదాహరించనందున ప్రాచీన కాలమునుండి యీ తెగలు వేరుగనేయున్నట్లు తేలును. కాపుశబ్దము, రెడ్లు, తెలగాలు, బలిజలు, కమ్మ, వెలమవారు యింక చాలవర్ణములు సాధారణముగా భూమికాపువృత్తినిబట్టి వాడుకొనుచు వచ్చినను, వీరందరొకే వంశమువారుగా నుండలేదు. బలిజవారికి అయ్యావోలు పురాధీశ్వరులను బిరుదము శాసనములందున్నది. అందుచే వారు మొదట ఐహోలు (Aihole) ప్రాంతమునుండి వ్యాపించినట్లు చెప్పవచ్చును. కమ్మవారు, కమ్మరాష్ట్రమువారే.

"కాపులు" పదమునకు శూద్రులను నర్థమిటీవల అనిచారితముగా నిఘంటువులందెక్కినది. కాపువృత్తి పూర్వము వైశ్యులది. వారిని శూద్రులనుటకు వీలులేదు. ఈ కాపువృత్తిలోనున్న బ్రాహ్మణ, క్షత్రియ వర్గములవారినిగూడ శూద్రులనజాలము. అట్లే కాపులన్న మాత్రమున సంచరును బలిజవర్గములోనికి రారనవచ్చును. ఇక్ష్వాకువంశజులు ప్రాకృత శాసనాలలో "ఓఖలుఖీయులు, ఓఖలుల" మని అనగా కర్షక లేక కాపువర్గీయులమని చెప్పుకొన్నారు. వారు సుక్షత్రియులేగదా. (నాగార్జునకొండ శాసనాలు).

గృహనామముల యుత్పత్తి.

కమ్మవారి గృహనామములలో 11వ శతాబ్దినాటికే ఆలూరి, చిలుకూరి, ముసునూరి వంశములును,

12వ శతాబ్దములో వెలనాటి, ఆలూరి, మందడి, కోట, కోన, సాగి, మల్యాల, ఎరువ, రాపర్తి, సెజ్జా (సజ్జా), ఎలమంచి, తూమాటి, విప్పర్ల, మోరంపూడి, నల్లూరి, పాములపాటి, కొల్లూరి, దోణాది, కురుగంటి వంశములును,

13వ శతాబ్దములో వెలనాటి, ఎలమంచి, పులిపాడు, అడపా, కోన, నిడదవోలు, నాదెండ్ల, కోట, సాగి, మల్యాల, గొల్లపూడి, రాపర్తి, విప్పర్ల, రావెళ్ల, కంకణాల, గొట్టిపర్తి వంశములును,

14వ శతాబ్దములో ముసునూరి, తంగేటి, ఎలమంచి, కోన, ఎరువ, గురిజాల, కొండా, మచ్చ, సమ్మెట, నిడదవోలు, స్థాయపనేని మున్నగు వంశములును,

15వ శతాబ్దములో ఎలమంచి, ఆలమండల, మంచెళ్ల, వాసిరెడ్డి, రావెళ్ల, పెమ్మసాని, మేదరమెట్ల, సాయపనేని, చిటి, గుమ్మడూరి, బొచ్చుల, కంచెర్ల, సూర్యదేవర వంశములును,

16వ శతాబ్దములో రావిళ్ల, పెమ్మసాని, యేర్లగడ్డ, నల్లా, జూపల్లి, సూర్యదేవర, మేదరమెట్ల, కూరపాటి, దాసరి, అడపా, కోనేరు, చిరుమామిళ్ల, వాసిరెడ్డి, కూరపాటి, గోళ్ల, అబ్బినేని, వెలంపాటి వంశములును యేర్పడి మిక్కిలి ప్రసిద్ధికివచ్చినట్లు ఆయా వంశీకుల శాసనాలనుబట్టి గ్రంథాలనుబట్టి చెప్పవచ్చును.

వీరికిగల గోత్రములు 12వ శతాబ్దములో నేర్పడెను. అప్పుడే వీరు నూతనముగా శైవ, వైష్ణవ మతములను స్వీకరించిరి.

కమ్మవారి గృహనామములు, గోత్రములు.

(అకారాది)

గృహనామము — గోత్రము.	గృహనామము — గోత్రము
అంద్ర - సన్నూలు, నుదురుళ్ళ	అన్నం - చెరకునూళ్ళ
అంబటి - నేతుట్ల, యేలూరి, నల్లుట్ల	అన్నె - తాడిపాళ్ళ
	అన్నేరి - తాడిపాళ్ళ
అకిన - చెరకునూళ్ళ	అప్పసాని - పసినిపాళ్ళ
అక్కనేని	అబ్బూబరి - తాడిపాళ్ళ
అంచూరు	అమరినేని - పాలుట్ల
అట్లూరి - దాసునూళ్ళ	అమిలినేని - పెట్లూరి
అడపా - ముదునూళ్ళ	అమ్మినేని - కంచర్ల
అడుసుమల్లి - ఆరునూళ్ళ, రేచెర్ల	అయినాల -
అడ్డగడ - కూడుట్ల	అరవపల్లి - విప్పర్ల
అడ్డగాడి - కొందుట్ల	అరిపెనేని -
అత్తలూరి-గంధాస్త్రీ (గంధసిరి)	అలపర్తి - తాడిపాళ్ళ, చెరకునూళ్ళ
అత్తోట - పమిడిపాళ్ళ, దానూళ్ళ	అల్ల - యినగంటి, వెలగ
అత్తూరి -	అల్లిని -
అద్దంగి -	అల్లూరి - యనగంటి, పొలుపు నూళ్ళ
అద్దేపల్లి -	
అనంతనేని - కుందనాలు	
అనపర్తి - రంగెళ్ళ	అవటం -
అనపాల - తాళ్ళూరు	ఆచరిరు - ఆరువేళ్ళ
అనుమోలు - తాళ్ళూరు	ఆడేరు-
అన్నమనేని - పమిడిపాళ్ళ	ఆతుకూరి - పోగునూళ్ళ

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
ఆదూరి - పాలేటి, పాపిల్లి	ఈమపుగంటి - చెరకునూళ్ళ, చెన్నమల్లు
ఆరుమిలి - చెన్నమల్ల	ఈదర - పోగునూళ్ళ
ఆరె - యేల్పునూళ్ళ	ఈదుల - చెరనూళ్ళ
ఆరెకట్ల -	ఉండెమొదలు -
ఆరెకపూడి - వల్లుట్ల	ఉన్నమ, ఉన్నన } రాజేంద్ర, వుండవల్లి, కుచుకునూళ్ళ
ఆలపాటి - దానూళ్ళ, పాలుట్ల విప్పర్ల, ధాన్యాల, మునిపాల	ఉప్పుల, ఉప్పాళ్ళ } విప్పుర్ల, పమిడిపాళ్ళ
ఆలమనేని - ఎల్లుట్ల	ఉప్పులపాటి - ఉప్పునూళ్ళ
ఆలము -	ఉప్పుకుంట్ల -
ఆలూరి - విప్పుర్ల, పిమగునూళ్ళ, అరవపల్లి	ఉబ్బట్ల -
ఆలోవరి - ధాన్యాల	ఉమ్మనేని - పట్టినూళ్ళ
ఆళ్ళ - గురిజాల, ఆలూరి, వల్లుట్ల	ఉమ్మినేని - యెనగంటి
ఆళూరు - ఆరునూళ్ళ	ఊనాబాదు -
ఆవులపాటి - విప్పర్ల	ఎండపల్లి, ఎండ్రపల్లె } అయోధ్య
ఇంటూరు - యినుకునూళ్ళ	ఎండ్లూరి లేక యండ్లూరి - చిలక నూళ్ళ
ఇంద్రపురము -	ఎట్టూరి -
ఇనకుర్తి -	ఎద్దినేని -
ఇనకొల్లు - కొట్టువాళ్ళ	ఎద్దుల - భీమవరపు
ఇప్పుర్ల లేక విప్పుర్ల -	ఎనమందల -
ఇమ్మడి -	ఎనిగళ్ళ లేక చెనిగళ్ళ -
ఇరిగినేని - వేలుపునూళ్ళ	ఎరనూలి - రేషము
ఇసుకపల్లి -	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
ఎరబోతుల - పోగునూళ్ళ	ఓటికుంట — చెరుకూరు
ఎరివంటి -	ఓబలనేని — గరిగాళ్ళ
ఎర్రమనేని - తాళ్ళూరి	కంకణాల — నంద్రూళ్ళ
ఎర్రమసాని - తాళ్ళూరి	కంకణి — నంద్రూళ్ళ
ఎర్రగుంటల - మహారాజ	కంచెర్ల-పమిడిపాళ్ళ, చెరకునూళ్ళ,
ఎళ్ళేని - పానుకూళ్ళ, వెయ్యి నూళ్ళ	నిమ్మమోలు, నామాలు, చంద్రూళ్ళు, మిథునకుల
ఎలంపాటి - ఏరుపురి	కంజుల—చంద్రపాళ్ళ, పోగునూళ్ళ
ఎలమంచలి లేక యలమంచి - వల్లుట్ల	కంటిపూడి — మతిమంచిల
ఎలివెల - ముసునూళ్ళ	కంటినేని — పరంబడి
ఎల్లంటి -	కంటె — పైడిచుక్కల
ఎల్లాటి -	కంఠమనేని — ఆవాల
ఎల్లుట్ల -	కంతేటి — పనుకునూళ్ళ
ఏజెండ్ల లేక వేజెండ్ల -	కందర్ప -
ఏటికూరు -	కందార — గోగుపూడి
ఏనుగుల — ఎన్నూళ్ళ	కందాల — వజ
ఏనుగుంటి -	కందాళం -
ఏమినేని -	కందిమళ్ళ—యార్నాల, రేచెర్ల
ఏరము — పాలుట్ల	కందిబేడల — మేడిపళ్ళ
ఏరువ — పాలముక్కల, పాలుట్ల	కందుల -
ఏలూరు — ఎల్లుట్ల, రఘుపల్లె, చావనూళ్ళ	కందులకుంట — శేషము
ఏళ్ళ — రఘుపల్లె	కట్టా—గురిజాల, కంచర్ల, కోటా వుల, మషూనాళ్ళ

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
కట్టికూటి — కోమెరనూళ్ళ	కరపాల — గంద్రూళ్ళ
కట్టూ — మట్టనూళ్ళ, పులిపేళ్ళ	కలిసి —
కటారి లేక కఠారి — కనుపర్తి,	కలిదేర —
ముదునూళ్ళ	కల్లూ — పమిడిపాళ్ళ
కప్పేనని —	కల్లూరి — పగిపల్లె, కనపర్తి,
కడియాల — విప్పర్ల, వల్లుట్ల	చంద్రూళ్ళ
కత్తి —	కసుకుర్తి } విప్పర్ల
కనకలపాటి —	కనుపర్తి }
కనకమేడల — విప్పర్ల	కసుమూర్తి — వల్లుట్ల
కనగాల — చుంద్రూళ్ళ, వల్లుట్ల	కాండ్రి — పాలుళ్ళ
కనుమూడు — అన్నంకుల	కాంద్రు —
కన్నెగంటి — పచ్చనూళ్ళ	కాంపల్లె — వల్లుట్ల
కన్యధార —	కాకరాల —
కప్పగంటి — కంచెర్ల	కాకర్ల — తాటిపాల, ఏకంట్ల,
కమ్మ — జెనుకనూళ్ళ	మాషిళ్ళ, విప్పర్ల
కరిదేటి — కొండుట్ల	కాకుమాను — ధాన్యాల, వల్లుట్ల
కరనూతుల —	కాకర్ల — ప్లైనోళ్ళ
కరిపెనేని —	కాకుల } ప్లైనోళ్ళ, వల్లుట్ల,
కరుటూరి — విప్పర్ల	కాకుళ్ళ } ప్లైనూళ్ళ
కమ్మన —	కాకూరి —
కర్నము — కంచెర్ల, విప్పర్ల	కాకొల్లు—గయనూళ్ళ, పులియేళ్ళ
కర్నాటి — కంచెర్ల	కాజ — యవుసూరు
కర్లపూడి—కొలుకనూళ్ళ, కంచెర్ల	కాటకూటి }
కలగర — వల్లుట్ల, విప్పర్ల	కాటుకోట }

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
కాటా — వల్లుట్ల, చెరకనూళ్ళ, కంచర్ల	కాళహస్తి - రావిపాళ్ళ, పమిడిపాళ్ళ
కాటూరి—ముదునూళ్ళ, విప్పర్ల	కిలారి - కొర్ని పాళ్ళ, వల్లుట్ల
కాట్రగడ్డ — గురిగింజపాలెం, గొట్టపాళ్ళ	కుంకా - పాలనెయ్యి
కాతినేని —	కుంట్ల - పగిడిపల్లి
కానుమిల్లి - విప్పర్ల	కుందూరు - ముదునూళ్ళ. చంద్రూళ్ళ
కానూరి - దేశెట్ల	కుందేటి -
కాపు - పులిగోళ్ళ, మనూళ్ళ	కుంపిని -
కామిసి - వల్లుట్ల	కుక్కన - మారుట్ల
కామినేని - వల్లుట్ల, జలపాల, రేచెర్ల	కుక్కపిల్ల - వల్లుట్ల
కామేపల్లి - వల్లుట్ల	కుడితిపూడి - పోగునూళ్ళ, వల్లుట్ల
కారసాని -	కుదప -
కారుచెర్ల - తాటిపూల (తాడిపాళ్ళ)	కుదురవల్లి -
కారుమంచి - పమిడిపాళ్ళ, కొండబాల	కుదుళ్ళ - కాణపాళ్ళ, పోగునూళ్ళ, పెనుమనూళ్ళ
కారుమూరి - విప్పర్ల	కునుగోలు - చంద్రూళ్ళ
కాలపూడి - పేలపిండి	కురచల -
కాలయన్‌కురాసి -	కురుపాటి - పాకుమాను, వల్లుట్ల
కాలూరి - వల్లుట్ల, చంద్రూళ్ళ	కుర్ర - కురిశకండ్ల, వల్లుట్ల
కాసరనేని - పులిగోళ్ళ	కుర్రా - వల్లుట్ల, తాడిపాళ్ళ, పోగునూళ్ళ
కాసా - యారాయి	కూచి - కలమూరి
	కూచిపూడి - గొట్టిపాళ్ళ

గృహనామము — గోత్రము	
కూసు - నడివ్రుట్ల	
కూసుపాటి -	
కెన్న -	
కెన్నిన -	
కేతనీని -	
కేసాని -	
కొంకా - పాలేటి	
కొంగర - వల్లుట్ల	
కొంగల, కొంగ } మాదుట్ల	
కొంటపాటి - వల్లుట్ల,	చెరకునూళ్ళ
కొండ	
కొండపల్లి - చిరియాల	
కొండబోలు - కొమరపూడి,	వల్లుట్ల
కొండపనేని - శ్రావస్తి, చిలవత్తి	
కొండ్ర - చెరుకూరు, కవనూళ్ళ	
కొండ్రగుంట - విప్పర్ల, చెరుకు	నూళ్ళ
కొండ్రు - పామునూళ్ళ,	పాలుట్ల, చెరకునూళ్ళ
కొట్టూరు లేక కోటూరు-	పామునూళ్ళ, నూజెళ్ళ
కొటూరు - దేశట్ల, చెన్నమల్లు	

గృహనామము — గోత్రము	
కొండవలి - చిరినూళ్ళ, తిరునూళ్ళ	
కొండాలి - చిరునూళ్ళ, శిగనూళ్ళ	
కొణిదెన -	
కొత్త - పనుకునూళ్ళ, పైడిపాల	
కొత్తపల్లి - రేచెర్ల	
కొన్నిపాటి - పొన్నలూరు	
కొప్పాకు - పమిడిచుక్క, పమిడిపాళ్ళ	
కొప్పిల్లి - నాయినేని	
కొమ్మారెడ్డి - మాదుట్ల	
కొమ్మాలపాటి - వల్లుట్ల	
కొమ్మనేని, కొమ్మినీడు }	తాడిపాళ్ళ, బోగోలు, విప్పర్ల, చండ్రూళ్ళ, గోగునూళ్ళ, పోగునూళ్ళ, వల్లుట్ల
కొమ్మసాని — కొమ్మారి	
కొమ్ము -	
కొరగంటి — పోగునూళ్ళ	
కొరమరాని — పమిడినూళ్ళ	
కొరిశాటి — ఎల్లుట్ల	
కొరిపాటి, కొరవీటి }	చెరుకూరు, దశర ధుల, వుసుదాళ్ళ, ఏనూళ్ళ
కొరిపెల్ల —	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
కొల్లపనేని —	కోనమనేని —
కొల్లా — పమిడిపాళ్ళ	కోనా —
కొల్లి — పైడిపాళ్ళ	కోనేరు — చెరుకునూళ్ళ
కొల్లూరు — దేశట, చెన్నమల్లు	కోమటి — వల్లుట్ల
కొల్లిన — తాటిపాళ్ళ	కోమటినీడు — వల్లుట్ల
కొలసాని —	కోమటిపల్లి —
కొసరాజు — మోనూళ్ళ, మద నూళ్ళ, పోగునూళ్ళ, మగనూళ్ళ	కోయ — వల్లుట్ల, మారుట్ల, పోగు నూళ్ళ, పాలుట్ల, పాలపెల్లి
కోకా — వల్లుట్ల	కోవి — గోసునూళ్ళ
కోలుపోటి —	కోరపు —
కోగంటి — రేచెర్ల	కోవూరు —
కోట, కోటా — జవపుడి, వల్లుట్ల, పమిడిపాళ్ళ, తడిమర్తి, ముట్టూళ్ళ, గంధసిరి	కోవెలమూడి —
కోడుళ్ళ —	గంగా — కొండపాళ్ళ, కొండూళ్ళ
కోడూరు — పమిడిపాళ్ళ, గంధసిరి, రాబాల, గంధము, యినగంటి	గంగినేని — పునుగోటి
కోడె — ముసునూళ్ళ	గంగిరెడ్డి —
కోడెల — పురదాళ్ళ, వల్లుట్ల, కొరగిబాల	గంటా లేక ఘంటా — పమిడిచుక్కల, విప్పర్ల, పులివేళ్ళ, పమిడిపాళ్ళ
కోనంకి — చెరుకూరు	గంధమనేని — గణపర్తి
కోనపల్లి —	గట్టము —
	గట్టినేని లేక ఘట్టినేని — తుమ్మపాల
	గడికంటి —
	గడిపూడి లేక గడిపూట — అయోధ్య
	గడ్డ — ముదునూళ్ళ
	గడ్డము — చెరుకునూళ్ళ, రామనూళ్ళ
	గడ్డమడుగు — అడుసుమిల్లి, పగిడిపాళ్ళ
	గడ్డిపాటి — కాచిపాళ్ళ
	గణవర్తి — పేరెము
	గద్దె — ధాన్యాల, పాలకుల, దానూళ్ళ
	గనిపూడి —

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
గన్నమనేని - వల్లట్ల	గుడూరి - శతకోటి
గన్నమని - బోగోళ్ళ	గుణ్ణం - జైనూళ్ళ
గన్నె - పాలుట్ల, పాలడుగు, వల్లట్ల	గుంటా - పగిడిపాళ్ళ, పమిడిపాళ్ళ, చెరకునూళ్ళ
గరికపాటి - విప్పర్ల, పురియాళ్ళ, చెరుకునూళ్ళ. పమిడిపాళ్ళ	గుదె - పమ్మూళ్ళ, పోగునూళ్ళ. పినగంటి, విప్పర్ల, వల్లట్ల
గరిమిడి - జెన్మూడి	గుమ్మడి - విప్పర్ల, తాళ్మూరి
గరిమెళ్ళ -	గురజాల - గుడిమెళ్ళ, వరిమానుల
గర్నిడి - పమిడిపాళ్ళ	గురాల - నిరట్ల
గవిని - రేచెర్ల, కొరప్రోళ్ళ	గుర్ర - తెరూళ్ళ
గాటిపాటి - కురుగూళ్ళ	గురప్రము - పగిడిపాళ్ళ, తాళ్మూరి, తాడిపాళ్ళ, పులయాళ్ళ, వల్లట్ల, చిలుకొలకల
గాడిపర్తి - మారుట్ల, నవునూళ్ళ	గుళ్ళపల్లి - మారుట్ల
గామినేని - పసుపునూళ్ళ	గూడవల్లి -
గారపాటి - పైడిపాల, పులిచెర్ల	గూడూరి -
గాలి - టంగుటూళ్ళ, మిసినీల	గూనూలు - కంచర్ల
గింజుపల్లి - విప్పర్ల	గెడా - మల్లోల
గింపల్లి - పమిడిపాళ్ళ	గొంది - పగిడిపాళ్ళ, యినగంటి, రేచెర్ల, వల్లుట్ల
గిరిశాల - పాలుట్ల, చంద్రూళ్ళ	గొట్టిపాటి - రాజనాల లేక రాజన్యాల, యెండ్రాజుల
గుంటా - పమిడిపాళ్ళ	గొట్టుముక్కల - పమిడిపాళ్ళ, యంద్రాజుల
గుంటుపల్లి - మన్నవ, చామం చుల, మారుట్ల	గొడవర్తి - మగరాజు
గుంటుముక్కల - రేచెర్ల	గొడుగత్తి -
గుంటూరు - పెద్దపాళ్ళ, మేడిపాళ్ళ, వేనూళ్ళ	గొడుగుల -
గుండాల - తాళ్మూరు, పోగునూళ్ళ	గొబూబ్బరి -
గుండపునీడి - యినగంటి	గొరిజల, గురుజాల } గురుగునూళ్ళ
గుండె - యినకంటి	
గుజ్జగపూడి - పేరాల, చంద్రూళ్ళ	
గుట్ల - ఎర్రనూళ్ళు	
గుడిపాటి - పెద్దపాళ్ళ	
గుడుపూడి - వల్లట్ల	

గృహనామము — గోత్రము.

గొత్తి - మొగలిరేకుల
గొర్రెపాటి -
గొల్లపూడి - వల్లుట్ల
గోకరాజు - దారినేని, గానుళ్ళ
గోగినేని - కొర్రపాళ్ళ, యేనూళ్ళ, పమిడిపాళ్ల, కంచర్ల, వీరంకి, రాగిపాళ్ళ, యేమువూళ్ల
గోనుగుంట్లు - పర్వాకుల, కంచెర్ల, గోగునూళ్ల
గోపి -
గోపిన - జమ్నాళ్ళ
గోరంట్ల - గురిజాల, గోగునూళ్ళ, యినగంటి, ముప్పాళ్ళ, టంగుటూరు, టంగుర్తూల, ఆరునూళ్ల, ముప్పాల
గోలి - జైనూళ్ల
గోళ్లమూడి - పానూళ్ళ, దాసుళ్ళ
గోళ్ళ - పిప్పాళ్ల
ఘట్టమనేని -
చంద్ర -
చందేళ్ళ - గెడగోటి
చక్కా -
చందర్గిరి -
చదలవాడ - ముట్నూరు, పాలకొల్లు, పాలుళ్ల
చనుగొండ - పాపిల్లి
చన్నమోలు - పీరాల్లి
చప్పి -
చప్పిడి - పమిడిపాళ్ల

చలిగుండ్ల } పాపిల్లి, విస్పర్ల,
చల్లగుండ్ల } రేచర్ల
చల్లగళ్ళ - ఠరిచేల
చల్లా - పాపిల్లి, మారేడు, తిరునూళ్ల, మర్రిపాల, మారుట్ల, పొట్లూరి, మొగలిచెర్ల
చలిచీమల - మాగుట్ల
చాపలమడుగు -
చాగంటి - ముసునూళ్ళ, పమిడిపాళ్ళ, చెరకునూళ్ళ, చెల్లటూళ్ళ
చాపరాల - పమిడిచుక్కల
చాట్రాతి - వర్నాటి
చావ-కోనూళ్ళ, యెనిగండ్ల, యేనూళ్ల
చావాల - కొమ్మ్మనూళ్ల
చాబోలు - కొమ్మ్మగు
చింత లేక చింతా - పమిడిచుక్కల, అక్కనూళ్ళ
చింతమనేని - పాలాద్రి
చింతపల్లి - చంద్రూళ్ల
చింత - శ్రీపెందల, చిలకర్త, శ్రీపాల నిచ్చెర్ల
చింబిలి - ఆరుకట్ల, నలకట్ల
చిగురుపాటి - కసుముసూళ్ళ, తొడెమునూళ్ల
చిట్టమూరి -
చిట్టా - వాడపాల
చిట్టాలత్తన - మోంపూళ్ళ
చిట్టూరి - నీరట్ల
చిడిగిడి - పోగునూళ్ళ

గృహనామము — గోత్రము

చిన్నం - చెరుకునూళ్ళ

చిరుమామిళ్ళ - గోవాడ, పైడికుల, పమిడికొలుకుల

చిరుపెల్ల -

చిలుకూరి - మేడిపాళ్ళ, కల్లుట్ల, కాకితాల

చీరాల - శ్రీపర్తి

చీలాది - గామల్లి

చుంచు - మల్లెపువ్వుల

చుండి - పోడు

చుండు - పమిడిపాళ్ళ, వోడేళ్ళ

చుండ్రు - యేరువాక

చుండూరు - పెండెర్ల, విప్పర్ల, పైడిపాళ్ళ, గురజాల

చుక్కపల్లి - కల్లుట్ల

చెంబేడు -

చెన్నమల్లు - వల్లుట్ల

చెన్నారి -

చెన్నుపాటి - రాచనోళ్ళ, దాసునూళ్ళ,

చెరుకు -

చెరుకూరి - ఎల్లుట్ల, మారుట్ల, మదమంచి, యేరుట్ల

చేకూరి - పైడిపాల

చేగంటి - పమిడిపాళ్ళ

చేపాద -

చేబ్రోలు - తాళ్ళూరి, పమిడిపాళ

చోడు - పైడిపాల

జంగం - తేళ్ళూరి

జంగా - ముచినూళ్ళ

జంపని - పాలకుల, కొమరువోలు

జంపాను - పాలట్ల, నీరుకొండ

జంపాల-నీరుకొండ, కనుపర్తి.(లచ్చినీడు)

జంబుగుంపుల -

జంబులమడి - టంగుటూరు

జట్టి - సాగవలు, అవాలు

జనరులం -

జమ్మిగుంపు - చెన్నుముడి

జమ్మిల - యెలదునూళ్ళ, యెనిగండ్ల

జరుగుమిల్లి -

జరుగుల - పాలేటి, కల్లుట్ల

జలగుండల -

జాంపల్లి - యేనేటి

జాగర్లమూడి - చంద్రనూళ్ళ, పేరాల

జామండల -

జారంపుల -

జాస్తి - పసినీల, విప్పర్ల, కంచర్ల

జాస్తి - పమిడిచుక్కల, చెరుకునూళ్ళ

జిల్లెలమూడి -

జివ్వాజి - యంత్రాజుల, యంత్రనూళ్ళ

జీవి -

జొంజూరాంపల్లె -

జొజ్జవరపు - పేపాళ్ళ

జొజ్జూరు -

జొట్ల - వల్లుట్ల

జొట్టి - గంధసిరి, విప్పర్ల, అవాల

జొన్నలగడ్డ - చెరుకునూళ్ళ, పోగునూళ్ళ, ధర్మనూళ్ళ, ధాన్యాల, వల్లుట్ల

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
జ్యేష్టలు - కంచర్ల	తాళ్ళూరి - విప్పర్ల, రేచెర్ల, చెరుకునూళ్ళ
తందూరి -	తిప్పిరినేని లేక త్రిపురనేని - గని
తక్కెలపాటి -	కుల, మారుట్ల, జెనుకు
తన్నీరు - చెరుకునూళ్ల	నూళ్ళ, పువ్వాడ
తమ్మారెడ్డి -	తిరుగుడుల -
తమ్మిన - తైలాకుల	తిరువీధుల - చెరుకునూళ్ళ,
తమ్మినేని - మల్లెపువ్వుల, తైలాకుల	వల్లుట్ల, యేమునూళ్ళ
తరిగొప్పుల, తరిగోపుల } తాళ్ళూరి, పమిడి పాళ్ళ, తాడిపాళ్ళ	తుంగ, తుంగల } వల్లుట్ల
తలపనేని - ఐనూరు, చెరకు నూళ్ళ	తుమ్మల - చెరకునూళ్ళ, శివనీల, మామిళ్ళ, నవుమాళ్ళ, తైలాకుల, వల్లుట్ల
తలశిల - తాడిపాళ్ళ	తుమ్మలపల్లె - మారేడు
తల్లపనేని - వల్లుట్ల, పోగునూళ్ళ	తుళ్ళూరి - పోగునూళ్ళ
తాటి - పమిడిపాళ్ళ	తూమాటి - పేపాళ్ళ, వల్లుట్ల
తాడికొండ - వల్లుట్ల	తూము - మారుట్ల
తాతా -	తేటి -
తాతినేని - తాళ్ళూరి, పోగు నూళ్ళ	తేళ్ళ - చెరుకునూళ్ళ
తామ్రు -	తొండపనేని - పిప్పర్ల
తానూరి -	తొండము - విప్పర్ల
తాసా -	తొట్టెంపూడి - విప్పర్ల, వల్లుట్ల
తాలూరి - ఆరుకట్ల	తొర్రపాటి - వురుదాళ్ళ
తాళ్ళ - కొండపల్లె	తోకల-బోగాల, బాగోలి, వల్లుట్ల

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
తోట - కైదాల, వల్లుట్ల, సవునూళ్ళ	దిగుమర్తి —
తోటకూర - ఆరుట్ల	దివి — వలవుట్ల లేక వల్లుట్ల
దండమూడి - మారుట్ల, చెరుకు నూళ్ళ, ఆరుట్ల, విప్పర్ల, చెన్నమల్లు	దివ్వెల --
దండు -	దుక్కిపాటి — పమిడిచుక్కల
దగ్గుపాటి - చిలకంటి, శ్రీకంఠ, చెర్లకంట లేక చెర్ల గండి, చెరుకునూళ్ళ	దుగుపూడి లేక దుగుపూటి — వరునూళ్ళ
దగ్గోటి - వల్లుట్ల	దుగ్గి — భీమారు
దత్తా - ఈతముక్కల	దుగ్గినేని —
దబ్బర - చుండూరు	దుగ్గిరాల - రేచెర్ల, దేశట్ల
దరగంపూడి - పరుపూడి	దుత్తలూరు -
దరిశి - తాళ్ళూరి	దుద్దుకూరి -
దరూరు - కొండదనూలు	దుద్దుంపూడి -
దామినేని - ముదునూళ్ళు	దుప్పటి -
దామురెర్ల - పోకండ్ల	దుమ్మల - వల్లుట్ల
దారిపినేని - జనుకుళ్ళ, వల్లుట్ల	దురం - గంగ్రూరి
దావులూరి - ముష్టినూళ్ళ, కరిపాలన, ముసునూళ్ళ	దురిశాల -
దాష్టి -	దురచనాల - చంగ్రూళ్ళ
దాసర లేక దాసరి — వల్లుట్ల, పోగునూళ్ళ, పమిడిపాళ్ళ, రేచెర్ల, మారుట్ల	దువ్వాడ -
	దువ్వినేని -
	దువ్వెన్న -
	దేవభక్తుని - పసుపునూళ్ళ, ఆరవెల్లి
	దేవరపల్లి - జడునూళ్ళ, పిడికి నూర్ల

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
దేవరింటి -	ధర్మవరము - పునుగోటి
దేవళ్ల - ముదునూరుల	నందిగం -
దేవాదుల -	నంగినేని -
దేవినేని - చెరుకూరు, పాలుట్ల	నందిపాటి - ధాన్యాల, పెయ్య మూగ, పేపాళ్ళ
దొండేటి -	నంచ్యాల - మిరియాల
దొడ్డపుట్ల -	నంబూరి - మొగలిరేకుల
దొడ్డం - గంధాస్త్రి, పునుగోటి, పులివేళ్ళ	నడకుదుటి - పెరుమాళ్ళు
దొడ్డపనేని - విప్పర్ల, చెరుకు నూళ్ళ, యనుమళ్ళ	ననసాని - వల్లుట్ల
దొనిపినేని - చేగుట్ల	నన్నపనేని - రాచనూళ్ళ, విప్పర్ల
దొప్పలపూడి - వల్లుట్ల	నరసవీడు, నరిశేటి } ఉల్లోళ్ళ, పానేపల్లి
దొబ్బర్ల - పాలాల	నరుట్ల - వల్లుట్ల
దొమ్మలపాటి - యంద్రూళ్ళ	నర్రా - కంచెర్ల, ఈతముక్కల, గట్టిపాళ్ళ, జిల్లేళ్ళ, పోగు నూళ్ళ, వేంపాళ్ళ
దోణాదుల లేక ద్రోణాది } చెరుకూరు	నల్లపనేని -
దోమా - వల్లుట్ల	నల్లపాటి -
దోవంటి -	నలమోతు లేక నరిమోతు - మండిపూడి, నాదెండ్ల
దోపాటి -	నలమాటి - ధనపతుల
ధనాల, ధనియాల } కనపర్తి	నల్లబోతుల - వలుట్ల, ముసునూళ్ళ
ధనెంకల - కంచెర్ల	నల్లమోతు - పసుపునూళ్ళ
ధర్మాపురము, ధర్మపురి }	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
నల్లా - చంద్రూళ్ళ, దేశట్లు	నార్య —
నల్లాని - పాలేటి	నారెన — యినగంటి, పోగునూళ్ళ
నల్లూరు - శ్రీయాళ్ళ	నార్ల — విప్పర్ల, పోగునూళ్ళ
నవులూరు - పూరేటి	నాలనేని — కొనగోళ్ళ
నాగండ్ల లేక నాగెళ్ళ - చంద్రూళ్ళ, పోగునూళ్ళ	నిక్కు — నిడముక్కల
నాగభైరవి -	నిడదవోలు — పొట్నూరు
నాగినేని -	నిమ్మల —
నాగబడ లేక నాగుబోడి - వల్లుట్ల, వుట్ల	నిమ్మగడ్డ — వెలిచెర్ల, దేశట్లు, ధర్మాళ్ళ
నాగుమోతు - తాడిపాళ్ళ	నీరుకొండ లేక నీరుకుండ — పోగునూళ్ళ, పెంజెర్ల, చెన్నమల్లు
నాగూరు - ఆత్మకూర్ళు, చెరుకు నూళ్ళ	నిమ్మలపూడి — సంగటుకల
నాగోతుల - దాడిపళ్ళ	నున్నా — పొన్ననూల
నాదల్ల —	నువ్వుల — విప్పర్ల
నాదెండ్ల — చెన్నమల్లు, దేసటి, మారుట్లు, కొనికనూళ్ళ, ఆరువేల	నూకలపాటి — కురునూళ్ళ, యినగంటి
నామ —	నూకారపు — పచ్చనూళ్ళ
నామిని —	నూచక — అమరదికి
నాయినేని — పునుగోటి	నూతక్కి — పిడుగునూళ్ళ, ముప్పాళ్ళ
నాయుడు — వల్లుట్ల, చెరకునూళ్ళ, ముషూళ్ళ, ధర్మనూళ్ళ	నూతలపాటి — ఎచ్చర్ల
నారా — ఎల్లుట్ల	నూతి, నూతేటి } వల్లుట్ల, ఇనగంటి

గృహనామము — గోత్రము	
నూనె — పెలగనూళ్ళ	
నూలు — విప్పర్ల, వల్లుట్ల	
నెక్కలపు —	
నెక్కలపూడి —	
నెక్కొండ —	
నెక్కంటి — జ్జినూళ్ళ	
నెట్టెము — సన్నూలు	
నెప్పల్లి — రావి, వల్లుట్ల	
నెలకుర్తి — పమిడిపాళ్ళ, పచ్చనూళ్ళ	
నెలికుదురు — పెనుగొండ, పచ్చనూళ్ళ	
నెల్లూరు — పాన్పునూళ్ళ, చందనూళ్ళ	
నేతి —	
నేమూల — మదనూళ్ళ	
నేమాని — విప్పర్ల	
నేరెల్ల — పేపాళ్ళ	
నేలపాటి — గంధసిరి	
వంగులూరి — కుందుర్తి	
పంటల —	
పండా — చెరకునూళ్ళ	
పందలకుంట —	
పగడం —	

గృహనామము — గోత్రము	
పచ్చా — కుందుర్తి	
పచ్చాల పచ్చార లేక పచ్చల	శివనందుల, పెదపాళ్ళ
పట్టా — పోగునూళ్ళ	
పతకమూరి — కంచెర్ల, కాచెర్ల,	
పత్తి — పిసనుళ్ళ	
పమిడి — పేపాళ్ళ	
పయ్యావుల — జెనుకునూళ్ళ	
పరిటాల — పులియేళ్ళ, ఎర్రనూకుల	
పరిమి — విప్పర్ల, జీరుట్ల	
పరుచూరి — పోగునూళ్ళ	
పర్వతనేని — పోగునూళ్ళ	
పలవనేని — చెరుకూరు	
పల్లపోతుల — వల్లుట్ల, తాటి పాల, పమిడిపాళ్ళ	
పల్లంరెడ్డి — తెంపూళ్ళ, గోగు నూళ్ళ	
పల్లాతు — పమిడిపాళ్ళ	
పల్లెంపాటి —	
పసుమర్తి — తైలాకుల	
పసుపుల —	
పసల —	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
ప్రత్తిపాటి — వేమునూళ్ళ, పీసు నూళ్ళ, యీావనూళ్ళ	పావులపాటి — చెరకునూళ్ళ
పాకాల — కంచర్ల	పావులూరి — చెరకునూళ్ళ, గుడిపాల
పాటిబండ్ల — తాడిపాళ్ళ, పమిడి పాళ్ళ, కాచుట్ల, ముప్పా ళ్ళ, పులియేళ్ళ, నూజెళ్ళ, కంచర్ల	పాలెం — పేపల్లి
పాతరెడ్డి —	పిడికిటి — యినకంటి
పాతూరి-ధాన్యాల, పేపాళ్ళ, వర్ల	పిడిగిటి — పోగునూళ్ళ
పాపసాని — జిరాపురి	పిడుగురాళ్ళ —
పాపినేని — వీరళ్ళ	పిన్నక — చెరకునూళ్ళ, జన్నోజి, ఆరెనూళ్ళ
పాములపాటి — జిన్నావుల, చెరకునూళ్ళ, వల్లుట్ల	పిన్నమనేని — పమిడిచుక్కల, చెరకునూళ్ళ
పారా — కుందనము, కాగితాల, కవులూళ్ళ	పిలారి —
పాలడుగు — కాకితాల, విప్పర్ల, వినుకొండ, శ్రీలట్ల	పుచ్చకాయల — జెనుకునూళ్ళ, చెరకునూళ్ళ, వెల్లటూళ్ళ
పాలడుగుల — మేడవంపుల	పుచ్చారు — పెద్దిపారిపాలెం
పాలిపి —	పుట్టగుంటి — గండ్రాళ్ళ
పాలచెర్ల — పొరుషాల	పుట్టా — నేటికూరి, విప్పర్ల, ఇనగంటి, దండిపాల
పాలూరు — పులుకంటి.	పుట్టి — ఈతముక్కల
పాలేరు— పమిడిపాళ్ళ, తాడిపాళ్ళ	పుట్ల — పోగునూళ్ళ
పాలేటి — కొప్పరిపి, మారుట్ల, చెన్నమల్లు, చెరకునూళ్ళ, పమిడిపాళ్ళ	పుణుకొల్లు —
	పుతమాకుల —
	పుత్తుంబాక — వల్లుట్ల
	పునుగుపాటి — విప్పర్ల, పమిడి పాళ్ళ

గృహనామము — గోత్రము		గృహనామము — గోత్రము	
పునసూరు	—	పేలప్రోలు	—
పురమా	— చెన్నమల్లు	పైడి	—
పురి	— సన్నపురి	పైడిపాల	—
పరిమెట్ల	—	పైడిముక్కల	—
పలిపాటి	—	పైనేని	—
పువ్వాడి, పవ్వాడ	పవ్వాడి, గురజాల, వల్లుట్ల, పాలుట్ల	పొండూరి	— అన్నంకుల
పుష్పము	—	పొట్టిమాకుల	—
పూనాటి	— చెన్నూళ్ళ, చిరినూళ్ళ	పొట్లు	—
పూసల	—	పొట్లూరి	— కడిమెళ్ల
పూసపాటి	— గోగునూళ్ళ, గోవెల్ల	పొత్తూరి	— అయోధ్య, కడబిరుదుల, మంగనూళ్ళ, పేపాళ్ళ, గరిమెళ్ళ
పెందుర్తి	—	పొదిలి	— వేదనూళ్ళ
పెండ్యాల	— ఏనూరి, దేశట్ల	పొతకమూరి	—
పెద్ది	— గిజనోళ్ళ, బిజినోళ్ళ, పెరవలి, గిజబాల	పొసపాటి	—
పెణికలిపాటి	— కొలకుల	పొన్నమ	— పునుగోటి, రాజేంద్ర, పులిగోళ్ళ
పెమ్మసాని	— పొనుగంటి, వల్లుట్ల, ముసునూళ్ళ, ఎల్లుట్ల	పొట్ల	—
పేంపాళ్ళ	—	పోకూరి	— గంధపుసిరి
పేరము	— గంధపుసిరి, గజేందుర్ల	పోతూరి	—
పేరిని, పేరినేని	ఈతముక్కల	పోట్లు	— తాళ్ళూరి
		పోతినీడి	— బొప్పిర్ల, ధర్మాల్ల
		పోతున	— బోగోల
		పోతుమర్తి	—

గృహనామము — గోత్రము

పోతునూరి — పోగునూళ్ళ
పోయనూరి — పోగునూళ్ళ
పోలమూరు — అన్నంకుల
పోలినేని — కంచర్ల
పోలిన — మండిపూడి
పోలు — చెరకునూళ్ళ, పోగు నూళ్ళ
పోలుమిట్ట —
పోలూరి—పామునూళ్ళ, పామెళ్ళ, చెరుకునూళ్ళ
పోలేని — బాగోలు
పౌణ్రము —
బంగారుముక్కర —
బండారు — వల్లుట్ల, గురివెందల పాలెం
బండి — చెరకునూళ్ళ, తాడిపాళ్ళ, వల్లుట్ల, పమిడిపాళ్ళ, పాల నూళ్ళ
బండ్ల — వల్లుట్ల, వరినూళ్ళ
బండ్లమూరి — పాలుట్ల, చింత పాళ్ళ
బచ్చలకూర —
బట్టా — టంగుటూరు
బడె — అయ్యవార్ల

గృహనామము — గోత్రము

బత్తల — సుగమంచి
బత్తిని — ఈతముక్కల
బత్తినేని —
బత్తుల — చెరకునూళ్ళ; పోగు నూళ్ళ, మషూనాళ్ళ, రాగిపాళ్ళ, అమరావతి
బన్నూరు — నన్నూరు
బలుసు లేక బులుసు — యేరు వాకల
బల్లా — టంగుటూరు
బాగార — తులసినూళ్ళ
బాచనేని —
బాచిన — ముదునూళ్ళ
బానంగి — చేజెర్ల
బాపినేని — ముదవల్లి
బాయనేని — యెనగంటి
బాలిన — పెళ్లూళ్ళ
బిక్కిన — మునుకూళ్ళ
బిక్కి — తుమ్మెందల, నిడ ముక్కల
బిగ్గిన —
బిగ్గినేని —
బిలికలగూడూరు — చండూళ్ళ
బీంపాటి —

గృహనామము — గోత్రము

బుర్రా — మోపూళ్ళ
బుర్రనేని —
బువ్వా — మునుగోటి
బూరుగుపల్లి — చెన్నమళ్ళ
బెజవాడ — చంద్రూళ్ళ, సార నూళ్ళ
బెల్లము — పాలేటి
బెల్లముకొండ — రేషమల్ల, ముసునూళ్ళ, వజ్జనూళ్ళ
బైటీని —
బైరపనేని —
బొంతు — పోగునూళ్ళ
బేతిని —
బేరపిండి —
బొగడాల — శామంచుల
బొగ్గారపు — యవినిగోళ్ళ, తులసినీళ్ళ
బొజ్జా — అయోధ్య
బొడ్డపాటి — పులియేళ్ళ
బొద్దులూరి — శ్రీపాళ్ళ
బొప్పన — పేపాళ్ళ
బొబ్బా — చెన్నమల్లు, వల్లుట్ల
బొబ్బూబ్బరి — గంధపుసిరి, చెరకు నూళ్ళ

గృహనామము — గోత్రము

బొల్లి —
బొల్లు — కంచర్ల
బొమ్మలాపురి —
బొమ్మినేని — తాళ్ళూరి, కోవెల కుంట, వెరిపోళ్ళ
బొర్రా — చెరకునూళ్ళ, పాలపర్తి
బొల్లిని — తాళ్ళూరి, వర్నాటి
బొల్లినేని —
బొల్లింపల్లి — విప్పర్ల
బోడపాటి —
బోడాల — శ్యామంచుల
బోడి — వల్లుట్ల, చెరుకునూళ్ళ
బోడెంపూడి — వల్లుట్ల
బోనాల —
బోయపాటి — విప్పర్ల, మంగ పూడి
బోళ్ళ — రామకురి
బోళ్ళపూడి —
భావనేని —
భీమన — పోగునూళ్ళ
భీమనేని — మారుట్ల, పమిడిపాళ్ళ
భైరపు — మాదునూళ్ళ
భైరపూడి — కందనూళ్ళ, కందు కూరి

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
భోగపతి -	మచ్చా — కుందిరిపి
భోగవిల్లి - గంద్రాళ్ళ	మట్టికూట — విప్పర్ల, మేమెర నూళ్ళ
భోగినేని - పైడిపాళ్ళ	మట్లూరి — చెడిమెట్ల
భోగిరెడ్డి - పెంపాళ్ళ	మతుకుమల్లి — వూలుట్ల
మంగపాటి -	మద్దినేడి — ఇనియర్ల, పులిగోళ్ళ, టంగుటూరి
మంగమూరు -	మద్దిపాటి — పమిడిచుక్కల
మంగలపూడి -	మద్దినేని — జరకళ్ళు, ఇనియర్ల
మంచాల - పోగునూళ్ళ	మద్దిపట్ల — చెరుకూరి
మంచికలపూడి - మదమంచి, వల్లుట్ల	మద్దుకూరి — విప్పర్ల, వల్లుట్ల
మంచినీళ్ళ -	మద్దూరి —
మండవ - వేల్పూరు, విప్పర్ల	మద్దెన —
మండా - విప్పర్ల	మనుబ్రోలు — ఆరుట్ల
మండాది -	మన్నం — యీనిమర్ల (ఇనుమెళ్ళ)
మండూరి - మిరియాల	మన్నవ —
మందపట్ల —	మన్నెం, మన్నె, మన్నెము } అయోధ్య, గోగపూడి, రావిళ్ళ, పమిడిపాళ్ళ, అయినాళ్ళ, వేల్పుల
మందరపు —	
మందలి — తాడిపాళ్ళ	
మందలపు లేక మందడపు— పోగు నూళ్ళ, తాళ్ళూరు, విప్పర్ల	
మందాడి — పగిడిపాళ్ళ, ముటూన్నాళ్ళ, ముసునూళ్ళ	మరపట్టి —
మక్కెన, మక్కిన } మారుట్ల, అన్నంకుల	మరివాడ — ఏనూళ్ళ
	మర్రి — చండనూళ్ళ

గృహనామము — గోత్రము

మలసాని – శ్రీలక్ష్మి
మలినేని లేక మల్లినేని – ఇనుగంటి
మల్యాల లేక మల్లెల – యెనగంటి, గంద్రూళ్ళ
మల్లంపాటి, మల్లెంపాటి, మల్లెంపూటి } విప్పర్ల
మల్లాది – చిలకనూళ్ళ, పమిడిపాళ్ళ, శిలకోటి
మల్లిన – కంచర్ల
మల్లిపెద్ది – పోగునూళ్ళ
మల్లిని, మల్లెనేని } కంచర్ల
మహీరాపు –
మాకినేని లేక మాకినీడి – పూరిపాళ్ళ, గణపర్తి
మాగంటి – తాటిపాళ్ళ, తంగెళ్ళ, పాలపుగు, మహారాజుల
మాఘము –
మాచవరపు – జన్నిఆవుల, జవ్వాల, ఆరెనూళ్ళ
మాచినేని – యెనగంటి
మాచిన – మహారాజుల

గృహనామము — గోత్రము

మాదల – పోగునూళ్ళ, విప్పర్ల, నానూళ్ళ, యెనగంటి, పైనూళ్ళ.
మాదాళ – పగిపళ్ళ
మాదినేని – గణపర్తి, ధనెంకల (ధనికుల)
మాన – పెంజెళ్ళ
మానము – రేచెర్ల, పెంజెర్ల
మానికొండ – విప్పర్ల, తాళ్ళూరి
మాన్యము –
మారపాటి – వల్లుట్ల
మారనేని –
మారినేని –
మారాతి –
మారిన – ముదునూళ్ళ, ఏనూళ్ళ
మారిల్ల – దోసనూళ్ళ
మార్త –
మాలపాటి, మాలెంపాటి } తాళ్ళూరు
మిక్కిలినేని – ధాన్యాల, దానోలి
మినమలూరు – ఆరుట్ల
మిన్నగంటి – పగిడిపాళ్ళ, చెరకు నూళ్ళ,
మిరియంపల్లి – వల్లుట్ల

గృహనామము	గోత్రము
ముకుంద	కంచెర్ల
ముక్కర	
ముక్కమల్ల	
ముక్కామల, ముక్కాల	వల్లుట్ల
ముక్కాల	చెరునూళ్ళ
ముత్తలూరు	పచ్చనూలు
ముత్తా	
ముత్తాకెడ్డి	ధనియాకుల
ముత్తారపు	శింగకెడ్డి
ముతుకూరు	
ముత్తన	
ముద్దపాటి	కుందేళ్ళ
ముద్దిన్న లేక ముద్దని	చంద నూళ్ళ
ముద్దినేని	మానూళ్ళ
మునువా	
మున్నం	అయోధ్య
మున్నూరి	
ముప్పానేని	వల్లుట్ల
ముప్పారపు	ఎల్లుట్ల, పోగునూళ్ళ
ముప్పాళ్ళ	కులకోట, మారుట్ల, యంద్రూళ్ళ, చిలకోట.
ముమ్మనేని	తొడిపాళ్ళ

గృహనామము	గోత్రము
ముమ్మలనేని	చాగంటి, వల్లుట్ల
ముమ్మాకెడ్డి	రాచనూళ్ళ
మురగొండ, మురిగొండ	చుంద్రూళ్ళ, పసుపు నూళ్ళ, పరుసునూళ్ళ
ముర్రా	
ములకల	కోవెలకుంట్ల
ముల్లంకి లేక ముల్లంగి	కసిపట్లె
మువ్వా	మునుగోటి, మునిసిరి
ముసిన	
ముసునూరి	దోసపాళ్ళ
ముసుళ్ళ	
ముళ్లకూరు	ఈతముక్కల
ముళ్లపూటి, ముళ్లపూడి	చోలేటి, గంద్రాళ్ళ
మూగితి	వల్లుట్ల
మూగమముడి	
మొగమముడి	
మూలుపూరి లేక ములుపూరి	పోగునూళ్ళ
మెక్కిన	వల్లుట్ల
మెట్ట లేక మెట్ల	మూగోగుళ్ళ
మెడిబలిమి	
మెరప్పలె	
మెర్ల	చెనోళ్ళ

గృహనామము — గోత్రము

మేకల - ముంజిర్ల, నూగునూళ్ళ
మేకా - విప్పర్ల, వడిశాల,
తాళ్ళూరి
మేడసాని -
మేడికొండల - ననూళ్ళ
మేదరమెట్ల - తమ్మలూరి,
తంబునూళ్ళ
మేలసాని - తాడిపాళ్ళ
మైనేని - చెరకునూళ్ళ
మొక్కపాటి - పాలుళ్ళ
మొగతడికల - కంచర్ల
మొరపుపూడి }
మోరంపూడి }
మొగలపు -
మొరసు - వల్లుట్ల, చనూళ్ళ
మొవ్వా - మోవునూళ్ళ
మోటువర్తి -
మోదుపల్లి - తాళ్ళూరు
మోపర్తి - యేమునోళ్ళ, పిప్పర్ల
మోపూరి -
మోపెర్ల -
యంగల - పమిడిపాళ్ళ
యండపల్లి -
యండూరి -

గృహనామము — గోత్రము

యంత్రాతి - చెరకునూళ్ళ
యంత్లూరి - శిలకోటి
యంపరాల - వల్లుట్ల
యగుకులపాటి - వల్లుట్ల
యర్లగడ్డ - పొనుకునూళ్ళ
యర్లపల్లి - భీమవరపు,
ముటూనిర్ల,
పాన్పునూళ్ళ, మండపురి
యర్లపాటి - మషూనళ్ళ, పాము
నూళ్ళ
యర్లూరి - యేనూళ్ళ
యనమదల - వల్లుట్ల
యన్నం -
యన్నాది - చెరకునూళ్ళ
యరగంగుల -
యరగంట - చండూర్ళ
యరమాను - వేర్వాకల, యర్ర
పాళ్ళ
యర్రమనేడి } పాలుట్ల లేక
యర్రంనీడి } పోలుట్ల, వల్లుట్ల
యర్రా - అయోధ్య
యలమంచి - వల్లుట్ల
యలవర్తి - ముదునూళ్ళ, రేచర్ల,
పతకనూళ్ళ

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
యలసాని - విప్పర్ల	యేలేటి - వల్లుట్ల
యలాత్తి లేక యలమర్తి - పైడిపాళ్ళ, చంద్రపాళ్ళ	రఘుపతి - వల్లుట్ల
యల్లంకి - మండెపూడి	రత్నాల - రవవరపు - చీమకుర్తి లేక చిలంకుర్తి
యాదగిరి -	రాగు, రాగె } పగిడిపాళ్ళ
యాళ్ళ -	రాచకొండల -
యినకుర్తి లేక ఇనుకుర్తి -	రాచనేని — వల్లుట్ల
యినపకోళ్ళ - తాళ్ళూరి	రాతి —
యిరుగులపాటి - వల్లుట్ల	రాపర్ల — కంచర్ల
యిరువులపాటి - చెరకునూళ్ళ	రామపట్టి —
యెగటేల -	రామసాని — తాలూరి
యెరుకులపాటి - వల్లుట్ల	రామిడి —
యెర్నేడి - పానుకుర్ల	రామినేని — వల్లుట్ల, యినకంటి, ధాన్యాల, అయినూళ్ళ
యెలివెల - ముసునూళ్ళ	రాయంకి — యనగంటి
యెల్లిన -	రాయపాటి — నిట్టాళ్ళ
యలకూటి -	రాయపూడి - నూళ్ళ
యండపలియార్ -	రాయనేని —
యేజెళ్ళ లేక యేజెండ్ల - జన్నా వుల, చిరుమామిళ్ళ	రాయనోటు — కంచెర్ల
యేటికూర - ఆరుట్ల	రాయల - పైట్టునూళ్ళ
యేటుకూరి -	రాయల్లి — పేరాల
యేనుగుల - ఎనూళ్ళ	రాయవరపు లేక రాయారపు
యేర్పన -	
యేర్లగడ్డ - రేచెర్ల	

గృహనామము — గోత్రము.		గృహనామము — గోత్రము	
రాయా — మదనోళ్ళ, వీరంకుల,		లంకలపల్లి — చెరకునూళ్ళ	
	మునగనూళ్ళ	లగులపాటి	శామంచుల
రాయిన — కంచర్ల, జన్నావుల		లగడపాటి	
రాయపు — యాతనూళ్ళ,		లక్కపురము —	
	పోగునూళ్ళ	లకుంసాని — తాడిపాల	
రాలి — కంచెర్ల		లాకపూటి — మహారాజుల	
రావి — మూగేము, వీరంకుల,		లింగం — పేపాళ్ళ	
	కంచెర్ల, చెరకునూళ్ళ,	లింగినేని — పమిడిపాళ్ళ	
	వల్లుట్ల, పోలోళ్ళ	లింగుట్ల — ఎల్లుళ్ళ, పేరాల	
రావిపాటి — తాడిపాళ్ళ		లిబ్బా — వల్లుట్ల	
రావుల — లోకపాల, జనకనూళ్ళ		లుకుళము —	
రావూరి — పాపిల్ల, పమిడిపాళ్ళ,		లెక్కల —	
	దామునూళ్ళ, గుంటూరి,	లేళ్ళ — శిలకోటి, చిలకనూళ్ళ	
	కాకితాల	వంకలపాటి — పాలుట్ల	
రావెల — పెట్టునూళ్ళ		వంకాయల —	
	(పొటూన్నారు)	వంకాయలపాటి — మార్థుట్ల,	
రావెళ్ళ — ఏచెర్ల, వల్లుట్ల, ఆనాల			వల్లుట్ల
రాసుపల్లె — కండగడ		వంకినేని —	
రాళ్ళపల్లె — కంచెర్ల		వంకి — చెన్నుమల్లు	
రిమ్మలపూడి — సంరక్షకుల		వక్కలగడ్డ —	
రేగుల —		వంటాల —	
రేవుబతి —		వంటికొండ —	
రెడ్డి — రంగునూళ్ళ		వంటిపిల్లి — చెరకునూళ్ళ	
లక్కమసాని — ఆరుట్ల		వకుళము —	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
వర్ధుల — వల్లుట్ల	వాకలపూడి — గోగునేని
వట్టికూటి — కొమరినూళ్ళ, చిలకోటి	వాగేపల్లి — రాపాళ్ళ
వట్టిగుంట — యేరువాకుల	వాసిరెడ్డి — వల్లుట్ల
వట్టిగుండాల — రఘుపల్లె	వింజము — చెరకునూళ్ళ, ఘువు నూళ్ళ
వడ్డి లేక వడ్డె —	వింతల —
వడ్లది — చెరునూళ్ళ	విప్పర్ల — లేపాక్షి, పద్మావతి, వల్లుట్ల
వడ్లపూడి —	
వడ్లమూడి — గరిమెళ్ళ, రేచెర్ల, గోగునూళ్ళ, విప్పర్ల	విరియాల — విప్పర్ల
వడ్లపల్లి —	విరిప్పిని —
వత్సల —	వీరెల్లి / వీరవల్లి } దవనూళ్ళ
వజ్ర — తాటిపాళ్ళ	వీర్లుపల్లి —
వలపల్లి —	వీరగంధ — ధాన్యాల, దానూళ్ళ
వల్లెపల్లి —	వీరపనేని —
వల్లంకి — మండెపూడి	వీరమాచనేని — దాసునూళ్ళ
వల్లభనేని — దానెల్ల, పమిడిపాళ్ల, చెన్నమల్లు, కంచెర్ల, ధర్మాళ్ళ, దేశట్ల	వుప్పలపాటి — చిరుమామిళ్ళ, నూరెళ్ళ
	వుప్పుటూరి — చెరుకునూళ్ళ
వల్లభరెడ్డి — ధాన్యాల	వుయ్యూరు — జిల్లేళ్ళ
వల్లూరి — పసుపునూళ్ళ, మారుట్ల, విప్పర్ల	వులవపల్లె —
	వూరుమలుపూరు —
వల్లూరిపల్లె —	వెంటూరి — మేడిపాళ్ళ
వసంతం — మల్లట్ల, మడమంచి, దానోళ్ళ	వెనిగళ్ళ — చందనూళ్ళ, చంద్రూళ్ళ

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
వెదుళ్ళ — కందిసీళ్ళ	వైనావా —
వెన్నం — రేచెర్ల	వోలేటి — పమిడిపాళ్ళ, వల్లుట్ల
వెన్నన — పైడిపాల	వొబిలినేని —
వెలగపూడి — చెన్నమల్లు	వైట్ల — కస్తూరి
వెలనాటి —	వెంటూరి — పడిపాల
వెలగా — వల్లుట్ల	వోగిరాల — వల్లుట్ల
వెలమాటి — పులిగోళ్ళ	వోగూరు —
వెలివోలు — వల్లుట్ల	శన్న —
వెలినెల —	శరణు — విప్పర్ల, పమిడిపాళ్ళ
వెలిచేటి — కందాళ్ళ	శాఖమూరి — అయోధ్య
వెల్లంకి — పువ్వాడ, మండెపూడి, శిరిమువ్వల, శ్రీవత్స	శావర్తి —
వెల్లటూరు — చంద్రూళ్ళ	శాశిపాటి — పురినోళ్ళ
వేజెండ్ల — చిరుమామిళ్ళ, జన్నోలి	శింగారపు — చెరకనూళ్ళ, గుడిపాడు
వేదగిరి —	శీకారి —
వేమన —	శుద్ధపల్లె — పట్టునూళ్ళ (పొట్నూరు)
వేమినేని — ధనెంకల	శ్రీపాటి —
వేములు — మినకంటి, ననూరు	సంక్రాంతి — మన్యాల (మన్నిల)
వేములపల్లె — పైడిపాళ్ళ	సందడి — విప్పర్ల
వేమూరి — వల్లుట్ల, మగనూళ్ళ	సందిరెడ్డి — పట్టునూళ్ళ
వేలూరు — శ్యామనోళ్ళ	సకుర్తి — తాళ్ళూరి
వేసంగి, యాసంగి } గురిజాల	సజ్జా లేక సెజ్జా — పైడిపాళ్ళ
వైకుంఠము — పచ్చాళ్ళ	సత్తనగారి —

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
సనకా — సింహసాల	సింగమనేని — ఎల్లుట్ల, జిన్నోలి
సనగొండ —	సింగము —
సన్నపనేని —	సింగు — వల్లుట్ల
సన్నపరెడ్డి — సన్నూళ్ళ	సింహాద్రి — మాదాల
సప్పడి లేక చప్పిడి	సిరిపురము —
సమ్మోట —	సుంకర — విప్పర్ల, నంబుళ్ళ, ముని గోళ్ళ, కడబిరుదుల
సయింపు — పాలేటి	సుంకవల్లి — మారుట్ల
సరపిన —	సుఖవాసి — సందెపూడి
సరుకూరి —	సూతరకుంట —
సరుపూటి — ఆవులపురి	సూది — విప్పర్ల, నంబూళ్ళ, మునిగోళ్ళ
సాకిని —	సూదులకుంట — నడిపాళ్ళ
సాకినేని —	సూరకొండల —
సాకెన్న —	సూరపనేని — పమిడిపాళ్ళ, వల్లుట్ల, తాడిపాళ్ళ
సాగి లేక చాగి — విప్పర్ల	సూరనేని —
సాగినేని — పెరుమాళ్ళ, పమిడి చుక్కల, దాసునూళ్ళ	సూర్యదేవర — విప్పర్ల
సాదినేని — దాసుళ్ళ	సూర్రెడ్డి — పెంపోళ్ళ, చెన్నమల్లు
సాదిరెడ్డి —	సెప్పల్లి — వల్లుట్ల
సాధు —	సేలంనేని —
సానిపిల్లి — కొమరాల	సేలం —
సాపినేని —	సోంపల్లి — యనగంటి, కొలుకు నూళ్ళ. పనుకునూళ్ళ, పమిడిపాళ్ళ.
సానిపిని —	
సామినేని — పసుసూళ్ళ, దానూళ్ళ	
సాయపనేని — మాదాల	

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
సోకిన —	సూరపనేని —
సోమర — కాచుట్ల	స్వర్ణ — నాయనేని, నాదింట్ల
సోమంచి —	స్వర్ణపనేని —
సోమూరి —	హనుమార — చంద్రూళ్ళ

మరికొన్ని గృహనామములు – గోత్రములు.

అంచె – తోడిపాళ్ల	ఓడ్డె – కల్లుట్ల
అడుసుపల్లె – నాదెండ్ల	ఓరుగంటి – యేమునూళ్ళ
అత్తోట – అయోధ్య చెరకునూళ్ళ	కంటు – గంధసిరి
అన్నంగి – పసుపిడిపాళ్ళ, పెండ్లెళ్ల	కంటం – పులిగోళ్ళ
అన్నాబత్తుని – కొమరపూడి	కంది –
అప్పసాని – మంగనూళ్ళ	కందుల – యెరిశెట్ల
అబ్బినేని – దేశట్ల	కందెప – పేపాళ్ళ
అభినేని – మురుకుట్ల	కంభంపాటి – పసుపిడిపాళ్ళ
అమ్మ – తాడిపాళ్ళ	కట్లమూడి – పోగునూళ్ల
అయినంపూడి – చెరకునూళ్ళ	కమ్మవార } బొమ్మనూళ్ళ, మారుట్ల!
అవిరినేని – పాలేటి	కమ్మ } కొత్తనూళ్ళ
అచంట – పాలుళ్ల	కరి – చెనుమ్నోళ్ళ
అయమళ్ల – వవనూళ్ళ	కలపాల – గంపమ్రోళ్ళ
అరెకట్ల – పసుపిడిపాళ్ల, పాలుళ్ల	కాకాని – తాళ్యూరి, కనిపర్తి
అలమందల –	కాకు } పులియేళ్ళ
అలూరకం – ధాన్యాల	కొక్కు }
అవుల – పోగునూళ్ళ	కామిరెడ్డి – రేచెర్ల
ఇనుకునూళ్ళ – చుంద్రూళ్ళ	కారసాల – యేమునూళ్ళ
ఈధర – జొన్నెల్లి, జన్నావుల	కావూరు – అరెకట్ల
ఈవూరి – రేచెర్ల, పేపాల	కాసుల – పొన్నపల్లి
ఉప్పుటూరి – చెరకునూళ్ళ	కిడునూరి – చివలాటి
ఎరకిపాటి – చండూర్ళ	కూకట్ల – వల్లుట్ల

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
కూవంనేని - వల్లుట్ల, కనుపర్తి. యేమునూళ్ల	గడిగొట్టు - పమిడిపాళ్ల
కూరపాటి - వల్లుట్ల, పసుపునూళ్ళ	గణపవరపు - వల్లుట్ల
కేసరినేని - పులిజేళ్ళ	గణేశరు - యేమునూళ్ళ
కేసారపు - వల్లుట్ల	గవిరినీడి - వల్లుట్ల
కొటారి - దేశట్ల	గార్లపాటి - పమిడిపాళ్ల
కొండుబత్తిని - పోగునూళ్ల	గుండారపు - పమిడిపాళ్ల
కొండేటి - కడిమిశెట్ల	గుండ్లపల్లి - గురిజాల
కొణకంచి - చండూళ్ల	గుణం - పమిడిపాళ్ల
కొమ్మరాజు - పమిడిపాళ్ళ	గుత్తికొండ - కోనంకుల, పమిడి పాళ్ళ చెరకునూళ్ళ
కొరనగుంట - చెరకునూళ్ళ	గుమ్మడమూరు -
కొరిటాల - మేరువుల పులిచేళ్ల	గురాల - వీరట్ల
కొయ్యలమూడి - వాచెంద్ల	గూడూరి - తాడిపాళ్ళ, కంచెర్ల
కొరివి - విప్పర్ల, పమిడిపాళ్ళ	గూడవాటి - ధాన్యాల
కొలసాని - తాటిపాళ్ల	గొనెగర - యేమునూళ్ళ
కొల్లిపర -	గొనపూడి - మినుమునూళ్ళ
కోంపల్లి - పమిడిపాళ్ళ, చంద్రూళ్ళ, చిరినూళ్ళ	గోవాడ - వల్లుట్ల
కోటపాటి - వల్లుట్ల, గుంటూరు	గోవిందు - పమిడిపాళ్ళ
కోటు - రేబాల	గోళ్ళ - యినగంటి
క్రేవి - జన్నాలి	చంద్రపాటి - పసుపునూళ్ళ
క్రొత్తపల్లి - చంద్రూళ్ల, పాలుట్ల. చెరకునూళ్ళ	చమళ్ళమూడి - వల్లుట్ల
ఖణంతు - చెనూళ్ళ	చల్లపల్లి - రేచెర్ల
గంగిశెట్టి - పసుపునూళ్ళ	చాకరాజవేములు -
గండు - మదిపెల	చింతపట్ల -
గండ్రల -	చిగురపాటి - కనుమునూళ్ళ
గట్టు - చెరకునూళ్ళ	చిటి -
గడి - కాచిసాళ్ల	చిట్టిశేని - ఫసనూళ్ళ, పచ్చంకుల
	చిమ్మిలి - నల్లికట్ల
	చిరి - పోగునూళ్ళ

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
బిలంచిని - తాడిపాళ్ల	నూతి - వల్లుట్ల
బిలమకూరి - చెరుకూరి	నూతులపాటి - యినగంటి
చెరుకుమల్లి - దేశట, చెన్నమల్లు	నెక్కలపూడి -
చెలసాని - పమిడిపాళ్ళ	నెమలిపురి -
చొప్పన -	పత్తిపాటి - ఇప్పుటూరు, విపనీల, తోటపల్లె, రేగుబాళ్ళ, చామంద్ల
జాగర్లమూడి - చెరకునూళ్ళ	పనకల - కొండూళ్ళ
జలం - పాలేటి	పసల - కంచర్ల
జాలాది - అబ్బూచారి	పిన్నింటి - చెన్నమల్లు
జూజూరి - శ్యామంచుల	పెంచెల - కొండమూరి
జూపల్లె -	పెడిపల్లి - వల్లుట్ల
తోట్లవుల - వల్లుట్ల	పెదళ్ళ - పమిడిపాళ్ళ
తోళ్ళ - రేచెర్ల	పెనుమచ్చ - చందనూళ్ళ
దాదినేని - కాకినూళ్ళ	పెరవలి - చుండూళ్ల
దాము - వల్లుట	పొందూరి - జోనంకుల
దాయచర్ల - విప్పర్ల,	పొట్టు -
దుర్గం - దుద్దెంపూడి	పొదిలపల్లి -
దూదిపాళ్ళ } తడమట్ల, ధూళిపాళ్ళ } కంచెర్ల	పొన్న - పోగునూళ్ళ
దొంతినేని - మోనూళ్ళ	పొన్నెగంటి - పులివేళ్ల, పోగునూళ్ళ
దోమాలపాటి - చండూళ్ళ	పొంకంటి - విప్పర్ల
దోవంటి -	పోచినేని -
నడింపల్లి - కణకంచి	పోతిని - వల్లుట్ల, పేపాళ్ల, పోగునూళ్ళ
ననూరి - పమిడిపాళ్ళ	పోతురాజు - పమిడిపాళ్ళ
నర్రపాటి - ధాన్యాల	పోలవరపు - కడబిరుదుల
నలజాల - కలియపాల	పోసాని - కొండచాల
నాగబోయిన - వల్లుట్ల	పోనం - పునుగోటి
నాతాని - యినగంటి	బండారుపల్లి - గురిజాల, మానేపల్లి
నిడమానూరు - చెరకునూళ్ల	బంధనీడి - పునుకునూళ్ల
నీలూరి - శ్రీపాల	

గృహనామము — గోత్రము	
బబ్బూబరి - విప్పర్ల	
బల్లెద్దుల -	
బాలా -	
బాలినేని -	
బావన - ధాన్యాల	
బుడి - తాడిపాళ్ళ	
బూదాటి - అనుముక్కల	
బేతపూడి - వల్లూట్ల	
బొంతుల - పోగునూళ్ళ	
బొందలపాటి - వల్లూట్ల, వినుకొండ	
బొక్కళం - పమిడిపాళ్ళ	
బొట్ల, బోట్ల } కొమరవోలి	
బొడ్డు - కంచర్ల	
బొప్పూడి - విప్పర్ల	
బొల్లు - విప్పర్ల	
బోధనపాటి - పాలేరు	
బోయిడి - చన్నాళ్ళ	
బోళ్ళ - శ్యామంచుల	
బ్రహ్మసాని - ముసునూళ్ళ	
భట్టిప్రోలు -	
భీమ - కోమట్ల	
భీమరెడ్డి - పరిటాల	
మంచినీళ్ళ - కొమరవోలు	
మందడి -	
మందపాటి - వల్లూట	
మదమంచి - తాళ్ళూరు	
మదమనేటి -	

గృహనామము — గోత్రము	
మద్దాల - విప్పర్ల, తాడిచెర్ల	
మద్ది - తాడిపాళ్ళ	
మద్దినేని - మానూళ్ళ, మమూళ్ళ	
మదిపాటి -	
మద్దిరాల - మారుట్ల, వల్లూట	
మహారవుతు - దేశట్ల	
మాకినేని - చెన్నమల్లు, దేశట్ల, పూరి పాళ్ళ, పేరినూళ్ళ	
మాగులూరు -	
మారుపూడి - దానోళ్ళ, చానుళ్ళ	
మామిళ్ళపల్లి - మోదుగునూళ్ళ, తూమాటి	
మావులూరు - అయినోళ్ళ	
ముంగర - రేచెర్ల	
ముండ్ల - వేయినూళ్ళ	
ముండ్రూరి - యేడిపల్లె, యేటిపోల	
ముత్తిని, ముత్తినేని } మేడాల	
ముత్యాల -	
ముప్పరాజు - ముమూళ్ళ (ముసునూళ్ళ)	
ముమ్మన - పసుపునూళ్ళ	
మురకొండం - పరసునూళ్ళ, మండె పూడి	
ములుగూరు -	
మెరంపల్లె - పమిడిపాళ్ళ	
మేడూరి - చెన్నమల్లు	
మోవులూరి -	
మైలేటి -	

(8) కమ్మవారి పుట్టుపూర్వోత్తరాలు

గృహనామము — గోత్రము	గృహనామము — గోత్రము
మొటపర్తి -	వీరులపల్లె - చెన్నమల్లు
మొలకలపల్లి - వల్లుట	వీరెల్లి - దవనూళ్ళ
మోటూరి - దేశట్లు	వుగ్గం - ధనంకుల
మోదుకూరి - మాణిక్యాల, మహరాజుల	వుట్లపల్లి - అన్నంకుల
యడవల్లి - పమిడిపాళ్ళ	వూట్ల - పోగునూళ్ళ
యద్దనపూడి - విప్పర్ల	వెలమాటి -
యలవర్తి - రేచెర్ల, ముసునూళ్ళ, పతకనూళ్ళ	వెల్లినేని - పాన్పునూళ్ళ
యనగంటి - చెన్నూళ్ళ, యినగంటి	వేముపాటి - పమిడిపాళ్ళ
యెర్లినేని - వల్లుట, పొట్నూళ్ళ, పాను గోటి	వెలిగండ్ల - చంద్రూళ్ళ
యెలినేని - వెయినూళ్ళ	వొద్దనేని -
రాగిపాటి } నిట్నూళ్ళ రావిపాటి }	వెంపటి - మూలాక్ష
రాచ - పమిడిపాళ్ళ	శలంపల్లి - పావాల
రాళ్ళ - వల్లుట	శానంపూడి - ముప్నాళ్ళ
లంక - చెన్నమల్లు, నిడమనూరి	శింపాటి - విప్పర్ల
లావు - చెన్నమల్లు	శ్రీధర - బుడమునూళ్ళ
లింగా - కంచర్ల	సందిపాటి - పేపాళ్ళ
వడ్డల్లి - పేపాళ్ళ	నబ్బినేని - నిడుమోలు
వడ్లపట్ల -	సల్లపనేని - రేచెర్ల
వాకా - వల్లుట్ల	సింహంపాటి - వరిపాళ్ళ
వాయలచర్ల - విప్పర్ల	సూరా - విప్పర్ల
విక్రం - యినుకునూళ్ళ	సూరాబత్తిని - పమిడిపాళ్ళ
వీరభద్రం - ఆరుట్ల	సూరి - పమిడిపాళ్ళ
వీరమంచ -	సూరే - యేటుకూరు
వీరమాస - యేరువాకల	సేకూరు -
	సోమిశెట్టి - శెట్నూరు
	సోమారపు - ఆరెనూళ్ళ

ఇందలి పచ్చంకుల గోత్రీకులగు చిట్టినేనివారు, జోనంకుల గోత్రీకులగు పొందూరివారు, కోనంకుల గోత్రీకులగు గుత్తికొండ

వారును, ధనంకుల గోత్రీకులగు వుగ్గంవారు, అన్నంకుల గోత్రీకులగు వుట్లపల్లివారు ఆదిలో వైశ్యవర్ణమువారుగా కనబడుచున్నారు.

ఇన్లే అన్నంకుల గోత్రీకులగు పోడూరివారు, కనుమూరివారు, పాలకులగోత్రీకులగు జంపనివారును, కులకోటగోత్రీకులగు ముప్పాళ్ళ వారును, గనికులగోత్రీకులగు త్రిపురనేనివారును, కోమటి, కోమటినీడు గృహనామస్థులును ఆదిలో వైశ్యవర్గమువారైయుందురు. (ఈ గృహనామ, గోత్రీపట్టిక క్రమమహారాజుపత్రిక, దేవరపల్లివారి వంశచంద్రిక మొదలగు గ్రంథములనుండి, సిచ్చుకుంటలవారికడనున్న తాళపత్రములనుండి సేకరించబడినది.

ఇందు జేరని గృహనామములును, గోత్రనామములును, కొన్ని యుండును. ఇందుగల గృహనామస్థులలో పరుచూరివారు కొందఱు మల్లిపెద్దివారుగను, కొందరు కుడితిపూడివారుగను మారిరని యను శ్రుతముగా వినవచ్చుచున్నది. వీనికిగాథలు కలవు. పరుచూరివారిలో నొకాయన. యొకానొక పంక్తిభోజనమున వడ్డన చేయుచుండగా, మల్లి, మల్లిరావోయి మల్లిపెద్దిరాయుడా యని యచటివా రెవరో పిలిచినట్లును, నాతని కదే యింటిపేరయ్యెననియు, నన్లే యొకరు గేదెలకు కుడితిపోయుచుండగా నన్లే కుడితిపూడి యని యెవరో ప్రసిద్ధపురుషులనగా నదియే వాడుకయై గృహనామమయ్యెననియు చెప్పుదురు. ఈ మూడు గృహనామస్థులకు గోత్రమున్మాత్ర మొకటిగనే యుండుటవల్ల (పోగునూళ్ళ గోత్రము) యీగాథలలోగూడ కొంత సత్యముండకపోదు.

ఇన్లే వాసిరెడ్డివారి పూర్వనామము బోడెపూడివారనియు జెప్పెదరు. ఈ రెండు శాఖలవారికి గోత్రీము వల్లుల్ల యగుట నించుగూడ సత్యముండును. ఆలంవారినుండియే పెమ్మసానివా రేర్పడిరని లోగడ నుడిసితిమి.

కమ్మవారి మూలపురుషులు.

(1) దుర్జయ మహారాజు.

ఈయన క్రీస్తుపూర్వమే యనేక శతాబ్దులక్రిందటినుండియున్న హైహాయవంశరాజులలో నొకడు. సాగివారి శాసనాలలో నితడు హైహాయ వంశీకుడనియే యున్నది. పురాణములలో ముఖ్యముగా కూర్మపురాణమున నీ దుర్జయరాజు చరిత్ర వివరింపబడి యున్నది.. ఈతనితండ్రి అనంతుడు. తాత వీతిహోత్రుడు. వీతిహోత్రుని తండ్రి కార్తవీర్యార్జునుడు. ఈతడు హైహాయవంశములోని వాడు. మాహిష్మతీపురమునందు ఈ హైహాయవంశరాజులు పాలించుచువచ్చిరి. త్రిపురిపార్శ్వములందు తర్వాత పాలించిరి. పలనాటిలో 12వ శతాబ్దిని పాలించిన అనుగురాజు పూర్వీకులలో సహస్రార్జునుడన్నవాడు త్రిపురిలో పాలించెను. అతనికి 7వ పురుషాంతరమువాడే అనుగురాజు. ఆంధ్రదేశములో పాలించిన దుర్జయాన్వయులు అందరును కాకతీయులును, హైహాయవంశీకులని చెప్పుకొనిన పంచధార్లు, కోనసీమ, పలనాటిరాజులును యీ మహారాజు వంశీకులేనని చెప్పవచ్చును. వీరంద రన్యోన్యసంబంధము లొనర్చుటయే గాక, సూర్యవంశీకులగు చోడరాజులతోను, చంద్రవంశీకులగు చాళుక్యులతోను కమ్మరాష్ట్రమున సంబంధములు చేయుచుండిరి. తుదకు మతాంతరభేదములనుబట్టి, వారివారి హోదాలనుబట్టి కమ్మ, వెలమ, రాచవారలుగా చీలిపోయిరి. రెడ్లకు మూలపురుషులగు రాష్ట్రికూటరాజులతోగూడ వీరికి సంబంధములుండెను.

(2) కరికాలుడు.

ఈయన సూర్యవంశోద్భవుడని పెక్కుశాసనములందున్నది. ఇతడు దాదాపు 3వ శతాబ్దిని ఒరయూరు రాజధానిగా పాలించెను.

గావేరీనదికానకట్ట కట్టించి యచట వ్యవసాయమును వృద్ధిజేసెను. ఆంధ్రదేశమునుగూడ నితడు జయించెను. పొత్తపి మున్నగుచోట్ల నరణ్యములను కొట్టించి యీయన గ్రామములను నూతనముగా కట్టించెను. ఈయన చరిత్ర సిలప్పాదికారము మున్నగు ప్రాచీన తమిళ గ్రంథములు తెలుపుచున్నవి. త్రిలోచనపల్లవుని జయించిన కరికాలు డేమొదటి కరికాలుడో తర్వాత వచ్చినవాడో తెలియుటలేదు. ఈతడు 101 శివాలయములను కట్టించెనట. కొన్ని తటాకములను త్రవ్వించెను. ఈయన చాల బ్రాహ్మణాగ్రహారములిచ్చెను. అందులో పుష్పగిరియొకటి - న్యాయపల్లి మరియొకటి. ఆంధ్రదేశములోనే పుష్పగిరి, కమలాపురము, కొండూరు, యర్రగుడి, చడిపిరేల, పట్టపు రావి, గుల్లమల్లి, లేమల్లి మున్నగు గ్రామములలో నీతడు దేవాలయ ములు నిర్మించెనని లోకలు రికార్డులందున్నది. ఇందు ఒకవేళ రెండవ కరికాలుడు కట్టించినవి కొన్నియుండును. ఇతడాంధ్రచోడు లందరికిని (పొత్తపి, కమ్మనాటివారు) మూలపురుషుడు. ఈయన వంశములో మహిమానుడు, రెండవకరికాలుడు, తొండమానుడు, దాశవర్మ యనువారు జనించి ప్రసిద్ధిచెందిరి.

రెండవ కరికాలుని వంశమున తెలుగుబిజ్జన 10వ శతాబ్దిలో జనించి మిక్కిలి ప్రసిద్ధికివచ్చెను. పూండూరు మున్నగు యుద్ధము లలో పరాక్రమము జూపెనట. ఈతడు పశ్చిమచాళుక్య సోమేశ్వర చక్రవర్తి 1కి సామంతుడు.

కమ్మవారి బిరుదావళి.

నేటి కమ్మవారి పూర్వీకులు రాజు, రెడ్డి,నాయకుడు, నాయుడు నేని, నీడు, చౌదరి, వర్మ శబ్దములు ప్రాచీనమునుండియు వాడుకొన్న దృష్టాంతములు లభించుచున్నవి. లోగడవ్రాసిన నిదర్శనములుగాక,

యీక్రింది విషయములు గమనించిన నీవిషయము సత్యమని ధృవ పడును. కమ్మవారి గృహనామములలో కొమ్మరాజువారు, కొసరాజు వారు, పోతురాజువారు, ఇప్పటికినుండి వారి రాజశబ్ద వాడుకను తెలుపుచున్నవి. వారి పూర్వీకులొనర్చిన రాజ్యపాలననుబట్టియె యిట్టివి ధరించియుందురు. వర్మ శబ్దము భూపరిపాలకులైన అన్నివర్ణ ములు ధరించుచువచ్చిన దృష్టాంతములు శాసనములందు కాననచ్చు చున్నవి. అట్లే కమ్మవారి పూర్వీకులు ధరించిరనవచ్చును. "వర్మాంత నామాషినరేంద్రచిహ్నమ్" అనునది ప్రమాణముగనయ్యెను. శాలం కాయన, విష్ణుకుండి, పల్లవ, చోడ, చాళుక్య, యిక్ష్వాకు వంశము లందు చోడ, ఆనందగోత్రిజ, కదంబ, గంగరాజవంశములందరు దీనిని వాడుచువచ్చిరి. వర్మ శబ్దమునకు కవచాదులను ధరించువాడని యర్థము. రెడ్డిశబ్దము కమ్మవారు వాడుకొనుచున్నట్లు కమ్మవారిలోని యనేక గృహనామములు సాక్ష్యమిచ్చుచున్నవి. వాసిరెడ్డి, తమ్మా రెడ్డి యిత్యాదులు. ఇది జేపు శబ్దముయొక్క పరిణామమని నా తలంపు. రాట్ అను సంస్కృతశబ్దమునుండి క్రమముగా వచ్చినది. ఇప్పటికిని రెడ్డిశబ్దము గ్రామ యజమానులకు కొన్నిచోట్ల వాడు చున్నారు. నాయకశబ్దము సేనానాయకార్థమున పూర్వకాలమునుండి యన్ని తెగలవారును వాడిరి. రెడ్డిశబ్దము రట్టడి మున్నగుపేర్లతో నొక అధికారచిహ్నముగా నితరులుగూడ వాడియున్నను, క్రిమ ముగానది రెడ్లకు కులసంజ్ఞగా అమలులోనికివచ్చినది. ఇది దాదాపు 11వ శతాబ్దినుండి వచ్చెననవచ్చును. రట్టగుడులనువారు రాజులే?

ఇట్లే చౌదరిశబ్దముగూడ గ్రామ పెత్తనదారు లేక చౌత్ మున్నగు పన్నులవసూలుచేయువాడను నర్థమున దేశములో వాడు కకువచ్చెను. ఈ చౌదరి బిరుదము హిందూదేశములో చాలవర్ణ ములవారు, Branch Library, Gurdugolanu. వాడుకొనుచువచ్చినను,

Under the Control
LOCAL LIBRARY AUTHORITY
DISTRICT.
209

ముఖ్యముగా కమ్మరాష్ట్రములో కమ్మవారే వాడుచువచ్చిరి. రెడ్లు రెడ్డిబిరుదమునే వాడుచున్నారు. ఇతరప్రదేశములలోని కమ్మవారు నాయక శబ్దార్థముకొందనే నాయుడు బిరుదమును ధరించుచున్నారు. ఈది ప్రాచీనకాలమునుండి వచ్చుచున్నది. 11వ శతాబ్దినుండి గల శాసనములందిట్లే వాడబడినది. రాజశబ్దము ధరించినవారి బంధువులే నాయుడుశబ్దము ధరించిన దృష్టాంతములను లోగడ తెలిపితిమి. దుర్జయాన్వయులలో కొందరు రాజశబ్దమును, కొందరు నాయుడుశబ్దమును ధరించుచున్నట్లుగూడ లోగడ చెప్పబడినది. వారివారి సోదాలలో గల వ్యత్యాసమే దీనికి కారణము. ఇక నేని, నీడు శబ్దములుగూడ రాజశబ్దార్థమునే తెలుపుచున్నవి. ఇవి కమ్మవారి పేర్లలోను, యింటిపేర్లలోను అసంఖ్యాకముగానుండి కమ్మవారు ప్రాచీనకాలమునుండి రాజవంశీకులే ననుటకు గుర్తుగానున్నవి. ఈ గృహనామములు, పేర్లు 11వ శతాబ్దినుండి శాసనములందు కనబడుచున్నవి.

ఈ శబ్దముల యుత్పత్తిని గురించి యిచట విస్తరింపజాలము. కమ్మవారాదినుండి వానిని వాడిరని చెప్పుటయే యిచట కావలసిన విషయము. కమ్మవారి గృహనామములలో ఆలము, ఏనుగుల, కత్తి, కటారి, వీరమంచ, వీరమాచనేని, దండు మొదలైనవి యుండుట వల్ల కమ్మవారు పూర్వము కేవలము కాపువృత్తిలోనేగాక, యుద్ధాది కార్యములందు పాల్గొన్న క్షత్రియవీరులనుటకు చిహ్నములుగా నిలచియున్నవి.

కమ్మవారిలో అయోధ్య, రఘుపల్లె, శ్రావస్తి, దశరథ, రాజేంద్ర, రఘుపతి, గృహనామములు లేక గోత్రములు కలవారున్నారు. ఇవి వారి పూర్వస్థానములను, వారి వంశములను వివరించుచున్నవి.

ఈ గోత్రములందును, మతప్రాబల్యము గనబడుచున్నది. శైవ, వైష్ణవమతములు స్వీకరించిన కొందరు కమ్మవారు పద్మావతి, శ్రీవెందల, శ్రీపర్తి, శ్రీలక్ష్మి, మాచేడు, శివలీల లేక శివనీల, శ్రీకంత, పొన్నపాల, మల్లెపువ్వుల, మొగలిరేకుల గోత్రములు ధరించిరి. ఇవి వీరశైవ, వీరవైష్ణవ మతప్రాబల్యకాలములలో నేర్పడి యుండును. కమ్మవారిలో కొందరు దేసట్లు (దేశిశెట్లు) గోత్రములుగల వారున్నారు. వారాకాలపు దేశిశెట్లుగా వ్యవహరించియుందురు. వెలనాటిరాజుల బంధువులలో నిట్టి శెట్టిబిరుదాంకితులు కనబడుచున్నారు. కమ్మవారిలో మిధునకుల, పాలకుల, అన్నంకుల, కొలకుల, గనికుల, వీరంకుల గోత్రీకులున్నారు. కులశబ్దాంత గోత్రములు వైశ్యులకున్నందున, వీరందరి పూర్వులు వైశ్యశాఖనుండి వచ్చిన వారని తోచుచున్నది.

ఆచారములు - శాఖలు - జనసంఖ్య.

కమ్మవారిలో నిష్ఠుడు జమీందారీకమ్మ, పెద్దకమ్మ, చిన్నకమ్మ, గండికోటకమ్మ, గంపకమ్మ, మూచకమ్మ, యిల్లువెల్లనికమ్మ, కూచికమ్మ, కుడిపైటకమ్మ, ఎడమపైటకమ్మ, బంగారుకమ్మ, కావలికమ్మ మున్నగు శాఖాభేదములుగలవు. గాని పూర్వశాసనములందివి కానబడవు.

1891 సం॥ జనగణితరిపోర్టులో కొంది శాఖలపేర్లు వ్రాయబడినవి. బంగారు, వడుగ, కావలి, గోడచాటు, యిల్లువెల్లనిది, పెద్దకమ్మ యనునవి.

బంగారుకమ్మవారు ఉత్తరాకాటుజిల్లాలో నుండిరి.	సంఖ్య	12,617
వడుగకమ్మవారు కోయంబత్తూరు జిల్లాలోనుండిరి.	,,	28,518

కావలికమ్మవారు గోదావరిజిల్లాలో నుండిరి. సంఖ్య 42,888

గోడచాటు కమ్మవారు యిల్లువెల్లనికమ్మవారు పెద్దకమ్మవారు	కలిసి, కృష్ణ, గుంటూరు, అనంతపూరు, ఉత్తరా ర్కాటుజిల్లాల మొత్తము	,,	3,82,895

1921 సంవత్సరపునాటి కోశాఖలు క్రిమముగా లెక్కలలో తగ్గినట్లు కనబడుచున్నవి. జనాభాలెక్కలలో మదరాసురాష్ట్రమున కమ్మవారీక్రిందివిధముగా నుండిరి.

విశాఖపట్టణం (శ్రీకాకుళం)	12016	కోయంబత్తూరు	53569
		ఉత్తరార్కాటు	28227
కృష్ణాజిల్లా	226734	దక్షిణార్కాటు	12743
గుంటూరు.	316668	తిరునల్వేలి	56868
నెల్లూరు	99969	రామనాడు	52849
గోదావరి	56260	మదరాసు	1920
చిత్తూరు	95448	సేలం	4808
అనంతపురం	39917	తంజావూరు	2484
కడప	20171	మధుర	19390
కర్నూలు	14313	తిరుచునాపల్లి	3955
బళ్ళారి	4716	గోదావరి యేజన్సీ	2229
చెంగల్పట్టు	35160		

మొత్తం. 11,61,014

—* మరికొన్ని వివరాలు *—

	మొత్తం కమ్మవారిలో—		బ్రాహ్మణులు —	
	మగవారు.	స్త్రీలు.	మగవారు.	స్త్రీలు.
	588017—572937		267692—264146	
తెలుగు కమ్మవారు	575753—560019			
తమిళ కమ్మవారు	10674— 10539			
చదువుకొన్నవారు	79740— 8486		159730— 39576	
ఇంగ్లీషు చదివినవారు	2672— 111		46498— 1402	
సంపాదించువారు	311042—116710			
ఇతరులపై ఆధారపడినవారు	733232			
వ్యవసాయకులు	297843-109657		93277— 44172	
స్వాజీతులు	21— 23		927— 311	
ఇండ్లలో పనులజీవనం	72— 43		1029— 381	
నిర్ణీతవృత్తిలేనివారు	1864— 2334			
పబ్లిక్ అడ్మినిస్ట్రేషను	283—		6953—	
కళలు వగైరా	40— 1		661— 122	

ఈసంఖ్యలనుబట్టి కమ్మవారిలోని విద్యావిహీనత బ్రాహ్మణ సంఖ్యల పోల్చిచూచిన చక్కగా దెలియగలదు. కాని నేటి లెక్కలంత హీనముగానుండవు. పలువురు విద్యాధికులు, వృత్తులచే జీవించువారున్నారు. చివరిపుటజూచుము వీరిలో నంతశ్శాఖాభేదములున్నను వారివారి స్థితిగతులనుబట్టి యందరును సంబంధ బాంధవ్యములను జేయుచున్నారు. పూర్వమివి కొంచెము పట్టింపుగా నుండెడివి. ముఖ్యముగా పొలముదిరిగెడివారితో దక్కిన వారు వియ్యపుపొత్తు కంచపుపొత్తులను గలిగించుకొనకుండిరి. కంచములలో భుజింప

జేయుట దగ్గరిచుట్టరికమునకు నిదర్శనముగా 19వ శతాబ్దమువర కుండెను. ఇప్పుడది చాలవరకు సమసిపోయినది.

కమ్మవారు మైసూరు, నైజాము, నాగపూరు రాష్ట్రములందు గూడ నున్నారు. వారిసంఖ్యలిఘడు లభ్యముకాలేదు. మైసూరు రాష్ట్రములోని శివమొగ్గ, చిక్కమగలూరు, చిత్రదుర్గము, చిక్కబలాఘరు, మైసూరు, బెంగుళూరు, జిల్లాలలో కమ్మవారున్నారు. 1951 సం॥ నాటికీసంఖ్యలు 30% కనీసము వృద్ధియైయుండును. కమ్మవారు ప్రాచీనకాలమునుండి యాంధ్రవంశీకులుగా గనబడుచున్నందున నయ్యాంధార్యుల యాచారములే వీరిలో కానవచ్చుచున్నవి. క్షత్రియ, వైశ్య, ధర్మములు అనగా దేశపాలన, దేశరక్షణ, యిత్యాది కార్యములు, వ్యవసాయవృత్తి వీరికి ముఖ్యధర్మములుగా నుండెను. ఆర్యమతము వదలి బౌద్ధ, జైన మతములలో B. C. 500 దాదాఘు మొదలు 1200 A. D. వరకు కొందరు వీరి పూర్వీకులున్నను, వైధర్మములు నిర్వర్తించుచునేయున్నట్లు చెప్పవచ్చును. వీరు దేవాలయస్థాపనలు, వాని ధర్మకర్తృత్వములు కావించుచునేయున్నారు. కాని చాలమంది కమ్మవారి పూర్వీకులు బౌద్ధ, జైన మతములలోనుండి ఆర్యమతచిహ్నమగు జందెమును వర్జించి, ఆమత ధర్మములు స్వీకరించి ఉపనయనకర్మమునుగూడ వర్జించినట్లు కనబడుచున్నది. గాని మిగతకార్యములన్నియు బ్రాహ్మణమతానుసరణ ముగనే నేటికి జరుగుచున్నందున వీరు తిరిగి బ్రాహ్మణమతములో చేరినకొలదిని మరల వానిని స్వీకరించినట్లు స్పష్టపడుచున్నది. ఇది దాదాఘు 12వ శతాబ్దినుండి యనవచ్చును. వీరిలో చాలమంది వీర మహేశ్వరులు, వీరవైష్ణవులైరి. నూతనగోత్రములు, వానిని చెప్పుటకు పిచ్చుకుంటవంశమువారు, వందిమాగధులక్రింద భట్రాజు కులస్థులు వీరికి యేర్పడిరి. వీరికి గొన్ని చోట్ల భూములు దానముగానీయబడెను.

కమ్మవారి వివాహములకుముందు కొన్ని చోట్ల వీరులపూజలు జరుగును. కొందరిలో పెండ్లికుమారుడాడు వేషము, పెండ్లికుమార్తె మగవేషము ధరించి గ్రామదేవతలను చూతురట. అడుగులకు మడుగు లొత్తుచు నా దేవతలవద్దకు వెళ్ళు ఆచారము కొందరికున్నది. అట్లువా యనములు, లేక చేటలవాయనములు, పుస్తెదానములు కమ్మవారి స్త్రీలలో నిర్బంధవ్రతములు. చనిపోయినవారికిగూడ నివి చెల్ల వలసినవే. కుడిచేయివారుగా కమ్మవారు దక్షిణదేశమున కొందరు చెప్పబడుచున్నారు. కమ్మవారికి బసవశంకరధ్వజము పూర్వమునుండి వాడుకలోనుండెను. ఇన్నీ ప్రతికులమువారికిన్ని 98 మంది తెగల వారికి ఉండెను •. కమ్మవారు క్రమముగా సచ్ఛూద్రులుగా పరిగ ణింపబడి, క్షత్రియాచారముల నన్నిటిని కర్మకలాపములందు కలిగి యున్నారు. ఆ కర్మకలాపములందు జంధ్యములను ధరించి క్రతువు లను చేయుచుందురు. 12వ శతాబ్దినుండి వీరటనట దేవాలయస్థాప నాదికార్యము లొనరించుచున్నారు. బృహన్నారదీయము మొదలగు శాస్త్రములనుబట్టి యట్టిహక్కు శూద్రులకులేదు. కమ్మవారు ప్రాచీన క్షత్రియజాతిలోనుండి వచ్చినవారైనను, యిచ్ఛాపూర్వక ముగ నుతాంతరులై, క్షత్రియచిహ్నములలో నొకటియగు జన్నిద ధారణము విసర్జించుటవల్లనే యీమార్పులు వచ్చినవి. కాని కమ్మవారీ విషయములను రమారమి 50 సంవత్సరములనుండి తెలుసుకొని కొందరు యజ్ఞోపవీతధారణ గావించుచు, గాయత్రీజపము నారంభించి వైదికపద్ధతుల ప్రకారము కర్మకాండలను గావించుకొనుచున్నారు. ఇట్టివారు పూర్వఋషిగోత్రములనుగూడ ధరించుచున్నారు. గోత్రము లాయా మతకర్తలు లేక పురోహితుల పూర్వీకుల నామములేయగుట వల్ల, కమ్మవారి పూర్వీకులు చోడ చాళుక్యాది ప్రభువులుగూడ

• Madras Manual.

మార్చుకొనుచువచ్చిన దృష్టాంతము లున్నందునను, వీనినిప్పుడు మార్చుకొనుటలో తప్పుగాని, విశేషముగాని లేదని చెప్పవచ్చును. గోత్రము తెలియనివారికి కాశ్యపగోత్రము ధర్మశాస్త్రములందు చెప్పబడినది ♦. రాజులుగానీ, వైశ్యులుగానీ యాజకునిగోత్రము ధరింపవలెనని అగ్నిపురాణములోను, అశ్వలాయన శ్రౌతసూత్రము, ఆపస్తంభ పరివరకాండలోను చెప్పబడినది. ఇది సంకరులకు, క్షత్రియ, వైశ్యులకుగూడ చెప్పబడెను. కమ్మవారిలోగల శాఖలు వారివారి ప్రవర్తనలను మోదాలనుబట్టియే యేర్పడినను, అవి మారినకొలదిని అందరొక్కటే యను భావముద్భవమగును.

కొన్నిశాఖలలో వివాహములందు పెండ్లికూతురిని మేనమామయే తెచ్చి వేదికకడ నప్పగింపవలయును. పూర్వకాలమునుండి మనదేశమున మేనరిక మొక హక్కుగా నుండెననియు, దానిని తప్పించినపు డీయాచార మమలునకువచ్చియుండుననియు గ్రహింపవచ్చును. సత్యనారాయణవ్రతము, కుంకుమపూజలు, గౌరీవ్రతము మొదలగు పెక్కు వ్రతకల్పములను కమ్మవారాచరించుచునేయున్నారు. కొందరు రెడ్లు, బలిజవారి యాచారముప్రకారము పెండ్లికుమార్తెను వరునియింటికి దెచ్చుకొని వివాహమునల్పుకొనుట కమ్మవారిలోలేదు. ఇది వారి ప్రత్యేకతను దెలుపును.

♦ శూద్ర కమలాకరస్మృతి.

౨ కమ్మవారి పూర్వీకుల పాలన.

కమ్మవారు దుర్జయాన్వయులు, హైహయవంశీకులు, చోడ, చాలుక్య రాజవంశీకులైయుండి కాపు వృత్తిలో మెలంగుచు కమ్మ రాష్ట్రమున స్థిరనివాసులై తుదకాపేరులను క్రమముగా తగ్గించుకొని మొదటి ప్రతాపరుద్ర చక్రవర్తి కాలమునుండియు కమ్మవారుగా ప్రసిద్ధపడ నారంభించిరని లోగడ తెలిసికొంటిమి. ఆయా రాజవంశీకులుగూడ క్రమముగా తమ పూర్వపుపేర్లు తగ్గించుకొని, 14, 15వ శతాబ్దముల చివరకు వీరు సంపూర్ణముగా కమ్మవారిలో జేరిపోయి కమ్మనాయకులని, కమ్మదొరలని పిలువబడుచువచ్చిరి. ఈ వంశముల వారందరి చరిత్రలు దిజ్మాత్రముగ నీప్రకరణమున దెలిసికొందము. ఆకాలపు మిగత కమ్మవారిని గురించిగూడ యిందు వివరించెదము. రెడ్లు మొదలైనవారిలోగూడ యిట్లే కలిసిపోయిరి.

ఆంధ్రశాతవాహన రాజులపాలన కమ్మరాష్ట్రములో దాదాపు 230 ప్రాంతమున ముగిసిన పిమ్మట నాగార్జునకొండవద్ద శ్రీపర్వతము దాపుననుండిన విజయపురి రాజధానిగా సూర్యవంశీకులగు యిక్ష్వాకు రాజులు పాలించిరి. వీరిలో వాసిస్టీపుత్ర శాంతమూల, మాదారి పుత్ర వీరపురుషదత్త, రెండవశాంతమూల, రుద్రపురుష దత్త రాజులుకలరు. వీరలకాలములో బౌద్ధవిహారములు, చైత్యములు ఆంధ్రదేశమున వృద్ధినందెను. వీరు దాదాపు 275 వరకు పాలించిన తర్వాత పల్లవ రాజులు పాలించుచు శైవమతమును వృద్ధిజేసిరి. ఇది దక్షిణాంధ్రమునను ముఖ్యముగా పలనాడులోను జరిగెను.

తూర్పు చాలుక్యులు.

కమ్మవారుగూడ కొందరు యిక్ష్వాకు వంశములోని కరికా లుని వంశీకులుగా నుండిరని లోగడ తెలిపితిమి. ఈ యిక్ష్వాకు

రాజుల జయించి కమ్మరాష్ట్రమందు పల్లవ, ఆనందగోత్ర, శాలం కాయన, విష్ణుకుండి రాజులపాలన సాగెను. సముద్రగుప్తుని దండ యాత్రలో వీరందరాతనికి లోబడిరి. ఇది 344 ప్రాంతము. క్రీ. శ. 624 ప్రాంతమున చంద్ర వంశీకుడును, పశ్చిమ చాలుక్య చక్రవర్తి యునగు రెండవ పులకేశి కమ్మరాష్ట్రమును జయించి తమ్ముడగు కుబ్జవిష్ణువర్ధనుని కిచ్చెను. ఈ కుబ్జవిష్ణు చాలదుర్గములను జయించి విషమసిద్ధియను బిరుదమును ధరించెను. కుబ్జవిష్ణు తర్వాత జయసిం హుడు 641 ప్రాంతమున రాజై రాజ్యమును విస్తరించెను. సర్వసిద్ధి యను బిరుదముతో నితడు 673 వరకు పాలించెను. తర్వాత 673–752 సంll ల మధ్య ఇంద్రభట్టారకుడు, రెండవ విష్ణువర్ధనుడు, మంగి రాజు, జయసింహ II, కొక్కిలిరాజు, మూడవ విష్ణువర్ధనులు పాలించిరి. పిమ్మట వచ్చిన విజయాదిత్యుడు 770 వరకు నేలెను. ఈతడు తఱచు రాష్ట్రికూట కృష్ణరాజుతో యుద్ధములు సల్పుచు వచ్చెను. మంగిరాజువద్ద కమ్మరాష్ట్రమును అయ్యన వంశాన్వయు డగు అనఘువర్మ సామంతుడుగా పాలించుచువచ్చెను. నాల్గవ విష్ణు వర్ధనుడు 771–806 మధ్య వేంగిదేశమును పాలించెను. ఇందులోనే కమ్మరాష్ట్రము జేరియుండెను. ఈయన తనకుమార్తెను రాష్ట్ర కూట రాజగు ధృవునకిచ్చి వివాహమొనర్చెను. ఇతని తర్వాత వచ్చిన విజయాదిత్యుడు మిక్కిలి పరాక్రమవంతుడై, నరేంద్ర మృగ రాజను బిరుదువహించి, 12 సంllలు తన సోదరుడగు భీమచలికితో రాజ్యాధికారమునకై పోరాడుచు, చివరకాతని జయించి 806–849 మధ్యను పాలించెను. ఈతని కుమారుడగు కలి విష్ణువర్ధనుడు రాష్ట్ర కూట అమోఘువర్షుని సోదరిని పెండ్లాడి 1½ సంllలు మాత్రమే పాలించెను. 849 నుండి గుణగ విజయాదిత్యుడు పాలించెను. ఈతడు గూడ మిక్కిలి పరాక్రమశాలి. ఈయన పశ్చిమ చాలుక్య రాజు

లకు లోబడియున్న నోలంబవాడి, గంగవాడి మున్నగు ప్రాంతము లను జయించెను. రాష్ట్రికూటుల నోడించి త్రిపుర మర్త్య మహా శాది బిరుదులను ధరించెను.

తర్వాత 891 నుండి చాలుక్యభీముడు మన కమ్మరాష్ట్రిమును పాలించుచు 930 యుద్ధములొనరించి రాజ్యమును నిల్పుకొని 922 వరకు పాలించెను. ఈ కాలములో ఎరియరాజు వెలనాడేలెను. ఇతడు దుర్జయవంశీకుడు. 922 లో అమ్మరాజు సింహాసన మెక్కెను. ఈతడు 929 వరకు 7 సంలు యేలెను. ఈయన చనిపోయిన తర్వాత దాయాదు లార్గురు వరుసగాపాలించిరి. మిమ్మట యుద్ధమల్లుడు, 2వ చాలుక్య భీముడు, అమ్మరాజు 2, దానార్ణవుడు, బాదపరాజు పట్టు మున జటచోడ భీమును క్రీ. శ. 1000 వరకు యీ రాజ్యమును శాసించిరి. ఈ కాలములో ననేక అంతర్యుద్ధములు గల్గెను. జట చోడ భీమని జంపి శక్తివర్మయు, నాతని తర్వాత విమలాదిత్యుడును 1022 A. D. వరకు రాజ్యమును పాలించిరి. రెండవ అమ్మరాజు కాలమున కమ్మరాష్ట్రిమును దుగ్గరాజు సామంతుడుగా నేలెను. శక్తివర్మ కాలమున వెలనాడును ఎరియవర్మ 2, పాలించుచు వచ్చెను. విమలాదిత్యుడు కాంచీపుర రాజగు రాజరాజు కుమార్తెను పెండ్లా డెను. తర్వాత రాజరాజ నరేంద్రుడు 1020-61 మధ్య పాలించుచు మధ్యమధ్య పశ్చిమ చాలుక్య రాజులకు లోబడుచు వచ్చెను. ఈయనయే యాంధ్ర మహాభారతమును నన్నయ భట్టుచే వ్రాయింప నారంభించెను. విజయాదిత్యుడు 1075 వరకు పాలించిన తర్వాత చోళచాళుక్య వంశమూలకుడగు కులోత్తుంగుడు చక్రవర్తి యయ్యెను. ఈయన వంశీకులు రాజప్రతినిధులుగా నుండిరి. వీరు 1179 వరకు కమ్మరాష్ట్రిమును పాలించిరి. వీరందరును దేవబ్రాహ్మణులను బోషించుచు రివ శతాబ్దినుండి యనేక దేవాలయములను గట్టించుచు వచ్చిరి. అప్పటినుండి దేశికవితను వృద్ధిజేసిరి.

ఈచాలుక్య రాజులలో తర్వాత పిఠాపుర చాలుక్యులు, ముదిగొండ చాలుక్యులు, వేంగి చాలుక్యులు, నిడదవోలు చాలుక్యులు, యలమంచిలి చాలుక్యులు, జల్లిపల్లి మగతల ప్రాంత చాలుక్యులు మొదలగు శాఖలేర్పడెను. చాలుక్యరాజులు క్షత్రియ వంశీకులకు మూలపురుషులుగా భావింపబడుచున్న రాష్ట్రికూటులతో సంబంధములు చేసియున్నారు. కమ్మరాష్ట్రిములోని చోడ, దుర్జయవంశములతోగూడ నొనర్చి యట్టివారు క్రిమముగా కమ్మనాయకులలో కలిసిపోయిరి. ఇతరచోట్ల వారచ్చటి క్షత్రియ వర్గముతో గలిసిరి.

ఇక వీరిక్రింద సామంతరాజులుగా పనిచేసిన కమ్మరాష్ట్రి నాయక రాజుల వివరముల అరయుదము—

కమ్మరాష్ట్రిములో ముఖ్యముగా వెలనాటిరాజులు, కొణిదెన చోడరాజులు, పలనాటి హైహయరాజులు, కొండపడమటి దుర్జయ రాజులు, కోనకండ్రవాటి, నతవాటి రాజులు, ధరణికోటలోని కోట రాజులు సామంతులుగా నుండి క్రమముగా కమ్మవారుగా మారిపోయిరి. వీరిలో కొణిదెన చోడులు కరికాలాన్వయులుగాను పలనాటి హైహయులు హైహయ వంశీకులుగను, దక్కినవారు చతుర్థులుగను వ్యవహరించినను, అందరును వృత్తిచే క్షాత్రముపహించి యన్యోన్య సంబంధముల నొనర్చి యేకజాతిగా వ్యవహరించిరి. వీరందరును చివరకు కమ్మవారైపోయిరి. కోనసీమ, పాంచధార్లు, హైహయులు, చోడ, చాళుక్యులతో సంబంధము లొనర్చినను వారు కమ్మరాష్ట్రి నివాసులు గానందున నిందు వారిచరిత్ర వదలివేయ బడినది.

పలనాటి హైహయ వంశరాజులు - సాగివారు.

12వ శతాబ్దిలో త్రిపురి ప్రాంతమునుండి హైహయ రాజగు అనుగురాజు పలనాటికి తన పరివారముతో వలసవచ్చెను. ఈయన

త్రిపురి ప్రాంతములో 10వ శతాబ్దిని పాలించిన సహస్రార్జునుని కేడవ పురుషాంతరమువాడు. ఈతడు వెలనాటి గొంకరాజు కుమార్తెను పెండ్లాడి, పలనాటి సీమ 300 గ్రామములను అరణముగా సంపాదించి పాలింపజొచ్చెను. ఈ వంశీకులు హైహయ వంశములోని దుర్జయ శాఖవారుగాక, మరొక శాఖవారుగా నున్నారు. వీరు దుర్జయుని స్మరించలేదుగాని దుర్జయ వంశీకులగు వెలనాటి చోడ రాజులతో బంధుత్వములు సల్పిరి. అందుచే వీరందరొకే జాతివారనవచ్చును. అనుగురాజు పలనాటి సీమ యధికారమును బొందక పూర్వముగూడ నచట చాగినారనే హైహయ వంశీకులు పాలించిరి. క్రీ. శ. 1103 ప్రాంతమున చాగి బేతరాజు, తర్వాత 1114 నుండి వీరకామముడు పల్నాడును పాలించిరి. తర్వాత రెండవ బేతరాజు, రాజరాజులు 1134 వరకు నేలిరి. పిమ్మట పైన నుడివిన అనుగు రాజు పాలనకువచ్చెను •(1). బేతరాజు, రాజరాజులు పశ్చిమ చాళుక్య భూలోకమల్లుని సామంతులుగా పాలించిరి. అనుగురాజు 1147 వరకు పాలించెను. తర్వాత నలగామరాజు (కామ IV) పాలించెను. ఈయన కాలములోనే 1184 ప్రాంతమున పల్నాటి యుద్ధము జరిగెను. రామానుజమతము స్వీకరించి, మాలమాదిగలను సైతము తమ కులములో జేర్చుకొని బ్రహ్మనాయడు మున్నగు వారు వేరై పోయి, వెలమ వారని ప్రసిద్ధిజెందిరి. అప్పటి వరకు కమ్మవారిలో నుండిరి. కమ్మవారిలోని అట్లూరివారు, గోవిందువారు, గండువారు, కోటవారు, కొండవారు, సాగివారు పల్నాటి యుద్ధమున బాల్గొనిరి •(2). బ్రహ్మనాయని కొడుకు బాలచంద్రుడు కమ్మవారిలో గంధువారి కన్య మాంచాలను పెండ్లాడెను. సాగివారు క్రమముగా చతుర్థ వంశీకులుగనే చెప్పుకొని వినుకొండ ప్రాంతమును గజపతుల కాలము

•1. ఆంధ్రుల చరిత్ర. •2. పలనాటి వీరచరిత్ర -

లోను, కొందరు కాకతీయుల కాలములో సేనాపతులుగను మెలంగిరి. ఈ వివరములు ముందు అధ్యాయములలో చెప్పబడును. కృష్ణకుల్తారమున దుర్జయాన్వయులగు సాగివారు విప్పర్ల గోత్రము ధరించిరి (2/1). విప్పర్ల గోత్రీజు లనేకులు కమ్మవారిలో నున్నారు. వీరినుండియే పలనాటి చాగి వంశీకులు 1134 వరకు పాలించినవారేర్పడిరి.

(1) వెలనాటిరాజులు.

త్రిలోచనపల్లవుని సామంతుడుగా దుర్జయవంశములోని మల్ల వర్మ వెలనాటిని దాదాపు 6వ శతాబ్దిలో పాలించెను. ఈ వంశీకులు వరుసగానే యచట పాలించిరి. వీరిలో కొందరికి పిడువరాదిత్య బిరుద మున్నది. రెండవ లేక మూడవ మల్లవర్మ 888–945 మధ్య పాలించిన తూర్పు చాళుక్య రెండవభీమరాజు సామంతుడు. ఈతని వంశీకుడగు కుడ్యవర్మ II, 1011–22 మధ్యనేలిన విమలాదిత్యచక్రవర్తి సామంతుడు. నన్నిరాజు రాజరాజనరేంద్రునికి, వేదురుడు వీరచోడునికి సామంతుడుగానుండిరి.

వెలనాటి గొంకరాజు I:— కులోత్తుంగ చక్రవర్తి సామంతుడు. ఇతడు విద్వత్పంకజాళీమృగాంకుడు ♦1. ఈతడు చాళుక్యరాజ్యములోని 1300 గ్రామములకు మొదటి ప్రభువు. కేయూరబాహు చరిత్రమున మంచనకవి యీతని ప్రతిభ విశేషముగ గొనియాడెను. నాదెండ్ల గోపయ యీతని మంత్రి. ఈయన పాలన క్రమముగా విస్తరించెను.

వెలనాటి కులోత్తుంగచోడరాజు I:— ఇతడు 1108–1136 మధ్య వెలనాడు మున్నగు 16 వేల గ్రామములు తూర్పుచాళుక్య చక్రవర్తి పక్షమున పాలించెను ♦2. కులోత్తుంగ

(2/1) ఆను మంచిపల్లెశాసనము, Ind 283 of 1924 & S.I.I. Vol. IV పుట 244.
♦1.&♦2. S. I. I. Vol. IV లోని వీరిశాసనములు & J. A. H. R. S. Vol. XVIII

చక్రవర్తి అభిమానపుత్రుడు. చాళుక్యరాజ్య భవనమూలస్తంభ బిరుదము బొందినవాడు. కాని 1126–38 మధ్య నితడు పశ్చిమ చాళుక్య విక్రమాదిత్య VI, సోమేశ్వర III లకు లోబడి పాలించెను.

వెలనాటి గొంకరాజు II:— వెలనాటి రాజేంద్ర చోడుని కుమారుడగు గొంకరాజు II, 1130 లో వెలనాటి రాజయ్యెను. ఈయన పాలనక్రింద 16 వేల గ్రామములుండెను. ఈతనికాలమున సామంతులు స్వతంత్రులగుటకు ప్రయత్నింపగా కుమారుడగు రెండవ రాజేంద్రచోడుని, తన మేనల్లుడగు కోటచోడ రాజులను జంపి మార్జవాడిపొలకేశి, కొలనిభీముని, పిఠాపురపు విజయాదిత్యుని, రాజమహేంద్రవరమున విష్ణువర్ధనుని లోబరచుకొని చాళుక్యచోళ సార్వభౌమత్వము నిల్పెను. 1133 లో పశ్చిమ చాళుక్యరాజసైన్యములను, గోదావరీయుద్ధమున నోడించి పారద్రోలెను. కాకతి ప్రోలరాజు వెలనాటిపై దండెత్తిరాగా ఆతని వీర రాజేంద్ర, కోటచోడయరాజులు కలిసి మడియించిరి. ఇతడు 1160 వరకు విక్రమచోడ, ఇమ్మడికులోత్తుంగుల సామంతుడుగా పాలించెను. ఈయన కాలములో దేశమున తెలుగుకవనముపై మోజు హెచ్చయ్యెను. ఇతడు కాళహస్తి వరకుగల దండయాత్రలలో బాల్గొనుచు వచ్చెను. కొలనురాజుల నీతడు జయించెను.

వెలనాటి రెండవ రాజేంద్రచోడరాజు:— 1160 నుండి ఈయన స్వతంత్రముగా పాలించెను. అప్పుడు చాళుక్యచోడుల ప్రతిష్ఠ దాదాపంతరించెను. ఈయనమంత్రి నండూరి కొమ్మన 32 చోట్ల విష్ణ్వాలయముల నెలకొల్పెను. చాళుక్యచోడుల సాయములే నిది గ్రహించి యీ వెలనాటి రాజ్యముపై 1180 ప్రాంతమున కాలచుర్యరాజులు, కాకతీయరాజులు, వేంగిచాళు

క్ష్యాలు, పాకనాటి చోడులు కలిసి దండెత్తి యీాయనను వధించి, చందోలును దగ్ధమొనర్చిరట.

వెలనాటి గొంకరాజు III :— ఈయన 1181—1186 మధ్యనుండినవాడు. వెలనాడు శత్రువులు హరింపగా పిఠాపురమున నితడు పాలించినట్లు కొందరు చరిత్రజ్ఞుల విశ్వాసము. ఈతనిభార్య జయాంబిక పిఠాపురములో కుంతీమాధవాలయము నిర్మించి సింహాచలమున స్వామికి సువర్ణతొడువు చేయించి నవఖండ వాడగ్రామమును దానమొనర్చెను. ఈయనకాలమున శ్రీశైల ప్రాంతముపై కాకతి రుద్రదేవుడు దండెత్తి ఆక్రమించెను.

వెలనాటి పృథ్వీశ్వరుడు (1186-1211):—ఈయన మూడవ గొంకరాజునకు జయమహాదేవివల్ల జనించెను. వెలనాటిరాజ్యమట్లు శత్రుహస్తగతముకాగా, తండ్రితో నీయన పిఠాపురమునకుబోయి రాజ్యము స్థాపించుకొని యచట బలపడినపిమ్మట మరల దండెత్తి 1203 నాటికి వెలనాటి రాజధానియగు చందోలును తిరిగి స్వాధీన పరచుకొనగల్గెను. ఈతడు ఇమ్మడి రాజాధిరాజచోళునకు సాయ మొనర్చుచు నాతని సామంతుడై 1211 వరకు పాలించెను. ఆతనికి సాయముగా నితడు నెల్లూరు చోడతిక్కనతో యుద్ధమొనరించి యందులో హతుడయ్యెను. గణపతిదేవచక్రవర్తి 1201 లో దండ యాత్రరాగా నితడు వెనుకకు పారదోలెను. కాని యీాతని మరణా నంతరము గణపతిదేవుడు 1212—14 మధ్య వెలనాడాక్రమించెను.

వెలనాటి ముమ్మడి రాజేంద్రచోడుడు:— పృథ్వీశ్వరుడు చనిపోయిన పిమ్మటి వెలనాటిరాజ్యమును ముందు నెల్లూరు చోడులాక్రమింపగా నీ వెలనాటి ముమ్మడిరాజేంద్రచోడుడు ముమ్మడి రాజాధిరాజుతోడను, వీరువరాజులతోను కలిసి పునరాక్రమణకై

పర్యంతించెనుగాని జయము లభించినట్లు కనబడదు. 1230–1256 లమధ్య నితడు కాంచీపురము మొదలగు దండయాత్రలలో దిరుగుచు జివరకు 1257 లో వధింపబడినట్లు కనబడుచున్నది. అంతటితో నీ రాజవంశపాలన మంతరించెను. పృథ్వీశ్వరికి సోదరి అక్కమహాదేవి పుత్రుడగు చోడగొంక రాజొకడు 1210 లో బొపట్లపార్శ్వమున నధికారమునల్పుచువచ్చెను. ఈతడు పృథ్వీశ్వరుని సామంతుడై యుండును. ఆతని బంధువులలో నొకడనవచ్చును. ఈ వెలనాటి రాజుల సంబంధీకులు సామంతులుగా 1343 వరకు కాకతీయ రెడ్డి రాజ్యములలోగూడ నుండినట్లు చరిత్రజ్ఞులు గుర్తించుచున్నారు. (J. A. H. R. S. XVIII P. 110).

కొండపడమటి రాజులు:— • త్రిలోచనపల్లవుని సామంతుడుగా పాలించిన బుద్ధవర్మ వంశములో ఎలదాయసింహ బిరుదాంకితుడగు మండవర్మ 1114–18 మధ్య కొండపడమటిసీమ త్రిసప్తతి (370) గ్రామములను పాలించెను. ఈవంశములో మరియొక బుద్ధవర్మ తూర్పుచాళుక్య కుబ్జ విష్ణువర్ధనుని సామంతుడుగా 625 A.D. ప్రాంతమునందుండెను. మండవర్మ కుమార్లు బుద్ధవర్మ IV, గండరాజులు తర్వాత 1125 వరకు పాలించిరి. ఈ సీమకు నాదెండ్ల ప్రధాననగరము. విక్రమ చోళుని సామంతుడుగా మన్మమండరాజు 1125–39 మధ్యనేలెను. ఇతడు కళింగదండయాత్రలో బాల్గొనెను. ఈతనికి కావ్యవినోద, సుకవికీర, సహకారాది బిరుదులున్నవి. ఈ సీమను 1139–49 మధ్య మల్లరాజును, తర్వాత 1173 వరకు మూడవ మండరాజును, పాలించినట్లు కనబడుచున్నది. 1186 లో మరియొక మండరాజు, 1213 ప్రాంతమున పండరాజును, 1242 ప్రాంతమున బేత

• J. A. H. R. S. Vol. XIX లో నూతనముగా వ్రాయబడిన శ్రీ యశోదదేవిగారి వ్యాసమును బట్టి. S. I. I. Vol. IV లోని శాసనములను బట్టి వ్రాయబడినది

రాజు, 1250 ప్రాంతమున మురారి గణపతిదేవరాజును, 1252 ప్రాంత మున వెనుకుల గోత్రజురాలగు గణపమకుభర్త మన్మరాజును, 1282 ప్రాంతమున వలవుట్లగోత్రజుడగు దేవినాయని ఎర్రమనాయడు, పోతి నాయడులును, 1277, 1288 ప్రాంతమున పోతినాయుడు కుమార్లు సూర నాయడు, పోతనాయడు, మారనాయడులు యీ రాజవంశీకులుగానుండి యధికారము చలాయించుచువచ్చిరి. వీరిలోను, వెలనాటిరాజుల లోను గల పండా, మండా రాజులపేర్లనుబట్టి కమ్మవారిలో నా గృహ నామము లేర్పడియుండును. మురారి వారట్లే యేర్పడిరి.

(2) ధరణికోటరాజులు.

ధరణికోటరాజ్యము 1051-91 మధ్య బేతరాజు పాలించెను. తర్వాత 1108 వరకు గండరాజుపాలించెను. 1108–1127 మధ్య భీమరాజు ఏలెను. ఈ రాజ్యమునకు ధనుంజయుడు మూలపురుషుడు. 1127–48 మధ్య రెండవ బేతరాజును, 1148–56 మధ్య కోట కేతరాజును, 1156–82 మధ్య కోటభీమరాజును పాలించిరి. ఈ రెండవభీమరాజు పల్నాటియుద్ధములో నలగామరాజునకు సాయపడెను. ఈయన కుమారుడు రెండన కేతరాజు సంధి రాయబార మొనర్చెను. కొండపడమటిసీమ యీతని కాల ములో నీయన వశమయ్యెనట. కేతరాజు II వెలనాటి గొంక రాజు II తోబుట్టువసుబ్బాంబికను పరిణయమై ప్రసిద్ధుడయ్యెను. నెల్లూరు చోడరాజులతో నితడు యుద్ధయాత్రలు చాళుక్యరాజు పక్షమున సల్పెను. కొమ్మనదండనాయక, చౌండరాయలను బరి మార్చి సిద్ధిచోడ, బేతరాజులకు సింహమువంటివాడని చెప్పబడినది. ఇతనితర్వాత 1160–1175 మధ్య కోట రెండవ గండరాజును, తర్వాత రెండవ బేతరాజును, 1211 ప్రాంతమున మమ్మడిదేవ

రాజును, 1231–34 మధ్య కోటభీమరాజు III ను, 1234–40 మధ్య కోట మూడన కేతరాజును పాలించిరి. ఈతడు కాకతీయ గణపతి దేవచక్రవర్తి తోబుట్టువ ైమెలమ్మ కుమార్తై బయ్యాల దేవిని పెండ్లాడెను. ఈతని తర్వాత 1262 వరకు కోటగణపతిరాజును, తర్వాత 1268 వరకు భీమరాజు IV ను పాలించిరి. గణపతిరాజు బావమరది మాచినాయుడని పేరొందెను. ఈతని శాసనమొకటి త్రిపురాంతక మునన్నది. తర్వాత నీవంశములో కోటదేవరాజు, మమ్మడిరాజులు పాలించిరి. యనమదలలో కోటరాజులు కొందరు 1216 నుండి వేరుగా పాలించనారంభించిరి. వీరిలో మొదటివాడు కోటరుద్రరాజు 1241 వరకును, తర్వాత కోటబేతరాజు 1250 వరకును పాలించిరి. ఈ బేతరాజే కాకతి గణపతిదేవచక్రవర్తి కుమార్తై గణపాంబను పరిణయమయ్యెను. ఈయన చనిపోయినపిమ్మట గణపాంబ 1264 వరకు పాలించెను. తర్వాత కోనమన్మగణపతిదేవరాజు పాలన కన బడుచున్నది. కోటవారి పాలనమింక గొన్ని చోట్లగూడ కనబడు చున్నది. 1240 తర్వాత భీమరాజు, 1263 వరకు ప్రోలరాజు, తర్వాత భైరవరాజు పాలించినట్లు పెదకల్లేపల్లిశాసనమున నున్నది గాని వీరి రాజ్యప్రదేశము తెలియదు. తాడికొండలో 1176 ప్రాంత మున కోటమన్మపోతరాజు, తర్వాత ఆతని భార్య పండాంబికయు పాలించిరి.

త్రిపురాంతకములో కేతరాజు II జ్యేష్ఠ సోదరుడగు చోడ రాజునకు జనించిన మమ్మడిపోతరాజు, రాజయ్యలు 1218 ప్రాంత మున కాకతి గణపతిదేవచక్రవర్తి సామంతులుగా బాలించిరి.

దన్నాడవాడ కోటరాజులలో 1140 ప్రాంతమున కోట పోత రాజు, 1179 ప్రాంతమున చోడరాజులు పాలించుచు కులోత్తుంగ II, రాజరాజ II, ల సేనానాయకులుగా పేరొందిరి. 1400 ప్రాంతమున

గన్నభూపాలుడు ధరణికోట నేలెను. ఈతని పుత్రికయగు సూరాంబిక పెదకోమటి వేమారెడ్డిని పెండ్లాడెను •. ఈతడు దంతులూరి గృహనామము ధరించెనని మూర్తిత్రయోపాఖ్యానమున నున్నది. కోటరాజులనేక గృహనామములు ధరించిరి. అందులో నిదియొకటి. కమ్మవారిలో కోటవారిప్పటికినున్నారు.

దుర్జయులు కొందరు.

క్రీ. శ. 1125 ప్రాంతమున మాదల పాలితమునందు వెలనాటి చోడుల సామంతులుగా దుర్జయాన్వయుల పాలనయుండెను. వీరిలో పిన్నమనాయడా కాలమున బాలించినవాడు. ఈయన తండ్రి విట్టపనాయడు - తాత - నామినాయుడు - రాంకి, పరుచూరి ప్రాంతములందు పరుచూరి పురవరాధీశ్వర కేతినాయడొక పాలకుడుగా నుండెను. ఈతడు వెలనాటి రెండవ చోడరాజు సామంతుడు. ఈయన వలరట్ల వంశజుడనియు, బుద్ధవర్మ శాఖీయుడనియు జెప్పబడినది. వలరట్ల కులజులు బుద్ధవర్మ సంతతివారని రాంకి సమస్త నాయక సమూహపు శాసనములో స్పష్టపరుపబడియున్నది.

నతవాటిసీమ దుర్జయాన్వయులు.

నతవాటిసీమ (మధిరజిల్లా) ను దుర్జయవంశపు దుర్గరాజు 12వ శతాబ్దారంభమున పాలించుచువచ్చెను. మడపల్లిదుర్గ మీయన రాజధానిగా నుండెను. ఈవంశీకులు కాకతీయరాజులకు బంధువులు. దుర్గరాజు తర్వాత బుద్ధరా జీసీమను 12వ శతాబ్దిమధ్య పాలించెను. ఈయన రెండవ కుమారుడగు రుద్రరాజు కాకతీయ మహాదేవ చక్రవర్తి కుమార్తె మేళమ్మను వివాహమాడెను. ఈయనకు "వక్కడిమల్ల, దొడ్డప్పారి భైరవుడు" మున్నగు బిరుదు లున్నవి. ఈతని

• ఫిరంగిపుర శాసనము.

కెనిమిది మంది కుమార్లు - బయ్యాలదేవియను కొమరితయు నుండిరి. బయ్యాలదేవిని కోటకేతరాజు III పెండ్లాడెను. కుమార్లలో మహాదేవరాజు, ముమ్మడి గణపదేవరాజులు శక. 1170 ప్రాంతమున నుండి త్రిపురాంతక దేవునికి దీపదానములు గావించిరి. మేళాంబిక యచట మేళాంబికేశ్వర దేవుని ప్రతిష్ఠించి, భూదానమిచ్చెను. మరియొక భార్య కుమారాంబవల్ల మాధవరాజు జనించెను.

కమ్మనాటి రాజ్యము - తెలుగు చోడరాజులు.

కమ్మరాష్ట్రములోని కమ్మనాటిని నరసరావుపేటలోని కొణిదెన రాజధానిగా జేసుకొని వెయ్యి గ్రామములను కరికాలాన్వయులైన తెలుగు చోడ రాజులు పాలించుచు వచ్చిరి. కరికాల, త్రిలోచన పల్లవుల కాలమునుండి వీరు పాలించుచుండినట్లు కొన్ని ఆధారము లున్నవి. పొత్తపిలో 1079, 1115 మధ్య పాలించిన కామచోడుని కుమారుడగు కన్నరదేవుడు కమ్మనాటిని 1115 నుండి పాలించుచు మధుకంబల్లి గ్రామమును పాపట్లలోని స్వామికి దానమిచ్చెను. ఈ వంశీకులే వరుసగా పాలించుచు కొణిదెనలో బల్లేశ్వర, కామేశ్వర, త్రిభువన మల్లేశ్వరాలయముల గట్టించి, వానికి భూదానముల నిచ్చుచువచ్చిరి. వీరు చోడ చాళుక్య చక్రవర్తులకు సామంతులుగా నుండిరి. పశ్చిమ చాలుక్య చక్రవర్తి ఆహవ విక్రమాదిత్యుడు దేశము 1120 లో జయించి నపుడాతనికి విధేయులైరి. మరల చాళుక్య ప్రతినిధులగు వెలనాటి చాలుక్యుల సామంతులుగానే 1133 తర్వాత మెలంగిరి. ఈ వంశీకులు కమ్మనాటిలో పాలించుచు కమ్మవారుగా ప్రసిద్ధపడిరి. కామచోడుడు పొత్తపిలో పాలింపక పూర్వమచట నన్నెచోడుడు పాలించుచుండెననియు, నాతడే కొంకణాదిత్య బిరుదాంకితుడనియు, కుమార సంభవ గ్రంథ

కర్తయతడేననియు, నతని తండ్రి చోడబల్లి 1000 A. D. ప్రాంత మున బాలించెననియు, నాతని భార్య హైహాయవంశజ యగు శ్రీదేవి యనియు, నాతని తండ్రి బల్లిచోడుడు 950 ప్రాంతమున పొత్తపిలో బాలించెననియు చరిత్రకారులు కనుగొనిరి. నన్నెచోడుని కావ్య మచ్చ తెనుగును చాలవరకు వెలార్చుచు, చోడుల యాంధ్ర త్వమును నిరూపించుచున్నది. ఇది నన్నయ భారతమునకు దీక్షైనది. కమ్మనాటిలో కన్నరదేవుడు 22 సంలు పాలించిన పిమ్మట 1136 నుండి 1151 వరకు కామచోడుడు, అతని కుమారుడు త్రిభువన మల్లచోడుడు కలిసి పాలించుచు వచ్చిరి. వీరు రెండవ కులోత్తుంగ, రెండవ రాజరాజులకు సామంతులు. త్రిభువనమల్ల 2 గ్రామములను దేవుళ్ల కిచ్చెను. వీరు జగన్నొబ్బిగండ, వెంకణాదిత్యాది బిరుదుల ధరించిరి. వీరి తర్వాత 1151–1160 మధ్య రెండవ నన్నెచోడుడు కమ్మనాటిని పాలించెను. ఈయనవద్ద గుండిమెడ అన్నామాత్య డొక మంత్రిగా నుండెను. ఈ మంత్రి పూర్వీకులు పారంపర్యముగా త్రిలోచన పల్లవుని కాలమునుండి యుండిరట. వీరనేక గ్రామము లను ఆయాకాలపు రాజులవద్దనుండి పొందినట్లు చెప్పబడినది. బొప్పూ డిలో 1156 లో త్రిభువనేశ్వరాలయ మాతని తండ్రిపేర కట్టించి సూదనిపాటి భూమి యొసగెను.

1160–87 మధ్య కామన-చోడుడు కమ్మనాటిని పాలించెను. ఈయన ననూరు గ్రామములు దేవునికి దానమిచ్చెను.

1145–1166 మధ్య మన్నేపల్లి ప్రాంతమున రెండవ చోడ బల్లి పాలన కనబడుచున్నది. ఈయన కామచోడుని పుత్రుడు, వెంకచోడుని పౌత్రుడు, పొత్తపి నన్నెచోడుని ప్రపౌత్రుడు నట.

ఈయన తర్వాత 1211–1222 మధ్య కమ్మనాటిని బల్లిచోడ మహారాజు పాలించెను. కాకతి గణపతిదేవ చక్రవర్తి 1212–14 మధ్య వెలనాటి రాజ్యమంత్రయు నాక్రమించుటవల్ల నీకమ్మనాడు గూడ నాతనికి లోబడిపోయెను. కాని పొత్తపిచోడరాజులనే యిచట పాలకులుగా నియమించుచు వచ్చెను.

1195 ప్రాంతమున నీవంశములో కీర్తిరాజు మల్లిదేవ చోడ రాజు పాలన విప్పర్ల ప్రాంతమున గానవచ్చుచున్నది.

1224 ప్రాంతమున పొత్తపి శాఖలోని రెండవ ఓపిలిసిద్ధి గణపతిదేవచక్రవర్తి సేనాధిపతిగా కొణిదెన ప్రాంతము నేలెను. ఆతడు ప్రసిద్ధి నొందిన తెలుగు బిజ్జన వంశీకుడు. బిజ్జన వంశమున మల్లిదేవుడు, ఆతనికి చోడసిద్ధి, మల్లిదేవులును; అందలి సిద్ధికి సోమే శ్వర మల్లిదేవులు; చోడసిద్ధి తమ్ముడగు మల్లిదేవునికి ఓపిలిసిద్ధి, మల్లిదేవులు; అందలి మల్లిదేవునికి గౌరిశ్రీదేవి యందీ రెండవ ఓపిలిసిద్ధియు జనించిరి. ఈతడు కమ్మనాటినేగాక, వెలనాడు, ఆరు వేలనుగూడ గణపతిదేవ చక్రవర్తి యానతిమీద పాలించెనట.

1249–80 మధ్య కన్నరదేవుడు గణపతి సేనానిగా పాలించెను. ఆతనివద్ద నల్లాప్రగడ, పద్మనాభ, సూరయామాత్యులను మంత్రులుండిరి.

1273 ప్రాంతమున పందిళ్లపల్లి కన్నర దేవరాజొక యధికారిగా నుండెను. ఆతడీయన సామంతుడు కావచ్చును.

ఈ తెలుగు చోడులు నివసించిన ప్రదేశములే వారి గృహనామము లయ్యెను. కమ్మవారిలో కొందరు చోడ గృహనామము ధరించిరి. అందుచే కమ్మవారిలో కమ్మరాష్ట్ర నివాసులు నీశాఖీయులు కలిసిపోయినట్లు దృఢ మగుచున్నది. ఈ తెలుగు చోడ

రాజులు తూర్పు చాలుక్య రాజులకు, వారి ప్రతినిధులగు వెలనాటి దుర్జయాన్వయ చోడ రాజులకు సామంతులుగా మెలంగుచు వారికి సంభవించిన యుద్ధములందు తలచు పాల్గొనుచు ననేక బిరుదము లను బొందుచు వచ్చిరి. కాకతీయ గణపతిదేవ చక్రవర్తి వెల నాటితో పాటీ కమ్మనాడును జయించిన పిమ్మట 1212 ప్రాంతమున వీరాతనికి లోబడిపోయిరి.

కనుపర్తిలో 1428 ప్రాంతమున బుక్కరాయల సామంతు డుగా నుండిన ఆలమందల నూకయదేవ చోడరాజు కొడుకు వీర అవుకు భూదేవ చోడరాజు •1, నాగులపాటి యందాకాలమునననుండిన ఆలమందల గంగయదేవ చోడరాజును •2, తెలుగు చోడ శాఖీయు లనియే వారు ధరించిన చోడ శబ్దమును బట్టి చెప్పవచ్చును. ఈ ఆలమందలవారు కమ్మవారిలో నున్నారు. ఇతరులలో గూడ నున్నను, చోడ గృహనామస్థులు కమ్మవారిలోనే యున్నందున, ఈ ఆలమందల చోడరాజులు కమ్మవారికి సంబంధించినవారే యగు చున్నారు. ఒరయూరి పురవరాధీశ్వర బిరుదమును కొందరు తెలుగు చోడరాజులు ధరించుచు వచ్చిరి. వారివలెనే 1285 ప్రాంతీయుడగు గొల్లపూడి కామానాయడు ధరించెను•3. ఆతడుగూడ చోడ వం శీకుడేయై యున్నాడు. ఇట్లే మరికొందరు కలరు. ఈ తెలుగు చోడులనుండి యేర్పడిన కట్టావారు కమ్మవారిలోను క్షత్రియులను వారిలోను కనబడుచున్నారు. రెట్టి మత శాస్త్రములో చెప్పబడిన కొండ్రాజువారు, మట్లవారు తెలుగు చోడ వంశీకులైనను, కమ్మ వారిలో జేరియుండలేదు.

కొందరు తెలుగు చోడరాజుల వంశీకులు కమ్మరాష్ట్రము వెలుపల నివసించినవారు క్షత్రియులుగానే వ్యవహరించినట్లు కనబడు

•1. N. I. 0.56. •2. N. I. 0.85. •3. N. I. A/25.

చున్నది. ఇట్టివారిలో పొత్తూరి, కొండూరి, రాచిరాజు, మంచిరాజు, గొట్టికంటి, వంగలి, నూర్రాజు, కాలువబోడి మున్నగు గృహనామస్తులున్నారు. లోకలురికార్డులలో నీ గృహనామములు దొరకుచున్నవి. చోడరాజులు పాలించిన ప్రదేశములు కోడూరు, నెల్లూరు, మోపూరు, వల్లూరు, కొణిదెన, మాలెపాటి, కంచెర్ల, పొంపూరు, నెక్కొండ, కందార లనుబట్టి కమ్మవారిలో నీయింటిపేర్లు వచ్చి యుండునని నాతలంపు. దుర్జయ, చోడ, చాళుక్య, హైహయ వంశములలోనుండి కమ్మరాష్ట్రము వెలుపలనుండినవా రాయాప్రదేశములగల యితర క్షత్రియాది కులములలో నైక్యమైపోయిరి. 15వ శతాబ్దినుండి కమ్మరాష్ట్రము, వేంగిరాష్ట్రము, ఓరుగల్లురాష్ట్రము లందు వీరిపేర్లు మాసిపోయినవనవచ్చును. అనగా చోడ, చాళుక్య, హైహయ నామము లదృశ్యములైనవి. కమ్మవారు, క్షత్రియులు అనుపేర్లే నిలచినవి. దుర్జయ, చోడ, చాళుక్య పదములు వాడుకున్న కాలములో కమ్మశబ్దము వీరు వాడుకొనలేదు. కమ్మశబ్దములేకుండా కొందరు చతుర్థవంశమని చెప్పుకున్నవారున్నారు.

ఏరువరాజ్యము – ఏరువతొండయరాజు.

ఏరువవారు తెలుగుచోళ శాఖీయులు. వీరు మొదట ఏరువనాడును పాలించుచు ఏరువవారుగా పేరుజెందిరి. క్రీ. శ. 1121 ప్రాంతమున నీ వంశములోని తొండయరాజు పశ్చిమచాళుక్య చక్రవర్తి త్రిభువనమల్లుని సామంతుడుగా నుండెను. ఈయన భార్య మైలమదేవి ద్రాక్షారామభీమేశ్వరునికి దీపదానముగావించి శాసనము లిఖించెను. దానినిబట్టి యీయనకు "కోడూర్పురవరేశ్వర" మున్నగు బిరుదములున్నవి. అందుచే నితడు కోడూరుశాఖలోని చోళరాజనవచ్చును. ఈయనవద్ద వెంపలవంశీకు లమాత్యులుగా పేరందిరి.

1250 ప్రాంతములో ఏరువమ్మల్లదేవు డనునతడు కాకతీయ రుద్రమదేవి సామ్రాజ్యాశ్వమును ధిక్కరించి యామె సేనానులగు గోన గన్నారెడ్డి, అంబదేవులచే నొకానొకయుద్ధమున జంపబడెను. దాదాపీకాలములోనే ఏరువభీమరాజుగూడ పరిసిద్ధిచెందియుండెను. ఈతనితల్లి అన్నెమాంబ. భీమచోడునకు ప్రోలాంబయను సతీమణివల్ల "చౌహత్తనారాయణ" బిరుదాంకుడైన దామనృపాలుడును, ఆతనికి లక్ష్మీదేవియను సతివల్ల సోమభూపతియు, నాతనికి సోమాంబ యందు గంగాధరచోడుడను నామాంతరముగల అన్నదేవచోడుడును, ఆతనికి యిరుగాంబికవల్ల కామభూపతి యనబడు భక్తీశ్వరచోళుడును, ఆతనికి రెండవ అన్నదేవచోడుడును జనించి సైన్యాధికారులుగా వ్యవహరించిరి.

14వ శతాబ్దమున మరియొక భీమరాజుండెను. ఆతడో లేక యందలి భీమరాజో అనేకదుర్గములను జయించినట్లొక చాటువుగలదు. 1300 ప్రాంతమున తాళ్ళప్రొద్దుటూరువద్ద గంగయమల్లిదేవచోడుని పాలనమును, 1322 నాటికి ఆతని కుమారుడగు గంగయచోడుని పాలనమును గనబడుచున్నవి. ఈ గంగయచోడుడు మిక్కిలి పరాక్రమశాలియై గంగయసాహిణిని యుద్ధములో జయించెను. జోగుల కుమార, జొరొరభీమాదులను జంపెనట. వీరందరు ఏరువవంశీకులేయైయున్నారు.

ఈ ఏరువవారు క్రమముగా కమ్మరాష్ట్రమునకు వచ్చి స్థిరపడుటవల్లనే కమ్మవారనబడిరి. ఈవిషయము మరొక ప్రకరణమున జదువగలరు.

సాగి లేక చాగివంశీకులు – గుడిమెట్టసీమ.

దుర్జయవంశములో సాగివంశమొక శాఖ. వీరిది విప్రవంశము. యీశాఖీయులు గుడిమెట్టసీమను 11వ శతాబ్దినుండి పాలిం

చిరి. ముప్పరాజనుసతడు కులోత్తుంగచక్రవర్తి సామంతుడుగా 1070–1113 మధ్య నుండినవాడు. ఈతనితర్వాత దోరభూపాలుడు పాలనకువచ్చి 1118–60 మధ్య పాలించుచు కొన్ని నాణెములను ప్రైతము వేయించెను. 1103 నాటి యొకశాసనములో పలనాటి హైహయవంశమిందునుండి చీలినట్లు సూచనగలదు. దోరభూపతి కొడుకు బేతరాజు పలనాటిప్రభువుగా నందున్నది. బేతరాజుగాక పోతరాజను నొక కుమారుడుండి గుడిమెట్టను పాలించెను. ఈ పోతరాజు 1161–1190 మధ్య పాలించెను. ఈతడుగూడ త్యాగి గద్యాణములను వేయించెను. విజయవాడ ప్రాంతముగూడ నీయన పాలించెను. ఈతడు పలనాటియుద్ధమున నలగామరాజునకు సాయమొనర్చెను.

రెండవ దోరరాజు 1190–99 మధ్య పాలించుచు బెజవాడకు తన రాజధానిని మార్చెను. వీరి రాజ్యము నతనాటివిషయమని గూడ పేరందెను. ఈతని తర్వాత రెండవ పోతరాజు 1199-1230 మధ్యను పాలించెను. సోదరుడు గణపయరాజు పాలనలో సహాయుడుగానుండెను. వీరు కాకతీయరాజులకు లోబడిరి. తర్వాత గణపతి, మూడవదోరరాజులు కలిసి 1230--1257 మధ్య పాలించిరి. 1257-68 మధ్య యీరాజ్యమును మన్మపోతరాజు, మన్మగణపయ్యలును, తర్వాత మన్మచాగిరాజు 1268–1292 మధ్యను పాలించిరి. రుద్ర చాగిరాజు 1292–1305 మధ్యను పాలించెను.

15వ శతాబ్దిలో నీ వంశీకులు గజపతుల సామంతులైరి. ఆ వివరములు ముందు చెప్పబడును. కమ్మవారిలో నిప్పటికి సాగి వారున్నారు.

పరుచూరి కేతినాయకుడు.

ఈయన 1163 ప్రాంతీయుడు. తండ్రి యెర్రపనాయకుడు. తల్లి వెన్నసాని. పరుచూరి పురవరాధీశ్వరుడు. వలరట్లవంశజుడు. రాంకి (రాయంకి) పురాధీశ్వరుడగు మల్లయకు మఱది. ఈతడు బుద్ధవర్మ వంశములోనివాడు. ఈతడు వల్లూరునకు వచ్చిన శత్రువులను బార ద్రోలి పేరొందెను. ఈతడీక్రిందివిధముగా వర్ణింపబడినాడు—

"శ్రీయుతుం డెఱియమనాయకు తనయుండు, వలరట్ల వర వంశవర్ధనుండు, దండిదానవినోది గండయ తమ్ముండు, వెన్నమాంబ సుతుండు, మాన్యమూర్తి, వీరుండు వీరావ తారుండు పఱుచూరి, పురవరాధీశుండు నరనుతుండు గిరి పశ్చిమంబున గురుతరంబగు రాంకి పురమున నెలకొన్న పుర హరునకు సలలితుండు రాంకిమల్లయ మఱఁది, త్రిలోక నుతుడు వైరిభీకరుండు దిరముగా నఖండదీపకంబె ట్లొంచె, దిరగుణుండు వంశదీపకుండు".

(J. A. H. & C. Vol. I.)

కోనకండ్రవాడి దుర్జయరాజులు.

12, 13 శతాబ్దులలో బెజవాడ రాజధానిగా ద్రిసప్తతిగ్రామములు (370) యీ కోనకండ్రవాడి శాఖీయులు పాలించిరి. పోతభూపతి మొదటివాడు. వీరు వేంగీచాలుక్యచక్రవర్తుల సామంతులు. ఈ పోతనృపాలుని వంశమున వీరచోడరాజు, ఆయనకు భీమరాజు, ఆతనికి రెండవచోడరాజు, ఆతనికి అయితమాంబ యను సతివల్ల సూరపోతరాజు జనించి యీ సీమపాలకులుగా నున్నట్లు కనబడు చున్నది. సూరపోతరాజు "దుర్జయకులార్జున, విజయవాటికా పురేశ్వర, చాళుక్యకటకవజ్రప్రాకార, అరిగిరి కులిశాయుధ, వైరి

రాజన్యముదగ్రిక, వాసరాయతారకషడానన, ఈరుగమడేభ పంచానన, చీలదుర్గసేంద్రచూఅ, పండియవినిర్జితశౌచమహావ్రత" అది పెక్కు బిరుదములను గలిగియున్నాడు. ఈయన 1157 ప్రాంతీయుడు. ఈవంశములోని భీమరాజనుసతడు జాయంటుగా పాలించుచు నిట్టిబిరుదములనే ధరించుచు శక 1135 లో 25 పాడియావులను మల్లేశ్వరస్వామికి దానమిచ్చెను. పోతరాజు కుమార్తెలు పార్వతి, ప్రోలకదేవులు వరుసగా కోటకేతరాజు II, నతవాటిదుర్గరాజులను పెండ్లాడిరి. ఈ వంశీకులు క్రమముగా బెజవాడ గృహనామము ధరించియుందురు.

యామనికండ్రవాడి దుర్జయరాజులు.

కమ్మరాష్ట్రములోని యామనికండ్రవాడి దుర్జయరాజులకు మొదటివాడు పోతభూపతి. ఈయనకు కంటభూపతి జనించెను. ఈతడు వేలనాటి రెండవచోడరాజు సామంతుడు. నెల్లూరు సిద్ధిచోడుని కీతడు వైరిగానుండెను. ప్రాయశః ఆతనితో యుద్ధములొనరించియుండును. అందుచే నితడు 1175–92 మధ్యవాడనవచ్చును. ఈతనికి గొంకనృపాలుడు జనించెను. యీ గొంకనృపాలుడు విప్పర్తి పోతరాజు కుమార్తె మేడాంబను పెండ్లియాడెను. ఈతనితర్వాత నీవంశములో రెండవకేతరాజు 1207–1234 మధ్య పాలనకువచ్చెను. గొంకరాజున కితడేమగునో తెలియదు. దాయాది కావచ్చును. ఈతడు చాల ప్రసిద్ధికెక్కెను. ముక్త్యాలలో నీతని శాసనమొకటి యున్నది. ఈతడు భోగాపురమున కధిపతి. వెలనాటి పృథ్వీశ్వరుని కితడు సామంతుడు. ఈమనినుండి యీతడు భోగాపురమునకు తన స్థానమును మార్చియుండును. ఈతని తర్వాత నీవంశవివరము తెలియదు. ఈ వంశీకులు భోగాపుర గృహనామము ధరించియుందురు. రెడ్లలో నిట్టివారు కలరు.

అయ్యవంశ నారపనాయకుడు.

ఈయనకుజల్లయ, సూరయ యను సోదరులుండిరి. వీరందఱును యుద్ధమునం దారి తేరియుండిరి. జల్లయ కన్నార దేవుని రణరంగమున జయించెనట. ఈ కన్నార దేవుడు తెలుగు చోడులలోనివాడు.

నారపనాయకుడు కృష్ణాసాగర సంగమమున కోటపురమును, రాజమందిరములను గట్టించి, యచట మంచితోటలను నిర్మించి, యచట కరాళ భైరవాలయ మొకటియు, విష్ణ్వాలయ మొకటియు గట్టించి ప్రసిద్ధి వహించెను. ఇంతేగాక నితడు వట్టికూరను గ్రామమున తన తండ్రి పేరిటి భీమేశ్వరాలయమును గట్టించి, యచట భీమసముద్రి మను చెఱువు నొకదానిని ద్రవ్వించెను. ఈయన వెలనాటిలోని క్రొయ్యూరను గ్రామమున నివసించుచువచ్చెను.

ఈయనకు పిన్నచోడు డను కుమారుడు జనించెను.

పిన్నచోడుడు.

ఈతడు గూడ వెలనాటి చోడరాజువద్ద (పృథ్వీశ్వరుడై యుండును) నొక సేనాధిపతిగా నుండెను. ఈయనకు జయపనాయకుడు, పృథ్వీనాయకుడు, నారపనాయడు నను కుమారులును, నారాంబ, పేరాంబ యను కుమార్తెలును గలరు. ఈయన భార్యపేరు దామాంబ. ఈయన కుమారులందరును యుద్ధములలో నారితేరిన వీరాగ్రేసరులుగా నుండిరి. కాకతి గణపతిదేవచక్రవర్తి వెలనాటిని జయింప వచ్చినప్పు డీయన విభవమును జూచి యీయన కన్యామణులగు నారాంబ, పేరాంబలను వివాహమాడి, యీతని కుమారులలోని జయపనాయకుని తన గజసేన కధ్యక్షునిగా నియమించెను. పిన్నచోడుడు వెలనాటి పృథ్వీశ్వరుని పేరిట తన కుమారులలో నొకనికి పృథ్వీనాయకుడను పేరుపెట్టినట్లు గన్పడుచున్నది.

జయపనాయకుడు.

గణపతిదేవ చక్రవర్తికడ నితడు గజసైన్యాధిపతిగా మిక్కిలిప్రసిద్ధి వహించెను. ఈయన చక్రవర్తియనుగుగా బేరండెను. ఈతనికి "వైరిగోధూమఘుర్ట్ట"ను బిరుదము గలదు. జయపనాయకుడు చక్రవర్తి పట్టమున కళింగదేశ దిగ్విజయమునకై వెడలి యచటి వారిని జయించి, రాజ్యమును చక్రవర్తి స్వాధీన మొనరించెను. ఈయన శా. శ. 1175వ సంll లో శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరస్వామి కఖండదీపదానము గావించెను. ఇతఁడు చక్రవర్తిపేరిట గణపేశ్వరాలయ మొకచానిని గట్టించి దాని కనేక గ్రామములను దానమిచ్చెను. ఇది శా. శ. 1153వ సంllలో జరిగెను. ఈ యాలయ పోషణకై పడవ కొక పణము పన్ను గైకొనుటకుగూడ యేర్పాటొనరించెను. ఇతడు చేబ్రోలులో తన తండ్రియగు పిన్నచోడుని పేరిట చోడేశ్వరాలయమును ప్రతిష్ఠించి, యచట దేవదాసీలకు రెండంతస్థులుగల రెండు వరుసల యిండ్లను గట్టించి యిచ్చి, దేవ భోగమునకై మోదుకూరను గ్రామమును దానమిచ్చి శాసనము వ్రాయించి కీర్తిజెందెను.

ఈయన గొప్ప విద్వాంసుడు గూడ నైయుండి నృత్తశాస్త్ర మను గొప్ప శాస్త్రగ్రంథమును రచించెను.

ఈ అయ్యవంశీకులు కరికాలాన్వయులైనవారే యనియు నంబులకుంటప్రాంతము నేలిన శంకరచోడుడుగూడ నీవంశీకుడే యైనట్లతని శాసనములవల్ల స్పష్టపడుచున్నది.

గొల్లపూడి కామానాయకుడు, దేవినాయకుడు.

వీరు శా. శ. 1207వ సంllర ప్రాంతమువారు. వీరు తెలుగు చోడరాజుల శాఖీయులు. అందువలననే వీరి శాసనములో "ఒర

యూరిపుర వరాధీశ్వర" బిరుదమును జెప్పుకొనియున్నారు. వీరిర్వ్వరును సోదరులు. కేశినాయకుడను నాతని పుత్రులు. వీరు ఆత్మకూరు తాలూకా చిరమన గ్రామమున వసించుచు నచట పాలకులుగా నేరందిరి. వీరు పల్లవ రాజగు విజయగండ గోపాలునికి సామంతులుగా నుండిరి. వీరచటి మల్లిఖార్జునస్వామికి గొంతభూమిని దానమిచ్చి శా. శ. 1207 వ సం॥లో శాసనము వ్రాయించిరి. వీరికి "గండరగండ, పరిజమెచ్చుగండ"ది బిరుదులు గలవు. ఈ వంశీకులు కులోత్తుంగ రాజ్యపాలనము నాటినుండియు పరిసిద్ధిగా .నున్నట్లు కన్పడుచున్నది. కులోత్తుంగ రాజ్య 18వ సం॥లో గొల్లపూడి నాయకర్ అనునాతడు ఆ గ్రామములోని కేశవస్వామికి పన్నులు దానమిచ్చి శాసనము వ్రాయించియున్నాడు. ఆతడుగూడ నీ వంశీకుడే యనవచ్చును. వీరి చరిత్రనుబట్టి తెలుగు చోడరాజవంశము వారని చెప్పవచ్చును. గొల్లపూడివారు నేటికిని కమ్మవారిలోగలరు.

ఆలూరి పోలభీముడు.

ఆలూరివారు 11 వ శతాబ్దమునుండియు బ్రసిద్ధిగ నున్నట్లు దృష్టాంతములుగలవు. ఈయన వెలనాటి గొంకన్నపాలుని బంటునని చెప్పుకొనెను. ఈయన తండ్రిపేరు ఆలూరిబోయు బోతయ్య. ఈ పోలభీముడు శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరస్వామి కఖండదీపారాధనకై లోహదండొకటి జేయించి యిచ్చి శాసనము వ్రాయించెను.

ఆలూరి పోతినాయుడు.

ఈయన ఆలూరి పురవరాధీశ్వరుడుగా నుండెను. ఈయనకు "సకల భువనరాజ్య లక్ష్మీనివాస, చలమత్తుగండ, శౌచగాంగేయ, సకల లక్ష్మీనివాస, వివేక కమలాసన, శిష్టసముద్ధరణ, పతికార్య సాధక, పరనారీదూర, పతిమెచ్చుగండ, దుర్జయకుల, విభూషణ

వాధి వర్ధనసుధాకర, సభ్యరత్నాకర, స్వామిద్రోహరగండ, సహకార నివాస, పిఠువరాది'' త్యాది బిరుదములు గలవు. ఇతడు చోడ నారాయణదేవ దివ్య శ్రీపాదపద్మారాధకుండ నని వ్రాసికొని యున్నాడు. అందుచే నితడు కలోత్తుంగ చక్రవర్తి సామంతు డనవచ్చును. ఈయన 11వ శతాబ్దములోనివాడు. ఈయన తండ్రి పేరు మల్లినాయుడు. ఇతడు శ్రీకాకొలనులోని శ్రీకాకుళేశ్వరస్వామికి నఖండదీపదాన మొనరించి పటుతిగడ పందుముచేను భూదానము గావించి శాసనము వ్రాయించెను. ఈయన దుర్జయవంశీకుడ నసియు చతుర్థకులస్థుడననియు జెప్పుకొనెను. ఈయనకు గల బిరుదములలో కొన్ని దుర్జయవంశస్థులగు కాకతీయరాజులును, వెలనాటిరాజులును ధరించియున్నారు. ఈతడు దుర్జయవంశీకు డగుటవల్లనే యవి ధరింపగల్గెను.

తూంబరి సిదపనాయకుడు.

గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకాలో తూబాడను గ్రామము గలదు. అది పూర్వము తూంబర్తి యనబడుచుండెడిది. ఆ గ్రామమున నివసించినవారు తూంబర్తి వారనియు తర్వాత తూమాటి వారనియు ప్రసిద్ధికెక్కిరి. అందు తూంబర్తి సిద్ధపనాయకుడు ఆగ్రామమున కధీశ్వరుడుగా నుండెను. ఆతడు బుద్ధవర్మచే గొంత రాజ్యపాలనము బొందినట్లే క్రింది పద్యమువల్ల దెలియును. ఇది యాతని వంశీకుడైన యొక కాపయనాయకుని శాసనము లోనిది ♦.

"చం॥ అడపయు నందలంబు వివి ♦ ధాతప వారణ కాహళావళిం
బడియను నాదిగా గల న్న ♦ పాలక చిహ్నలు బుద్ధవర్మచే
బడసిన వాడు నాయక స ♦ భామణి సిద్ధపనాయ కాంకు డి
ప్పుడమి దదీయ వీరభట ♦ పుంగవు మన్మ డుచాత్త సంపదన్."

♦ శాసన పద్యమంజరి.

యీ సిద్ధపనాయకుడు కాపయనాయకుని మనుమ డనియు, నా కాపయగూడ తూంబర్తి శాసను డనియు దెలియుచున్నది. యీ సిద్ధపనాయకుడు యెట్టిమండరాజు ఒనుపగా శత్రువ్రుల జయించి నందులకై ఆతుకూరను గ్రామమును వృత్తిగా నిచ్చినట్లు శాసనమున గలదు. అందలి పద్యమిది.

"శా॥ తన్నగ్గించుచు నెట్టిమండ డు బుధా ♦ ధారుండు వన్పంగ న
మన్నేటంగ నయంబుల న్రిపులకు ♦ న్మార్పెట్టి యోడించి పే
ర్కొన్న న్మండన గంధవారణ సమా ♦ ఖ్యుం జేసి తూంబత్తి పై♦
నెన్న !న్వత్తిగ నాతుకూరు దయతో ♦ నిచ్చె న్నిజస్వామియున్॥"

ఈయన సేవణి, సింగన, జగదేవుడు మున్నగు వారిత్రో యుద్ధ మొనరించి యోడించినట్లు గన్పడును. ఈయన శా. శ. 1054 వ సం॥లో నచటి శివాలయమునకు అఖండ దీపదానము గావించి, వృత్తులను నృత్య వాద్యాదుల నేర్పరచెనట.

ఈయనకు మండమాంబ యందు కాపయ నాయకుడు జన్మించెను. ఆకాలపు భాషాశైలికి పైపద్యము నిదర్శనముగా నున్నది. అప్పటి కింకను బుత్వమును విరివిగా వాడుకొనకుండిరి.

తూంబర్తి కాపయనాయకుడు.

ఈ కాపయనాయకుడు వెలనాటి రెండవ గొంకన్నృపాలుని వద్ద నొక సేనాధిపతిగా బ్రసిద్ధి వహించి నట్లతని శాసనములోని క్రింది పద్యమువల్ల దెలియుచున్నది ♦.

"ఉ॥ శ్రీ వెలనాటి గొంకన్నృప ♦ శేఖరుశ్రీకరు సిద్ధిబేత వి
ద్రావణ రావణాంతక ప ♦ రాక్రము విక్రమ చక్రిభూరితే
జో విభవాభి రాముఁడగు ♦ చోడన చక్రము గొల్చి తత్ప్రసా
దావహలీల దాల్చిన మ ♦ హాత్ముఁడు కాపఁడు ధర్మశీలుఁడై॥"

♦ శాసన పద్యమంజరి.

ఈయన తూంబర్తిలో శివాలయ మొకదానిని గట్టించెను. ఈ వంశీకులే యిప్పుడు కమ్మవారిలో తూమాటివారుగా నున్నారు. ఈతడు క్రీ. శ. 1150 వ సం॥ ప్రాంతీయుడని చెప్పవచ్చును.

విప్పర్ల అమరినాయకుడు.

విప్పర్లవారు 12 వ శతాబ్దము నుండియు ప్రసిద్ధిగా నున్నట్లు కన్పడు చున్నది. ఈ అమరి నాయకుడు వెలనాటి కులోత్తుంగ రాజేంద్ర చోడరాజువద్ద నొక (భటాగ్రణి) యుద్యోగిగా నుండెను. ఈయన తండ్రి పేరు పోతి నాయకుడు. ఈయన శా. శ. 1091 సం॥లో (శార్వరి 25) శ్రీ ద్రాక్షారాము భీమేశ్వరాలయమున నఖండ దీప దానము గావించి శాసనము వ్రాయించెను*. ఈయన తల్లి పేరు పెల్లమాంబ.

విప్పర్ల అమరి నాయకుడు II.

ఈయన శా. శ. 1158 వ సం॥ర ప్రాంతీయుడగు సామంత నృపాలుడు. ఈయనకు "సమధిగత పంచమహాశబ్ద సామంత, తురగ రేవంత, దుర్జయకుల విభూషణ, దెలమదంలినశాన, పరబల సాధక, స్వామిద్రోహ కులాంతక, సంగ్రామభీమ, శౌచగాంగేయ, గొత్తంగోన, రాచగుడియ, గోపులమారి, ఫులియమారొక్కలువ, కటకమున్నెఱువమండలిక ధూమకేతు" మున్నగు బిరుదు లనేకము గలవు. వానిని మొదటి భాగమున వివరించితిమి. ఈ బిరుదములను బట్టి యీతడొక గొప్ప సేనాధిపతియని తలపవచ్చును. ఈతడు శా. శ. 1158 వ సం॥లో బెజవాడలోని మల్లేశ్వరస్వామి కఖండ దీపదానము గావించి పేరందెను. ఈయన దుర్జయ వంశజు డననియే వ్రాసికొనుట గమనింప దగినది. ఈ విప్పర్లవారు కమ్మ

* S. I. I. Vol, IV, No. 1241.

వారిలో నేటికిని గలదు. వెలమవారిలో గూడ నీ వంశీకులు కొందఱున్నారు.

భండారి ముప్పినాయకుడు.

ఈయన వెలనాటి కులోత్తుంగ రాజేంద్ర చోడరాజు || వద్ద భండారిగా నుండుటచే నాగృహనామము ధరించెను. శ్రీ ద్రాక్షా రామములోని శ్రీ భీమేశ్వరస్వామి కితడు శా. శ. 1087వ సం॥లో నఖండ దీపదానము గావించి శాసనము వ్రాయించెను. ఈయన భార్య పేరు బెత్తమాంబ.

నిడుబోలి సబ్బినాయకుడు.

ఇతడు వెలనాటి కులోత్తుంగ చోడరాజు || వద్ద కొట్టము లపై నధికారము వహించి యుండెను. అందుచే నితని వంశీకులు కొట్టూరివారైరి పోయిరి. ఈతని కుమారుడగు ఎరియమనాయకుడు శా. శ. 1085 వ సం॥లో నొక శాసనము వ్రాయించెను.

కొట్టూరి ఎరియమనాయకుడు.

ఈయన గూడ కోష్ఠములపై యధికారిగా వెలనాటి కులో త్తుంగ చోడ నృపాలుని వద్ద నున్నట్లితని శాసనము వల్ల దెలియ గలదు. ఈతడు శా. శ. 1085 వ సం॥ర ప్రాంతీయుడు. ఈయన ద్రాక్షారామ భీమేశ్వరస్వామికి నిత్య నైవేద్యమునకు ద్రవ్యము లన్నియు నిచ్చి, కొంత భూమి నిచ్చి అనన్తారామమున పోకతోట నొక దానిని దేవునకు కొనియిచ్చి ఖ్యాతి జెందెను. ఈయన కొని యిచ్చిన పోకతోట వెయ్యి చెట్లు గలదిగా నుండెను. ఈతడు తర్వాత వెలనాటి రాజేంద్ర చోడరాజువద్ద ధనాధికారిగా నుండి

శా. శ. 1089 వ సంలో ఒంగోలు తాలూకా కొండమంజులూరు గ్రామములో నొక శివాలయము గట్టించి భూదాన మొసంగెను ♦.

మోరంపూడి పోతినాయడు.

ఈయన వెలనాటి కులోత్తుంగ గొంక నృపాలుని వద్ద నొక మంత్రిగానుండి ప్రసిద్ధి వహించెను. ఈయన తండ్రిపేరు కాటయ్య. ఈ పోతినాయడు శా. శ. 1077 వ సంలో శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరస్వామి కఖండ దీపదానము గావించి లోహ దండొకటి చేయించి యిచ్చుటయే గాక, నా దేవుని మధ్యాహ్న నివేదనము నకై నిత్యము రెండు కుంచముల బియ్యము వండుటకు నన్నపశెట్టి పొలము పడమర భాగములో మూడుఘట్ల భూమిని దాన మొసంగి ఖ్యాతిగాంచెను. ఈవసికండ్రవాటి మొఅమపూడి యాయనగ్రామ మైయుండును. ఆ మొఅమపూడియే క్రమముగా మోరంపూడిగా నిప్పుడు పిలువబడుచున్నది. ఇది తెనాలి తాలూకాలో.నున్నది.

వింజము పోతరాజు.

ఇతడు కులోత్తుంగ చోడ నృపాలుని యధికారులలో నొకడు. ఈయనవద్ద ఎట్టిపోతను సేవకు డుండి శా. శ. 1062 వ సంలో శ్రీ భీమేశ్వరస్వామి కఖండ దీపదానము గావించి యుండెను. ఈయన తల్లి వింజమదేవి, తండ్రి భీమరాజు. వింజమదేవి శా. శ. 1067 వ సంలో శ్రీ భీమేశ్వరుని కఖండ దీపదాన మొనర్చెను. 50 యినుప యెడ్లనుగూడ సమర్పించెను. కమ్మవారిలో నిప్పటికిని వింజము వారున్నారు. ఈ వంశ మింత ప్రాచీన మైనదిగ గన్పడు చున్నది.

♦ N. I. O. / 59 & 60.

పాములపాటివారు

పాములపాటి కొమ్మనాయకుడు.

ఇతడు పాములపాటి మండనకు యేడుమాంబయందు జనించెను. ఈతడొక సేనాధిపతిగా నుండి పాములపాటిలో మల్లిఖార్జున స్వామికి శా. శ. 1094 వ సంలో నఖండ దీప దానము గావించెను•. ఈ దీప దానము తన తల్లి దండ్రుల ధర్మమునకై చేసెను. ఈ విషయ మాతడు వ్రాయించిన పద్యశాసనమున నున్నది. అది యీ క్రింది విధమున నున్నది.

"ఉ॥ పాములపాటి మండనకు • బంకరుహానన యేడుమాంబకుం
గామ నిభుండు గొమ్మన సు • ఖస్థితి బుట్టి నిజాన్వవాయ సు
త్రాముఁడు తల్లిదండ్రులకు • ధర్మువుగా దన వృత్తిపై గ్రహ
గ్రామణి బోలిదీపక మ • ఖండితమై మహి బర్వి యొప్పుగాన్॥"

"కం॥ శరధినిధిఖేందుసక వత్సర సంఖ్యల గార్తికమున • దనరిమ పూర్ణన్
స్థిరగురు దినమున గొమ్మన యురుతర దిపంబు శివున • కొప్పుగ నిల్పెన్॥"

పాములపాటి కేతన కుమారుడు కొమ్మన.

పైన నుడివిన కాలమునకే మఱియొక కొమ్మన గూడ నీ వంశమున బ్రసిద్ధిగా నుండెను. ఈయన పాములపాటి కేతన కుమారుడు. ఈతడు గూడ మల్లిఖార్జున స్వామి కఖండ దీప దానము గావించినట్లే క్రింది శాసనము వల్ల దెలియుచున్నది.

"ఉ॥ శ్రీమహిమాభిరాముఁడు వి • శేషిత కీర్తుడు గొమ్మఁ డర్థి చిం
తామణి తల్లిదండ్రులకు • ధర్మువుగా శివధర్మయుక్తుఁ డై
పాములపాటి నొప్పుగఁ గ • పర్ధికి సజ్జన సంస్తుతంబుగా
ధీమణి వెట్టె నాత్మకుల • దీపకమైన యఖండ దీపమున్॥"

• శాసన పద్యమంజరి.

పాములపాటి వేమయ్య.

ఇతడు శా. శ. 1095 వ సంవత్సర ప్రాంతమున పాముల పాటిలో నుండిన యొక ప్రసిద్ధ పురుషుడు. ఈయన యెరగాంక పుత్రుడు. ఈతడు గూడ మల్లికార్జున స్వామికి పాములపాటిలో నఖండదీపదానము గావించి యీక్రింది శాసనము వ్రాయించెను ♦.

"ఈ॥ వారక యా నిశాకర ది ♦ వాకరమై చనఁగా శకాబ్దముల్
దారుణివార్ధి నందదివి ♦ తారకనాథ మితంబుగా మహిన్
గౌరవ నుత్తరాయణము ♦ గారమె(యిన్) యెరగాంకపుత్రుఁ డు
త్సారిత దోషపుంజము వి ♦ చార వరుండు ధరాతలంబునన్॥"

పాములపాటి కొండయ్య.

ఇతడు పాములపాటి భీమన్నకు కామపసానికి బుట్టి పేరొందిన వాడు. ఇతడు గూడ తన తల్లి దండ్రుల ధర్మమునకై పాములపాటి మల్లికార్జునున కఖండ దీపదానము గావించి యుండెను ♦.

భట్టిప్రోలి చోడపనాయకుడు.

ఇతడు శా. శ. 1102 వ సంవత్సర పార్థివుడు. ఈయన వెలనాటి రెండవ కులోత్తుంగ రాజేంద్ర చోడరాజువద్ద భట్టిప్రోలు ప్రభువుగా ప్రసిద్ధి వహించి యుండెను. ఈయన తండ్రి కంచెమ నాయకుడు. ఇతని తల్లి గుండసాని. ఈయనకు కామాసాని యను భార్యయుండెను. ఇతడు తన తల్లి దండ్రులకును దనకును తన భార్యకును ధర్మార్థమై శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరున కఖండ దీప దానము గావించి లోహ దండొకటి చేయించి యిచ్చి శాసనము వ్రాయించెను. భట్టిప్రోలి వారిప్పటికిని రెంటచింతల పార్శ్వమునలో కమ్మవారిలో నున్నారు.

♦ శ్రీ ♦ శాసన పద్యమంజరి.

ఈడుపుగంటి సేవకేతి నాయుడు.

ఇతడు పన్నెండవ శతాబ్దములో నుండిన యొక ప్రసిద్ధ పురుషుడుగ గన్పడు చున్నాడు. ఈయన శాసన మొకటి బెజవాడలోని మల్లేశ్వరాలయమున నున్నది. దానిని బట్టి చూడగా నీయన యచటి మల్లేశ్వరస్వామికి అఖండ దీపారాధనకై కొన్ని గొట్టెలను సమర్పించినట్లు కనబడుచున్నది. (S. I. I. Vol IV. P. 955)

నాదెండ్ల కేతినాయుడు.

ఈయన శా. శ. 1177 వ సంవత్సర ప్రాంతీయుడు. ఈయన తండ్రిపేరు భీమనీడు. తల్లిపేరు యఱకాసాని. ఈయనగూడ బెజవాడలోని మల్లేశ్వర దేవరకు శా. శ. 1177 వ సంవత్సరంలో నఖండదీప దానముగావించి ప్రసిద్ధి వహించెను. (S. I. I. Vol. IV. P. 252)

కొల్లూరి దుడియపనాయకుడు.

ఈయన 12వ శతాబ్దములో నుండిన యొక ప్రసిద్ధపురుషుడు. గుంటూరు తాలూకాలోని కాజ గ్రామమందు గల నకేంద్రీశ్వర మహాదేవర కితడు సంధ్య దీపమునకై ద్రవ్య దానమొసంగి శా. శ. 1078 వ సంవత్సరంలో నొక శాసనము వ్రాయించెను. ఆకాలమున నా గ్రామము క్రాంజ యను పేరిట నుండెను. (S. I. I. Vol. IV. P. 253)

కొల్లూరి భీమినాయకుడు.

ఈయనగూడ 12వ శతాబ్దములోనివాడే. ఈయన తండ్రి పేరు కాపినాయకుడు. ఈతని భార్య మేడాసాని. ఈమి శా. శ. 1067 వ సంవత్సరంలో ప్రేంపల్లి (బాపట్ల) లోని భావనారాయణస్వామి కఖండదీపదాన మొనర్చి శాసనము వ్రాయించెను •.

• S. I. I. Vol. VI. No. 129.

శ్రీ గ్రంథాలయం, గుంటూరు

ద్రోణాది నారపనాయకుడు.

ఈయనకూడ 12వ శతాబ్దమువాడే. ఈతని తండ్రిపేరు ద్రోణాది వేమెనాయకుడు. ఈ నారపనాయకుడు శా. శ. 1071 వ సం॥లో ప్రేంపల్లి (బాపట్ల) లోని భావనారాయణస్వామి కఖండ దీపదానము గావించి ప్రసిద్ధి వహించెను •.

కంకణాల మల్లినాయకుడు.

ఈయన 13వ శతాబ్దమువాడు. ఈయన తండ్రి కండెనాయకుడు. మల్లెనాయకుడు శా. శ. 1163 వ సం॥లో బాపట్లలోని శ్రీ భావనారాయణదేవర కఖండ దీపదానము గావించి యచట నొక శాసనము వ్రాయించి కీర్తిజెందెను.

చిలుకూరి భీమనాయకుడు.

ఈయన 11వ శతాబ్దములోనివాడు. ఇతడు •కులోత్తుంగ చోడరాజు దివ్య సం॥ 9 లో బాపట్లలోని శ్రీ భావనారాయణ స్వామి కఖండ దీపదానము గానించి ప్రసిద్ధినహించెను. ఇతడు పెన్నాతవాడిలోని వాడనని చెప్పుకొనెను. ఆకాలమున బెజవాడ ప్రాంతమంతా ప్రసిద్ధినొందెను. ఈయన తండ్రిపేరు చిక్కినాయకుడు.

ముసునూరి గొండయ్య.

ఇతడు తూర్పునాటి వాడనని చెప్పుకొనెను. ఇతడుగూడ • కులోత్తుంగ రాజ్యపాలన కాలమునాటివాడు. అందుచే 11 వ శతాబ్ది పురుషవర్ణ డనవచ్చును. ఈయన దాన శాసనమొకటి బాపట్ల లోని భావనారాయణస్వామి యాలయమున గన్పడుచున్నది.

2091.

• S. I. I. Vol. VI. No. 134.

ముక్కామల ఉప్పినేడు 1296 ప్రాంతీయుడు. ఈయన శాసనము పాలకొల్లులో నున్నది.

కురుగంటి కొమ్మనాయకుడు - డామలూరి పురాధిపతి. ఈయన 1155 ప్రాంతీయుడు. అమరేశ్వరస్వామి యాలయమున నితని శాసనమున్నది. ఇతడొక అమాత్యుడు. వెలనాటి కులోత్తుంగ గొంకరాజు వద్దనుండెను.

ముసునూరి ముచ్చినాయుడు. ఇతడు 1221 ప్రాంతీయుడు. జమ్మిపల్లిలో నీయన శాసనమున్నది. (A. R. No. 188 of 17)

నల్ల సూరప్పనాయడు. ఎగొరుప్రాంతమున నెల్లూరు చోడ రాజులలోని గండగోపాలతిరు కాలతిదేవరాజు సామంతుడగు ముక్కంటి కామయదేవునివద్ద నొక అధికారి. ఈయన 1231 ప్రాంతీయుడు. (L. R. Vol. 8)

విప్పర్ల కొండపనాయుడు, గుండపనాయుడులు: వీరు 1218 ప్రాంతీయులు. కోటకేతరాజు సామంతులు. (A. R. No. 109 of 16) వీరు ముక్కామలలోని దేవుళ్ళకు భూదానము లొసంగి ప్రసిద్ధి జెందిరి.

మందడి ప్రోలినాయకుడు. 1128 ప్రాంతీయుడు. ఈయన వెలనాటి గొంకరాజు సేనాధిపతులలో నొకడు. ఇతడు పహిండిపాల (పైడిపాల రూపాంతరము) వంశీకుడు. తనదుంబర్తి పురవరాధీశ్వరుడు. ఇతనికి గండరగండ, గండమార్తాండ, అరిబిరుదమదద్విరద మదనివారణ" బిరుదులున్నవి [1]. ఇతనికి మట్టనాయకుడను సోదరుడు, వాసినాయకుడనే కుమారుడు గలరు. మట్టనాయకుడు 1119 లో వెల్లటూరిలో త్రికోటేశ్వరాలయము గట్టించి 122 పుట్ల భూమి

---

1. L. R. Vols. 38 & 41.

నొసంగెను •1. 1160 ప్రాంతమున నీవంశములో కొండపనాయకుడు పేరొందెను. నెల్లూటి గొంకభూపాలుని యిష్టభృత్యుడు సభామణి యను నొక మండడికోటను కనబడుచున్నాడు •2. ఇట్టివారెందరో యుండినను కాలగర్భమునబడి వారిపేర్లన్నియు దొరకుటలేదు.

సంస్కృతి, దేశరక్షణాదులు 1250 A. D. వరకు

12వ శతాబ్ది మధ్యవరకు కమ్మరాష్ట్రములోని కమ్మవారి పూర్వకులగు దుర్జయచోడవంశీకులు, ధనంజయవంశీకులు, త్రిలోచన పల్లవుని కాలమునుండి సామంతులుగా మెలంగుచు దేశరక్షణకార్యములో నగ్రమత్తులుగా నుండుటవల్లనే వారిక్రింద కమ్మరాష్ట్రము దాదాపు 9 శతాబ్దము లుండగల్గెను. వీరు బౌద్ధ, జైన మతముల కాలములో నామతము ననుసరించి వానిని పోషించుచువచ్చిరి. వీరు తిరిగి యార్యమతమున జేరినకొలదిని యనేక దేవాలయములను నిర్మించుచు, వానిని పోషించుటకై యనేక భూములు మొదలైనవి యిచ్చుచువచ్చిరి. శాశ్వతాఖండదీపారాధనలకై తమ ద్రవ్యమును, గొర్రెలను, యెనుములను, ఆవులనుగూడ దానమిచ్చుచువచ్చిరి. ముఖ్యముగా నివి 11వ శతాబ్దినుండి హెచ్చుగా కనబడుచున్నవి.

కులప్రాశస్త్యమునకై యంత పట్టుదలచూపక, కొందరు క్షత్రియులుగాను, కొందరు చతుర్థులుగాను వ్యవహరించిరి. అట్లున్నను అన్యోన్యము వివాహాదుల గావించుకొనిరి. మతము వీరి కడ్డురాలేదు.

వీరు విద్యాపోషకులుగాగూడ ప్రసిద్ధినందిరి. మంచనకవి వెలనాటిరాజుల కాలములో కేయూర బాహుచరిత్ర రచించి, యందు వెలనాటిరాజుల ప్రతిభను విస్తారముగా వర్ణించెను. ఆకాలములో ప్రజలవద్ద మంటికడవలు, నులకమంచములు లేవట.

•1. & •2. L. R. Vols. 38 & 41.

అందశ్వైశ్వర్యములతో తులతూగుచుండిరట. వెలనాటి గొంకరాజు విద్వత్సంకజాళీమృగాంకుడు. 1125–39 మధ్యనుండిన కొండపడమటి మన్మమండరాజు కావ్యవినోది. సుకవికీరసహకారుడు. ఈరీతిగా కవితాగోష్ఠియందు రాజులు పాల్గొనుటయేగాక ప్రజలకుగూడ అభిమానముండెను. పాములపాటిలోని 1172 సం॥రపు శాసనములో పద్యరచన యున్నది. సంస్కృతశ్లోకములు ధారాళముగా రచింప బడి, శాసనములందు ప్రభువులచే వ్రాయింపబడెను. 1224 సం॥రపు శాసనములో చక్కని తెలుగుకందపద్యములను తెలుగుచోడరాజగు ఓపిలిసిద్ధిచోడుడు ॥ వ్రాయించియున్నాడు. ఆకాలపు బిరుదములు గూడ ముచ్చటగానున్నవి. 10వ శతాబ్దములో "అవసరాభరణ, సమశైకవీర, అసహాయవిక్రమ, సగర్వాయబృహస్పతి, ఆకార భగీరథీ, రణరంగరాక్షస, విక్రాంతచక్రాయుధ, రాజమకరధ్వజ, అరిరాజభీషణ, నరలోకరుద్ర, త్యాగమహార్ణవ, ఉదారదధీచి" యిత్యాదు లాకాలపు కవితాసౌందర్యమునకు నిదర్శనములు. వీరు బ్రాహ్మణులకనేక అగ్రహారములొసంగిరి. కోటకేతరాజు ఒక్కడే 15 గ్రామములనిచ్చెను. కొన్ని బ్రాహ్మణులకు, కొన్ని దేవునకు, కొన్ని బౌద్ధులకు నిచ్చెను. బౌద్ధదేవాలయములలోను, అన్యమత దేవాలయములందును, తమ కోరికలను దీర్చుటకు, పుణ్యమునకు, జన్మాంతరమున పుణ్యము చేకూర్చుటకు అనేకదానములను నాటి ప్రభువులు, ప్రజలు కావించిరి. ఈవిశ్వాసములే పరంపరా యిప్పటికి వచ్చుచున్నవి. దేవునకు బంగరుకలశములు, నగలు, కనకవలయ ములు, గద్యలు, పళ్ళెములు యిత్యాదు లొసంగుచుండిరి. బౌద్ధమత మునకు, జైనమతమునకు, వీరశైవమునకు గొన్ని మతయుద్ధములు జరిగినట్లు బసవపురాణము, పండితారాధ్యచరిత్ర మొదలైన గ్రంథ ములనుబట్టి చెప్పవచ్చును. చివర కార్యమతము ప్రాబల్యములోనికి

వచ్చినట్లు కనబడుచున్నది. 12వ శతాబ్దమధ్య నీకారణమునసే కాకతీయరాజులు తమరాజ్యములో శైవదేవాలయముల నభివృద్ధి గావించిరి. కమ్మరాష్ట్రములో నట్లేజరిగెను.

రాజులు అన్నికులములవారిని సేనలలో జేర్చుకొనుచువచ్చిరి. గొల్లలు, వైశ్యులు, విశ్వకర్మలు, మాలలు, మాదిగలు, బ్రాహ్మణులు, వెలమలు, కమ్మలు, రాజులు, రెడ్లు మొదలగువారు యుద్ధములు చెలరేగినపుడెల్లను పాల్గొనుచువచ్చిరి. వీరందరి శాసనములు అచటనచట కనపడుచున్నవి.

రాజులొనర్చెడు ధర్మకార్యములు సాధారణముగా బంధుప్రీతిగా నుద్యోగములిచ్చుట, సత్రములు నిర్మించుట, శివాలయములు కట్టుట, చెర్వులు త్రవ్వించుట, నిధులు నిర్మించుట, అర్ధుల పోషించుట యిత్యాదులుగా నుండెను. మారయపండడను సేనాని వెలనాటి గొంకనృపాలుని మామయైయుండి, యీకార్యము లొనర్చియుండెను.

ఏదో యొకదేవుని గొల్చుట కమ్మరాష్ట్రములోని ప్రతి మానవునికి ముఖ్యధర్మముగా నుండెను. సత్సంతానములనునవి రాజులు పోషించిరి.

12వ శతాబ్ది స్థితి.

కమ్మరాష్ట్రవాసులైన ప్రభువులు కమ్మవారుగా గాకతీయ మొదటి ప్రతాపరుద్రునిచే బేరొకొనబడి, యప్పటినుండి క్రమముగా 14వ శతాబ్దినాటికి ప్రత్యేకకులముగా కమ్మవారెన్నబడుచుండిరి. అప్పటివరకు కమ్మరాష్ట్రము, నాడులలో సూర్యవంశీకులగు తెలుగు చోడరాజులు, వారిలో శాఖీయులు ధనంజయగోత్రికులగు కోటవంశ చోడరాజులు, దుర్జయాన్వయులు, దుర్జయాన్వయ వెలనాటి చోడ రాజులు, హైహయవంశరాజులు, చంద్రవంశపు చాళుక్యరాజులు,

నాగరాజులు, యాదవరాజులు, పల్లవరాజులు మొదలగు ప్రముఖులు వసించుచునచ్చిరి. తెలుగుచోడరాజులు హైహాయ, చాళుక్యరాజులతోను; దుర్జయాన్వయులు, కోటవంశీకులు, వెలనాటిరాజులు, దుర్జయాన్వయులతోను; హైహాయరాజులతోను; చాళుక్యరాజులు, తెలుగుచోడరాజులు, హైహాయరాజులు, దుర్జయాన్వయులతోను; పల్లవరాజులు, చోడరాజులతోను సంబంధములు చేయుచుండిరి. కాకతీయ దుర్జయాన్వయులు తెలుగుచోడులతోను, కోటవారితోను; నతవాటిసీమ దుర్జయులతోను, చివరకు చాళుక్యరాజులతోను, బంధుత్వములు సల్పుచుండిరి. వీరందరును మతాంతరభేదములను బాటింపక అందరును సుహృత్ప్రియులను భావమందే యట్టి చుట్టరికములు గావించుచువచ్చిరి. వీగందరును 'వర్మ' బిరుదము ధరించిరి. ఇందులో చాలమంది కమ్మరాష్ట్రనివాసులై క్రమముగ కమ్మవారైపోయిరి. కమ్మనాయకులు, కమ్మదొరలనుపేర్లు 14వ శతాబ్ది మధ్యనే స్థిరముగా నేర్పడినట్లు వెలుగోటివారి వంశావళివల్ల దెలియుచున్నది.

ఇందలి నాగ, యాదవ, పల్లవరాజులు కమ్మవారిలో జేరినట్లు కనబడుటలేదు. అయ్యవోలు పురాధిపతులుగా బేకొందిన బలిజకులస్తులీశతాబ్దములో వేరుగా గన్పడుచున్నారు. వీర బలిజలమని చెప్పుకొన్నవారి శాసనములు 12, 13 శతాబ్దములనుండి కమ్మనాటిలోగనబడుచున్నవి. అప్పటినుండి వీరు ప్రత్యేకముగా నుండిరనిచెప్పవచ్చును.

3. కాకతీయ, ముసునూరి రాజ్యములు.

కాకతీయుల పాలన.

హనుమకొండ రాజధానిగా దుర్జయాన్వయులగు కాకతీయ రాజులు 10వ శతాబ్దికి పూర్వమునుండి పాలించిరి. వారి చరిత్ర 11వ శతాబ్దినుండి తెలియుచున్నది. పశ్చిమచాళుక్య చక్రవర్తి ఐదవ విక్రమాదిత్యుని సామంతుడుగా మొదటి బేతరాజు 1025-50 మధ్య పాలించెను. ఈతడు కొరవిమండలమును పాలించుచు చోడ రాజులతో తన చక్రవర్తిపక్షమున యుద్ధములు సల్పుచువచ్చెను. విరియాల యెర్రభూపతి, కామమసాను లీతనికి తోడ్పడి రాజ్యమును కాపాడిరి. వీరుగూడ దుర్జయవంశీకులే. ఈ గృహనామస్థులిప్పటికిని కమ్మ, వెలమవారలలో నున్నారు. కమ్మ, వెలమవార లొకేజాతి యనుటకును, కాకతీయులీవంశీకులేననుటకును, వీరి శాసనములు దృష్టాంతముగా నున్నవి.

ఈయనతర్వాత కుమారుడు ప్రోలరాజు 1050–80 మధ్య నేలెను. ఇతడు త్రైలోక్యమల్లవిభుని సామంతుడు. ఈతడనేక దండ యాత్రలలో బాల్గొని ధారావర్షుని, గొడవర్తి దుగ్గరాజు కొడుకును, పురకుదేశపు గన్నయను, భద్రంగపురాధిపతిని జయించెను. ఈతని వద్దనున్న బ్రహ్మసేనాని కంచిదుర్గ కవాటములను భేదించి, యా దేశమును జయించెను. కొంకణము, చక్రకూటముల నీనృపాలుడు లోబడజేసెను. ఈయనకాలమున జైనమతము పోషింపబడుచుండెను. ఋషభనాథయతి హనుమకొండలో నివసించెను.

ఈయనతర్వాత 2వ బేతరాజు రాజ్యమునకువచ్చి ఆరవ విక్ర మాదిత్యునికి సామంతుడై 1080–1115 మధ్యను పాలించెను.

ఇతనికి సబ్బిసాయిరమండలముల వెయ్యిగ్రామముల పాలనగూడ నీబడెను. మాళ్వా, చోళనృపాలుగతో నీతడు యుద్ధములు సలుపుచు విక్రమచక్రియని పేరొందెను. వైజనదండనాధు డీతనిమంత్రి. హనుమ కొండలో వనమొకటియు, శివపురతీర్థమును, బేతేశ్వరాలయమును, వరుణాలయమును నెలకొల్పెను. ఈయన మొదట జైనమతస్థుడుగా నుండి చివరకు కాలాముఖ శైవశ్రీశైల మఠాచార్యునివద్ద శైవ దీక్షను బొందెను.

ఈతనితర్వాత రెండవ ప్రోలరాజు 1115–1158 మధ్య పాలించెను. ఇతడు తైలపదేవచక్రవర్తిని బంధించి, విడచి తర్వాత స్వతంత్రుడయ్యెను. కుంతీరిని పాలించిన గోవిందరాజును, మంత్ర కూటాధిపతి గుండ్రాజును, జగద్దేవుని, దొమ్మెరాజు, మేడరాజులను జయించి గుండ్రాజును చంపించెను. ఉదయచోడునికి సామంతపాలన మిచ్చెను. ఈతని గురువగు రామేశ్వరదీక్షితు లనేక దాన ధర్మము లాచరించుచు నిత్యాన్నదాత యయ్యెను. ధర్మసత్ర ములు, శైవాలయముల నాతడు నెలకొల్పెను. ఈతడు ముప్పమదేవి యను భార్యవల్ల రుద్రుడు కుమార్తెను గాంచెను. రుద్రదేవుడు, మహా దేవుడు మొదలగువారు. బేతమంత్రి యొక చెరువును ద్రవ్వించగా దాని కీతడు గొంత భూమినిచ్చెను. ఈతడు వెలనాడుపై దండెత్తగా నాయుద్ధములో జంపబడెను. ప్రోలరాజను నొక కవి యీకాలములో నుండెను.

రుద్రదేవుడు.

తర్వాత రుద్రదేవుడు పాలనకువచ్చి 1159–95 మధ్య 36 సం॥ములు పాలించెను. పేరుకుదగినట్లే యీతడు మిక్కిలి పరాక్రమ శాలి. వర్ధమానపురమందలి గోకర్ణ భీమచోడులను, ఉదయచోడుని

జయించెను. ఉదయచోడుని కుమార్తె పద్మావతి నితడు పరిణయమాడెను. ఈతడు తన తండ్రికాలములోనే మేడరాజు, మైలగి, చొమ్మెరాజులను జయించెను. ఈతడు శ్రీశైలము వరకు రాజ్యమును విస్తరించెను. పడమట కటకపురివరకు వ్యాపింపజేసెను. ఇతడు పండితకవియై నీతిశాస్త్రమును రచించెను. సంస్కృతాంధ్ర కవీశ్వరులను జాలమంది నీయన పోషించుచువచ్చెను. అచింతేంద్ర కవి యిందొకడు. చెల్లెకే గ్రామవాసియగు గంగాధర కవికి అమాత్య పదవినిచ్చెను. ఆతడు విద్వజ్జనుల కగ్రహారములిచ్చి, సప్తసంతాన ములగాంచి శైవ, వైష్ణవాలయముల ననేకచోట్ల నిలిపి పేరొందెను. ఈయన రాజధానిని యేకశిలానగరమునకు మార్చెను. ఈయన రాణి మేళమాంబిక. దేవాలయములపోషణ కితడు 84 గ్రామములిచ్చి, సప్తఋషి గురువులపేర 11 బ్రాహ్మణాగ్రహారములనిచ్చి యశస్వియయ్యెను. ఈయన రాజ్యములో శైవ, వైష్ణవ మతములు సమానముగా వ్యాప్తిజెందెను. కమ్మ, వెలమవారలు దుర్జయాన్వయులై యుండి, మిక్కిలి తోడుపడుచుండగా మెచ్చి వారికి కమ్మవారు, వెలమవారను గౌరవనామములనిచ్చి సత్కరించెను. వీరు జాతిపితగ నీయనను జూచుచుండిరి. వెలమవారికి 72 మందికి దుర్గరక్షణాధిపత్యమును, దేశరక్షణ సేనాధిపత్యముల నిచ్చి గౌరవించెను. సహపంక్తి గౌరవముల నిచ్చెను. రేచెర్ల నామిరెడ్డి, బేతిరెడ్డి, మల్యాల సజ్జ సేనాపతి మున్నగువారీయన సామంతులు. తుదకీతడు దేవగిరిపాలకుడగు జైతుగిత్తో నొనర్చిన యుద్ధములందు హతుడయ్యెను. అంతట మహాదేవుడు రాజయ్యెను. ఈతడు తన కుమార్తె కుందాంబను నతవాటిదుర్జయాన్వయుడగు రుద్రరాజునకిచ్చెను. బొలసరస్వతి యను కవి యీకాలమున ప్రసిద్ధిజెందెను. ఈతడు 1198 వరకు పాలించి చనిపోగా నితని కుమారుడు గణపతిదేవచక్రవర్తి పాలకుడయ్యెను.

గణపతిదేవచక్రవర్తి 1198-1261.

ఈయన వెలనాడును జయించి, యచట పిన్నచోడుని కుమార్తెలగు నారమ్మ, పేరమ్మలను పరిణయమై వారి సోదరుడగు జాయపనాయకుని తన గజసైన్యాధిపతిగా నియమించెను. కోటబేతరాజునకు తనకూతురు గణపాంబనిచ్చి వివాహమొనర్చెను. ఈయనకు విశ్వేశ్వరశివుడను మతగురువుండెను. ఈయన చెప్పినప్రకారమే రాజ్యాంగమును నడపుచువచ్చెను. మందరగ్రామమువద్ద నాతని కొక మఠమును నెలకొల్పెను. కమ్మరాష్ట్రములో ప్రముఖులతో సంబంధములను గల్పించుకొని యేకజాతిగా వ్యవహరించి జాత్యభిమానము నీతడు చూరగొనెను.

ఈయనవద్ద వెలమవారిలోని ప్రసాదిత్యనాయడు మున్నగు 77 నాయకులును, రేచెర్ల బేతిరెడ్డి, రుద్రరెడ్డి, నామిరెడ్డి ఇంకలూరి సోమరాజు మొదలగు సేనాధిపతులుగూడ నుండిరి. వీరందరి పరాక్రమమువల్లను యితడాంధ్రదేశములోని కళింగము, కొలను, గోతమితటము, గోగునాడు, వెలనాడు, పొత్తపి, ములికినాడులు, ఏరువనాడు, సకిలినాడు, రేనాడు, కమ్మనాడు, గండికోట, కాంచీపురి, నెల్లూరు మున్నగు ప్రదేశములను జయించి, యనేక జనపదములగట్టించి, నూతులు, చెరువులనేకములు తవ్వించి కీర్తిశాలియయ్యెను. మోటుపల్లిరేవును వృద్ధిజేసి విదేశవ్యాపారము సభివృద్ధిపరచెను. జైనమతస్థుల గొందరను చంపించి వారి వసతులను తీసుకొనెను. ఈయనకాలములో గోపాలకవి, హరిహరార్యుడు, తిక్కన సోమయాజి, బాలభారతి, వంశమిత్రుడు, కవిచక్రవర్తి, మయూరభట్టు మున్నగు ప్రసిద్ధకవులుండిరి.

ఈయన పట్టపురాణి సోమిదేవి. ఇతడు కందుకూరుసీమ, ములికినాడు, సకిలినాడు, ఏరువనాడు, పొత్తపినాడు, రేనాడు, గండి

కోట, కమ్మనాడు, వెలనాడు, కొలనుపురము, కళింగదేశములోని బొక్కెర వరకుగల ప్రాంతములను జయించి చక్రవర్తి యయ్యెను. కాయస్థుడగు గంగయ సాహిణియు, రేచెర్ల బేతిరెడ్డి, రుద్రరెడ్డి, పర్వతాదిత్యనాయడు మొదలగు ప్రసిద్ధ సేనాని లీయనవద్ద పనిచేయు చుండిరి. వెలమవారు 77 గోత్రములవారు ఈయనవద్ద సేనలలోను, కోట బురుజులవద్దను రక్షకులుగానుండిరి. ఈయన పాండ్యరాజులను జయించెను. గంగయ సాహిణికి బాహ్యర నియోగాధిపత్యమిచ్చెను. అనగా 72 విధములైన ఉద్యోగముల నియమించు నధికారమిచ్చెను. వెలమవారికి సహపంక్తి భోజనమిచ్చి గౌరవించెను. జైన, బౌద్ధుల గొందరిని చంపించెను. కమసాళ్ళ కరిణీకముల దీసుకొని గోపరాజు రామన్నమంత్రి ప్రోత్సాహమున నియోగుల కిచ్చెను ♦.

ఈ మహారాజుక్రింద నీక్రింది కమ్మనాయకు లుండిరి.

(1) జాయపనాయకుడు : పిన్నచోడుని కుమారుడు. అయ్య వంశీకుడు, అందుచే తెలుగు చోడవంశీకుడే, పిన్నచోడుని తండ్రి నారయ్య వెలనాటి రాజువద్ద కృష్ణా ముఖద్వార ప్రాంతమున కధిపతి. ఈతనికి జల్లయ్య, సూరయ్యయను సోదరులుండెడివారు. వీరందరు క్రొయ్యూరు కాష్ఠరస్థుడగు భీమనాయకుని సంతతి. జాయపనాయకుని సోదరీమణులగు నారమ్మ, పేరమ్మలను గణపతిదేవ చక్రవర్తి పెండ్లాడిన పిమ్మట నతనిని గజసేనాధ్యక్షుని జేసెను. ఈ జాయప నృత్త శాస్త్రమును సంస్కృతమున రచించి పేరొందెను. ఈతని శాసనము కమ్మరాష్ట్రము నందలి చేబ్రోలులో నున్నది. నారప్ప కుమార్లలో చోడనాయకుడు, భీమనాయకుడు,

---

♦ ఆంధ్రుల చరిత్ర V. శ్రీ చి. వీ. విరచితము.

బ్రహ్మనాయకుడు ననువాడుగూడ నుండి వెలనాటి చోడరా
జులవద్ద సేనాధిపతులుగా మెలంగిరి •1.

(2) మల్యాల చౌండసేనాని : దుర్జయాన్వయుడు, గణపతిదేవుని సేనానులలో నొకడు. అగ్రహారమొకటి, తటాకమొకటి నిర్మించి, కొండిపర్తిలో చౌండేశ్వరాలయమును గట్టించి పేరొందెను. ఈనంశములో కాట చమూపతి గూడ గణపతి సామంతుడే. గుండ దండనాథుడట్టివాడే. ఈతడొక తటాక మును నిర్మించెను. ఈ గుండయ గోనబుద్ధారెడ్డి కుమార్తె కుప్పాంబను పెండ్లాడెను - సంకిసపురాధిపతి •2.

(3) ప్రోలరౌతు : దుర్జయాన్వయుడును, వల్లుట్ల గోత్రకుడు నగు నితడు గణపతి దేవుని తంత్రపాలకుడుగా నుండెను. ఇతడు కమ్మరాష్ట్రీయుడే •3.

(4) మేచయనాయకుడు : సాగి వంశీకుల బంధుగుడు. ఏకశిలా పురీపాలకుడై తలవరిగా బేరువహించినవాడు. చతుర్థాన్వ యుడు, కమ్మవారిలోనివాడు •4.

(5) ఓపిలిసిద్ధ చోడరాజు II : పొత్తపి చోడశాఖకు జెందినవాడు. వెలనాటిలో కొంతకాలము గణపతిదేవుని సామంతుడుగా పాలించెను •5.

(6) భీమదేవ కేశవదేవుడు : 1235 ప్రాంతమున పొన్నూరులో గణపతి సామంతుడుగా నుండెను.

(7) సాగి నాగభూపతి: ఇతడు చతుర్థాన్వయుడని పేరొందెను. విప్పర్ల గోత్రీకుడు, పాకనాటిసీమ కధిపతిగాగల గణపతి దేవునికడ నుండెను. ఇతని తండ్రి మల్ల చమూపతి, తల్లి

•1 to •5. ఆంధ్రుల చరిత్ర V. కాకతీయుల చరిత్ర (శ్రీమా. రామారావు) (చి. వీ.)

పోతాంబ, మారనకవి రచిత మార్కండేయ పురాణమున నీతని విషయముగలదు. మల్యాల హేమాద్రి రెడ్డి, గణపతి దేవుని సేనా నాయకులలో నొకడు; కులోత్తుంగరాయ రాజేంద్ర చోడ గొంక విశాపట్ట బిరుదముగలవాడు. దుర్జయాన్వయుడు •1.

కోటవారు.

కోట రెండవ కేతరాజు ధరణికోటను పాలించెను.

ఇతడు చాలపర్సిద్ధుడు - ఈయన విషయము లోగడ తెలిపితిమి.

కోటభీమరాజు III : 1230-34 మధ్యనేలెను. బేతరాజు II పుత్రుడు •2.

కోటకేతరాజు III : 1234-40 మధ్యనేలెను. గణపతిదేవ చక్రవర్తితోబుట్టువగు మైలమ్మ కుమార్తె సితడు పెండ్లాడెను •3.

కోటగణపతిరాజు : ఇతడు ధరణికోటను 1240-62 మధ్య నేలెను. ఈయనకు కోమరాంబయను భార్యయుండెను. ఈమె సోదరుడు మాచినాయడని ప్రసిద్ధిజెందెను. రాజ, నాయడు శబ్దము లొకే వంశమున వాడినందుల కీయన దృష్టాంతము •4.

ఈ కోటవారిలో భీమరాజు IV : 1262-68 మధ్యను, కోట దేవరాజు, ముమ్మడి రాజులు తర్వాతను పాలించిరి. వీరు రుద్రమ దేవి చక్రవర్తిని సామంతులన వచ్చును •5.

యనమదల కోటరాజులు : రెండవ కేతరాజునకు పిమ్మట ధరణికోట నుండి యీ యనమదల రాజ్యము విడదీయబడెను. అందీ క్రిందివారు పాలించిరి.

•1. ఆంధ్రుల చరిత్ర V. కాకతీయుల చరిత్ర (శ్రీ మా. రామారావు) (చి. వీ)

•2 to •5 of A. H. R. S. Vol. XIX.

(1) కోట రుద్రరాజు : ఇతడు రెండవ కేతరాజు కొడుకు 1216-41 మధ్య పాలించెను •1.

(2) కోట బేతరాజు : 1241-51 సంll ల మధ్య కాకతి గణపతిదేవ చక్రవర్తి సామంతుడుగా పాలించెను. ఇతని భార్యయగు గణపాంబ, గణపతిదేవుని రెండవ కుమార్తె. ఈ గణపాంబ భర్త మరణానంతరము 1251-64 సంll ల మధ్య పాలించెను. గణపేశ్వరాలయము, బేతేశ్వరాలయములు కట్టించి 2 గ్రామముల నిచ్చెను. ఇంక ననేక ధర్మము లొనర్చెను. వివాహ సుంకములను దేవుని కొసంగెను •2.

1240 తర్వాత నొక భీమరాజు, 1263 వరకు నాతని కుమారుడు పోలిరాజు, తర్వాత భైరవరాజును పాలించినట్లు పెదకళ్ళేపల్లి శాసనమున నున్నది. కాని వీరెచట పాలించిరో తెలియుటలేదు.

తాడికొండలోని కోటవంశీకులు : 1176 ప్రాంతమున కోట మన్మ పోతరాజు, ఆతని భార్య పండాంబిక; 1261 ప్రాంతమున వెన్నెల దేవమ్మరాణి, పినకొమ్మరాజను వారచట పాలించిరి. వీరు వరుసగా గణపతిదేవ చక్రవర్తి, రుద్రమదేవుల కాలము వారుగా నున్నారు •3.

త్రిపురాంతకములోని కోటరాజులు : కేతరాజు II జ్యేష్ఠ సోదరుడగు చోడరాజునకు ముమ్మడి పోతరాజు, రాజయ్యయను కుమార్లుండిరి. వీరు గణపతిదేవుని సేనాధిపతులైయుండిరి. ముమ్మడి పోతరాజు 1218 లో త్రిపురాంతమున గొన్ని దానములొనర్చి శాసనములు వ్రాయించెను •4.

•1. to •4. of A. H. R. S. Vol. XIX.

కోటభీమరాజు కొడుకు పోతరాజొకడు 1140 ప్రాంతమున నున్నాడు. ఈయన కొడుకు చోడరాజు 1179 ప్రాంతీయుడు. వీరు దన్నాలకోట రాజులుగా పేరొందిరి. వీరు చాళుక్య చోడ కులోత్తుంగ III, రాజరాజు II ల వద్ద సామంతులట •.

కోటకేతరాజు సామంతులు - విప్పర్ల కొండపనాయకుడు, గుండపనాయకుడు - 1218 సంవత్సర ప్రాంతీయులు. కేతరాజు పుణ్యమునకై ముక్కామల గ్రామములో గొన్ని భూదానము లిచ్చి పేరొందిరి. వీరు దుర్జయాన్వయులు. (No. 109 of 16)

రుద్రమదేవి.

గణపతిదేవ చక్రవర్తి 1261 లో చనిపోగా నాతని కుమార్తె రుద్రమదేవి చక్రవర్తిని యయ్యెను. ఈమెయే యాంధ్రదేశమును 1295 వరకు పాలించెను. ఈమె చాలుక్య రాజగు నిడదవోలు మహాదేవ చక్రవర్తిని పెండ్లాడెను. రాజ్యాధికారము తన కియ్య లేదని యీమె భర్త శత్రుకోటితో జేరి కుట్రసాగించి, యుద్ధములు కల్లుటకు కారకుడయ్యెను. దేవగిరిరాజగు మహాదేవుడు 3 లక్షల సైన్యముతో వచ్చి 15 దినములు ఘోరముగా బోరి జయింపలేక, కోటియాక లపరాధము చెల్లించి తనరాజ్యము నిల్పికొనెను. ఈమె వద్ద కాయస్థులును, దుర్జయాన్వయులగు కమ్మవారును హెచ్చుగా అధికారములు గల్గియుండిరి. గోన గన్నారెడ్డి, పడికము బాపదేవుడు, త్రిపురాంతక మహాదేవుడు, జన్నిగదేవుడు, అంబదేవుడు సేనాధిపతులుగా నుండిరి. ఆడుది రాజ్యపాలన జేయుచున్నదని దేశములో సామంతులు చాలమంది యెదురు తిరిగి స్వతంత్రులగుటకు ప్రయత్నింపగా వారిలో చాలమందిని చంపించి, జయించి దేశ కల్లోల

• A. H. R. S. Vol. XIX.

మును తగ్గించుచు ఈమె 35 సంll లు చక్కగా పాలించెను. ఈ వీర నారీమణి యుద్ధములందు స్వయముగా నిలిచి పోరాడి శత్రువులను జయించుచు వచ్చెను. తనకోట నన్నివిధముల వృద్ధిజేసి రాతికోటను గట్టించెను. గోళకీయ్యైతసంస్థ కీమె యొక గ్రామమును దానమిచ్చెను. ఇందులూరి అన్నయామాత్యుడు సేనాని కీయమ తన పెంపుడు కూమరిత రుయ్యాంబ నిచ్చెను. ఈమెపాలనను మార్కోపోలో మున్నగు విదేశీయులు మెచ్చుకొనిరి. ఈమె కాలములో దుర్జయా న్వయులగు కమ్మవారీ క్రిందివారు సామంతులుగా మెలంగిరి.

(1) మల్యాల గుండ దండాధిపతి : దుర్జయాన్వయుడు - రుద్రమ దేవికి దక్షిణ భుజాదండుడు, బొచసేనాధిపతి పుత్రుడు - ఈత డనేక చెర్వులు, దేవాలయాలు కట్టించి పేరొందెను. ఈయన భార్య కుప్పమగూడ దేవాలయములను చెర్వులను నిర్మించెను. సమర సమయాఖండల, పెదముద్దుగండ నిఖిలాయుధ కుశల చలమర్తి గండాది బిరుదుల నితడు వహించెను. బూద పూరున వీరి ధర్మశాసనము లున్నవి. ఈశ్వర భట్టోపాధ్యా యుడీ కాలపు పండితకవి.

(2) సాగినాగభూపతి : దుర్జయాన్వయుడు - పాకనాటి సీమ కధి పతి. ఈతడు సాగి మల్లచమూపతి పుత్రుడు. ఈయన మేచయ నాయకుని పుత్రిక మల్లమాంబను పెండ్లాడెను. ఈయనకు గన్న మనాయడు, ఎల్లయనాయడు, మేచయ నాయడులు జనించి సైన్యాధికారులైరి.

(3) మల్లిదేవచోడుడు : 1290 ప్రాంతమున కమ్మనాటను సామం తుడుగా పాలించెను. తెలుగుచోడులలో నొకడు.

(4) రుద్రమదేవి అంగరక్షకులు : ఎక్కినాయుడు, రుద్రినాయుడు, పినరుద్రినాయుడు, పోతినాయుడు, వల్లయనాయుడులు. వీరు

దుర్జయ వంశీకులు, వలపుట్ల గోత్రీకులు - కమ్మవారిలో సీగోత్రము కలవారు చాలమంది యున్నారు. ఇండలి పోతి నాయుడు రావూరులో నొక దేవళమును గట్టించి శాసనము వ్రాయించెను.

(5) దేవినాయకుని కొడుకు యెర్రనాయడు, ఆతని యగ్ర సోదరుడగు కొమ్మినాయడు, ఆతని కొడుకు పోతినాయడు. వీరందరును 1282 ప్రాంతీయులైయుండి రుద్రమదేవి చక్రవర్తినికి సామంతులుగానుండిరి. వీరు దుర్జయాన్వయులును, బుద్ధవర్మ శాఖీయులునై యుండిన కమ్మరాష్ట్ర నివాసులు. ఈ దేవి నాయని లేక దేవినేని గృహనామస్థ లిప్పటికిని కమ్మవారిలో నున్నారు.

(6) 1285 ప్రాంతమున ఆత్మకూరు తాలూకాలో గొల్లపూడి కామానాయడు, దేవినాయడను వారలు రుద్రమదేవి వీర ప్రతాపరుద్ర చక్రవర్తులకు సామంతులుగా నుండిరి. వీరికి ఒరయూరి పురవరాధీశ్వర బిరుద ముండుటచే తెలుగు చోడ శాఖీయులైయుండిరి. కమ్మరాష్ట్రవాసత్వమున తద్వంశీకులు తక్కినవారివలెనే కమ్మవారుగా పేరొందిరి. వీరిదానశాసన మొకటి చిరమన గ్రామములో నున్నది (N I. A. 25). పులి పాడు గొంకినాయడు 1298 ప్రాంతీయుడైయుండి శ్రీగిరి పాడులో దేవునికి కొంత భూమిని దానమిచ్చి శాసనము వ్రాసెను. ఆతడుగూడ నొక సామంతుడు. పులిపాటివారు గూడ కమ్మవారిలో నున్నారు.

వీరప్రతాప రుద్రదేవుడు 1295-1323.

రుద్రమదేవి పాలన తర్వాత 1295 లో వీరప్రతాప రుద్ర దేవుడు ఓరుగల్లులో చక్రవర్తియై 1323 వరకు పాలించెను. ఈయన

రుద్రమదేవి మఱిదియగు చాలుక్య మహాదేవునికి ముమ్మడాంబ యందు జనించినవాడు. రుద్రమదేవి తన యనంతర మీయననే రాజ్యాధికారిగా నేర్పరచెను. ఈయన రాజ్యము ఉత్తరమున సింహాచలము వరకు, దక్షిణమున కాంచీపురము వరకు, తూర్పున సముద్రము వరకు వ్యాపించెను. ఈయనకు 9 లక్షల సైన్యముండెను. దీనికి బెండపూడి అన్నయామాత్యు డధికారి. కర్నూలు జిల్లాలో నడవుల గొట్టించి యీతడు నూతన గ్రామములను నెలకొల్పి వ్యవసాయమును వృద్ధిజేసెను.

విద్యానాథుడను కవి యొక అలంకార శాస్త్రము రచించి యీ మహారాజుకు కృతి నొసంగెను. ఈయన విజేము కొమ్మయ రాజును కందనవోలులోను, సిరిసింగళదేవుని నంది కొట్నూరులోను, శ్రీనాథరాజును దూపాటిసీమలోను, జుట్టయలంక గొంకా రెడ్డిని పొత్తపినాడు, ములికినాడులలోను, మన్నగండ గోపాలుని కాంచీపురిలోను, సాగిదేవరి నాయనింగారిని పలనాడులోను, సోమయ వెంకయ్యగారిని వెలనాటిలోను, కామయ బొప్పనింగారిని కమ్మనాటిలోను, పోతయసాహిణిని పాకనాడులోను నిట్లనేక సామంతులను నిల్పి రాజ్యమును చక్కగా పాలించెను. 1310 ప్రాంతమున, 1316 లోను రెండు సార్లు పంచపాండ్యులు, రవివర్మమున్నగువారు కాంచీ నగరముపై దండెత్తిరాగా, ముప్పిడినాయకుడు, యెర్రదాచా నాయకుడు, మొదలైన సేనానులనుబంపి వారలను బారదోలించెను. అంబ దేవుడు, త్రిపురాంతకదేవుడునను గండికోట, ములికినాడు పాలకులు తన్ను ధిక్కరింపగా సర్వసేనానిని బంపి వారల నణంచెను. ఈయన కాలములో భైరవారాధనలు, ఏకవీరా పరశురామపూజలు, చముండేశ్వరి, మైలారుదేవుడు, ముసానమ్మ, కుమారస్వామి, వీరభద్రుడు, పాండవులు మొదలగు వారికి దేవళములుండి పూజాద్యుపచారములు

జరుగుచుండెను. పలనాటి వీరపురుషుల ఆరాధనగూడ కలదు. ఈయన క్రింద కమ్మవారిలోని ముసునూరివారు, గొల్లపూడివారు, సాగివారు మొదలైనవారు సామంతులుగా నుండిరి. ఈక్రింది కమ్మ సామంతులుగూడ గలరు.

ముప్పిడినాయడు - ప్రసిద్ధ సేనానాయకుడు. తండ్రి నాగ నాయుడు; తల్లి గంగసానమ్మ. కాంచీపురమున చక్రవర్తి సామం తుడగు మన్మగండగోపాలుని పాండ్యరాజులు జయించి దేశమాక్ర మింపగా నితడచటకు పంపబడెను. అచట జరిగిన యుద్ధములందు జయించి తిరిగివచ్చెను. పాకనాడు, తొండమండలములయందు ప్రతి నిధిగా పాలించెను 1.

మన్మగండ గోపాలచోడరాజు - కమ్మనాడు, దర్శిప్రాంతములు; తర్వాత కాంచీపురిప్రాంతములను పాలించెను. వీరుగాక కమ్మనాటిలో గుండయనాయకుడు, వెలనాటిలో సోమయ వెంకయంగారు, మాచయ నాయనింగారు, సాగిదేవరి నాయనింగారు, పలనాటిలో కమ్మనాటిలో కామయబొప్పనింగారు చక్రవర్తి ప్రతినిధులుగా పాలించియుండిరి 2. వీరందరును కమ్మనాటి నాయకులైయున్నారు. వీరందరు 1304–23 మధ్య నున్నవారు. మొదటియిరువురు మాత్రము 1290-1311 మధ్యనుండిరి 3. 1303 నుండి మహమ్మదీయ దండయాత్రలు సాగెను. మల్కాఫరు మూడుసార్లువచ్చి ఘోర యుద్ధము లొనర్చి వెనుదిరిగిపోయెను. 1309 లో వచ్చిన దండయా త్రలో ప్రతాపరుద్రదేవు డోడిపోయినందున వేయి యొంటెలు మోసినధనమును మహమ్మదీయులు దోచుకొని, రాజీపడిరి. ఢిల్లీ చక్రవర్తికి కప్పముకట్టుటకు ప్రతాపరుద్రుడు సమ్మతించెను. 1322

---

1 to 3 ఆంధ్రుల చరిత్రము V.

నాటికితడు కప్పము చెల్లించలేదని యప్పటి ఢిల్లీ పాలకుడగు ఘియా జుద్దీనుతుగ్లకు తన సేనాని జ్యేష్ఠపుత్రుడు అగు అలూఘ్ ఖానును 1323 లో పంపెను. ఈయుద్ధములో ఆంధ్రరాజ్యము తురుష్క వశ మయ్యెను. చక్రవర్తి ఖైదీగా ఢిల్లీకి గొనిపోబడుచు త్రోవలో మర ణించెను. అప్పుడు మహమ్మదీయులు 140 వేల సైన్యముతో వచ్చిరి. ఈచక్రవర్తి చేతిక్రింద దుర్జయాన్వయులు, చాళుక్యాన్వ యులుఅనేకులు కమ్మనాటికి వెలుపల రాజ్యాధికారములు కల్గి యుండిరి. గాని వారిచరిత్రమిచట గ్రంథవిస్తరభీతిచే చెప్పుటలేదు. ఈమహారాజు 11 బంగారుగోవులను దానమిచ్చెను. అనేక తులాభార ముల తూగి పంచిపెట్టెను. కమ్మరాష్ట్రనాయకులందరీరాజ్యము తమ వంశీకులదని పట్టుదలతో బోరాడినను, ఓటమి తప్పలేదు. తుదకిది మహమ్మదీయపరమయ్యెను.

ఈ మహారాజు కాలములో వర్తకము వృద్ధిజెందెను. తెనుగు సారస్వత మభివృద్ధియయ్యెను. త్రిపురాంతకవి 'ప్రేమాభిరామము' మొదలగు సంస్కృతాంధ్ర గ్రంథములను, గోనబుద్ధారెడ్డి 'రంగనాథ రామాయణమును', మారనకవి 'మార్కండేయపురాణము'లను వ్రాసి యుండిరి. ఇట్లనేక గ్రంథములు వెలువడెను. సంస్కృతభాషలో శాసనశ్లోకములు పండితులు సాధారణముగా రచించుచుండిరి. శైవ మతమీకాలములో బాగుగా పోషింపబడెను.

కావూరి పోతినీడు.

ఈతడు 1320 ప్రాంతమున వుప్పలపాటి గ్రామమున ప్రసిద్ధి జెందెను. ఈ కావూరివారిది ఆరేకట్లగోత్రము. ఈయన యాగ్రామ ములో చెన్న కేశవ, చెన్నమల్లేశ్వరాలయములను పునరుద్ధారణచేసి 4 కుచ్చెళ్ళ (96 యకరములు) భూమి దానమిచ్చి పేరొందెను.

(L. R. Vol. 7)

పులిపాడు గొంకినాయడు.

ఈతడు వీరప్రతాపరుద్రుని కాలమువాడు. 1298 సంll లో శ్రీ గిరిపాడు గ్రామములోని దేవునికి చెర్లగుడిపాడులో కొంతభూమిని దానమిచ్చి శాసనము వ్రాయించి పేరొందెను.

సాగివంశీకులు.

సాగివంశీకులు కొందరు గణపతిదేవ చక్రవర్తికడ అధికారులుగానుండిరి. వీరిలో సాగి మల్లన్నపాలుడు ప్రధముడు. ఈయనకు నాగభూపతి జనించెను. ఈ నాగభూపతి గణపతిదేవచక్రవర్తికడను, రుద్రమదేవికడను సామంతుడుగా నుండెను. ఈతడు పాకనాటిని పాలించుచువచ్చెను. ఈతడు తలవరి మేచయనాయకుని కుమార్తె మల్లమాంబను పెండ్లాడెను. ఆమెవలన నీయనకు గన్నమనాయడు, యల్లయనాయడు, మేచయనాయడను కుమార్తెలు జనించిరి. ఇందలి గన్నమనాయడు నీతియుగంధరుడను పేరొంది, వీరప్రతాపరుద్ర చక్రవర్తికడ సచివాగ్రేసరుడయ్యెను. తక్కినవారుగూడ సేనానులుగానుండిరి. ఈతడు రాజ్యరక్షణకై పలుపాట్లుపడి రక్షించి యనేక బిరుదులను బొందెను. గాని ముస్లిములతో జరిగిన 1323 ప్రాంతపు తుదియుద్ధమున నీతడు వారికి చక్రవర్తితోబాటు పట్టువడెను. బలాత్కారముగా నితడు ముస్లిముగా మార్చబడి, మల్లికుమకూబ్ పేరునుబడసి, మహమ్మదుతుగ్లకుచే ముల్తానుకు గవర్నరుగా 1334 లో చేయబడెను. ఇతనిని తెలంగాణా పాలకుడుగా బంపగా, కాపయనాయకు డెదిరించి పారద్రోలెను. అంతట నీతడు గుజరాతు పాలకుడయ్యెను. 1372 లో నితడు చనిపోవువరకు ఫిరోజిషానవాబు సామంతుడుగా నుండెను.

ఢిల్లీ సుల్తాను రాజ్యరక్షణ సభలో నీతడొక సభ్యుడయ్యెను. ఈతనికి ఖానిజహాన్ అను బిరుదొసంగబడెను. తర్వాత నితడు నవాబునకు ప్రధాన మంత్రియయ్యెను. సుల్తాను రాజధానిలో లేనప్పుడితడే సర్వాధికారిగ నుండెను. ఈయన 1372 ప్రాంతమున చనిపోయెను. మతాంతరుడైనను, గన్నమనీ డత్యంత సమర్థుడనుటలో సందియముండదు. ఈతడు సుల్తాను మహమ్మదు, ఫిరోజిషాలవద్ద పనిజేసెను. మల్లికునాయబ్ అను పేరుగూడ నితనికికలదు ♦.

ఈయనకు బైచరాజు, దేవరినాయనింగారను తనయులుండిరి. బైచరాజు ఘూాననుల్కలను జయించెను. కాకతీయసేనానులుగనే వీరుండిరి. ఈయనకు 'ఘలియమారోక్కలుగండ, మల్లసురత్రాణ' బిరుములుగలవు. దేవరినాయనింగారు పలనాటిసీమలో చక్రవర్తిపక్షమున బాలించెను. ఈ సాగివారు విప్పర్లవంశీకులగుటచే గుడిమెట్ట సాగివారి శాఖీయులే కావచ్చును.

గుడిమెట్ట సాగివారినుండి యొకశాఖ చీలి వత్సవాయనారుగా పేరొందినట్లు రామవిలాసమున చెప్పబడినది. అట్లే కొల్లిపాకలో పాలించిన దుర్జయాన్వయ పరిచ్ఛేదులు పూసపాటిలో వసించుచు పూసపాటిరాజులైపోయిరి. అందుచే వారలచరిత్ర నిచట వివరించుటలేదు.

నతవాటి దుర్జయ వంశీకులు – మడపల్లిపాలకులు.

మడపల్లిపాలకుల మూలపురుషుడు బేతరాజు. ఈయనకు దుగ్గరాజు జనించి 1104–1157 మధ్య పాలించెను. ఇతడు పశ్చిమ చాళుక్య ఆరవవిక్రమాదిత్యునికి లోబడి పాలించెను. ఈతనితర్వాత 1157–1201 మధ్య బుద్ధరాజు పాలించెను. ఈయన కాకతీయుల

♦ (1) భారతి సంపు. 16 – సంచి. 2.

సామంతుడు. ఈయన కుమారుడు రుద్రరాజు కాకతి మహాదేవరాజు కుమార్తె కుందాంబను పెండ్లాడెను. ఈ మడపల్లి పాలకులు చతుర్థుల మని చెప్పుకొనిరి గాని దుర్జయుని స్మరింపలేదు. పైననుడివిన సంబంధమునుబట్టి వీరు దుర్జయవంశీకులనియే తేలుచున్నది. రుద్రరాజు 1231–48 మధ్య పాలించెను. తర్వాత రెండవరుద్రదేవుడు 1248 నుండి 1259 వరకు నేలెను. తర్వాత గణపతి పాలించెను.

1255 ప్రాంతమున మడపల్లి అర్జునరాజు పాలన గనుపడుచున్నది. ఈతని తండ్రి శ్రీరామరాజు. ఇతడు పసపులగోత్రజుడని చెప్పబడినది. ఈ గోత్రీకులు నేటికిని కమ్మవారిలో నున్నారు. మడపల్లి నూకయ, పట్టమ, ముప్పిడినాయకులు, కాచయనాయకుడు, కులోత్తుంగచక్రవర్తి సామంతులుగా నుండిరి. నూకయ కనేక బిరుదులున్నవి. ఇతడు సమర్థుడైన యోధుడు.

గురిజాలవంశము – ముప్పభూపతి II.

ఈ వంశమువారు రెండవ ప్రతాపరుద్రుని కాలమునుండి గౌతమీతటమునగల సబ్బినాటి రాష్ట్రపాలకులుగా నున్నట్లు కనబడుచున్నది. గురిజాలవారి ఆస్థానకవియగు సింగన రచించిన వాసిష్ఠీ రామాయణమునుబట్టి యీవంశముల పురుషుడు కూనయ్య. ఈతని కుమారుడు ముప్పరాజు. ఆతనికొడుకు తెలుగువిభుడు. ఆతనికొడుకు ముప్పభూపతి II. ఈయనకు "నిరువెత్తు గండ, గండగోపాల, గోపాల కాంచిరక్షపాలక, చోడస్థాపనాచార్య, దొంతిమన్నియవిభాళ, చలమర్తిగండ, మూరురాయజగదళవిభాళ, రాజగజకేసరి, గజగంధ వారణ" బిరుదములున్నవి. అందుచే నితడు రెండవ ప్రతాపరుద్ర చక్రవర్తి సామంతుడై, కాంచీపుర దండయాత్రలో బాల్గొని, మన్నగండగోపాలుని తిరిగి నిల్పిన సేనానులలో నొకడని తలప

వచ్చును. ఈతనిమంత్రి వాణస కందనామాత్యును కృతిబొందిన సింగనరచిత పద్మపురాణోత్తరఖండమున నీతని ప్రశంసయున్నది. తెలుగురాయని గురించి పద్మపురాణోత్తరఖండమున 'గురిజాల వంశీకుడనియు, శత్రుభయంకరుడనియు, భూరిభోగాఢ్యుడ'నియు, వర్ణింపబడినది. ఈ తెలుగురాజు కొడుకు ముమ్మభూపతి తండ్రికి రాజ్య పాలనలో సాయపడుచు వచ్చెను. ఈరాజ్యమును 1433 ప్రాంతమున అహమదుషా (గుల్బర్గసుల్తాను) దండెత్తివచ్చి వీరి వంశీకులను జయించి ఆక్రమించెను ♦.

మునుమూరి నాయకరాజుల పాలన 1325–1369.

కాకతీయ వీరప్రతాపరుద్ర రాజ్యము తురుష్క ప్రభువులచే 1323 లో భగ్నమయ్యెను. ఆంధ్రదేశమున ముస్లిము పాలన భయంకరమయ్యెను. ధనవంతులు మొదలు దరిద్రులవరకు, బ్రాహ్మణులు మొదలు అన్నివర్ణముల వారును మిక్కిలి బాధలు జెందుచుండిరి. తురకలను చూచినంతనే ప్రాణము లెగిరిపోయెడివి. బ్రాహ్మణులు వారి జపహోమాది కార్యములు జరుపుటకు వీలులేకుండెను. దేవాలయములు ధ్వంసము చేయబడి, పూజాదులు రద్దయ్యెను. ఎవ్వరి కుటుంబములకు, ద్రవ్యములకు రక్షణ లేకుండెను. తురుష్కులు ద్రోహము, వ్యభిచారము, మాంసభక్షణము, బ్రాహ్మణుల వధించుట లండే. నిమగ్నులైరి. ప్రజలలో నసంతృప్తి పెచ్చు పెరిగిపోయి, భరింపలేకుండిరి. ఈస్థితిలో కాకతీయ రాజ్య పూర్వదండ నాయకులు 75 మంది జేరి తమలోని మునుమూరి పోలయ నాయనింగారి యాధ్వర్యమున తురుష్కసేనల బ్రతిఘటించి దేశమును మరల స్వాధీనము చేసుకొనుటకు 1325 ప్రాంతమున పూనుకొనిరి.

♦. వెలుగోటివారి వంశావళి పీఠిక.

ఢిల్లీయందు ఘియాసుద్దీను తుగ్లకు చనిపోవుటయు పరిస్థితులు వీరి కనుకూలముగా నుండుటవల్లను గోరిల్లా యుద్ధములు సాగించి తురుష్క సేనలను బొరడ్రోలి ఒరంగల్లు కోటను స్వాధీనపరచుకుని, ప్రోలయ నాయనింగారిని ఆంధ్ర భూమండలాధ్యక్షునిగ నెన్నుకొనిరి. ఆతడంతవరకు తూర్పునాటి రేకపల్లి పర్యంత పాలకుడుగా నుండెను.

కొలని రుద్రదేవుడను కాకతీయ సేనాని మొదలగు వారి పనులలో మిక్కిలి శ్రద్ధతో పట్టుదలతో నెరవేర్చి జయమొందిరి. ముసునూరి నాయక రాజులు "నాయనింగారు" బిరుదాంకితులై 1221 A.D. ప్రాంతమునుండి ప్రసిద్ధులైయుండిరి. జమ్మిపల్లి మల్లికార్జునాలయములో ముసునూరి ముచ్చినాయకుని 1221 A.D. నాటి శాసన మొకటి కలదు. కొప్పుల ప్రోలనాయకుడు గూడ పై యుద్ధములందు బాగ్గొని ప్రసిద్ధి వహించిన వాడగుటచే నతడుగూడ ముసునూరి ప్రోలయనాయని వలెనే 'హిందూ రాయసుర త్రాణు'డని పేరువహించి యుండెను. ఆత డుత్తరాంధ్ర దేశపాలకుడు. ముసునూరి పోలయ రాజ్యాధీశుడైన తర్వాత పూర్వపు దేవబ్రాహ్మణ అగ్రహారములనన్నిటిని స్థిరపరచి మతధర్మములకు, ప్రజలకు రక్షణ గల్గించెను. అందుచే భూమి కాపులు సంతోషముతో పన్నులు చెల్లించిరి. తపసులు వారి తపస్సులో నారవ వంతు ధారపోసిరి. ప్రోలయ నాయకుడంతట విలస గ్రామమును నూతనముగా నగ్రహారము జేసి బ్రాహ్మణోత్తముల కొసంగెను. అద్దంకిలోని ప్రోలయ వేమారెడ్డి 1326–52 లో గూడ యీతనికి సామంతుడుగా పాలించుచువచ్చెను. అన్నే రేచెర్ల సింగయనాయకుడుండి తర్వాత స్వతంత్రుడయ్యెను. ఈయన చనిపోయినంతనే కాపయసింహాసన మెక్కెను. అప్పటి కింకను తెలంగాణ మంతయు వశపడియుండలేదు. అందుచే నీకాపయనాయకుడు హొయసల వంశ వీరబల్లాలుని సాయముతో

మహమ్మదీయుల నెదిరించి 1336 లో తుగ్లకు తాలూకు నవాబు వజీరు నోడించి యోరుగల్లును తిరిగి స్వాధీనము జేసుకొనెను. అప్పు డీయన "ఆంధ్రిదేశాధీశ్వర, ఆంధ్రసురత్రాణ" బిరుదములను ధరించి గురజ గ్రామమును బ్రాహ్మణుల కగ్రహారముగా ధారవోసెను. కంపిలిలో హరిహరరాయలు ముస్లిములకు లోబడి, వారి మత మవ లంబించి యుండెనుగాని కాపయ దిగ్విజయ వార్తవిన్నంతనే ఇస్లాము మతమును వదలి స్వతంత్రిడయ్యెను. సంగమ వంశీకుడగు నితడు కాపయకు చుట్టమని 'జియాబికనీ'యను మహమ్మదీయ చరిత్రకారుడు వ్రాసెను.

కాపయ యాంధ్రదేశాధీశ్వరత్వము వెలమవారికి యిష్టము లేకుండెను. అందుచే సింగయనాయకుడు కాపయతో యుద్ధములు సాగించెను. ఒకసారి విజృంభించినను మరల వెంటనే ఆతనిని కాపయ నాయకు డోడించి సామంతుడుగా నుండునట్లు ప్రమాణము జేయించెను. 1347 లో గుల్బర్గునందు అలావుదీను బహమనీ రాజుగానుండి, కాపయవల్ల తాను ఢిల్లీ నవాబు నెదిరించుటలో సాయమును బొందెను. కాని కొద్ది కాలములోనే 1348 లో కృతఘ్నుడై హఠాత్తుగా నోరుగల్లును ముట్టడించెను. అప్పుడాతని కొకకోటయు, గొన్నియుద్ధ గజములను బహుకరించి కాపయ తనరాజ్యమును నిలుపుకొనెను. అలా వుదీను 1355–56 లలో మరల నొక దాడిసలిపి యాతని క్రింద నుండిన సామంత పాలకత్వములను హరించెను. కాని 1359 లో అలావుదీను చనిపోయెను. ఈసమయమున విజయనగర రాజు సహా యముతో కాపయ బహమనీ రాజ్యముపై దండెత్తెను. దానిలో కాపయనాయకుని కుమారుడగు వినాయక దేవు డాధ్వర్యము వహించి కొల్లను ప్రదేశమున ఘోరముగా బోరాడెను. మొదట వినాయక దేవునికి జయముగన్పడినను, ముస్లిము సేనాని బహదరు

ఖాను విజృంభించి, వారి నోడించి కాపయ సంధికి వచ్చునట్లుచేసెను. కాని యీ సంధివల్ల శాంతి చిరకాలము నిలువదయ్యెను.

1363 లో వినాయక దేవు తన్నవమానించెనని మరల బహమనీరాజు ఓరుగల్లుపై దండెత్తెను - విజయనగరాధీశ్వరుడు సాయపడినను, కాపయ యీ యుద్ధములో నోడి, చివరకు 1365 లో గోల్కొండ దుర్గము, వైఢూర్య సింహాసనము మొదలైన విలువగల కానుక లనేకమిచ్చి పోరుమానునట్లు చేసుకొనెను. కాపయకు 57గురు (కాకతీయ) సేనానాయకులు లోబడియున్నట్లు, ఆతడు విశ్వేశ్వర భక్తుడని కలువచేరు శాసనమున గలదు. కాపయ పాలన మంతట 1369 వరకు సాగెను. ఇంతలో వెలమన్నపాలుడగు సింగయయన పోతానాయడు రాజ్యకాంక్షతో ఓరుగల్లుపై దండెత్తి యుద్ధమొనర్చి భీమవర ప్రాంతమున కాపయ నాయకుని సంహరించెను. అంతటితో నోరుగల్లు వెలమవారికి లోబడెను.

కాపయ తెలంగాణావాలియని మహమ్మదీయ చరిత్రకారుడగు బర్నానిమసిరో నుడివియున్నాడు. ఆతని పరాక్రమము, మత దేశాభిమానములు మిక్కిలి మెచ్చుకొనదగినవి. కేవలమసూయచే అన పోతానాయడు మహమ్మదీయులలో జేరి కమ్మనాయకుల పాలన మంతము జేసినను, తుదకది తన రాజ్యము ముప్పునకే కారణ మయ్యెను. ఇట్లు మహమ్మదీయులు విభజించి పాలించి 1460 తర్వాత వెలమవారి దేవరకొండ రాచకొండ రాజ్యములను గూడ హరించిరి.

కాపయనాయనింగారికి "అగును మనగంటి పురవరాధీశ్వర, చోడరాయస్థాపనాచార్య, కాంచీరక్షపాలక, విషమదాడి పాంచాల, ఇరువెత్తుంగండ, గండగోపాల, మూరురాయజగదళ" మున్నగు

బిరుదావళి యున్నది. ఇవి యీయన వీరప్రతాపరుద్ర చక్రవర్తి సామంతుడుగా నున్నపుడు పొందినట్లు చెప్పవచ్చును. ఇతడు కాంచీ పురములో గండగోపాలుని రక్షించి చక్రవర్తి సామంతుడుగా నుంచిన వారిలో నొకడన వచ్చును. ఈయనవద్ద అనుమకొండ మాచినాయని కొడుకు ఎరపోతులెంక యొక సామంత పాలకుడుగా నుండి పిల్లల మర్తిలో ఎరకేశ్వరుని పునఃప్రతిష్ఠించెను. ఈ ముసునూరి వంశ మూలపురుషుడు పోతననాయడు. ఈయనకు పోచానాయడు, దేవ నాయడు, కామనాయడు, రాజనాయడను కుమారులుండిరి. రాజ నాయడు తొయ్యేరు గ్రామ నాయంకరమును బడసి సేనాధిపతిగా నుండెను. తక్కినవారి వివరములు తెలియదు. ఇందలి పోచానాయ కునకు ప్రోలనాయనింగారు, ఎరపోతానేని యను పుత్రులు జనించిరి. దేవనాయకునకు కాపానాయడు, ముమ్మడినాయకుడను సుతులు గల్గి ప్రఖ్యాతి బొందిరి. కామనాయకునకు ఇమ్మడేశుడు, దేవనాయ కుడు || అనువారు గల్గిరి గాని వారి చరిత్రలు తెలియుటలేదు. కాపయనాయకుని కుమారుడు వినాయక దేవుడు 1366 ప్రాంతమున బహామనీసుల్తా నుమహమ్మదుషావద్దకు వచ్చుచుండిన గుఱ్ఱపు వ్యాపా రులగు అరబ్బులవద్దనుండి బలాత్కారముగా గుఱ్ఱములను మరలించి తీసుకొనెననియు నందుచేతనే మహమ్మదుషా కుపితుడై యాతని నొక యుద్ధమున హఠాత్తుగా బట్టుకొని వధించెననియు జెప్పబడినది.

మంచికొండవారి రాజ్యము.

కాపయనాయకుడు ఆంధ్రదేశాధీశ్వరుడైన పిమ్మట నాతని తోబుట్టు అల్లుడైన మంచికొండ కూనపనాయకుని (కమ్మవారు) కోరు కొండలో నుండి రాజమహేంద్రవర ప్రాంతమును పాలింపుమని నియమించి పంపెను. ఆతడు కోరుకొండలో నొక దుర్గమేశ్వరచి యచటికి దండెత్తిన తురక సమూహములను పారద్రోలి పాలించెను.

వీరప్రతాపరుద్రచక్రవర్తి సామంతుడైన ఈయన తండ్రి గణపతి నాయకుడు 1300–25 ప్రాంతీయుడు. తాత కేశవనాయకుడు, కూనపనాయడు 1325–40 మధ్యనుండెను. ఆయన తర్వాత కుమారుడు ముమ్మడినాయకు డచట రాజయ్యెను. ఈతని పాలనలో అంగరసీమ, జంగలునాటిసీమ, కురవాటిసీమ, కోనసీమ, కొత్తాము సీమ మొదలైనవి యుండెను. ఈతడు 30 సం॥లు 1340–70 మధ్య కోరుకొండలో పాలించి, యచట లక్ష్మీనృసింహాలయమును 1359లో గట్టించి, దానికి రెండు గ్రామాలు ధారవోసెను. ఈతని సోదరుడు సింగయనాయకుడుగూడ నగ్రజునికి రాజ్యపాలనలో దోడ్పడు చుండెను. పరాశరభట్టున కీరాజు శిష్యుడై వైష్ణవ మతాభివృద్ధి గావించెను. ఈతనికి కూనపనాయడు, అన్నారెడ్డి, కాటమనాయడు, రామానాయడు మున్నగు కుమార్తు జనించిరి. కూనపనాయకునకు ముమ్మడినాయడు జనించెను. ముమ్మడీంద్రుడు చనిపోయిన పిమ్మట రెండవ కూనపనాయకుడు రాజై 1385-1304 మధ్యను పాలించెను. 1370–85 మధ్య అన్నారెడ్డి మున్నగువారు పాలించియుందురు. 1394 నుండి రెండవ ముమ్మడినాయకుడు రాజై 1395 వరకు పాలించెను. తర్వాత యీ రాజ్యమును కాటయవేమునికి కొమరగిరి రెడ్డిచే నొసగబడియెను. కాపయ నాయకుడు 1369 లో చనిపోవు వరకు యీ రాజు లాయనకు సామంతులై యుండిరి. తర్వాత క్రమముగా కొండవీటి రెడ్డిరాజులకు అనగా అనవేమారెడ్డి, కొమరగిరి రెడ్డిరాజులకు సామంతులైరి. చివరకు వీరి రాజ్యమును కొమరగిరి తన బావమరది యగు కాటయ వేమారెడ్డి కొసంగెను. తర్వాత నీవంశీకు లేమైరో తెలియదు.

రెండవ ముమ్మడి నాయకుని క్రింద సింహాద్రిసెట్టి, బలిసెట్టి యను వైశ్యులు కార్యకర్తలుగా నుండిరి. ఈ ముమ్మడి నాయకుని

తండ్రియగు రెండవ కూనపనాయకుడు శ్రీరంగనాయకస్వామి కోవెలను గట్టించి, ప్రాకారాదుల నేర్పరచి, భూదానము లొసంగి, వైభవరాయలను ప్రతిష్ఠజేసెనట. ఇంతేగాక నీయన అర్చకులకు, దేవతాయుత్సవాదులకు, అంగరంగ భోగములకు భూములనిచ్చి పేరొందెనట.

ముసునూరి పోలయనాయడు ఆంధ్ర దేశాధిపత్యము వహించియున్నపుడు విద్వాంసులనేకులు దేశమున విస్తరించి యుండిరి. జ్యోతిష, తర్క, మీమాంస శాస్త్రవిశారదులు, షడ్దర్శన పారీణులు, సంగీత సాహిత్యవేత్తలు, ధర్మశాస్త్రవిదులు, ఆయుర్వేద నిధులు గూడ నున్నట్లు విలస శాసనములోని బ్రాహ్మణుల పేర్లవల్ల తెలియుచున్నది. ఈ విద్వాభివృద్ధికి కారణము పరంపరా వచ్చిన హిందూ రాజుల పోషణమే కారణమగు చున్నది.

రెడ్డి, విజయనగర రాజుల పాలనలో గూడ నిట్లే యుండెను గాని వాని వివరము లిచట వివరింపజాలము.

---

౪. రెడ్డిగజపతులకాలపు కమ్మసేనానులు.

రెడ్డిరాజుల పాలన – అద్దంకి, కొండవీడులు.

(కమ్మవారి సామంతత్వము.)

ముసునూరు ప్రోలయనాయకుడు, కాపయనాయకుడును ఆంధ్ర దేశాధీశ్వరులై పాలించుచు రేకపల్లి, తొయ్యేరు, కోరుకొండ, సబ్బినాడు మున్నగుచోట్ల తమ బంధుగులనుంచి పాలించుచుండగా అద్దంకిలో పాలించుచుండిన ప్రోలయవేమారెడ్డియు, నెలమ సింగమ నాయడు (దేవరకొండ, రాచకొండలలో బాలకుడు) మొదలగు వారును లోబడిన సామంతులుగా నుండిరి.

కాపయనాయకుడు, ఆతని రాజ్యముతోబాటు 1369 లో నశించెను. ఈలోపల కాపయ యుద్ధములలో మునిగియుండగా రెడ్డిరాజులు స్వతంత్రులైరి. ఓరుగంటిరాజ్యము వెలమవారి స్వాధీన మయ్యెను. అందుచే తమకు సామంతులుగా నప్పటివరకుండిన యీ వెలమ, రెడ్డి రాజ్యములందు హెచ్చుగా కమ్మవారు సామంతులుగా నుండక తమబంధువులగు విజయనగర సంగమరాజులవద్దకుబోయి, యచట సైనికులుగా, సేనాధిపతులుగా నుండిరి. వెలిచెర్లగోత్రజుడగు దేసటి ప్రోలయవేమారెడ్డి 1323 నుండి 25 సం॥లు అద్దంకినుండి పాలించెను. కమ్మనాడనుపేరీయనకాలమునుండి యదృశ్యమయ్యెను. తర్వాత నతనికుమారుడగు అనపోతారెడ్డి పాలన కొండవీడునుండి 18 సం॥లు 1350–68 సం॥ములమధ్య జరిగెను. ఇంతవరకు వీరు కాపయనాయకునికి లోబడియుండిరి. వీరితర్వాత అనవేమారెడ్డి పాలనవచ్చెను. ఈమహారాజు 1385 వరకు నేలెను. ఈతడావెలమ సింగమనాయనిచే నొక యుద్ధమున జంపబడగా తర్వాత కొమరగిరిరెడ్డి రాజయ్యెను.

ఈయనగూడ 22 సం॥లు వైభవముగా కొండవీటినందు పాలించెను. ఈయనయే గృహరాజు మేడ కట్టించినది.

ఈయన తర్వాత పెదకోమటి వేమారెడ్డి 1407 నుండి 13 సం॥లు పాలించెను. ఈయనకాలములో రాచకొండ, దేవరకొండ వెలమవారు ప్రత్యర్థులుగా నున్నందున గుల్బర్గునవాబు పిరోజిషాతో నితడు స్నేహమొనరించి రాజ్యమును కాపాడుకొనెనుగాని వేదగిరి రాజు నొకయుద్ధములో నితడు సంహరించిన వైరమును పురస్కరించుకొని సింగమనాయడు, అనపోతానాయడులు దాడిసలిపి యీతనిని 1420 ప్రాంతమున జంపిరి. అంతట రాచవేమారెడ్డి 4 సం॥ములు మాత్రము పాలించెను గాని యీతడు హఠాత్తుగా సౌరము యెల్లనయను బలిజచే పొడువబడి మృతినొందినందున నంతటితో రెడ్డి రాజ్యము కొండవీటిలో నంతమయ్యెను. వీరందరు విద్యాపోషకులుగా, కవిపోషకులుగా, పండితులుగా వన్నెకెక్కిరి. రాజమహేంద్రవరరాజ్యముగూడ అనపోతారెడ్డి, అనవేమారెడ్డి, కొమరగిరిరెడ్డుల పాలనక్రిందనే యుండెనుగాని కొమరగిరి చివరకు తన భావమరదియగు కాటయవేమారెడ్డికి 1395 లో దాని నొసగెను. అందుచే కాటయవేమారెడ్డి ఆరాజ్యమును 1410 వరకు పాలించెను. ఈతని పుత్రుడగు కొమరగిరి అకాలమరణమొందగా కుమార్తె అనితల్లికి రాజ్యము స్వాధీనమయ్యెను. అల్లాడరెడ్డి యామె ప్రతినిధిగా 10 యేండ్లు పాలించినపిమ్మట 1420 లో చనిపోయి నతని కుమారుల లోని వీరభద్రారెడ్డి అనితల్లిని పెండ్లాడినందున రాజ్యాధికారమును బడసెను. ఈతడు తన యన్నయగు వేమారెడ్డితో కలిసి 1448 వరకు పాలించెను గాని వెలమనృపాలుడు లింగానాయకుడు, గజపతులలోని కపిలేశ్వరుడు దండెత్తి వీరభద్రాదులను జంపి రాజ్యమును హరించిరి. ఈ రెడ్డిరాజులకాలపు కమ్మవీరుల చరిత్ర దెలిసికొందము.

వెలమ నృపాలుర విజృంభణ.

ముసునూరి కాపయనాయకుడు యుద్ధములందు వెలమనృపాలురచే జంపబడుటకుముందే వెలమవీరులు మిక్కిలి యుత్సాహముతో ఒరంగల్లు ప్రాంతమందేగాక యితరచోట్లనెల్ల తమరాజ్య విస్తరణకై ప్రయత్నింపసాగిరి. చాళుక్యరాజులకు వెలమవారికిగూడ తీవ్రవిరోధము లుండెను. కాపయనాయకుని యూధ్వర్యమున నుండుటయే వారు తమకు శత్రుకోటిలోనివారని వెలమవారు భావించిరి. మొళుగూరు, జల్లిపల్లి, ఇనుగుర్తి, మగతల మున్నగు దుర్గాంత ములవద్ద వెలమవారికి చాళుక్యులకు ననేకయుద్ధములు సంభవించెను. రెడ్లకు వెలమవారికిగూడ రామగిరి మున్నగు దుర్గములపై యూధిపత్యముకొరకు యుద్ధములు గల్గెను. అట్టివానిలో చాళుక్యులకు, రెడ్లకు, కమ్మవారు అనగా కమ్మనాటి నాయకులు సహాయమొనరించిరి. రెడ్లతో వెలమవారికి మొళుగూరు, చేజెర్ల ప్రాంతములందు యుద్ధములు జరిగెను. అందనేకులు రెడ్లును, కమ్మవారును వీరస్వర్గమునలంకరించిరి. వెలమవారిలోని సింగమనాయనిని తమ్మల జయ్యనిచే మోసమున చాళుక్యరాజులు జంపించిరి. దానితో వెలమవారికి శివమెక్కుడయ్యెను. క్రీ. శ. 1361 శార్వరిలో నొక గొప్ప యుద్ధము జరిగెను. అందులో గెలుపు వెలమవారిదయ్యెను. చాళుక్యులనేకులు వెలమవారిచే చిత్రవధ గావింపబడిరి. వెలమవీరులలో అనపోతానాయడు, మాదానాయడనువారు ముఖ్యులు. వీరికి జయము లభించినపిమ్మట సోమకుల పరశురామ, కమ్మదొరలమోదిన 'కాలదండమ' బిరుదులు ధరించిరి. అప్పటినుండి చాళుక్యనామమదృశ్యమై కమ్మవారిలో చాలుక్యులు జేరిపోయిరి. వీరు కమ్మరాష్ట్రీయులు వారు. ఎరువభక్తిరాజొకడు వెలమవారికి సాయపడి రెడ్డిరాజులతో బోరాడుచు చివరకు వెలమవారి సహాయమున కామఘురిలో 1366

సం॥లో నొక రాజ్యమును స్థాపించుకొనెనుగాని యిది చిరకాలము నిలువ లేదు. 1417 లో నిచట పాలించుచుండిన ఎరువఅనదేవచోడుని రాజమంత్రి పాలకుడగు అల్లాడరెడ్డి సంహరించి యీపార్థివమును స్వాధీనపరచుకొనెను. కాని భీమరాజు II ను సైన్యాధిపతిని జేసెను. ఈతని కుమార్తెను తాను వివాహమయ్యెను.

మచ్చవారు చాళుక్యవంశీకులై యుండి, యందలి గన్నవిభుడు, కొమ్మానేని, బాచడు, రుద్రసేనాని, ఓబలరాజు మొదలగువారు జీలుగుపల్లి, మగతల, జల్లిపల్లి యుద్ధములందు బాల్గొనుచు, తుదకు యెట్టిదాచానాయడు, సింగమనాయడు, అనపోతానాయడు, మాదానాయకులను వెలమవీరులచే వరుసగా హతులైరి. హతశేషులగు మచ్చవారు కమ్మవారిలోనే చేరిపోయిరి. 17వ శతాబ్దిలో మచ్చకొండనృపాలుడు అడపనృపాలునికి తన కుమార్తెనిచ్చి పరిణయమొనర్చెనని జానకీరాఘవమున చెప్పబడినది. మచ్చకాచనేని 1415 ప్రాంతమున కొండవీడు ప్రాంతమున నివసించెను. కొండమల్రాజును చాళుక్యరాజుగూడ 1361 లో జల్లిపల్లికోట యుద్ధములో జంపబడగా, నాతని వంశీకులు కమ్మవారిలో కలిసిపోయినట్లు కనబడుచున్నది. ఈ వెలమవీరుల యుద్ధముల తర్వాతనే చాళుక్య చోడరాజులపేర్లు అదృశ్యమైనవి. కమ్మవారిలోనే వీరందరును చేరిపోయినట్లు కమ్మవారలు, చాళుక్యులు కలిసి యుద్ధమొనరించినదానినిబట్టియే నిశ్చయమగుచున్నది. చోడపర్వతరాజు 1361 లోని జల్లిపల్లియుద్ధములో చనిపోయెను. ఈ వంశీకులుగూడ క్రమముగా కమ్మవారుగానే పేరొందిరి. ఒకప్రక్క చాళుక్య, వెలమ యుద్ధములు జరుగుచున్నను రెడ్డివిభులు క్రమముగా కొండవీడునుండి రాజమహేంద్రవరమువరకు పాలన సాగించుచునేవచ్చిరి. వెలమవీరులకు, రెడ్డిరాజుల కనేకయుద్ధము లాప్రాంతపాలన కొరకై

జరుగుచువచ్చెను. గాని వానిననన్నిటి నిచట చెప్పుటలేదు. వెలమ నృపాలురు కమ్మవారికి బిరుదులిచ్చి తమవంకకు ద్రిప్పుకొనజూచిరి గాని వారు నిరాకరించిరి. అందుననే వెలుగోటివారి వంశావళిలో నొకచోట 'బిరుదులు నిరసించు కమ్మనాయకులు' అని చెప్పబడినది.

కమ్మవారు యీయుద్ధములవిరక్తితో రాజ్యభారమువహించుటకు యిచ్చగింపకుండిరి. 1416 వరకు నిట్లు జరిగెను. కాని రాజమహేంద్రవరమున అల్లాడరెడ్డి రాజ్యము స్థిరపరచుటకై మంచెళ్ళ నరహరినేని సాయమొనరించి 'అల్లాడ రెడ్డిరాజ్యప్రతిష్ఠాపక' బిరుదులుపొందెను.

వెలమవారు బహమనీసుల్తానుకు స్నేహితులుగాను, లోబడిన సామంతులుగానే 1384 వరకు మెలంగిరి గాని సుల్తాను పెదకోమటి వేమారెడ్డితో సఖ్యమొనర్చినదాది, వారితో వైరముపూని విజయనగర రాజ్యాధికారులతో మైత్రి కల్పించుకొనిరి. అందుచే కొన్ని యుద్ధములైన పిమ్మట 1433 లో వెలమవారి రాజ్యముగూడ సింగమనీడుకాలములో బహమనీసుల్తాను వశమయ్యెను.

అప్పటి కమ్మ ప్రముఖులు.

(1) వాసిరెడ్డి పోతినీడు (చాళుక్యరాజులలోని వాసిరాజు కుమారుడై యుండును) క్రీ. శ. 1430 ప్రాంతమున రాజమహేంద్ర పాలకులగు వేమ, వీరభద్రారెడ్లవద్ద నొక సామంతుడుగా జేరి, వారిచే వాసిరెడ్డి బిరుదముబడసి, పిఠాపుర ప్రాంతమున పాలకుడయ్యెను. ఇతడిచట 4 లక్షల, అరవైవేల తాడిచెట్లను దేశమున నాటించి, తాడిచెట్టు సర్వగంధముల నిర్మాణమున కుపయోగకరమైనదని యభినందించుచు శాసనము

వాయించెను •1. ఆకాలములోనే వనప్రతిష్టాపవ్యాకతను గుర్తించుట విశేషము. ఇతడచటి విష్ణు, సూర్య, విఘ్నేశ్వర, గౌరి, కుక్కుటేశ్వరాలయములను పునర్నిర్మాణ మొనరించి శాసనములు లిఖించెను •2. ఈతనికి వేమయ్య యను కుమారుడు, పోతసానియను భార్యయు నుండిరి. వేమయ్య తన తల్లిదండ్రుల పుణ్యమునకై యొక బృందావనము వేయించెను •3.

(2) మంచెళ్ళ నరహరినేని: 1416 ప్రాంతీయుడు. అల్లాడ•రెడ్డిరాజ్య ప్రతిష్టాపక బిరుదములగల సామంతుడు. ఇతడు పాలకొల్లులో మండపము, గోపురము దేవునికికట్టించి శాసనమువ్రాసెను •$\frac{3}{1}$.

(3) ఉప్పుల హనుమయ్య: 1400 ప్రాంతీయుడు. కాటయ వేమునికి సామంతుడు. కాటయ వేమారెడ్డి పుణ్యమున కిత్తడు మొల్లేరు గ్రామమున నొక చెరువు త్రవ్వించి •శాసనము వేయించెను •4.

రెడ్డిరాజుల క్రింద హెచ్చుగా కమ్మవారున్నట్లు కన బడదు. కొండవీటి దండకవిలలోని రెడ్డి సామంత నాయకులలో వెలమ, బలిజ, తురుష్క-నాయకులే 39 మంది చెప్పబడినారు. కమ్మరాష్ట్రము, కమ్మనాడను పేరులుగూడ తొలగించి నూతనముగా కొండవీటిలో కోటనుగట్టి కమ్మరాష్ట్రమును కొండవీటిరాజ్యమని, రాష్ట్రమని పిలుచుకొనుచు వచ్చిరి.

(4) ప్రోలునాడు, కాకినాడు, శలపాకనాడు అను ప్రదేశములు కాటయ వేమారెడ్డి పాలన కాలములో వంటిపిల్లి వారనే

(•1 to •3) S. I. I. Vol. VI Nos. 673 to 677.
(•$\frac{3}{1}$) Ibid Vol. V. (•4) A. R. No. 238 of 24.

కమ్మవారికియ్యగా, వారా గ్రామ జమీందారులుగా నుండి వారిలో వారికి సరిపడక తగాదావచ్చి, కొట్టుకొని చని పోగా, నిత్తరుల కీబడెనని పిఠాపురం కైఫీయతులో నున్నది. (L. R. 19) ఇది గజపతుల కాలములోనని మరియొక చోట గలదు. (P. 148)

(5) తంగేటి సిరిగిరినాయుడు: 1359 ప్రాంతీయుడు. మందాడి ప్రాంతమున కధికారి. అచట మల్లిఖార్జునస్వామి కాగ్రామ మును దానమిచ్చి శాసనము వాసెను. (A. R. No. 65 of 2930) ఈతడు రెడ్డి ప్రభువుల పాలనలోనివాడు.

(6) బొచ్చుల భీమసీడు: 1402 ప్రాంతీయుడు. దర్శి తాలూకా రాజంపల్లి కాపురస్తుడు. అచటి గోపీనాథునికి పందుము భూమినిచ్చి శాసనము వ్రాసెను ♦1.

(7) కరిచర్ల కొండమనాయుడు: 1402 ప్రాంతీయుడు. ఇతడు గూడ రాజంపల్లి వాస్తవ్యుడే. గోపీనాథస్వామి కితడు 2 కుం టల భూమినిచ్చెను ♦2.

(8) పొదిలపల్లి సింగమనాయుడు: 1338 ప్రాంతీయుడు. ఈయనకు నాయంకరమున్నది. అందుచే నొక సేనానాయకుడనవచ్చును. ఒంగోలు తాలూకా ధేనువ కొండలోని దేవుని కితడు కొంత భూమినొసంగి పేరొందెను ♦3.

(9) కసకుర్తి బావినాయనింగారు: గూనవిపాటినాయనింగారు: వీరు 1337 ప్రాంతీయులు. ఒంగోలు తాలూకా వీరన్నపాటి కాపురస్తులు. అచటి లక్ష్మీనృసింహదేవరకు బృందావనము వేయించి శాసనము లిఖించిరి ♦4.

♦1. & ♦2. N. I. D. 62, ♦3. N. I. O. 35,
♦4. N. I. O. 109.

(10) చిటి పోతినీడు, వల్లభయ్య, చెన్నయ్యలు : చిటిపోతినీడు 1427 ప్రాంతీయుడు - ఇతని తండ్రి ముమ్మన్నేని, తల్లి ప్రోలాంబ. వీరి పుణ్యమునకై పోతినీడుపాటి బండ్లలో కొంత భూమిని అమరావతిలోని అమరేశ్వరుని కిచ్చి శాసనము వ్రాసెను •1. వల్లభయ్య, చెన్నయ్యలు దాదాపీకాలము వారే. వెలమ భూపాలుడగు మాదయలింగ నృపాలునిత్రో బోరాడుచు వచ్చిరని వెలుగోటివారి వంశావళివల్ల తెలియు చున్నది.

(11) కూనపులి అనపోతానాయడు : 1416 ప్రాంతీయుడు. తండ్రి గుండానాయడు. తల్లి లక్కసాని. ఇతడు తల్లిదండ్రుల పుణ్యమునకై పొన్నూరులోని భావనారాయణస్వామికి కొంత భూదానమిచ్చి, బృందావనము వేయించి శాసనము వ్రాసెను. నిడుబ్రోలు కాపురస్తుడు. ఇట్లు ప్రతి కమ్మసామం తుడును దానధర్మపరుడుగానే యుండుట విశేషము.

(12) సమ్మెట సోమనృపాలుడు : 1417 ప్రాంతీయుడు. కడపజిల్లా పెర్నిపాడు పాలకుడు. కొండవీటిప్రాంతమున జరిగిన యొక యుద్ధములో రాయరావు బిరుదాంకితుడగు వెలుగోటి అన పోతనృపాలునిచే నోడింపబడెను. ఆతని సామంతుడైయుం డెను. ఇతనితర్వాత సోమనృపాలునికొడుకు పిన్నమనేని పాలకుడయ్యెను. చాళుక్యవంశమునుండి కమ్మవారిలో జేరిన వంశములలో నిదియొకటి.

(13) సాయపనేని వెంకటాద్రినాయడు : ఈయన క్రీ. శ. 1369 ప్రాంతీయుడు. ఈయనకు పొదిలతాలూకా గురాలమడుగు గ్రామంలో అమరనాయంకరముండెను. దీనిలో కొంత

•1. S. I. I. VI No. 242.

భూమిని కోరుమిల్లి రఘుపతీశ్వరశాస్త్రులవారికి దానమిచ్చి శాసనమువ్రాయించి ప్రసిద్ధికెక్కెను. ఇది రెడ్డిప్రభువుల పాలనకాలముగానున్నది.

ఎఱువవారి రాజ్యము.

భక్తీశ్వర చోడుడు •

ఎఱువవారిలో కొందరి చరిత్రము లోగడ తెలుపబడినది. క్రీ. శ. 1360 వ సంవత్సర ప్రాంతములో నీయన పాలనము గన్పడుచున్నది. ఇతడు తమ పూర్వస్థానమగు ఎఱువ ప్రాంతమునుండి గోదావరీ ప్రాంతములకు వచ్చి యచట రెడ్డిరాజగు అనపోతారెడ్డికి సామంతుడుగా మొదటినుండి యున్నట్లు చరిత్రజ్ఞులు గుర్తించుచున్నారు. అనదేవచోడుని శాసనములవల్ల నీతడు మిక్కిలి శూరాగ్రేసరు డనీయు, బొగ్గర మున్నగు యవనరాజులను గులపుండివద్ద యువరాజుగా నున్నపుడే జయించెననియు, పంచధార్లవద్ద గజపతిని, భరణిపాడువద్ద సింగభూపతిని, పెదకొండవద్ద దిబర్‌ఖాన్ మున్నగువారిని, సూరవరంవద్ద వీరాన్నపోతుని యోడించెననియు, తురుష్కుని సాయముతో కర్నాటకరాజు నోడించెననియు, అత్తిలివద్ద జరిగిన యుద్ధములో శత్రువుల నెదిర్చి యోడించి 10 వేల సైన్యమును రక్షించె ననియు, ఉండిరాజు సాయముతో కాకరపర్తివద్ద జరిగిన యుద్ధమున కన్నడ సైన్యమును హతమార్చె ననియు, కాటయ వేమారెడ్డి కుటుంబము తనతోడి యుద్ధమున నోడింపబడి శరణు జొచ్చగా వారలను రక్షించె ననియు దెలియుచున్నది. ఇందు గల తురుష్క సేనాధిపతులు బహమనీసుల్తానగు అల్లావుద్దీను

• Followed J. A. H. R. S. Vol. I. & Introduction in Velugotivari Vamsavali (1939).

హసన్‌గంగు సైన్యములోనివారై యుందురనియు, అనపోతారెడ్డి (అద్దంకిప్రభువు) కొప్పుల కాపయనాయకుని కొఱకై గజపతితో బోరాడిన సమయమున నీతడుగూడ వెడలియుండుననియు, అప్పుడు గజపతి యోడింపబడి కాపయనాయకుడు పునఃప్రతిష్ఠింపఁబడెననియు, తర్వాత నితడు తనకొక చిన్న రాజ్య మేర్పరచుకొనియుండు ననియు చరిత్రజ్ఞులు గుర్తించుచున్నారు.

ఈయన యేకారణమువలననో తర్వాత రెడ్డిరాజులతో విరోధము వహించి రాజ్యము కొఱకు యుద్ధములు సల్పుచున్నట్లు కన్పడును. ఈతడు కామపురి యను పట్టణము గట్టించి కామరాజను పేర్కొంచి యందు దాను పాలింపదొడగెను. గోదావరి ప్రాంతమున అనపోతారెడ్డి పాలనము క్రీ. శ. 1356 వ సం॥ తర్వాత ముగిసిపోయి, తిరిగి అనవేమారెడ్డి పాలనము క్రీ. శ. 1373వ సం॥లో నచట కన్పడుచున్నందున నీ మధ్యకాలములో నితడు • పాలించు చున్నట్లు చరిత్రకారుల యభిప్రాయము. అనవేమారెడ్డి యీతనితో సఖ్యపడి యీయనను సామంతునిగా జేసికొన్నట్లు కన్పడును. ఇంతేగాక అనవేమారెడ్డి ప్రభువు తన కుమార్తెను యీయన కుమారుడగు భీమరాజున కిచ్చి వివాహము గావించినట్లు శివలీలా విలాసము, కాశీఖండమను గ్రంథములవల్ల దెలియుచున్నది •. ఈవివాహము భక్తేశ్వరచోడుడు బ్రతికియుండగా జరిగినదియు, లేని దియు చెప్పుటకు వీలులేకున్నది. లోకలురికార్డులోగల యొక శాసన

• "మ॥ అనవేమ క్షితిపాలు పొత్తియగు వే ; మాంబా మహాదేవికిన్
ఘనుఁ డయ్యల్లడ భూమిపాలునకు సం ; గ్రామ స్థలీ గాండివుల్
తనయుల్ వేమవిభుండు వీరవసుధా ; ధ్యక్షుండు దొడ్డ ప్రభుం
డును నన్నయ్యయు బాహువిక్రమ కళా ; టోప ప్రతాపోన్నతుల్.

శ్రీనాథుని కాశీఖండము.

శివలీలావిలాసములోని పద్యమునకు ప్రథమభాగము, 104 పుట చూడుము.

మునుబట్టి చూడగా • నితని కుమారుడగు అనదేవచోడుడు క్రీ. శ. 1366 వ సంll లో ననగా అనవేమారెడ్డి పాలనమునకు ముందే సింహాసన మెక్కినట్లు గన్పడును.

భక్తీశ్వరచోడుడు గోముఖగిరీశ్వరాలయమునకును, పట్టిస వీరభద్రాలయమునకును బంగారు మలాము వేయించెనట. ఈతడు కాశీవిశ్వేశ్వరస్వామికి గొన్ని గ్రామములను, పట్టిసంలోని బ్రాహ్మణులకు గోశతమును దానమిచ్చి ప్రసిద్ధి వహించెను. ఇతడు పర్వతస్వామికి చెరువాడు, ఆతుకూరు గ్రామముల నిచ్చెననియు, త్రిపురాంతక స్వామికి ఆముదాలపల్లి యను గ్రామ మొసంగెననియు, శ్రీనాథ మహాకవి రచితమగు శివరాత్రి మాహాత్మ్యమను గ్రంథమున వ్రాయబడినది. ఈమహారాజు శైవభక్తుడగుటచే దినమున కాఱుమార్లు శివుని ధ్యానించువాడట. ఈయన భార్య పేరు అన్నెమాంబ. ఈ మహారాజునకు భీమరాజు, అనదేవచోడుడను నిర్వురు కుమారుళ్ళుండిరి. భక్తీశ్వరుడు శా. శ. 1227 వ సంll లో శ్రీశైలయాత్ర కొనర్చి విశ్వేశ్వర బ్రహ్మచారికి కండ్యకొల నగ్రహారముగనిచ్చెను. ఈ విశ్వేశ్వరబ్రహ్మచారి శ్రీశైలముమీద వసించి శిష్యులకు విద్య నేర్పుచు తెలుగుదేశమున మతప్రచారము జేయుచు బేరొందెను.

భక్తిరాజునకు 'గండభేరుండ, రాయవేశ్యా భుజంగాది' పెక్కు బిరుదులు గలవు. ఈయన పూర్వీకులు ముమ్మడి ప్రోలవరమున నుండినట్లొక యభిప్రాయము గలదు.

అనదేవ చోడమహారాజు •.

ఈయన తండ్రియనంతరము రాజ్యమునకు వచ్చెను. కాని తన సవతితల్లి కుమారుడును, రెడ్లకు బంధుగుడు నైన భీమరాజు

• Mac M. S. S. 215—4—4 P. 231.

• Followed Introduction in Velugotivari vamsavali.

యొక్క తంత్రమువల్లగాబోలు పదభ్రష్టుడైనట్లు కన్పడుచున్నది. భీమరాజు అనవేమారెడ్డి సహాయముతో నీయనను రాజ్యమునుండి తొలగింపగా, నితడు త్రిపురాంతక ప్రాంతమునకు తమ పూర్వ రాజ్యమగు 'ఎఱువ' సంస్థానమును బాలించుకొనుటకై యచ్చటికేగినను, అది యంతకు పూర్వమే విజయనగర రాజ్యాధిపతి యగు రెండవ హరిహరరాయలుకు లోబడిపోయిన దగుటవల్ల, చేయునదిలేక, దేవరకొండ రాజ్యాధిపతియు, వెలమ వంశోద్భవుండు నగు వేదగిరి నాశ్రయించెను. ఈయనకు వేదగిరి తన సైన్యములనిచ్చి పంపగా భీమరాజునకు సాయముగా కొండవీటి ప్రభువగు అనవేమారెడ్డి సైన్యములను దోడుకొని వచ్చెననియు, నప్పుడు రెండుసార్లు యుద్ధములు జరిగి, చివరకు అనవేమారెడ్డి ప్రభువును సింగభూపతి పుత్రుడగు అనపోతానాయడు || రణరంగమున జంపినట్లును దెలియుచున్నది. కాని తుద కప్పుడుకూడ అనదేవచోడుడు రాజ్యలాభము బొందజాలడయ్యెను.

అనదేవచోడు డంతట నూరకొనక గుల్బర్గ రాజ్యాధీశ్వరుడగు ఫిరోజిషా నాశ్రయించి, యాతనికిని కర్నాట రాజులకును జరుగుచువచ్చిన యుద్ధములలో సాయపడి, సాగరవద్ద జరిగిన యుద్ధములో కర్నాటకుల నోడించి, కోట పట్టుకొని యాతని స్నేహితునిగా జేసికొనెను.

ఇంతలో రెడ్డిరాజ్యమున పాలకుడగు కుమారగిరిరెడ్డి చనిపోయినందున రాజ్యవిషయమున పెదకోమటి వేమభూపాలునకును, కాటయ వేమునకును తగాదా లేర్పడెను. ఈ సమయమును గను పెట్టి మఱల తన రాజ్యమును గైకొనుటకై యితడు రాచకొండ వెలమ వీరులయొక్కయు, యవనులయొక్కయు సాయముతో ప్రయత్నించినట్లు కన్పడుచున్నది. అప్పుడు వెలమవీరుడగు వేదగిరికి

ననేకరాజులకు (రెడ్డి సామంతులైయుందురు) యుద్ధములు జరిగి, బెండపూడికోటను వేదగిరి పట్టుకొనినట్లు వెంకటగిరి రాజవంశావళి తెలుపుచున్నది. ఈ యుద్ధములలో జయించినందుననే చివరకు అనదేవచోడుడు "రాజాధిరాజపరమేశ్వర పూర్వసింహాసనాధీశ్వ" రాది బిరుదములతో తన రాజ్యమును వశపఱచుకొనె నని చరిత్ర కారుల విశ్వాసము. ఇట్లు అనదేవమహారాజు విజృంభించుటచే కాటయ వేమారెడ్డి రాజ్యమునకు నష్టమేర్పడగా నాతడు మఱల నన్న దేవచోడునిపై గవియుటకు ప్రయత్నించుచు వచ్చెను. ఈ సంగతి ముందుగనే గుర్తించిన వేదగిరి భూపాలుడు తన మంత్రియగు పినమాదానాయని రాజమండ్రిలోనుంచి అనదేవచోడుని కంటికి రెప్పవలె గాపాడగల్గెను.

కాటయవేము డంతట తన బందుగుడగు విజయనగర రెండవ హరిహరరాయల నాశ్రయించి కొంత సైన్యమును తోడ్కొని అనదేవమహారాజు నెదిర్చెను. అనదేవచోడుడు తన పూర్వ స్నేహితుడగు గుల్బర్గసుల్తానుఫిరోజిషా నాశ్రయించి కొంత సైన్య మును ప్రోగుజేసికొని, దేవరకొండ వెలమవీరుల సైన్యముతోసహా డీకొనెను. గుండుగొలనువద్ద నొక యుద్ధము జరిగి యందు వెలమ వీరులచే కాటయవేముని సైన్య మోడింపబడెను. ఆ యుద్ధములోనే కొప్పునూళ్ళ తిప్పానాయని వారిచే కాటయవేముడు సంహరింపబడి నట్లు వారి వంశప్రాశస్తి తెలుపుచున్నది. అత్తిలివద్దగూడ నొక రణరంగము జరిగెను. కాకరపర్తివద్దగూడ నిజయనగరసేనలకును, అనదేవచోడుని బావమఱదియగు పిన్నుండిరాజునకు ఘోరయుద్ధము జరిగి యందు అనదేనచోడుడే జయముగాంచెను. కర్నాటసైన్యము చెల్లాచెదరై నష్టపడిపోయెను. కాటయవేముడు చనిపోయియుండుట వల్లను తర్వాత యుద్ధములలో రెడ్ల కోటమి గల్గుటవల్లను, తుదకు

కాటయవేముని కుటుంబము 10 వేల సైన్యముతో అనదేవచోడుని శరణుజొచ్చెను. అనదేవచోడుడు వారలను మన్నించి వదలినను, యీమైత్రి చిరకాలము నిలచియుండలేదు. ఏలయన, కాటయవేముని సైన్యాధిపతులలో నొకడును, రాజమండ్రి పాలకుడును నగు దొడ్డయఅల్లాడరెడ్డి మరల విజృంభించి, అనదేవచోడునకు రాజమండ్రి దుర్గమును స్వాధీనముగాకుండ జేయుటయేగాక, యింతలో ఫిరోజిషా తెలంగాణాదిక్కుగా నేగవలసివచ్చు సమయ మెఱిగి యెదిర్చెను. అప్పుడు విజయనగర దేవరాయల సాహాయ్యముగూడ అల్లాడరెడ్డి కుండెను. క్రీ. శ. 1417 వ సంll లో దాదాపు మఱియొక ఘోరయుద్ధము జరిగి యందు దురదృష్టవంతుడగు అనదేవచోడ మహారాజు సకుటుంబముగ నల్లాడరెడ్డి వలన జంపబడెనట. శ్రీనాథ రచయితమగు భీమేశ్వర పురాణమున అల్లాడరెడ్డి పట్టమున బోరిన అరియేటి లింగనతో నిత డోడిపోయినట్లు వ్రాయబడియున్నది.

అనదేవమహారాజు తన తండ్రివలెనే శైవభక్తుడయుండి దినమున కాఱుమార్లు శివధ్యానము చేయుచుండువాడు. ఇతడు శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరునకు సువర్ణ ఖచితమును, సువర్ణ వృషభమును, కలశములను చేయించి శాసనము వ్రాయించెను. ఇతడు తన తండ్రికాలములో గట్టింపబడిన కామపురియందే వసించుచువచ్చెను.

కామపురి (కళ్యాణపురి) యెచటనుండెనో గుర్తింపబడలేదు. కాని అందు నిత్యము కస్తూరి, నవరత్నములు మున్నగు వస్తు విక్రయశాల లనేక ముండెనట. ఈ మహారాజు జగ్గవాయ యను రాజు నోడించినట్లు తన శాసనములో వ్రాసికొనెను. ఈయన శ్రీ చక్రవర్తి కుమార్తెయు, పిన్నుండిరాజు సోదరియు నగు నిరుగాంబిక యను కన్యను పెండ్లాడి వీరభద్రరాజను కుమారుని గాంచెనట.

ఈతడుకూడ యుద్ధములలో బాగ్గొనుచు వచ్చెను. అనదేవమహా రాజు వీరభద్రాలయమునకు కొన్ని గ్రామములను ధారాగ్రహీత మొనర్చెను. ఇంతేగాక నీతడు విసరినాడులో తన పేరిట అన్నదేవ చోడాగ్రహార మొకటి నిర్మించి బ్రాహ్మణుల కొసంగెను. ఇతడనేక బ్రాహ్మణాది వివాహములు గావించి ప్రసిద్ధికెక్కెను. ఈయన వ్రాయించిన క్రీ. శ. 1388 వ సంవత్సరము నాటి శాసన మొకటి త్రిపురాంతక ప్రాంతమున గలదు. ఈయన శా. శ. 1335 వ సంవత్సరంలో తన తల్లిదండ్రుల పుణ్యమునకై పాలకొల్లు శ్రీరామేశ్వరాలయమునకు భూదాన మొసంగెను •.

భీమరాజు II.

ఇతడు భక్తేశ్వరచోళుని కుమార్తెలలో నొకడని లోగడ తెల్పి తిమి. ఈయన కొండవీటి పాలకుడగు అనవేమారెడ్డి కుమార్తెను పరిణయమై తమకు జనించిన వేమాంబ యను కన్యను రాజమండ్రి పాలకుడగు దొడ్డయ అల్లాడరెడ్డికిచ్చి వివాహ మొనరించి, ఈతని సహాయముతో తన సోదరుడగు అనదేవచోడునిపై వైరమువహించి రెడ్లకు నాతనికి జరిగిన యుద్ధములో ప్రధానపాత్ర వహించినట్లు కన్పడుచున్నది. కాని రాజమండ్రి దుర్గముగాని మఱియొకదుర్గము గాని యీతడు పాలించినట్లులేదు. ఇతడు అల్లాడరెడ్డి సైన్యాధిపతిగనే యుండెను. కడపజిల్లా తాళ్ళప్రొద్దుటూరు శాసనమున నితడిట్లు వర్ణింపబడియున్నాడు.

"ఉ॥ పన్ని తురంగమంబునకు ; బక్కెర వెట్టిన వార్త హారిచే
విన్న భయంబునం గలిగె ; వీసరనాఁడును జక్కగొట్టమున్
మన్నియవడ్డె కేలియమల ; ధ్యన వేంగి గళింగలాదిగా
నిన్నియు నొక్కనాఁడ ; (నే)ఱువ భీమనృపాలు దాడికిన్."

• S. I. I. V. No. 145.

ఇట్టి శూరాగ్రేసరుడగు భీమరాజు సోదరునిత్రోసఖ్యపడి యుండినయెడల వీరి రాజ్య మన్యాక్రాంతము గాకయ్యుండెడిదే. కాని విధిప్రేరణచే నట్లు జరగదయ్యెను.

ఎఱువ కేశవరాజు.

ఈ యెఱువవంశమున ప్రసిద్ధి వహించినవారిలో నీ కేశవ రాజొకడు. ఇతడు ఎఱువ సింగరాజునకును, లక్ష్మీదేవికిని పుత్రుడు. ఈయన శాసనమొకటి అమరావతిలోని అమరేశ్వరాలయమున గానవచ్చుచున్నది. దానినిబట్టి చూడగా నితడు చిలుమూరు గ్రామములోని పుట్టెడుచేను నా దేవునకు దానమిచ్చి శాసనము వ్రాయించి నట్లు గన్పట్టును. ఇది యాతని వృత్తిభూమినుండి యొసగబడి యుండును. కమ్మవారిలోని యేరువ వారీ వంశీకులే యగుదురు.

ఈ యెఱువ వంశీకుల తర్వాత విషయము చరిత్ర ప్రసిద్ధిగా గన్పడదు. కాని శా. శ. 1579 వ సంవత్సర ప్రాంతములో విప్పర్ల గోత్రీకులగు యేర్వ పేరా రెడ్డి, జంగం రెడ్డి, కొండా రెడ్డి, పెదవెంగన, తిమ్మా రెడ్డి, చినవెంగన యనువారలు కనిగిరితాలూకా కూటగుండ్ల గ్రామములో గోపాలస్వామి గుడి పునఃశిలాకట్టడము గట్టించినట్లు వారి శాసనమువల్ల దెలియుచున్నది. వీరల తండ్రి లచ్చి రెడ్డియనియు, తాత కొండా రెడ్డి యనియు వ్రాయబడినది. వీరికిని పై రాజవంశీకులకును గల సంబంధము తెలియుటలేదు. వీరందరును రెడ్డివంశీకులై పోయినవారని తోచుచున్నది. (N. I. K. 16)

మచ్చవారు.

మచ్చ గన్నవిభుడు.

మచ్చవారు చాళుక్య వంశములోనివారని వెలుగోటివారి వంశావళి తెలుపుచున్నది. వీరు కమ్మనాటిలోని అడపావారికి ముఖ్య

బంధువులైయున్నారు. 14వ శతాబ్దమున నీమచ్చ వంశములో ననేకులు వీరాగ్రేసరులుగనుండి పద్మనాయకరాజులతో విరోధులై యుండిరి. ఆకాలములో పలువురు రాజ్యాతిక్రమణములకై పోరాడుచువచ్చిరి. మచ్చవంశములో దాదాపు క్రీ. శ. 1321వ సంవత్సరాంతమున గన్నవిభుడను పరిముఖ నృపతి యుండెను. ఆతఁడు వెలుగోటి యెట్టిదాచానాయనిచే యుద్ధమున జంపబడినట్లు వెలుగోటివారి వంశావళిలోని యీక్రింది పద్యము తెలుపుచున్నది.

'సత్ర. వీరుం డా యాచపృథ్వీ - విభుఁడతుల భుజా ♦ విక్రమ మన్యక్కృతాన్య
స్వారుండై మచ్చగన్న - పరిముఖనృపతులన్ ♦ బ్రాణములాపి హెచ్చెన్
(దోరాజత్) ఖడ్గధారన్ - దునిమె దురకలం ♦ దోలి తత్సైన్య రాజీ
ఘోరాజీ ధాటి చెల్లన్ - గొలచలమపురిన్ ♦ ఘోటికా కోటిదెచ్చెన్".

ఎట్టిదాచానాయని పుత్రికగు సింగమనాయడు గూడ జీలుగుపల్లికడ జరిగిన యుద్ధములో నొక మచ్చ గన్నమనేనిని జంపినట్లు వ్రాయబడినది. ఈ యుద్ధములో తండ్రియు, కుమారుడు గలిసి పోరాడి యుందురు. ఈ చాలుక్యులకు మిగత కమ్మవారు కొందరు సాయపడినను లాభము లేకపోయెను.

మచ్చ కొమ్మానేని, బాచడు.

మచ్చ కొమ్మవిభుని పుత్రుడు బాచడు. ఈ తండ్రిబిడ్డ లిర్వురును శూరాగ్రేసరులైయుండిరి. వీరు వెలుగోటి యెట్టిదాచానాయని పుత్రుడగు సింగమ నాయనితో ఘోరయుద్ధము లొనర్చుచు నోడిపోయిరట. మగతలవద్ద జరిగిన యుద్ధములో మచ్చ కొమ్మానేని సంహరింపబడియెను. తర్వాత జీలుగుపల్లి నద్ద జరిగిన యుద్ధములో సింగమ నాయనిచే బాచనేని సంహరింపబడి నట్లీ క్రింది పద్యము దెలుపుచున్నది.

" చ, బలువిడి మచ్చ కొమ్మవిభు • బాచని జీలుగు పల్లియొద్ద న
చ్చలమున దుఃంచి తదృణము • సాహసుఁడై కుడిపించె భూతముల్
పలుమరు సొక్కియాడుచును • బాడుచు మోద మెలర్ప నయ్యెడన్
జెలఁగఁడె యెట్టిదాచవిభు • సింగఁడు భూరిపరాక్రమంబునన్॥"

మచ్చ రుద్రుడు.

ఈయనగూడ పరాక్రమశాలియై యుద్ధములలో బాల్గొనుచు వచ్చెను. దురదృష్టవశమున మగతలయొద్ద జరిగిన యుద్ధములో నీతడుగూడ సింగమ నాయనిచే జంపబడినట్లీ క్రిందిపద్యము తెలుపుచున్నది.

" చ. మగతల యొద్ద నుద్దవిడి • మార్కొని రాజులు సన్నుతింపఁగా
నగణిత విక్రమస్ఫురణ • నాలము లోపల మచ్చ రుద్రునిన్
దగ వడదోలి చంపె నెఅ • దాచయ సింగఁడు పార్థుకెవడిన్
జగ యడగించి యచ్చటన • పండువు సేసెను భూతకోటికిన్॥"

జీలుగుపల్లి వద్దను, మగతల వద్దను జరిగిన యుద్ధములలో కమ్మవీరులనేకులిట్లు సంహరింపబడినట్లు కనుపడుచున్నది. సింగమ నాయడంతట 'మచ్చనాయకుల తల గొండగండ', 'కమ్మదొరల మోదిన కాలదండమ' యను బిరుదములను ధరించెనట. ఈ సింగమ నాయడు తుదకు జల్లిపల్లి కోట ముట్టడిలో తమ్ముల బొమ్మనిచే బొడువబడి చనిపోయెను.

మచ్చ ఓబలరాజు.

ఈత డిందువంశంబు రాజులలోని వాడని స్పష్టముగ వెలు గోటివారి వంశావళి తెలుపుచున్నది. (పుట 18) జల్లిపల్లి వీరక్షేత్ర మున అయిదు లక్షల అయువదివేల బలముతో నీ మచ్చ ఓబలరాజు మున్నగు ననేక సేనాధిపతులు జేరి వెలుగోటి అనపోతానాయడు, మాదానాయడులతో (క్రీ. శ. 1361 వ సం॥) శార్వరి సం॥లో ఘోరయుద్ధమొనర్చిరి. ఈ రణరంగములో శౌర్యాగ్రేసరుడగు

ఓబలరాజు గూడ అనపోతానాయనిచే జంపబడి నట్లో క్రింది పద్యము స్పష్టపరచు చున్నది

" ఉ. కొమ్మని మచ్చ యౌ బళుని • గూల్చి శిరంబులు ద్రుంచి గన్నయన్
బిమ్మట ద్రుంచి తత్సుతుల • బేర్చిన బొమ్మలు వెట్టి దారులం
దమ్మటము ల్వెసం గొనియె • దాచయ సింగని పట్టి యెట్టిడో
బొమ్మలు బెట్టు నిట్టు లన పో • తఁడు వైరము బూను వారికిన్॥"

ఈ మచ్చవారిలో చాలవరకిట్లు హతులైపోగా, హతశేషు లగు వారెచ్చటనో తల దాచుకొని తర్వాత కమ్మవార మనియే చెప్పుకొనజొచ్చిరి. వీరిలో 15వ శతాబ్దమున మచ్చకొండ నృపాలు డను నతడుండి యాతని కుమార్తెయగు తిరుమలమ్మను అడప నృసింహ నృపాలుని కిచ్చి వివాహమును గావించినట్లు జానకీరాఘువ మను గ్రంథమువల్ల దెలియుచున్నది.

మచ్చ కాచినేని.

ఈ మచ్చవంశములో శా. శ. 1337 వ సం॥ (క్రీ. శ. 1415 వ సం॥) నాటికీ మచ్చకాచినేని యను నతడు కొండవీడు ప్రాంతమున నొక ప్రసిద్ధ పురుషుడుగా నున్నట్లు కనబడుచున్నాడు. ఈయన భార్యపేరు నాగసాని. వీరికి కొలవేమసాని యను పుత్రికగలదు. ఈ కుమార్తె శా. శ. 1337 వ సం॥లో కొండవీటిలోని మూలస్థాన మైలారదేవర యాలయమున మధ్యరంగము కంభమును తన తల్లి దండ్రుల పుణ్యమునకై వేయించి శాసన మొకటి వ్రాయించి ప్రసిద్ధి వహించెను •.

కొండవారు.

కొండమల్రాజు.

క్రీ. శ. 1361 వ సం॥ర ప్రాంతమున నీ కొండ వంశములో కొండమల్రాజను నతడొక ప్రసిద్ధ వీరాగ్రేసరు డుండెను. ఆతడు

• S. I. I. Vol. IV, No. 695.

చాళుక్య రాజులలోని వాడనియే వెలుగోటివారి వంశావళి నుడువు చున్నది. వెలమ వీరులగు అనపోతానాయడు, మాదానాయడను వారలు (రాచకొండ, దేవరకొండ ప్రభువులు) జల్లిపల్లి కోటపై దండెత్తి వచ్చినప్పు డీతడుగూడ తక్కిన చాళుక్య నృపాలురతో పాటు ఘోర యుద్ధము నొనర్చెనుగాని వారిచే నా రణరంగమున సంహరింపబడెను. ఈ వంశీకుల తర్వాత వివరము తెలియుటలేదు. కాని కమ్మవారిలో నేటికి నున్న కొండవారీ చాళుక్య వంశమువారే యనవచ్చును.

సమ్మెటవారు.

సమ్మెట కొండాజు.

సమ్మెటవారు చాళుక్య వంశజులని వెలుగోటివారి వంశావళి తెలుపుచున్నది. వీరినే సంపెటవారనియు, సంబెటవారనియు గూడ నందు వ్రాయబడినది. క్రీ. శ. 1361 వ సంవత్సర ప్రాంతమున నీ వంశములో సంబెట కొండ్రాజను వీరాగ్రేసరు డుండెను. క్రీ. శ. 1361 వ సంవత్సరంలో ఇనుగుర్తివద్ద వెలమ వీరులకును చాళుక్య రాజులకును జరిగిన ఘోర సంగ్రామములో బొల్గొనిన వీరులలో నీత డొకడు. దురదృష్టవంతుడగు నీ శూరశిఖామణి గూడ నా రణరంగమున రావులింగయ నాయకుని కొడుకగు ననపోత నృపాలునిచే దక్కిన చాళుక్య రాజుల వలెనే మడిసినట్లు వెలుగోటివారి వంశావళి తెలుపుచున్నది. అప్పటి నుండియు నా రాజ్యమున చాళుక్యుల మని చెప్పుకొనుట కష్టమయ్యెను. అచటివారు క్రిమముగా కమ్మవారుగనే చెప్పుకొనుచున్నట్లు కన్పడును. మిక్కిలి దూర ప్రాంతీయులగు నీ వంశీకులు కొందఱు మామూలుగ క్షత్రియులుగ జెప్పుకొనుచు వచ్చిరి.

• వెలుగోటివారి వంశావళిని బట్టి వ్రాయబడెను.

సమ్మెట సోమన్నపాలుడు.

ఈ వంశములో దాదాపు క్రీ.శ. 1417 వ సం॥ ప్రాంతమున కడపజిల్లా పెర్నిపాడు పాలకుడుగా నీ సోమన్నపాలుడు పేరందెను. ఈతడు విజయనగర సామ్రాజ్య ప్రభువగు రెండవ దేవరాయల సామంతుడని చరిత్రజ్ఞులు గుర్తించుచున్నారు. ఈతడు కొండవీటి ప్రాంతమున జరిగిన యొక యుద్ధములో రాయరావు బిరుదాంకితు డగు వెలుగోటి అనపోత నృపాలునిచే నోడింపబడినట్లు వెలుగోటి వారి వంశావళిలోని యీ క్రింది పద్యము తెలుపుచున్నది.

" కం. సమ్మెట సోముని సరెపలి • తిమ్మని నలకొండవీటి • దిక్కున మెఱయన్
దమ్మటము వేసి గెలిచితి • వమ్మక్కారాయరావు • అనపోతాంకా॥"

ఇట్లు గెలిచినను, యీతని పాలనము గైకొనినట్లు లేదు. ఏమైన కప్పమును గైకొనెనో లేదో తెలియదు. ఈయనకు పిన్నమ నేని యను కుమారుడుండెను. ఈతని యనంతర మతడే పెర్నిపాడు పాలకుడయ్యెను.

సమ్మెట పిన్నమనేని.

ఈయనకును వెలుగోటి మాదానాయని కొడుకు లింగమ నాయనికిని జరిగిన యొక యుద్ధములో నితడోడిపోయినట్లు వెలు గోటివారి వంశావళి తెలుపుచున్నది. దేవరాయల రాజ్యపాలన నాటి యొక శాసనములోగూడ నీ పిన్నమనేని పెర్నిపాడు పాల కుడుగా నుదహరింపబడి యున్నాడు •. లింగమనాయని మరల దేవరాయలోడించి పిన్నమనేనిని తిరిగి తన సామంతుడుగా జేసికొని యుండునని దీనిని బట్టి గుర్తింప బడుచున్నది. ఈ సమ్మెట వంశీకు లిప్పటికిని కమ్మవారిలో నిలిచి యున్నారు. ఈ వంశములో నొక

• L. R. Vols. 18 & 14.

యోధుడు కృష్ణదేవరాయల సామంతుడుగా నున్నట్లును, ఆతడు సింహాద్రికి జయస్తంభమును జేర్చినట్లును ఒక చాటువు గలదు. ఆతడు దాదాపు క్రీ. శ. 1520 వ సం॥ ప్రాంతీయుడనవచ్చును.

భండారం చవుంణాయనింగారు.

ఈయన 1377 ప్రాంతీయుడు. రెడ్లపాలన కాలమునాటివాడు. ఇతడు పాంటూరు గ్రామములో నొక తాటివనమును వేయించి కీర్తి కెక్కెను. ఈతనివలెనే వాసిరెడ్డి పోతినీడు పిఠాపురప్రాంతమున తాటి వనముల వేయించినట్లు లోగడ తెలిపితిమి. (L. R. Vols. 20 & 22)

చోడవారు.

చోడె పర్వతరాజు.

ఈయన 1361 సం॥ ప్రాంతీయుడు, యోధాగ్రేసరుడు. ఈతడు చాలుక్య వంశములోని వాడని వెలుగోటివారి వంశావళి తెలుపుచున్నది. చోడవారు తెలుగు చోడులలోని వారయ్యును, బంధుత్వములవల్ల నాటికి చాలుక్యులుగా పరిగణింపబడి రనవచ్చును. వెలమ నృపాలురు అనపోతానీడు, మాదానీడులతో చాలుక్య రాజులు జరిపిన యుద్ధములలో బాల్గొని యందీతడు హతుడయ్యెను. చోడ పర్వతరాజు మస్తక అంపమ అని వెలమ రాజులు బిరుదు ధరించిరి. ఈ చోడవారిలో హతశేషులు కమ్మవారిలో కలిసి పోయిరి.

చిలుకూరి అబ్బినేడు.

ఈయన 1461 సం॥ ప్రాంతీయుడు. కొవ్వూరు తాలూకా అనంతపల్లి గ్రామములోని కేశవస్వామి కితడు కొంత భూమిని దాన మిచ్చి ప్రసిద్ధి జెందెను. ఈయన తండ్రి కాచినేడు. ఆకాలమున నాగారిమము అనంతపల్లి యనబడుచుండెను.

గజపతులక్రింది కమ్మసామంతులు - ఇతరసామంతులు.

కొండవీటిరాజ్యమున రెడ్డిరాజులపాలన యంతరించినతర్వాత నది క్రీ. శ. 1420 ప్రాంతమున లాంగూలగజపతికి స్వాధీనమయ్యెను. ఆతడు 1428 వరకు పాలించెను. ఇంతలో విజయనగర రాజ్యాధిపతులగు రెండవ దేవరాయలు దీనిని స్వాధీనము గావించుకొనెను. తర్వాత మహాశూరాగ్రేసరుడగు కపిలేశ్వరగజపతి రాజ్యమునకు వచ్చి 1455 లో ఆక్రమించెను. ఈయన దక్షిణదేశమువరకు జయించెను. ఆతనికాలములో కుమార్తెగు హంవీర, పురుషోత్తమ గజపతులు యువరాజులుగా కొండవీడులో నుండిరి. ఆతడు 1470 ప్రాంతమున చనిపోగా పురుషోత్తమగజపతి పాలకుడయ్యెను. ఆతడు 1497 వరకు పాలించి చనిపోగా నతని కుమారుడు ప్రతాపరుద్రగజపతి పాలకుడయ్యెను. ఈతడు కొండవీడులో 1515 వరకు రాజ్యపాలన గావించెను. ఇతని కుమారుడగు వీరభద్రగజపతి యువరాజుగా నుండెను. 1515 వ సంలో జనవరి 23వ తేదీ యాం కొండవీటి రాజ్యము శ్రీకృష్ణదేవరాయలకు లోబడిపోయెను. (కొండవీటి సామ్రాజ్యమను తెలుగుగ్రంథము చూడుడు) వీరికి 1471, 1474, 1477 సంలలో భూమిసీసుల్తానులతో యుద్ధములుండెను [1].

ఈ గజపతుల సామంతులుగానుండిన కమ్మవారి వివరము లరయుదము :

(1) రాజా సాయపనేని వెంకటపతినాయడు: 'శాయపనాయని వెంకటపతి యనికూడ అందురు.) ఇతడు క్రీ. శ. 1475 ప్రాంతీయుడు. ఇతడు పురుషోత్తమగజపతి కాలములో ప్రతాపరుద్రగజపతి యువరాజుక్రింద పాలించినవాడు. ఇతడు దూపాటిసీమను పాలించుచు

---

[1]. కళింగదేశ చరిత్ర.

రాజాభిరుదము ధరించెను. ఈతడు 1479 లో త్రిపురాంతకములోని దేవునికి యేటేట 720 వరహాలు ఖర్చుపెట్టి వైభవముగ యుత్సవ వైంకర్యముల నొనర్చుటకై నిర్ణయించి సంస్కృతభాషలో నొక శాసనము వ్రాయించెను •1.

(2) తాళ్ళూరి మాకినీడు : పావులూరి గ్రామములోని పర్సి ద్ధుడు. లాంగూలగజపతి పాలించుకాలములో నా గ్రామములోని చెన్న కేశవస్వామికి నాంచారమ్మదేవతకు 12 కుచ్చెళ్ళు భూమి నిప్పించెనట. అందుచే నితడు 1430 ప్రాంతీయుడనవచ్చును. •2.

(3) సాగి గన్నమనీడు : చతుర్థవంశీకుడుగా చెప్పుకొనిన యీతడు వినుకొండరాజ్యమును ప్రతాపరుద్రగజపతి సామంతుడుగా పాలించెను. ఈతని పూర్వీకులు యిచటనే పాలించుచుండిరి. వీరి మూలపురుషుడు గన్నమనాయడు లేక అన్నమనాయడు. తర్వాత వరుసగా పెదగన్ననృపతి, తర్వాత నతనికుమార్తె తిప్పనృపతి, గాదభూపతి, చెన్ననృపతి యనువారు, తర్వాత గాదనృపతికి జనించిన పెదతిప్పనృపతి, గన్నమనాయకులును, లింగభూపతి, పినతిప్ప నృపాలుడు ననువారు అచట నుండిరని, యిందలి గన్నమనాయడు 1477 ప్రాంతీయుడనియు నొక శాసనములో నున్నది. ఈతడు 3 గ్రామములను అగ్రహారములుగా బ్రాహ్మణులకిచ్చి వేరొందెను. దేవాలయము, మంటపాదులు, బావులు, చలమలు గట్టించెనట. ఈయనకు 'పులియమారోకలుగండ, కరవాలభైరవ, గండభేరుండ' బిరుదములున్నవి.

(4) అడపా కూనయ్య : 1593–99 మధ్యవాడన వచ్చును. ఈతడు గజపతిరాజులలోని విద్యాధరునిచేత కొండపల్లి, కొండ

•1. L. R. Vol. 14. పుటలు 536, 537.

•2. L. R. Vol. 5. పుటలు 464, 465

వీమసీమల పాలనను బొందినట్లు జానకీరాఘువమను గ్రంథమున నున్నది. భద్రచామర, మకరటెక్కెములాది బహుమతులను బొందెను. ఈవంశములోని అడపా నారప నృపాలుడే పైన నుడివిన గ్రంథము వ్రాయించెను. కృతిభర్తయయ్యెను. బేతపూడి కృష్ణమంత్రి యీగ్రంథము రచించిన కవి.

అందీక్రిందిపద్యములు గమనార్హములు :

శ్రీలక్ష్మీరమణీశ పాదయుగ రాజీవంబునంబుట్టి గం
గాలీలావతి తోడబుట్టువయి లోకాలోకపర్యంతమున్
బాలించున్ ధరణీతలం బడప కూనయ్య క్షమానాథు డు
ద్వేల శ్రీకర కమ్మసత్కులమునన్ దీపించు సత్కీర్తులన్.

కనకమణిమయభూషణ గజతురంగ, మౌక్తిక చ్ఛత్రచామర మకరటెక్కె
ములను విద్యాధరునిచేత నెలమినండె, నతడు గజపతి కుడిభుజమనఁగమిగుల.

కొండపతి కొండవీడు లఖండవైభవమున నాఖండలునిరీతి నమరనేలె
తనదు కీర్తిప్రతాపసుధాంశు పద్మహిత ఘనప్రభ బ్రహ్మాండమెల్లనిలప.

మేదరమెట్టవారు.

(5) మేదరమెట్ట నరసభూపతి : మేదరమెట్టవారు తమ్మలూరు గోత్రస్థులు. వీరి చరిత్రము 16వ శతాబ్దినుండిమాత్రమే తెలియు చున్నది. క్రీ. శ. 1520 సం॥ ప్రాంతమున నీవంశములో మేదరమెట్ట నరసభూపతి యను పాలకుడుండెను. ఈతడు ఫుఫునూరి పురవరా ధీశ్వరు డని పేరొందెను. ఈయన తండ్రిపేరు అయ్యలరాజువరపు బొబలరాజు. ఈయన గజపతిరాజునకు (ప్రతాపరుద్రగజపతి కాబోలు) సాహాయ్యకర్తయై యుండెననియు, మహమ్మదీయసుల్తాను గర్వ మపహరించె ననియు గొన్ని చాటువులు నుడువుచున్నవి. ఇంతేగాక యీయనకు గల బిరుదములలో "గజపతిమన్నీడు, రాచూరి దుర్గాపహారుం" డనునవి గలవు. అందుచే క్రీ. శ. 1520 వ

సంగర ప్రాంతమున కృష్ణదేవరాయల కాలములో జరిగిన రాయ చూరు యుద్ధమున నితఁడు పాల్గొనెనేమోయని తోచుచున్నది. అప్పుడు గజపతి కృష్ణదేవరాయలకు సహాయపడెనా యని యను మానింపదగియున్నది. ఈయనకు "కొండమనాయకుల మగడు, కోటలగొంగ, సురుమాయి, గజపతిమస్నీడు, రాజవేశ్యాభుజంగుడు, రాచూరి దుర్గాపహారుడు, కేళాదిరాయము, గగ్గోలు రాయాంకుడు" మున్నగు బిరుదులు గలవని కొన్ని చాటువులు తెలుపుచున్నవి. ఈయనకు రమణభూపాలు డను కుమారుడుండెను. ఈ వీరాగ్రేసరుని యుద్ధనైపుణ్యము నొక కవి యిట్లు వర్ణించియున్నాడు.

సీ॥ కాల్బలంబులమీఁద - ఖడ్గంబు వేయఁడు, రాయరాహుత్తుల - వేయు గాని
రూఢికెక్కిన హయా - రూఢులఁ డాయఁడు, వీరసాహసులను - వేయుగాని
వెన్నిచ్చి పరచు భూ - విభుల వెంటాడించఁ, డెదురించు రిపులపై - నెక్కుగాని
సామాన్యయోధుల - సరకుసేయం డాజి, మించు నెక్కుడుకాంక్ష - డించుగాని
గీ॥ వెలిచి పఱచిన గపువులు-కలిచిమలిచి, గట్టు లెక్కిన నఱచిన - గాచు రిపుల
భళిరె! మేదరమెట్లయౌ - బళసుతుండు, మన్నెమాత్రుండె సరసన-క్ష్మావిభుండు"

(6) మేదరమెట్ట రమణభూపతి: ఈయన నరసభూపాలుని పుత్రుడు. ఇతఁడు తన తండ్రి వహించిన బిరుదుల నన్నిటిని ధరించెను. ఈయనగూడ తన తండ్రితోపాటు పైన బేర్కొనిన యుద్ధములలో బాల్గొనుచు వీరపురుషుడని ప్రసిద్ధికెక్కెను. ఈయన పేరిట గొన్ని చాటువులున్నవి. కాని గ్రంథవిస్తరభీతి నుదాహరించుటలేదు.

(7) మేదరమెట్ట కొండప ప్రభువు: ఈయన మేదరమెట్ట మల్ల నృపాలుని పుత్రుడు. ఈయనకును పైన నుడివిన నరసభూపతికిని, రమణభూపతికిని గల సంబంధము తెలియుటలేదు. ఈతఁడు గజపతి రాజువద్ద నొక సేనాధిపతిగా నున్నట్లు కన్పడుచున్నాడు. అందుచే నితడు 16వ శతాబ్దమువాడే యనవచ్చును. ఈయనకు "సురు

మాయి, కేళాదిరాయ, గాంగేయశౌర్య" మున్నగు బిరుదులు గలవు. ఈయన పేరిట నీక్రింది చాటుపద్య మొకటి కనబడుచున్నది.

సీ॥ సిరిమించు సురుమాయి-బిరుదు మన్నెకుమార ! భీమప్రతాప సం-గ్రామ విజయ
గజపతి సామ్రాజ్య - గజమన్నె సింహమ ! కేళాదిరాయ గాం - గేయశౌర్య
కమ్మకులాధ్యక్ష - ఘనకీర్తివిస్తార ! తమ్మలూరి సుగోత్ర - దాన కర్ణ
సత్య హరిశ్చంద్ర - నిత్యాన్న వరదాన ! భటకవి సంస్తుత్య - బంధు మిత్ర
గీ॥ మిత్రజన పోష మేదర - మెట్ట వంశ ! జలధి సారంగలోభివే - శ్యా భుజంగ
మల్లభూపాల సత్పుత్ర - మంజుగాత్ర ! భవ్య గుణగణ్య కొండప - ప్రభువరేణ్య!"

దీనినిబట్టి యీతడు కొన్ని యుద్ధములలో బాల్గొని విజయ ములందె నని స్పష్టపడుచున్నను, కాలగర్భమున బడిపోయినవానిని గుర్తించుటకు వీలు కలుగుటలేదు. వీరి తర్వాతచరిత్ర తెలియుట లేదు. రొంపిచర్లదుర్గ మొకటి వీరి పాలనలో నుండగా, రావెళ్ళవారు వచ్చి కోట్లలోనికి నీరు వచ్చు మార్గమును బంధించి లోబరచుకొని రని, యిది శ్రీరంగరాయలు కాలములోనని వీరి రికార్డులలో నున్నది. గాని యిది శ్రీకృష్ణరాయలకాలమని తోచుచున్నది.

(8) మేదరమెట్ట సింగినాయడు : ఇతడు శా. శ. 1440 వ సం॥ర ప్రాంతీయుడు. ఇతడు పొదిల తాలూకా చిలమకూరిసందు గ్రామకాపురస్తుడు. ఆ సంవత్సర మీతడాగ్రామమున పొలిమేర హద్దు లేర్పడునపుడు పొలిమేర నడిచి స్థాపించినందులకై యచటి కైలాసనాథభీమ సంస్థానికులు 10 కుంటలు వరిచే నిచ్చినట్లొక శాస నమున వ్రాయబడినది •. ఇది యాకాలపు టాచారమును దెలుపు చున్నది.

(9) మేదరమెట్ట రామయ్య : ఇతడు క్రీ. శ. 1493 ప్రాంత మునుండి వోరుగంటి అమ్మవారికి పుట్టికి అడ్డెడు ధాన్యం యిచ్చు

• N. I. P. 5.

లాగున నిర్ణయించి శాసనము లిఖించెను. అందుచే నితడాకాలపు టధికారులలో నొకడనవచ్చును. (No. 418 of 15.)

(10) కందిమల్లి బయ్యనసేడు : ఈతడు 1460-1515 మధ్య నున్న వాడు. పేరూరి గ్రామ కాఘారస్థుడు. గజపతిరాజుల కాలము వాడు. భక్తాగ్రేసరుడు. ఇతనికి సోమేశ్వరస్వామి ప్రసన్నుడుకాగా నొక గుడికట్టించి పేరొందెను ♦1.

(11) కొండపల్లి కమ్మ వెంకటపతినాయుడు : 1468 ప్రాంతీయుడు. గోమడుగు గ్రామములో చెన్న కేశవాలయము గట్టించి పేరొందెను ♦2.

(12) అడపా నాగన్ననాయుడు : 1457 సంవత్సర ప్రాంతీయుడు. తండ్రి తిమ్మానాయుడు, తాత రంగప్పనాయుడు. ఈ నాగన్ననాయునికి 'స్వామిద్రోహరగండ' బిరుదముగలదు. అందుచే నొక సేనాధిపతి గావచ్చును. ఈయన పట్నం గ్రామములో కేశవస్వామికి రాతి ధ్వజస్తంభము వేయించి శాసనము వ్రాసెను ♦3. అడపా గుండ రాజు రొంపెచర్లలో నొక కోటను గట్టించెను. ఏకాలమో తెలియదు. 1293 ప్రాంతీయుడగు అడపా కొప్పయ్య తనకు తాలూకా మల్లిపూడిలో నొక దీపదాన మొనర్చెను ♦4.

(13) బండారు గంగన్న : 1435 ప్రాంతీయుడు. కొణిదెనలో సంత నేర్పాటుచేసి, నిబంధనలు శాసనమున వ్రాయించెను. అచటి యధికారి యనవచ్చును ♦5.

ఈ గజపతుల కాలములో కొండవీటి సీమలోని పేరాల, స్వర్ణగ్రామముల సరిహద్దు విషయముపై తగాదావచ్చెను. స్వర్ణ

♦1. L. R. Vol. 50. ♦2. L. R. Vol. XI. ♦3. A. R. No. 668 of 28. ♦4. A. R. No. 535 of 28. ♦5. A. R. No. 374 of 15.

గ్రామముకు చెందిన పోతినేని గురువులు, పేరాల వాసులు తగాదా పడినవారు. ఈ తగాదాను కారంచేడులో ప్రసిద్ధివహించిన యార్లగడ్డ పెదగురువులు, గారుమంచి చౌదరి, పంగులూరి రామన్నగార్లు మధ్యవర్తులుగ పరిష్కరించిరట. (L. R. Vol. 14)

(14) గండె కన్నమనాయడు, పోతయ్యలు : 1498 ప్రాంత మువారు. కన్నమనాయని తండ్రి యల్లమనాయడు - పెద అమ్మినాయడను సోదరుడు కన్నమనాయనికుండెను. తొరెగిమల గ్రామములో ఆంజనేయాలయమువద్ద నొక బావిని యీ కన్నమనాయడు త్రవ్వించి ప్రసిద్ధివహించెను. (L. R. Vol. 15) గండె పోతయ్య రామలింగేశ్వరాలయము కట్టించి, దేవుని ప్రతిష్ఠించి యొక శాసనము లిఖించెను. (A. R. No. 467 of 15)

ఈ గజపతిరాజుల కాలములో రాజులు, సేనాధిపతులు కవులను, పండితులను పోషించుచు వచ్చినట్లు వారు వ్రాయించిన గ్రంథములను బట్టియు, వారిశాసనములలో సంస్కృత శ్లోక రచనములను బట్టియు, వారి పేరిటగల చాటువులను బట్టియు విదితమగుచున్నది.

(15) అట్లూరి వెంగళేంద్రుడు : కొండపల్లి దుర్గములో గజపతుల పాలనలో పాలించిన కమ్మప్రభువు. చాటువులందు "కొండపల్లీ దుర్గ కువలయ దేశాహి విభవుండు అట్లూరి వెంగళన్న" అని కీర్తింపబడినాడు. ఈతడు తురుష్కులచే జంపబడెనట. ప్రాయశః యితడు 1600 ఘాడ్డె యుండును. "కమ్మలందరు కమ్మలా! కమ్మలరయ ! కమ్మలకు కీర్తిదెచ్చిన కమ్మవీవె ! ప్రథిత గుణహార" అని యీతడు నుతింపబడినాడు.

తర్వాత గజపతులు.

విజయనగర సామ్రాజ్యము 1565 లో మహమ్మదీయులు భగ్నపరచిన పిమ్మట గజపతి రాజులలో కొందరు విజృంభించి మహమ్మదీయులపై దాడుల సాగించి యనేక చోట్ల వారితో యుద్ధము లొనరించుచు వచ్చిరి. అట్టివారిలో 1590 ప్రాంతమున హరిశ్చంద్ర రాజును, ఆతని సేనాపతియగు ముకుందరాజును సర్వజ్ఞరాజు, విద్యాధరుడును ముఖ్యులు. వీరు స్వల్పకాలము మరల కొండవీడు, కొండపల్లి మున్నగు దుర్గములను స్వాధీనము గావించుకొని తమ సామంతుల నచట దేశాధికారులుగను, చౌడప్పగను నియమించి పాలించుచు వచ్చిరి. వీరు కాశింకోట, విశాఖపట్టణ, పోతనూరు, మదవాడ, ముస్తఫాబాదు, కొండపల్లి మున్నగు దుర్గములవద్ద బోరాడుచు వచ్చిరి. 1599 లో వీరు చింతపల్లి గండివద్ద జరిగిన యొక యుద్ధములో బైరామల్, అమన్‌ములుక్‌తో యోడిపోయిరట: అంతటి నుండి ఆంధ్రదేశము క్రమముగా మహమ్మదీయుల పరమయ్యెను. వీరిక్రింద నీక్రింది కమ్మవారు పాలించుచుండిరి. విజయనగర సామ్రాజ్య సామంతుల చరిత్ర ప్రత్యేకముగ నున్నది గాన యిట వివరించుటలేదు.

దాసరివారు.

దాసరి చిన గంగయ్య.

ఈతడు పురుషోత్తమ పట్టణ పాలకుడుగా నుండిన యొక ప్రసిద్ధ పురుషుడు. ఈతడు కవిపోషకుడై వడ్డాపూడి పెద్దయ్యయను కవీశ్వరునిచే మాఘ మాహాత్మ్యమను గ్రంథమును వ్రాయించి కృతిబొందెను. ఈయన క్రీ. శ. 1600 వ సంవత్సర ప్రాంతీయుడనియు గజపతుల సామంతుడనియు, ఆంధ్రకవుల చరిత్రలో శ్రీ కందుకూరి

వీరేశలింగము పంతులుగారు నిర్ణయించి యున్నారు. ఈతడు హరిశ్చంద్ర గజపతి సేనాధిపతులలోని ముకుంద దేవుని సామంతులలో నొకడుగా గన్పడుచున్నాడు. మాఘమాహాత్మ్యము ద్వితీయాశ్వాసారంభ పద్యమున నీతని వర్ణించుటలో నీవిషయము సూచింప బడినది. ఆ పద్య మిట్లాక్రింది విధమున నున్నది.

"కం॥ శ్రీ సార్వ హరిశ్చంద్ర మ । హీస్థల సుత్రామ (ప్ర)హృష్ట-హృదయాదరుణో
ద్భాసిత విభవ ముకుంద స । దా సేవాంతరంగ - దాసరి గంగా॥"

ఈయన హరిశ్చంద్ర నృపాలునిచే రత్నాంబరాదుల బొంది నట్లీ క్రింది పద్యమువలన దెలియుచున్నది. ఈ బహుమానము లేల యొసంగబడెనో తెలియుటలేదు.

" ఉ॥ సౌందర్యశో ధనుండు హరి - శౌర్యుడు బాహుబలీంద్రుఁడా హరి
శ్చంద్ర మహీతలేంద్రుఁడు భృ - శంబుగ సత్యవచో నొసంగఁగా ।
చండ్ర సుగంధ పుష్ప ఘన - కుంకుమ దాంబర రత్నరాజి ని
స్తంద్ర శుభోక్తి గైకొనియె - దాసరి గంగన లోక మెన్నఁగన్॥"

ఈ హరిశ్చంద్ర నృపాలుడు విష్ణువర్ధన సాతోడా బెహరా మహాపాత్ర శ్రీ శంకర హరిశ్చంద్ర మహారాజే. శా. శ. 1518 వ సం॥రం నాటి యీ శంకర హరిశ్చంద్రరాజు శాసన మొకటి పాల కొల్లులోగలదు. (S. I. I. Vol. No. 165)

ఈ చినగంగయ్య పురుషోత్తమ పట్టణ పాలకుడనుట కీ క్రింది పద్యమే పరిమాణముగ గ్రహింపవచ్చును.

"కం॥ శ్రీ మత్పురుషోత్తమ పుర । ధామునకును కాంతి తుహిన-ధామునకును తే
జోమాన నీయ సుగుణ । స్తోమునకును వైరిశిఖరి - సుత్రామునకున్॥"

ఈ చినగంగయ యీస్థాన మీ కవి యిట్లు వర్ణించుచున్నాడు.

"సీ॥ అతులిత శాస్త్రేతి-హాసంబు లొకవంక । నొకవంక దండ నా-యక గణంబు
తత చతుర్విధ వేద - తత్త్వజ్ఞు లొకవంక । నొకవంక నిపుణశా-బ్ది కచయంబు

ప్రకటితప్రౌఢతా-ర్కిక బృందమొక వంక!నొకవంక జతుర వా-క్సుకవినికర
మకళంక పౌరాణి - క కదంబ మొకవంక । నొకవంక జ్యోతిష ప్రకరవేత్త

గీ॥ లొక్కచో బంధు నిచయంబు - లొక్కయెడ స । మగ్ర సామంత - విసరంబు
మహిమ గొలువ!కొలువు కూటంబునందుఁడి - కలిత రచన । గౌరవము మీర
సభికులఁ - గాంచి పలికె॥"

ఇందు కొంత యతిశయోక్తిగా భావించినను, మొత్తము మీద నీతడొక సామంత నృపాలుడనియే చెప్పవచ్చును. ఈతనికి కృతి నొసంగిన గ్రంథకర్తయగు వడ్డెపూడి పెద్దయ్యయే చిన వొడ్డ పూడి ధరనాథుడనియు, వెంకట మంత్రికి పేరమాంబకు జనించిన వాడనియు, నా గ్రంథములోని యీక్రింది పద్యము తెలుపుచున్నది.

"చ॥ వినుత సమస్త భూ భుజుని - వెంకట మంత్రికి పేరమాంబకున్
దనయుని పుణ్యవర్తనుని - దాన గుణాన్వితు నారసింహ్వ స
ద్వనరుహ చంచరీకుని న - వార్య వచో రచనా విశారదు
న్నను చిన వొడ్డపూడి పుర - నాథుని పెద్దకవీంద్ర చంద్రునిన్॥"

ఈ గంగిసీడు చౌదరి పట్టభద్రుడనియు, కోదండరామస్వామిని ప్రతిష్ఠించిన వాడనియు, వన ప్రతిష్ఠ, తటాక ప్రతిష్ఠ మున్నగు నిర్మాణము లొనరించిన ధర్మాత్ముడనియు నీక్రింది పద్యము తెలుపు చున్నది.

"సీ॥ సహకార పనస కే-సర నింబ జంబీర । సరళాది భూరుహో-త్కరము నిల్పె
నిఖిల జీవాధార - నిమ్న పుష్కరమైన । చెఱువు వేయించె న-చ్చెరువుగాఁగ
చతుర దేవాగార - శార్ఙ్గ కోదండ పా । తిష్ఠా సమాసక్తి - దేజ రిల్లె
నుర్వీసురశ్రేణి - కుపనయ నోద్వాహ । వస్తు పదార్థ్యుఁడై-వాసికెక్కె

గీ॥ నారయను మీరె పురుషోత్త-మాభిధాన । పట్టణ స్థిర చౌదరి - పట్టభద్రుఁ
డనుపమౌదార్యనియత వ-ర్తనుఁడుమాన!ధనుఁడు దాసరి చినగంగ-ఘనయశుఁడు"

ఈ గ్రంథమున పురుషోత్తమ పట్టణము, పురుషోత్తమ గజపతి నిర్మితమైనదని వ్రాసియుండుటవలన, నాతని కాలము తరువాత

నుండిన యీ చిన గంగయ్య శ్రీ వీరేశలింగము పంతులుగారు చెప్పిన కాలమువాడేయని తోచుచున్నది. ఈ చిన గంగయ్యకు తాత తండ్రి యగు తిమ్మానేడు క్రీ. శ. 1579 వ సంవత్సర ప్రాంతీయుడుగా రుజువగు చున్నందున గూడ దీనినే ధృవపఱచు చున్నది. హరిశ్చంద్రరాజు ముకుంద దేవుడులుకూడ కృతుబుపాత్రో కాశింకోట, విశాఖపురి, పోత నూరు, మదవాడ, ముస్తఫాబాదు, కొండపల్లి మున్నగుచోట్ల బోరాడి యుండిరి. అట్టి యుద్ధములందీతడు సాయపడి వారిచే బహుమాన ములు, చౌదరీపదవియు బొందియుండును. ఈతడు కవితా పోషకుడై మాఘ మాహాత్మ్యమను కృతిని వ్రాయించనిచో, వీరి చరితమన కగమ్యగోచరముగ నుండెడిది. ఈయన మద్దాలి తిరుమలాచార్య శిష్యుడనియు, బ్రాహ్మణ పరీక్షణాభిలాషుండనియు, మారుట్ల గోత్రు డనియు నందు జెప్పబడినది. ఈయనకు మల్లమాంబయను సతీమణి వలన బాపినీడు, అంకన్న, సొబ్బినీడు, అక్కయ్య యను నల్గురు కుమార్తెలు గల్గిరట. వీరల తర్వాత చరిత్రము తెలియరాదు. మాఘ మాహాత్మ్యము గ్రంథకర్త కమ్మవారి నా కాలానుసరణముగ విష్ణు మూర్తి పాదముల యందు జనించిన వారని యీక్రింది పద్యమున వ్రాసియున్నాడు.

"చ॥ హరిపద సంభవుల్ బుధ హి - తాతిశయుల్ కమలాశ్రయుల్ శుభా
చ(రు)లును పుణ్యజీవనులు - సత్పథ వర్తులు లోకపావనుల్
సరస కవి ప్రజా స్పదులు - చారు గభీరులు నై వియన్నదీ
స్థిర గతు లైన వారి నుతి - జేసెద కమ్మ కులాగ్ర గణ్యులన్॥"

ఈ కాలమునకు విస్తరిల్లిన వైష్ణవ మత ప్రాబల్యమే దీనికి కారణ మనవచ్చును.

౫. విజయనగర సామ్రాజ్యపు కమ్మ సామంతులు.

శ్రీ వీరప్రతాపరుద్ర రాజ్యము భగ్నమైనపిమ్మట హరిహర రాయలు, బుక్క-రాయలు నను కాకతీయ సేనానులు దక్షిణమునకు వచ్చి కంపిలి ప్రాంత పాలకులైరి. మహమ్మదీయ నవాబు వారిని జయించి, మరల హరిహరరాయలనే కంపిలి గవర్నరుగా నియమిం చెను. 1336 వరకు యిట్లు ఆతడు పాలించుచువచ్చెను.

అంతవరకు మహమ్మదీయులకు లోబడి, కంపిలి గవర్నరుగా నుండి, ముస్లిముడై క్రీ. శ. 1336 ప్రాంతమున విజయనగరమున హిందూరాజ్యమును హరిహరరాయలు స్వతంత్రముగా స్థాపించెను. బుక్క-రాయలీతనికి తోడయ్యెను. విద్యారణ్యులవారి మంత్రిత్వము వల్ల నిది సమర్థనీయముగా వృద్ధినొందుచుండెను. హరిహరుడు తిరిగి హిందూమతమును స్వీకరించెను. హరిహరబుక్క-రాయలులు సంగ ముని వంశీకులగుటచే సంగమవంశీకులని ప్రసిద్ధిజెందిరి. మహమ్మ దీయ చరిత్రకారుల ప్రాతలప్రకారము (జియాఒర్ని) బుక్క-రాయలు ముసునూరి కాపయనాయకుని బంధువైనందున నాతనికి యుద్ధము లందు తఱచు సాయపడుచువచ్చెను. హరిహరరాయలు 1336–54 సంలల మధ్య పాలించి చనిపోగా, బుక్క-రాయలు 1356–77 మధ్య విజయనగరమున పాలించెను. ఈతడు ఆంధ్రహరివంశమును రచించిన నాచన సోమనాథకవీంద్రుని కగ్రహారమునిచ్చి పోషించుచువచ్చెను. మధుర, తిరుచునాపల్లి రాజ్యములు మహమ్మదీయపరముకాగా, నితడు తన కుమారుడగు కంపరాయలను బంపి వానిని జయించెను. కుమారకంపరాయల భార్య గంగాదేవి యావిజయములను మధురా

విజయమను సంస్కృతకావ్యమున జక్కగా వర్ణించి, తన సంస్కృత భాషావైదుష్యమును వెల్లడించెను. సాయణాచార్య లీయనమంత్రి. ఈ సాయణాచార్యులు వేదభాష్యములను రచించెను. ఈ బుక్కరాయలతర్వాత రెండవ హరిహరరాయలు సింహాసనమెక్కెను. ఆతడు 1404 వరకును బాలించెను. రాజమండ్రి పాలకుడగు కాటయవేమా రెడ్డికి తన కుమార్తె తల్లాంబ నిచ్చి పరిణయమొనర్చెను. ఈయన కమ్మశాఖీయుడైనందుననే రెడ్డితో బంధుత్వమొనర్చెనని, ముసునూరి కాపయ బంధుగుడని దీనివల్ల ధృవపడుచున్నది. ఈతని కుమారుడు విరూపాక్షరాయలు పట్టమున రెండవ బుక్కరాయలు 1404–1406 మధ్య 2 సంలు మాత్రము పాలించెను.

తర్వాత దేవరాయలు పాలనకువచ్చి 1406–1422 మధ్య 16 సంలు పాలించెను. బహమనీసుల్తాను ఫిరోజిషాతో నీతడు యుద్ధములు సల్పుచుండెను. కొండవీటి పాలకుడగు పెదకోమటి వేమా రెడ్డితోగూడ చేయుచుండెను. 1419 ప్రాంతమున నీతడొయిప్పురు రాజుల నోడించి పానుగల్లు, నల్లగొండ, ఉదయగిరి ప్రాంతము లాక్రమించెను. ఈయన తుంగభద్ర కానకట్టను కట్టించి, విజయనగర ప్రాకారములను బలిష్ఠముచేసెను. 15 మైళ్ళ కొండను దొలిచి కాలువలద్వారా విజయనగరమునకు నీటిసౌకర్యము గల్గించెను. ఈయన మంత్రులలోని సిద్ధన విక్రమార్కచరిత్రను జక్కనకవిచే వ్రాయించి కృతిబొందెను.

ఈయన తర్వాత రామచంద్రరాయలు సింహాసనమెక్కగా తమ్ముడగు విజయరాయ లాతనిని పదభ్రష్టునిజేసి 4 సంలుమాత్రము పాలించెను. ఆతని పాలనము 1426 తో ముగిసెను. విజయదేవరాయల కుమారుడైన రెండవదేవరాయ లనబడు ప్రౌఢదేవరాయలు 1426 లో రాజ్యమునకు వచ్చెను. ఈయన చాల

ప్రతిభాశాలి. విదేశస్థులీతని రాజ్యమును మెచ్చుకొనిరి. రాజమండ్రి రెడ్డిరాజులు, క్విలన్, పెగు, టెనాసరిం, జాప్నా దేశము లీయనకు లోబడి కప్పములు చెల్లించుచుండెను.

ఈయనవద్ద 2 లక్షల కాల్బలము, 80 వేలు గుర్రపురౌతులు, 60 వేల విలుకాండ్రు, 2 వేల ముస్లిములు సైన్యములో నుండెడి వారు. బహమనీలతో నితడు రణములు సల్పుచుండెను. ఈయన వీరశైవుడయ్యును జైన, ముస్లిము, హిందూమతములను సమానముగా నాదరించెను. ఈతడు పండితకవియు, కవిపోషకుడు నై యుండెను. డిండిమభట్టీయన యాస్థానకవియైనను ఆతనిని వాదములో నోడించిన శ్రీనాథునకు తన ముత్యాలశాలలో కనకాభిషేక మొనర్చి యీతడు సన్మాన మొనరించెను.

పశ్చిమచక్రవర్తి రాయబారి 'అబ్దుల్‌రజాక్' యీయన ఆస్థాన మునందుండెను. విజయనగరపు చుట్టుకొల్త 60 మైళ్ళు. ఈయనకు 12 వేల భోగభార్యలుండిరి. సప్తప్రాకారములు నగరమునందుండెను. ఈయనరాజ్యములో 300 రేవుపట్టణము లుండెనట. అందుచే వ్యాపారము బాగుగా జరుగుచుండెను.

ఇట్టి ప్రతిభావంతమైన రాజ్యమున కమ్మవారు కొందరు సామంతులుగా జేరిరి. కొందరు సైనికాధికారులైరి. వారి వివరము లరయుదము. ఇతడు శ్రీశైలప్రాంతము జయించి యచట రాజ్యస్థా వారనే కమ్మవారిని పాలించ నియోగించెను.

ఆలమందలవారు.

ఆలమందల నూకయదేవ చోడరాజు.

ఆలమందలవారు తెలుగు చోడ శాఖీయులుగ గన్పడు చున్నారు. ఆలమందల నూకయదేవచోడరాజు శా. శ. 1320 వ

సంవత్సర ప్రాంతమునలో కనుపర్తి ప్రాంతమున నొక పాలకుడుగా నున్న ట్లూహించుట కవకాశము గలుగుచున్నది. ఈయనకు వీరఅవుకు భూదేవచోడరాజను కుమారుడుండెను. ఈయన చోడశబ్దమును వాడుకొనుచు శాసనము లిఖించెను.

ఆలమందల వీరఅవుకు భూదేవ చోడరాజు.

ఆలమందల నూకయదేవచోడరాజు కుమారుడగు నీతడు శా. శ. 1348 వ సంవత్సర ప్రాంతీయుడు. ఈయనకు "త్రిభువనాభిరు ద్రుల మెమ్మసంబెజ్జ" మున్నగు బిరుదులు గలవు. ఈయన శా. శ. 1348 వ సంవత్సరమున కనుపర్తిలో భూదాన మిచ్చుచూ నొక శాసనము వ్రాయించి ఖ్యాతి జెందెను. ఆ ప్రాంతము నతడు తన తండ్రి యనంత రము పాలించినట్లు కన్పడును •1. ఈతడు విజయనగర బుక్కరాయల సామంతుడు.

ఆలమందల గంగయదేవ చోడరాజు.

శా. శ. 1350 వ సంవత్సరమున నితడు ఒంగోలు తాలూకా నాగుల పాటి ప్రాంతమును పాలించుచు వచ్చెను. ఈయన తండ్రిపేరు అన పోతయదేవచోడరాజు. ఈయన తాత తిరుమలరాయడు. ముత్తవ పెద్దమ్మదేవి. ఈయన తల్లి చెన్నమదేవి. ఈయన తన తల్లిదండ్రు లకును, తాత ముత్తవల పుణ్యమునకై నాగులపాటిలోని దేవ, బ్రాహ్మణ, జంగాలకు గల వృత్తిపన్ను మినహాయించుచు శా. శ. 1350 వ సంవత్సరములో నొక ధర్మశాసనమును వ్రాయించి ప్రసిద్ధి వహించెను •2.

కొత్త బొమ్మయనాయకుడు.

ఈయన 1427 సంవత్సర ప్రాంతీయుడు. దేవరాయలవద్ద నితడు మహాసామంతాధిపతిగా నుండెను. ఈయన తిరుచునాపల్లి ప్రాంత

•1. No. 0/56. •2. N. I. 0/805.

మును పాలించెను. కన్ననూరులో నీయన శాసనమున్నది. అల గప్పెరుమాళ్ళ దేవళము పాడుబడియుండగా దాని నతడు పునరుద్ధరించి, యొకగ్రామమును దానమిచ్చి ప్రాజలు జరుగునట్లు చేసెను. ఈయనయు భార్యయు కలిసి గుట్టముపై స్వారిజేయుచున్నట్లు చెక్కబడిన రాతి విగ్రహమొకటి యిచటి వీర దేవళమున నున్నది. (No. 143 of 35–36) ఆగ్రాంతమునందే యీతని తాలూకు శిథిల భవనములున్నవి.

పెమ్మసానివారు.

పెమ్మసానివారు ముసళ్ళ లేక ముసునూళ్ళ గోత్రీస్థులుగ కమ్మవారిలో నున్నారు. వీరి వృత్తాంతము ప్రౌఢదేవరాయల కాలమునుండి మాత్రమే తెలియుచున్నది. వీరు కమ్మవారిలో మొదట సామాన్యగృహస్థులుగా నుండిరనియు, వీరి పూర్వనామము ఆలంవారనియు, మొదటి తిమ్మనాయని తండ్రి ఆలం వెంకటపతి నాయడనియు, నాతని తలిదండ్రులు చిన్నతనమున చనిపోగా, పెమ్మసాని యను బోనకత్తెవలన పెంచబడినందున, నతనికి పెమ్మసాని తిమ్మానాయడని పేరు వచ్చినట్లును, యీయన మొదట పావురేళ్ళకడ నున్నందున, పావురేళ్ళ తిమ్మానాయడనికూడ వ్యవహరించినట్లును, స్థానిక చరిత్రములందు గలదు ♦.

పెమ్మసాని తిమ్మానాయడు – గండికోట పాలన.

క్రీ. శ. 1431 వ సంవత్సర ప్రాంతమున నితనికి యీడకి పరగణా పాలనాధికారము ప్రౌఢదేవరాయలచే నొసంగబడినట్లు స్థానిక చరిత్రలు తెలుపుచున్నవి. ఈ ప్రౌఢదేవరాయ లొనరించిన యనేక యుద్ధములలో నితడు పాల్గొని తన శౌర్యమును జూపినందులకు

♦. భారతి శుక్లసంపుటము.

మెచ్చుకొని తర్వాత గండికోటపాలన మొసంగినట్లు కనబడును. ప్రౌఢదేవరాయలు అహమదుషా పాలించు కల్బర్గుకోట పట్టుకొను టకై వెడలిన 1422 సం॥ దండయాత్రలో గండికోటనుండి పెమ్మ సాని తిమ్మానాయకుడు 8,000 సైన్యముతో వెడలినట్లు గుమ్మనాయక పాళెగాళ్ళ చరిత్రవల్ల దెలియుచున్నది *. ఈయన గండికోటలో జిల్లేళ్ళ చలపతిరాజు కట్టించిన కోటను మరల గట్టించెను. కాని యిది పూర్తియగునంతలోనే యీతడు కాలధర్మము నొందినట్లు కన్పడును. యాడకికోగూడ నితడొక కిల్లాను గట్టించెను. ఈయన తల్లి వెంకటమ్మ. ఈమె పేరిట తిమ్మానాయడు వెంకటాపుర మను గ్రామ మును గట్టించి, యచట నొక బావిని త్రవ్వించెను. ఈయన గుత్తి, గండికోట సీమలను రాయలకు సామంతుడుగా పాలించుచువచ్చెను. యాడకికోట కట్టుటకై త్రవ్వుచుండగా నీయనకు వీరభద్ర, గణపతి లింగవిగ్రహములు దొరకెననియు, వాని నన్నిటికి దేవాలయములు కట్టించెననియు యాడకి కైఫీయతులో నున్నది. ఇదిగాక నీయన ఆంజనేయాలయమొకటి నిర్మించి, బావిని త్రవ్వించెను. చకారిపుర మను గ్రామమునుగూడ కట్టించెను. మహాభాష్యం మహాదేవభట్టను శాస్త్రజ్ఞుని కొడుకు చెన్నమరాజీయనకు మంత్రిగా నుండెను.

పెమ్మసానివారి రాజ్యము క్రమముగా నభివృద్ధియయ్యెను. వీరి రాజ్యమున నెల్లూరు, గుంటూరు, అనంతపురము, కృష్ణా మండ లములలో చాలభాగ ముండెననియు, వీరు రాయలకు తొమ్మిది లక్షల రూప్యములు కప్పము చెల్లించుచువచ్చిరనియు, వీరి రాజ్యా దాయము మొత్తము 25 లక్షల రూప్యము లనియు, వీరికింద 25 వేల కాల్బలమును, 15 వేల ఆశ్విక దళమును, 40 గజములు నుండెడివనియు, నీ వంశీకులకు 'ఆదివీర' యను బిరుదము గలదనియు

---

* Q. J. M. S; XXX, No. 2. P. 186.

శ్రీ మున్నంగి లక్ష్మీనరసింహ శర్మగారు వ్రాయుచున్నారు •. ఈ పెమ్మసానివారి పేరిట స్వంత మాడలు, రూకలు వేయించి చలామణి చేయుచు వచ్చినట్లుగూడ లోకలు రికార్డులలోఁ గలదు. ఈ నాణె ములకు వారి యిలవేల్పగు వీరభద్రుని పేరొకవైపున నాగరలిపిలో వ్రాయించి, వెంకటరమణ ప్రతిమ యొకవైపున నుండునట్లుగా మాడలు రూకలు తస్సాలు వేయించి వారి రాజ్యములో నడచునట్లు చేసిరని స్థానిక చరిత్రలు తెలుపుచున్నవి. ఈ పెమ్మసానివారు విజయనగర రాజ్యమున పాళెగాండ్రలో ప్రసిద్ధిగలవారు. వీరు విజయ నగర పట్టణమునకు సపరివారులై వేడలినపు డచట నివశించుటకు 1,240 కుంటల వైశాల్యముగల ప్రదేశ ముండెనని "విజయనగర సామ్రాజ్యము" అను ప్రాచీనకడిత పుస్తకమునల్ల విదితమగుచున్నది. వీరికి మొదట గండికోట, గుత్తిరాజ్యములు మాత్రమే స్వాధీనములో నున్నట్లును, క్రమముగా వృద్ధియగుచుండినట్లును, గ్రహింపవచ్చును. 1454 సంll లో నితడు కోడూరను గ్రామమును అగ్రహారముగా సునరుద్ధరించెనని లోకలురికార్డు వాల్యూం 3గ లో చెప్పబడినది. ఈగ్రంథ చాటువీయన పేరిట రచింపబడినట్లే తోచుచున్నది.

"ఉll చాలు గుఱాలు మౌళి గడి - సంగడి రాజులు గొల్వ రండహో
హాలహలోగ్రఫాల దహ - నార్చుల యంతటి దాటివాఁడు నా
యేలిక వెంకటాద్రి ధర - ణీశుని తిమ్మఁడు పెమ్మసాని భూ
పాలుఁడు హెచ్చు ధాత్రిఁ గల - పార్థివు లెల్లరు లొచ్చు వారికిన్."

ఇది యొకవేళ వెంకటపతి రాయలవారి కాలములోని తిమ్మనృపాలుని కన్వయింపదగునేమో తెలియకున్నది. తిమ్మా నాయనికి వీర తిమ్మానాయ డను కుమారు డున్నట్లు కొన్ని

• పెమ్మసానివారి చరిత్రము.

స్థానిక చరిత్రములును, రామలింగనాయ డను కుమారుడుండి నట్లు తాడిపత్రి చరిత్రమును దెలుపుచున్నవి. చాటుపద్యములు రామలింగవిభుని తండ్రి చెన్నవిభుడని పేర్కొనుచున్నవి. వీనినన్ని టిని సమన్వయించుటకు దగిన చారిత్రక సామగ్రి గన్పడకున్నది. సమకాలికములుగు చాటువులనే మన మిచట విశ్వసించినచో, నీ తిమ్మానాయని కుమారుడు వీర తిమ్మానాయడనియు, నితడు మల్లికార్జునరాయల కాలములో గుత్తి, గండికోట రాజ్యములు పాలించుచుండె ననియు విశ్వసింపవచ్చును. ఈ యిమ్మడి తిమ్మా నాయకుడు 1465 లో యిమ్మనూరి మృత్యుంజయశాస్త్రికి గొండె పల్లె అగ్రహారము నిచ్చెను. ఈయన కాలములో మల్లెలలోని మాది గలు దారి దోపిడుల నొనర్చుచు జిర్రపల్లె వగైరా గ్రామములలో ననేక హింసా కార్యము లొనరించుచుండగా, వాండ్లన్ నందరిని ఆబాల వృద్ధులు సహా జంపించి ప్రజలకు భద్రము గల్గించెను. ఈ వంశములో దర్వాత ప్రసిద్ధికి వచ్చిన పాలకుడు రామలింగ నృపాలుడు. మల్లికార్జునరాయలు తర్వాత విరూపాక్ష, రెండవ ప్రౌఢదేవరాయలులు 1487 వరకు పాలించిరి. తర్వాత సాళువ నరసింహరాయలు రాజ్యమాక్రమించి 1493 వరకు పాలించెను.

పెమ్మసాని రామలింగనృపాలుడు.

పైన నుడివిన తిమ్మానాయని తర్వాత నీ రామలింగ నృపా లుని చరిత్ర మనకు లభ్యపడుచున్నది. కాని మధ్యచరిత్రము తేలి యుటలేదు. రామలింగనృపాలుని తండ్రిపేరు చెన్నవిభుడని చాటు పద్యముల వల్ల దెలియుచున్నది. ఈయనకు పెదతిమ్మానాయడను సోదరుడు గూడ నున్నట్లు కన్పడును. వీరిర్వురును సాళువ వీరనర సింహరాయలయొక్కయు, శ్రీకృష్ణదేవరాయల వారి యొక్కయు

సామంతులుగానుండిరి. పైన నుడివిన వీరతిమ్మానాయనికి చెన్న విభుడను కుమారుడుండి యీయనకు నిర్వ్యాజ జనించిరా యని యూహించుట కవకాశ మేర్పడుచున్నది. చెన్నవిభుడు సాళువ నరసింహ, వీరనరసింహరాయల కాలములో నుండియుండును. ఈ చెన్నాయని కాలములో కరమతి వీరాబత్తుడు వగైరాలకు కొన్ని మాన్యము లొసంగబడెనని యది పెదుసోముల గ్రామములో జరిగినట్లు లోకలు రికార్డు 56 వాల్యూమ్‌లో చెప్పబడినది.

రామలింగనృపాలుడు కృష్ణదేవరాయలవద్ద 80 వేల సేన కధ్యక్షుడుగా నుండెను •1. ఆ కాలమున కల్బర్గు రాజధానిగా యేదుల్‌ఖానను మహమ్మదీయుడు పాలించుచుండెను. రాయలు కల్బర్గు మీదికి దండయాత్ర వెడలిన సమయమున నాతనికి గోలొకొండ పరిభువగు కుతుబనములుక్కును అహమ్మదునగర ప్రభువగు నిజాముషాహాయును యేదుల్‌ఖానునకు తోడ్పడవచ్చిరి. అందుచే నా యుద్ధము మిక్కిలి భయంకరమైన దయ్యెను. ఆఘోర యుద్ధమున జయాపజయములు సందిగ్ధముగా నుండెను. ఆక్షిప్తసమయమున యోధాగ్రేసరుడగు రామలింగ నృపతి సింగపు బిల్లవలె రణరంగ మధ్యమునకు 10 వేల సైన్యముతో జొచ్చి, సాహసముతో తురుష్కసేనం జొరబడి, వారి డేరీజు త్రాళ్లు తెగగోసి, యా యుద్ధమున నసేకులను సంహరించి, తుదకు జయలక్ష్మి రాయలను వరించునట్లొనరించెనట •2. అప్పుడు రాయలు మిక్కిలి కొనియాడి యనేక బహుమానము లొసంగెను. ఈ యుద్ధము 'కృష్ణరాయవిజయ' మను గ్రంథమున జక్కగా వర్ణింపబడియున్నది. తురకలు యుద్ధమునకు

•1. భారతి శుక్లసంపుటము పుట. 624 & ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సంపు III

•2. భారతి శుక్లసంపుటము పుట. 624, ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సంపు. III

వచ్చు వార్త రాయలు సభలో తెలిపినప్పుడీ వీరాగ్రేసరుని చర్య యిట్లుండెనట.

"మ॥ విని యా భూవరకోటిలోన ఘన దో - ర్వీర్య ప్రతాపుండు బం
ధు నృపాల ప్రబలుండు యుద్ధముల యం - దున్ స్వామి కార్యంబులం
దున యజ్జుండగు పెమ్మసాని కుల చం - ద్రుండైన యా రామలిం
గ నృపాలాగ్రణి వల్కె సంగర కళా - కౌతూహ లాయత్తుఁడై.

చ॥ తురకలనంగ నెంత వటు - ర్దోర్బల లీల వధింతు వారలన్
గురుతు పడం గుడార్లు దెగ - గోసెద బౌజులలో మెలంగెదన్
నరపతి చంద్ర యెంతయు ఘ - నంబుగ దేవరవారి సొమ్ము ది
న్న రుణము దీర్చుకోఁ గలిఁగె - నన్ గృపజూఁడు మటంచు బల్కఁగన్."

ఈయన పరాక్రమ మా యుద్ధరంగమున నిట్లు జూపబడెనట.

"మ॥ అనుచుం బల్లెము గేలఁ బూనుకొని శౌ - ర్యారూఢులౌ కమ్మవా
ర్వెనువెంటం బదివేలు బల్లెములతో - విఖ్యాత శౌర్యోన్నతిం
జనుదేరం ఘన సింహరావ మలరం - దత్సైన్యముం జొచ్చి హ్రే
చ్చిన ధైర్యంబున బారసీక తతులం - జెండాడె నుద్దండుఁడై.

మ॥ మొనకు న్వచ్చిన విచ్చు కత్తులసివే - ముస్తీదు మేల్ రౌతులన్
దునుమాడంగను గల్గి పార్శ్వముల యం - దుం గ్రమ్మ నశ్వమ్ములన్
దన బల్లెమ్మున గ్రుమ్మ క్రమ్మఅచు వె - న్కల్ దారసిల్ జోదులన్
గని దూరంబుఁ దొలంగఁ జేయుఁ బటుదో - ర్గర్వం బఖర్వంబుగన్."

ఇట్లీ యుద్ధమున బదివేలమంది కమ్మయోధుల సహాయమున నీ శూరశిఖామణి యద్భుత పరాక్రమము గన్పరచి యనేక సైనికుల పారద్రోలి, ముగ్గురు వజీర్లను సంహరించెను. ఈ యోధాగ్రేసరుడు జూటూరు, పెడకంటి, బేతమచెర్ల ప్రాంతములలో జరిగిన యుద్ధములలోగూడ దన పరాక్రమము గన్పఱచెను. ఇతడు చింతగుంట రఘుపతిరాజు, సలకం తిమ్మరాజు, సహజియ్యఖా నను వైరి వీరుల

జయించి, బేతంచెర్లకోట నేలమట్టు నాశనమొనర్చెను. ఈవిషయము లీక్రింది చాటుపద్యము స్పష్టపరచుచున్నది.

"సీ॥ జూటూరి ముందర-శూరత్వ మేర్పడ । రణభూమిలో సల్క-రాజు గెలిచి
కోరి బేతము చెర్ల-కోట ధూళిగఁజేసి । చింతగుం ట్రుభుపతి-పంత మణఁచి
పెడకంటి కయ్యాన-భీకరంబుగ నీవు । వెండియు సలకము-విభుని దోలి
సాహసుండైనట్టి-సహజియ్య ఖానుని । నదలించి యాదవు-నంత లోన

గీ॥ దిమ్మవైనట్టి సలకము-తిమ్మ విభుని । దుంచి రాయల బట్టాన-నుంచితౌర
పృథుల గెల్పుల సురతాన-పెమ్మసాని । చెన్నవిభు రామలింగతే-జుఁ పతంగ."

రామలింగ నృపాలుడు తన పేరిట తాడిపత్రిలో రామలిం గేశ్వరాలయ మొకటి కట్టించెను. తాడిపర్రు బస్తీని రాయలవారి యనుమతితో వృద్ధిజేసి కట్టించెను. ఈయన పేరిట రామలింగ నాయని పల్లె యొకటి గూడ నిర్మింపబడెను. ఈపల్లె యిప్పుడు తాడిపత్రికి నాలుగు క్రోసుల దూరమున నున్నది. ఈయన కట్టిం చిన రామలింగేశ్వరాలయమునకు ప్రక్కగా నిత్త డొక మాఖిడి వనము వేయించెను. సరాకురుద్రవ్యముతో నీ దేవునకు నిత్యనై వేద్య పూజాఘునస్కారములకును, ఉత్సవాదులకును యేర్పాటొనరించెను. ఇంతేగాక నితడు యర్రిమలకొండ బుగ్గవద్ద ఓబులేశ్వరాలయ మొకటి గట్టించెనట. ఈయనకు రాజగోపాలమ్మ, గోవిందమ్మ యను నిర్వురు కుమార్తె లున్నట్లు గన్పడుచున్నది. రామలింగానాయడు నిట్టూరులో కొంతభూమి వుబ్బళిగగా నిచ్చెను •.

రాజగోపాలమ్మ రామలింగానాయని పల్లెలో గోపాలస్వామి యాలయ మొకటి కట్టించి దాని కెనిమిది తూములభూమి నిచ్చెనట. గోవిందమ్మ యొక పల్లెను నిర్మించి యచట యాంజనేయాలయమును గట్టించి, యచట నొక చెఱువును త్రవ్వించి, చలివేంద్ర నేర్పా

• L. R. Vol. 12.

టొనరించెనట! ఆమె కట్టించిన పల్లెకు పట్రకేతయపల్లె యని పేరు వచ్చెను. పట్రకేతయ యనువాని నచట వ్యవహార పరీక్షలకు నియమించుటచే నాపేరు వచ్చెను. ఈ రామలింగనృపతి కృష్ణదేవరాయల తర్వాతగూడ జీవించియున్నట్లు కన్పడును. ఆతని తర్వాతనే సలకము తిమ్మరాజు రాజ్యాధిపత్యమునకై తగవులాడగా చివరకు సంహరింప బడెను. ఈయన బోడియమ్మనూరులో శావరు తిమ్మన్న, నరసప్పన్న యను బ్రాహ్మణులకు కొంత భూమి నొసంగెను.

• పెమ్మసాని పెదతిమ్మానాయడు.

ఈయన రామలింగ నృపాలుని కుమారుడైనదియు, సోదరుడైనదియు నిర్ణయించుటకు వీలుగాలేదు. చాటువులలో నితడు సోదరుడనియు, తాడిపర్తి మున్నగు కయిఫీయతులలో కుమారుడనియు నున్నది. ఈతడుగూడ వీరనరసింహరాయలయొక్కయు, కృష్ణదేవరాయలయొక్కయు కాలములోనివాడే. ఈయనకాలములో జరిగిన యుద్ధములలో నితడు దస్తూరిఖా నను తురుష్కుని సంహరించినట్లొక చాటువువల్ల దెలియుచున్నది. ఈయనకు నారసింహ నృపాలుడు, బలిచిన్ననాయకుడు, చినతిమ్మభూపతి యను మువ్వురు కుమారులున్నట్లు గొన్ని చాటు పద్యములనుబట్టి నిర్ధారణ యగుచున్నది. ఇందు నరసింహనాయ డను పేరు తన యేలికయగు వీర నరసింహరాయల పేరిట బెట్టినట్లు కన్పడును. ఈయన యుద్ధపరాక్రమమును గుఱించి యొక చాటు విట్లున్నది.

మll అబిసీ తొండములున్ ఫరంగుల తలల్ - హామీరురెట్టల్ గరీ
బుబొరల్ మన్నెదొరల్ బడాముసలిమాన్ - పొట్టల్ తెగన్ గండికో
టబయళ్ళన్ హెదరావు బాణహతి గొం - డల్ గూలినట్లొప్పె నీ
ప్రబలోద్ధాటిని పెమ్మసాని పెద తి - మ్మా ! రాజకంఠీరవా !

ఈతడు తాడిపత్రిలో చింతల రాయస్వామి కోవెలను గట్టించి, దానిలో శిల్పశాస్త్ర ప్రకారము గర్భగృహ, సుకవాసిక, సూదిలె, మధ్యరంగ, ఆస్థానమంటప, సోపాంతరాళ, గోపుర, ప్రాకార, స్తూపికా, పచనాలయ, యాగశాల, కళ్యాణమండప, ఆళ్వారాదినుంటప, శయనాలయ, గరుడమంటప, హనుమాన్ మంటప, వరాహమంటపములును; శ్రీ భాగవత, రామాయణ, అష్టదిక్పాలకాది చిత్రప్రతిమలలో కట్టించి, ఘుండా తిరుమలయ్య, రామాయణం రామాచార్యు లనే యర్చకులను తాడిపత్రి తిరువెం గళాచార్యుల నాచార్యులుగాను యేర్పాటుచేసి, దేవళముపద్ద నొక కోనేరు త్రవ్వించి, దేవుని కనేక యుత్సవాదులు నేర్పాటుగావించి నట్లు తాడిపత్రి కయిఫీయతు తెలుపుచున్నది •1. శక 1431 లో తిమ్మానాయడు ఫులిమళ్ళగ్రామమున దేవునికి గోపురప్రాకారాదులు కట్టించి, 3 గ్రామములను దేవునికి ధారపోసెను •2.

ఈయన కాలములో మాగాణి భూములు వృద్ధి చేయ బడెను. తాడిపత్రిలో నీయన తన బందుగు డగు ఉద్దండనాయని పరిపాలనకు నియమించి గండికోటలో తా నుండి పాలించుచు వచ్చెను. గండికోట యీయన కాలములో మఱల బలపఱుప బడెను. ఉద్దండనాయనివారీయన తరఫున పెన్నబడి మాగాణి నిచా

•1. తాడిపత్రిపాలన వీరిక్రింద నున్నను, మొత్తముమీద గుత్తిరాజ్యమంతయు సాళువ తిమ్మయ్య, గోవిందయ్యలకు నాయంకరముక్రింద యివ్వబడినట్లును. ఆ నాయంకరము శా. శ, ౧౪౭౭-౧౪౭౯ సంవత్సరముల మధ్య అమలులో నున్నట్లును, తాడిపత్రి శాసనములు తెలుపుచున్నవి. (S. I. I. Vol; IV. Nos. 800, 802, & 803) ఈ నాయంకరము వీరనరసింహరాయలు, కృష్ణదేవరాయలు. అచ్యుతరాయలు మువ్వుర కాలములలోను అమలునందుండెను. అందుచే పెమ్మసానివారు యీ ప్రభువుల సేనాధిపతుల హోదాలోనే తాడిపత్రిని (గుత్తిరాజ్యము) పాలించియుందురు. గండికోట, యాడకి పరగణాలు వీరి నాయంకరముక్రింద నున్నట్లు గన్పడును.

•2. L. R. Vol. 44.

రించుచుండెను. ఇతడు మడవంక యను పొలమును దన తల్లి పేర నేర్చఱచి దానికి గడ్డకాల్వ త్రవ్వించెను. ఈ కాల్వకు తిమ్మానా యని కాల్వయని పేరు వచ్చెను. ఈ ముమ్మడి తిమ్మానాయడు పెదమద్దెల, చినమద్దెల గ్రామములలో మూడవవంతు భూమి నచటి దేవతాయుత్సవముల కొనంగెను. పెమ్మసానివారి పాలనకాల మంతయు నివి జరుపబడుచువచ్చెను ♦.

ఈయనవద్ద యేనుగుల చెన్నానాయు డను బంధువుడుండెను. ఈయన గొండ్లపాడు అనే గ్రామమును గట్టించి, బక్క చెన్నారా యణస్వామికి దారుమంటపము గట్టించి ప్రతిష్ఠించెను. ఈమంటపము లోగడ నుడివిన చెన్నవిభుని పేరిట (రామలింగనాయని తండ్రి) గట్టింపబడి యుండును. ఈయన కాలములో తాడిపత్రిలో యేటి అవతల నాలుగు కపిల బావులు త్రవ్వింపబడెను. వీనివల్లగూడ మాగాణి వృద్ధిచేయబడెను. తాడిపత్రికి క్రోసుదూరములో చల్లా వారిపల్లె యొకటి కట్టింపబడెను. ఈపల్లెలో చల్లావారనే కమ్మవారు నివసించుటచే నాపేరు వచ్చెను.

ఈయనకు శానమ్మ యను తోబుట్టువు కలదు. ఈమె సాయపనేని వెంకటపతిని పెండ్లాడెను. మిక్కిలినేని నలచెన్నానా యుడు కట్టించిన పల్లెవద్ద నామె యొక చెఱువును దవ్వించెను. దానిలో జమ్ము విస్తారముగ పెరిగి యాపల్లెకు జంబులపా డను పేరు గల్గెను.

ఈయన వజ్రగిరికొండ మీద నృసింహస్వామి యాలయ మొకటి కట్టించెను. ఇదిగాక తాడిపత్రికి మూడుక్రోసుల దూరమున నొక చెఱువును గ్రామమును కట్టించెనుగాని యీ చెఱువులో నీళ్ళు

• L. R. Vol. 7.

నిలవనందున ఓడు తిమ్మానాయని చెర్వు అని పేరువచ్చెను. ఈ పెదతిమ్మానాయనినే అక్క-భూపాలుడని కూడ పిలుచుచున్నట్లు కన్పడును. ఈయన యొనర్చిన కార్యము లింక ననేకము లుండి యుండును. గాని వానిననన్నిటిని తెలుసుకొన జాలకున్నాము.

సాళువ, తుళువ, ఆరవీటివంశ పాలనలో కమ్మవారు.

సంగమ వంశీకులను తొలగించి సాళువ నరసింహరాయలు 1486 లో విజయనగర సామ్రాజ్యపాలన గైకొనెను. ఈతడు 1491 వరకు పాలించెను. ఈయన సేనాధిపతిగా నుండగా ననేక • యుద్ధము లందు బాగ్గొని, శత్రువుల నెదిర్చి రాజ్యమును రక్షించెను. పిల్లల మర్రి పినవీరభద్రకవి రచితమగు జైమినీ భారతమున కితడు కృతి భర్తయై కవిపోషకుడయ్యెను. రామాభ్యుదయమను కావ్యమునకు కర్తయయ్యెను. ఈయన తర్వాత ఇమ్మడి నరసింహరాయలు 1505 వరకు పాలించెను. ఈతని మంత్రిని వధించి, ఇతనిని పెనుగొండలో బంధించి తుళువ వంశ నరసనాయకుడు పాలింపజొచ్చెను. పిమ్మట నతని కుమారుడు వీరనరసింహరాయలు 1505 లో ఇమ్మడి నరసింహ రాయలను జంపి సింహాసనమెక్కెను. ఈతడు 1509 లో చనిపోయెను. తర్వాత శ్రీకృష్ణదేవరాయలు రాజ్యాధిపతియయ్యెను.

కృష్ణరాయల కాలములో రాజ్య మన్నిప్రక్కల విస్తరించెను. అష్టదిగ్గజము లనబడు కవులను పోషించుచు, తాను స్వయముగ పండితకవిగా బేరంది ఆముక్తమాల్యదను రచించెను. పెద్దనాది కవీంద్రులచే మనుచరిత్రాది ప్రబంధములను వ్రాయించి, కొన్నిటికి కృతిభర్తయయ్యెను. ఈయన రసజ్ఞతకు, ఔదార్యాదులకు తల లూచి కవులేగాక, పలువురు సామంతులు, సైన్యాధికారులు, తదితరు లీయన కొలువు నభిలషించిరి. కమ్మవారిలోని పెమ్మసాని, రావిళ్ళ, సూర్యదేవర, చిరుమామిళ్ళ, వాసిరెడ్డి, సాయపనేని మున్నగువారిలో

పలుపురీయనవద్ద దేశరక్షణ, పాలనాకార్యముల నిర్వహించుచుండిరి. 1515 లో నితడు కొండవీడు రాజ్యమాక్రమించెను. గజపతు లీయనకు లోబడిపోయిరి. ఈయన అమరేశ్వరుని సన్నిధిని తులాభారము దూగి పంచిపెట్టెను. శ్రీకాకొలను ఆంధ్ర విష్ణువును సేవించెను. ఈయన ననుసరించియే పల్వారుసామంతులు కవిపండితులను బోషించుచుండిరి. కమ్మసామంతులట్లే యొనరించిరి. కవులనేకులు వారిపై చాటువులను రచించిరి. ఈమహారాజు సంస్కృతమున జాంబవతీ కళ్యాణమునుగూడ రచించెను. కృష్ణదేవరాయలవద్ద పెమ్మసాని రామలింగానాయడొక సేనాధిపతి. ఆయనచరిత్ర పైన వివరించితిమి. కృష్ణరాయలు 1529 లో చనిపోగా తమ్ముడు అచ్యుతదేవరాయలు 1542 వరకు పాలించెను. తర్వాత వెంకటపతిరాయలు పాలనకు వచ్చెను. ఈతడు బాలుడగుటవల్ల తిరుమలునిచే జంపబడుట కారణ ముగా దర్వాత తగాదాలు హెచ్చెను. తిరుమలుని వధించి సదా శివరాయలను 1543 లో ఆరవీటి వంశపు అళియరామరాయలు పట్టాభిషిక్తుని జేసెను. ఆతని పక్షమున తానే బాలించుచుండెను. 1565 లో తళ్లికోటవద్ద పంచ నవాబులకు నీయనకు ఘోర యుద్ధము తటస్థించెను. అందీతడు వీరమరణము నొందెను. విజయనగరము లూటీకాబడెను.

తిరుమలుడు 1570 నాటికి పెనుగొండ రాజధానిగా రాజ్యమును పునఃప్రతిష్ఠించెను. ఈతడు కవిపోషకుడై వసుచరిత్ర మహా కావ్యమును కృతిబొంది యశస్వియయ్యెను. ఈతనికి యుద్ధములం దొక కన్ను పోయెను.

1572-85 మధ్య నీతని కుమారుడు శ్రీరంగరాయలు పాలించెను. ఈయన కాలములో కొండవీడు మహమ్మదీయులగు గోలొ్కండ నవాబులు ఆక్రమించిరి.

రెండవ వెంకటపతిరాయలు 1585-1614 మధ్య పాలించుచు మరల చాల సీమలను జయించెను. ఈయన వెల్లూరుకు రాజధానిని మార్చెను. ఈకాలములోగూడ పెమ్మసానివారు విశేషముగా శ్రమించి రాజ్యరక్షణలో పాటుబడుచుండిరి.

1614-1630 మధ్య ఇమ్మడి శ్రీరంగరాయలు, 1630-1642 మధ్య ముమ్మడి వెంకటపతిరాయలును తర్వాత 1642-1680 మధ్య ముమ్మడి శ్రీరంగరాయలును దేశమును పాలించిరి.

వీరికాలములందలి మిగత కమ్మనాయకుల చరిత్రము దెలుసు కొందము. ఈ రాజులపాలన కాలములో 66 అందలాలెక్కి తిరుగు కమ్మవారు పరిపాలనలో పాల్గొనుచుండిరి. (L. R. 35)

పెమ్మసాని బలి చిన్ననాయ కేందుర్రిడు.

ఈయన పెద తిమ్మానాయని అగ్రసుతుడు. ఇతడుగూడ నొక యోధాగ్రేసరుడుగ నుండి మస్తఖానను తురుష్క సేనానితో జరిగిన యుద్ధమున బాల్గొని యాతని సేనానులను చీకాకు పరచెను. ఇంతకన్న నీయన విశేషములు తెలియుటలేదు. ప్రాయశః యితడు మహమ్మదీయులతో జరిగిన యుద్ధములలో మరణించి యుండును.

పెమ్మసాని అర తిమ్మానాయడు.

ఈయననే చినతిమ్మ నృపాలుడనికూడ నందురు. అక్క భూపాలుడను పేరుగల పెద తిమ్మ భూపాలున కితడు కుమారుడుగ గన్పడు చున్నాడు. పెమ్మసాని వారిలో నితడత్యంత ప్రసిద్ధ యోధాగ్రేసరుడు. ఈయనకు "హత్తుమువ్వరగండ, వాడిచేకండ బిరుద, గండికోట దుర్గాధ్యక్ష, గండరగండ, గరుడ నారాయణాంక విహార, శాత్రవ మద విశాల, హన్నిబ్బరగండ, చేపట్టుగండర సూర్యభద్ర

చిహ్న, గండరాదిత్య, మన్నె మార్తాం" డాది బిరుదులు గలవు. ఈయన తల్లి మాచమమ్మ.

శ్రీకృష్ణదేవరాయలు విజయనగర రాజ్యమును 1529 వరకు పాలించిన పిమ్మట చనిపోగా, నారాజ్య మాతని యల్లుడగు అళియ రామరాయల స్వాధీనములో నుండెను. ఇతడచ్యుతరాయల పక్షమున పాలించుచుండెను. అప్పుడు రామరాయలకు కోటలో క్రమముగా శత్రువు లధికమైనందున నాతడొకసారి తన ప్రాణరక్షణార్థమై గండికోటకు బయలెత్తి వచ్చెను. అప్పుడీ తిమ్మానాయడు రాయలను కంటికి రెప్పవలె గాపాడెను. అంతట రాయల శత్రువు లీతని పైకి యుద్ధమునకు రాగా, కోమలివద్ద ఘోరమైన యుద్ధముజరిగెను. దానిలో నితడును, యీయనకు తోడ్పడవచ్చిన యితర పాలెగాండ్రును కలసి, సలకము తిమ్మరాజను శత్రువును ఆతని పౌజుతో సహా హతంచేసి, రామరాయలను తిరిగి విజయనగర సింహాసనాధిరూఢుని జేసినందున, రాయలవారు మిక్కిలి సంతసించి అరతిమ్మానాయనికి విశేషమైన వస్తువులు, ద్రవ్యమును బహుమాన మిచ్చినట్లు నడిమిదొడ్డిపాళెగాండ్ల కయిభీయతు తెలుపుచున్నది. దీనిని తాడిపత్రి కయిభీయతుగూడ ధృవపఱచు చున్నది •. దాని సలకము తిమ్మరాజును రామలింగ నృపాలుడు పారద్రోలినట్లు కొన్ని చాటువులు తెలుపుచున్నవి. ఒకవేళ నాతడు గూడ నాకాలము వరకు నుండి యుండవచ్చును.

అర తిమ్మానాయడు క్రీ. శ. 1550 వ సంవత్సర (సౌమ్యనామ సంవత్సరం)లో తాడిపత్రిలోని చింతల రాయలస్వామికి యెనుముచింతల అనే గ్రామమును దానమిచ్చి శాసనము వ్రాయించెను. ఈయన

• L. R. Vol. 12, P. 213 & Vol. 39.

యింకను ఖంకమల పాటిలోను, పెద్దపాల్మిమడలోను, కనగల గూడూరిలోను, వెన్నపూసపల్లెలోను యేడు ఫుట్ల భూమిని దేవునకు సర్వమాన్యముగా ఖాయపజిచెను.

ఈయన తనపేరిట నొక తటాకమును దర్వింపించెను. ఇతడొక సారి తానుకోరిన సాలెగ్రామము నీయని యొక బ్రాహ్మణుని చంపిం చగా, బ్రహ్మహత్యాపాతకము చుట్టుకొనె ననియు, తద్దోష పరిహా రార్థము క్రీ. శ. 1552 వ సంll లో తిమ్మానాయనిపేట యొకటి కట్టించి, దానిని బ్రాహ్మణాగ్రహార మొనర్చి యచట నొక•చెర్వు కట్టించెననియు, హత్యచేయబడిన బ్రాహ్మణుని రూప మొకప్రక్కను, 'యాడకి వీరభద్ర' అనే నాగరాక్షరము లొక ప్రక్కను గల నాణె ములను (హూకలు) వేయించి, తన దేశమున చలామణి చేయించు చుండెననియు తాడిపత్రి కయిభీయతు తెలుపుచున్నది.

యాడకి పరగణా పెమ్మసానివారి ప్రధాన స్థానమగుటవల్లను, అచటి తమ కులస్వామి యగు వీరభద్రినిపేర నాణెములు తయారు చేసినట్లు కనుబడుచున్నది. ఈ యోధాగ్రేసరు డొకానొక యుద్ధ ములో జయించినపుడు శత్రుయోధుల నుండి యనేకములగు గుఱ్ఱ ములను వస్తువులను కొల్లగొని వచ్చినట్లే క్రింది చాటువు తెలుపు చున్నది.

"సీll మేలిమి తేజీలు-డాలు డమామీలు । చికిరేల గోరీలు-సింగిణీలు
ఖబ్బాయి ధట్టీలు-కపురంపు సురటీలు । తులలేని నైజాలు-తోడు మీలు
చాకట్ల జల్లులు-జవ్వాది పిల్లులు । తెలిముత్తియపు బేర్లు-బలు గుడార్లు
పన్నీటి చెంబులు-పైడి కేడెంబులు । నందలంబులు జరీ-చాందినీలు

తేll కొల్లగొనివచ్చె నీ మూఁక-కొంకులేక । క్షితి బ్రణుత ధర్మ మృదుతర-చేల భర్మ
సిద్ధ గజకర్మ పెమసాని-చిన్న తిమ్మ । వితరణ గుణేంద్ర భోగని-ర్జిత సురేంద్రll"

ఈ యుద్ధములో నోడిన వారీ శూరాగ్రేసరు నీ క్రింది బిరు దావళితో బార్థించిరని యొక చాటువిట్లు తెలుపుచున్నది.

"సీ॥ అభయం బొసంగుము-హత్తు మువ్వరగండ । కావుము వాడిచే-కండ బిరుద
కోధింపకుము గండి-కోట దుర్గాధ్యక్ష । కరుణించు గండర-గండ బిరుద
రక్షించు గరుడ నా-రాయణాంక విహార । మనుపుము శాత్రవ-మద విఫాల
నిగ్రహింపకుము హ-న్నిబ్బరగండ చే । పట్టు గండర సూర్య-భద్ర చిహ్న
గీ॥ అనుచు నీ చేతి హేతికి-నడరి రిపులు ! శరణుఁబొందిరి భవదీయ-చరణములకు
ధీర హెమసాని అక్కపా-ర్థివ కుమార । భోగ దేవేంద్ర చిన తిమ్మ భూపచంద్ర॥"

హెమ్మసాని నారసింహన్నపాలుడు.

ఈయన విజయనగర రాజ్యాధిపతిగా నుండిన అళియ రామ రాయల కాలములో నుండి యాతని సేనాధిపతులలో నొకడుగ బ్రసిద్ధికి వచ్చెను. గండికోట, తాడిపర్తి మున్నగు ప్రదేశము లీయన పాలించుచు వచ్చెను. ఈయన పరిపాలన కాలములో శా. శ. 1472, 1485 వ సం॥లలో కంఠెన యెల్లప్ప, కామరాజు రామన్న మున్నగువారు తాడిపత్రిలో ధర్మశాసనములు వ్రాయించి యున్నారు. ఈయన పెదతిమ్మభూపాలుని పుత్రుడు. ఈయనకూడ మికిలి పరాక్రమశాలి. జమ్ములమడుగువద్ద జరిగిన యొక యుద్ధ ములో నశ్వరాయడను వాని నితడు మార్కొని యాతని సైన్యబల మణంచెనని యీక్రింది చాటువు తెలుపుచున్నది.

"సీ॥ రమణ మీ పెదతండ్రి-రామలింగ విభుండు, ముగురు వజీర్లను-మొక్కపరచె
మీతండ్రి పెదతిమ్మ-భూతలా ధ్యక్షుండు, దస్తూరి ఖానును-మస్తణంచె
మీయన్న బలిచిన్న - నాయకేంద్రుడు మస్త, ఖానుని బలము చీ - కాకుపరచె
అదివిచారించి నీ-వశ్వరాయని బల, మడచవే జమ్ముల - మడుగు బయల
గీ॥ అహహ నీగెల్పు నెన్నంగ-నవనిలోన, దరమె శేషున్నకైన ము-ష్కర తురుష్క
మస్తకన్యస్తచరణ స - మస్తశక్తి, నవబిరుద సింహ పెమసాని-నారసింహ॥"

ఈయనకు తురుష్కుల తలలపై పాదములుంచు వీరాగ్రేసరుడని యర్థము వచ్చు "ముష్కరతురుష్కమస్తకన్యస్త చరణ సమస్తశస్త" యను బిరుదున్నట్లుగూడ పైపద్యమువల్ల దెలియుచున్నది. ఈయన తండ్రియు సోదరుడును జయించిన దస్తూరిఖాను మస్తఖానను వారలను వెలుగోటి కుమారతిమ్మానాయడు గూడ జయించినట్లు వారివంశావళిలోగూడ వ్రాయబడియున్నది. • అందుచే నీ యోధాగ్రేసరు లంద రా తురుష్కులతో నెదిర్చినట్లు రుజువు పడుచున్నది. ఈ నారసింహ నృపాలుడు వెల్లలూరు గ్రామములో కొంత భూమిని చెన్నమరాజు క్రిష్ణమరాజు కొడుకు లింగమరాజను పండితునికి ధారాగ్రహీత మొనర్చెను. దానినాతడు క్రీ. శ. 1594 వ సంll లో నచటి చింతలరాయ స్వామికి సూర్యగ్రహణ కాలమున సమర్పించినట్లు తాడిపత్రి కయిభీయతులో నున్నది. వద్దికేల గ్రామములో వెట్టిమాన్యములు, కొన్ని సేద్యబడి మాన్యము లీయనచే నొసగబడెను. (L. R. Vol. 20)

పెమ్మసాని పెద తిమ్మానాయడు, చిన తిమ్మానాయడు.

వీ రిర్వురను పెమ్మసాని నారసింహ నృపాలుని కుమార్తెగా గన్నడుచున్నారు. వీ రాయన యనంతరము క్రీ. శ. 1584—1641 సంll ల మధ్య పెనుగొండ రాజధానిగా బాలించిన, రెండవవెంకట పతి రాయలకు సమకాలికులైయుండి, యాయనవద్ద సేనాధిపతులుగను, సామంత నృపాలురుగను ఉన్నట్లు కన్పడుచున్నది. వీరు గండికోట సీమను యాడకి పరగణాను బాలించుచు ననేక రణరంగములలో రాయలవారికి సాయపడి, యనేక బిరుదులు, బహుమానములు పొందుచు వచ్చిరి. వీరి శూరత్వమునకు మెచ్చుకొని వెంకట

• "ధరయెల్ల నెఱుంగం-గదస్తురఖానుని, జెండవె గండర గండ బిరుద ।
భళిర । వెలుగోటి తిమ్మభూ-పతి కుమార । మతిఫణీశ కుమార తిమ్మక్షితీశ॥"

పతిరాయలు వీరికి "గరుడ నారాయణ బిరుద ధ్వజమును, బంగారు పువ్వుల చందికావి పానడయు, తురాయి, యేనుగు, హయరత్నము, వీరమలహారి ఘనకంఠమాలిక, తాళిచౌకట్లు, ముత్యాల కడియములు, పల్లకి" యిత్యాదు లొసంగినట్లు చారుచంద్రోదయములో వర్ణింపబడి యున్నది ♦. ఈ గ్రంథమును వీరి యాస్థాన మంత్రియు, కవీశ్వరుడు నగు చెన్నమరాజు శేషమంత్రి కొడుకు చెన్నమరాజను నతడు వ్రాసెను. దానిలో నతడు పెదతిమ్మ భూపాలుని మంత్రినని చెప్పుకొన్నచు నాతని వైభవము నిట్లు నుడువుచున్నాడు.

"సీ॥ తన లస ద్వనలక్ష్మి - తన లస ద్వనలక్ష్మి, పగిది నాళీ వైభ-వములఁబూనఁ
దనమహా యశపాళి - తనమహా యశపాళి, గతి దానవారి సం - గతి వహించ
దనకళా విభవంబు - తనకళా విభవంబు, సరస నబ్జజ పరి - స్ఫురణ నెరప
దన విగ్రహ స్ఫూర్తి - తనవిగ్రహ స్ఫూర్తి, రీతి దర్పక నిరా - కృతి యొనర్ప
గీ॥ నలరు ధాత్రిని మన్నెమా - ర్తాండుఁడట్టి, గండరాదిత్య గండర - గండబిరుదు
దీపితాటోప భయదప్ర-తాప వీరఘ్నునికి, పెమ్మసాని తిమ్మ భూ-మేంద్రమణికి
గీ॥ మంత్రివై నీవు చెన్నయ - మంత్రిచంద్ర, ప్రణుతి కెక్కితి వఖిలభూ - పాలసభల
క్షితి హరిశ్చంద్రునకు సత్య - కీర్తిసరణి, ధరణి ధర గర్వ భేధికి-గురునికరణి॥"

వెంకటపతి రాయలవాడ తిమ్మభూపతికి బహుమానముగ బంపిన వస్తువులలో కుళ్ళాయిమీదపాగ, ధవళశంఖములు, పల్లకి, తాళిచౌకట్లును తన మంత్రిసత్తముడగు చెన్నమరాజున కొసంగి గౌరవించెను. ఈ మంత్రివర్యుడు తాడిపత్రిలో నొక గోపాలకృష్ణాలయమును గట్టించి, యా దేవునకు కిరీటపీతాంబరముల నొసంగెను.

"♦ సీ॥ గరుడ నారాయణ - బిరుద ధ్వజంబు బం, గారు పువ్వుల చంద్రి - కావిపావ
డయు తురాయి గజంబు - హయరత్నమును వీర, మలహరిఘనకంఠ - మాలికయును
తాళిచౌకట్లు ము - త్యాల కడియములు, గండ పెండేరంబు - కత్తి కుచ్చు
వెంకట పతిరాయ - విభుని చేతను దెచ్చి, పెమసాని తిమ్మ భూ - రమణ మణికి
గీ॥ నిచ్చి తదనుజ్ఞ గైకొంటి - వెలమి నీవు, రాయదత్తంబు లైన కు - ళ్ళాయి మీది
పాగ ధవళ శంఖంబులు - పల్లకియును, దాళి చౌకట్లు చెన్నప్ర - ధాన చంద్ర॥"

మఱియు యీడకి గ్రామమున కోనే రొకటి త్రవ్వించియు, వన మొకటి వేయించియు, దన తల్లి పేరిట సర్వమాంబాపురమను నగ్రహారమును యేర్పాటొనరించియు బ్రసిద్ధి వహించినట్లు తన గ్రంథమునందు జెప్పుకొనెను.

చిన తిమ్మానాయని శాసనములు క్రీ. శ. 1578 వ సం॥ము నుండియు నున్నట్లు తాడిపత్రి కయిభీతు చెప్పుచున్నది. పెద తిమ్మానాయనితో కలిసియు, నాతని తర్వాతను చిన తిమ్మానాయడు గండికోట దుర్గాధ్యక్షుడుగా 36 సం॥లు నున్నట్లు తెలియుచున్నది. ఈ చిన తిమ్మానాయని యాస్థాన కవీశ్వరుడగు చిత్ర కవి అనంత కవి తాను రచించిన 'ఇందుమతీ పరిణయము' అను ప్రబంధములో చిన తిమ్మానాయడు గండికోట దుర్గాధ్యక్షుడని యీ క్రింది పద్యమున బేర్కొనియున్నాడు.

"సీ॥ శ్రీ హనుమద్వర - శ్రీ లబ్ధ సుకవిత్వ । చతురుండ లక్షణ - సార సంగ్ర
హం బొనరించి యు-ద్యత్కీర్తి బ్రఖ్యాతుఁ । డగు చిత్రకవి పెద్ద నార్యసుతుఁడ
విష్ణుచిత్తీ యాది - వివిధ కావ్యార్థముల్ । దెలిసి వక్కాణించు - ధీర నుఁడ
గండికోటాఖ్య దు - ర్గ స్థలాధ్యక్షుఁడై । పృథివిమతుకు నెక్కు - పెమ్మసాని
గీ॥ చిన్న తిమ్మక్షమాపాల - శేఖరుండు । గారవింపఁగ బహుమాన - గౌరవమున
మనిన ధన్యుండ సభ్య స-మ్మత గుణైక।గరిమ వెలయు ననంతాఖ్య-కవివరుండ॥"

ఈ చిన్న తిమ్మనృపాలుఁడు బీదసాదలకు వివాహకార్యము లనేకము లుచితముగా జేయుచుండెననియు, మిక్కిలి దాత యనియు సాంఘిక లోపములను గొన్నిటిని సంస్కరించి యశఃకాముడయ్యె ననియు గండికోట ప్రాంతముల జెప్పుదురు. ఈ పెమ్మసానివారి కిప్పటి కాప్రాంతములలో సభలయందు ప్రథమ తాంబూల గౌరవ మిచ్చుచుందురు. చిన్న తిమ్మభూపతి క్రీ. శ. 1579 వ సం॥లో తాడిపత్రిలోని చింతలరాయల స్వామి వారికి ముప్పాతికపట్టి భూమి

నొసంగి, క్రీ. శ. 1585 వ సం॥లో నైవేద్యముల గొన్ని యేర్పాటు లను గావించి, క్రీ. శ. 1593 వ సం॥లో చినతాడిపత్రి చేనుగూడ నొసంగి శాసనములు వ్రాయించి పేరొందెను. ఇంతేగాక నితము రంగస్వామి దేవాలయమునకు తుంట యను గ్రామమును ధారా గ్రహీత మొనర్చినట్లు కనుపడును •. వీనినిబట్టి గండికోటపాలనము తల్లికోట యుద్ధానంతరముగూడ పెమ్మసాని వంశీయులే చేయు చున్నట్లు స్పష్టపడుచున్నది. వీరికి దూపాటిసీమ ప్రభువులగు సాయప నేనివారు ముఖ్యబంధువులు.

క్రీ. శ. 1586 వ సం॥ము దాఫ్లులో గోలొ్కండ నవాబగు మహమ్మదు కూలీ కుతుబ్షా గండికోట నాక్రమించుటకై తనమంత్రి యగు అమీరుల్ ముల్కును సైన్యముతోపంపి జయించి, యచట సంజరుఖాన్ అనువానిని నిల్పెనని ఫెరిస్టా వ్రాసియున్నాడు. కాని యీ ఆక్రమణ చిరకాలము నిలువలేదు. వెంకటపతిరాయల వారి వృత్తాంత మెఱిగి పెనుగొండనుండి సైన్యసమేతుడై వచ్చి యుద్ధము సాగించి, సంజరుఖానునకు సహాయముగా గోలొ్కండ నవాబుచే పంపబడిన మూర్తజాఖాను, రుస్తుంఖానను వీరాగ్రేసరు లనుగూడ పెన్నారునదివద్ద జరిగిన ఘోరయుద్ధములో జయించి మహమ్మదీయ సైన్యమును ముక్కలుముక్కలుగా నరికివేసి గండి కోటను స్వాధీనపఱచుకొనెనట. మఱల నచట పెమ్మసానివారినే పాలకులుగా నుంచినట్లు కన్పడుచున్నది. పెదతిమ్మభూపతి జయించె నని చెప్పబడిన యుద్ధములలో నిదియొకటి యనవచ్చును. ఈ గండి కోటయేగాక యాయుద్ధములలో కృష్ణ సరిహద్దువరకు గల రాజ్య మంతయు వెంకటపతి రాయలకు వశమయ్యెనట.

• తాడిపత్రి కయిఫీతు (L. R.)

పెమ్మసాని పెద వీర నృపాలుడు.

ఈయన క్రీ. శ. 1560–94 మధ్య ప్రాంతీయుడు. ఈ పెమ్మసాని వంశములో గండికోటను పాలించిన వారియం దొకడుగా గన్పడుచున్నాడు. ఈయన మొదటి శ్రీరంగరాయల వెంకటపతి రాయల సామంతుడు గావచ్చును. చారుచంద్రోదయములో నీ యోధాగ్రేసరు డిట్లు వర్ణింపబడియున్నాడు.

చ॥ విడువక పెమ్మసాని పెద - వీర నృపాలుని యందలంబుపై
నడచు నుదార ఘోర మద - నాగముచే పిడియమ్ము కొద్ది యె•
క్కుడువడి గ్రుద్ది పో దఱమె - కొంచక లింగయ మంత్రి సింహ్వా మిం
పడరెడు వేడ్క రాయలవు - రా యన నా మిడిగేసి చెంగటన్.

ఈయన యాడకేలోనుండి పాలించుచువచ్చెను. (L. R. Vol. 56)

ఇందుదాహరింపబడిన లింగయ మంత్రి శాసనమొకటి క్రీ. శ. 1594 వ సం॥ము నాటిది (శా. శ. 1516 వ సం॥) తాడిపత్రిలో కనుబడుచున్నదని తాడిపత్రి కయిభీయతులో వ్రాయబడినది. ఆ శాసనములో నతడు పెమ్మసాని నారసింహ నృపాలునివద్ద ధారా గ్రహీతముగా పొందిన కొంతభూమిని సూర్యగ్రహణకాలమున చింతలరాయస్వామి కిచ్చినట్లు వ్రాయబడినది. అందుచే నీ పెద వీర నృపాలుడుగూడ నాతని సమకాలికు డని ధృవపడుచున్నది. ఇట్టి పరాక్రమ కంఠీరవుని కాలమునకు విజయనగర సామ్రాజ్యము పతనమై కొంత భాగము తురుష్కాధీనమై యుండెను. తల్లికోటవద్ద క్రీ. శ. 1565 వ సం॥న జరిగిన యుద్ధములో మహాప్రళయముగా వచ్చి పడిన లక్షలకొలది మహమ్మదీయుల ధాక కాగజాలక విజయనగర రాజ్యము విచ్ఛిన్నమైనపిమ్మట, నీ పెదవీర నృపాలుడు సపరివార ముగా దక్షిణ దేశమునకు వలస పోవలసివచ్చెను. మధుర రాజ్య మప్పుడు విజయనగర రాజుల బంధువులే పాలించుచుండిరి. అప్పు

డచట విశ్వనాథనాయకుడు రాజుగా నుండెను. ఈతడు క్రీ. శ. 1550–65 మధ్య కాలమున కార్యకర్తగా బాలించెను.

వీరప్పనాయ డందుచే విశ్వనాథనాయకుని 1360 నుండి కుమార కృష్ణప్ప లేక కృష్ణప్ప కడకేగి, యాతనికిం చ నుండిన డెబ్బదిరెండు పాళెగాండ్రలో నొక ప్రధాన పాళెగాడుగా జేరెను. ఐన నీతనికి ఆ నాయకుడు సమాన గౌరవముల నిచ్చుచు వచ్చెను. ఈయనకు తిరునల్వేలి జిల్లాలోని కురివికుల మను జాగీరు నొసంగెను. అచట నంతకుపూర్వము కురవి తలయవన్ అను నాతడు దాని పాలకుడుగా నుండెను. ఆతడు దానిని యిచ్ఛాపూర్వకముగ స్వాధీనము జేయ నందున నచటగూడ నొక చిన్న యుద్ధము జరుగవలసివచ్చెను. దానిలో వీరప్పనాయడు జయమొంది విశ్వనాథ నాయకుని యాజ్ఞా ప్రకారము కురివికులమును స్వాధీనపరచుకొనెను.

విశ్వనాథ నాయకుని రాజ్యమునందు కురివికులము, ఇనై యరసనందల్ పరగణాలే మిక్కిలి ప్రాముఖ్యములైనవి. ఈ విష యము పైలరుదొర వ్రాసిన మ్యానూయ్యాలులోనున్నది. పెమ్మసానివా రచట పాళెగాండ్రుగా నుండి మధుర, తిరుచునాపల్లి, రాజుల కనేక విధముల సాయపడుచుండిరి. తిరుచునాపల్లి రాజ్యమునకు కేరళ రాష్ట్రము స్వాధీనమగుటలో వీరి సాయ మత్యావశ్యకముగ నుండెను.

మధుర తిరుచునాపల్లి రాజ్యములు తర్వాత చాల కాలము నిలువలేదు. అవి యన్యాక్రాంతమయ్యెను. క్రమముగా నీరాజ్యము యూస్టిండియా కంపెనీవారి పరమగుటయు తటస్థించెను. అప్పుడు పెమ్మసానివారి జాగీరు జమీందారీగా మారెను. ఈ పెమ్మసాని వంశమును గుఱించి మధుర తిరుచునాపల్లి రాజు యొక్క మంత్రి

యగు విజయమీనాక్షినాయడను నతడు యిండియా కంపెనీ వారి కిచ్చిన లిఖితపూర్వక ప్రకటనలో నిట్లున్నది.

"రోయరుల (రాయలు) యేలుబడి కాలమున పెమ్మసాని వంశ పూర్వీకులు గండికోటకు పరిపాలకులైయుండిరి. ఆ స్థలము క్షీణించిన తర్వాత వారు మా రాష్ట్రములకు వచ్చి మధుర, తిరుచునాపల్లి రాజగు విశ్వనాథనాయకుని నాశ్రయించి కురువికులము జహాగీరును బడసిరి. అది మొదలు విశ్వనాథనాయకుని పాలిత రాజ్యములోని కురువికులపు పాలకులగు ఈ పెమ్మసానివారు తప్ప తక్కిన పాళెగాండ్రందఱును రాజదర్శనమున కెప్పుడైన పోయినపుడు బంగారుతోగాని వెండితోగాని చేసిన పుష్పములును, ఒక పట్టు పుట్టమును రాజసన్నిధినుంచి రాజు పాదములపై వ్రాలి తమ విధేయతను జూపుచు, మరియాదార్థ్వాముగ కొలదిదూరమున చేతులుమోడ్చి నిలుచుండుట యాచారముగ నుండెను.

ఇక పెమ్మసాని నాయండ్లు ఎప్పుడైన రాజదర్శనమునకు వచ్చిరని యెఱిగినతక్షణమే విశ్వనాథనాయకుడు స్వయముగ వారి నెదురొక్కని హస్తసంచలనమున స్వాగత మొసంగి సమానపీఠమిచ్చి గౌరవించెడు మర్యాద కలిగియుండెను." ఈ యపూర్వ గౌరవమే పెమ్మసానివారి పలుకుబడిని, గౌరవమును ప్రజ్ఞావిశేషములను దెలుపుటకు జాలియున్నది.

ఇక గండికోటను గుఱించి తెలుసుకొందము. గండికోటకు పెమ్మసాని చినతిమ్మనృపాలుడే చివరిపాలకుడందురు •. క్రీ. శ. 1616–72 సంలల మధ్య పాలించిన గోలొ్కండ సుల్తాను అబ్దుల్లా యనువాడు తీవ్రమైన ముట్టడి సాగించి, చివరకు తంత్రముచేతనే

• తాడిపత్రి కయిఫీయతు.

క్రీ. శ. 1652 వ సంఱము ఆగష్టు 25వ తేదీని సంపూర్ణముగా పెమ్మసానివారినుండి స్వాధీన పఱచుకొనినట్లు "ధీవ్ నాట్" పరిశోధకుని యభిప్రాయముగ నున్నది. కృష్ణ సరిహద్దువరకు వెంకటపతిరాయల రాజ్యముగా నుండినట్లు లోగడ తెలిపితిమి. క్రీ. శ. 1643 వ సంఱలో మూడవ శ్రీరంగరాయల కాలమున గోలొ్కండసుల్తాను ఉదయగిరి ప్రాంతమునకు దండెత్తివచ్చినపుడు బీజపూరుసుల్తానును శ్రీరంగ రాయలును గలిసి యోడింపగా మరలిపోయెను. 1649 వ సంఱర దాఫ్రలో రాయల రాజ్యము కొంత యాక్రమింపబడగా, నతడు శ్రీరంగపట్టణమునకు రాజధాని మార్చినట్లు కన్పడును, గాని క్రీ. శ. 1659 వ సంఱలో రాయలు పెనుగొండనుగూడ జయించి తీసికొనెను. ఈ మూడవ శ్రీరంగరాయల యంత్యకాలములోనే గండికోట తుదకు మహమ్మదీయ పరమై యుండును. ఈరీతిగ గండికోట పాల నము కమ్మవారి హస్తములనుండి జారిపోయెను.

ఉద్దండనాయడు.

ఈతడు పెమ్మసాని రామలింగనాయని బంధువులలో నొకడై యుండి 16 వ శతాబ్దిని జేరొందినవాడు. రామలింగ నృపాలుడు తాడిపత్రిలో గట్టించిన కోటయందు కొంతకాలముండినపిదప పెద తిమ్మానాయడు గండికోటసీమ వ్యవహర్తయైనప్పుడు, తాడిపత్రి కోటలో నీ ఉద్దండనాయడు వ్యవహారములను జూచుచు ప్రఖ్యాతి వహించినట్లు తాడిపత్రి కయిభీతు తెలుపుచున్నది. ఈయన యచటి పెన్నబడి మాగాణిభూములను విచారించుచు వచ్చెను.

యేనుగుల చన్నానాయుడు.

ఈయన పెమ్మసాని పెద తిమ్మానాయని బంధువులలో నొకడు. అందుచే దాదాపు క్రీ. శ. 1530 వ సంఱర ప్రాంతీయు

డనవచ్చును. ఈయన తాడిపత్రికి కేండుకోర్సుల దూరములో గాండ్లపాడను గ్రామమును గట్టించుటయేగాక యచట బక్కచన్నా రాయణిస్వామి దేవళమును తిమ్మానాయని తండ్రిపేరిటకాబోలు కట్టించినట్లు కనుబడును. చల్లావారు అనే కమ్మవారు వ్యవసాయము చేయుచోట నితడొక పల్లెను గట్టించెను. అది చల్లావారి పల్లె యని ప్రసిద్ధికివచ్చెను.

మిక్కిలినేని నల చెన్నానాయుడు.

పెమ్మసానివారి బందుగులలో నొకడగు నీతడు 16వ శతాబ్దిమున తాడిపత్రిలో ప్రసిద్ధి వహించెను. తాడిపత్రికి సామీప్యమున నితడొక పల్లెను గట్టించెను. ఆ పల్లె ప్రక్కనే తూర్పునాయని వారి సోదరియగు శానమ్మయొక చెఱువును త్రవ్వించెను. అచట జమ్మి విస్తారముగా పెరుగుటచే నా పల్లెకు జంబులపాడను పేరు వచ్చెను.

కిలారి తల్లయ్య.

ఈయన శా. శ. 1466 వ సంవత్సర ప్రాంతీయుడు. ఈయన తండ్రిపేరు కొండమనాయుడు. ఈతడు కావలి తాలూకా రావుల గుంట, వక్కలగుంటలకు అధిపతిగా నున్నట్లు కన్పడుచున్నది. ఈయన యచ్చటి దేవునకు రావులగుంటలో 4 గొర్లచేనును, వక్కల గుంటలో 5 గొర్లచేనును దానమిచ్చి శాసనము వ్రాయించి కీర్తి వహించెను •.

రావెళ్ళవారు.

రావెళ్ళవంశీకులు కమ్మవారిలో మిక్కిలి ప్రసిద్ధికి వచ్చిన శూరవంశమువారు. వీరి విషయము 13 వ శతాబ్దమునుండియు విన

• N. I. K. 25.

బడుచున్నది. క్రీ. శ. 1257 వ సం॥ నాటికి పాలించుచుండిన చాళుక్య చక్రవర్తి యగు మూడవ రాజరాజుకాలమున నొక రావెళ్ళ నాయకు డున్నట్లొక శాసనము వచించుచున్నది •. తరువాత వీరి వృత్తాంతము కాలగర్భమున బడిపోయి మనకు తెలియకున్నను, వీ రచ్చటచ్చట సేనాధిపతులుగ కాలము జరపుకొన్నట్లే తోచుచున్నది. వీరికిగల 'చలమర్తిగండ' బిరుదమునుబట్టి వీరు దుర్జయా న్వయులలోని వారని ప్రథమ భాగమున జెప్పియున్నాము. వీరు విజయనగర రాజగు మొదటి బుక్కరాయల కాలములో 1364 నుండి శ్రీశైలము, దూపాటిసీమల కధిపతులుగా నుండిరి. (Mac Man 15—6—19)

రావెళ్ళ వీరమల్లభూపతి.

ఈయన విజయనగర రాజ్యపాలకు డగు సాళువ నరసింహ రాయలవద్ద మొదట నొక సేనాధిపతిగా నుండి ప్రసిద్ధికి వచ్చెను. ఈ మల్లనృపాలుడు గుడిపాటికోటవద్ద రాయలకును మహమ్మదీయ ప్రభువగు కుతుబుషాహకును జరిగిన యుద్ధములో తన యద్భుత పరాక్రమమును గన్పరచి రాయలవారిచే ననేక బిరుదులను సంపాదించుటయేగాక "రాజహృదయభల్ల ప్రతాపప్రభావుండ"ని ప్రత్యేకము శ్లాఘింపబడుచు వచ్చెను. రావెళ్ళవారి చారిత్రిక వృత్తాంత మంతయు జక్కగా వినరించిన సౌగంధిక పరిసవాపహరణ మను గ్రంథమున రత్నాకరం గోపాలకవి యీ మల్లభూపతి నిట్లు వర్ణించి యున్నాడు.

"ఆ కమ్మవంశ సు-ధాంభోధి యందు, రాకానిశాకరు-రమణజెన్నొంది
యనుప మాటోప సా-హసవిక్రమార్కు, డనుచు రాయకుమారు-లభినుతింపగను
విమతరాడ్భయదమై-విస్మయంబగుచు, గొమరొంద గుడిపాటి-కోట చెంగటను

• N. I. S. 6.

కుతలాధిపతులెల్ల-గొనియాడి మెచ్చ, కుతుబు శాహబలంబు-ఘోరించి సరికి
బెల్లుగా రాయల-చే హెచ్చు బిరుదు, లెల్ల గైకొని మదా-హిత రాజహృదయ
భల్ల ప్రతాప ప్ర-భావుండనంగ, మల్లభూరమణుఁడు-మహికీర్తి నిండ
వినుతులు గాంచు రా-వెళ వీరమల్ల, జననాథచంద్ర వం-శంబున నలరి."

ఇందలి కుతుబుశాహా బహామనీ సుల్తాను సామంతుడుగ బనిచేసిన కూలీ కుతుబుల్‌ముల్క్ అను నతడే యనియు, నితడు క్రీ. శ. 1495 వ సంవ్సరము మొదలు 1512 వరకు నాతని సామంతుడుగా నుండి తర్వాత బహామనీసుల్తానును ధిక్కరించి కుతుబుశాహా యను నామమున స్వతంత్రుడై గోలొ్కండ నవాబని పేరొందినవాడనియు జరిత్రజ్ఞులు గుర్తించుచున్నారు •. అందుచే నీ మల్లభూపాలుడు క్రీ. శ. 1495 వ సంవత్సరం ప్రాంతీయుడనవచ్చును. ఆకాలమున నరసింహరాయలకును బీజపూరు, బీదరు, గోలొ్కండ నవాబులకును ఘోరయుద్ధములు జరుగుచువచ్చెను. ఇవి క్రీ. శ. 1485, 1493 వ సంవత్సరములలోను తర్వాతను ఉండెను. అందులో నీ వీరాగ్రేసరుడు పాల్గొని సేనాధిపతిగా నుండి తన శౌర్యమును ప్రకటించెను. ఈయనకు కొండభూపతి యను సోదరుడొకడున్నట్లును, ఆతడేకారణముననో దమ యాస్థానభట్టున కొసగబడిన మాన్యమును గైకొనగా, రాయలసంస్థానమున సామంతనృపాలురమీద భట్టురాజు లందఱు పద్యములు గైవారము చేయుచుండు కాలమున నా భట్టు మల్లభూపాలునిపై పద్యములు చదువకుండుట గనిపెట్టి రాయ లడుగగా దాని కాతడు

"ఆఁ తోడఁబుట్టినట్టి - తొయ్యలి మనువిచ్చి, వయసురాగ దాని - వలఁచినట్లు
ప్రథమమందు నిచ్చి - రావెలకొండయ, కమతమంచఁ జేను - కలుపుకొనియె."

• ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, సంపు. 15, సం. 6.

అని చదివినట్లును, దానిపై రాయ లట్లు చేయవచ్చునా యని మల్లనృపాలుని మందలించుచుండగా, నా తమ్ముడైన నట్లు చేయునాయని యితడు పలుకగా, నభిమానశూరు డగు నా కొండయ వెంటనే తన కరవాలమున నాత్మహత్య గావించుకొన్నట్లుగా నొక కథ ప్రచారమునందున్నది. కాని దీనిని నమ్మిట కితరాధారములు గన్పడకపోగా, నాపేరు గల తమ్ముడు మల్లభూపాలునకున్నట్లుగూడ సౌగంధిక ప్రసవాపహరణమున వర్ణింపబడియుండలేదు. అందుచే నీకథ విశ్వసింప వలనుగాకున్నది. ఈ మల్లభూపతి పెదాదిరికట్ల రాజధానిగ జేసికొని పాలించినట్లు చెప్పుదురు. ఈ వంశీకులకు బసవశంకర టొక్కెము గలదు. ఈయన తురుష్కులతో నొనర్చిన యొక యుద్ధమున జయము గైకొని వచ్చుచుండగా నొక భట్టు రాయలతో నిట్లు విన్నవించెనట.

ఉ॥ "అల్లవె కమ్మ మూకలఁట - నావల రావెళ వంశ చంద్రుఁడౌ
మల్లయ భూప దుర్భర స - మగ్ర బలంబులు మండలాగ్రముల్
ఝల్లపు టీటెలున్ బసవ - శంకరు టొక్కెము భూరి వీర భూ
వల్లభ మల్లిఖార్జునుఁడు వాఁడె సుమీ జగదేకవీరుఁడున్.

ఈయన శౌర్యమును కన్నులార గాంచినవారిని వీరమల్ల భూపతి యని పిలుచుచుండగా తుద కదియే నాతని పేరయ్యెను. ఈ పేరుననే యనేక చాటువులు దొరకుచున్నవి. ఈక్రింది యెత్తు గీత చరణములు కొన్ని పద్యములలో గలవు,

"సమరరఘురామ రావెళ్ళ - సార్వభౌమ ! వైరిహృద్భల్ల యుద్దండ - వీరమల్ల". గ్రంథ విస్తరభీతి నాచాటువుల నిచట నుదాహరించుటలేదు. చాటుపద్య మణిమంజరి చూడుడు.

రావెళ్ళవారు పచ్చగుళ్ళపాడు రాజధానిగ జేసికొని అలంగీరుపాదుషా కాలములో పాలించుచుండి రని కొచ్చెర్లకోట స్థలపురాణములో చెప్పబడినది. See. N. 1.

రాచెళ్ళవారు విజయనగర రాజ్యములోని పాళెగాండ్రలో నొకరు. వీరు రాజధానికి సపరివారులై వెడలినపు డచట మకాము చేయుటకై 1260 కుంటల వైశాల్య ప్రదేశముండెనని 'విజయనగర సామ్రాజ్యపు' అను ప్రాచీన కడిత పుస్తకమువల్ల విదితమగు చున్నది 1♦. ఈ మల్లభూపాలుడు నరసింహరాయల తర్వాత వీర నరసింహరాయల యొక్కయు, కృష్ణదేవరాయలయొక్కయు కాల ములోనున్నట్లు కనఁబడుచున్నాడు. పోర్చుగీసు ప్రాతకాడగు న్యూనిజు ననుసరించి సీవెలను గ్రంథకర్త ప్రాసిన "Forgotten Empire" అను ఆంగ్లగ్రంథములో కృష్ణదేవరాయల సామంతులలో నొక మల్లప నాయకుని బేకొనుచు నాతనిక్రిందనున్న రాజ్యాదాయము 13,000 వరహాలనియు, నాతనిక్రింద 6,000 కాల్బలమును, 400 గుఱ్ఱములును ఉండెడివనియు రాయలవారి కతడు $\frac{1}{3}$ రాజ్యాదాయమును కప్పము క్రింద చెల్లించుచుండెననియు ప్రాసియున్నాడు ♦2. ఆ మల్లపనాయ కుడు మన వీరమల్లభూపతియేగాని యన్యుడుగాడని చెప్పవచ్చును. ఈ మల్లికార్జునునకు తిప్పనృపాలుడను కొమారుడు జన్మించెను. మల్లికార్జునుడు కృష్ణదేవరాయలకు 3 సం॥లకు ముందే ననగా క్రీ. శ. 1527 వ సం॥లో చనిపోయెనట ♦3. ఈ మల్లికార్జునునివంటి మహావీర పురుషులు సైన్యాధిపతులుగా నుండుటవల్లనే హిందూరాజ్యము మహమ్మదీయ దండయాత్రలకు లెక్కచేయక స్థిరముగానుండి కృష్ణ దేవరాయల రాజ్యమునకు భద్రత యుండెను.

♦1. భారతి శుక్లసంపుటము, పుట 623.

♦2. J. A. H. R. S. Vol. IV. చూడుడు.

♦3. వాసిరెడ్డి మల్లికార్జున ప్రభువునకును హైదరుజంగునకును జరిగిన యుద్ధమున నొక రావెళ్ల వీరమల్లానాయడు చనిపోయినట్లు వాసిరెడ్డి వంశచరిత్ర తెలుపు చున్నది. అతఁడీయనయే యగునేమో!

రావెళ్ళ తిప్పభూపాలుడు.

ఈతడుగూడ వీరనరసింహరాయల కాలములోను కృష్ణదేవ రాయల కాలములోను సేనాధిపతిగా జేరండెను. వీరనరసింహరాయలకును, గజపతులకును జరిగిన యుద్ధములలో నీతడు చూపిన పరాక్రమమునకు మెచ్చుకొని రాయ లీయన కనేక బిరుదులను, ధ్వజములను, పట్టుగొడుగులు, అందలములు, పాలకులు, హారములు పంచ మహాశబ్దగౌరవము, వన్నెవన్నెల గుడారములు, గుఱ్ఱములు, యేనుగులు మున్నగు రాజలాంఛనము లన్నిటిని పారితోషికముగా నొసంగెనట. ఈవిషయము సౌగంధిక పరిసవాపహరణ మిట్లు చెప్పుచున్నది.

"ధీరత రావెళ్ళ - తిప్పభూవిభుడు, హేరాళముగ ధాత్రి - నేలుచు నుండి
భుజ బలోద్దండుడై - పొదలుచు వచ్చి, గజపతి దళముల - గదిసి చెండాడి
వికలంబుగా జేసి - వెన్గొట్టి తరిమి, అకలంక బిరుదుధ్వ - జావళుల్పట్టు
గొడుగు లందలములు - గొనటు వల్లకులు, బెడిదంపు పేరులు, - పెద్దబూరగలు
వన్నెవన్నె గుడార్లు - వాజులు కరులు, చెన్నొంద గైకొని - సిరులచే వెలసి
తనకీర్తి సకల ది - క్తటములనించి, జనపాలురెన్న రా - జ్యము చేయుచుండె.

పురుషోత్తమ గజపతి వీరనరసింహరాయల కాలములోను పరితాపరుద్ర గజపతి కృష్ణదేవరాయల కాలములోను ప్రత్యర్థులుగా నున్నందున నీ తిప్పనృపాలు డోడించిన సైన్యమిందెవ్వరిదో తెలియుటకు వీలు లేకున్నది. కాని కృష్ణరాయలు కళింగ దండయాత్రకు (1513-15) వెడలినప్పుడు గజపతి దళములతో సమరరంగమున బోరాడినవారిలో నీ రావెలవారుగూడ నున్నట్లు కుమారధూర్జటి రచించిన కృష్ణరాయ విజయమునం దీక్రింది పద్యమున గలదు.

ఉ॥ ఠీవిగనొకు వారును గ - డింది రహిన్ వెలుగోటివార లా
రావెలవారు గూడుకొని - రాత్రి పగల్ చతురంగ సేనతో

నేవఁగ జూచినం దెలియ - నెంతయు శక్యముగాని దుర్గమా
భూవర మౌళి గాంచి యొక - పూటనె దీసెదనంచు నుగ్రుడై.

తిప్ప భూపతికి పెద్దమాంబ యను సతీమణి యందు అయ్యప రాజు, వెంకటాద్రి యను నిర్వురు వీరాగ్రేసరు లుదయించిరి. ఇందలి వెంకటాద్రి విషయము మనకు చరిత్ర ప్రసిద్ధిగాలేదు.

రావెళ్ళ అయ్యపరాజు.

ఈ రావెళ్ళ అయ్యపరాజు మిక్కిలి శూరాగ్రేసరుడని చెప్పవచ్చును. ఈయనకు పాపరాజను పేరుగూడ కలదు. ఈయనకు లక్ష్మమాంబ యను భార్యయును, తిప్పభూపాలుడను కుమారుడు నుండిరి. ఈయనగూడ సాళువ వీరనరసింహరాయల కాలములోను, కృష్ణదేవరాయల కాలములోను సేనాధిపతిగా నున్నట్లు కన్పడు చున్నది. ఈతడు 1506 ప్రాంతమున కందనవోలు (కర్నూలు) వద్ద జరిగిన యుద్ధములో బాగ్గొని కోటను పట్టుకొనెనట. ఈ కందనవోలు-కోటను బట్టుకొనునప్పుడు అళియ రామరాయల తాత యగు రామరాజుగూడ నరసింహరాయల సామంతుడుగా నుండి యాయుద్ధమున దన పరాక్రమమునుజూపి యుండెను. ఈవిషయము పద్మబాలభాగవతము, ద్విపదబాలభాగవతము, రామరాజీయము, వసుచరిత్రములందు వర్ణింపబడి యున్నది •. అందుచే నీకర్నూలు యుద్ధము చారిత్రాత్మకపరిసిద్ధి గలది. దీనిలో అయ్యపరాజు చూపిన పరాక్రమమును గుఱించి సౌగంధిక ప్రసవాపహరణమున నిట్లున్నది.

• "రామ నృపాలుండు రాజేంద్రుఁ డొదవె.....
నెందు నెన్నఁగజాలు - నిర్దశౌర్యమున, గందనవోలి దు - ర్గంబులో నుండి
వీరులు డెబ్బది - వేవు రాశ్వికులు, చేరి కొల్వంగ వ - చ్చిన సవానెదిరి
కలనంది పంచబం - గాళంబు వేసి, గెలిచె నచ్చరితంబు - గీర్తింప. దరమె.

ద్విపద బాలభాగవతము.

"అనఘుతర కందవోలి మ - హాపురీ ని,శాంతుఁడగు రామ మేదినీ - కాంతుఁడలరు"

వసుచరిత్ర.

"అరయ నా యిరువురి-యం దగ్గజుండు । పరమపావనుఁ డయ్య-పక్ష్మాతలేంద్రు
సతి శీలవతి లక్ష్మ-మాంబిక యందు । సుతుని శ్రీ తిప్ప వ-సుంధరాధిపుని
గని పెంచి సకల భూ-కాంతులు గొలువ । పనువడ తనయుని - పట్టంబు గట్టి
అతి ముపంబున దాల్చి-యలర బటించి । హగలు గగ్గోలు రా-జ వజీరుఁ డనుచు
ముగురు దునేదార్లు - మొగి సన్నుతింప । బాపురే మా యయ్య - భళిభళి యనుచు
గోపాలరాజు బే-ర్కొని చూచి మెచ్చి । యభుకు జొక్కును లేక - ఆహవభూమి
తెలుఁగు బిజ్జలుమాడ్కి - తెగువతోజొచ్చి । మొనసి కందనవోలు - ముందరియెల్ల
మునుమున్నె విడిపించి - మోహరంబైన । బలు దునేదారుల - భంజించి వైచి
పొలుపొంద గండేభ-ముల నుగ్గుజేసి । పొదలు గరీజుల - పొం గణగించి
యెదురు పఠాణీల - నెల మట్టాడి । చెలరేగి యలసి వ-జీరుల జిదిమి
కల దక్కిణీల చీ-కాకు గావించి । డేరీజు రాళ్ళన్ని - తెగ నరికించి
కోరి బండారముల్ - కొల్లలాడించి । తనపేరు వారి కం-టనవోలె కోట
యనురాగమున జొచ్చి - యా రాజుచేత । మెచ్చులు గైకొని - మేదినీపతుల
నిచ్చ మెచ్చులు చూచి - నృపులలో నితఁడె । గెలుపుల రాజని - కీర్తించి పొగడ
విలసిల్లి రణకేళి - విహరించె నెలమి."

ఈ కర్నూలు యుద్ధమున 70 వేల ఆశ్విక సైన్యములతో మహమ్మదీయ సైన్య మెదిరించినను, దానిని పారద్రోలి రని బాల భాగవతములోని యీక్రింది పద్యము నుడువుచున్నది.

"గబ్బుల్ డెబ్బదివేవు రాశ్వికులు వే । డ్కన్ గొల్వఁగాఁ గిన్క పె
న్మబ్బుల్ గప్పఁగ గందవోలు కొను వే । డ్కం జుట్టు ముట్టన్ సవా
బిబ్బీ నుబ్బణఁగించి తోలె నరిరా । డ్భీముండు లంకాసర
ణ్యబ్బంద్రాభుఁడు బుక్క భూవిభుని రా । మాధీశుఁ డాహాయనన్॥"

ఈయన తర్వాత నితని కుమారుడగు తిప్పభూపతి II రాయల సామంతపాలకులలో నొకడుగా బ్రసిద్ధికి వచ్చెను.

రావెళ్ళ తిప్ప భూపాలుడు II.

ఈ తిప్పనృపాలుని కాలములో గూడ యాదవాని దుర్గమును తిరిగి పట్టుకొనుటకై తురుష్కులు ప్రయత్నించినట్లు కన్పడును.

రాయల పక్షమున నిలబడ్డాడు సాహసించి తన పరాక్రమమును జూపి, వారి నోడించి జయలక్ష్మిని చూరగొనెను. ఈ విషయము సౌగంధిక ప్రసవాప హరణములో నిట్లు వర్ణింపబడియున్నది.

"అతని తనూభవుం-డగు తిప్పనృపతి । కుతలాధి పతులు మి-క్కుటముగా నెంచి
ధరణి పేరైన యా-దవని దుర్గంబు । సురత్రాణి లగ్గగా-చూరలాడించి
తగువజీరుల దునే-దారుల జంపి । పొగరు తురుష్కుల-పోనీక ద్రుంచి
కలపా లెగాండ్ర చీ-కాకుగాఁ దరిమి । చెలరేగి జయలక్ష్మి-చేకొని వచ్చి
చల్లఁగా నల హరి-శ్చంద్రనిలీల । నెల్ల మహీస్థలి-నేలుచు నుండి".

ఈయనకు వెంగమాంబ యను సతీమణివలన లింగనృపాలుడు జన్మించెను. ఈతడు పాల్గొనిన ఆదవాని దుర్గ యుద్ధములో అళియ రామరాయల (కృష్ణదేవరాయల అల్లుడు) తండ్రియగు తిమ్మరాజు గూడ పాల్గొని సాధించినట్లు బాలభాగవతములో వ్రాయబడి యుండుటవల్ల, నాతని కీ తిప్పభూపాలుడు సహాయుడై యుండునని చరిత్రకారులలో నొకరగు శ్రీ కె. యీశ్వరదత్తుగారభిప్రాయ పడుచున్నారు 1♦. అళియ రామరాయలు పాల్గొనినట్లుగూడ వసుచరిత్రమున గలదు 2♦. అందుచే నీయుద్ధము ప్రసిద్ధిగలది.

ఈరామరాయలకు "ఆదవేని దుర్గాపహారుడ"ను బిరుదున్నట్లును, దాని నాతడు గెల్చినట్లును రామరాజీయములో గూడ వ్రాయబడియున్నది. ఇట్టి మహాయోధులకు రణరంగమైన ఆదవాని (ఆదోని)లో తన పరాక్రమమును గన్పరచి యితడు పరిభువుల మన్ననల నందెననుట స్పష్ట పడుచున్నది.

1♦ ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక. సంపు-25-6 సం॥

2♦ "సీ॥ పట్టాభిషేక విపర్యయంబున బ్రోలు, వెడలి ప్రియానుజుల్
వెంటనడువఁ । జిత్రకూటాఖ్యఁ జెలఁగు పెన్గొండ సాంద్ర హరిద్వ్యపేంద్ర
నాదవని జెందిll"

రావెళ్ళ లింగ భూపాలుడు.

రెండవ తిప్పనృపాలుని పుత్రుడగు నీతడు చాల ధర్మాత్ముడని పేరు జెందెను. ఈయన భార్యపేరు సిద్ధాంబ. ఈమె నరాధ్రుల పర్వతాలను పసిద్ధ కమ్మవంశజుని కుమార్తె. ఈ లింగ నృపాలునికి కొండభూపతి, అయ్యపరాజను కుమార్తె జనించి పసిద్ధికివచ్చిరి. ఈయన క్రీ. శ. 1510 వ సంవర పాంతీయుడుగా గన్పడుచున్నాడు. ఈయన శౌర్య విశేషములు తెలియుట లేదు.

రావెళ్ళ కొండ భూపాలుడు.

రావెళ్ళ లింగనృపాలుని పుత్రులలో నొకడగు నీయన మిక్కిలి పరాక్రమశాలిగా గన్పడు చున్నాడు. ఈయన కనేక బిరుదములను రాయ లొసంగెను. అవి యన్నియు నాతని యుద్ధయాత్రలకు మెచ్చుకొని యొసగబడినవిగనే గన్పట్టును. సౌగంధిక ప్రసవాప హరణమున నితని బిరుదములన్నియు నీక్రింది రీతిని వ్రాయబడినవి.

"ఆ కుమారుల లోన - నహిత రాజన్య, భీకర శౌర్యుండు - భీమ బలుండు
బలభేది విభవుండు - పట్ట బెనుగంటి, బల శిలాటంక శుం - భత్పాండ్య రాజ్య
పుర హలకలోల - భువన భేతాళ, పరసైన్య భైరవ - భళ్ళాణ రాయ
గండోగ్ర జగనొబ్బ - గండ ప్రచండ, గండర గండ వి - ఖ్యాత కేళాది
రాయ చౌరాశి దు - ర్గ విభాళ చటుల, గాయ గోవాళ ర - క్తచ్ఛత్ర బసవ
శంకర నిశ్శంక - శౌర్య హం వీర, కంకణ హస్త సం - గడి రక్షపాల
శత్రు మహీనాథ - సముదయాకార, చిత్రితాంగద భీమ - సింహ తలాట
నర శౌర్య ముఖ్య నా-నాభవ్య బిరుద, భరితుండు కొండ భూ-పాల శేఖరుఁడు".

దీనినిబట్టి పాండ్యదేశమునకు రాయలతో యుద్ధయాత్ర నొనర్చి యచట పశంసింప దగినట్లుగా నితడు చూపిన పరాక్రమమునకు మెచ్చుకొని రాయలు భేతాళ బిరుద మిచ్చినట్లు కన్పడును.

ఏదులశాహియను మహమ్మదీయ పాలకుడు (బీజపూరు సుల్తాను) మానవపురి కడకు వచ్చి ముట్టడించి నప్పుడీ కొండభూపతి చాల పరాక్రమమును జూపినట్లు సౌగంధిక పరిసవాప హరణములోని యీ క్రింది భాగము తెలుపుచున్నది.

"పొదలుచు మానవ - పురి చెంతఁజేరి, వదరు నేదులశాహి - బలముల మీద
తేజీని చేసల్ల - ధేయని నూకి, యాజి రంగము జొచ్చి - యహిత సైన్యములఁ
గకవికల్ గావించి - గద్దించి నరకి, ప్రకటించి తనపేరు - వాసి పోనీక
ఉరుటు రేవంతుల - నొరయు వజీర్ల, పొదలు దునేదార - పుడమిపైఁ గూల్చి
హత్తి వెంబడి వచ్చు - నవనీశు లెల్ల, తత్తరంబున వెన్క - దండముల్ వెట్ట
నిరుమొ నల్ నఱికిన నేదిక్కు గన్న, ధర డొలి యాడెడు-తలలు పైనెగసి
పడెడి కండలుబెట్టువారు రక్తములు, పొడియైన యెముకలు-పొలియురాహుతులు
గలిగి యెపెప్పెడు మహా కదన రంగమున, నళుకు బెళుకునులేక-అని జేయువేళ
వేయారు వెడగాడి-వీపున వెడలు, గాయముల్ మణి పద-కంబులు గాగ
వెక్కసంబున మొన-విరిగిన యలుగు, లక్కసంబున తార-హారముల్ గాగ
పెనగొని మెడవ్రేలు-ప్రేపుల సొబగు, తనర నుత్తర జన్మదంబులు గాగ".

అళియరామరాయల తండ్రి గూడ సీయుద్ధములో నున్నట్లు బాలభాగవతమునగలదు •. ఇట్టి వీరాగ్రేసరుడు రణభూమికి వెడలు నప్పుడు పెండ్లికొడుకువలెనే యీక్రింది వైభవముతో బోవుచు వచ్చెనట.

"బలువిడి చతురంగ - బలముల తోడ, వలనొప్పు బహు వైభవంబుల తోడ
కర వర దీప్తుల - కరవాలు బూని, సరిలేని చికిలి ప-చ్చల బాకు బట్టి
కరకు కెంపుల బాషి-కంబు ధరించి, తరలక కరపీర-దామముల్ దాల్చి
సిరిగల్గు రత్నాల - సింహలలాట, బిరుదాంకములు జాల-పెంపొంద జవన

• "రాజచంద్రుఁడు రామరాజు తిమ్మయ్య.....
కడిమిమై మానువ-కడరణక్షోణి, గడుసరి నేదుల ఖాను జయించె
విక్రమంబున నాద-వేని దుర్గంబు, విక్రాంతు లెన్నవే-వేగ సాధించి
.....మానువకడ సవాబూని పోరనుబరా
జయము నొందించెనే-శౌర్యశాలి". పద్యబాలభాగవతము.

తురగంబుపైనెక్కి - తోరంపు వేడ్క, సరసులు వీరసే-సలు జల్లుచుండ
గొప్ప యెట్టని పట్టు-గొడుగుల నీడ, నొప్పు చుందురు కావి-యుల్లెడక్రింద
చెలువొందు జయలక్ష్మి-చేకొనువరకు, కులుకుచు జనుపెండ్లి-కొడుకు చందమున".

రాయలు బీజపూర్‌పై ముట్టడిని 1512-20 సంలలో నొనర్చి యుండుటవల్ల నీ మధ్యకాలమునసే కొండభూపతి పాల్గొనిన మానవ పురి యుద్ధము జరిగియుండును.

రావెళ్ళ అయ్యపనాయకుడు II.

ఈయన కొండనృపాలుని సోదరుడు. ఇతనికి "సాహస విక్రమార్కుడు, వరవీరకోలాహలుడు, చెంచుమలచూరకారుడు" మున్నగు బిరుదములు గలవు. వీనిని బట్టియే యీ వీరాగ్రేసరుని శౌర్యమును గ్రహింపవచ్చును. ఈయన భార్యనేపు వెంగమాంబ. ఈమె యందీతనికి కొండ భూపాలుడు జన్మించెను.

ఈ అయ్యపనాయడు అళియ రామరాయల కాలములోని వాడైయుండి యాయనకింద నొక పాలకుడుగా నున్నట్లే, క్రింది ద్విపదవల్ల దెలియుచున్నది.

"బలియుఁడౌ కొండభూ-పాల సోదరుఁడు । విలసితసాహస-విక్రమార్కుండు
గురుతర వర వీర-కోలాహలుండు । వరభవ్య గాంగేయ-వర్ణ కేతనము
నరసుతుఁ డయ్య ప - నాయకేంద్రుండు । రాజిల్ల వెలయు-కర్ణాటశ్రీరామ
రాజదత్తకిరీట - రమ్య భూషణుఁడు । మనసి జాకృతి చెంచు-మల చూరకాఁడు".

దీనిని బట్టి అయ్యపనాయడు క్రీ. శ. 1542-65 సంల మధ్య కాలపు వీరపురుషుడని గ్రహింపవచ్చును.

తిరుమణికోటపాలన—రావెళ్ళ లింగ నృపాలుడు II.

ఈయన రావెళ్ళకొండ భూపాలుని పుత్రుడు. తండ్రి తాతల వలెనే యితడు మిక్కిలి కీర్తి నొందినవాడు. ఇతడు కవీశ్వరుల నాద

రించెను. ఈయన సాయపనాయని అనంతకృపాలునికి శ్రీరంగ మాంబ యందు జనించిన భాస్కరాంబ యను సతీమణిని వివాహ మయ్యెను. ఈతడు తిరుమణికోట రాజధానిగ బాలించుచు వచ్చెను. అప్పుడబ్దుల్ పాదుషాహ తన సైన్యముతో కోటను బట్టుకొన రాగా, నాతని ససైన్యముగ జయించి, దళవాయి యగు వెంకటరాయల వారి మెప్పుంది, పెనుగొండకు ఖైదీలను తీసికొని వెళ్ళు త్రోవలో దయదలచి వారలను విడిచి రక్షించిన ట్లీకవి కృతినొందిన సౌగంధిక ప్రసవాపహరణ గ్రంథమునందే తత్గ్రంథకర్త యగు రత్నాకరం గోపాలకవి యిట్లు వర్ణించు చున్నాడు.

"తిరుమణి కోటలో - స్థిరముగ నిలచి । పరవీర దుర్గముల్ - పట్టణంబులును
నదలించి బెదరింప - నావార్తదెలసి । పొదలు సుల్తాని య-బ్దులు పాదుశాహ
చతురంగబలములు సంరంభులగుచు । ధృతిమీరగా నలు - దిక్కుల గ్గమ్మి
యుదయాస్త మయముల-నురిమినలంగ । ఎదిరించి నరికి మ-హోగ్రశౌర్యమున
డాబాలపైబడి - డాగులు చేసి । జీబులు బలసిన - సేనల దునిమి
మన్నీలడొరల సా - మంతుల దునిమి । వన్నెకునెక్కు రే - వంతుల దునిమి
యాలంబులో జొచ్చి - యఖిల శాత్రవుల । దోలి పెన్గొండకు-దోవలు చూపి
కురువీర బలముల - గూల్చిన యట్టి । నరుడీ విభుండని-నరనాథు లెంచ
గదిసిన శత్రువుల్ - గళవళ మంద । జెదరి పోవగలేక - జేతులు మొగిచి
కావుము బసవశం - కర బిరుదాంక - ప్రోవుము బెళగంటి - పురిశిలాటంక
శరణు గండర గండ - శత్రువిభాళ । కరుణించి రక్షించు - గాయ గోవాళ
కీర్తించెదము మిమ్ము - కేళాదిరాయ । యర్థుల మన్నింపు - మర్థి వేడెదము
అని వేడుకొనిన - దయా దృష్టిజూచి । తనర వేడ్కల ధర్మ - ధార వట్టించి
సమరంబు చాలించి - చయ్యన మరలి.....॥".

ఈయన బిరుదావళి యంతయు పైపద్యములందు స్పష్టముగ నున్నది. ఇందు గొన్ని బిరుదులు పారంపర్యముగను, మరికొన్ని నూతనముగను వచ్చినట్లు కన్పడు చున్నవి. ఈయనకు రామభద్ర నృపాలుడను కుమారుడు జనించెను.

ఈయన యొనర్చిన యుద్ధ కార్యములకు మెచ్చుకొని నరపతి యనేక రత్నభూషణములను, కరితురంగాదులను బహూకరించె ననియు, సింధురా జుత్తమ గజములు బూన్చిన శకట మిచ్చెననియు, సౌరాష్ట్ర నృపాలుడొక రత్నహారము నిచ్చెననియు సౌగంధిక ప్రసవాప హరణములోని గూఢ క్రింది ద్విపద భాగమువల్ల దెలియ గలదు.

"నరపతి దత్తనా - నారత్నభూష, కరి తురంగ శతాంగ - ఘనభాగ్య మేర
సింధు రాజార్పిత - సింధురచిత్ర, సైంధవ బంధుర - స్యందను మేర
సౌరాష్ట్ర నృపదత్త - సలలితరత్న, హారునిపేర దీ - నావను మేర॥"

ఈయనకు గల బిరుదులలో అశ్వారేవంత, రణధీరఘుంటా నిరాతంకమల్ల, ప్రణుత సింహలలాట, పరబలభీమ, చలమ్ర్తివర గండ, ఆదవనిదుర్గగర్వవిభాళ, హత్తుమువ్వర గండ, హార్యక్ష శౌర్య, భగ్నోలురాయ, మున్నగునవి గూడ కానవచ్చుచున్నవి.

ఈతడు జయించిన అబ్దుల్ పాదుషాహా సైన్యము గోలొ్కండ రాజ్యమును క్రీ. శ. 1611-72 సంll ల మధ్య పాలించిన అబ్దుల్లా కుతుబ్షా యను వానిదే గాని వేరు గాదు. వెంకటపతిరాయలవారి కాలములోనే యీ యుద్ధము జరిగి యుండుటవల్ల నిది క్రీ. శ. 1611-14 సంll ల మధ్య జరిగి యుండె ననవచ్చును. అందుచేత నీతడు దాదాపు క్రీ. శ. 1586-1614 వ సంll ల మధ్యప్రాంతమున వీరవిహారము సలిపిన యోధాగ్రేసరుడనియు దలప వచ్చును. ఈ వీరాగ్రేసరుడు కవితాపోషకుడై సౌగంధిక ప్రసవాప హరణమును గ్రంథమును రచింప జేయనిచో నీ రావెళ్ళవారి చరిత్రము మన కగమ్య గోచరమై యుండును. ఈయన యాస్థానమున రత్నాకరం గోపాలకృష్ణకవి యను నతడాస్థాన కవీశ్వరుడుగా నుండెను. ఆతడే యీగ్రంథమును రచించి యీ నృపాలునకు కృతి నొసంగెను.

రావెళ్ళ కొండ పాలుడు II.

ఈయన రావెళ్ళ రెండవ అయ్యపనాయకుని కుమారుడు. ఇతడు చాల దయాశాలి యని కీర్తి వహించెను. యుద్ధములలో తారసిల్లి పారిపోవు శత్రురాజులను కూడ నీతడు తగిన మర్యాద మన్ననల జేయుచు కీర్తి వహించెనట. ఈయనకు రామభద్ర నృపాలుడు, తిమ్మభూపతి యను నిర్వురు కుమార్లు జనించిరి.

రావెళ్ళ రామభద్ర నృపతి.

రెండవ కొండనృపాలుని పుత్రుడగు నీతడు చాలిధర్మాత్మ్మడనియు దన తల్లి దండ్రుల యొక్కయు తాతల యొక్కయు కీర్తి నినుమడింప జేసినట్లుగా వర్ణింపబడి యున్నాడు, గాని యీతని చారిత్రక విశేషములు దెలియుటలేదు.

రావెళ్ళ తిమ్మభూపాలుడు.

ఈయన రామభద్ర నృపతికి సోదరుడు. ఈయనకు చౌషష్టి విద్యల యందు ప్రవీణత గలదనియు, మిక్కిలి వీరాగ్రేసరుడనియు సౌగంధిక ప్రసవాప హరణములోని యీక్రింది ద్విపదవల్ల దెలియుచున్నది.

"ఆరామభద్ర నా - యక సహోదరుఁడు, సార బలోద్దండ - సాహసాంకుండు
హారచౌషష్టి వి -ద్యా ప్రవీణుండు, ఘోర మదారి సం - కుల ఖేదనుండు
ధీరుండు తిమ్మ ధా-త్రీ కళత్రుండు, ధారుణి వెలసె స - త్కవులు నుతింపఁ॥"

ఈయన పెనుగొండ రాజధానిగా నేలిన శ్రీరంగరాయల సామంతుడై యుండును.

ఉదయగిరిపాలన—రావెల కోనేటి చినతిమ్మానాయడు.

ఈయన ఉదయగిరిసీమ పాలకుడుగా శా. శ. 1504 వ (క్రీ. శ. 1582 వ) సంవత్సర ప్రాంతములో నుండెను. ఈయన తండ్రి

పేరు తిరుమలయ్య. తాత రాచెలకొంటి నాయకుడు. ఈతడు కోవూరు తాలూకా విడవలూరు గ్రామములో పోలేరమ్మమిట్టపై వ్రాయించిన శాసనమును బట్టి చూడగా, నితడు నూటి కుంటల భూమిని దానమొనర్చినట్లు కనుపడును •1. ఈయన తండ్రి తాతలు కూడ ఉదయగిరిసీమను పాలించుచు వచ్చినట్లు తోచు చున్నది. ఇతడుగూడ మొదటి శ్రీరంగరాయల సామంతుడై యుండును.

పొదిలసీమపాలన—రావెల తిరుమలనాయనింగారు.

ఈయన క్రీ. శ. 1575 వ సంవత్సర ప్రాంతములో పొదిలసీమలో నొక పాలకుడుగా నుండెను. ఈయన తండ్రిపేరు తిప్పానాయనిం గారు. ఈ తిప్పానాయనింగారు మఱియొక తిప్పానాయని కుమా రుడు. ఈయన వ్రాయించిన శాసన మొకటి నెల్లూరిజిల్లా ఈగల పాడు గ్రామములో నున్నది. ఈయనగూడ శ్రీరంగరాయల సామంతుడుగా గన్పడుచున్నాడు. ఈయన తండ్రి తాతలుగూడ పొదిలసీమను పాలించుచు వచ్చిరి. ఈయనకు పొదిల, తుమ్మలూరు గ్రామములలో నాయంకర మున్నట్లతడు వ్రాయించిన శాసనములో వ్రాయబడినది. అందుచే నిత డాకాలమున నొక సేనాధిపతి యని తలపవచ్చును. ఈయన సేనాధిపతిగా నుండుటయేగాక, నచ్చటి శ్రీ సంగమేశ్వరస్వామికి తనకు చెల్లుబడి యగుచుండిన నాయంకర ములోని పుట్టెడు భూమిని దానమిచ్చి ఖ్యాతిగాంచెను •2.

రావెళ్ళ ముద్దునాయకేందుడు.

ఈయన రావెళ్ళ లింగభూపాలుని సోదరుడు. ఇతడు కోటపాటి మాకానసీందుని కొమార్తె యగు తిరుమలాంబను వివాహ మాడెను. ఈతడును, యీతని మామగారగు మాకరాజును తంజా

•1. N. I.; n/124. •2. N. I. P/19.

వూరు పాలకుడగు రఘునాథ నాయకునకును గొబ్బూబ్బరి జగ్గరాజునకును తోప్పూరువద్ద క్రీ. శ. 1616 వ సం॥లో జరిగిన యుద్ధములో జగ్గరాజు పక్షమున నిలిచి యుద్ధమొనర్చి చివరకు యుద్ధమున నోడిపోయినట్లు కనబడుచున్నది. రఘునాథాభ్యుదయ నాటకములో "పారె మూకల వెంటబడి మాకరాజు" అని వ్రాయబడినది. ఇట్లే యీ ముద్దునాయకుడను మాదన్నగూడ పారిపోయెనని వ్రాయబడినది. ఈవిషయము తంజావూరు ఆంధ్రనాయక చరిత్రలోనున్నది. ఈయనకు వెంగభూపాలుడను కుమారుడు జన్మించెను.

రావెళ్ళ వెంగభూపాలుడు.

ముద్దునాయకేంద్రుని పుత్రుడగు నీ వెంగభూపాలుడు వెంకటపతినాయడనిగూడ ప్రసిద్ధినందెను. ఈయన చౌషష్టి విద్యాలయందు పరిపీణుడు. ఈయన పెనుగొండ రాజధానిగా నేలిన రెండవ వెంకటపతిరాయల సామంతులలో నొకడుగా గన్పడుచున్నాడు. ఈయన దేవతాభక్తి తత్పరుడు. ఈయనవద్ద రావుల వెంగళప్పయను నత డొక సామంతుడుగా నుండెను. వీరన్న కనుపూరను గ్రామము నితడు రావుల వెంగళప్పకు అమరంగ్రింద నియ్యగా, నతడాగ్రామ సుంకముల నచటి శ్రీ విశ్వేశ్వరస్వామికి దానమిచ్చి శా. శ. 1538 వ సం॥లో శాసనము వ్రాయించెను •. ఈతడుగూడ తన తండ్రితోపాటు తోప్పూరుయుద్ధమున బాల్గొని రఘునాథనాయకుని సైన్యములచే నోడింపబడెనని విజయనగర చరిత్రాధారములను గ్రంథము (పుటలు 249–290) వల్ల దెలియుచున్నది.

రావెల వెలిగొండ వెంకటాద్రి.

ఈయనగూడ నొక యోధాగ్రేసరుడు. క్రీ. శ. 1616 వ సం॥ర వ్రాంతీయుడు. తంజావూరు నాయకరాజులు పాలించిన కాల

• N. I. n/130.

ములో నిత డొక యుద్ధమున మట్ల అనంతభూపాలు నెదిర్చి తన పరాక్రమమును గన్పరచి తుద కా రణరంగమున వీరస్వర్గ మలంకరించినట్లు విజయనగర చరిత్రాధారము లను గ్రంథము (పుటలు 240–290) వల్ల దెలియుచున్నది.

రావెళ్ళ పాపారాయనింగారు.

ఈయన క్రీ. శ. 1660 వ సంవర ప్రాంతీయుడు. ఆ కాలము నకు నారికట్లసముతు మహమ్మదీయ పాలనక్రిందికి వచ్చెను. అప్పుడు గోల్కొండను నవాబు అబ్దుల్లాకుతుబ్షా యను నతడు పాలించు చుండెను. ఆతని తాబేదారులలో నొకడగు హాజరత్ షేకు నాంకానుసాహెబా రికట్ల ప్రాంతమునకు పాలకుడయ్యెను. ఆతని వద్ద నీ రావెళ్ళ పాపారాయనింగా రొక యిజారాదారుగా పేరు వహించి యా సమితిలోని బడుగులేరను గ్రామమును కొని యందలి 45 కుచ్చెళ్ళ భూమి నొక కండ్రెకగాజేసి, దానికి పట్టాభిరామపుర మని పేరుబెట్టి, అగ్రహారముజేసి దానిని శా. శ. 1582 వ సంలో చంద్రగ్రహణకాలమున శ్రీ వేంకటాచలపతిస్వామి కర్పించి శాస నము వ్రాయించి కీర్తిజెందెను.

రావులవారు – రావుల వెంగళప్ప.

వల్లుట్ల గోత్రీకులగు రావెళ్ళవారి వృత్తాంత మింతవరకు దెలుపబడినది. రావులవారను పేరుగలవారు లోకపాలగోత్రీకులుగా కమ్మవారిలో ప్రసిద్ధికి వచ్చిరి. క్రీ. శ. 1617 వ సంవర ప్రాంతములో రావుల వెంగళప్ప యను నత డీవంశమున బ్రసిద్ధికివచ్చి రావెల వెంకటపతినాయనింగారికి సామంతుడుగా నుండెను. ఈ వెంగళప్ప తండ్రిపేరు వెంకటప్ప. తాత వెంగళప్ప. రావెల వెంకటపతినాయ నింగారీయనకు నెల్లూరిజిల్లాలోని వీరన్నకనుపూరను గ్రామమును

అమరంగా నొసంగెను. ఇత డా గ్రామపాలకత్వము వహించుటయే గాక శా. శ. 1533 వ సంll లో నా గ్రామసుంకముల నచటి విశ్వేశ్వర స్వామికి దానమిచ్చి యొక శాసనము వ్రాయించి కీర్తివహించెను.

సర్వేపల్లిసీమపాలన – రావుల వేంకటాద్రి.

ఈయన క్రీ. శ. 1645 వ సంll ర ప్రాంతపువాడు. ఇతడు రావెళ్ళ ముద్దుకృష్ణప్పనాయనింగారికి సామంతుడుగా పనిచేయు చుండెను. అందుచే నీయనకు నెల్లూరి జిల్లాలోని సర్వేపల్లిసీమ యందలి కోడూరు గ్రామము సమరముగా నొసంగబడెను. ఈత డాగ్రామమున నొక ధర్మచెఱువును ద్రవ్వించి శాసనము వ్రాయించి ప్రసిద్ధికివచ్చెను •1. ఇంక నాతని శాసనములు నారికేళపల్లి, మడవనూ రను గ్రామములలో గలవట.

నల్లా గురవయ్య.

ఈయన శా. శ. 1539 వ సంll ర ప్రాంతీయుడగు ప్రసిద్ధపురు షుడు. ఈయన వేలూరివద్ద గల బావాజీకొండపై గల దేవాలయ ములలో గొన్ని దానములొనర్చి నాలుగు తెలుగు శాసనములు వ్రాయించెను. ఆ శాసనములన్నియు శిధిలావస్థలో నున్నందున నత డెట్టికార్యము లొనర్చెనో తెలియుటకు వీలులేకున్నది. ఈ శాసనములు పింగళి సంవత్సరము శా. శ. 1539 వ సంllలో వ్రాయ బడినవి •2. రాయవేలూరులో నితడు ప్రసిద్ధుడుగా నున్నట్లు పై శాసనములనుబట్టి మనము గ్రహింపవచ్చును.

కొండవీడు పాలకుడు వాసిరెడ్డి మల్లికార్జనుడు.

కొండవీట్టిసీమను కృష్ణదేవరాయల కాలములో పాలించినది వాసిరెడ్డి మల్లప్రభువు. కృష్ణాతీరమున కొండవీటిలో నితడొక దక్షు

•1. N. I. n/33. •2. S. I. I. Vol. 1. పుట 76.

ైన పాలకుడుగా చాటువులందున్నది. ఈయన పాలించు ప్రదేశమును మహమ్మదీయు లాక్రమించుటకురాగా, (అచ్యుత) రాయల వారు రావెళ్ళ వీరమల్లానాయని సైన్యములతో బంపిరి గాని యా యుద్ధములో నతడు చనిపోవుటయు, సీతడును, మహమ్మదీయ సేనాధిపతియగు సైోదరుజంగునుగూడ మరణించుటయు సంభవించెనట. 1529 ాంతమున నీయుద్ధము కుతుబ్షా సైనికులకు వీరికి జరిగియుండును ♦.

దూపాటిసీమ పాలన.

సాయపనేని సాయపనాయడు, వెంకటాద్రిలు.

ఈ సీమలో 533 గ్రామము లుండెనని లోకలురికార్డు వాల్యూం 33 ని బట్టి తెలియుచున్నది. శ్రీకృష్ణదేవరాయలు పాలించు కాలములో నీసీమను సాయపనేని సాయపనాయడు పాలించెను. ఇతడు 20 సం॥లు పాలించినట్లు చెప్పబడినది. గాని యీతని పాలవిశేషములు తెలియవు. విజయనగరపు యుద్ధపాళెములు 77 లో సాయపనేనివారి దొకటి. దీనికి 280 గుంటల వైశాల్యముగల ప్రదేశము కేటాయింపబడియుండెది.

1564 ాంతమున అళియరామరాయలు విజయనగర సామ్రాజ్యాధీశ్వరు డైయుండగా నీ సీమను సాయపనేని గంగపనాయడు పాలించుచువచ్చెను. దాదాపు 1589 నుండి యీయన కుమారుడగు వేంకటాద్రి రెండవ వేంకటపతిరాయలవారి సామంతుడుగా పాలించెను. ఈకాలపు విశేషములు తెలియవు.

సూర్యదేవరవారు.

సూర్యదేవరవారు క్రీ. శ. 1500 సం॥ర ాంతమునుండియు పులివర్రుసీమ 50 గ్రామములకు పాలకులుగా నున్నట్లు కనబడుచున్నది. ఇది యిప్పటి రేపల్లె తాలూకాలోనిది. వీరు తెలుగు

♦ వాసిరెడ్డి వంశ చరిత్రము.

చోడశాఖీయు లని లోగడ దెలిపితిమి. ఈ వంశీకులకు "ఒరయూరి పురవిహార, ఒరయూరి శ్రీపాదపద్మారాధక, పులియతలాటరాయ, గండభేరుండ, పులియమారోక్కలుగండ, గండరగండ, కరవాలభైరవ, రాజీవచూఅకార, విశాఖపట్టణ తలగుండుగండర, కటకహాన్నిబ్బర గండ, సప్తదివిచూఅకార, కదనప్రసంగ" మున్నగు బిరుదము లున్నట్లు కొన్ని చాటువులు తెలుపుచున్నవి. వీరికి వెండికోర తాంబూలమును, పమిడికోరశాసయు, కనకదండ అండలము, హను మంతుని ధ్వజమును గల్గియుండు మర్యాద యుండెడిదట. వీరిది విప్పర్ల గోత్రము. పులివట్టిసీమ వీరి పాలనములో వృద్ధినొందెను. ఇది సమతు అని లోకలురికార్డు నుడువుచున్నది.

సూర్యదేవర తిమ్మన్నపాలుడు.

ఈతడు పులివట్టిసీమ నేలుచు నందు రాచూరు, పేటేరు కోటలను గట్టించినట్లు చాటువులు తెలుపుచున్నవి •1. ఈయన కుమారుడగు ముసలయ నాయకుడు కృష్ణదేవరాయలు గజపతులతో బోరాడిన కాలములో జరిగిన ఆరట్లకోట యుద్ధములో బాల్గొనిన ట్లొక చాటువు చెప్పుచుండుటవల్ల నితడు దాదాపు క్రీ. శ. 1490 వ సంవత్సర ప్రాంతీయుడని చెప్పనచ్చును •2. ఈ వంశీకులలో గొందఱు వీరాగ్రేసరులు అత్తలూరు బయలున జరిపిన యుద్ధములో గజపతుల యేనుగులతో దలపడి పోరిరనియు, నాపోరాటము యేడుపగళ్ళు జరిగెననియు, నందు జయించినందుననే పైన నుడివిన మర్యాదలు శ్రీకృష్ణదేవరాయ లొసంగినట్లును వారి ప్రాశస్త్యవలన దెలియ బడుచున్నది. వీరి బిరుదములలో 'విశాఖపట్టణ తలగుండుగండర'

•1. "పులివర్తిసీమకు - భూపతిత్వము నంది । మేటి వదాన్యులై - మించినారు
పేటేరు రాచూరు - కోటలు గట్టించి । శత్రురాజులచేత - శరణు గాంచు."

•2. "గండరగండ నీ - ఘన తురంగము నెక్కి । ఆరట్లకోట పో - రాడునాడు."

యుండుటచే♦ వీరు గజపతితో బోరాడుటకై యా ప్రాంతముల కేగి నట్లు స్పష్టపడుచున్నది. తిమ్మనృపాలుడుగూడ పైయుద్ధములలో నుండియుండును. ఈయనకు యెట్టినృపాలుడు, ముసలయనాయకు డను నిర్వురు కుమార్తెల్ గలరు. కొండటి యెట్టిభూపాలు డీతని సోదరు డని తలంచుచున్నారు. తిమ్మనృపాలుడు వీరనరసింహా దేవరాయల సామంతుడై యుండును. ఈయన పైబిరుదుల గొన్నిటిని వహించినట్లు కనబడుచున్నది.

సూర్యదేవర యెట్టినృపాలుడు.

తిమ్మభూపతి తర్వాత ఘనివర్తిసీమ కితడే పాలకుడయ్యెను. ఆయనవలెనే యీతడుగూడ మిక్కిలి పరాక్రమశాలియై యుండెను. ఈయన తిమ్మనృపాలుడు ధరించిన బిరుదుల నన్నిటిని ధరించెను. ఈ వంశీకులకుగల బిరుదులలో "నడుమ నీ పెక్కండ్రునాయకుల నక్కెత్తురగండ, మహిమతో ఘోడికరవాలభైరవ, దుష్టగోపగోగుల మారివర్దన, దర్పితారాతి భూమకేతి, హితహేతి" మున్నగునవి గూడ గలవట.

ఈయన పేరిట గల యొక చాటు వీక్కింది విధమునన్నది:

"సీ॥ కల్పాంతరస్థాయి - గండభేరుండాంక, పటుఖర కరవాల - భైరవాంక
కుశలంబు విప్పర్ల-గోత్రాబ్ధి హిమధామ, శ్రీలందు పులియమా-ర్కులగండ
వినుత సత్కీర్తిచే - వెలయు గండరగండ, శుభమస్తు రాజీవ - చూతికార
కొమరొప్ప నభిమాన - ఘోడియ బిరుదాంక, లాలిత పులియత - లాటరాయ

అనుచు నిన్నును భూషింతు-రర్ధివరులు, పటువచోరూఢి నఖిలభూ-పాల సభల
గుణహార యెరయూరి - పురవిహార, భళిర సూర్యదేవర తిమ్మ -
ప్రభునియెట్టి.

సికి క్రమ మహారాజు పత్రిక 2-4-37 చూడుడు.

సూర్యదేవర ముసలయనాయకుడు.

ఈయన సూర్యదేవర తిమ్మనృపాలుని పుత్రుడు. ఎట్టి నృపాలుని యనంతర మితడు నలివర్తి సీమకు పాలకు డయ్యెను. ఇతడు ఆరట్ల కోటవద్ద జరిగిన యుద్ధములో బాగ్గొని శత్రువులను బారదోలి తన పరాక్రమమును గనుపఱిచె నని యీక్రింది చాటు పద్యము తెలుపుచున్నది.

"సీ॥ గండరగండ నీ - ఘనతురంగమునెక్కి, ఆరట్లకోట పో - రాడునాఁడు
కరవాల భైరవ - క్రైవాలు రుళిపింప, భీతిని పగతురు - బెదిరి చనిరి
పులియతలాటంక - జెలఁగి బల్లెంబెత్త, శరణంచు రిపులు హ - స్తమ్ములెత్త
విప్పర్ల సింహంబు - విల్లు చేబూనిన, నరివర్గములగుండె - లదరుచుండు
గీ॥ నేర్చినారలో కాకున్న - నిన్ను గదిసి, భుజసమగ్రత నెదిరించి - పోరదరమె
ప్రథననిశ్శంక సూర్యదే - వరశశాంక, తిమ్మభూపాల సత్పుత్ర - ధీపవిత్ర
నయ గుణోపేంద్ర ముసలయ - నాయకేంద్ర."

ఈ తిమ్మ భూపాలుడును, యెట్టినృపతి వహించిన బిరుదముల నన్నింటిని ధరించెను. ఈయను కృష్ణదేవరాయల పాలన కాలములోనివాడుగా గన్పడు చున్నాడు. అందుచే నితడు క్రీ. శ. 1520 వ సంవర ప్రాంతమువాడనవచ్చును. ఈయన యుద్ధమొనర్చిన ఆరట్లకోట యుద్ధము గజపతులకును, కృష్ణదేవరాయలకును జరిగినదై యున్నది. (L. R. 3 – ఆరట్లకోట కయభీతు) అల్లసాని పెద్దనమహా కవి రచితమైన యొక చాటువునంగూడ నీ యుద్ధమును గుఱించిన ప్రశంస గలదు. ఆపద్య మిట్లున్నది.

"సీ॥ రాయరావుతుగండ - రాచయేనుఁగువచ్చి, యారట్లకోట గో - రాడునాఁడు
సంపెట నరపాల - సార్వభౌముఁడు వచ్చి, సింహాద్రిజయశీ -
వెలగోలు సింహంబు - చేరి ధిక్కృతిఁగంచు, తల్పులగరుల
ఘనతర నిర్భర - గండపెండెర మిచ్చి, కూతురాయలకును

గీ॥ ఒడ లెఱుంగవొ చచ్చితో - యుర్వీదేవొ, చేరజాలక తలచెడి - జీర్ణమైతొ
కన్నడంబెట్లు సొచ్చెదు-గజపతీంద్ర, తెఱచి నిలు కుక్కసొచ్చిన-తెఱగుదోప."

ఈ వంశీకుల తర్వాత విషయము కొంతకాలము వరకు దెలియుటలేదు. కాని లోకలు రికార్డు, సంపుటము 41 పుట 471 లో నీవంశములోని నరసింహనృపాలుడు (చివరివాడు) పులిపట్టు సముతు 50 గ్రామములకు చౌదరీతనము చేయుచూ వచ్చినట్లుగలదు. లోకల్ రికార్డును విశ్వసించినచో, మొగలు పరిభుత్వ కాలములో నేర్పడిన చౌదరితనము దాదాపు క్రీ. శ. 1600 వ సంవత్సర ప్రాంతమునైయుండి యీ శతాబ్దినే యీ నరసింహనృపాలుని పాలన జరిగియుండును.

క్రీ. శ. 1600 వ సంవత్సరము నాటికే పులివట్టుసీమ రాచూరుకోట సహా వెలమప్రభువులకు జేరిపోయినట్లు కనుబడుచున్నది. ఇది 1565 తర్వాత నయ్యెను. ఈరాచూరు కోటలో సూర్యదేవరవారి బురుజొ కటి యుండెననియు, దానినిటీవల ప్రాంతపుమిండారులు తొలిచివేసిరనియు తెలియుచున్నది. క్రీ. శ. 1690 వ సంవత్సరములో ఔరంగజేబు యీ సామ్రాజ్యమును బాలించుచుండగా; హైదరా బాదునవాబుకు సేనాధిపతులగు దోహల్లాఖాను, భసరత్ ఖానను వారిద్దరు కొండవీటిసీమ పాలనమంతయు [illegible] రావుగారి [illegible]

కొందరు ప్రముఖులు.

ఏనుగుల చన్నానాయుడు: పెమ్మసాని తిమ్మనాయని బంధుడు. 1530 ప్రాంతీయుడు. ఇతడు గాండ్లపాడనే గ్రామం కట్టించి, యొక దేవళము నిర్మించెను. చల్లావారిపల్లెయొకటిగూడ నిర్మించెను. (తాడిపత్రి శాసనము.)

కిలారి తల్లయ్య: 1544 ప్రాంతీయుడు. కావలితాలూకా వక్కలగుంట, రావులగుంటలకు అధికారి. అచటి దేవునకు రెండు గ్రామములు కలిసి 10 గొర్ల చేను దానమిచ్చి పేరొందెను.

(N. I. K. 25)

అమ్మనబ్రోలుసీమ పాలన.

సూరనాయని తిమ్మరుసయ్య: 1511 ప్రాంతీయుడు. అమ్మన బ్రోలుసీమలో కొచ్చర్లకోట, గోనుగుంట్ల మున్నగు గ్రామములీయ్యగా నాయంకరముక్రింద నుండెను. ఇతడిచట పాలకుడు. కృష్ణదేవ కాలమువాడు. గోనుగుంటలో అనుదేశ్వరస్వామికి శాసనము వ్రాయించెను.

కూర్రపాటి గోపినీడు:

శి వా సన

చల్లా వీరమనాయడు : సాళువ నరసింహరాయల పాలనలో నాతని సామంతులలోని జగతాపి కంచిరాజువద్ద నొక యధికారిగా నుండి 1456 లో అచటి చెన్న రాయస్వామికి భూదానమిచ్చెను ♦1.

యెనుముల తిమ్మానాయడు : 1517 ప్రాంతీయుడు. తండ్రి పేరు నారప్పనాయడు. పగడాలకోటదగ్గిర హనుమంతాలయమున నొక శాసనము వ్రాసెను. బెజవాడ మల్లికార్జునస్వామికి భూదాన మిచ్చెను. పగడాల దేవుని భూములను సర్వమాన్యముచేసెను. తెనాలి తాలూకా అంగలకుదురు గ్రామంలో గోపీనాథస్వామికి భూదాన మిచ్చి శాసనము వ్రాసెను. ఇతడు శ్రీకృష్ణదేవరాయల కార్యకర్త లలో నొకడుగా గన్పడుచున్నాడు ♦2.

చదలవాడ రామానాయడు : 1521 ప్రాంతీయుడు. వేల్పు నూరు వాస్తవ్యుడు. అచటి రామేశ్వరునకు ఆలయం కట్టించి కొంత భూమినిచ్చి శాసనము వ్రాసెను ♦3.

అన్నమనేని చినతిమ్మయ్య : మోసలగ్రామములో కేతవరపు కోట గోపాలకృష్ణస్వామి కీతడు భూదానమిచ్చి 1521 వ సంలో పేరొందెను ♦4.

ఉప్పలపాటి తిమ్మానాయడు : 1530 ప్రాంతీయుడు. ఇతడు భట్టిప్రోలు ప్రాంతమున నొక యధికారిగానుండి యీ సంవత్సరమొక దానశాసనము వ్రాసెను ♦5.

చిరుమామిళ్ళ పెద్దనన్నపాలుడు : ఈయన శ్రీకృష్ణదేవ రాయలవద్ద గజసైన్యాధికారిగా నుండి యీయనచే మన్నన లందుచు వచ్చెను. ఈవిషయ మీవంశములోని పాపయ్య

♦1. L. R. Vol. 18 ♦2. L. R. Vol. 15 of 16 & A. R. No. 634 of 21
♦3. A. R. No.. 573 of 15. ♦4. L. R. Vol. 12. ♦5. L. R. Vol. 14.

వ్రాయించిన శకుంతలాపరిణయములో నీక్రింది పద్యములలో చెప్పబడినది.

కం॥ పెద్దనగారావేలుపు - బెద్దనగారాతిభాతి ధృతవైభవుఁడై
పెద్దనగారాజూరుల - పెద్దనఁగారాచమెచ్చు బిరుదముడెచ్చెన్.

ఉ॥ సన్నుత కృష్ణరాయ నృపసత్తము చిత్తము రాఁజరించుచున్
మన్ననమీరి భూరి బహుమానముగా గజరాజరాజిఁ గై
కొన్న ఘనుండు పైడికులగోత్ర పవిత్రచరిత్రుడౌర పె
ద్దన్న సిరుల్ పరుల్ పొగడ నక్కడ నిక్కడ నెక్కుడై తగన్.

ఈయన యాచార్య పరాక్రమాదులు కవి యిట్లు వర్ణించుచున్నాడు.

సీ॥ మహిమ నేటూరి యిమ్మడి తిర్మలకుమార సింగరార్యుల బ్రియశిష్యుడగుచు
నాచార్యపదభక్తి యాశ్రితావనరక్తి గల్గి శౌర్యోదార్య కలితుడగుచు
రాయల రాజకార్యములందు నిరతుఁడై ప్రాజ్యసామ్రాజ్య సంభరితుడగుచు
ధనధాన్యకటకమై తనయిల్లు వర్ధిల్ల ధాత్రీసురత్రాణ దక్షుఁడగుచు

గీ॥ నవని తవణించె తవణిహృద్యానవద్య పద్య గద్యావళీస్తవ్య భవ్య నవ్య
కావ్యసంభావ్య భీమసంగ్రామ విజయ బిరుదుఁడగు చిరుమామిళ్ళ పెద్దశౌరి

ఈయన కుమారుడు తిమ్మనృపాలుడు. ఈయనగూడ పరాక్రమవంతుడు. శకుంతలాపరిణయమున నీతడిట్లు చెప్పబడినాడు.

"ధరాధరాధరాహివర్య ధైర్యధుర్యవీట్కర
స్ఫురత్తళత్తళప్రభా ప్రభూతశాతహేతిచే
విరోధిరాడ్భిరోధ రాజి వీల హోక్కసల్పనౌ
స్థిరామరామరాగుఁడైన తిమ్మభూవిభుండనిన్."

ఈవంశీకులు వాసిరెడ్డి ప్రభువులకు బంధువులై కొండవీటి సీమలో నుండిరి.

పెమ్మసాని కొండయ్యనాయడు : 1587 ప్రాంతీయుడు. ఉప్పలపాటి పాలకుడు. అచటి పిడికిటి మాదినేడనే కమ్మకులస్థుడు

చెరువు త్రవ్వించగా దానికి గొంత భూదానమిచ్చెను. ఈయన తండ్రి పెగతినీడు.

పిడికిటి మాదినీడు : ఉప్పలపాటి వాస్తవ్యుడు. తండ్రి ముమ్మయ్య. తాత మాదినేడు. మాదినేడు చెరువును త్రవ్వించి శాసనము వ్రాయించెను ♦1.

గింజపల్లి అన్నమనాయడు, అబ్బినాయడులు : గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు వాస్తవ్యులు. 1528 ప్రాంతీయులు. వీరితండ్రి పోతినీడు. అన్నమనాయ డచట గండేశ్వరదేవాలయము గట్టించగా సోదరుడు ముఖమంటపము గట్టించెను. అది దానోజను సుతాది కట్టెను ♦2.

రావి కొండానాయనింగారు, రామినాయనింగారు : ఒంగోలు ప్రాంత పాలకులు. సదాశివరాయల కాలములో వీరు ఒంగోలు ప్రాంతమున అధికారులుగానుండి, పొందూరుగ్రామ మచటి తిరువెం గడదేవునికి దానమిచ్చి శాసనము లిఖించిరి. ఈదానము తాళ్ళపాక తిరుమలయ్యగారికి పుణ్యమునకై చేసిరి. ఈతడు వీరికి గురువుగా కనబడుచున్నాడు ♦3.

గోళ్ళ చినరామ, పెదరామనృపాలురు : నన్నెనందల్, చంద్రగిరి పాలకులు. వీరిర్వురును అచ్యుతదేవరాయల కాలములోని సామంతులు. నన్నెనందల్ పురాధ్యక్షులు. తిరుప్పత్తూరుసీమ వీరి పాలనలో నుండెను. పెదరామప్ప యొకగ్రామము దేవునికిచ్చెను. వీరికి 'ఉపనూరిసింహ', కొదమనాయంకరగండ, స్వామిద్రోహరగండ' బిరుదములున్నవి. పచ్చకప్పురపు తిరువెంగళకవి యను భట్రాజుచే

♦1. A. R. No. 341 of 32–33. ♦2. A. R. No. 142 & 143 of 17 & L. R. Vol. 15. ♦3. N. I. O/113.

వీరు 'చొక్కనాథచరిత్ర' మను ద్విపదకావ్యమును రచింపజేసిరి. దీనికి పెదరామనృపాలుడు కృతిభర్తయయ్యెను. ఇది యేడాశ్వాస ములగ్రంథము. ఇందలి చినరామప్పయు, పెదతిమ్మప్ప యనువారలు చంద్రగిరిరాజ్యపాలకులుగా తర్వాత నియోగింపబడగా వారచట తిరుపతి వెంకటేశ్వరస్వామికి 15 వేల శాసనములను తిరువీధి యుత్స వములకై యొసంగి శాసనము వ్రాయించిరి. ఇది 31-12-1540 తేదీ జరిగెను •4. చొక్కనాథచరిత్ర మిటీవల బ్రకటితమయ్యెను. అందలి యీక్రింది భాగములు గమనీయములు.

"అరుణాచలేంద్ర పూజామోదవిభవ, దరమించు నన్నెనందలి పురాధ్యక్ష
ప్రియబంధువనచైత్ర పిప్పాలగోత్ర, దయ సత్య దాక్షిణ్య ధర్మస్వరూప
తగమించు వ్యాసతీర్థ ప్రియశిష్య, సుగుణాఢ్య పరసతీసోదరచరిత
ఆయతోన్నతశౌర్య, డచ్యుతదేవ, రాయప్రతాప కార్యధురంధరుండ
అంచిత కొదమనాయంకరగండ, మించివర్తించు స్వామిద్రోహగండ
చేకొన్న నుపనూరి సింహధ్వజాంక, వాకిట చిన్నభూవరసహితుండ
బసవభూవర తపఃఫల సత్కుమార, వసుధగర్గిన కమ్మవంశ వర్ధనుడ
బాగొప్ప దిప్పమాంబాదలిగర్భ, సాగరసంభవ సంపూర్ణచంద్ర
చిరకీర్తియుతుడైన చిన్నరామప్ప, పురుషరత్నంబని బొగడంగమించి
లలితకీర్త్యభిరామ లావణ్యసోమ, విలసిల్లు పెదరామ విభవసుత్రామ
నరనాథ శ్రీ చొక్కనాథు సత్కృపను, ధరయేలు మాచంద్రతారార్కముగను."

పెదరామనృపతికి "అచ్యుతదేవరాయ లబ్రతాప దక్షిణ బాహుదండాంకుడ"ను బిరుదుగూడ కలదున్నది.

గ్రంథకర్త తాతయగు పచ్చకప్పురపు తిమ్మరాజును ఆతని సోదరుడగు అయ్యలరాజును విద్యావిశారదులై యుండి ప్రౌఢదేవ రాయలచేత పచ్చకప్పురపురాజని పేరొందిరట. తిమ్మరాజునకు తిప్పరాజును ఆతనికి గ్రంథకర్తయు జనించిరి.

• A. R. T. T. P. 244 లో భారతి విరోధి సంవత్సర ఆషాఢము.

కొందరు కార్యకర్తలు.

కమ్మవారిలో నీక్రింది కార్యకర్తలాకాలమున నుండిరి.

పచ్చా నైనారయ్య : 1536 సంll ర ప్రాంతీయుడు. అచ్యుత రాయల కాలములో పెద్దవటంసీమ పాలకుడగు సలకరాజు పిన తిరుమలయ్య దేవరాజువద్ద నుండిన యొక కార్యకర్త. పాణ్యంలో మల్లికార్జునస్వామి యాలయమువద్ద యజ్ఞశాలామండపము, ధ్వజ స్తంభము నిర్మాణమొనర్చి బంగారుపూత వేయించెను. గుండ్లమడ అగ్రహారములోని దేవాలయమువద్ద నొక ధ్వజము వేయించెను.

(L. R. Vol. 6)

గొడుగు భూమానాయడు : 1520 ప్రాంతీయుడు. శ్రీకృష్ణ దేవరాయలకు స్వేతచ్ఛత్రముబట్టు నొక యుద్యోగి. భూమేపల్లిని యేకభోగ సర్వమాన్యముగా నిచ్చి పేరొందెను.

(కవిజీవితములు.)

గొడుగు పాపినాయుడు : 1538 ప్రాంతీయుడు. అచ్యుతదేవ రాయల సామంతుడగు సలకరాజు పెదతిరుమలయ్య దేవరాజు కార్యకర్త. చెన్నూరిసీమ పాలకత్వము సల్పెను. 'స్వామిద్రోహర గండ' బిరుదము కలవాడు. నములుపాకలో కేశవాలయము నిర్మించి బావి, వనములువేయించి, యల్లమాంబాపురి నిర్మించి పేరొందెను.

(L. R. Vol. 14.)

వేముల చన్నమయ్య : సదాశివరాయల కాలములోనుండిన మహామండలేశ్వర తిమ్మరాజు కొడుకు పాపతిమ్మరాజువద్ద కార్య కర్త. తండ్రి వరదరాజు. తాత చెన్నమయ్య. ముత్తాత కూర్మయ్య. 1551 సంllలో గుండ్లకుంట గ్రామములో నొక భూదానమిచ్చెను.

(A. R. No. 360 of 32-33.)

దేవాభక్తుని కొండయ్య : 1553 ప్రాంతీయుడు. చేబ్రోలు వాస్తవ్యుడు. అచటి యధికారి. ఇతడచట కుమారస్వామి దేవళము కట్టించి పేరొందెను •1.

యేనుగుల కేశవనాయుడు : 1557 సంవర ప్రాంతీయుడు. సదాశివరాయలవారి కాలమున గుత్తిసీమపాలకుడైన మహామండ లేశ్వర రామరాజ తిరుమలదేవరాజయ్యవద్ద కార్యకర్త. తండ్రి తిమ్మనాయడు. కోడూరిలోని చెన్నరాయస్వామి కితడొక దాన మిచ్చినట్లు కనబడుచున్నది. (L. R. Vol. 37.)

అబ్బినేని వెంకన్న : క్రీ. శ. 1548 సంవర ప్రాంతీయుడు. మహామండలేశ్వర రామరాజు తిమ్మయదేవరాజు (ఉదయగిరి) కార్యకర్తలలో నొకడుగా నీతడు ప్రసిద్ధివహించెను. గూడూరు తాలూకా కృష్ణాపట్టణమున నీయన శాసనమొకటి కలదు.

సుంకర చెన్నరసు, పీతాంబరయ్యలు : చెన్నరసు. సదాశివ రాయల కాలములో ఆదవేని పాలకుడగు సిద్ధిరాజు శ్రీరంగరాయల వద్ద కెరబెళగుంట సుంకాధికారి. అచటి రాజరాజేశ్వరదేవుని అమృతపళ్ళకు దానమొసంగెను. పీతాంబరయ్య గూడ యాదేవునికి నందదీపారాధనకు నూనెకై దానమిచ్చెను. వీరిర్వురును 1560 ప్రాంతీయులు. (L. R. Vol. 23)

కంబాలపాటి మాదానాయుడు : యెర్రగుడి గ్రామ వాస్తవ్యుడు. 1565 లో నచటి రామేశ్వరస్వామి కితడు భూదానమిచ్చెను. (L. R. Vol. 41)

పెందోటిపాలకుడు - రావెళ్ళ ముద్దుకృష్ణమనాయుడు : ఈయన 1550 ప్రాంతీయుడు - పెందోటి ప్రాంత పాలకుడు - ఈయనవద్ద నియోగి బొప్పూడి వీరమరసు ఉండి పెందోటి గ్రామ చెరువు కుం

•1. S. I. I. Vol. VI No. 105.

టలు నిర్ణయించినట్లు L. R. 36 లో చెప్పబడినది. ఈయనపాలనా విశేషములు తెలియవు.

ఈరీతిగా కమ్మరాష్ట్రములో మొదట కాఘరముండిన కమ్మ వాసు క్రమ క్రమముగా విజయనగర రాజ్యములో దక్షిణ సముద్రము వరకును ఉద్యోగులుగను, హైతువర్గమువారుగను, సైనికులుగను వెడలి స్థావరము లేర్పరచుకొనిరి.

కొచ్చెర్లకోటసీమపాలన - శ్రీగిరిమండలము.

రాచెళ్ళ మల్లానాయడు : ఈకమ్మనృపాలుడు 1662 ప్రాంతీయుడు - వీరప్రతాప రామదేవరాయల సామంతుడుగా నితడు కొచ్చెర్లకోట సీమను పాలించుచువచ్చెను. ఈతడు ఆసీమలోని సింగరికొండ, బత్తెపాడు, అనే గ్రామాలు చెన్నరాయస్వామికి భూదానమిచ్చెను. ఈయన శ్రీగిరిమండల పాలకుడుగా చెప్పబడెను. (A. R. Nos. 423 of 23, 285 of 1905 & L. R. Vol. 13 P. 215)

దూపాటిసీమపాలన.

సాయపనేని గంగప్పనాయుడు : ఈతడు రెండవ వెంకటపతి రాయలవారి సామంతుడుగా దూపాటిసీమను 1614 ప్రాంతమున నేలెను. ఇతడు వెంకటాద్రి సుతుడు - గంగయ్య పౌత్రుడు. ఈయన త్రిపురాంతకదేవునికి ఆనంద సంవత్సరం (1614) లో గార్లదిన్నె, గుర్రపుశాల, చెన్నరాయనిపల్లె మున్నగు 4 గ్రామములను దానమిచ్చి శాసనములు వ్రాయించెను •. 1624 సంవత్సరంలో వీరరామదేవరాయల సామంతుడుగా సాయపనేని తిమ్మానాయడచట నుండెడివాడు. ఈతని యనుమతితో నాగిశెట్టి యనువాడు సిద్ధాపురమున గొన్ని దేవరలను ప్రతిష్ఠించి, కొన్ని మాన్యములిచ్చెను.

(L. R. Vol. 15; P. 321)

• A. R. No. 286 of 1905 & L. R. Vol. 47.

ఇతర ప్రముఖులు.

రావూరి చెన్నప్ప : 1574 ప్రాంతీయుడు - తండ్రి తిమ్మా నాయడు. ఈవూరులో దేవునికి గొంత భూమినిచ్చి పేరొందెను. (A. R. No. 533 of 14) రావూరి వెంకటాద్రినాయడు 1638 లో పసు వేములలో పట్టాభిరామేశ్వరస్వామికి గొంత భూమి నిచ్చెను •1. వీరిర్వురును సాయపనేనివారి బంధుగులు. రావులనాయుడును నత డచ్యుత దేవరాయల కాలములో చెన్నూరు సీమపాలకుడయ్యెను. (No. 303 of 35-36)

పరుచూరి పాపానాయనింగారు : పెమ్మసాని తిమ్మానాయ నింగారి పౌత్రుడు, క్రోసూరు గ్రామమున నధికారము సల్పుచు నొక సంత కట్టించి, కవుళ్ళు నిర్ణయించి శాసనము వ్రాసెను •2.

గంగినేని లింగమనీడు : కొర్రిపాడు కాపరస్తుడు. కాలము తెలియదు. అచట నొక చెర్వు గట్టించి ప్రసిద్ధి జెందెను. (A. R. No. 280 of 32-33)

గూడూరి చెన్నమనాయుడు : సదాశివరాయల కాలములో కమ్మనాలు సీమ పాలించిన వెంకటాద్రి దేవరాజువద్ద కార్యకర్త. 1575 లో కొందరు శిల్పులకు భూదానమిచ్చి శాసనము వ్రాసెను. (L. R. Vol. X)

యలవర్తి కొండప్ప : 1603 ప్రాంతీయుడు - తండ్రి బసివి నేని - తాత తిప్పనేని. వేముల కోటలో నితడొక చెర్వు త్రవ్వించి శాసనము వ్రాసెను. (L. R. Vol. XIII)

భండారం నాగినేని : 1609 ప్రాంతీయుడు. వెంకటపతి రాయలవారి బొక్కసం కార్యకర్త, పురటూరులో దేవునికి మంట పము కట్టించి, శిల్పికి కొంత భూమి మాన్యముగా నిచ్చెను. (L. R. Vol. 10)

•1. A. R. No. 313 of 30. •2. A. R. No. 282/32-33.

దేవినేని కొండయ్య : 1576 ప్రాంతీయుడు. లక్ష్మమాంబా పురమను గ్రామములో అంకాళమ్మ గుడి కట్టించి పేరొందెను.
(L. R. Vol. 14)

ఉపసంహారము.

ఈ విధముగా వెంకటపతిరాయల కాలమువరకు కమ్మవారు వివిధ ప్రదేశములలో బాలించి తమ ధర్మకార్యము లొనర్చుచు, యుద్ధములందు ప్రాణాలొడ్డి ప్రసిద్ధివహించిరి. కొండవీడు సీమ మరల 1623 ప్రాంతమున అబ్దుల్లా కుతుబ్షా ఆక్రమింప గల్లెను. ఇది వెంకట పతిరాయల పాలన తర్వాత జరిగెను. 1649 నాటికి పెనుగొండ కూడా ఆక్రమించెను. దీనిని తిరిగి 1659 లో శ్రీరంగరాయలు మరల గెల్చుకొనెను కాని గండికోట వరకు మహమ్మదీయులే ఆక్రమించిరి. గండికోటను 1652 లో మోసముచే మహమ్మదీయు లాక్రమించిరి. అప్పుడచట పాలించుచుండిన పెమ్మసాని తిమ్మానాయనికి గుత్తిసీమ యిచ్చెదమని నమ్మించి, సేనలతో కోటనుండి బయటికి వచ్చిన తర్వాత హనుమనగుత్తి యనే ఒక గ్రామమే యిస్తామనగా దానిని తీసుకొనక నతడు ధర్మవరము ప్రాంతమునకు వెళ్ళిపోయెను •. ఈవిషయము మరియొక అధ్యాయమున జదువుదము. ఈ విజయనగర సామ్రాజ్యమున రాయల వారివలెనే కమ్మవారును దేవబ్రాహ్మణులను, కవులను పోషించిరి. చెర్వులు త్రవ్వించిరి. మహమ్మదీయులతో అవసరమైనప్పుడెల్ల పోరాడుచు, దేశమును రక్షించిరి. ధైర్యముతో వలసలకు వెడలి వ్యవసాయమును గూడ వృద్ధిజేసిరి. నేడు 1 లక్షమంది కమ్మవారు రావ్మాడు, తిరునెల్వేలి జిల్లాలలో నుండుట కిదియే కారణము. యుద్ధములు గూడ కొంతవరకు కారణమయ్యెను.

•. తాడిపత్రి కైఫీయతు.

సింహళద్వీప యుద్ధము - కమ్మవారు పాల్గొనుట.

మధురరాజ్య సామంతులు.

కమ్మవారు దక్షిణమున కేగిన కొలదిని తంజావూరు నాయక రాజుల క్రిందను, మధుర రాజుల క్రిందను కొందరు సామంతులుగా మెలగిరి. పెమ్మసాని పెదవీరపనాయడు మధుర రాజ్యమున జేరినట్లు లోగడ చెప్పబడినది. 1564-72 సంల మధ్య మధుర రాజ్యమునకు కప్పము చెల్లించుచుండిన సింహళ ద్వీప రాజగు తంబిచ్చినాయుడు కప్పమును దిరస్కరించి స్వతంత్రుడు కాదలంచగా, నొక దండయాత్రి కేశవప్పనాయని యాధ్వర్యమున నెడలెను. దానిలో మధురరాజు పెద కృష్ణప్పనాయని క్రింద సర్దారులుగా నుండిన కమ్మవారు (1) రావిళ్ళ రమణప్పనాయుడు, (2) పెమ్మసాని రుద్రప్ప నాయుడు, (3) పచ్చా కస్తూరినాయుడు, (4) నాదిళ్ళ నారణప్ప నాయుడు, (5) రావుల వెంకట్రామనాయుడు యింకా 23 గురు యితర సరదార్లతోను, వారి పరివారముతోను వెడలి జయించివచ్చి, మధుర రాజుచే ననేక బహుమాన గౌరవములను బొందిరి •1. మధుర తంజావూరు రాజులకు తగాదా లేర్పడినపుడు, సమాధానముగా బరిష్కరించిన రావెళ్ళవారి కీర్వారును గొన్ని గ్రామముల నియ్యగా, నవి తిరునెల్వేలి జిల్లాలోని వగుటవల్ల, రావెళ్ళవారచ్చట కేగిరి. వారక్కడ నిప్పటికి జమీందారులుగా నున్నారు. ఇందులో తిరుకోట్టుపల్లి, కోవిలాడికోట, తంజావూరు జిల్లా గ్రామాలు కొన్ని, ఇలయరసనందల్, ఇంకను తిరునెల్వేలిలోని 18 గ్రామములు కలవు •2. ఇవి జమీలెత్తివేయ బడువరకు వారి యాధీనములోనున్నవి.

•1. మధుర త్రిశిరపుర రాజుల చరిత్ర అను సింహళ ద్వీప కైఫీతు. D 2653 రు గ్రంథము - మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయము.

•2. The Chiefs, Nobles & Zamindars of India (A. Vadivel Modaliyar)

చోడి అలగాద్రినాయుడు : ఈయన 1671 సంర ప్రాంతీయుడు. మధుర రాజ్యమును విశ్వనాథ చొక్కనాథ నాయకుడు పాలించు కాలములో నుండిన యొక సామంతుడు. శ్రీరంగములోని దేవుని కితడు కొంత భూమిసిదానమిచ్చి పేరొందెను. ఈయన తండ్రి కాపనాయకుడు. తాత అలగాద్రి నాయకుడు. చోడెవారిప్పుడు గూడ కమ్మవారిలో కలరు. (No. 103 of 38)

దూపాటిసీమలో మరి కొందరు పాలకులు,

సాయపనేనివారు.

ఈ సీమలో పాలించుచునచ్చిన సాయపాన్వయ రంగనాథ తనూజుడును, మల్లవిభుని పౌత్రుడును, గంగయ్య ప్రపౌత్రుడు నగు వెంకటాద్రి పండిత కవిగా వన్నెకెక్కి, సకల సంజీవనమను ప్రబంధమును ప్రౌఢముగా రచించి పేరందెను. ఈయన భార్య వెంకటాంబ. ఈమె పెమ్మసాని తిమ్మనృపాలుని సోదరి. ఈయన పెదతండ్రియగు వెంకటపతికి పద్మాంబయందు జనించిన గోవిందాంబ పెమ్మసాని పెదతిమ్మ శౌరిని పెండ్లాడెను. తాతయగు మల్లనిభుని కుమార్తె వెంకటాంబ మరియొక పెమ్మసాని పెదతిమ్మశౌరికి భార్యయయ్యెను. మల్లవిభునికి గల ముప్పురు భార్యలలో గోవిందాంబ పెమ్మసాని రామలింగనాయని కుమార్తెగా గానబడుచున్నది. వెంకటపతి కుమార్తె వెంగాంబ పెమ్మసాని అక్కలక్ష్మామతి భార్యకాగా, వారికి పెమ్మసాని చినతిమ్మశౌరి జనించెను. వీరందరు 16వ శతాబ్దివారు. పెమ్మసానివారికి సాయపనేనివారికి గల బంధుత్వములు ప్రగ్రంథములలో చెప్పబడినవి. వెంకటాద్రి నాయని (గ్రంథకర్త) పెదతండ్రి వెంకటగిరి పెమ్మసానివారిలోని సేనాంబను పెండ్లాడి, గండికోటలో నొక దేవళము మాధవ కృష్ణమూర్తికి కట్టించెను. ఈతనినే గాబోలు అప్పకవి తన గ్రంథమున బేరొక్కని యాతడు దేవాగ్ర

హారము నిచ్చెనని వ్రాసెను. ఈ మాదాల గోత్రీజులలో శక. 1450 లో నరసింగరాయ కొడుకు శ్రీరంగరాజనాయుడు శ్రీరంగనాథుని కొక దానమిచ్చెను (Nos. 32 of 38-39). వీనినిబట్టి సాయపనేనివారు వరుసగానే సీమను పాలించుచు వచ్చినట్లు కన బడును. గ్రంథకర్త తాత మల్లవిభున కైదుగురు కుమార్లుండిరి. వారు వరుసగా వెంకటపతి, వెంకటకృష్ణ, వెంకటగిరి, కోనేటి ప్రభువు, రంగభూపతి ననువారు. వీరివంశమింకను సకలజన సంజీవనములలో వర్ణింపబడినది.

ఓ. మహమ్మదీయ పాలనలోని కమ్మ సామంతులు.

గోల్కొండ రాజధానిగా ఆంధ్రదేశపు ఉత్తరభాగము 1495 నుండి బహమనీ సుల్తానును, 1512 నుండి 1543 వరకు సుల్తాన్‌కూలీ కుతుబ్షాయు చేలుచు, 1516-29 మధ్య శ్రీకృష్ణదేవరాయలకు లోబడియు, తర్వాత స్వతంత్రముగను పాలించిరి. తర్వాత 1550 వరకు జామ్‌షీదు కులీకుతుబ్షాయును, తర్వాత కొన్ని నెలలు సుబాన్ కుతుబ్షాయును, తర్వాత 1580 వరకు ఇబ్రాహీం కుతుబ్షాయును, తర్వాత 1611 వరకు మహమ్మదు కూలీకుతుబ్షాయు, తర్వాత మహమ్మదు కుతుబ్షా 1626 వరకును, పిమ్మట అబ్దుల్లా కుతుబ్షా నవాబై 1672 వరకును, తర్వాత ఆబుహాసాన్ కుతుబ్షాయను తానీషా 1687 వరకు పాలించియుండిరి. తానీషా రాజ్యమా సంవత్సరము ఔరంగజేబు చక్రవర్తి జయించి యచట అసఫ్‌జాను పాలకునిగా నుంచెను. ఔరంగజేబు చనిపోయిన తర్వాత కొంతకాలమునకు అనగా 1724 నుండి యతడు స్వతంత్రుడయ్యెను. 1614 వరకు నీ మహమ్మదీయ నవాబులకు విజయనగర రాజులకు జరిగిన యుద్ధవిశేషములు అందు కమ్మవారు పొగ్గొనిన రీతులు లోగడ చెప్పబడినవి. 1578-86 సంవత్సరముల మధ్య కొండవీటిసీమ నవాబుల పాలనలో నుండెను. తర్వాత నది వెంకటపతిరాయల వశమై మరల 1614 వరకు ఆయన పాలనలోనుండెను. 1591 నుండి 1601 వరకు గోల్కొండ నవాబులకును, గజపతిరాజులలోని ముకుందదేవు, హరిశ్చంద్రదేవు, విద్యాధరదేవులకు యుద్ధములు జరిగి ఆకాలములో కొండపల్లి, కొండవీడు సీమలు గజపతుల పాలనలోనికి వచ్చెను. 1601 లో వీరిని గోల్కొండ నవాబు జయించెను గాని 1626 వరకు కొండవీడు

స్వాధీనము కాలేదు. 1626 ప్రాంతమున కొండవీడు సీమను, దూపాటి సీమను, 1643 లో ఉదయగిరి సీమను గోలొ్కండ నవాబు ఆక్రమించెను. 1649 లో పెనుగొండ వరకు నున్న సీమలన్నిటిని జయించగా, గండికోట రాజ్యముగూడ వారికి లోబడెను. అట్లే దూపాటి సీమ, కొండవీడు సీమలలోని కమ్మపాలకులు వారికి లోబడిరి. 1652 వరకు గండికోట సీమ నవాబులకు లోబడి కమ్మవారు పాలించుచున్నను, సంపూర్ణముగా దానిని ఆ సంవత్సరమే తీసుకొనిరి. ఈకాలములో పాలించిన కమ్మసామంతుల చరిత్రమును తెలుసుకొందము.

దూపాటిసీమ •

సాయపనేని గంగపనాయడు, వెంకటాద్రి.

ఈరాజ్యమును సాయపనేని గంగపనాయడు, అబ్బుల్లా కుతుబ్షా సామంతుడుగా 1626 నుండి 1630 ప్రాంతము వరకు పాలించెను. ఆత్మకూరు, సిద్దాపురం, దూపాటిసీమ, కంభం తాలూకాలకు మన్నె కావలియుసుము హక్కు నితడు సంపాదించెను. ఈయన తర్వాత కుమారుడు వెంకటాద్రి పాలించుచు తనసీమలో ననేక దేవాలయములు, చెర్వులు నిర్మించెను. దద్దనాల పట్టణమును నిర్మించెను. అందులో 500 కోమటి యింట్లు, 500 మార్వాడీ యింట్లు, 60 అందలాలెక్క పరిభువుల యింట్లు, 11 ఘటాల యేనుగశాలలు నిర్మించెను. ఈయన సోదరి అక్కమ్మ యొక దేవళము గట్టించెను.

సాయపనేని వెంకటపతి, సిద్ధన్నలు.

వెంకటాద్రి 1630 ప్రాంతమున చనిపోగా, నాతని కుమార్తెలు వీరిర్వురు దూపాటిసీమను 1643 వరకు పాలించిరి. శ్రీశైలమున లోహావిక్రయులకు పన్నును వీరు తొలగించిరి. (A. R. 46 of 15)

• ఈ చరిత్ర L. R. Vols. 13, 47 & 38 బట్టి వ్రాయబడినది.

సాయపనేని రంగప్ప, తిమ్మానాయడులు.

వీరి కాలములో దర్శి, పెళ్ళూరి సీమలుగూడ నవాబుచే నీయబడెను. వీరు 1677 వరకును పాలించుచు, బ్రాహ్మణాగ్రహారములనిచ్చి పేరొందిరి. వీరు తానీషా పాలనలోని వారగుటవల్లనే యట్లిచ్చుట కవకాశము గల్గెను.

వీరి కుమార్లు పెదవెంకటాద్రి, చినవెంకటాద్రి నృపాలుర కాలములో 15 పరగణాలపై మన్నెకావలి రుసుములు నూటికి 1 తీసుకొనే హక్కు సంపాదించిరి. వీరివద్ద 5 వేల గుర్రములు, 12 వేల పౌజు ఉండెడిది. అందుచే జాగీరుదార్లను సతాయించి, రుసుములు వసూలుచేసి, నవాబుకు పంపుచుండిరి. యర్రగొండ పాలెంలో చినవెంకటాద్రి నూతన భవనము గట్టించెను. వీరిలో చినవెంకటాద్రి రుసుముల వసూలుకై తన దండుతో పోయిన సమయములో పఖుస్లాయను దోపిడిదారు, అమీరు, గోల్కొండ నవాబుపై కక్షబూని యుండి దద్దనాలపై ముట్టడిసల్పి యచటి యుద్ధములో పెదవెంకటాద్రి మొదలగు ననేక వీరులను సంహరించి, పట్టణమంతయు దోచి, 96 లక్షల రూపాయల ఖజానా హరింపగా, సచటి మానవతులగు కోటలోని స్త్రీలందరు అగ్నిప్రవేశమైపోయిరి. చినవెంకటాద్రి వచ్చిచూచి, విరక్తిచే నాత్మహత్య చేసుకొనెను. ఈతనికి జనించిన పసికూన యొక దాసిమూలమున కొండవీటి సీమలో పెరిగెను.

సాయపనేని మల్లిఖార్జునుడు పెద్దవాడైన పిమ్మట నవాబు పద్దకేగి, అప్పటికి పాలనకువచ్చిన కుర్రముద్దిన్ అసఫ్‌జాకు చెప్పుకొని, వినుకొండ దుర్గాల యాధిపత్యము సంపాదించెను. ఈసీమలో 225

గ్రామములు మాత్రమే యుండెను. ఈతడు పాలించుచుండగా 1723 సం॥లో ఢిల్లీ రాజ్యములో అరాజకముగా నుండి, విభురాం అను మరొక దోపిడీదారు యర్రగొండ పాలెమునై ముట్టడిసల్పి, మల్లిఖార్జునుని యుద్ధములో చంపెను. గ్రామమును తగలబెట్టించి, యచటి పురుషులను, స్త్రీలను జెరబెట్టెనట. ఈరీతిగా సాయపనేని వారి రాజ్యము రెండవసారి నశించెను.

తర్వాత కొంతకాలమునకు 1725 ప్రాంతమున యీ వంశీకులలో చెన్నప్ప, పురుషోత్తమనాయడు లనువారు గోల్కొండకు బోయి నవాబుకు నివేదించుకొని మరల దూపాటిసీమలో 58 గ్రామములకు, కొచ్చెర్లకోటసీమలో 10 లేక 20 గ్రామములకు ఫర్మానా సంపాదించిరి. చెన్నప్ప మిర్యంపల్లెలో నొక నూతన గృహము నిర్మించెను. 1731 సం॥లో చెన్నప్ప చనిపోయెను. ఆతని తర్వాత పురుషోత్తముని కుమారుడు అంబానాయడు దూపాటిసీమ నేలెను. అంబానాయుడు తన సోదరుడు చెన్నప్ప కుమార్లు సుబ్బానాయుడు, నారాయణప్పలకు భాగనియ్యక, కంభంపాజుదారులతో కుట్రసల్పి, వారిని మంచిమాటలతో పిలుచేయగా, నండే వారు మరణించిరి. వీరు పేష్వా బాలాజీ బాజీరావు సాయముగోరి గాని ఆతనిసాయము వచ్చులోపలనే మరణించిరి. అంబానాయడు 1751 లో చనిపోయెను. తర్వాత శేషాచలంనాయడు, మల్లికార్జుననాయడు లాసీమను నవాబు ఆజ్ఞలపై పాలించిరి. వీరాకాలములో 632 వరహాలు పేష్కషు చెల్లించుచుండిరి. మల్లికార్జునుడు 1795 లోను, శేషాచలంనాయడు 1801 లోను చనిపోయిరి. శేషాచలంనాయడు పాలించుచుండగా జల్లివాండ్లనే బోయలు గ్రామములు దోచుచున్నందున పిస్తులు వసూలుకాలేదు. ఇంతలో నీరాజ్యముపై యధికారముగూడ నైజాము నవాబు యిాస్టిండియా కంపెనీకిచ్చెను.

గండికోట రాజ్యము •1.

గోలొ్కండ నవాబగు అబ్దుల్లాకుతుబ్షా తల్లికోట యుద్ధానం తరమిచట పెమ్మసాని తిమ్మానాయనిని గండికోట పాలకునిగా నియమించి కడపసుబాలోజేర్చెను. ఈతడు పూర్వపాలకుల వంశీ కుడుగాక, వేరొక శాఖీయుడు. ఈయన తండ్రి అంకప్ప, తాత గిరియప్ప, ముత్తాత వెంకటపతినాయను. ఈయన కాలములో 1644 లో తిరుమలబుక్కపట్నం తాతాచార్యులనే గురువుకు కొన్ని హక్కులనిచ్చెను. హరిసేవ, గురుసేవ, మంత్రకానికె, గుడికట్నం; బసివిముద్ర, తప్పు, వొప్పు, దండన, ఖండన, పద్దు, పావాడం హక్కులను తనదేశములో నిచ్చెను. ఆకాలములో నీసీమ 4 లక్షల యాభై వేలదట. దీనికోటలో 31 ఫిరంగులుండెను. ఇచటనుండి నిత్యము సవాశేరు వజ్రము లెగుమతియయ్యేడివి. ఇతడు యర్రగుడిలో నొక కోట గట్టించెను. శ్రోత్రియముకట్టిన అగ్రహారమొకటి గురువున కిచ్చెను. ఈయనకాలములో కమసాలులు బొమ్మలాటలాడువారు. బలిజలు మరికొన్ని ఆటలు, జాతివార్తల దెల్పుచుండిరి. ఇతడొక చెరువు తీగెలయేరువద్ద కట్టించెను. నరిమెట్లగ్రామము నంబులకు దానమిచ్చెను •2. ఈరాజ్యములో వజ్రపుగనులవల్ల మంచి ఆదాయము వచ్చుచుండెను. 4 వేల సైన్యమాకాలములో నీయనవద్దయుండెను.

1652 లో మీర్జుమ్లా యీ రాజ్యములోనుండిన వజ్రపు గనులు మొదలైనవానిచే ఆకర్షింపబడి, దీనిని సంపూర్ణముగా స్వాధీన పరచుకొనెను. ఇతడు కొన్నాళ్లు ముట్టడిచేసి చివరకు తిమ్మానాయని యుద్ధములో జయించుట కష్టమని తలంచి, మోసముచే గుత్తిదుర్గ పాలన మిచ్చెదమని నమ్మించి, దుర్గము వెలుపలకు సైన్యముతో

•1. ఈచరిత్ర L. R. Vol. 12, 15, 16, 35, 37 & 47 బట్టి వ్రాయబడెను.

•2. A. R. No. 431 of 21.

రమ్మని, చివరకు మోసపుచ్చి కోట స్వాధీనపరచుకొనెను. చేయునది లేక తిమ్మానాయడు ఆతడిచ్చిన హనుమనగుత్తిగ్రామము గైకొనక ధర్మపురిప్రాంతమునకు వెడలిపోయెను. తరువాత కొన్ని రాగి విగ్రహములు మీరుజుల్ఫా కరిగించి, దేవాలయములను ధ్వంసము జేసెను. మీర్‌జుల్ఫా వెంటనే దుర్గములోని దేవాలయములందలి రాగివిగ్రహాలన్నిటిని కరిగించి కొన్ని ఫిరంగులను చేయుటకై నియమించెను. గాని యందలి మాధవస్వామి మున్నగు విగ్రహములు యెంతప్రయత్నించినా కరుగనందున నాపని విఫలముకాగా, నిండేదో మంత్రతంత్రము లున్నవని యర్చకులనుగూడ బాధించెనట. కాని ప్రయోజనము లేకపోయెను. ఈతడు దేవాలయములన్నిటి నీరీతిగా పాడుబెట్టించెను. పెమ్మసానివారు వెడలిపోగానే హిందూమతమున కీరీతిని దిక్కులేకపోయెను.

కొన్ని దేవాలయవిగ్రహములు, ఆభరణాలు, శాసనాలు మొదలైనవి తిమ్మానాయడు బయటికి వచ్చుముందు రాజు చెర్వులో భూస్థాపితముజేసెను •1. అందువల్లనే గండికోటలో పెమ్మసానివారి శాసనములులేవు. ఎప్పుడైన దొరకవచ్చును. ఈయననద్ద దొడ్లేటి రంగనాథునిగారొక కార్యకర్తగా నుండెను •2.

కొండవీటిసీమ పాలన – చౌదరీపదవులు •3.

1579 లో గోలొ్కండ నవాబు ఇబ్రహీంకుతుబ్షా కొండవీడు సీమ వశపరచుకొన్నపుడు రాయరావను మహారాష్ట్రసేనానిని పాలకునిగా నియమింపగా, నతడు 497 గ్రామములను 14 సముతులుగాజేసి, వానికి చౌదర్లను నియమించెను. దేశపాండ్యాలు, దేశ

•1. C. R. Vol. 12. 15. 35, 37 & 57, 46. •2. A. R. No. 303 or 32-33. •3. L. R. Vol. 3, 5, 12, 14. 19, 39, 41, 50 & 56.

ముఖులు, మన్నెవారు, చౌదర్లు అనే పాలకుల నేర్పరచెను. ఇంకా బారాముసద్దీలపాలనమని 12 రకాల ఉద్యోగుల నియమించెను. ఈ సముతులకు కమ్మవారినే నియమించినట్లు కనబడును. నాదెండ్ల సముతుకు నల్లబోతువారిని, పొన్నూరుసముతుకు అలపర్తివారిని, చేబ్రోలుసముతుకు దేవభక్తునివారిని, సంతరావూరు సముతుకు మానంవారిని, పులివర్తిసముతుకు సూర్యదేవర, వేములపల్లి, కొస రాజువార్లను, రావిపూడిసముతుకు వడ్లమూడివారిని చౌదర్లుగా నేర్పాటుచేసెను. వాసిరెడ్డివారు కొన్నిచోట్ల చౌదరులుగా నుండిరి. ఈపద్ధతులే తర్వాతగూడ అమలులోనుండి, కమ్మవారు చౌదరిబిరుద మప్పటినుండి వాడుచువచ్చిరి. గ్రామపెత్తనదారు లేక పన్ను వసూలుదారునుసూడ చౌదరులనిరి. ఈ కొండవీటిసీమలో 1581–1598 మధ్య అమీన్ములక్‌ను అమలుదారుండి ప్రజలను నానా విధముల బాధించుచు, దేవాలయముల బడగొట్టుచు, అనేకపన్ను లను వేయుచుండగా, నల్లమోతు తిమ్మనాయడొక గొప్ప సమ్మెను జేయించి, నవాబువద్దకు బోయి చెప్పుకోగా, నతడు శిఖివసుఖాను డను మరొక అమలుదారుని పంపెను. 1697 లో నల్లమోతు రమ ణప్ప నాదెండ్లసముతు చౌదరిగా పనిచేసెను. నల్లబోతు యెల్లమనీ డొకకాలమున (1600–90 మధ్య నెప్పుడో) చౌదరిగానుండెను.

మేడూరిసీమకు మేలిమిచౌదరియు, తర్వాత యలమంచి రావినీడును, చౌదరీపదవులలో గోల్కొండనవాబుచే నియమించ బడిరి. వీరు 1598 ప్రాంతీయులు కావచ్చును.

కొచ్చెర్లకోటసీమ, సర్వేపల్లిసీమల పాలన.

1710 ప్రాంతమున రావెళ్ళ వెంకటాద్రి కొచ్చెర్లకోట సీమను పాలించెను. ఇతడు కొచ్చెర్లకోట గ్రామము తన బందుగు లారు

గుడికి జాగీరుగానిచ్చెను •1. ఈయన తర్వాత కుమారుడు మల్లా నాయడు పాలించెను. ఇతడు సౌగంధిక పుష్పాపహరణమను గ్రంథము వ్రాయించెనట •2. ఈసీమను 1751 లో తిరువెంగళప్ప పాలించెను. ఇతని తర్వాత 1764 ప్రాంతమున మల్లానాయని కొడుకు ఉద్దండ మల్లానాయడు పాలించెను. ఈస్ట్రిండియా కంపెనీ వచ్చిన పిమ్మట నీసీమను తీసుకొని, ఆర్కిట్ల సీమను మాత్రమే ఈ వంశీకులకు యిచ్చిరట. సర్వేపల్లి సీమను రావెల ముద్దుకృష్టప్ప నాయనింగారు II, 1712 ప్రాంతమున పాలించెను. ఈయన కాల ములో నీయన సామంతులు మడమనూరు, నారికేళపల్లి గ్రామము లలో చెరువులు త్రవ్వించి శాసనములు లిఖించిరి. (N. I. G. 52)

రావెళ్ళ ముద్దుకృష్ణనృపాలుడు.

ఈ రావెళ్ళ వంశీకులను గురించి చెప్పెడి యీకొంది చాటువు గమనింపదగినది.

"కెరలి ముప్పదిరెండు గెలుపులుగెలిచె నా వీరమల్ల యుర్వీశ్వరుండు
బిరుదు కస్తురిరంగ ధరణీశు నోడించెనౌర కోనేటి తిమ్మప్పశౌరి
గెలిచె వజ్రాల జుమ్మలమడ్డబైళ్ళ మీతాత కొండపభు ధార్మికుండు
వికటంపు మ్రాకులు ప్రకటించి పడద్రొబ్బె మీతండ్రి వెంకట క్ష్మాపలేంద్రు

డిందరికి మించి మీవంశ మెసకమెసగ
వెలయజేసితి రావిళ్ళ కులపవిత్ర
'గాయగోవాళ' 'బల్లరగండ' బిరుద
సాహసమ్మగేంద్ర! ముద్దుకృష్ణ క్షితీంద్ర.

రొంపిచర్ల దుర్గము.

ఈ దుర్గమును అబ్దుల్లా కుతుబ్షా పాలనలో మేదరమెట్ల నర సింహానాయడు పాలించెను. ఇతని సామంతు డొకడు గుండ్లపల్లిలో

•1 N. I. •2 నానారాజన్య విఖ్యాత జనచరిత్ర.

వీరభద్ర, ఆంజనేయాలయములు, తోట యొకటి నిర్మించి శాసనము వ్రాసెను. ఈతడు 1629 ప్రాంతీయుడు. 1766 లో నీ వంశములోని నరహరినాయుడు చింతపల్లి సంస్థాన జమీందారు వాసిరెడ్డి రామన్న బహాదరుగారినద్ద సర్దారుగా పని జేయుచుండెను. ఆయనవద్ద 50 మంది పరివారముండెను. నరహరినాయుని పూర్వీకులు అద్దంకి పేరులో మందపాటివారి సర్దారులుగా నుండెడివారట.

(A. R. 77 of 32-33 & L. R. Vol. 57)

పొత్తపి, పులుగులనాడుల పాలన - దీవాన్‌గిరులు. •1

ఈ సీమలు 1753 ప్రాంతమున మట్ల వెంకటాద్రిమరాజుగారి పాలనలో నుండెను. అచట 3 వేల సైన్యముండెను. ఈ సైన్యాధిపతిగా కమ్మవారిలోని చుండూరి ముసలినాయడు పనిజేసెను. ఈసీమలుగూడ కడప సుబేలో జేరియుండెను. 1753 లో వేములవారి కోటమీదకు నవాబు మశీదుఖాను ఉత్తరవు ప్రకారంవెళ్ళి, కోట స్వాధీనపరచుకొని వచ్చినందుల కాతనికి 5 గ్రామములు జాగీరయ్యెను. చివరకు ఈ ముసలినాయనికి, వెంకటాద్రిమ రాజుగారికి సరిపడక, ముసలినాయడు మహారాష్ట్ర బలవంతరావు సైన్యములో తనపౌజుతో కలిసెను. వెంకట్రామ రాజువద్ద ఆ ముసలినాయని తమ్ముడు చక్రప్పనాయడు దివానయ్యెను. ముసలినాయడు కొంత కాలము బలవంతరావు క్రిందను, తర్వాత వెంకటగిరి సంస్థానములోను పనిచేసెను. అప్పుడీతడు దేవులపల్లి జాగీరుపొందెను. పొదిలె, మార్కాళ్ళ సీమలు జూపల్లెవారి నుండి తప్పించి వెంకటగిరిలో జేర్పించెను. బలవంతరావువద్ద నున్నపుడు సిద్ధవటంకోట, కడపతాణా, మరికొన్ని జమీలను జయించి లూటీచేసెను. ఇట్లుండగా వెంకటాద్రి జుక్కు, బలవంతరావుకు కడప నవాబుకు సంధికుదిరెను. ముసిలి

•1 L. R. Vols. Nos. 17 & 22 ను బట్టి.

నాయడు వెంకట్రామరాజు కొలుపులోనికి తిరిగివచ్చెను. తర్వాత సరవర్ ఖానును, నోసం సంస్థానాధిపతి కలిసి గ్రామములు దోచుట కారంభింపగా, కడప నవాబు ఆనతిని ముసిలినాయడు, తన సేనతో వెడలి జయించిరాగా, నతడు నాగసానిపల్లె జాగీరిచ్చెను. 1768 లో తిప్పిరెడ్డిపల్లె సంస్థానీకుడు తిరుగబడగా, ఆతనిని జయించెను. ఇతడు ఈకెమాహ్వారులో నొక చింతవనము వేయించెను - (L. R. 44) 1769 లో నితడు చనిపోయెను. చక్రప్పనాయడు తనపేరిట నొక పేటను, తండ్రి సరప్పనాయని పేరిట యొక పేటను కట్టించి పేరొం దెను. తర్వాత చుండూరి సర్వప్పనాయడు II, దివానయ్యెను. మట్లు అప్పయరాజువద్ద నట్లుండెను. ఆతడు 1782 లో అరణివద్ద హైదరు దండుతో బోయినప్పుడు అప్పయరాజు చనిపోగా, నాతని మైనరు కుమార్తె పక్షమున సర్వప్ప సంస్థానము బాలించెను. ఈతని తమ్ముడు జంగమనాయడు చిత్వేలి తాలూకా దివానయ్యెను. జంగమనాయడు వెంకట్రామరాజు II, పక్షమున చక్కగా బాలించెను. కాని నాటి పరిస్థితులలో యెవరు పేష్కషు యెక్కువ చెల్లించినవారికే యిచ్చునట్టి చందూలాల్ సుబేదారు, చర్యకారణముగా, 1800 లో రాజ్యముతొలగించి వెంకట్రామ రాజుగారిని యిూస్టిండియా కంపెనీ కప్పగించెను. అంతటితో యీ సీమల జమీ, దివానుగిరు లదృశ్యమయ్యెను. (L. R. Vol. 5, 17 & 22)

చెరుకు నారసింహానాయడు, అహోబలనాయడులు.

వీరు కలురాయిపాడు మొదలగు గ్రామముల జమీ 1770 ప్రాంతమున సంపాదించి పాలించుచు వచ్చిరి. వీరికి కడప సుబేదారేల జమీనిచ్చెనో తెలియదు (L. R. Vol. 36). 1600 దాదాపు మొదలు 1800 సం॥ వరకు కమ్మవారనేక చోట్లకుబోయి పల్లెలను

గ్రామములను గట్టికొని వ్యవసాయము జేశమున వృద్ధిజేసినట్లు లోకలు రికార్డులు తెలుపుచున్నవి.

నందిగామపరగణా – వాసిరెడ్డివారు•1.

ఈవంశములో సదాశివనాయడు 1550-81 ప్రాంతమున నుండెను. ఈయన కొండవీటి సీమలో గొంత యధికారము గోలొ్కండ నవాబగు ఇబ్రాహీం కుతుబ్షావద్ద పొందినట్లు చెప్పవచ్చును. ఇతని మునిమనుమలలో గంగినీడు, మోపలూరునను, మాదినీడు తాడిగిరి లోను, వెంకటాద్రి పల్లగిరిలోను, గుర్విినీడు పోపూరిలోను, చిన వెంకటాద్రి నందిగామలోను చౌదరీ తనము జేయుచుండినట్లు వంశ చరిత్రలో చెప్పబడినది. మరియొక మాదినీడు తర్వాత కాలములో ఆత్మకూరు, నిడమర్రిల చౌదరి యయ్యెను. వీరపనీడు కొమకు లింగనీడు తాడికొండ వంటు చౌదరి యయ్యెను. వీరందరును 1600-70 మధ్యవాాై యుందురు. 1660 లో వాసిరెడ్డి వీరప్పనాయడు గోలొ్కండ నవాబు అబ్దుల్లా కుతుబ్షా వద్ద దేశముఖి సనదును నందిగామ పరగణాకు సంపాదించెను. తదాది జమీాలను తీసుకొను వరకు యీాసీమ వంశీకులక్రిందనే యున్నది. 1686 లో దీనిని వీరప్ప కుమాళ్లు భాగించుకొని, రాఘవయ్య రాఘవపురమునను, రామయ్య మాగల్లులోను, చంద్రవాళ్ళి చింతలపాటిలోను ఉండి పాలించిరి •2. వీరు మరల ఔరంగజేబు చక్రవర్తివద్ద దీనిని దృఢపరచుకొనిరి. 1678 లో రామకృపాలుడు నందిగామ శివాలయమునకు మంటపము కట్టించెను. (A. R. No. 252 of 24)

చింతపల్లి వంటు జమీ - వాసిరెడ్డి చినపద్మనాభనృపతి.

1685 ప్రాంతమున నీవంశములో చినపద్మనాభ నాయడు పరిసిద్ధికివచ్చి, శూరాగ్రేసరుడై తానీషా నవాబువద్ద 500 గ్రామ

•1 వాసిరెడ్డి వంశ చరిత్రను బట్టి వ్రాసినది. •2 Krishna District Manual.

ములపై యధికారము సంపాదించెను. నందిగామ, కమ్మంమెట్టు, వినుకొండ, కొండవీడు, సంతరావూరు, కూచిపూడి, రాయపూడి, పెనుగంచిప్రోలు, బేతవోలు పరగణాలందు కలవు. ఈతడు చింత పల్లిలో కోటగట్టి, తానచ్చట నుండి పాలించెను. ఇతడు బ్రాహ్మణ సత్కారములు, దేవపూజలు హెచ్చుగా సల్పుచుండెను. మానూరి వెంకన్నగారి జమీ గ్రామాలు 9 యితడు కొనెను ♦1. 1710 ప్రాంతమున నితడు చనిపోయెను. ఈయన సోదరుడగు రామలింగన్న గుంటూరులో అగ్రహారము గట్టించి 30 కుచ్చెళ్ళ భూమి బ్రాహ్మణుల కిచ్చెను ♦2. ఈయన తర్వాత బుచ్చి రాఘవనాయడు, పెద నరసన్న, చిన నరసన్న, చిన రామలింగన్న నాయకులు పాలించిరి. వీరికాలములోనే మంచాలగ్రామ మగ్రహారముజేసిరి ♦3. నరసన్న, చినరామలింగ నృపాలుర కాలమున 1748 లో వెలమవారికి, వీరికి సరిహద్దుల గ్రామాల తగాదావచ్చి యొక యుద్ధము జరిగెను. అందు వెలమవారోడిపోయిరి. వెలమ జమీందారు పాతూరుపట్టణాధికారియగు మల్రాజు సూరభూపాలుడు; నరసభూపతి బేతవోలులోను, రామలింగన్నగారు పులిచింతల గ్రామంలోను బ్రాహ్మణాగ్రహారములుగా భూములనిచ్చిరి ♦4. పాకాలపాడులో దేవాలయము చినరామలింగనాయని మంత్రి బాగుజేయించెను ♦5. దివి రమణ కవి, శృంగారధామమను గ్రంథ మాయన ప్రేరణ, సాయములతో రచించెను. రామలింగనాయడు 10 లేక 12 సంలు పాలించెను. 1761 లో వాసిరెడ్డి నాగన్ననాయడు సంస్థాన పాలకుడై, షాఆలం చక్రవర్తివద్ద ఒక సనదును తన పరగణాల కన్నిటికిని పాలనాధికారముతో పొందెను. చింతలపాటి వంటి జమీ వాసిరెడ్డి చంద్ర

♦1. L. R. Vol. 3. ♦2. కొండవీటిసామ్రాజ్యము & Oriental Library Book No. 15-5-29. ♦3. L. R. Vol. 12. ♦4. L. R. Vol. 5 & 12. ♦5. A. R. No. 326 of 32-33.

మాళి 1686 నుండి పాలించుచు, నాతని తర్వాత కుమారుడు రాఘవరాయడు, తర్వాత రాజమాళియు 1714 వరకు పాలించిరి. రాజమాళి మునియేరు కాల్వల త్రవ్వించెను. తర్వాత చందు మాళి, లక్ష్మీపతులు పాలించిరి. 1745 లో యీ జమీ భాగము రామలింగనాయని కప్పగింపబడెను. దీనిని ముక్త్యాల సంస్థానమని గూడ పిలుచుచుండిరి.

అసఫ్‌జా వంశీకుల పాలన.

గోలొ్కండలో పాలించుచువచ్చిన కుల్‌ముద్దిన్ అసఫ్‌జా 1748 లో మరణించెను. ఆతని వంశీకులగు మీర్జఫా, నాజరు, సంబత్ జంగులకు రాజ్యాధికారముపై తగాదా వచ్చెను. ఫ్రెంచి సైన్యాధికారి డూప్లే సాయముతో మీర్జపాజంగు నవాబయ్యెను. ఆ నవాబు ఫ్రెంచి వారి కుత్తర సర్కార్లను, దక్షిణ సముద్రము వరకు దివాన్‌గిరి పాలనగూడ నొసంగెను. అందుచే కమ్మ జమీందారులుగూడ ఫ్రెంచి వారికి లోబడిరి. మీర్జఫాజంగు 1751 లో కర్నూలు నవాబుచే హత్యకాబడిన పిమ్మట తమ్ముడు సలబత్ జంగు నవాబయ్యెను. ఈతడు 1761 వరకు నేలెను. ఈతని కాలములో గూడ ఫ్రెంచి పాలన యుండెను. తర్వాత మీర్ నైజాం ఆలీ నవాబయ్యెను. 1754 నుండి కొంతభాగ ముత్తర సర్కార్లు యీస్టిండియా కంపెనీవారు నవాబు నుండి గ్రహించిరి. 1759-63 మధ్య హుసేన్ ఆలీ స్వాధీనములో కొంత యుండెను. 1764 లో నవిగూడ కంపెనీవారు తీసుకొనిరి. 1788 నాటికి గుంటూరు సర్కారుగూడ వశపరచుకొనిరి. ఈకాలములో ఢిల్లీ చక్రవర్తులలోగూడ మార్పులు వచ్చెను. ఔరంగజేబు చక్రవర్తి 1708 లో చనిపోయిన పిమ్మట వచ్చిన బహదర్‌షా 1712 లో చనిపోయెను. తర్వాత వచ్చిన జహందరుషా 11 మాసములే పాలించెను. ఫరుక్‌సియారు

1719 వరకు పాలించిన తర్వాత సయ్యదు సోదరు లిర్వురను నిల్పిరి గాని వారుగూడ చంపబడుటచే 1719 లో మహమ్మదుషా చక్ర వర్తియై 1748 వరకు పాలించెను. ఈతని కాలములోనే అసఫ్‌జా గోలొ్కండలో స్వతంత్రుడయ్యెను. తర్వాత అహమ్మదుషా చక్ర వర్తియై 1754 వరకు, తర్వాత రెండవ అలంగీరు పాదుషా 1759 వరకు తర్వాత షాఆలం చక్రవర్తియు పాలనకు వచ్చిరి. ఈతనిని నామకా చక్రవర్తినిజేసి కంపెనీ గవర్నరు జనరలు దాదాపు పాలనాధికార మంతయు స్వీకరించెను. మనదేశపరిస్థితులు యిట్లుం డగా, నీసంస్థానమును 1745 నుండి పెద రామలింగనాయడు 1763 వరకు పాలించెను •1. సోదరుడగు వీరకృపాలుని, నాగ కృపాలుని పుత్రుడు జగ్గభూపతి చంపించెను. దీనికి కారణము సంస్థా నాధిపత్యము తగాదాయే. 1763 లో రామలింగనాయని తర్వాత జగ్గభూపతి పాలకుడయ్యెను. దీనికి గోలొ్కండ నవాబు నైజాం అలీ ఖాన్ సోదరుడగు బసలత్ జంగు (ఇతడే యూసీమల అధికారి) కు యిష్టములేక, తనవద్దనున్న ప్రెంచి సైన్యములను బంపి యాతని జంపి, చింతపల్లి కోటను బట్టుకొని, తాను నియమించిన రాజమాళికి 1771 లో స్వాధీనపరచెను. జగ్గకృపాలుని భార్య అచ్చమాంబ భర్తతో సహగమన మొనర్చెను. రాజమాళికి సంతానము లేక తర్వాత చంద్రమాళి జమీందారయ్యెను. రాజమాళి సోదరుడగు రాఘవయ్య అప్పుడు 1791 సంll లో వచ్చిన క్షామములో దీనులను రక్షించి పేరొందెను •2. 1770 లో యీ జమీబాజ్తు అయి తిరిగి 1772 లో నందిగామ పరగణా వీరికి తిరిగి యియ్యబడెను. 1777 లో రామకృపాలుడు బసలత్ జంగుతో సంధిపడి తిరిగి చింతపల్లి వంటు కోట సంస్థానాధికారమును బొందెను. రామకృపాలుడు మైలవరం

•1. L. R. Vols. 5, 14 of 57 & Krishna District Manual.

•2. కృష్ణామాహాత్మ్యము.

జమీ కలుఘ్రుకొన యత్నించి, బందరు కౌన్సిలువారి చర్యలవల్ల ఆపివేసెను •1. ఇతడు దేవబ్రాహ్మణులకు మాన్యము లిచ్చెను. దావులూరు, వేమూరు, సిరిపురం, యద్దనపూడి గ్రామములందివి యొసగబడెను •2. ఇతడు తనపేర నొక పేటను గట్టించెను. సైన్యాధికారము గల్గియుండిన యర్రంపల్లి వారికా రాజ్యములో నొక మొఖాసా ఉండెను •3. 1778 లో నిత్తమ చనిపోయెను.

1782 ప్రాంతమున నందిగామ పరగణాయును, చింతపల్లి కోటయు జగ్గనృపాలుని పుత్రుడగు శ్రీరాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయడు, బహదర్ మన్నె సుల్తాను స్వాధీనపరచుకొని పాలింప జొచ్చెను. కాని యీయన చరిత్ర ముందధ్యాయమున చెప్పబడును. చంద్రమౌళిని, నాగనృపాలుని వెంకటాద్రి నాయడు ఖైదులోనుంచి తర్వాత వదలివేసెను. 1801 సంలో ముక్త్యాల వంటు చంద్ర మౌళికి బందరు కలెక్టరు బలవంతముగా వెంకటాద్రినాయనిచే నిప్పించెను. 1797 లో చంద్రమౌళి అమరేశ్వరస్వామికి 60 యకరముల యీనాము నొసంగి పేరొందెను.

ఈ వంశములోని వెంకటాద్రి కుమారుడు చంద్రమౌళి II, అహల్యాసంక్రందన విలాసమను గ్రంథమును వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్య కవిచే వ్రాయించి కృతిభర్తయయ్యెను. ఇతడు కొంతకాలము నిర్బంధమున నుండి బయటకు వచ్చెను. ఈ వంశీకులు గూడ నేటికి కొంత జమీ పెన్షను అనుభవించుచున్నారు. వాసుదేవ చూడా మాణిక్య ప్రసాదు గారిప్పటి పెన్షనరులలో నొకరు. వీరు మొదట పెదపాలెం వాస్తవ్యులుగా నుండి తర్వాత బందరులోనుండి యిటీవల చనిపోయిరి. ఇప్పుడు మరికొందరున్నారు. ఈ

•1. Krishna District Manual. •2. L. R. Vols. 5, 14, 39 of 59,
•3. L. R. Vol. 57 – P. 161, 162.

జమీ్దారై గోలొ్కండ నవాబు అధికారము లన్నియు 1788 నుండి యీస్టిండియా కంపెనీకి సంక్రమించెను. ఆ చరిత్ర మరొక ఆధ్యాయమున చదివెదము.

వెలిసేటివారు .1

వీరిలో మల్లిఖార్జునదొర 1660-87 మధ్య నెప్పుడో కళింగ దేశమునకు బోయి, యచ్చటి విజయనగరరాజు (వెంకటపతి లేక ఆనందరాజు) అనుమతిపై బంటుపల్లిని గట్టించెను. ఆతడచట నొక సైన్యాధికారిగా నుండెను. ఈయన మల్లిఖార్జునాలయము మొకటి నిర్మించెను. ఈతని కుమారుళ్ళలో రెండవ తిరపతిదొర 1687-1712 మధ్యయుండి నడిపల్లి గ్రామం నిర్మించెను. ఇతడుగూడ సైన్యములో నుండెను. ఈయన కుమారుడగు చిన కూర్మరాయు డత్యంత ప్రసిద్ధుడై 1712-57 మధ్య సేనాధిపతియయ్యెను. పెద విజయరామ రాజు (బొబ్బిలి యుద్ధములో చనిపోయినాడు) వద్ద ఆకాలములో బొల్లి గురప్పదొరయు నితడు నుండి బాదుర్లాఖాను, జాభరల్లీ మొదలగు సర్‌లస్కరులు గోలొ్కండ నవాబు ఆజ్ఞపై శ్రీకాకుళము కోట ప్రాంతమును వశమొనర్చుకొనుటకై వచ్చినప్పుడు, మొదట ఓడిపోయినను, మరల విజృంభించి, యా సేనాధిపతుల నోడించి, విజయనగర రాజుచే యనేక యీనాములు మన్ననల నందెను.

గురప్పదొర యాయుద్ధములలో చనిపోయెను. ఈ కూర్మరాయడు విజయనగరరాజునకు అనేక జమీ్దానులనుండి పన్నులను వసూలుచేయుటకై తిరుగుచుండెను. ఈవంశములో తర్వాతవచ్చిన కామనరాయడు, కృష్ణరాయడు ననువారు సైన్యాధికారులై యనేక యుద్ధములలో విజయనగరరాజుల పక్షమున బనిచేయుచు, ప్రేంచి వారిని వెడలగొట్టి, ఇంగ్లీషువారికి సహాయము చేయుటకై పాల్గొను

చుండిరి ♦. తర్వాత 1790–1815 మధ్య పాలనకువచ్చిన నారాయణ గజపతికాలములో నీవంశములో గురురాయడు ప్రసిద్ధసేనానిగా నుండెను. ఈయన ధర్మనందనవిలాస మను ప్రబంధము కాళ్ళకూరి గౌరీకాంతకవిచే వ్రాయించి కృతిభర్తయయ్యెను. ఇప్పటికీవంశీకు లాప్రాంతములందున్నారు. 18 వ శతాబ్దిని బొమ్మినేనివారు, కొమ్మినేనివారుగూడ సీతానగరమున సేనానులుగా నున్నారు.

మరికొందరు ప్రముఖులు.

మేదరమెట్ల గోపన్ననాయడు: 1808 ప్రాంతీయుడు. కొప్పుర్రు కాఫ్రరస్తుడు. ఇతడు అచట గోపాలస్వామిని ప్రతిష్ఠించెను. ఈయన వాసిరెడ్డి రామన్న జమీందారువద్ద సర్దారుగా నుండెను.
(L. R. Vol. 57 & 60.)

మేదరమెట్ల పెద్దమ్మ: 1672 ప్రాంతమున దర్శితా లూకా, కల్లూరిలో నామె యొక చెర్వును త్రవ్వించి ప్రసిద్ధికెక్కెను.
(N. I. D. 31.)

♦. ధర్మనందనవిలాసములోని యీక్రింది పద్యములు గమనార్హములు:

"అనుపమ సత్య శౌచ విజయాంకుడు కామయ యుద్ధవేదికిన్
దన భుజసత్వముంకువయొనర్చి యశోధవళాంబర స్ఫురత్
ఘనపధకాయమానము ప్రతాపమరాత్రికరూపమై దగన్
గొనియె జయేందిరన్ దిశలు గోరిక ముత్తెపు సేసఁజల్లఁగన్."

"ముష్కర పాదుషా లష్కరులకు మిత్తి, చెలుకారునే వీరు చేతికత్తి
పాదుషాహివజీరు పౌజులతలమేకు, చెలువారునే వీరు చేతిబాకు
గడిదేశ దుర్గాధికారుల పెనుమారి, చెలువారునే వీరు చేతిసూరి
యుత్కళదేశాధియూధ కల్పాంతంబు, చెలువారునే వీరు చేతికుంత

మతడు రాజాధిరాజ మాన్యప్రతాప
రాజపూజిత బిరుద విరాజితుండు
సీతమాంబోదరాంభోధి శీతభానుఁ
డాయత యశోధనుఁడు కూర్మయాఖ్య ఘనుఁడు."

కొమ్మినేని గురవప్ప : 1729 ప్రాంతీయుడు. తండ్రి కొండప్ప. ఈయనకుగల పైదుగురు కుమార్తెలు వెంకన్న, గంగన, పాపన, పోతన, చినపాపనలు కలిసి దొండపాడులో నా సంస్మరము చెరువు త్రవ్వించిరి. 1734 లో నీవంశములోని బసవన్న కొడుకు గంగన సీతారామస్వామి యాలయమును అనంతవరమున గట్టించెను. ఈ వంశీకులు గజముఖోపాఖ్యాన మను గ్రంథము వ్రాయించిరి. అది యిప్పుడు దొరకుటలేదు. (A. R, 72 of 17.)

నల్లా శ్రీరామనాయడు : 1729 ప్రాంతీయుడు. చెంగల్పట్టుజిల్లా జయపురం ప్రాంతమున మస్నెకావలి రుసుముల హక్కు సంపాదించిన యుద్యోగి. పళయశివరామ గ్రామములోని లక్ష్మీనృసింహాలయమునకు భూదానమిచ్చి యశస్వియయ్యెను.

(A. R. 219 of 22.)

దేవరకోట సంస్థానము •.

దీనికి చల్లపల్లి ముఖ్యస్థానము. దీనిలో 100 గ్రామములున్నవి. యేర్లగడ్డ గురవారాయుడు దీనిని 1576 సంస్మలో సంపాదించి తరువాత గోలొ్కండ నవాబగు అబ్దుల్లాకుతుష్షాకు సామంతుడయ్యెను. ఈయన 1607 లేక 1627 వరకు పాలించినప్మిమ్మట నాయని కుమార్తెలో తిరుమలనీడు దేశముఖియై దీనిని 1665 వరకు పాలించెనట. తర్వాత నతని సోదరుడగు గంగినీడు 1682 వరకు తానీషానవాబు సామంతుడుగా పాలించెను. పిమ్మట నతని తమ్ముడు కంచినీడు 1695 వరకు నేలెను. ఈతడు చాల ధర్మాత్ముడని చాటువులలో నుతింపబడినాడు. గోలొ్కండరాజ్యమప్పటికి ఔరంగజేబు చక్రవర్తికి లోబడెను. కంచినీడున కైదుగురు పుత్రులుండిరి. పాపినీడు, నాగినీడు, రామినీడు, గంగినీడు, వీరపనీ డనువారలు. మొదటి మువ్వురు సంస్థా

•. Krishna Dt. Manual నానారాజ్య విఖ్యాతజనచరిత్ర.

నమును 1698 వరకు పాలించిరి. తర్వాత గంగినీడు పాలించెను. ఇతడు 1708 లో చనిపోగా, జ్యేష్ఠపుత్రుడు నాగన్న సంస్థానాధికారి యయ్యెను. తర్వాత 1710 లో అంకినీడు వచ్చి 1723 వరకు సంస్థాన పాలన మొనర్చెను. ఈయనకు మువ్వురు పుత్రులుండిరి.

1723 లో వెంకటాద్రినాయుడు పాలకుడయ్యెను. దీనిని తర్వాత వచ్చిన హనుమన్న పాలించాడని 1732 లో అసఫ్‌జానవాబీ యనను తొలగించి పొజుదారు పాలనలో నుంచెను. 1735 లో నాగేశ్వరుడు పాలకుడయ్యెను. తర్వాత 1745 వరకు 10 సం॥లు నాగేశ్వరుడు పాలించెను. ఈ కాలములలో వీరొనర్చిన కార్యములు తెలియుటలేదు. 1751 లో దీనిని సలబత్ జింగ్ ఫ్రెంచివారికియ్యగా యచట పాలకుడగు కోదండరామదేశాహి కొండవీడుసీమకు వెళ్ళిపోయెను. ఈ జమీందారపుడు కొంత పెన్షన్ పొందుచువచ్చెను. 1759 లో ఫ్రెంచి యధికారముపోయి, యీస్టిండియాకంపెనీ పాలన వచ్చెను. 1765 లో కోదండరామనాయుడు జనరల్ కోయిలాండును ఏలూరులో దర్శించి తిరిగి సంస్థానపాలన సంపాదించెను. బసలత్ జంగు కాలములో అమలుదారు ఆలీఖానుకు యీయనకు తగాదాలు వచ్చి జాపర్లీ బేగును పంపి అమలుదారు గ్రామాలు దోపించగా, తుదకు రాజీపడి, కంపెనీవారికి యిచ్చివేసెనట. అప్పటికి 16 వేల వరహాలు లేక రూపాయలు పేష్కషు ఉండగా 40 వేలకు పెంచ బడెను. 1782 లో కళ్ళేపల్లి గ్రామములోని దేవాలయ మితడు బాగుచేయించెను [1]. 1791 లో నితడు చనిపోగా రెండవ వెంకటాద్రినాయుడు పాలన మొదలుపెట్టెను. 1792 నుండి నాగేశ్వర నాయుడు పాలించుచు 1796 లో కళ్ళేపల్లి అగస్తేశ్వరస్వామి యాలయమున గోపురము కట్టించెను [2]. ఈయన తర్వాత రెండవ

---

[1]. S. I. I. Vol. VI No. 83. [2]. S. I. I. Vol. VI No. 79.

అంకినీడు పాలనకు 1798 లో వచ్చి చల్లపల్లికోటలో నొక సౌధము నిర్మించి, శివగంగలో నొక మహిషాసురమర్దనిదేవిని ప్రతిష్ఠించి కొన్ని భూములనిచ్చి పేరొందెను •1. ఈయనకు ఫ్రెనహాలోని పీష్వా "శ్రీమంతు" బిరుద మొసంగెను. షాఆలంచక్రవర్తి "రాజా బహద్దర్, జుద్ధాతుల్ఎక్రాన్" అను బిరుదులిచ్చెను. ఈయన సంస్థానములో కాసుల ఫ్రురుషోత్తముడనే భట్టుకవి యుండి, 2 శతకములు దేవుళ్ళమీద రచించెను. ఈయనమీద చాటువుల జెప్పెను. 1816 లో నీయన సంస్థానపాలనను చేయలేక సర్కారువశము జేసెను. అంచుచే కోర్టు ఆఫ్ వార్డ్సు క్రిందికివచ్చెను. ఈ సంస్థానమునకు 85 వేల రూపాయల పేష్కషు కట్టబడుచుండెను.

పులివర్తిసీమ.

1560 ప్రాంతమున దీనిని సూర్యదేవర పెదనారసింహ, చిన నారసింహానాయడులు పాలించిరి. 1579 నుండి ఈసీమలో మాణిక్యారావుగారికి మన్నెవారు పదవినిచ్చి సూర్యదేవరవారికి చౌదరీతనమును రాయరావను మహారాష్ట్ర సేనాపతి (కుత్బా నామంతుడు) యొసంగియుండెను. సూర్యదేవరవారు రాచూరుకోట వశమొనర్చునందున మోసముచే మాణిక్యరావు కైకొనెను •2. ఈ వంశమువారింకను గుంటూరు జిల్లాయందున్నారు.

చిరుమామిళ్ళ నాయుడమ్మ – కోదండరామ, రామనాయడులు.

వీరు 1760 ప్రాంతీయులు, వాసిరెడ్డి పెదపద్మనాభుని కుమార్తెయగు రమణమ్మ వీరి తల్లియగుటవల్ల, వాసిరెడ్డివారి రాజబంధుప్రులై యుండి, వారివద్ద సైన్యములలోనుండి అప్పుడు జరిగిన యుద్ధములందు బాల్గొనుచుండిరి. ఈవంశములో తర్వాతవచ్చిన

•1 A. R. Vol. 401 & 403 of 32–33. •2. L. R. Vol. 4 I. P. 477.

పాపయ్య 'శకుంతలాపరిణయ' మను గ్రంథమును వ్రాయించి ప్రసిద్ధి కెక్కెను (వావిళ్ళ ప్రచురణ). ఇవి బేతపూడి కృష్ణయ్యచే రచింప బడెను. ఈవంశములోని వెంకటపతిగూడ 1748 వ్రాంతమున జరిగిన వెలమ కమ్మవారి యుద్ధములో వ్రాల్గొనెను.

మేడూరిసీమ – కోనేరు రామచంద్రుడు.

1698 సం॥లో నీయనయు, వెలమజమీందారు వెల్లంకి గోపాల రావు, వరికొండ విస్సంరాజులు కలిసి ఔరంగజేబు చక్రవర్తివద్ద మేడూరిసీమ, జమలవాయి పరగణాలకు సమిష్టి దేశపాండ్యసనదును బొంది యచట తమ యధికారము చలాయించిరి. రామచంద్రుడు దేశపాండ్య చౌదరీతనములు నిర్వహించియుండును. (నానారాజ్య విఖ్యాత జనచరిత్ర Vol. I.)

కల్దిండిసీమ.

దీనిని దాదాపు 18 శతాబ్దిలో కామినేని పెదభోగినీడు పాలించెను. ఈయన పెద్దింటి అప్పలాచార్య శిష్యుడనియు 'గండభేరుండ, దానరాధేయాది' బిరుదములు గలవాడనియు, చాటువులందున్నది. తండ్రి గురవయ్య. చినభోగినీడుగూడ దాతగా బేరొందెను. ఈత డీవంశములోనివాడే ♦1.

మరికొందరు ప్రముఖులు.

విప్పర్ల పెదరామన్న: ఇతని కాలనిర్ణయము తెలియదు. చౌడమ్మపల్లె గట్టించి బోయరాజులు దోపిడికిరాగా, వారి నీతడు జయించి పారదోలెనట. 300 మంది అట్లు దొంగలువచ్చినను యెదిరించి తరిమివైచెను. ఈయన 18వ శతాబ్దివాడై యుండును ♦2.

♦1. క్రీ. ♦2, చాటువులు, చాటుపద్య మణిమంజరి క్రీ కమ్మవారిచాటువులు.

మల్లంపల్లి నారప్ప: ఈయన 1715 ప్రాంతీయుడు. యలవర్రులోని వేణుగోపాలాలయము తిరిగి కట్టించి, యితడు పేరొందెను. (L. R. Vol. 5 P. 366.)

దావులూరి పాపినీడు: 1702 లో నితడు యింటూరులో శివాలయము గట్టించి, జమిందారుచే కొంతభూమినిప్పించి పేరొందిన ప్రముఖుడు. (L. R. Vol. 57 P. 91.)

సర్రాజు కోదండయ్య: ఈయన 1747 లో మార్కాపురం చెన్న కేశవస్వామి రథము బాగుచేయించెను. (L. R. Vol. 38.)

మండువ అయ్యన్న నాయడు: సూరవరం వాస్తవ్యుడు. 1750 లో నచటి చెన్న కేశవస్వామి దేవళము నితడు తిరిగి కట్టించెను. దీనికి వాసిరెడ్డి జమీందారు యీనామిచ్చెను. నుండువవంశీకులు తంజావూరు రఘునాథనాయకుని సైన్యములో నుండినట్లు రఘునాథాభ్యుదయ నాటకమునన్నది. (L. R. Vol. 50.)

యడ్లపాటి వెంకట్రామయ్య: ఈయన 1798 లో బోడపాడులోని సోమేశ్వరాలయము తిరిగి కట్టించి, పూజాదుల నేర్పరచెను. (L. R. Vol. 50.)

సర్దార్లు బొమ్మేపల్లి తిరువెంగళప్పనాయడు, బత్తిని శింగరప్ప, నరసన్ననాయడులు: వీరు 1766 ప్రాంతీయులు. వాసిరెడ్డి రామన్న బహాదరు జమీందారుగారివద్ద వీరు సర్దారులుగానుండి గ్రామాలలో కలతలు లేకుండ జూచుచుండిరి. వీరికి కొప్పర్రుగ్రామము స్థావరముగానుండెను. (L. R. Vol. 57 పుట 66) శింగరప్ప, నరసన్ననాయడులు పూర్వం అద్దంకిపాలకులగు మంద పాటివారివద్ద నుద్యోగులుగా నుండిరట.

గార్లపాటి లక్ష్మీనారాయణ, సుబ్బయ్యలు : వీరు 1766 ప్రాంతీయులు. వీరి తండ్రి శేషాచలం కట్టించిన సీతారామాలయము శిథిలముకాగా పునఃకట్టించిరి. (A. R. No. 27 of 29.)

చల్లా వెంకటపతినాయడు : 1770 ప్రాంతీయుడు. కొప్పర్తి, గోళ్ళపల్లి, అప్పరాజుపల్లె మన్నెకావలి రుసుములహక్కు నితడు పొంది పరిపాలించెను. (L. R. Vol. 37.)

కమ్మ బుచ్చన్న : జూలకల్లు వాస్తవ్యుడు. 1789 ప్రాంతీయుడు. ఇతడచట నొక చెర్వు, బావి త్రవ్వించుటయేగాక 'గోపాల స్వామి యాలయమును తిరిగి కట్టించి, విఘ్నేశ్వరాలయము నూతనముగా నిర్మించి పేరొందెను. ఆగ్రామమప్పుడు మల్రాజు గుండారాయణింగారగు వెలమ జమీందారునిది. (A. R. No. 294 of 30)

నెల్లూరి పాపినీడు : ఇతడు 1623 ప్రాంతీయుడు. అబ్దుల్లా కుతుబ్షా పాలించు కాలములో నాతని పుణ్యముకై యితడు, మరి కొందరు కలసి అత్తలూరులో చెర్వును బాగుచేయించి పేరొందిరి. (A. R. No. 273 of 34–35.)

ఉపసంహారము.

ఈరీతిగా కమ్మవారు మహమ్మదీయ పాలనలో గొన్ని యధికారము లచ్చటచ్చట సంపాదించి నిర్వర్తించుచువచ్చిరి. మిగత వారు వ్యవసాయవృత్తిలోనుండిరి. 1552 ప్రాంతమునుండి దేవాలయములు మహమ్మదీయులు, వారి చేతిక్రింది ప్రపంచిసైనికులు నాశనముచేయుచు వచ్చిరి. ఒక్క తానీషాకాలములో మాత్రమువి ఆపివేయబడెను. గాని మరల 1687 నుండియు ప్రారంభమయ్యెను. 1707 లో ఔరంగజేబు చక్రవర్తి చనిపోవువేళ కీకార్యము లమలునందుండెను. ఆతడు చనిపోయినతర్వాత మరల వాని నెచ్చటివారచట బాగుచేసు

కొనగా, జమీందార్లీనామలిచ్చి పోషించుచువచ్చిరి. ఈయుద్య మములో కమ్మసామంతులు, యితర కమ్మప్రముఖులుగూడ ముందు నకువచ్చి సాగించినట్లు పైచరిత్రలు తెలుపుచున్నవి. ఈ మహమ్మదీయపాలనలో విద్యాభివృద్ధి కుంటువడెను. గ్రంథరచనలు తగ్గినవి. 1800 తర్వాతనే మరల నవి కనబడుచున్నవి. హైతులు చాలమంది మహమ్మదీయరాజ్యములో పన్నులు వగైరా బాధలు పడలేక వలసలకేగుచువచ్చిరి. 1593 నుండి యిట్టివి కలవని మంగళగిరి శాసనమ్మునుబట్టి నుడువవచ్చును. ఈకాలములోనింక ననేక కమ్మ సామంతు లుండవచ్చును. కాని వారి చరిత్రలు కాలగర్భమున లీనమైనవి. లోగడ నుడివినవారుగాక ఒక చాటుపద్య మిట్లున్నది కమ్మసామంతులు నరపతి, గిజపతి, అశ్వపతుల వద్దనుండి అందలాలు, పాలకీలనెక్కు ప్రభువులుగా వర్ణించినది. తాడిపత్రిలో రాయల వంశీకుల పాలనలో 66 అందలాలెక్కు కమ్మప్రభువు లుండెడివారట.

"కాజ తిమ్మనీడు, ఎలమంచి పర్వతాలు, కోనేరు వెంకటాద్రి, రేగుల అంకినీడు, పిన్నమనేని అసంతనాభుడు, జొట్టి జగ్గనీడు, పర్వతనేని జగ్గనీడు, కొమ్మినేని వెంకటాద్రి, కొడాలి పేర్నీడు, మండవ గంగినీడు, దాసరి వెంగన్న, వెల్లంకి బసివినీడు, కర్లపూడి యెర్రయ, ముల్లంకి మూర్తినీడు, తమ్మారెడ్డి అంకినీడు, చలసాని సోమినీడు, బొప్పన హరినీడు, లింగము ఫుల్లయ్య, వీరపనేని వెంకటాద్రి, మాగంటి నాయుడమ్మ, కలగర నరసన్న, వీరందరు శత్రుల జయించి, పణ్యంబు సంతరించి, రాజ్యభారమువహించి, హితుల బోషించి, పల్లకీలలో దిరుగుచు వైభవముతోనుండిన కమ్మచౌదరులట. కమ్మ వారు దేవబ్రాహ్మణుల బోషించుటలో నీకాలమునగూడ మిక్కిలి మేలొందిరి.

(కమ్మవారి చాటువులు.)

మరికొందరు కమ్మవారు.

పెమ్మసాని కుమార తిమ్మానాయడు : ఈతడు 1675 ప్రాంతీయుడు. చెంగల్పట్టుజిల్లాలో నితడు గోల్కొండనవాబు అబ్దుల్లాకుతుబ్షా సామంతుడుగా నుండెను. తిరునిన్రాయూరులో గొన్ని. పన్నులను చెర్వునిర్మాణమునకై విధించుచు నొక శాసనము లఘించెను. (A. R. No. 177 of 37–38.)

ధూళిపాళ్ళ గోపన్న : ఇతడు 1729 ప్రాంతీయుడు. చర్ల తాలూకా రాజంపల్లిలో గోపాలస్వామికి దేవాలయము కట్టించి, ఈయన శాసనము వేయించెను. ఈయన తండ్రి గురువన్న. తాత అక్కన్న.

వక్కలగడ్డ వీరప్ప : 1750 ప్రాంతం గ్రామాల యిజారా దార్లలో నితడొకడు. ఇతడు కొన్ని గ్రామాలు కవులునకు తీసు కొనుచు పేరొందెను. (L. R. Vol. 10.)

దొప్పలపూడి రమణప్ప : ఈయన 1687 ప్రాంతీయుడు. గుంటూరు సమీపంలోని అడుసుపల్లె గ్రామంలో వేణుగోపాలాలయము నితడు కట్టించెను. ఈయన యీదేవునకు, అర్చకులకు 6 కుచ్చెళ్ళ భూమినిచ్చెను. కుచ్చెల యనగా దాదాపు 24 యకరములు. (L. R. Vol. 3.)

సాగి రఘునాధయ్య : 1619 ప్రాంతీయుడు. ఇతడు వప్పిచెర్లలో హనుమంతాలయమునద్ద మంటపము గట్టించెను. (A. R. No. 566 of 1910.)

విప్పర్తి మల్లినీడు, వెంకటాద్రి, గంగన్న నాయడులు : వీరల తండ్రి తిమ్మానాయడు. 1648 ప్రాంతీయులు.

వీరు దువ్వగ్రామంలో గోపాలరాయస్వామి ఆలయం తిరిగి కట్టించి పేరొందిరి. (A. R. No. 15 of 29-30.)

కూచి వెంకటగిరి, వెంకటాద్రి, వెంకటపతి నాయకులు : వీరు 1676 ప్రాంతీయులు. బ్రాహ్మణ భక్తులు. వీరు కొన్ని గ్రామములు గుత్తకు తీసుకొనుచుండిరి. అందులో వెలిఫుట్ల గ్రామం బ్రాహ్మణులకు దానమిచ్చి పేరొందిరి. (L. R. Vol. 14–57.)

అద్రగడ బుచ్చన్న : ఈయన 1687 ప్రాంతీయుడు. అడుసుపల్లె వాస్తవ్యుడు. ఇతడు అచట వీరభద్రాలయము గట్టించి పేరొందెను. (L. R. Vol. 3)

దేవినేని బసవన్న నాయుడు : 1699 ప్రాంతీయుడు. ఈయన బాపట్ల తాలూకా దండమూడిలో రామలింగేశ్వరాలయము కట్టింపగా, దానిని తర్వాత మహమ్మదీయులు శిధిలమొనర్చిరి. వెల్లంకి బసవన్న తిరిగి దానిని క్రోధన సం॥లో నిర్మించెను.
(L. R. Vol. 60)

శాఖమూరి వెంకటనారసింహుడు : తండ్రి రఘు నాయకప్రభువు. ఈ వెంకటనారసింహుడు కొన్నియుద్ధములలో పాల్గొనుచు వచ్చెననియు, మన్నె రాజనియు నీతనిపేరిట చాటువులు తెలుపుచున్నవి గాని వివరములు కనబడవు. శాకమూరివారు కొందరు 1616 లో జరిగిన తోపూరుయుద్ధములో గొబ్బూరి జగ్గరాజు పక్షమున నిలిచి, తంజావూరు రాజగు రఘునాథరాజుగారితో జరిగిన యుద్ధమున బారిపోయినట్లును, వెలుగోటి మేచభూపతి వారిని బార దోలినట్లును, వెలుగోటివారి వంశావళి తెలుపుచున్నది. 1622 ప్రాంతమున శాకమూరి అనంతప్ప ఉదయగిరిలో నొక గ్రామమెద్ద. నవాబు కరిణీకం మాన్యమిచ్చుచు వ్రాసిన యొక శాసనములో

నితనిపేరున్నది (N. I. 4/16). ఈవంశీకులు తర్వాతకాలములో వాసిరెడ్డి వెంకటాద్రిప్రభువువద్ద సేనాధిపతులుగా మెలంగినట్లుకలదు.

కమ్మవారి వలసలు.

15 వ శతాబ్దిలో మహమ్మదీయపాలన జరుగుచుండగా మంగళగిరి ప్రాంతమునుండి యితరచోట్లకు జనులు వలసలకేగుచు వచ్చిరి. ఇట్టివారిలో కమ్మవారుగూడ జేరియుండిరి. ముఖ్యముగా 17, 18 శతాబ్దులలో నీవలసలు కమ్మవారిలో హెచ్చుగా గనబడుచున్నవి. వీరు రాయలసీమ ప్రాంతములకేగి దాదాపు 50 గ్రామములు నూతనముగా నేర్పరచుకొని యచట భూములను సంపాదించుకొని నూతనముగా వ్యవసాయము వృద్ధిజేసిరి. ఈవిషయములు ఆయాగ్రామ లోకలురికార్డులలో కనబడుచున్నవి. విజయనగర సామ్రాజ్యకాలములో యిచ్ఛాపూర్వకముగా సైనికులుగా, ఉద్యోగులుగా, రైతులుగా దక్షిణసముద్రమువరకు వలసకేగుటను అలవాటుపడిన కమ్మవారు 17, 18, 19 శతాబ్దులలో విరివిగా వలసలు సాగించినట్లు కనబడుచున్నది. బహుశా వర్షములులేక కాలమానము బాగుగా లేకపోవుటవల్లగూడ నిట్లు జరిగియుండును. (L. R. Vol. 10, 11, 17, 19, 20, 35, 39, 41, 5, 15, 36, 44, 48, 50 & 56.) హెచ్చు కవుళ్ళబాధలు, శిస్తుల తీసివేతలు లేకుండుటగూడ కారణము.

కోయంబత్తూరు కమ్మవారు – సతీరంగమ్మ యుదంతము.

మహమ్మదీయ పాలనలో కొందరు ఢిల్లీచక్రవర్తుల సామంతులుగాగూడ నుండిరట. అట్టివారిలో కాకర్ల వెంకటపతినాయడొకడు. ఒకనాడు ఢిల్లీనవాబు (పేరు తెలియదు) వెంకటపతినాయని కుమార్తె సత్తిపేరమ్మ సౌందర్యమును గురించి విని మోహాపర

వశుడై యాపెను పెండ్లాడగోరెనట. గాని మతాంతరుడగు నితని కిచ్చుటకు వెంకటపతినాయని కిష్టములేకుండెను. రాజా రాచకొండల గోవిందప్పనాయడు అప్పుడు కర్మగిరియనుచోట నొక పాలకుడుగా నుండెను. ఈ కమ్మవంశీకు లాకాలములో ఓరుగంటిశక్తి రేణుకా దేవిని పూజించువారట.

నవాబు తప్పనిసరిగా పేరమ్మను వివాహమాడగోరగా, వెంకట పతి, ఆతని బంధువులుసహా లోపల యిష్టములేక మోసముచే నవాబును నిరాదరించ దలపెట్టిరి. ఒకనాటి సుముహూర్తమునకు దర్జిరమ్మని వెంకటపతినాయడు నవాబునకుజెప్పి, యాలోపలనే దమ వర్గిమంతయు పెన్నానదిదాటి దక్షిణదేశమునకు బారిపోయిరి. వారి నివాసగృహమధ్యమున నొక కుక్కనుమాత్రముంచిరి. నవాబు వచ్చిచూచి రోషముతో వెడలిపోయెను. ఈకథ యెప్పుడు జరిగెనో తెలియుటలేదు. ప్రాయశః 14, 19 శతాబ్దముల మధ్యలో నై యుండును.

బలభద్రరామయ్య, వెంకటపతినాయడులు, గోవిందప్పనా యడు మొదలగువారందరు కోయంబత్తూరు ప్రాంతములకు వలస పోయిరి. పేరాప్రాంతమునకుపోయి భూములుకొని కంబలిమెట్ట, ఊంజపాలెం, కొండయంపాళియం, పెరుందొర యనే గ్రామములను కట్టుకొని వసించుచు వ్యవసాయముచేసుకొని జీవింపనారంభించిరి. వీరందరును యిక్ష్వాకువంశీకులగు ప్రతాపరుద్రుని వంశములోని వారని "సతీరంగమ్మ" చరిత్రనుబట్టి, ద్రావిడ కమ్మపురాణమునుబట్టి తెలియుచున్నది.

ఇట్లు వలసకేగిన కమ్మవారిలో తర్వాత నంబూరి కొండమ నాయడు, అయ్యపనాయడు, వేణుగోపాలస్వామినాయడు, రంగప్ప,

వెంకటాద్రి, రామినాయడు, నల్లమనాయడు, ఉబ్బట్ల కులశేఖర నాయడు, దుగ్గెన నారప్పనాయడు, పేరినాయడు, పేపళ్ళ రంగనాయడు, ఉబ్బట్ల కస్తూరినాయడు మొదలగువారు ఆప్రాంతములో ప్రసిద్ధులుగానుండిరి. కొండపనాయనికి 12 యూళ్ళపై యధికారముండెనట. కొండపనాయని కూతురు రంగమ్మ చిన్నతనమునుండి భగవద్భక్తిపరాయణయై యుండి దుగ్గెన పేరినాయనిని పెండ్లాడెను. ఆతడు కొంచెము పిచ్చివాడుగా నుండెను. రంగమ్మ తల్లియగు మంగమ్మ పిల్లను ప్రసవించి చనిపోగా తండ్రి కోనమ్మను వివాహమయ్యెను. ఆమె రంగమ్మను నానాహింసలబెట్టి తండ్రికాబాధలు తెలియనీయదయ్యెను. రంగమ్మ తండ్రి కేకపుత్రికయై మొదట మిక్కిలి గారాబముతో బెంపబడినను; సవతితల్లి కాలమున నెన్నికష్టములు గల్గినను, సహించి, తండ్రికిసైతము జెప్పక పతిభక్తితో నుండెను. చివరకామె పతి పేరినాయడు చనిపోగా నామె యాతనితో సహగమనమొనర్చెను. ఈమె తన మహత్వమును అందరికి కనుబరచగా, బంధువులందరామె పేర నొక గుడిగట్టించి, మేటి యుత్సవములు సాగించుచున్నారు. ఆమె భక్తులకు కోరికలను దీర్చుచు ప్రసిద్ధివహించెను. ఆమె చరిత్రయంతయు నరవములో బుట్టికథగా నాపాంతములందు కథకులు చెప్పుచున్నారు. తెనుగులోనిది సతీ రంగమ్మ చరితగా ప్రకటింపబడియున్నది.

19 వ శతాబ్దిని కమ్మవారి స్థితి.

ఈ శతాబ్దినాటికి కమ్మవారు ఆయాజిల్లాలలో స్థిరనివాసము లేర్పాటుచేసుకొనిరి. ప్రతిజిల్లాలోను కొన్ని కమ్మవంశములు ప్రఖ్యాతికివచ్చెను. వారి యండదండలను తక్కినవారుగూడ నివసింప దొడగిరి. ఇట్లున్నవారిలో—

గుంటూరుజిల్లాయందు : ముఖ్యముగ వాసిరెడ్డి, చావ, చిరుమామిళ్ళ, సాయపనేని, కొసరాజు, సూర్యదేవర, వెన్నం, దేవినేని, కొత్త, సుంకర, పరుచూరి, జాగర్లమూడి, యేర్లగడ్డ, కొత్తపల్లి, మల్లిపెద్ది, పొతకమూరి, కోగంటి, శాఖమూరి, దేవభక్తుని, కోట, పాములపాటి, మల్లెల మున్నగు వంశములును;

కృష్ణాజిల్లాలో : అడుసుమల్లి, బొప్పన, కాజ, యేర్లగడ్డ, వీరపనేని, పర్వతనేని, త్రిపురనేని, లింగం, కోనేరు, గద్దె, కఠితపనేని, కోవెలమూడి మున్నగువంశములును;

గోదావరిజిల్లాలో : ముళ్ళపూడి, బలుసు, చిట్టూరి, కరుటూరి, దేవరపల్లి, నెక్కంటి, కలగర, బిక్కిని, నీరుకొండ, మల్లిన, పెండ్యాల, అల్లూరి, చోడె, బోళ్ళ మున్నగు వంశములును;

చిత్తూరుజిల్లాలో : బొల్లిని, చుండూరు, దావులూరు, పరుచూరు మున్నగు వంశీకులును;

బళ్ళారిజిల్లాలో : ముంట్లూరి, చెరుకూరి మున్నగు వంశములును;

నెల్లూరిజిల్లాలో : రావెళ్ళ, రావుల, మేదరమెట్ల, పెమ్మసాని మున్నగు వంశములును;

కోయంబత్తూరుజిల్లాలో : కాకర్ల, దుగ్గెన, నంబూరి, ఉబ్బట్ల, పేపళ్ళ, రాచకొండల మున్నగు వంశములును;

రామ్నాడు, తిరునెల్వేలి జిల్లాలలో : పెమ్మసాని, బెల్లం, రావెళ్ళ, కొత్తపల్లి, కొత్త, కొండపల్లి మున్నగు వంశములు.

మధురజిల్లాలో : గుంటూరు మున్నగు వంశములును;

అనంతపురంజిల్లాలో : పత్తిపాటి, మలినేని, ఏరువ మొదలగు వంశములును;

శ్రీకాకుళం, విశాఖపట్టణజిల్లాలలో : వెలిసేటి, కొమ్మినేని, మేదర మెట్ల, చొట్ల, బొమ్మినేని, యరమనేడి, గురాల, గోపిన, మన్నె మున్నగు వంశములును;

యట్లే మరికొన్ని జిల్లాలలో మరికొందరును (వారిపేర్లిపుడు లభ్యము కాలేదు) మిక్కిలి ప్రసిద్ధులుగానుండి, స్థానికముగా పలుకుబడి, పేరు గలవారగుటయేగాక నాయంచోట్ల కొందరుదాతలు పెక్కు ధర్మకార్యము లొనరించుచు వచ్చినట్లు కనబడును.

౭. బ్రిటిషు పాలనలోను, తర్వాతను గల కమ్మవారు.

1750 సం॥లో గోల్కొండ నవాబు మొర్జఫాజంగు తాను రాజ్యమునకు వచ్చుటలో సాయపడినందుల కుత్తరసర్కార్లను ఫ్రెంచివారికి పాలించనిచ్చెను. 1752–53 సం॥లోను తర్వాతను మరికొన్ని యీాబడెను. ఈకాలములోగూడ చందోలువంటి కొన్ని హిందూదేవళములు నాశనమయ్యెను. 1757 లో బొబ్బిలికోటను నాశనముచేసిరి. తర్వాత విజయనగర సీతారామగజపతి మొదలగు వారు ఫ్రెంచివారిని తొలగించి, ఈస్టిండియాకంపెనీ పాలన తెచ్చు టకై వారికి కొన్నియుద్ధములందు సాయపడిరి. 1764 లో సర్కార్లపై యధికారమును నిజామల్లీఖాను నవాబునుండి కంపెనీవారు పొందిరి. ఈస్థితిలో 1787 లో కమ్మవారు కొందరు చెంగల్పట్టుజిల్లాకు వలస పోయిరి. విజయనగరపు విజయరామరాజుక్రిందను, తర్వాతవచ్చిన గజపతులక్రిందను కొందరు కమ్మవారు సేనాధిపతులుగా నుండిరి. 1788 వరకు గుంటూరు సర్కారుమాత్రము సలబతుజంగు తన సోదరుడగు బసలతుజంగునకిచ్చెను. తర్వాత నిది కంపెనీవారిక్రిందికి వచ్చెను. కంపెనీవారి పాలనలోను, తర్వాతను 1832, 1877, 1891 లలో ఆంధ్రదేశమున గొప్ప కరవులు వచ్చెను. 1832 నాటి నందన కఱవు చాల తీవ్రముగా నుండుటచే గుంటూరుజిల్లాలో 1½ లక్షల జన మాకలికి తాళలేక చనిపోయిరి. అప్పుడు దోపిడు లనేకము జరిగెనట. ఇది చూచినపిమ్మట కంపెనీవారు కొంత పెట్టుబడిపెట్టి కృష్ణా, గోదావరీ నదులకు ఆనకట్టలను సర్ ఆర్థర్ కాటన్‌దొర యింజనీయరాధ్వర్యమున 1852–55 సం॥ల మధ్య నిర్మించిరి.

తర్వాత కరపులున్నను తీవ్రముగాలేవు. కంపెనీవారి యక్రమ పాలన, సొమ్ము దుబారాలు, ప్రజల కష్టాలు, ఉత్తరదేశమున సిపాయి పితూరీలుకారణముగా యిండియారాజ్యము విక్టోరియారాణి వశమొనర్చుకొనెను. తదాది ఆమె ప్రతినిధులు, గవర్నరులు ౬ సంవత్సరములకొకసారి మారుచు, అనేకులు మన రాష్ట్రములను పాలించుచువచ్చిరి. ఆచక్రవర్తిని తర్వాత నామె సంతతివారే వరుసగా మనదేశ చక్రవర్తులైరి •.

1802 నుండి దేశముఖులు, జమీందార్లవద్దనుండి సైన్యములను, ఆయుధములను తొలగించి కంపెనీవారు తమ స్వంతసైన్యములతో దేశరక్షణ చేయుచుండిరి. అదాలతు, సుప్రీంకోర్టు లేర్పరచి, జిల్లాకలెక్టరులను నియమించి ప్రజలకు న్యాయము కలుగజేసిరి. హైకోర్టు, జిల్లాకోర్టు లేర్పడువరకు నివియే పనిజేసెను. 1802 నుండి యనేక రిగ్యులేషనులు, చట్టములు నేర్పడెను. మన్రోగారు వచించిన రైతువారిపద్ధతి అమలునకువచ్చెను. ఈ బ్రిటిషువారి పాలనము 1947 వరకు జరిగి దేశము స్వతంత్రమయ్యెను. బ్రిటిషుపాలనలో నూతనజమీలేర్పడుటను ప్రోత్సహించెను. అందుచే పారంపర్య జమీలేకాక, నూతనజమీలుగూడ కమ్మవారిలో కొందరు సంపాదించిరి. ఈజమీలు మహమ్మదీయపాలనలో శాశ్వతమైనవి కాకున్నను, పరిపాలనాసౌకర్యమున్నకై బ్రిటిషువారు వీనిని శాశ్వత పరచిరిగాని వీనిలో పూర్వమువలె న్యాయవిచారణ, సైనికపోషణ, దేశరక్షణ బాధ్యతలు జమీందార్లకు లేకుండజేసిరి.

1852 లో మదరాసు విశ్వవిద్యాలయమును, 1923 లో ఆంధ్ర విశ్వవిద్యాలయమును వెలసినవి. తక్కినవారివలెనే వానియందనేకులు కమ్మవిద్యార్థులు చదివి పట్టములనుబొంది, దేశసేవాపరాయణులై,

• సప్తమ యెడ్వర్డు, పంచమ జార్జి, ఆరవ జార్జి మొదలగువారు.

యుద్యోగములను స్వీకరించి ప్రభుత్వముక్రింద నమ్మకముతో పని చేయసాగిరి. ఇకనీకాలపు కమ్మనామంతులను, వారిచరిత్రలను తెలుసుకొందము. జాతీయకాంగ్రెసు దేశములో నేర్పడినపుడు బొంబాయికాంగ్రెసునకు ఆంధ్రప్రతినిధిగా 1885 లో కమ్మవారిలోని పల్లెవాయి రంగప్పనాయనుగారు వెళ్ళియుండిరి. ఈయన మదరాసు నందలి స్థానికసంస్థలలో ప్రముఖమెంబరుగా నుండెను.

చింతపల్లి వంటు, నందిగామపరగణా జమీలు.

వాసిరెడ్డి వెంకటాద్రి నృపాలుడు •.

1783 సం॥ యీ జమీలు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నృపాలుడు ఆక్రమించినట్లు లోగడ తెలిపితిమి. ఈతడు కమ్మవారిలో నత్యంత ప్రసిద్ధపాలకుడు. ఈయన 1761 లో జన్మించెను. ఈయన 552 గ్రామములను పాలించెను. మొదట గోలొ్కండ • నవాబు సలబత్ జంగు సోదరుడగు బసలత్ జంగునకును, తర్వాత యీస్టిం డియాకంపెనీ, మద్రాసుశాఖకును లోబడి సంస్థానపాలన గావించెను. ఈయన చాలా ధర్మాత్ముడు. అనేక పండితులను, కవులను, బ్రాహ్మణులను, దేవాలయములను పోషించెను. చాలా దేవాలయ ములను పూర్వము శిథిలమయినవానిని నిర్మించెను. తన సీమలలో అనేకచోట్ల దేవాలయముల కీనాములిచ్చెను. బ్రాహ్మణులకు 66 గ్రామములం దగ్రహారభూము లేర్పరచెను, ఇతడు ఒకసారి బంగారుతోను, రెండుసార్లు వెండితోను తులాభారముల తూగి పంచిపెట్టెను. ఈయన తండ్రిపేర జగ్గయ్యపేట, తల్లిపేర అచ్చమ్మ పేట, తనపేర రాజాపేట, నాయనిపేటలను గట్టించెను. ఈయన

• Krishna Dt. Manual, వాసిరెడ్డి వంశచరిత్ర. Local Records 3, 5, 7, 12, 14, 39, 57, 50. 59.

కనేక బిరుదావళి కలదు. ఈయనవద్ద 3 వేల సైన్యముండెను. 1802 నుండి యీ జమిందారుల పలుకుబడి తగ్గిపోవలెనని కంపెనీ వారు వారి సైన్యములను తగ్గించునట్లు చేసిరి. ఈయన దోపిడి గాండ్రగు చెంచులను 150 మందిని చంపించెను. ఈయనకు నైజాము 'మన్నేసుల్తాను మన్సబ్ దార్' బిరుదునిచ్చెను. ఈయన గ్రామములు మొత్తముగా ఇజారాకు ఇచ్చుచుండెను. కొత్త సంగన్నగారీయిజారా దారులలో నొకడు. ఈయనకాలములో 1816 లో పిండారీదండొకటి పన్నుకొర్కై వచ్చి గ్రామములనుదోచి, నానాబాధలుపెట్టి, కన్య లనుకూడా చెరబెట్టుచుండిరి. అప్పటికి సైన్యములు లేనందున, యెట్లో కష్టపడి అమరావతికి వచ్చినపుడు పారద్రోలించెను. ఈయన మొదట లక్ష్మీపురమను చింతపల్లికోటలోను, తర్వాత 1796 నుండి అమరావతికోటలోను ఉండెను. కవులనేకులు ఈయనపేర చాటు వులు వ్రాసిరి. ఈయన దానధర్మములకు మితిలేదు. ఈయనకుగల ఇర్వురుభార్యలకు సంతానములేక, ఇద్దరు కుమార్తెలను పెంపుదీసుకొని నారికి జమీ భాగించి చేబ్రోలు, అమరావతి, ఖండములేర్పరచి 1816 లో చనిపోయెను. కాని యివి అమలులోకి రానీయక జ్యేష్ఠ పుత్రుడు జగన్నాధబాబు ఆక్రమించెను. ద్వితీయుడు రామనాధ బాబు వ్యాజ్యమువేసెను.

ఈయనవద్ద శాఖమూరివారు కొందరు సేనాధిపతులుగా పని చేయుచుండిరి. కొచ్చెర్ల గ్రామము వారికి జాగీరుగా ఉండెను. ఈయన సకాలములో పేష్కషు చెల్లించుచు నట్లే రైతులవద్ద వసూలుచేయుటలో నిష్కర్షగానుండెను. ఈతడు కాశీ రామేశ్వరాది యాత్రలుగావించెను. బేతవోలు, జగ్గన్నపేట, చేబ్రోలు, మంగళగిరి, అమరావతి, మొదలగుచోట్ల ననేక దేవుళ్ళకు యీయన భూములిచ్చి పేరొందెను. ఈయనవద్ద జంపాల అయ్యన్నగారును, తరువాత

సచ్చిదీసు అంతసపంతులు, కొమర్రాజు నాగేశ్వరు, పొత్తూరి కాళిదాసులు మంత్రులుగా నుండిరి. ఈయన జరుపుకొన్న తులాభారయుత్సవమొకటి 1806 లో జరిగినట్లే క్రింద చాటువువల్ల గ్రహింపవచ్చును.

"మ॥ క్షయ సంవత్సర మాఘశుద్ధ శుభపంచ ద్వాదశీ
జీవవా। రయుత శ్రేష్ఠ పునర్వసుప్రభుష సదాశిం దులాభారమే
నయసూరుండమ। రావతీపురములో నందూగి నానార్థసం
చయ హర్షాప్తిఘనంబొసంగె గవులెంచన్వేంక టాద్రీంద్రు
రీ। తి యనంగా దగి వాసిరెడ్డి కులమున్ దేజంబు జెన్నొందఁగన్॥"

ఈయన 108 దేవాలయముల వద్ద యిత్తడి ధ్వజస్తంభములను వేయించెనట. 1214 ఫసలీలో యీయన 22 గ్రామములను విక్రయించుకొనెను. బాపట్లలోని భావనారాయణస్వామికి 1803 లో కొన్ని భూములను కొని ఇచ్చెను. 1193 ఫసలీలో గుంటూరు రామచంద్రపురం అగ్రహారములోని మల్లేశ్వరస్వామికి కొంతభూమి నిచ్చెను. పీష్వాబాజీరావు నితడు దర్శించి, కానుకలిచ్చి బిరుదములొందెను. చేబ్రోలులో చతుర్శాలయమును గట్టించెను. లోకలు రికార్డులలో 30 గ్రామములలో నీయన యిచ్చిన యినాములు వగైరా వివరములు కనపడుచున్నవి. ఈ లెక్కకురాని గ్రామము లెన్నోవున్నవి. ఈయన నైజాము వారికి 2 లక్షల నజరు చెల్లించుచు వచ్చెను. కృష్ణా జిల్లాలో 204 గ్రామాలు, గుంటూరు జిల్లాలో 344 గ్రామాలు, రాజమండ్రి జిల్లాలో 4 మొత్తం 552 గ్రామములు యీయనపాలనలో నుండెను.

వాసిరెడ్డి జగన్నాధబాబు, రామనాధబాబులు •.

1816 నుండి చింతపల్లి వంటు జగన్నాధబాబు పాలించెను. ఈకాలమునాటికి జమిందార్లకు శిస్తువసూళ్ళు తప్ప మిగతా అధి

• Krishna District Manual.

కారములు లేవు. మిలిటరీ వగైరా అంతా కంపెనీవారు తగ్గించిరి. జమిందారులు శిస్తుడబ్బులు వసూలుచేసుకొని, పేష్కషు చెల్లించి, మిగతా అనుభవించు భోగపరాయణులైరి. జగన్నాధబాబు తన యాస్థానకవి ములుగు పాపయారాధ్యునిచే దేవీభాగవతము, వేమ నారాధ్య చరిత్ర, భూర్జర చరిత్ర మొదలగు గ్రంధములను వ్రాయిం చెను. సంగమేశ్వర కవిచే అహల్యాసంక్రందన విలాసము కూడా వ్రాయించెను. దిని సీమలోని లంకలను క్రొత్తపల్లి అప్పయ్య అనే కమ్మసామంతునకు ఇతడు కవులునకిచ్చుచుండెను •. రామనాధ బాబు జమీభాగమునకై వేసిన వ్యాజ్యము పరిష్కారము కాక ముందే 1825 లో జగన్నాధబాబు సంతాన హీనుడై మరణించెను. ఈయన భార్య రంగమ్మ చావ లక్ష్మీపతిని దత్తునిగా స్వీకరించెను. 1827 లో ఈ దత్తుని ప్రొవిన్సియల్ కోర్టు వారు రద్దు చేసిరిగాని 1832 సాదరు కోర్టువారు జగన్నాధ, రామనాధ, బాబు లిర్వురు అవిభక్త దత్త పుత్రులుగా భావించి, రామనాధబాబుకు సంస్థాన అధికారము నిర్ణయించిరిగాని యింతలోనే దీనిపేష్కషు క్షామములు కారణమున చెల్లింపబడనందున కంపెనీవారు 1844 లో వేలమువేసి తామే తీసుకొని, జమిందారు కుటుంబ పోషణకు ప్రతి నెల నెయ్యి రూపాయలు అలవెన్సు మంజూరుచేసిరి. ప్రివికౌన్సిలులో అప్పీలు పైని వెంకటాద్రినాయుడు రెండవదత్తు చేసుకొనుట అశాస్త్రీయమని భావించి, జగన్నాధబాబుకే రాజ్యాధికారము నిర్ణయించి, చావ లక్ష్మీపతిని ఆయన దత్తపుత్రునిగా తీర్పుజెప్పిరి. తద్వంశీకులకే యిప్పుడు జమీ అలవెన్సులు నెలకు నెయ్యిరూపాయలు ముట్టు చున్నవి. లక్ష్మీపతితర్వాత లక్ష్మీనరసింహానాయడు, తర్వాత యిప్పుడు హరిహరప్రసాదును దత్తపుత్రులుగా వచ్చి యీ అల

• నానారాజన్య విఖ్యాత జన చరిత్ర.

వెన్నులు పొందుచున్నారు. 1843 లో జగన్నాధబాబు భార్య అచ్చమ్మ 3 దేవాలయములను, 1844 లో నొక మంటపమును చింతపల్లిలో కట్టించి పేరొందెను. (A. R. No. 185 & 186 of 17.)

1832 లో వచ్చిన క్షామంలో గుంటూరుజిల్లాలో 1½ లక్షల జనం చనిపోయిరి. దోపిడీలు జరిగెను. అందుచే జమీందారులు నిస్సహాయులుకాగా, జమీలను నామకా విక్రయమునకు కంపెనీ వారు వానిని కాజేసిరి. ఈవంశములో నాయుడమ్మయను నతడు 18వ శతాబ్ది చివర శూరాగ్రేసరుడై నైజాము సేనల తుపాకులకు గురిఅయ్యెను. వారిసేనలో చాలా మందిని హతముచేసినట్లును, సైనికులు పురములు దోచినందున యీవైరమేర్పడినట్లును, చింతపల్లిలో గల యొక శాసనమువల్ల తెలియుచున్నది.

(A. R. No. 279 of 34, 35)

హరిహర ప్రసాదునకు, శ్రీరామభాను ప్రసాదు, వెంకట నృసింహారావు, విజయభూప, బాలశంకర ప్రసాదను పుత్రులు కలిగి యీ జమీకి వారసులైరి. ఇప్పుడిదికూడా తక్కిన వానివలే సర్కారులో కలిసినది. 1832 నుండి యీ జమీందారులు అమరేశ్వర స్వామికి జరిపే వుత్సవాలు ఆగిపోగా హైదరాబాద్ గవర్నమెంటు తరపున మంత్రి చందూలాల్‌గారు దంతెల బోరగ్రహార మిచ్చెను. దీనివల్ల ఏటేట వెయ్యి రూపాయలు వచ్చుచుండెను. దానినిమార్చి తర్వాత దెందుకూరులో 500 యకరము లిచ్చిరట.

ముక్త్యాల యెస్టేటు.

దీనినే చింతలపాటి వంటు జమీ అనెదరు. వాసిరెడ్డి చిన వెంకటాద్రినాయని పుత్రుడగు భవానీ ముక్తేశ్వరనాయడు ఆయన అనంతరము 1824 ప్రాంతమునుండి యీ యెస్టేటు పాలించెను.

తండ్రి దెచ్చిన యభియోగములలో 1815 లోనే యీవంటు యెస్టేటు వీరికి స్థిరపడెను. చిన వెంకటాద్రినాయుడు విద్వజ్జనుల నాదరించెను. కృష్ణామాహాత్మ్యమను గ్రంథమును వ్రాయించి, దానికి కృతిభర్తయయ్యెను. ఈకవి తాతంభట్టు గురుమూర్తిశాస్త్రికి కుచ్చెలభూమినిచ్చెను. వేదాద్రిలో కృష్ణకు సోపానములను ముక్త్యాల దేవునికి వేదాద్రిదేవునికి అనేక స్వాస్థ్యములను నిర్మించెను. శ్రీభవానీముక్తీశ్వరప్రసాదు పాలనకు వచ్చిన తరువాత చింతపల్లివంటు భాకీకొరకై దీనినికూడా సర్కారువారు జప్తుజేసిరి. తర్వాత దీనిని విడదీసి 1862 సం॥లో ప్రత్యేక జమాచేసి 17500 రూపాయలు పేష్కషు నిర్ణయించిరి. ఈతడు కవి పోషకుడై కొప్పరాజు సుబ్బరాయకవిచే శ్రీకాంచీ మాహాత్మ్యమును వ్రాయించెను. వేదాద్రి నృసింహస్వామికి ధ్వజమెత్తించెను. శ్రీరంగం, తిరుపతి, కంచి, దేవుళ్ళకు వార్షికముల నిచ్చెను. పుణ్యక్షేత్రముల నన్నిటిని కాశీ రామేశ్వర పర్యంతం దర్శించెను. శంకరాచార్య మఠమునకు గొంత భూదానమిచ్చెను. అమరవాది రామయ్య అను మరొక కవిచే ద్రౌపదీ పరిణయమను, 8 అశ్వాసముల పద్యకావ్యము వ్రాయించెను. మన్రోగారి రైతువారీపద్ధతి ఈయన కాలములో అమలుకు వచ్చెను.

ఉమామహేశ్వర ప్రసాదనాయడు.

ఈయన చింతలపాటిలో గుడిగోపురములను నిర్మించెను. ముక్త్యాలలో దేవుళ్ళకు 2 ధ్వజస్తంభములను వేయించెను. ఈయనకు సంతానము లేక తమ్ముడగు వెంకటాద్రి పుత్రుడు చంద్రమౌళిని దత్తుచేసుకొనెను. వెంకటాద్రి పోపూరులో శివాలయ నిర్మాణ మొనర్చెను. ఈ వెంకటాద్రి ద్వితీయ పుత్రుడు దుర్గాసదాశివేశ్వర ప్రసాదుగారు జయంతిపుర రాజాగా పేరొంది 1937లో శాసనసభ్యుడై

పర్జాసేవ సల్పెను. చంద్రిమాళేశ్వరనాయడు పాలనకు రాగానే నృశింహాస్వామి దేవళ శిఖరము కట్టించి, శతశిల్పి నూతులపాటి నర సింహం చౌదరిచే సర్వాంగ కవచము చేయించి, శివాలయమునకు గోపుర, శిఖర, ధ్వజస్తంభములను హనుమదేవాలయమున మంటప మును నిర్మించెను. కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిగారిచే ఆంధ్ర మహాభారతము సంస్కృతమునకు సరియైన తెలుగుగా కొంతవరకు వ్రాయించెను. ఈ యెస్టేటులో 7 చెర్వులుగలవు. వీనివల్ల పల్లపు సాగవుతున్నది. 1924 నుండి 1937 వరకు వీని కాల్వల మ్మరమ్మతు లకు 50 వేలు వ్యయపరచెను. తనతండ్రి తాతలు వ్రాయించిన గ్రంథ ములను యితడు ముద్రింపజేసెను. ఇతడొక వైద్యశాఖ నేర్పాటు చేసెను. ఈయనకు రామకృష్ణ మహేశ్వర ప్రసాదనాయడు జనించి, పెద్దవాడై తండ్రివలెనే కీర్తిచెందుచున్నాడు. ఈజమీకూడా తక్కిన వానివలే యిపుడు రద్దయి పోయినది. ఆచంట లక్ష్మీపతిగారి ఆయు ర్వేద దర్శనమును, కవిరాజ విశ్వనాధ సత్యనారాయణగారి రామా యణమును, వారి యౌదార్యమునవే ప్రకటింపబడినవి. చిరుమామిళ్ళ వారు చాలామంది యీవంశీకులకు రాజబంధువులుగా నుండి రాచ కార్యములందు తోడ్పడుచుండిరి. (శకుంతలాపరిణయం)

దేవరకోట సంస్థానము.

1819 లో రెండవ అంకినీడు చనిపోగా, నాతని దత్తపుత్రుడు దుర్గాప్రసాదనాయడు సంస్థానపాలకుడై జమీ యితని మైనారిటీలో కోర్టు ఆఫ్ వార్డ్సుకింద నుండగా, 1831 నాటికి పాలన గైకొనెను. 1833 సంస్థానము పేష్కషు కట్టలేక, జప్తు అగుటయు 1835 లో నిత డకాలమరణము జెందుటయు జరిగెను. ఈయన దత్తపుత్రుడు మూడవ అంకినీడు మైనరైనందున తిరిగి కోర్టు ఆఫ్ వార్డ్సువారీ జమీ పాలన గైకొనిరి. 1851 లో ఈయన పాలనకు వచ్చెను.

ఈయన కాలములో 1864 లో బందరు గాలివాన యను పేరుగల ఉప్పెన రాగా రైతుల కనుకూలమైన వీసపడిపద్ధతిని శిస్తులను వసూలుచేసెనట. ఇతడు తోటలువేయించి వ్యవసాయము వృద్ధి జేసెను. కోటలోను, కళ్ళేపల్లిలోను, గృహామరమ్మతుల జేయించెను.

కొంతకాలము సంస్కృతపాఠశాల పెట్టించెను. ఈయన తర్వాత 1876 లో మల్లికార్జునప్రసాదనాయడు జమీపాలకుడయ్యెను. ఈతని సోదరుడు దుర్గాప్రసాదు, వెంకట్రామలింగనాయడులకు సంస్థానపోలన లేకుండా మనోవర్తిని కోర్టువారిప్పించిరి. ఈయన బందరు ఘరమందిర నిర్మాణమునకు సప్తమ ఎడ్వర్డుచక్రవర్తి జ్ఞాపకచిహ్నమునకు గొంతసొమ్ము దానమిచ్చెను. సంస్థాన ప్రజలకు మందులను చేయించి ఉచితముగా నిచ్చెడివాడు. సంగీతము, ఘాటోలు తీయుట, వ్యాయామపాఠశాలలలో నీయన కుత్సాహముండి ప్రోత్స హించెడివాడు. 1921 లో నీయన పాలన బాగులేదని కుమారుని అర్జీపై కోర్టు ఆఫ్ వార్డ్సువారు జమీతీసుకొనిరి. ఆ సంగిలో నతడు చనిపోయెను. తర్వాత నాలుగవ అంకినీడు బి. ఏ. గారు జమిందారయ్యెను. ఈయన పాలనకు వచ్చినప్పుడు 50 వేల శిస్తు మాఫు జేసెను. 7 వేల రూపాయలు నవుకర్లకు యిచ్చెను. సుశీల నాటకమునకు కృతిభర్త యయ్యెను. కమ్మమహాజనసంఘమునకు, ఏలూరు పశువుల నీటికుండీకి సహాయమిచ్చెను. కృష్ణ కరకట్ట తెగినప్పుడు రైతులకు సహాయపడెను. ఈయన తన రెండవ కుమారునికొరకై ముంజలూరు, పెనమకూరు సంస్థానము 6 గ్రామములు కొనెను. ఇతడు 1927 లో చనిపోయెను.

తర్వాత శివరామప్రసాదు పాలకుడయ్యెను. ఈయన పాలనకువచ్చినప్పుడు అనేక సంస్థలకు, పండితులకు, కవులకు ధర్మము లిచ్చెను. ఈయన ఆంధ్రవిశ్వవిద్యాలయమున 8 వేల రూప్యము

లిచ్చి తనపేర నొక ఉపకారవేతన మేర్పరచెను. జిల్లాబోర్డు అధ్యక్షు
కముగా ఎన్నుకోబడి ప్రజాసేవ చేసెను. మదరాసు శాసనసభ్యుడుగా
కొంతకాలముండెను. చల్లపల్లిలో నొక హైస్కూలును ఈయన
నడుపుచున్నాడు. అభినవతిక్కన, తుమ్మల శీతారామమూర్తిగారిచే
రాష్ట్రీగానము కృతిబొందెను. ఇంక నిట్లే కొన్నిటిని పొందెను.
ఈ జమీ పేష్కషు 1924 లో 78 వేలు పైగావున్నది. ఇది
యిప్పుడు సర్కారుచే తక్కినవానివలే రద్దుకాబడి, పరిహారమీయ
బడినది. ఈ జమీలో శ్రీ జంపాల వెంకటేశంచౌదరి, గోగినేని లక్ష్మీ
నరసయ్య చౌదరీలు దివానులుగా పనిజేసిరి. మరికొందరుకూడా
యట్లొనరించిరి.

కురువికులము జమీ •.

దీనిని సంపాదించిన పెమ్మసాని పెదవీరప్పనాయని తర్వాత
22 పురుషాంతరములు జరిగినపిమ్మట 23 వవాడగు నందస్వామిదొర
1870 పర్యంతములో పాలనకువచ్చెను. ఈ వంశావళి లోకలు
రికార్డులలో నున్నదిగాని వారి విశేషములు తెలియవు. 1564–72
మధ్య నీవంశములో రుద్రప్పనాయడు సింహళద్వీపయుద్ధమున
బ్రాల్గొనినవిషయము లోగడ చెప్పడమైనది. 1877 నాటికి యీ
జమీలో కొండలరాయస్వామి పాలనవచ్చెను. ఆయనకు ఢిల్లీలో
జరిగిన రాజ్యసభలో నొక యోగ్యతాపత్ర మీయబడెను. రాజభక్తి
బీవలయెడ ధర్మబుద్ధికి సంతోషించి యిది యొసంగబడెను. ఈజమీ
అవిభక్తమనియు, సోదరులు పోషకభృతి కర్హులనియు నొక వ్యాజ్య
ములో హైకోర్టు నిర్ణయించెను. ఈయన కుమారుడు తిమ్మనంద
స్వామి వైరాగ్యపరుడు, మతధర్మాసక్తుడై వ్యవహారదూరుడై
చనిపోగా, అతని కొడుకు 1892 లో కొండలరామస్వామినాయుడు

• The Chiefs, Nobles & Zamindars of India.

జమీందారయ్యెను. ఈయనకు 1911 లో ఢిల్లీదర్బారులో నొక యోగ్యతాపత్రమిచ్చి గౌరవించిరి. 1914 లో కపిలేశ్వరపుర కమ్మ మహాజనసభకితడధ్యక్షుడయ్యెను. 1928, 29 లో కోయిల్‌పట్టి తాలూకా బోర్డు వైస్‌ప్రెసిడెంటుగా పనిచేసెను. యూనియన్ చైర్‌మెన్‌గాను, జిల్లాబోర్డు సభ్యుడుగాను ఉండి ప్రజాసేవనొనర్చెను. ఈయనకు సంగీతములో మంచి ప్రవేశముండెను. తమిళభాష వచ్చును. 1939 లో నీయన యేకైక పుత్రికను రంగాపురం జమీందారు అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారి కుమారుడు సుబ్రహ్మణ్యంకు యిచ్చి పరిణయమొనర్చెను. ఈయన సంస్థానములో 5 చెర్వులున్నవిగాని మరమ్మతులలో లేవు. ఇటీవల నీతడు చనిపోయెను.

ఇలయరస నందల్ సంస్థానము, పార్టు I.

1564–72 మధ్య సింహళద్వీప యుద్ధములో నీ సంస్థానపాలక వంశీయులలోని రావెళ్ళ రమణప్పనాయడు పాల్గొనినట్లు లోగడ చదివితిమి. 1748 లో నీ జాగీరు చందాసాహెబ్ కాలమునుండి పేష్‌కషుకట్టు జమీాయయ్యెను. దీనిలో 1572–1812 వరకు గల పాలకులపేర్లు తెలియవు. 1810 లో నీసంస్థానము రెండుగా భాగింప బడెను. అప్పుడు రావెళ్ళ పెద్దకస్తూరిరంగ అప్పలస్వామిగారి పాలనలోనుండెను. తర్వాత నిది అవిభక్తజమీాగా నిర్ణయింపబడెను. 1864–69 మధ్య రావెళ్ళ వెంకటరంగ అప్పాస్వామినాయుడు పాలించెను. ఈయనకాలములో నైననగరమను మెట్టను నూతనముగాకొని సంస్థానమునకు జేర్చెను. 1869–1900 మధ్య కస్తూరిరంగ అప్పాస్వామినాయడు II పాలించెను. 4 భాషలలో నితడు ప్రవీణుడు. 1877 లో ఢిల్లీ రాజసభలో నీయనకొక యోగ్యతాపత్రము రాజభక్తికి, దయాధర్మగుణ చిహ్నమునకు యిచ్చిరి. ఈయన తర్వాత వెంకటరంగఅప్పస్వామి జమీందారయ్యెను. తండ్రివలె నితడు

సంస్కృతాంధ్ర, ద్రావిడ భాషలలో ప్రవీణుడు. తాలూకా జిల్లా బోర్డులలో మెంబరుగా నుండెను. 1921 ప్రాంతమున నితడు చనిపోగా అప్పాస్వామినాయుడు పాలకుడయ్యెను. కాని ఈయన మైనారిటీలో జమీ కోర్టు ఆఫ్ వార్డ్సు పాలనలోనుండి 1934 లో తాను స్వయముగా తీసుకొనెను. ఈ జమీలో 10 చెరువులున్నవి. ఇంతవరకు జమీపాలకు డీయనయే. ఈసంస్థానముకూడా నిష్ప్రభు రద్దుకాబడినది.

సెవ్వల్‌పట్టి సంస్థానము.

1803 సం॥లో యీస్టిండియా కంపెనీవద్ద బెల్లరీ సామినాయుడుగారు దీనిని విక్రయించుకొనిరి. ఇందులో 26 గ్రామములున్నవి. ఇవి తిరునల్వేలి, రామనాడు జిల్లాలలో నున్నవి. దీనిలో 18 వేల జనసంఖ్యయున్నది. ఈయన పూర్వీకులు విజయనగర రాజ్యమున గొప్ప హోదాలోనుండిరని వంశీయులు చెప్పుచున్నారు. కాని అధారములు దొరకలేదు. ఈవంశములో అక్కపనాయుడు 1623–59 మధ్య మధురరాజ్య పాలకుడుగా నుండిన తిరుమలనాయకుని కత్యంత ఆప్తుడట. రాజ్యాంగ సలహాదారట. ఈయన సత్తూరులో విష్ణ్వాలయమున కొక మంటపము గట్టించి, యేటేటా రథోత్సవము చేయించెడివాడట.

సామినాయుడు I. పాళెగాళ్ళందరికి తనసహాయ మవసరమయినట్లు పర్యవర్తించెను. విట్టయపురం, పాంచలం కురిచి పాళెగాళ్ళ తగాదాలు మాన్పి రాజీ చేయగల్గెను. ఈయన కొత్తపల్లివారి పిల్లను పెండ్లాడెను. 1805 లో నితడు చనిపోగా నీయన కుమారుడు రెండవ సామినాయకర్ జమిందారయ్యెను. ఇతడనేక పాళెములు కట్టించెను. 25 సం॥లు సంస్థానము పాలించి 1831 లో చనిపోయెను. 1832 లో నీయనకుమారుడు సుబ్బానాయకర్ జమిందారయ్యెను. గుర్రపు

స్వారిలో నితడు ప్రవీణుడు. తెలుగు, ద్రావిడ భాషలు నేర్చెను. సంస్థానమున నితడు తోటలు వృద్ధిజేసెను. చెరువులు మరమ్మతులు జేయించెను. ఘరనిర్మాణము జేసెను. నూతనభవన మొకటి కట్టించెను. ఆళ్వారు తిరునగరదేవాలయ ధర్మకర్తయై చక్కగా పరిపాలించెను. ఈయన 1853 లో చనిపోగా, మైనరుకుమార్తె కాలములో కోర్టు ఆఫ్ వార్డ్సు జమీ కైకొనెను. రెండవ సుబ్బానాయడు 1867 లో పరిపాలన గైకొనెను. తోటలను వృద్ధిజేసెను. జిల్లాబోర్డు మెంబరుగా చాలాకాలముండెను. 1877 లో విక్టోరియారాణి ఢిల్లీదర్బారు జరిపించెను. దానిలో నీయనకొక యోగ్యతాపత్రమిచ్చిరి. రాజ భక్తికి. దాన దయాపరతంత్రుల కిది లభించెను. ఈతడు విల్లిపుత్తూరు హైస్కూలునకు సహాయముజేసెను. కొన్ని భవనములు జిల్లా డివిజన్ స్థానములలో సంపాదించెను. ఈయనకూడా కొత్తపల్లివారి కన్యనే పెండ్లాడెను. 1897 లో నీయనకువారసు మూడవ సుబ్బ నాయకర్ పాలనకువచ్చెను. ఈయనకు గుర్రపుస్వారి, వ్యవసాయము, చారిత్రక విషయములు, వ్యాయామము, శాకాహారనియమము, వేదకాలపు టేకజాతీయతలయం దభిమానమున్నది. మదరాసు ఆక్టు 9 of 1930 లో నీజమీగా అవిభాజ్యసంస్థానము శాసించిరి. ఈయన 1920 లో జరిగిన ప్రథమ దక్షిణదేశ కమ్మమహాజనసభా ధ్యక్షుడయ్యెను. ఈయన జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడుగను, తాలూకా బోర్డు మెంబరుగను కొంతకాలముండెను. ఈయనకు 1920 లో జన్మించిన హరిశ్చంద్రనాయడను కుమారుడు తండ్రిగారికి తోడు నీడగా నున్నాడు.

కపిలేశ్వరపురం, కేసనకుర్రు జమీలు.

బలుసు పెద సర్వాయుడుగారు దీనిని 1818 లో సంపాదించిరి. కపిలేశ్వరపురమునకు 6 శివారు లంకలున్నవి. ఈయన

బ్రాహ్మణులకు, భట్టులకు, భూములు, గోవులు, మొదలగు దానము లనేక మిచ్చుచు వచ్చెను. ఒక తటాకము నిర్మించెను. ఈయన 1847 లో చనిపోగా బుచ్చి కృష్ణయ్యగారను కుమారుడు పాలనకు వచ్చెను. 1852 లో నితడు 6 గ్రామములు కలిగిన కేసనకుర్రి సంస్థానమును దంతులూరి బుచ్చి కృష్ణరాజుగారి వద్దనుండి విక్ర యించుకొనెను. ఈ రెండు జమీలను చక్కగా పాలించుచు, నితడు బ్రాహ్మణులకు సమారాధనలు గావించుచు, వస్త్రాశనములనిచ్చుచు, దేవతారాధనలు జేయుచు పేరొంది, 1853 లో చనిపోయెను. తర్వాత నితని సోదరుడగు పట్టాభిరామయ్యగారు పాలనకు వచ్చి, పండిత గోష్ఠిలోను, సత్కాలక్షేపము లందు నిమగ్నుడై, దైవభక్తి పరుడై 1866 వరకు పాలించెను. 1866 లో బుచ్చి సర్వాయుడు గారు పాలనకువచ్చెను. ఈయన 6 సం॥లు మాత్రమే పాలించి హఠాత్తుగా చనిపోగా, సంస్థానము కోర్టు ఆఫ్ వార్డ్సుకు జేరెను. 1866 లో నీ జమీ సర్వాయుడుగారి భార్య రామలక్ష్మమ్మగారికి వశమయ్యెను. 40 వేల రూపాయలతో ఈమె గొప్పసత్రమును కట్టిం చెను. ఈమె మైనారిటిలోనే భర్త చనిపోయి, కుమార్తె లేనందున వారసులు సంస్థాన హక్కుకై దావావేసిరిగాని దీనిలో నామెకు దత్తతాధికారమును ప్రివీ కౌన్సిలులో ఖాయపరచిరి. ఈమె దత్త పుత్రుడు పట్టాభిరామయ్య యిర్వురు కుమార్తెను గాంచి 1896 లో చనిపోయెను. ఈబిడ్డల మైనారిటీలో కూడా రామలక్ష్మమ్మగారే జమీ పాలించెను. 1906 లో నీమె చనిపోగా, మనుమడగు బుచ్చి సర్వాయుడు బహదూర్ II గారు జమిందారయ్యెను. కాని ఈయన మైనారిటీలో తల్లి జానకమ్మగారు పాలించెను. 1908 నుండి యీయన జమీపాలన గైకొనెను. 1913 లో వీయన కపిలేశ్వర పురమున సెకండరీ హైస్కూళ్లు స్థాపించి, 10 వేల ధనముతో జిల్లా

బోర్డుపకు యిచ్చెను. ఒక రోడ్డును వేయించెను. ఇంపీరియల్ అగ్రి కల్చరల్ రీసర్చి సొసైటి మెంబరుగా నుండెను. ఈయన రాధా మాధవము, ఆంధ్రకవితరంగణి (చాగంటి శేషయ్యగారిది) సుగ్రీవ విజయమనే గ్రంథములను ముద్రింపజేసెను. హసన్ బాద గ్రామమును నూతనముగా నిర్మించి సంపాదించెను. ఈయన జిల్లా బోర్డు అధ్యక్షు డుగా, స్పెషల్ ఆఫీసరుగాను ప్రజాసేవ సల్పెను. 1945 లో నీయ నకు బ్రిటిషు ప్రభుత్వమువారు రావుబహద్దూర్ బిరుదు నిచ్చి గౌర వించిరి. వీరి కుమార్తెలలో ప్రభాకర పట్టాభిరామారావుగారు కొంత కాలము ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యుడుగానుండి 1952లో మదరాసు రాష్ట్ర మంత్రులలో నొకరుడై, 1953 లో ఆంధ్రరాష్ట్ర మంత్రులలో నొక్కరుడుగా దీసుకొనబడి ప్రజాసేవలో కీర్తిజెందు చున్నాడు. 1958 లో మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రులలో నొక డయ్యెను. ఈయన విద్యాశాఖను పాలించుచున్నాడు. ఈయన కాల ములో రాష్ట్రమున సాహిత్య అకాడమీ, సంగీత అకాడమీ, ప్రభు త్వముచే వాచక పుస్తక ప్రచురణ సంస్థలేర్పడి పనిజేయుచున్నవి.

ఉండ్రాజవరం జమీ.

పేరుగన్న కమ్మవంశపు కమ్మదనము, నెమ్మది, సిరిసంపదలు పాడి పంటలు కోకొల్లలుగా గల భూస్వామి శ్రీ ముళ్ళపూడి తిమ్మన్నగారు. తణుకున కాయన తలమానికము. కావున ఆయూరి మునసబుగిరీ తనంతతాను తిమ్మన్నగారిని చేపట్టెను.

19వ శతాబ్దములో బ్రిటీషువారి హయాము, 'ఆరుపూవులు మూడుకాయలు'గా ఉన్నరోజులవి. శ్రీ తిమ్మన్నగారు దొరతనము వారి మన్ననలకు పాత్రులై జమీందారీ గ్రామములను ఆర్జించి జమీందారు డయ్యెను. కయ్యమునకు, నెయ్యమునకు సమత వల యును కాన శ్రీ తిమ్మన్నగారు జమీందారీ సంబంధము లందసాగెను.

పశ్చిమ గోదావరి జిల్లాలోని దొమ్మేరులో శ్రీ పెండ్యాల రాయడుగారు పేరుమోసిన జమీందారు. తిమ్మన్నగారు తన సోదరి అచ్చాయమ్మగారిని రాయడుగారికి అర్ధాంగిని జేసెను. తన పుత్రిక బులి అచ్చాయమ్మగారిని రాయడుగారి పుత్రుడు అచ్యుత రామయ్యగారికి సహధర్మచారిణిని చేసెను. తిమ్మన్నగారి భార్య ఆర్య చరిత్రయగు ఆశాలమ్మగారు. ఆమెకడుపు ఫలింపలేదు. సంతతి లేమికి తిమ్మన్నగారి నెమ్మది ఉమ్మలిక చెందినది. కులీనతకు పేరు పడిన పెండ్యాలవారి దౌహిత్రుడగు వేంకటరాయడుగారిని పుత్రునిగా స్వీకరించి వంశము తరింపజేసికొనెను.

శ్రీ పెండ్యాల అచ్యుతరామయ్యగారి పుత్రికారత్నమును శ్రీమతి అక్కమాంబను తనకు కోడలుగా గ్రహించెను. అక్కమాంబా వేంకటరాయల దాంపత్యము పార్వతీ పరమేశ్వరుల దాంపత్యమువలె పరమ పవిత్రమై విలసిల్లినది.

రాయడుగారు తలిదండ్రులు గీసిన గీటుదాటని కర్మఠుడు. తిమ్మన్నగారు స్వప్నమందైన దత్త పుత్రశోక మెఱుగడు.

రాయడుగారు కట్టును తొట్టును (ఆవులు) నమ్మి భూదేవిని సేవించి పట్టినదెల్ల బంగారము గావించెను. 'పొలము పండవలె కడుపు పండవలె' నన్న సామెత ఆయన యెడ అక్షరాల సార్థక మైనది. పొలము ఫలించెను. కడుపును ఫలించెను. ఆఱుగురు కూతులు 'ఒకేయొక' పుత్రుడు. అతడే శ్రీ తిమ్మరాజు. దత్తపుత్రుని వలన తిమ్మన్నగారి వంశము తామరతంపర యైనది.

రాయని యింట ఎల్లప్పుడు వసంత సంపద విలసిల్లుచుండెను. కడుపు పంటతోపాటు పొలముపంటలు ఇనుమడించుటచే రాయని

యింట ధనము మూలుగసాగెను. ఉండ్రాజవరము, లింగాల, త్యాజం పూడి అను గ్రామములు నిలిచి జమీందారుడయ్యెను. రాయపు గారికి దొమ్మేరు జమీందారు శ్రీ పెండ్యాల అచ్యుతరామయ్యగారు ఒకవంక మేనమామ, తన సోదరి బుల్లి అచ్చాయ్యమ్మ ఆయన కిల్లాలు కావుటచే బావ, మరొకవంక పిల్లనిచ్చినమామ. బావయు — సోదరియు కాలగతిచే దివంగతులైరి. వారి కుమారుడు వేంకట కృష్ణారావు ముక్కుపచ్చలారనివాడు. గంపంత సిరిగలవాడు. కావున రాయడుగారు ఆబిడ్డ ఆస్తిపాస్తులకు తాను ఏలికయై పెంపొందించి తన జ్యేష్ఠ పుత్రిక అనంత లక్ష్మీదేవిని ఆకుమార జమీందారునకిచ్చి పరిణయము చేసెను.

వేంకట కృష్ణారావు పదునేడేండ్లు నిండకమునుపే అనంతలక్ష్మి కుంకుమ రేఖను తుడిచివైచెను. రాయడుగారి జీవితవృక్ష శాఖపై ఒక చిచ్చులపిడుగుపడెను. కష్టములలో మహాత్ముల మనస్సులు వజ్ర ములకంటె కఠినములగును కావున రాయడుగారు ధైర్యమువహించి నిడదవోలు పల్లమ్మగారి దత్తుడును తన రెండవ యల్లుడునగు శ్రీ నిడదవోలు వేంకటరామయ్యగారి కుమారుడు శ్రీరామచంద్ర వేంకటకృష్ణ రంగారావును అనంతలక్ష్మీదేవికి దత్తునిగా నొసంగెను.

నాల్గవ కుమార్తె శ్రీమతి బుల్లి నారాయణమ్మను తన మేన ల్లుడగు యలమర్తి సత్యనారాయణగారికిచ్చి యిల్లిడ పెట్టుకొనెను. మిగిలిన నలువురు సుతలను శ్రీ చిట్టూరివారి కోడండ్రను జేసెను. రెండవపుత్రిక శ్రీమతి నారాయణమ్మను ముక్కామల వాస్తవ్యులు శ్రీ చిట్టూరి శ్రీరాములుగారి (జనకతండ్రి) కుమార్డు శ్రీ వేంకటరా మయ్యగారికిని; మూడవపుత్రిక శ్రీమతి అచ్చాయమ్మను తణుకు వాస్త వ్యులు శ్రీ చిట్టూరి సుబ్బారాయుడుగారి పుత్రులు శ్రీ యింద్రయ్య

(గ్రామమునసబు) గారికి; పంచమ పుత్రిక శ్రీమతి శ్రీలక్ష్మిని కూళ్ల కాపురస్తులు శ్రీ చిట్టూరి నరశింహాముగారి పుత్రులు శ్రీ వేంకట లక్ష్మీ సరస్వతీ ప్రసన్నరావుగారికిని; ఆరవ పుత్రిక శ్రీమతి లక్ష్మీదేవిని కూళ్ల కాపురస్తులు శ్రీ జానకి రామయ్యగారి పుత్రులు శ్రీ భువనైకరావుగారికిని యిచ్చి వివాహములు గావించిరి. ఉభయ గోదావరి మండలములలోని చిట్టూరివారు వెలనాటిరాజుల యొద్ద, కాకతీయులవద్ద, గోలొ్కండ నవాబులదగ్గఱి దండనాయకులుగా ఉండి పౌరుష ప్రతాపములు చూపి రాజభక్తులై పేరెన్నిక గాంచినారు.

శ్రీ ముళ్ళపూడి శ్రీ చిట్టూరివారి బాంధవ్యములు తరతరములు పదుగురేకలుగా పెనవేసికొని యున్నవి. శ్రీ రాయుడుగారి ముద్దుల కొడుకు శ్రీ తిమ్మరాజుగారి ప్రియురాలు శ్రీమతి వేంకటరమణమ్మ. ఆమె ఆభిజాత్యమునకు పేరుపట్టు శ్రీ బోళ్ళ సుబ్బారాయుడుగారి పుత్రికామతల్లి. ఈసంబంధముచే కపిలేశ్వరపుర జమీందారులు శ్రీ బుచ్చి సర్వారాయుడుగారు; ఆంధ్రవిశ్వ కళాపరిషత్ (మాజీ) ఉపాధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణగారు వీరికిబంధువులు. శ్రీ తిమ్మరాజు గారు స్కూలు ఫైనలు చదువుచుండగా గాంధి మహాత్ముని అసహాయోద్యమము ఆరంభమయ్యెను. మహాత్మునిశంఖారావము శ్రీ తిమ్మరాజుగారిని స్వాతంత్ర్యయోధుని గావించెను. ఇంగ్లీషు విద్యకు స్వస్తి చెప్పి ఆయన తనుకు జాతీయ పాఠశాలలో పరిపక్వము విద్యార్థిగా గణన కెక్కెను.

శ్రీ తిమ్మరాజుగారు.

శ్రీ తిమ్మరాజుగారు వెంకటరమణమ్మయందు శ్రీమతి అచ్చాయమ్మ, శ్రీ హరిశ్చంద్రప్రసాదు అను పుత్రికాపుత్రులను గాంచెను.

బహుశ్రుతుడైన శ్రీ తిమ్మరాజుగారు చాణక్యనీతి ఆలంబముగా రాజకీయరంగమున యోధుడై నిలిచెను. అపజయమెఱుగని వీరుడై 1923 నుండి 1927 వఱకు తాలూకా బోర్డు వైసు ప్రసిడెంటుగను; 1927–1934 వఱకు తాలూకా బోర్డు ప్రసిడెంటుగను; 1927–1942 వఱకు జిల్లా బోర్డు మెంబరుగను ప్రజాసేవ చేసెను. 1934 నుండి 1953 వఱకు తనుకు పంచాయతీ బోర్డునకు అధ్యక్షుడై తనుకును అనేకవిధముల అభివృద్ధిచేసెను.

కాంగ్రెస్సే శ్రీ తిమ్మరాజుగారి రాజకీయపక్షము. విద్యాసార్వ జనీనమై ఉన్నతస్థాయిని వృద్ధిగాంచుట ఆయన అభిమతము. ఉపాధ్యాయు లాయనకు కూర్చువారు. కవి పండితులు ఆయనకు తోడు నీడలు. చరిత్ర ఆయనకు ప్రియతమ విద్య. ఆంధ్రాంగ్ల హిందీ గ్రంథములాయన ప్రాణమిత్రములు. ఈ భాషలలో ఎన్నియో ఉత్తమ కావ్యములను గ్రంథములను చేకూర్చి పెద్ద గ్రంథాలయము నెలకొల్పినారు. ఉత్తమ కావ్యములను ప్రకటించుటకై రాయల ముద్రణాలయము నెలకొల్పినారు. నరేంద్రనాథ సాహిత్యమండలిని స్థాపించినారు. సర్వతోముఖమైన సాహిత్య వికాసమునకు బాసటయై నిలిచినారు. తమ సాహిత్యమండలిలో సంస్కృతాంధ్రములకు జయప్రద సంస్థానాస్థాన కవులును ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులునగు శ్రీ పండిత పెన్నేత్ల సత్యనారాయణ రాజుగారిని; సరస్వతీ కంఠాభరణ శ్రీ వేదుల సూర్యనారాయణ శర్మగారిని అధిపతులను గావించుకొనెను. ఆంగ్లమునకు శ్రీ నాదెళ్ళ కృష్ణమూర్తిగారిని; హిందీకి శ్రీ వడ్లమాని సోమశేఖరముగారిని అధ్యక్షులుగా చేకొనెను.

శ్రీ తిమ్మరాజుగారు సప్తసంతానములలో ఖిలముగాని సత్కృతులనుగూడ గాంచెను. పండిత సత్యనారాయణరాజుగారి రాజానం

దము అను అలంకార కృతికి, శ్రీ సూర్యనారాయణశర్మగారి నైతు రాయము, నరేంద్రుడు, బుద్ధగీత, ఆర్యచాణక్యుడు, కాకతీయ చరిత్ర లకు అధినాయకుడు అయ్యెను.

నిరాడంబర జీవియగు శ్రీ తిమ్మరాజుగారికి విధివశమున ప్రథమ కళత్ర వియోగము కలిగెను. పిమ్మట శ్రీ తిమ్మరాజుగారు శ్రీమతి కమలాదేవీ ద్వితీయుడయ్యెను. శ్రీమతి కమలాదేవి ఇంటూరు గుంటూరు జిల్లా శ్రీ కాట్రగడ్డ శ్రీరాములునాయుడుగారి పుత్రికా రత్నము. విదుషీమణి. శ్రీమతి కమలాదేవి దేవేరి యగుటతో ఆమె పినతల్లి భర్తయు చల్లపల్లి జమీందారులగు శ్రీ అంకినీడు ప్రసాదు గారు, ఆపెకు మరొక పినతల్లి భర్తయగు శ్రీ కాట్రగడ్డ గోపాల కృష్ణయ్యగారు, ఆమెకు ఇంకొక పినతల్లి భర్తయగు నదాన్యశేఖరుడు గుంటూరు జిల్లా బోర్డు ప్రెసిడెంటు ఎమ్. ఎల్.సి., యగు శ్రీ జాగర్ల మూడి కుప్పుస్వామి చౌదరియు, ఆపె మాతామహుడు మదరాసు వాస్తవ్యులు నేకావ్యాపారియగు శ్రీ గడ్డిపాటి వీరయ్యనాయడుగారు మున్నగువారెండఱో మహామహులు శ్రీ తిమ్మరాజుగారికి బంధువు లైనారు.

శ్రీమతి కమలాదేవియందు శ్రీ తిమ్మరాజుగారు ముగ్గురు కుమార్తెలను ఒక కుమారుని గాంచెను. పాపము ఆ కుమారుడు నరేంద్రనాథుడు. బుుషివాలీ విద్యార్థిగా ఉన్నపుడే కమలాదేవి తిమ్మరాజుల కడుపున చిచ్చుపెట్టి దివంగతుడయ్యెను. ఆతని పేరు శాశ్వతమగుటకే నరేంద్రనాథ సాహిత్యమండలి వెలసినది.

శ్రీ నరేంద్రనాథ సాహిత్యమండలి.

ఇది శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారి అధ్యక్ష మున మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజా

గారి వేతిచలువచే అనతరించినది. కొమ్మలు తిరిగిన కవి పండితులగు (1) శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రి, (2) శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి, (3) శ్రీ వేదుల రామశాస్త్రి, (4) శ్రీ కాశీ కృష్ణాచార్యులు, (5) శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, (6) శ్రీ తల్లావర్ఝుల శివశంకరశాస్త్రి, (7) శ్రీ ఏటుకూరి నరసయ్య, (8) శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరి, (9) డాక్టరు దివాకర్ల వేంకటావధాని, మున్నగువారి నెందఱనో నరేంద్రనాథ సాహిత్యమండలి పక్షమున శ్రీ తిమ్మరాజుగారు సన్మానించినారు. నాట్యకళా పరిషత్తును ఆహ్వానించి మహావైభవముగా సత్కరించినారు. శ్రీ నరేంద్రుని పేరుతో తణుకు బహుళార్థసాధక పాఠశాలలో రు. 20,000 లు వెచ్చించి యింజనీరింగు భవనము నొకదానిని నిర్మించినారు.

శ్రీ తిమ్మరాజుగారి ప్రథమకళత్రము పుత్రుడగు హరిశ్చంద్ర ప్రసాదుగారికి శ్రీ రంగారావుగారి సోదరియగు చంద్రమతీదేవిని ఇచ్చి పరిణయముగావింపబడెను.

శ్రీ హరిశ్చంద్రప్రసాద్ స్కూలుఫైనలుతో చదువు చాలించి తాతగారగు శ్రీరాయుడుగారి అడుగు జాడలలో మెలగి ఆయన స్థాపించిన రైసుమిల్లులతో తృప్తిగాంచక ఏబదిలక్షల రూపాయల పెట్టుబడితో ఆంధ్రా సుగన్ను మిల్లును; అక్కమాంబ కెట్టిల్లు మిల్లును, కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని, పెక్కు చిన్న పరిశ్రమలను స్థాపించి వినయ భూషణుడై, శాసనసభాసభ్యుడై పేరుగాంచు చుండుటయేకాదు తన పరిశ్రమల స్థాపనకు అండదండయై ప్రోత్సాహకుడైన తనబావ కీ. శే. శ్రీ పెండ్యాల శ్రీరామకృష్ణ రంగారావు జ్ఞాపకార్థము కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజీకి భూరివిరాళ మొసగెను. శ్రీ తిమ్మరాజుగారు అల్లుడు శ్రీ రంగారావుగారు, కుమారుడు శ్రీ ప్రసాద్‌గారు సభ్యులుగా శ్రీ ముళ్ళపూడి వెంకట్రాయుడు మెమో

రియల్ ఎడ్యుకేషనల్, మెడికల్ ట్రస్టులు అను ధర్మ సంస్థలను నెల కొలిపి తద్వారా శ్రీ వెంకటాద్రియ మెమోరియల్ పోలీటెక్నిక్ వెల యించిరి. అనతికాలములో శ్రీ తిమ్మరాజుగారి ప్రథమ భార్య వేంకటరమణమ్మగారిపేర ఇరవైఐదు లక్షల రూపాయల వితాళ ముతో వైద్యాలయము నిర్మించుటకై శంఖుస్థాపన జరిపించినారు. ఇండస్ట్రియల్ స్కూలు, ఇంజనీరింగు కాలేజీలుకూడ అనతికాలములో స్థాపింపనున్నారు.

ఏవంవిధ గుణగణ వరిష్ఠులైన శ్రీ తిమ్మరాజుగారి పెద్దయల్లుడగు శ్రీరంగారావుగారికి ఎనమండుగురు కూతులు; శ్రీ వెంకట్రాయుడు, నరేంద్రనాథ్ చౌదరి, వెంకటకృష్ణారావు, అచ్యుతరామయ్య అను నలుగురు కొడుకులు. శ్రీ రంగారావుగారి పెద్ద కుమార్తె శ్రీమతి అక్కమాంబను శ్రీ జాగర్లమూడి చౌదరిగారి సుపుత్రుడు శ్రీ హరిహరప్రసాద్‌గారికి, రెండవయామె శ్రీమతి వెంకటరమణమ్మను శ్రీ బోళ్ళ వీరవెంకన్నగారి కుమారుడు ఆంధ్రా సుగర్స్ టెక్నికల్ ఎడ్వైజర్ శ్రీ బుల్లి రామయ్యగారికి, మూడవయామె శ్రీమతి రామలక్ష్మిని కోయంబత్తూరు మిల్లు యజమానులు శ్రీ రంగస్వామినాయుడుగారి కుమారుడు యతిరాజులుగారికి, నాల్గవ యామె శ్రీమతి అనంతలక్ష్మిని రాయఘడ క్లాత్ మిల్లు శ్రీ నూతక్కి రామశేషయ్యగారి మాజీ యమ్. పి. కుమారుడు పద్మశ్రీ భాను ప్రసాదుగారికి ఇచ్చి వివాహముచేసిరి. తన కుమారుడు శ్రీ ప్రసాదు గారి ప్రథమ పుత్రిక శ్రీమతి వెంకటరమణమ్మను శ్రీరంగారావుగారి తమ్ముడు శ్రీ ముత్తయ్యగారి కిచ్చి పరిణయముచేసిరి. దక్షిణాంధ్ర దేశములో వాసికెక్కిన కమ్మనాయకు లెందఱో శ్రీ తిమ్మరాజు గారి బంధువులగుట వారి కౌలీనమును గూర్చి వేఱె వక్కాణింప నక్కఱలేదు.

శ్రీ తిమ్మరాజు, శ్రీ హరిశ్చంద్రప్రసాద్ గార్లు చిరకాలము నుంచి తమకు పౌరులకుచేసిన సేవ నభినందించుచూ వీరికి 1958 జూన్ 18 వ తేదీలో పురప్రజలు అఖండ సన్మానము గావించినారు.

శ్రీ ముళ్లపూడివారి వంశ వృక్షము.

రెడ్డిగూడెం, రంగాపురం జమీ.

దీనిని అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారు నూతనముగా సంపాదించి జమీందారుడయ్యెను. ఈయన కృష్ణాజిల్లాలో రాజకీయముగా, నితరముగా గొప్పపేరు ప్రతిష్టలు గలవాడు. ఈయన యాధ్వర్యమువల్లనే వుయ్యూరులో పంచదార ఫ్యాక్టరీ, ఇంజనీరింగు కళాశాల లేర్పడెను. శ్రీ వెలగపూడి రామకృష్ణయ్య ఐ. సి. యస్ గారీయన అల్లుడు. గోపాలకృష్ణయ్యగారు వ్యవసాయము వృద్ధిజేసెను. ఫ్యాక్టరీలను నిర్మించెను. ఈయనకు సుబ్రహ్మణ్యం, విశ్వేశ్వరరావను తనయులుగలరు. సుబ్రహ్మణ్యంగారు కురువికులం జమీందారు కుమార్తెను పెండ్లియాడెను. 1953 లో గోపాలకృష్ణయ్యగారు చని పోయిరి. ఈయన స్వగ్రామములో దేవాలయములను నిర్మించి, వానికి కొన్ని భూములనిచ్చి పేరొందెను.

కాటూరు జమీ.

దీనిని యార్లగడ్డ రంగనాయకులుగారు 1922 లో సంపాదించిరి. వీరి తండ్రి రామయ్యగారు, తాత తిరుపతిరాయుడు, వీరందరును కారంచేడులోని పరిసిద్ధులు. ఈ జమీలో 3 గ్రామములున్నవి. తిరుపతిరాయుడుగారు 1878 లో నొక సత్రమును గట్టించి, అన్న దానము గావించెను. ఆయన కుమారుడు రామయ్యగారు 2 ఓడలను కొని వ్యాపారముచేసి ద్రవ్యసంపాదన మొనర్చెను. రంగనాయకులు గారీ వ్యాపారము వృద్ధిజేసి మరల 4 ఓడలను నిర్మించెను. శ్రీ ధనలక్ష్మి, శ్రీ భాగ్యలక్ష్మి, శ్రీ రాజ్యలక్ష్మి, శ్రీ సీతాలక్ష్మి యని వాని పేర్లు. 1920 లో నితడు సూపర్ టాక్సు 87,500 రూపాయలు చెల్లించెను. 1921 లో తమ మొదటి యోడకు షష్టిపూర్తిజేసి, పండిత సత్కారము లొనరించెనట. ఢిల్లీ స్టేటు కౌన్సిలు సభ్యుడుగా

కొంతకాలం పనిజేసెను. పరుచూరులో రామన్నగారి పేరట లక్ష రూపాయలతో నొక హైస్కూలును స్థాపించెను. ఒక ఓడను కారం చేసి మిడిల్ స్కూలునకు దానమిచ్చి యశస్వియయ్యెను. ఈయన జమీకి 2 వేల రూపాయలు పేష్కషు ఉన్నది. ఇదిగూడ తక్కిన వానివలె ఇటీవల రద్దు అయినది. ఈయన కుమార్తె తిరుపతి రాయుడు, రామనాథబాబుగార్లు యిప్పుడు తండ్రిగారితో పాటు ప్రసిద్ధులుగా నుండి, అనేక ధర్మకార్యము లొనర్చుచు వ్యాపారములు సాగించుచున్నారు. వీరు తండ్రి నెలకొల్పిన నిధినుండి లక్షల కొలది దానములిచ్చి ఇటీవల చనిపోయిరి.

వేలుపుచర్ల మొఖాసా.

దీనిలో కొంత భాగం వెంకట్రామయ్య చౌదరి, బి. ఏ., బి. ఎల్., గారి పూర్వులు సంపాదించిరి. మిగతా భాగము యీయన సంపాదించెను. ఈయన కాకరాల వంశమునుండి దత్తుడుగా వెళ్ళెసట.

సూరేపల్లి మొఖాసా.

1924 లో మాదల నెంకయ్య, శేషయ్య చౌదరిగార్లు దీనిని సంపాదించిరి. వీరితండ్రి సకళయ్యగారు. సకళయ్యగారు చిన్నచిన్న దేవాలయములను, కుమార్తె ధర్మచెరువు, బావులను త్రవ్వించి ప్రసిద్ధిగనిరి. వీరికి చక్కపల్లి మున్నగు గ్రామములలో 1500 ఎకరముల భూమిగలదు. ఇప్పు డీ రామన్నగూడెం మొఖాసా లింగం నాగభూషణముగారును, కొణికి గ్రామము మొఖాసా యలమంచి సూర్యనారాయణ, పిచ్చయ్య గార్లును సంపాదించి చేకొందిరి.

చెరుకూరు సంస్థానము.

1913 లో దీనిని రాజా యార్లగడ్డ మల్లికార్జునానాయుడు చల్లపల్లి జమిందారుగారు కొని కుమార్తెయగు వాసిరెడ్డి త్రిపుర

సుందరమ్మగారి కిచ్చిరి. ఈమె భర్త వాసిరెడ్డి చూడామాణిక్య ప్రసాదరావు నాయుడుగారు. ఈయన బందరు వెంకటేశ్వరాలయ పరిపాలన కర్త. ఈయన తండ్రి వాసిరెడ్డి వెంకయ్యగారు. నూతక్కి శక్తీశ్వరస్వామికి కొన్ని వాహనములు చేయించి, ఒక చెరువు త్రవ్వుటకై కొంత సొమ్మిచ్చి పేరొందెనట. ఈయన కాలములో వెంకటేశ్వరాలయమునకు బందరులో గోపుర నిర్మాణమయ్యెను. ఈయన వాసిరెడ్డి సంస్థాన పెన్షనర్లలో నొకడని లోగడ తెలిపితిమి. ఈయన ఇటీవలనే చనిపోయెను. ఈ జమీకాకాడా యిపుడు రద్దయినది.

కొందరు పరిముఖులు : మద్దినేని నరసింహదాసు–1888 ప్రాంతీయుడు. నరసరావుపేట తాలూకా యనమదల వాస్తవ్యుడు. అచట సీతారామస్వామికి విగ్రహమును జేయించి 3 ఎకరములను దానమిచ్చిన భక్తుడు. (A. R. No. 416 of 16)

గుట్లపల్లి వెంకయ్యనాయుడు : 1874 ప్రాంతీయుడు. పల్నాటి తాలూకా ఆడిగొప్పుల వాస్తవ్యుడు. తండ్రి వెంగళప్ప నాయుడు. తాత గంగానాయుడు. ఇతడచట నొక భావిని గట్టించి పేరొందెను. (A. R. No. 288 of 30)

శాఖమూరి వెంకయ్యనాయుడు : కొచ్చెర్ల మొఖాసాదారు, వాసిరెడ్డి వెంకటాద్రి ప్రభునునకు అల్లుడు - సేనాధిపతి 1800 ప్రాంతీయుడు. 1750 ప్రాంతమున నీశాఖమూరి వారిలో రమణప్ప పొన్నపినాటి సీమ పాలకుడగు మట్ల పెద వెంకటాద్రిమ రాజుగారివద్ద నొక కట్టుబడి నాయకుడు (Police Officer) గా నుండి తన సిబ్బందితో దేశరక్షణ చేయుచుండెను. ఈయనకచట గొంత భూమి నిచ్చిరి. (L. R. Vols. 17)

చిరుమామిళ్ళ వెంకటపతి : 1748 ప్రాంతీయుడు వాసిరెడ్డి జమిందార్ల బంధువు. ఇతడు పాకూరు పట్టణాధిపతి మల్లాజ

సూరానాయనింగారికి వాసిరెడ్డి నరసయ్య చినరామలింగ నృపాలు రకు జరిగిన యుద్ధములో సాంగ్లాని జయమొందెను. ఈవంశములో లక్ష్మమ్మ యనునామె తన ప్రతివ్రతా మహాత్మ్యము కల్గియుండియు, భర్తచే ననాలోచితముగ చంపబడి చివర కిప్పుడొక దేవతగా కొల్వ బడుచున్నది. ఈమెది లింగాపురం, చిరుమామిళ్ళ హనుమంతను నతడు చింతలాత్మకూరులో సంజీయరామస్వామి దేవళము గట్టించి శాసనము వ్రాసెను. గాని ఇతని కాలము తెలియదు. ఇతనితండ్రి గోపన్న: (N. I. R. 9)

చావ వెంకయ్య: చందర్లపాటి వాస్తవ్యుడు, 1800 ప్రాంతీయుడు. ఈయన కుమార్తె వెరెల్లిమాంబను వాసిరెడ్డి వెంకటాద్రి ప్రభువు వివాహమాడెను. ఈ వెంకటాద్రి ప్రభువు కుమారుడు జగన్నాధబాబుగూడ చావవారి కన్య రంగమాంబను పెండ్లాడెను. వెంకటాద్రి ప్రభువు తండ్రి జగ్గయ్యగారు కూడా చావ చందర్యగారి కుమార్తె అచ్చమ్మను పెండ్లాడెను. చావ వారిద్వారా రాజబంధువులుగా ప్రసిద్ధికెక్కిరి.

రావిపాటివారు: వీరు కలవచర్ల, రాజారం, దంగేరు మున్నగు ప్రాంతము లంచున్నారు. వీరి మూలపురుషుడు గంగినీడు. 1775–1800 మధ్యనుండిన నరసయ్యగారు దంగేరులో విష్ణ్వాలయమును, బుల్లి రామయ్యగారు సత్యదేవుని యాలయమును గట్టించి పేరొందిరి. 1806 వ్యయ సంలో వెంగన్న కొడుకు శంభయ్యగారు మదన గోపాలస్వామికి ధ్వజస్తంభము వేయించియు, వైద్యవిద్యలో నారితేరి బీదల కుచితముగా మందుల నిచ్చియు ఖ్యాతిజెందెను. 1927 ప్రాంతమున నీవంశీయులలో శ్రీ వీర్రాజు కవియై వీరి వంశ చరిత్రను రచించెను. ఇప్పటి కమ్మవారిలో నొక్కొక్కచోట నొక్కొక్క గృహనామస్థులు ప్రసిద్ధిగానుండి, యచట తమశక్తికొలది

దానధర్మములను గావించుచున్నారు. గాని వారి విషయములు లభ్యమగుట లేదు.

చిట్టూరువారు: కాటవరం జమిందారగు చిట్టూరి బాపినీడుగారి వంశములో ప్రసిద్ధుడు. ఈయన కూళ్ళ(గామ వాస్తవ్యుడు. ఈయన చిట్టూరు, రావిపాటి, దేవరపల్లి, వారలకుబంధువు. శ్రీ చిట్టూరి భువనైకరాయునిపత్ని వీరభద్రమ్మ కూళ్ళలో స్వామికి ధ్వజస్తంభమెత్తించి పామర్రులో పట్టాభిరామునకు సర్వాంగ కవచము సమర్పించియు, అన్నసత్ర మేర్పరచియు బేరుగాంచెను. ఈమె దేవరపల్లి వంశములోని వెంకప్పగారి కుమార్తె. 1914లో చిట్టూరి వెంకట కృష్ణ నరసింహరాయుడు దేవాలయ మంటపమును, పార్వతీయాలయమునకు గోపురప్రాకారములను గట్టించి పేరొందెను.

దేవరపల్లివారు: వీరు తూర్పు గోదావరి జిల్లా పామర్రులో ప్రసిద్ధులుగ నున్నారు. వీరిలో దేవరపల్లి వెంకప్పగారు మిక్కిలి ప్రసిద్ధులై వారి వంశ చరిత్రను వ్రాయించి కృతినొంది, దేవరపల్లి వెంకటరత్నంగారు ప్రోత్సహించగా ప్రకటించిరి. ఆధ్యాత్మిక విదులు. ఇటీవల ఈ పామర్రు వాస్తవ్యులు చారిత్రిక శిరోమణి కొడాలి లక్ష్మీనారాయణగారిని శ్రీ దేవరపల్లి చంద్రియ్య కవిని సత్కరించి తమకుగల విద్యాభిమానము వెల్లడించిరి. దేవరపల్లి పెదబాపన్నగారొక చెరువును వృద్ధిజేసిరి. మల్లేశ్వరాలయమును బాగుచేసిరి. చినవీరన్న గ్రామ కచేరి కట్టించెను. వెంకప్పగారి ప్రయత్నమువల్ల పామర్రులో గ్రాల్వాలమీద రెండు వంతెన లేర్పడెను.

శ్రీ నందిగామ శీతారామయ్య: వేలువెన్ను, కపి, ఈయన శ్రీరామ శతకాది గ్రంథములను రచించెను.

శ్రీ కరుటూరి బాపినీడు: ఈయన 18వ శతాబ్దమున నుండెను. దువ్వమురా గ్రామముల కీయన జమిందారు అధికారిగా నుండెనట. పామర్రులో నీవంశీకులుండిరి. దేవరపల్లి సర్వప్పగారీయన సోదరిని పెండ్లాడెను. ఈయన పాలించిన దువ్వమురా పెద్దాపుర సంస్థానపు వత్సవాయి వారిదై యుండెను. ఈయన పాలనకు సంతో షించి ఈయనకు వత్సవాయ తిమ్మజగపతిగారు కుస్తగిరి బంగారపు పుష్పములు గల కైజారు బహూకరించిరి. అది ఈ వంశీయులవద్ద నున్నది. ఈయన కాలములో దేవాలయములు తటాకములు పున రుద్ధరింపబడి గ్రామము బాగుజేయబడెనట.

కరుటూరి వీరన్న: 1927 సంll రం పామర్రులో నీయన రామాలయమును కట్టించి పేరొందెను.

దేవరపల్లి కామయ్య: 1860 ప్రాంతీయుడు. ఈయన పామర్రుతో నొక కచేరీసావిడిని నిర్మించెను. గ్రామపెద్ద.

కమ్మవారిలో పేరంటాండ్రు–దేవతలు.

సహగమన ఆచారము మనదేశమున నమలులో నుండున్న కాలములో కమ్మవారిలో చాలామంది స్త్రీలు దానిని అనుసరించి క్రమముగా గ్రామదేవతలుగా మారిపోయిరి. ఇట్టివారు చాలచోట్ల నున్నను వారి నందరిని గురించి తెలుసుకొనుట సాధ్యముగానిపని:

కాకాని తిరుపతమ్మ: (గోపయ్యభార్య) పెనుగంచిప్రోలులో నిప్పటి సహగమన మొనరింపగా దర్వాత నామెపేరిట నొక గుడి కట్ట బడి యామెను జనులు భక్తితో ఆరాధించుచున్నారు. ఈమె తల్లి రంగమాంబ, తండ్రి శివసోమయ్య. ఏటేటా నచట గొప్పయుత్స వము జరుగుచు మొదట మొదట జంతుబలి యిచ్చిరిగాని యిప్పుడు సాత్వికపూజలే చేయుచున్నారు. పలనాటి తాలూకా లింగాపుర

మున చిరుమామిళ్ళ లక్ష్మమ్మ భర్తచే నిరపరాధముగా చంపబడి, చివరకు కలలో తన బంధువులకు తనమహత్తును దెలుపగా, వారం దరుచేరి యొక గుడికట్టించి యామెకుత్సవాదులు జరుపుచు పూజించు చున్నారు.

యలవర్తి కొండమ్మ : భర్తతో సహగమన మొనర్పగా నా పేరంటాలు పేరిట నొక గుడికట్టించి అమర్తలూరు గ్రామమున పూజించుచున్నారు. ఈమె గడ్డిపాటివారి కుటుంబములో జన్మించి యలవర్తి వెంకయ్యకు సతీమణిగా పేరొందెను.

బొల్లి మహాలక్ష్మమ్మ : యిల్లే భర్తయగు బొల్లి గుర్వప్ప నాయుడు 18వ శతాబ్దమ·లో జరిగిన యొక గ్రీకాకుళ ప్రాంత యుద్ధ మున మరణింపగా కమ్మసిగడాం గ్రామముదగ్గర సహగమన మొనర్చి తనపతివ్రతా మహాత్మ్యమును జూపెనట. ఈమె యరమనేడివారి ఆడబడుచు. ఈమెపేరిట యేటేట ఘరనిర్మాణమొనర్చి·యుత్సవా దులు, పూజలు, ఘనసాకారములు, చుట్టుప్రక్కల గ్రామస్థులు సాగిం చుచున్నారు. ఇల్లెందరు పేరంటాం డ్రారాధింపబడుచున్నారో తెలియను.

పెనుమత్స యోగినిగా పేరొందిన కమ్మవారిలోని సీతమ్మ యోగినియై పెకుకవత్సరములనుండి నిరాహారియై సమాధిలోనుండి యేటేటా 1, 2, దినములు భక్తులకు దర్శనమిచ్చుచున్నది. ఈమె గండిగుంటలోని కమ్మవారి కోడలు. ఈమె 1959 లో శాశ్వత సమాధినిష్ట పొందెను.

బ్రిటీషు ప్రభుత్వము–ఆనాటి సంఘము.

విశ్వవిద్యాలయములు, కాలేజీలు, రైళ్ళు, ఆసుపత్రులు మొద లైనవి నిర్మించి యీస్టిండియా కంపెనీయు, తర్వాత బ్రిటీషు ప్రభు

త్వమును సర్వజనులను సమానముగా నాదరించిరి. అప్పటివరకు కుల మత స్పర్ధలతో మునిగియున్న మన దేశస్తుల కట్టుబాట్లు సడలిపోయినవి. బ్రాహ్మణులు మాత్రమే వైదికవిద్యలు, సంస్కృతము, అప్పటికి చదివెడివారుగాని తర్వాత బాహాటముగా నందరును చదువ మొదలిడిరి. అచ్చటచ్చట వైదికబ్రాహ్మణులు వీనిని బ్రతిఘటించుచుండిరి. గాని వారిప్రభ క్రమముగా తగ్గినది. అన్నివర్ణములవారును తమ యిచ్చకొలది భాషలను, విద్యలను చదువజొచ్చిరి. కమ్మవారు గూడా నట్లే సంస్కృతాంధ్రాంగ్లేయ భాషలనభ్యసింపజొచ్చిరి. ముద్రణాలయములు క్రమముగా వెలసి, జనులకు యెట్టి రహస్య గ్రంథములయినను లభ్యమగుస్థితి వచ్చుటచే, సంకుచిత బ్రాహ్మణోద్దేశ్యములు విఫలములై సర్వజన సోదరభావము కలుగనారంభించెను. వేమనయోగి పద్యములు సర్వులకాదరణీయమయ్యెను. బ్రాహ్మణులలో యోగ్యులు కొందరు తమ తప్పును తెలుసుకొని యితరులకు విద్యలను ప్రసాదింప మొదలిడిరి. బ్రహ్మసమాజమువారు దీనికై గాఢమైన కృషిసలుపజొచ్చిరి. ఐనను బ్రిటీషు జనుల పలుకుబడివల్ల ఆంధ్రులలో కొందరు క్రైస్తవమతమునకు లోబడిరి. కమ్మవారిలో కొందరట్లే పరివేషించిరి.

భాషాపోషణ-జమీందారులు.

బ్రిటిషుపాలనలో ఆంధ్రభాషాభివృద్ధి హెచ్చుగా లేకున్నను, కమ్మజమీందారులు కవులనాదరించి వారిచే గ్రంథములను వ్రాయించి భాషాసేవసల్పుచువచ్చిరి. వాసిరెడ్డి వెంకటాద్రినాయడు, జగన్నాథ బాబులు ములుగు పాపయ్య మున్నగువారిచేతను గ్రంథములు వ్రాయించిరి. చంద్రమౌళి వేమనారాధ్యుల సంగమేశ్వర కవిచే వ్రాయించెను. ముక్త్యాల జమీలో చినవెంకటాద్రి నృపాలుడు తాతంభట్టు గురుమూర్తిశాస్త్రిచేతను, భవానీముక్తేశ్వర ప్రసాదు

కొప్పరాజు సుబ్బరాయకవిచేతను అమరవాది రామయ్యచేతను ఉమామహేశ్వరపరిసాదు, శ్రీపాద కృష్ణమూర్తికవిచేతను చల్లపల్లి జమీందారు యేర్లగడ్డ అంకినీడు ॥ కాసుల పురుషోత్తమ కవిచేతను, గ్రంథరచన జేయించి వారలను పోషించుచువచ్చిరి. ఇట్లే చాల గ్రంథములను ముదిగించియు, గ్రంథమాల స్థాపించియు తమకు జమీందారులు ప్రసిద్ధికెక్కిరి. కపిలేశ్వరపురం జమీందారు కొన్ని గ్రంథములను ముద్రించెను. ఈవివరములన్నియు వారిచరిత్రలలో జెప్పబడినందున నిచట జెప్పుటలేదు.

మరికొన్ని జమీలు.

బ్రిటిష్ పరిభుత్వకాలములో కృష్ణాపురం, పెదవేగి సంస్థాన మును చల్లపల్లి జమిందారును, అన్న దేవరపేట సంస్థానము అల్లూరి సూరన్నగారును, బండేపల్లి జమీ అంచూరు సుబ్బానాయుడుగారును, గంగవ్వాలెం, లాల్‌పురం అగ్రహారములు కొత్త రఘురామయ్య, వెంకయ్య చౌదరిగార్లును. కొన్ని శ్రోత్రియగ్రామములు చెంగల్పట్ జిల్లా కొత్త గురుస్వామి నాయుడుగారును, అరకాడు జమీయును, కమ్మవారు సంపాదించిరి గాని, యిందలి బండేపల్లి, గంగవ్వాలెం, లాల్‌పురాలు తిరిగి విక్రయింపబడెను. పల్లపు రామన్నగూడెం మొఖాసా లింగం నాగభూషణముగారును, కొణికి మొఖాసాలో కొంత యలమంచిలి పిచ్చయ్య, సూర్యనారాయణగార్లును సంపాదించి వ్యవసాయము వృద్ధిజేయుచున్నారు. పై జమీలన్నియు నిప్పుడు రద్దయినవి.

గ్రామ యిజారాలు.

కొత్త సంగన్న, భావయ్య చౌదరులు - 1790 సం॥ నుండి కొత్త సంగన్న చౌదరి గ్రామ యిజారాదారుగా పేరొంది చౌదరి

పాలన చేయుచుండెను. రాచూరు జమీందారు భావనారాయణ గారు, చింతపల్లి జమిందారు వెంకటాద్రి నాయుడుగార్లవద్ద యిజారా దారుగానుండి యితడు యిజారాకు చాలా గ్రామములను తీసుకొను చుండెను. 1816 లో పిండారిదండు గ్రామములమీదపడి దోచు సమయములో వారిగ్రామమగు సంగంజాగర్లమూడికి రాకుండా తప్పిం చెను. 1820–28 సం॥మధ్య నీయన జ్యేష్ఠకుమారుడు నరసయ్య చౌదరి యిజారాదారయ్యెను. తర్వాత భావయ్య చౌదరి యిజా రాలు పైకొనెను, రాచూరుజమీ జప్తులో నున్నప్పుడు జిల్లాకలెక్టరు జాన్ స్టిలఉర్ఫూషు దొరవద్ద తనగ్రామమును 1234 రు॥ యేటేటా యిచ్చులాగున 5 సం॥ కవులు బొందెను. 1848 లో జమీ సరా-రులో కలిసిపోగా, నీవంశీకులు సామాన్య గ్రామ యజమానులుగా మిగిలిపోయిరి. ఇట్లుకాలములో చాలమంది గ్రామ యిజారాదా ర్లుండెడివారు. శ్రీ భావయ్యచౌదరి కొడుకు సంగయ్యగారు శ్రీ సంగమేశ్వరస్థలపురాణము వ్రాయించి పేరొందెను.

కమ్మవారు క్రైస్తవులగుట.

రివరెండు ఆర్చిబిషప్ థామస్.

* కమ్మవారు కొందరు 1800 ప్రాంతమునుండియు క్రైస్తవ మతమున జేరిరి. నరసరావుపేట తాలూకా రావిపాడులోని పోల వరపు చెన్నయ్య మొదట క్రైస్తవుడై, రివెన్యూఆఫీసరుద్యోగము బహుమానముగా పొందెను. క్రమక్రమముగా కమ్మవారు కొందరు ప్రవేశించిరి. ఫిరంగిపురం, ఋుట్లూరు, రెంటచింతల, పెదకూరపాడు, మున్నగు గ్రామములలో క్రైస్తవచర్చీలేర్పడెను. రేవేంద్రపాడులో కొందరీశతాబ్దిని చేరిరి. నరసరావుపేట తాలూకాలోని క్రైస్తవ

కమ్మవారిలో నిష్ణుడు పొతకమూరి థామస్‌గారు ప్రసిద్ధిగానున్నారు. ఈయన రోమనుకాథలిక్కుమతమున ఆర్చిబిషప్‌గా బెంగుళూరులో ప్రసిద్ధిగానున్నారు. ఈయన 1940లో బిషపు అయ్యేను. అంతకు ముందు మిషనరీగా నుండెను. ఈయన విదేశాలలో పర్యటించి, మంచి ఉపన్యాసాలనిచ్చిన వక్త.

శాసనసభలు, మంత్రులు.

బ్రిటిషు ప్రభుత్వములో 1882 నుండి స్థానికసంస్థ లేర్పడినవి. 1909లో మింటోమార్లే సంస్కరణములు వచ్చెను. 1919 సం॥పు మాంటేగు సంస్కరణములు 1921 నుండి అమలు జరిగినవి. ఈ కాలములందు కమ్మవారీ క్రింది యున్నత గౌరవపదవులను బ్రిటిషు ప్రభుత్వములో సంపాదింపగల్గిరి. జస్టిసుపార్టి 1916 లో ఏర్పడి 1942 వరకు వృద్ధిగానుండెను. మదరాసు శాసనసభలో జస్టిసుపార్టి ప్రముఖులు- చల్లపల్లిరాజా, అంకినీడు బహద్దూరు, జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి, రావుబహద్దరు బొల్లిని మునుస్వామినాయుడు, పాముల పాటి వెంకటకృష్ణయ్య, చలసాని సత్యనారాయణ, కొమ్మాలెడ్డి పట్టాభిరామయ్య, మాగంటి శీతయ్య, బొపినీడు, కానుమల్లి సర్వారాయుడు, బిక్కిని వెంకటరత్నం, కల్లూరి చంద్రమౌళి చౌదర్లు, కోవెలమూడి గోపాలకృష్ణయ్య, బొల్లిని నారాయణస్వామి నాయుడు మున్నగువారు 1911–40 సం॥మధ్య కొంతకాలము సభ్యత్వముక్లిలియుండి చట్ట నిర్మాణములలో సర్కారునకు తోడ్పడుచుండిరి. ఇందలి బొల్లిని మునుస్వామి నాయుడుగారు ప్రధానమంత్రి యయ్యేను. ఈయన కాలములో టోలుగేట్ల సుంకములు రద్దయ్యేను. పంచాయతీలు లోకలుబోర్డులలో కలుపబడెను. పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరి జస్టిసుపార్టీ నాయకుడు (Chief Whip) గా పనిచేసెను.

ఈయన 1930 లో ఢిల్లీ శాసనసభ కెంబరయ్యేను. 1937 లో మాగంటి బాపినీడుగారు పార్లమెంటు కార్యదర్శియై కాంగ్రెసు నిబంధనల ప్రకారము పనిచేసెను. యార్లగడ్డ రంగనాయకులునాయుడుగారును, గోగినేని రంగాగారు, గద్దె రంగయ్యనాయడుగారు ఢిల్లీ స్టేటు కౌన్సిలుసభ్యులయిరి. 1946లో కాంగ్రెసు మంత్రివర్గమేర్పడినప్పుడు బిక్కిన వీరాస్వామిచౌదరి అడవులు వగైరామంత్రి యయ్యేను. 1947 సంవత్సరం ఆగష్టు 15 తేదీన హిందూదేశము స్వతంత్ర దేశమయ్యేను.

గవర్నర్ రాఘవేంద్రరావుగారు.

నాగపూరు రాష్ట్ర శాసనసభలో ఆనరబుల్ ఈడుపుగంటి రాఘవేంద్రరావుగారు 1930 నుండి సభ్యుడై, 1930 - 33 ల మధ్యను, 1937, 40 మధ్యను ప్రధానమంత్రియై పేరొందెను. ఈయన సమర్థతనుజూచి బ్రిటిషుప్రభుత్వము 1934 లో ఆక్లిండు గవర్నరుగా 4 మాసములిచ్చి గౌరవించిరి. ఆకాలములో హిందువుల కీపదవిలరుదు. ఈయన 1890లో జన్మించెను. వీరి పూర్వీకులు కృష్ణాజిల్లా పెదమద్దాలి కాపురస్తులు. వీరితండ్రి నాగన్ననాయుడు. ఖిలాస్‌పూరులో స్థిరపడెను. రాఘవేంద్రరావుగారు యింగ్లండులో బారిష్టరయి వచ్చి, విలాస్‌పూర్ ఛైర్‌మెన్‌గాను, మహాకోసల రాష్ట్ర సంఘాధ్యక్షుడుగాను, కొంతకాలము పనిజేసెను. 1927 నుండి శాసనసభా సభ్యత్వమందెను. 1932 లో రుణవిమోచన చట్టము నాగపూరులో నీయన కాలమునందే ప్యాసయ్యేను. దానివల్ల రైతులకు 8 కోట్లు లాభము కలిగెను. 1939లో నీయన లండనులోని యిండియా సెక్రటరీ సలహా సభ్యుడయ్యేను.

ఈయనకు సర్ బిరుదము నిచ్చి ప్రభుత్వము సత్కరించెను. 1942 సం॥ జూన్ 15వ తేదీని ఈయనచనిపోగా, యిండియా గవర్న మెంటు అసాధారణ గజెటును ప్రచురించి తమ సంతాపమును వెలి బుచ్చెను.

ప్రధానమంత్రి రావుబహదూరు శ్రీ బొల్లిని మునుస్వామినాయుడు

ఈయన 1885లో జన్మించెను. తండ్రి బొల్లిన బొజ్జనాయనిం గారు. వేలంజేరిలో కాపురముండిరి. వీరిపూర్వీకులు కార్వేటినగరం సంస్థానములో తహశీలుదారు పదవులలో నుండిరి. 1905 - 1907 సంవత్సరములలో నీయన B. A., B. L. పరీక్షలయందు జయమొం దెను. 1917 నుండి చిత్తూరు జిల్లాబోర్డులో మెంబరుగా నుండెను. 1921 నుండి 1929 వరకు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగానుండి అనేక ప్రజోపయోగ కార్యములొనరించెను. ఈయన మదరాసు ప్రధాన మంత్రి అయ్యెను. అప్పుడు టోలుగేట్లను రద్దుచేయు శాసనమును జేయించెను. 1926లో నీయనకు రావుబహదూర్ బిరుదు ఒసంగ బడెను.

గుంటూరు మౌని గురుస్వామి నాయుడు.

మధురజిల్లా సైకరపట్టిలో గొప్ప భూస్వామి. ఈయన పూర్వీ కులు ఢిల్లీచక్రవర్తివద్ద సేనాధిపతులట. వీరిపిల్లలను చక్రవర్తి సంబం ధీకులు వివాహమాడగోరగా నందులకిష్టపడక నొకనాటిరాత్రి తమ ధనసంపదలతో నారాజ్యమును దాటి గుర్రములమీద మధుర రాజ్యము చేరిరట. 1398 సం॥లో నిల్లే ఆయకుక్కడి జమిందారు పూర్వీకులు వచ్చిరి. వీరుగూడా నప్పుడే వచ్చియుందురు.

సత్యాగ్రహోద్యమమున కమ్మవారు.

ఒకప్రక్కన రాజభక్తిపరాయణులగు జస్టిసు పార్టీవారును, వారి యనుచరబృందములోజేరిన యుద్యోగులును, బ్రిటిషుప్రభుత్వమునకు బాసటయై యుండినను కమ్మవారిలో దాదాపు సగముమంది మహాత్మాగాంధి నాయకత్వమున కాంగ్రెసులోజేరి ప్రభుత్వధిక్కార చర్యలందు సత్యాగ్రహోద్యమ మనుపేర పాల్గొనుచు వచ్చిరి. బ్రిటిషుప్రభుత్వముపై నిరసనయే దీనికి కారణము. 1921 సం॥నుండి యీ యుద్యమములు హెచ్చుగానుండెను. 1921లో పన్నుల నిరాకరణోద్యమము గుంటూరుజిల్లా పెదనందిపాడు ఫిర్కాలో ముందుగా నమలుజరిగెను. అచటి నాయకుడు శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి. కమ్మవారిలో యిరుశాఖలుండినందునను, యితర కారణములవల్లను, యీ యుద్యమము చివరకు విఫలమయినను బ్రిటిషుప్రభుత్వమును పెద్దగా నూపినది.. 1928లో సైమన్ కమీషన్‌ను ధిక్కరించుట, 31 లో విదేశవస్త్ర బహిష్కరణ పికెటింగు, 32లో కాలేజిచదువులకు స్వస్తి, 41లో వ్యష్టి సత్యాగ్రహము, 42 క్విట్ ఇండియా యుద్యమము, యీరీతిగా 1921–42 మధ్య కాంగ్రెసు పోరాటము దేశములో జరుగుచుండెను. ఈ పోరాటములలోకూడా తక్కినవారివలెనే కమ్మవారు హెచ్చుమంది దేశాభిమానముతో ప్రభుత్వమును ధిక్కరించి జైళ్ళకేగి యీ యవస్థలను సంతోషముతో అనుభవించుచువచ్చిరి. కాంగ్రెసు ఒక్కటే యిట్టివారి కాధారమయ్యెను.

న్యాయవాదులు - డాక్టర్లు.

కమ్మవారిలో పల్వురు న్యాయవాదులు, డాక్టర్లునున్నారుగాని వారినందరి నిచట నుడువజాలము. వీరిలో నేత్రచికిత్సకులు, సర్జరీలో పేరొందినవారును, తక్కినవ్యాధి చికిత్సానిపుణులును, న్యాయవాదు

లలో హైకోర్టులో వాదించువారును, జిల్లాలలో న్యాయవాదులు నున్నారు. గ్రంథవిస్తరభీతి వీరి పేర్ల నుడువజాలమికి చింతిల్లెడము.

కాంగ్రెసులో కమ్మవారు.

1921 నుండి కాంగ్రెసు పలుకుబడి విస్తారమయ్యెను. 1937 నుండి కాంగ్రెసువారు శాసనసభలోజేరిరి. శ్రీ గద్దె రంగయ్య నాయుడు, మాగంటి బాపినీడు, శీతయ్య, బిక్కని వెంకటరత్నం, జయంతిపురం రాజా వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాదు, కల్లూరి చంద్రమౌళి, ప్రొఫెసర్ గోగినేని రంగనాయకులు, మున్నగు కమ్మ వారిందు జేరిరి. ఇంకను శాసన సభలకు వెలుపల శరణు రామ స్వామి, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చింత మనేని భావయ్య, గొరెపాటి వెంకటసుబ్బయ్య చౌదర్లు పర్వతనేని వీరయ్య మొదలగువారు కాంగ్రెసు నాయకులుగా పనిజేయుచు వచ్చిరి. ఇట్టివారనేకులున్నను, ఇచట విస్తరింపజాలము. వీరిలో 1922 నుండి మదరాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘమునకు కార్యదర్శిగా గద్దె రంగయ్యనాయుడుగారును, ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శిగా గొట్టిపాటి బ్రహ్మయ్యగారు 1937-39 మధ్యను చింతమనేని భావయ్యగాను ఆంధ్ర కాంగ్రెసు సంఘమున సంయుక్త కార్యదర్శిగాను పనిజేసిరి. బ్రహ్మయ్యగారొక వత్సరమధ్యక్షుడయ్యెను. కల్లూరి చంద్రమౌళిగారు స్థానిక స్వపరిపాలనా మంత్రిగా 1950 నుండి 1952 వరకు పనిజేసిరి. కాంగ్రెసు పాలనలో జమిందారీలు స్వదేశసంస్థానములు రద్దు చేయ బడినవి. 1940-53 మధ్యనున్న శాసన సభ్యులనేకులున్నారు. గాని గ్రంథవిస్తరభీతి నిచట నుదహరించుటలేదు. 1946 లో బిక్కని వీరా స్వామిగారు ఒక మంత్రిగా తీసుకొనబడిరి. 1952 లో బలుసు ప్రభాకర పట్టాభిరామారావుగారు మదరాసు మంత్రులలో నొకడుగా

తీసుకోబడెను. 1953 ఆంధ్రరాష్ట్రి మేర్పడినంతనే యీ పట్టాభి రామారావుగారును మంత్రివర్గములో జేర్చుకోబడిరి. మాకినేని బసవ పున్నయ్య, ప్రొఫెసర్ గోగినేని రంగా, డిస్ట్రి కౌన్సిలు సభ్యులయిరి. కొత్త రఘురామయ్యగారు పార్లమెంటు సభ్యుడయ్యెను.

బ్రిటిషుప్రభుత్వ బిరుదాంకితులు.

బ్రిటీషు ప్రభుత్వములో కమ్మవారిలో నీక్రిందివారా యీ బిరుదములతో సత్కరింపబడిరి. వారికిగల రాజభక్తికి చిహ్నము గాను, దేశసేవకు చిహ్నముగాను యివి యొసగబడెను.

రావుబహదూరు బిరుదము - దీనిని మదరాసు ప్రధానామాత్యులు శ్రీ బొల్లిని మునుస్వామినాయుడు, P. S. G. కాకర్ల రంగస్వామినాయుడు, (కోయంబత్తూరు) జిల్లాజెడ్జి, చలసాని సత్యనారాయణచౌదరి, బెజవాడ న్యాయవాది కోవెలమూడి గోపాలకృష్ణయ్యచౌదరి, తెనాలి తాలూకా బోర్డు ప్రెసిడెంటు కొసరాజు రామయ్యచౌదరి, గుంటూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరి, బలుసు బుచ్చిసర్వారాయుడు జమిందారు, వి. గోపాలనాయుడుగార్లు పొందగల్గిరి. సర్ బిరుదమును, యీడ్పుగంటి రాఘవేంద్రిరావుగారు పొందిరి. ఇక రావుసాహేబ్ బిరుదము కృష్ణా, గుంటూరు జిల్లాలందు జంపాల వెంకటేశం చౌదరి, కంఠంనేని వెంకట రంగయ్యనాయుడు, వల్లభనేని బాపయ్యచౌదరి, గారపాటి ఆంజనేయచౌదరి, చింతమనేని శివరామయ్యచౌదరి, వెనిగళ్ళ హనుమంతరావుచౌదరి, దాసరి శ్రీమన్నారాయణచౌదరి, వి. కనక బాపయ్యచౌదరి, పచ్చవ పాపయ్యచౌదరి, గడ్డిపాటి బాపయ్యచౌదరి, ఏలూరులోని కలగర నాగభూషణం చౌదర్లు పొందగల్గిరి. 1946 వరకు నివి అమలులో నుండెనుగాని తర్వాత కాంగ్రెసు

స్వరాజ్యపరిభుత్వ మేర్పరచి, బ్రిటీషువారి పాలనను తగ్గించిన పిమ్మట సివి గుర్తింపకపోయెను. వీరందరు అధికారులు, అనధికారులుగా నున్నారు.

స్థానిక సంస్థలు.

ఇవి యేర్పడిన నాటినుండి యనేక కమ్మప్రముఖులు, జిల్లా, తాలూకా, పంచాయతీ బోర్డుల మెంబర్లుగను, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగాను, పనిచేయుచుండిరిగాని వారి నందరినిచట స్థలాభావమున తెలుపజాలము. గుంటూరు జిల్లాలో 500 పంచాయతీలు స్థాపించగల్గిన ఆర్గనైజరు పంగులూరి నరసింహారావుగారి నిట స్మరించెదను. ఈ సంస్థలలో పోటీలు ఎక్కువయి, రానురాను కులతత్వములు హెచ్చయి, చివరకు కాంగ్రెసు తత్వము బలపడెనుగాని యిప్పటికి దానిలోని లోపములవల్ల యితర పార్టీలు యేర్పడి వృద్ధికి వచ్చుచున్నవి.

సైనికోద్యోగములు.

బ్రిటిషుప్రభుత్వములో కమ్మవారిని సామాన్య వ్యవసాయక వర్గమువారుగానే భావించి మిలిటరీ వుద్యోగము లీయబడలేదు. 1914లో జర్మనీయుద్ధము వచ్చినతరువాత కొన్ని యధికారము లీయబడెను. సైనిక వైద్యశాఖలో కొందరు తాత్కాలికముగా జేరిరి. ఇట్టివారిలో శ్రీ కొల్లూరు వెంకట్రాయుడు, కెప్టెన్ సుంకవల్లి సత్యనారాయణ, చిట్టూరి సత్యరాజు, జంపాల రామకృష్ణయ్య, నూతేటి వెంట్రామన్ మొదలగు డాక్టర్లుండిరి. పాములపాటి లలితేంద్రనాథ చౌదరి లెఫ్టినెంటు కర్నల్ ఉద్యోగిగా తీసుకోబడెను. వీరితండ్రియగు వెంకటకృష్ణయ్యచౌదరిగారు ఆనరరీ లెఫ్టినెంటు బిరుదాంకితులైరి. వాయువిమానశాఖలో పైలట్ ఆఫీసరుగా రామచంద్ర చౌదరి (ఒంగోలు) గారున్నారు.

ఉన్నతోద్యోగులు.

రామినేని కౌసలేంద్రరావుగారు, ఈయన నాగపూరులో వకీలుగా వృద్ధికివచ్చి, యిప్పుడు నాగపూరు హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగానున్నారు. ఈయన లేటు గవర్నరు రాఘవేంద్రరావు గారికిమేనల్లుడు. వీరి సమర్థత న్యాయశీలముల వల్లనే యీపదవి నొందగల్గెను. ఇంకను నాగపూరు రాష్ట్రిమున కాజా రామారావు గారు పోష్టుమాష్టరుజనరల్ గాను, చలసాని విశ్వనాధరావుగారు విద్యాశాఖ డైరెక్టరు డిప్యూటీగను ఉన్నారు. వీరిలో రామారావు గారు ఇటీవల చనిపోయిరి.

వెలగపూడి రామకృష్ణయ్య చౌదరి, ఐ.సి.యస్.:- ఈయన 1896లో జన్మించెను. 1922 లో ఐ. సి. యస్. బిరుదము నందెను. 1923 నుండి మద్రాసు గవర్నమెంటులో రెవిన్యూ అండర్ సెక్రటరీ, జిల్లాకలెక్టరు, పరిశ్రమల డైరెక్టర్ మున్నగు ఉన్నతోద్యోగము లందు రిటైరు అగువరకు ఉండెను. 1925 నుండి జయపుర సంస్థాన దివానుగా కొంతకాలముండి యచట యాదాయము వృద్ధిచేసెను. వీరి కాపురస్థలము బెల్లమువారి పాలెము. రేపల్లె తాలూకా. ఈయన కుమార్తె కోయంబత్తూరులోని పి. ఎ. రామకృష్ణనాయుడు, యం. యస్. సి. తో వివాహమయ్యెను. ఈయన చాలచోట్ల సిమెంటు, పంచదార ఫ్యాక్టరీలు పెట్టి పరిశ్రమలను వృద్ధిచేయుచున్నారు. అనేక మందిని పోషించుచున్నారు. తెనాలి కాలేజి కీయన లక్షన్నర రూప్య ములు దానమిచ్చి పేరొందెను.

రావుబహద్దర్ శ్రీ చలసాని సత్యనారాయణ చౌదరి, బి. ఎ. బి. యల్., జిల్లాజడ్జి:- వీరిది కృష్ణాజిల్లా పెదమద్దాలి మొదట కాపు రము. తరువాత గుంటూరులో కొంతకాలముండిరి. ఈయన బి.ఎ.,

బి.యల్., పరీక్షలలో నుత్తీర్ణుడయిన పిమ్మట గుంటూరులో న్యాయవాది యైనతర్వాత పబ్లిక్ ప్రాసిక్యూటరై, సబుజడ్జియై క్రమముగా జిల్లాజడ్జి యయ్యెను. ఈయన యనేక జిల్లాలలో పనిచేసెను.

శ్రీ మాగంటి బాపినీడు, యమ్. యస్. సి.:- 1895 జననం. అమెరికాలో యమ్. యస్. సి. పట్టము పొందెను. 1937లో పార్లమెంటరీ కార్యదర్శి యయ్యెను. ఈయనభార్య అన్నపూర్ణాదేవియు నితడును గాంధీజీ శిష్యులు. ఆమెపేర నీయన యొక విద్యాలయ మేర్పరచెను. విశ్వవిద్యాలయమున నొక బహుమతికూడ నేర్పాటు చేసెను. ఈయన మదరాసు శాసనసభా సభ్యుడుగా నుండెను. ఆంధ్రసర్వస్వమను చక్కనిగ్రంథమునకు సంపాదకుడయ్యెను. కమ్మా నిటీ ప్రాజెక్టు ఆఫీసరుగ పనిచేసెను.

శ్రీ ఉప్పలపాటి శౌరిరాజులునాయుడు:—సబుజడ్జి. తంజావూర్ జిల్లా నాగపట్టణ ప్రాంత నివాసి. గొప్ప భూస్వామి. 1897 లో బి. ఎ. పట్టము గైకొనెను. తరువాత బి. ఎల్. ప్యాసయ్యెను. ఈయన కొంతకాలము న్యాయగాదిగాను, తర్వాత జిల్లామున్సిఫ్‌గాను, సబుజడ్జిగాను అనేకచోట్ల పనిచేసెను. ఈయనతండ్రి శ్రీ కోదండ రామస్వామి. ఆయన గొప్ప ధర్మసత్రమును గట్టించెను. ఇతడొక సత్రము కట్టించి పేరొందెను. ఈయన మామ బాలకృష్ణనాయుడు కూడ చాల ప్రసిద్ధ భూస్వామి.

శ్రీ వాసిరెడ్డి శ్రీకృష్ణచౌదరి, ఎమ్. ఎ. పి. హెచ్‌డి. వైస్ ఛాన్సలర్ - ఆంధ్ర విశ్వవిద్యాలయము:— ఈయన తెనాలి తాలూకా పెదపాలెం వాస్తవ్యుడు. తండ్రి వెంకటప్పయ్యగారు, పలుకుబడిగల పెద్దరైతు. ఈయన ఆంగ్లదేశములో యం. ఎ., వియన్నాలో పి. హెచ్. డి. డిగ్రీలను పొందివచ్చి కొంతకాలము ఆంధ్రవిశ్వవిద్యా

లయము ప్రిన్సిపాల్‌గాను, తర్వాత రిజిస్ట్రార్‌గాను పనిచేసి తమ సమర్థతను చూపిరి. దీనిని గుర్తించి సెనేట్ సభ్యులాయనను 1949 నుండి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరుగ ఎన్నుకొనిరి. వీరి హయాములోనే విశ్వవిద్యాలయము రజితోత్సవము వైభవముగా జరుప బడెను. వీరికాలమున అనేక శాఖలలో అభివృద్ధియయ్యెను. ఈయన నేటి ఆర్థికశాస్త్రవేత్తలలో ప్రముఖుడు. ఈయన మదరాసు విశ్వవిద్యాలయములో నొసగిన యుపన్యాసములిప్పుడు ప్రచురితమైనవి. ఈయన తండ్రిపేర నొక హైస్కూలేర్పడెను.

ఆకాలపు ప్రజాసేవకులు కొందరు.

ఆనరరీ లెఫ్టినెంటు పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరి, (నిడుబ్రోలు) గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడుగానుండి ఈయన అనేక హైస్కూళ్ళను, వైద్యాలయములను, గ్రామములయందు నిర్మించుటకు ప్రోత్సహించెను. జిల్లా విద్యాసంఘాధ్యక్షుడుగా 9 సం॥ పనిజేసెను. 1921 నుండి ఈయన ప్రజాసేవలో పాల్గొనెను. పొన్నూరు హైస్కూలున కీయన 15 వేలు స్వంతసొమ్ము వ్యయపరచెను. యూనివర్శిటీ సెనెటు మెంబరు. 1930లో స్టేటుకౌన్సిలు మెంబరు. కాంగ్రెసు సహాయ నిరాకరణములయందు, దేశాభిమాని పత్రిక నడిపి, పరిపంచసంగ్రామ సమయమున బ్రిటిషుప్రభుత్వ బిరుదునొందెను. సంఘాభిమాని, వక్త, జస్టిసుపార్టీ ప్రముఖుడు, మదరాసు శాసనసభా సభ్యుడుగానుండెను. ఈయన ఇటీవల కీర్తిశేషుడయ్యెను.

రావుబహద్దూరు జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరి, (కారం చేడు):— గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడుగా 7 సం॥లు మదరాసు శాసనసభా మెంబరుగా 16 సం॥లు ప్రజాసేవ నొనర్చెను. ఈయన కాలములో ఓగేరువంతెన కట్టింపబడెను. జిల్లాలో చాలారోడ్లు

వేయబడెను. పండితులనేకులను సత్కరించి కొండరిచే కృతుల నొందెను. కవిబ్రహ్మ యేటుకూరి నరసయ్య ప్రేమాలోకమను కృతి నిచ్చెను. 1943లో వీరిసేవకు మెచ్చి బ్రిటిషుప్రభుత్వము రావు బహద్దూరు బిరుదునిచ్చినది. వీరు నిరతాన్నదాతలు.

శ్రీ నూతక్కి రామశేషయ్య, B. A., B. L., ఈయన బెజవాడ తాలూకా బోర్డు అధ్యక్షుడుగా కొంతకాలమును, జయపూరు అసిస్టెంటు దివానుగను, ప్రజాసేవసల్పెను. రాయగడనుండి పార్లమెంటు సభ్యుడుగా నెన్నుకోబడినాడు. కవియు, కవిపోషకుడుగా కూడ పేరొందెను.

శ్రీ జంపాల సుబ్బారాయుడుగారు. (దుగ్గిరాల) ఈయన స్వగ్రామములో హైస్కూళ్ళు, సత్రము, కాల్వవంతెనలు నిర్మాణ మగుటకు కృషిసల్పెను. తాలూకా జిల్లా బోర్డులలో మెంబరు. సంతమాగులూరు స్టేషనువద్ద నొక సత్రమును గట్టించి పేరొందెను. ఈయన ప్రోత్సాహమున యార్లగడ్డ పేర్నిడుగారు భాషాభిలాషిణీ గ్రంథ నిలయమునకు గృహము కట్టించి యిచ్చిరి. ఈయన తమ్ముడు కొండయ్యగారి కుమారుడు కోటేశ్వరరావు పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగానుండి సంతమాగులూరు సత్ర నిర్మాణమును ప్రోత్సహించెను.

శ్రీ రావుబహద్దూరు కోవెలమూడి గోపాలకృష్ణయ్య, B. A., B. L., ఈయన విజయవాడలో న్యాయవాదిగానుండి, తాలూకా బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులలో 16 సం॥లు ఏకదీక్షగా ప్రజాసేవసల్పెను. మదరాసు శాసనసభాసభ్యుడు. గండికోట భవన నిర్మాణమున కీయన ప్రధానపాత్ర వహించెను. ఈయన సేనకు మెచ్చి బ్రిటీషు ప్రభుత్వ మీయనకు రావుబహద్దూరు బిరుదము నొసంగి గౌరవించెను.

శ్రీ రావుబహద్దూరు కొసరాజు రామయ్యచౌదరి తెనాలి తాలూకా బోర్డు అధ్యక్షుడుగా, మెంబరుగా 7 సం॥లు ప్రజాసేవ సల్పెను. తురుమెళ్ళలో నొక హైస్కూలును, గొప్ప వంతెనయు నీయన ప్రయత్నమునవే పూర్తి అయినవి. వీరి తండ్రి పిచ్చయ్య గారా గ్రామపెద్దలలో నొకరు. సర్కారువారీ రామయ్యగారి సేవకుమెచ్చి రావుబహద్దూరు బిరుదముతో సత్కరించిరి.

శ్రీ రావుసాహెబ్ కంఠంనేని వెంకటరంగయ్య : ఈయన బందరు జిల్లాబోర్డులోను, తాలూకాబోర్డులోను 15 సం॥లు సభ్యుడుగానుండి పేరొందెను. కృష్ణానది కరకట్టలను ప్రమాద సమయమున నీతడు బాగుచేయించి సర్కారుచే బంగారు పతకమును పొందెను. 1726 లో నీయనకు బంగారు పొన్నుకట్టయు, రావుసాహెబ్ బిరుదమును సర్కారువారిచ్చిరి.

రావుసాహెబ్ జంపాల వెంకటేశంచౌదరి : ఈయన కొంతకాలము డిప్యూటీ కలెక్టరుగా నుండెను. గుంటూరులోని కమ్మ విద్యార్థి వసతి గృహము ఈయన ప్రోత్సాహముచే ఏర్పడినది. ఈయన సేవకు మెచ్చి సర్కారువారీయనకు రావుసాహెబ్ బిరుదమును యిచ్చిరి. కె. లక్ష్మీరఘురామ్, బి. ఏ., గారీయన కుమార్తె. ఈమె ఆంధ్ర మహిళా సంపాదకురాలు.

మరికొందరుద్యోగులు.

బ్రిటిషుప్రభుత్వ కాలములో 20వ శతాబ్దిని కమ్మవారిలో నింకను కొందరున్నతవిద్యలను చదివి, యుద్యోగులుగానుండి ప్రజాసేవను చక్కగా సలిసినవారున్నారు. వారి వివరములు; రివెన్యూ డిపార్టుమెంటులో మొదటనుండి యుద్యోగములందుండి చివరకు డిప్యూటి కలెక్టరుగా పలుచోట్ల పనిజేయుచువచ్చిన శ్రీ చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణచౌదరి, బి. ఎ. గారును, రావుసాహెబ్

జంపాల వెంకటేశం చౌదరి, బి. ఎ. గారును, కానుమల్లి కేశవరావు నాయుడు, బి. ఎ. గారును, మిక్కిలినేని కోటయ్య, బి. ఎ. గారును, జాయింట్ హోం సెక్రటరి పదవిలోగూడా నుండిన వెనిగళ్ళ హనుమంతరావు, బి. ఎ. గారును, జిల్లా రిజిస్ట్రారుగానుండిన కానుమల్లి రుద్రయ్యనాయుడు, బి. ఎ. గారును, డివిజనల్ యింజనీరు కొత్త వెంకయ్యచౌదరి, బి. యస్. సి. గారును, రైల్వే ఇంజనీరు పర్వతనేని శివలింగయ్య, బి. యస్. సి. గారును, మెకానికల్ ఇంజనీరు వెల్లంకి అక్కయ్యచౌదరి, బి. యస్. సి. గారును, జిల్లామునసబ్ కానుమల్లి జగ్గారావుగారును, అగ్రికల్చరల్ డైరెక్టరు బాసిని రామయ్య, బి. యస్. సి. గారును. నైజాము వ్యవసాయశాఖా డిప్యూటి డైరెక్టరు. డా॥ పల్లంపాటి గోపాలకృష్ణ చౌదరి, యం. యస్. సి., పి. హెచ్. డి. గారును, యింకను కొందరు జిల్లా మునసబులు, తహశీలుదార్లును, మునిసిపల్ కమీషనర్లు, దేవాలయకమీషనర్లుకలరు. ఇట్టివారిలో శ్రీ పరుచూరి రామలింగయ్య, తాతినేని వెంకటేశ్వర్లు, జంపాల గోపాలరావు, దేవరపల్లి కృష్ణమూర్తి, మిక్కిలినేని వెంకట్రామయ్య, జంపాల గోపాలకృష్ణయ్యలు మున్నగువారున్నారు. శ్రీ జంపాల సాంబయ్య, బి. ఎ. గారు పెద్దాపురం మున్సిపల్ కమీషనరుగా పనిచేసి 1943లో చనిపోవువరకు కమ్మవిద్యార్థి బృందాభిమానిగా నుండెను. 1935-40 సంవత్సరములమధ్య అడ్వకేటు శ్రీ అమిలినేని కొండప్పగారు హిందూ దేవాలయ ధర్మాదాయ బోర్డున కధ్యక్షుడై సం॥ ప్రజాసేవసల్పెను.

వినయాశ్రమము, కావూరు:... దీనికి శ్రీ తుమ్మల దుర్గాంబా బసవయ్య దంపతులు 20 ఎకరముల భూమినిచ్చి పేరొందిరి. వీరు గాంధీజీ నిర్మాణ కార్యక్రమమున నిమగ్నులై దేశసేవ గావించుచున్నారు. వీరిద్వారును కాంగ్రెసు ఉద్యమములలో కొన్నిసార్లు జైలుశిక్షల ననుభవించిన దేశసేవాపరాయణులు. శ్రీ జాగర్లమూడి

కుప్పుస్వామి చౌదరి యీ యాశ్రమమునకు 100 ఎకరములనిచ్చి పేరొందెను. ఇచట శ్రీ గాంధీ నిర్మాణ కార్యక్రమములు కావింప బడును. ఋగ్వేదాదులిచట ప్రచురించబడుచున్నవి.

స్వరాజ్యావతరణము.

కమ్మవారిలోని శాసనసభ్యులు:— బ్రిటిషు ప్రభుత్వము కారణాంతరములచే నస్తమించి యేకముఖముగా 1947 లో హిందూ దేశము మొత్తమునకు స్వరాజ్యావతరణము కల్గెను. పిదప 1951 సంవత్సరములో మన దేశమునందు మొదటిసారిగా వయోజన వోటింగు ప్రకారము ఎన్నికలు జరిగినవి గాని ఆంధ్రరాష్ట్రము ఏర్పడక ఆంధ్రులు మదరాసు రాజధానిలోనే జేరియుండిరి. 1947 సం॥ లోనే స్వరాజ్యావతరణ మైనను ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము లేనందున నరవలు మున్నగువారితో కలసి పాలించుకొనుట కష్టమయ్యెను. 1953 సం॥లో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రమేర్పడినది. ఇది ఢిల్లీ రాజ్యాంగపరిషత్తు నిబంధనల ననుసరించి కేంద్ర ప్రభుత్వ మేర్పరచినది. ఇది వచ్చుటలోగల చిక్కులన్నియు నిచట విస్తరింప జాలము. ఒక్కటిమాత్రము నుడువవచ్చును. శ్రీ పొట్టి శ్రీరాములు నిరశనవ్రతమవలంబించి ఆత్మార్పణ జేయుటయు, ప్రజలుద్రేకులై రైలుమార్గముల నిరోధించుట మున్నగు కార్యములే దీని సత్వర నిర్మాణమునకు దోహదమయ్యెను. ఈ ప్రథమ ఆంధ్రరాష్ట్ర శాసనసభా సభ్యులుగా నీక్రింది కమ్మవారు ఎన్నుకోబడిరి.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, అడుసుమల్లి సుబ్రహ్మణ్యం, కొర్రపాటి పట్టాభిరామయ్య, కొల్లా వెంకయ్య, కొట్టా ఆదికేశవులు నాయుడు, గంజి రామారావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, కోవి రామయ్యచౌదరి, గారపాటి సత్యనారాయణ, చిట్టూరి ఇంద్రయ్య, ప్రభాకరచౌదరులు, చండ్ర రామలింగయ్య, దండమూడి దశరథ

రామయ్య, దర్శి లక్ష్మయ్య, నల్లమోతు వెంచురామానాయుడు, నల్లపాటి వెంకట్రామయ్య, నీరుకొండ వెంకటరామారావు, బలుసు ప్రభాకర పట్టాభిరామారావు, మోటూరి హనుమంతరావు, మైనేని లక్ష్మణస్వామి, మండవ బాపయ్య, వేములపల్లి శ్రీకృష్ణ, వాసిరెడ్డి రామారావులు.

ఢిల్లీపార్లమెంటు ప్రజాసభకు శ్రీ నూతక్కి రామశేషయ్య, కడియాల గోపాలరావు, కొత్త రఘురామయ్య, చాపలమడుగు రామయ్యలు ఎన్నుకోబడిరి. రాజ్యసభకు శ్రీ మాకినేని బసవ పున్నయ్య, గోగినేని రంగా, మోటూరి సత్యనారాయణలు ఎన్నుకో బడిరి. వీరందరు వారి పదవీకాలములో ప్రజాసేవను వివిధపార్టీలలో నుండి జేయుచు వచ్చిరి. నీరుకొండ వెంకటరామారావుగారొక మంత్రిగా ఆంధ్రరాష్ట్రములో తీసుకొనబడిరి గాని కొద్దికాలములోనే చనిపోవుట తటస్థించెను. తర్వాత నాయన సతీమణి .నీరుకొండ వెంకటరత్నమ్మ మెంబరుగా ఎన్నుకోబడెను. శ్రీ నల్లపాటి వెంక ట్రామయ్య ఆంధ్రరాష్ట్ర శాసనసభాధ్యక్షుడయ్యెను.

1957 సంనాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేర్పడినది. నైజాము లోని 9 జిల్లాలను, ఆంధ్రరాష్ట్రములోని 11 జిల్లాలను కలిపి 20 జిల్లా లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముగా కేంద్ర ఢిల్లీప్రభుత్వము వారు నిర్ణ యించిరి. ఈ నూతనరాష్ట్రపుసీట్ల ఎన్నికలు 1957లో జరిగినవి. వానిలో నీక్రిందివారు శాసనసభా సభ్యులైరి. శ్రీ గోవాడ పరం ధామయ్య, ఆలపాటి వెంకట్రామయ్య, దివి కొండయ్య, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, జాగర్లమూడి చంద్రమౌళి, పుతుంబాకం శ్రీరా ములు, అల్లూరి బాపినీడు, బలుసు పట్టాభిరామారావు, నీరుకొండ వెంకటరత్నమ్మ, మూలూరి రంగయ్య, యార్లగడ్డ శివరామ ప్రసాదు, అడుసుమల్లి వెంకటసుబ్రహ్మణ్యం, కాకాని వెంకటరత్నం,

. .

మాగంటి రామయ్య, జాగర్లమూడి రామకోటయ్య, గోగినేని వెంకయ్య, కల్లూరి చంద్రమౌళి, గింజుపల్లి బాపయ్య, నల్లపాటి వెంకట్రామయ్య, బండ్లమూడి వెంకటశివయ్య, కొల్లా రామయ్య, మండవ బాపయ్య, నల్లబ్రోలు గోవిందరాజులు, నల్లమోతు చెంచు రామానాయుడు, యస్. పి. చంగలరావునాయుడు, సి. రాజగోపాల నాయుడు, యస్. వెంకట్రామనాయుడులు. నూతనముగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు పెద్దసభ ఏర్పాటయ్యెను. దానిలో నీ క్రింది సభ్యులు 1958లో ఎన్నుకోబడిరి. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, వెని గళ్ళ సత్యనారాయణరావు, బాచిన సుబ్బారావు, గొర్రెపాటి బుచ్చి అప్పారావు, గోగినేని భారతీదేవి, కొల్లా వెంకయ్య, జాస్తి సీతా మహాలక్ష్మమ్మ, బిక్కిన వెంకటరత్నం, మానుకొండ సూర్యావతి, కె. ఆదికేశవులు నాయుడు, అప్పసాని అప్పన్నదొర, గుత్తా రాజా రావుగారలు. ఢిల్లీ కేంద్ర ప్రజాప్రతినిధి సభకు క్రింది కమ్మవారు సభ్యులుగా ఎన్నుకోబడిరి. శ్రీ కొత్త రఘురామయ్య, గోగినేని రంగా, దుగ్గిరాల బలరామకృష్ణయ్యగార్లు. శ్రీ బలుసు పట్టాభి రామారావుగారు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రిగా తీసుకోబడిరి. కొత్త రఘురామయ్యగారు దేశ సంరక్షణశాఖలో నుపమంత్రిగా నైకొనబడి పరిపాలనలో పాల్గొనుచున్నారు. తక్కినవారు శాసన సభా వ్యవహారములందు పాల్గొనుచున్నారు. ప్రజోపయోగమైన నూతన శాసనములను, సంస్థలను నిర్మించుటలో తోడ్పడుచున్నారు.

ఢిల్లీ రాజ్యసభయందు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, అయినంపూడి చక్రధర్ సభ్యులైరి. 1958 నాటికి విద్యుచ్ఛక్తిమణులకు కూడ శాసనసభలయందు ప్రవేశముగల్గుట గమనార్హము. స్త్రీల పురోభివృద్ధికిది సూచనగా నున్నది.

ఆ కమ్మవారిలో నిప్పటి ప్రముఖ సాంఘిక వర్గమూ, వారి చర్యలు.

ప్రముఖ నాయకులు:— గోగినేని రంగనాయకులు, వీరినే ప్రొఫెసరు రంగా యనెదరు. వీరిది నిడుబ్రోలు గ్రామము. ఆంగ్ల దేశమున బి. 44 బిరుదము నొందివచ్చి కొంతకాలము పచ్చయప్ప కళాశాలాధ్యాపకులుగా నుండిరి. తర్వాత రాజకీయములం దభిమానియై, కాంగ్రెసులోజేరి దేశమునకు గొప్ప సేవసల్పెను. హైతు, కూలీకాంగ్రెసు సభలేర్పరచెను. గాంధీమహాత్మునకనేక నూతన ప్రణాళికలను తెల్పెను. చేనేతసంఘములకీయన పట్టుగొమ్మ. పార్లమెంటు మెంబరు. కొంతకాలము రాజ్యసభ మెంబరు. 1952 లో కాంగ్రెసునుండి చీలి కృషీకారుపార్టీ నేర్పరచెను. గాని మరల దానిని 1957లో కాంగ్రెసులో కలిపెను. కొంతకాల మీయన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు. వీరి సతీమణి భారతీరంగా దేశసేవిక. ఈయన పలుగ్రంథములనుగూడా రచించెను. విదేశములలో జరిగిన హైతుసభలకు యీయన మనదేశపు ప్రతినిధిగానేగి, అమెరికాలో ట్రూమాను (ప్రసిడెంటు) ను గూడా దర్శించి వచ్చెను. ఇటీవల స్థాపించిన స్వతంత్రపార్టీ నాయకులలో నొకరుగా నున్నాడు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి, B.Sc., (మోపట్టు) అబర్డీనులో B. Sc., (Agr.) పట్టము నొందివచ్చెను. ఈయన కాంగ్రెసులోజేరి ఒకటి రెండుసార్లు జైలుకేగెను. విశ్వవిద్యాలయ సెనేట్ మెంబరుగను, గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడుగాను, కొంతకాలముండి మదరాసులో లోకలు బోర్డులమంత్రియై, నూతన పంచాయతీల శాసన

మేర్పరచెను. ఈయన మంచి రచయిత. దేవాలయపోషకుడు. భారతీయ ప్రతిభ, వాల్మీకి రామాయణవిమర్శ వేదామృతము మొదలైన గ్రంథములను రచించెను. ఆంధ్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి. ఇప్పుడు దేవాదాయమంత్రిగా నున్నారు.

శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావు, (కపిలేశ్వరపురం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రులలో విద్యాశాఖామంత్రి. వీరు సాహిత్య అకాడమీ నెలకొల్పి నూతన రచనలను ప్రోత్సహించుచున్నారు. ప్రాథమిక పాఠశాలల పాఠ్యపుస్తకములను గవర్నమెంటుచే పరిచురింపజేయుచున్నారు. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత కూడా విద్యామంత్రిగా నున్నారు.

శ్రీ కొత్త రఘురామయ్య, బారెట్లా (M. A. L. L. B) కొంతకాలము డిస్ట్రిక్టు మునసబుగను, అడ్వకేటుగానుండి, తర్వాత మదరాసులో లా జాయింటు సెక్రటరీ పదవిలోనుండి, రాజీనామాచేసి, కాంగ్రెసులోజేరి పార్లమెంటు మెంబరుగా 2 సార్లనుండి ఎన్నికయగుచున్నారు. ఈయన ఇప్పుడు ఢిల్లీలో దేశరక్షణశాఖ ఉపమంత్రిగా నున్నారు.

శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, బి.ఏ. బి.ఎల్., ఆంధ్ర రాష్ట్రశాసనసభ ప్రథమాధ్యక్షుడుగానుండి సేవసల్పెను. నరసరావు పేటలోని ప్రముఖ న్యాయవాదులలో నొకరు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభ్యుడు. ప్రజా సోషలిష్టుపార్టీ మెంబరుగానుండి, ఐక్య కాంగ్రెసులో నుండెను.

శ్రీ బిక్కిన వీరాస్వామినాయుడు: 1946 లో నీయన మదరాసు శాసనసభా మెంబరై అడవులు వగైరా మంత్రిగా తీసుకొనబడెను. గాని వ్యాధిపీడితుడగుటవల్ల, దానికిరాజీనామా యిచ్చిరి.

ఉన్నతోద్యోగులు.

జస్టిసు దావులూరి మునికన్నయ్య నాయుడు, బి.ఏ. బి.ఎల్., ఈయన మొదట అడ్వకేటుగానుండి, కొంతకాలము పబ్లికు ప్రాసిక్యూటరుగా పేరొందెను. ఇపుడు ఆంధ్రప్రదేశ్ లోని హైకోర్టుజడ్జిగా తీసుకొనబడి ప్రసిద్ధిగానున్నారు. వీరు కీర్తిశేషులైన శ్రీ బొల్లిని మునుస్వామినాయుడుగారి బంధువులు.

మొదట అడ్వకేటులుగా తర్వాత వీరు కొన్ని జిల్లాలందు జిల్లా జడ్జీలుగా పనిజేసి పేరొందినవారు :

శ్రీ కలగర నాగభూషణం, బి.ఏ. బి.ఎల్., ఏలూరు.

శ్రీ తేళ్ళ కృష్ణమ్మ, బి.ఏ. బి.ఎల్.,

శ్రీ గుంటుపల్లి రామయ్య - బండారుపల్లి జిల్లా మేజ్స్ట్రేటు.

శ్రీ జాస్తి సాంబశివరావు, బి.ఏ. బి.ఎల్.,

శ్రీ పాములపాటి లలితేంద్రప్రసాదు - లెఫ్టినెంటు. ఈయన ఆనరరీ లెఫ్టినెంటు శ్రీ పాములపాటి వెంకట కృష్ణయ్యగారి పుత్రుడు. ఇపుడు ఢిల్లీలో లెఫ్టినెంటు కల్నలుగా సైన్యములోనుండి దేశరక్షణ కార్యము లొనరించుచున్నారు.

శ్రీ బి. రాఘవయ్యచౌదరి - ఈయన కాకినాడలోను, తర్వాత శ్రీకాకుళమునను సబ్ జడ్జిగా పనిచేయుటకు నియమింపబడెను.

శ్రీ పైడి లక్ష్మయ్యనాయుడు - అనంతపురం జిల్లా. ఈయన హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థలకు కమీషనరుగా నుండి, శ్రీశైలం, భద్రాద్రిమున్నగు యాత్రాస్థలములలో దేవతాసంబంధపు పనులన్నియు జక్కగా వృద్ధినొందించుచున్నారు.

శ్రీ సి. వి. నరసింహం, ఐ. ఏ. ఎస్., - వీరు ప్లానింగు డెవలప్ మెంటు శాఖలో సెక్రటరీగను, అసిస్టెంటు కమీషనరుగానున్నారు.

శ్రీ వెనిగళ్ళ పిచ్చయ్యచౌదరి - దుగ్గిరాల - ఇన్‌కమ్‌టాక్స్ అప్పీలేటు టిబ్యూనల్ మెంబరు. మదరాసులో నీయన 1959 లో చనిపోయెను. శ్రీ లావు జగదీశ్వరరావు- జిల్లా మేజస్ట్రేటు, వరంగల్లు.

శ్రీ నారిన వీరాస్వామినాయుడు - డిప్యూటి కలెక్టరు.

శ్రీ కానుమిల్లి పట్టాభిరామారావు - విజయవాడ. వీరు ఇన్‌కమ్‌టాక్సు అసిస్టెంటు కమీషనరుగానుండి రిటైరై విశ్రాంతినొందుచున్నారు.

ఈదిగువ మువ్వురును గుంటూరు మెడికల్ కాలేజి ప్రొఫెసర్లుగానుండి ప్రసిద్ధిగానున్నారు :

శ్రీ కాజ కృష్ణమూర్తి, యమ్.డి.యమ్.బి.బి.యస్.

శ్రీ కోదండరామయ్య, యమ్.డి.యమ్.బి.బి.యస్.

శ్రీ.పొట్లూరి శోభనాద్రి, యమ్.డి.యమ్.బి.బి.యస్.

శ్రీ సూర్యదేవర రామచంద్రరావు - రిటైర్డు రైల్వే పోలీసు సూపరింటెండెంటు.

శ్రీ వి. సత్యనారాయణచౌదరి - కృష్ణా, తూర్పు, విశాఖ జిల్లాల విద్యాశాఖాధికారి.

శ్రీ కానుమిల్లి సూర్యనారాయణ - యమ్.బి.బి.యస్., మిలటరి మెడికల్ ఆఫీసర్.

శ్రీ జంపాల అప్పారావు, యమ్. ఏ., రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు, విజయవాడ.

శ్రీ కానుమిల్లి సుబ్బారావు, ఐ.ఏ.యస్., ఈయన హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ డిపార్టుమెంటులో చీఫ్ ఎలక్ట్రికల్ ఆఫీసరుగానున్నారు.

శ్రీ చింతమనేని రామలింగేశ్వరావు, బి. ఏ., డిప్యూటి కలెక్టరు, కడప.

శ్రీ కొంగర సత్యనారాయణ - మోరంపూడి - తిరుపతి నెట్టర్నరి కాలేజీలో నొక లెక్చరరుగానున్న పశువైద్యశాఖా నిపుణుడు.

హైవేసులో యింజనీర్లు, సంఘాభిమానులు :

శ్రీ యలమంచి వెంకటకృష్ణయ్య, బి.ఇ., తురుమెళ్ళ.

శ్రీ యలమంచి పద్మనాభం, బి.ఇ., కురుమద్దాలి.

శ్రీ యలమంచి సత్యనారాయణ, కడపలో రైల్వే శాఖలో డి.యస్.పి. గా నున్నారు.

శ్రీ కొంగర నరసింహారావు, న్యూఢిల్లీయందు డైరెక్టరు ఆఫ్ డిస్పోజల్సు ఉద్యోగి, ఎలక్ట్రికల్ ఇంజనీయరు.

శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య మదరాసులో నొక పెద్ద ఆడిటరు. హనుమారశాయాజిరావు, పెయ్యేరు. కాకినాడలో హైవేసు సూపరెంటెండెంటు ఇంజనీయరుగా నున్నారు.

శ్రీ రాఘవయ్య, వరాహపురం - హైవేసు ఎగ్జిక్యూటివు ఇంజనీరు.

శ్రీ ముసలప్ప కొడుకు వెంకటరెడ్డి, మదనపల్లి - రిజిస్ట్రేషను ఆఫీసు ఇనస్పెక్టరుగా హైదరాబాదులో నున్నారు.

డాక్టరు యద్దనపూడి, మదరాసు - లయోలా కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు, అంతర్జాతీయ పరిముఖ ప్రొఫెసరు.

శ్రీ వల్లభనేని వెంకటార్యమయ్య, దాకరం - రైల్వే యింజనీయరు.

లోకలుబోర్డుల డిప్యూటీ ఇనస్పెక్టరులుగ, మున్సిపల్ కమీషనర్లుగ పనిజేసినవారు :

శ్రీ కోడె వెంకటాద్రి, బి. ఏ., రిజిస్ట్రారయినారు.

శ్రీ గొత్త రామకృష్ణయ్య, బారెట్లా.

శ్రీ తిప్పరనేని గోపీచందు, బి.ఏ., బి.యల్., తెనాలి - పబ్లిక రిలేషన్సు డైరెక్టరు - కవి.

శ్రీ కరటూరి సత్యనారాయణ, పామర్రు - అసిస్టెంటు కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు, కాకినాడ.

కో-ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారులు :

శ్రీ జంపాల సుబ్బారావు, దుగ్గిరాల.

శ్రీ వీరమాచనేని సత్యనారాయణ, తురిమెల్ల.

శ్రీ నాగేశ్వరావు.

డాక్టరు పి. తిరువెంగన్నరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయమున పదార్థ విజ్ఞానశాస్త్రములో అధ్యాపకుడు. Spectros copy యందు వీరు ముఖ్యమైన పరిశోధన చేయుచున్నారు.

శ్రీ ఎ. శ్రీరామదాసు, ఈయన ఆంధ్రయూనివర్సిటీ జియాలజీలో పరిశోధకాధ్యాపకుడు.

శ్రీ వి. సుబ్బారావు, ఈయన కెమిస్ట్రీలో పరిశోధకాధ్యాపకుడు.

శ్రీ యన్. శ్రీనివాసన్, ఆంధ్రయూనివర్సిటీ పాలిటిక్సునందు ప్రొఫెసరుగానున్నాడు. హార్వర్డు విజిటింగు ప్రొఫెసరు కాబోవుచున్నాడు.

శ్రీ కోనేరు రామకృష్ణయ్య, యమ్.ఏ., ఈయన ఆంధ్ర విశ్వవిద్యాలయ తత్వశాస్త్రోపన్యాసకుడు.

శ్రీ డా॥ కొత్త సచ్చిదానందమూర్తి, యమ్.ఏ.పి. హెచ్.డి.. ఆంధ్ర విశ్వవిద్యాలయ తత్వశాఖాధ్యక్షుడు గ్రంథకర్త, (చూడుము గ్రంథ రచనము).

శ్రీ యమ్. పూర్ణచంద్రరావు, ఈయన జియాలజీలో ప్రొఫె సరుగానున్నారు.

శ్రీ సుంకవల్లి సత్యనారాయణ, యఫ్.ఆర్.సి.యస్. బిరుద మును బొంది విజయవాడలో ప్రముఖ సర్జనుగానున్నారు.

డాక్టరు • పరుచూరి వీరయ్యచౌదరి, గుంటూరు - ఈయన యక్సరే, రేడియం చికిత్సలను నెలకొల్పిన ప్రముఖుడు. ఈయన భారత సేవకసంఘ కన్వీనరుగానుండి ప్రజాసేవ సల్పుచున్నాడు.

డాక్టరు మూలుపూరి రంగయ్య, ఏలూరు - ఈయన కవి పోషకుడై కొన్ని గ్రంథములకు కృతిభర్తయయ్యెను.

డాక్టరు సరసింహారావు, ఈయన చెవి, ముక్కు, గొంతులకు ప్రత్యేక డాక్టరు - ఆంధ్రమెడికలు కాలేజి, గుంటూరు.

శ్రీ కాట్రగడ్డ శేషాచలం, యమ్.యస్సి. మద్రాసు తోళ్ళ పరిశ్రమ కాలేజి ప్రిన్సిపాలుగానుండి చనిపోయెను.

శ్రీ పర్వతనేని శివయ్య, యమ్.యస్సి. మద్రాసు తోళ్ళ పరిశ్రమకాలేజి ప్రిన్సిపాలు, తురుమెళ్ళ కాఫురస్తుడు.

శ్రీ బొచిన రామయ్య, బి.యస్సి. వ్యవసాయశాఖ డైరె క్టరుగానుండి రిటైరయ్యెను.

ఇంకా పి. లక్ష్మణరావు, ఎమ్. డి. సదాశివరావు, ఎమ్. ఎస్. మున్నగువారెందరో డాక్టరులు గుంటూరులో కలరు.

కమ్మవారి వ్యాపార సంస్థలు.

కమ్మవారిలో కోయంబత్తూరునందు కొందరు కొన్ని నూలు మిల్లులను నడపుచున్నారు. అనేక చోట్ల రైసుమిల్లుల యజమానులు కలరు. వారినందర నిచట బేర్కొనలేము. కాని కోయంబత్తూరు లోని పి. యస్. సి. ఇండస్ట్రీస్ చారిటీస్ ఇన్‌స్టిట్యూషన్ ప్రసిద్ధమైనది. దీనిని పి. యస్. సి. రంగస్వామినాయుడుగారి కేర్సరచిరి. తన తండ్రి గోవిందస్వామి పేరిట నిర్మించెను. వీరి యింటిపేరు కాకర్లవారు. ఈసంస్థలో ఎలెక్ట్రికు పనిముట్లు, మోటార్లు, ఇనుపనాగళ్లు, యితర వ్యవసాయ పనిముట్లు చేయుదురు. 400 మంది విద్యార్థులిచట వృత్తి విద్య నేర్చెదరు. ఈసంస్థ 20 లక్షల రూప్యముల విలువగలది. ఈయనకుమారుడు రామకృష్ణనాయుడు, యం. యస్.సి. పట్టము బొందెను.

ఇదిగాక జి. డి. నాయుడుగారిసంస్థయొకటి కలదు. యునైటెడ్ మోటారుకంపెనీ మొదలగు పెక్కు సంస్థల కీయన అధ్యక్షుడు, ప్రొప్రైటరు. వీరిసంస్థలో రేడియోలు, మోటార్లు బాగుచేయుచు, టెస్టురికార్డింగు మొదలగునవి తయారుచేయుచున్నారు. ఈసంస్థలో 1500 కార్మికులుందురు. ఈయన గొప్ప పరిశోధక యింజనీయరు. రేజరుబ్లేడ్లను నిర్మించెను. జొన్నకంకికి ఒకదానికి బదులు పెక్కు కంకులు వచ్చునట్లు సైన్సురీత్యా కనిపెట్టెను. ఈయన పరిశోధన లన్నియు నింకను బయటికి రాలేదు. అవివచ్చిన దేశమునకు గొప్ప లాభము చేకూరును.

ఇంకను వి. యల్. బాలకృష్ణనాయుడు మున్నగువారు స్థాపించిన నూలు, గుడ్డల మిల్లులు అచట నున్నవి. 19 వ శతాబ్దిలో నీలిమందు వ్యాపారము కమ్మవారు చేయుచుండిరి. వారిలో మద్రాసులో

గడ్డె కోటయ్య నాయుడు, వేములపల్లి వీరయ్యనాయుడులు ప్రసిద్ధులు. విదేశ కృత్రిమరంగులు వచ్చినపిమ్మట నీవ్యాపారము, నీలి వ్యవసాయము రద్దయ్యెను. పంగులూరు సుబ్బారావుగారు బాపట్లతాలూకా జమ్ములపాలెం వాస్తవ్యులు. ఈయన బారిష్టరైవచ్చి తిరిగి ఆంగ్లదేశమునకుబోయి పొగాకువ్యాపారము సాగించుచున్నారు. ఈయన ఆంగ్లవనితను పరిణయమాడెను. గుంటూరుజిల్లాలో శ్రీ చేబ్రోలు హనుమయ్య, ఘంటా గోపాలకృష్ణ, జయలక్ష్మీ టొబేకో కంపెనీ మున్నగు కమ్మవారి పొగాకు విక్రయసంస్థ లనేకమున్నవి గాని యవి యన్నియు తాత్కాలిక కంపెనీలే. ఉత్పత్తిలో శ్రీ బాచిన సుబ్బారావు పొగాకుసంఘ ప్రముఖుడుగా గుంటూరులో నున్నారు. కంది మళ్ళ రామమూర్తిగారు పొగాకువ్యాపారములో నొక ప్రసిద్ధుడు. ఇట్లివే దుగ్గిరాలలో పసుపు విక్రియసంస్థలు కలవు. వానిలో నిమ్మగడ్డవారివి ప్రసిద్ధి.

కాకినాడలో శ్రీ చోడే నారాయణరావు, అప్పారావు అండ్ సన్సువారు గొప్ప యినుపవస్తువుల వ్యాపారస్తులుగా నున్నారు.

కమ్మవారు చాలచోట్ల సినిమా స్టూడియోలు, ప్రదర్శనశాలలు స్థాపించియున్నారు. వాని నన్నిటి నిచట వివరింపజాలము. ఇంక ననేక వ్యాపారములలో కమ్మవారు పాల్గొనుచున్నారు. బొగ్గు, కలప, ధాన్యం, ఎరువులు, బంగారు, వెండివస్తువులు, మొదలగు చిల్లరవర్తకులు మొదలు టోకు వర్తకులవరకు నున్నారు. మంగళగిరిలో కారుమంచి వెంకటసుబ్బయ్యగారు, విజయవాడలో పచ్చవ పాపయ్యగారు బొగ్గు వర్తకులు. యెర్నేని లక్ష్మీనారాయణగారు బంగారువస్తువుల విక్రయశాలనుంచిరి. కాకినాడలో చోడే అప్పారావుగారు యింజనీరింగు వస్తువిక్రయశాలను గల్గియున్నారు. యార్లగడ్డ రంగనాయకులుగారి ఓడలు, పడవలు రంగూను మున్నగు

పట్టణములతో వ్యాపారము సాగించుచున్నవి. ఇట్లనేక వృత్తులను కమ్మవారు చేబట్టుట శుభదాయకము.

అంచూరి సుబ్బానాయుడుగారు. ఈశతాబ్ది ఆరంభములో నెల్లూరుజిల్లాలో మైకాగనులు సంపాదించి ధనమార్జించి యనేక దాన ధర్మముల నొనర్చి ప్రసిద్ధివహించియుండెను. తుదకాయన కా వ్యాపారమున నష్టమువచ్చెను. అంతటితో నాయన వ్యాపారము తగ్గి పోయెను. తరువాత గోగినేని పిచ్చయ్యగారు, ఇప్పుడు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లుగారు మైకావ్యాపారములో లక్షలకొలది రూప్యములు సంపాదించి పేరొందిరి. వీరి సంపాదనకన్న వీరి దాతృత్వమే హెచ్చుగా దేశములో వెల్లివిరిసినది. వీరు మానుకొండలో హైస్కూళ్లును, విజయవాడ లైలాకాలేజీకి గొప్ప వసతిగృహమును, తెనాలిలోని యేజెళ్ళ శ్రీరాములుగారి పశువైద్యశాలయు గట్టించి పేరొందుటయేగాక కవులనేకులను బిలిపించి వారి కర్నాసత్కారము లొనరించి వారి పద్యములను సంచికగా ప్రచురించిరి.

రాయగడ, వుయ్యూరులలో పంచదారఫ్యాక్టరీలును, బెజవాడ, మాచర్లయందు సిమెంటు ఫ్యాక్టరీలును, శ్రీ వెలగపూడి రామకృష్ణచౌదరిగారి యాధ్వర్యమునను; తణుకులో పంచదార ఫ్యాక్టరీ, శ్రీ అక్కమాంబ కెట్సయిల్సు, అను నూలుమిల్లు; రసాయన మిల్లులు శ్రీ తిమ్మరాజుగారు స్థాపించిరి. ఇంకను అనేక విధములైన మిల్లులు త్వరలో శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు, హరిశ్చంద్రప్రసాద్‌గార్ల యాధ్వర్యమున స్థాపించనున్నారు. వీనివల్ల రైతులకు చాలా సౌకర్యములు కలిగినవి. శ్రీ అమసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు రైసుమిల్లుల స్థాపనకు, వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీ నిర్మాణమునకు సహాయభూతుడయ్యెను.

విద్యాసక్తి, అభివృద్ధి ప్రయత్నాలు.

1857, 1923 సంll లలో వరుసగా మదరాసు, ఆంధ్ర విశ్వ విద్యాలయము లేర్పడిన పిమ్మట చదువుల యావశ్యకత గుర్తింపబడ గానే చాలమంది కమ్మవారు సంస్కృతాంధ్రాంగ్ల విద్యాధికులైరి. బెజవాడ, గుంటూరు, బందరు, కంభంమెట్టులలో కమ్మవిద్యార్థి సహాయ సంఘము లేర్పడి వసతిగృహము లేర్పరచెను. బందరులో దప్ప తక్కినచోట్ల శాశ్వతభవనము లేర్పడెను. 1911 లో కమ్మ మహాజన సంఘమొకటి రిజిష్టరై, 40 వేల మూలధనము సంపాదించి, దానివడ్డీతో పేద విద్యార్థులకు సాయపడుచున్నది. ఈసంఘ యాజమాన్యమున 13 కమ్మమహాజన సభలుజరగి, యందు సంఘ చర్చలుసాగి, విద్యాభివృద్ధికై కృషిసల్పెను. బెజవాడ వసతిగృహమునకు శ్రీ యార్లగడ్డ వేరయ్యచౌదరి తగిన స్థలమియ్యగా నందు శ్రీ కోవెలమూడి గోపాలకృష్ణయ్య యాధ్వర్యమున దాతలిచే చాల గదులు నిర్మింపబడెను. గుంటూరులోని హాస్టలు శాఖమూరి లక్ష్మమ్మ దేవమ్మగారు నిర్మించిరి. శ్రీ జంపాల వెంకటేశం, చిరుమామిళ్ళ లక్ష్మినారాయణగార్లు దీనికి ప్రోత్సహించిరి. అచట వారిచే సహాయ సంఘమేర్పడి నేటికిని పనిజేయుచున్నది. దానిలోని మేడగదులను శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరిగారి యాధ్వర్యమున దాతలు నిర్మించిరి. 1936 లో గుత్తితాలూకాలోను, కర్నూలు జిల్లాలోను కమ్మసంఘము లేర్పడెను. బందరు జాతీయకళాశాలకు శ్రీ కొడాలి ఉమామహేశ్వరార్పు (జవర్లపూడి) మాగంటి లక్ష్మణదాసులు కొంత భూదానమిచ్చిరి. శ్రీ వీరపనేని బసవయ్య (అడ్డాడ) కొంత విరాళమిచ్చెను. 1941 నుండి విద్యాసక్తి పెరిగెను. ధాన్యంధరలు దీనికి దోహదమయ్యెను. అందువల్ల కమ్మవారిచే దాదాపు 25 హైస్కూళ్ళు, కొన్ని కాలేజీలు కృష్ణా, గుంటూరు మండలాలలో

నేర్పరుపబడెను. వీని నిర్మాణమునకు శ్రీ పాములపాటి వెంకట కృష్ణయ్య, నల్లపాటి వెంకటేశ్వర్లు, కాకాని వెంకటరత్నములు జిల్లాబోర్డుల అధ్యక్షులుగానుండి ప్రోత్సహించిరి.

తణుకులో శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు, శ్రీ పెండ్యాల శ్రీరామ చంద్ర వెంకటకృష్ణ రంగారావు, శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గార్లు శ్రీ ముళ్ళపూడి వెంకటరాయుడు ఎడ్యుకేషనల్ ట్రస్టు ఏర్పాటు చేసి తణుకులో శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పోలీ టెక్నిక్‌ను స్థాపించి ఇంజనీరింగు విద్యాపోషణ గావించుచున్నారు. కాకినాడలో శ్రీ రంగరాయ మెడికల్ కాలేజీకి ఈసంస్థ భూరివిరాళ మొసంగియున్నది.

మదరాసు ప్రధానమంత్రి శ్రీమునుస్వామినాయుని పేరిట గూడ వల్లిలో నొక హైస్కూలును, నాగపూరు గవర్నరైన శ్రీ రాఘు వేంద్రరావు పేరిట స్మారకముగా గుడ్లవల్లేరులో నొక హైస్కూలును, కమ్మనమహాజను లేర్పరచిరి. ఇక కమ్మవారిలోని దాతలలో వారిపేరట నాదెండ్ల సుబ్బయ్య హైస్కూలు పెదఫుల్లివర్రులోను, చల్లపల్లిరాజా హైస్కూలు చల్లపల్లిలోను, యార్లగడ్డ రామన్న హైస్కూలు పరుచూరులోను, నన్నపనేనివారి హైస్కూలు కాకు మానులోను, కాట్రగడ్డవారి హైస్కూలు ఇంటూరులోను, కందిమళ్ళ శారదాంబా హైస్కూలు (కందిమళ్ళ వెంకటప్పయ్య కట్టించినది) మురికిపూడిలోను, కె. ఆర్. బోర్డు హైస్కూలు కాటూరులోను, కోనేరు బసవయ్య హైస్కూలు పటమటలోను, సూర్యదేవర నర సయ్య హైస్కూలు చేబ్రోలులోను, గోరంట్ల వెంకన్న హైస్కూలు తిమ్మసముద్రములోను, కోగంటివారి హైస్కూలు కూచిపూడిలోను, పాములపాటి బుచ్చినాయుని కాలేజి నిడుబ్రోలులోను, వాసిరెడ్డి వెంకటప్పయ్య హైస్కూలు పెదపాలెంలోను, పామర్రిలో నొక

హైస్కూళ్లును, మేడూరు హైస్కూళ్లు యలమంచి వెంకటరత్నం రామమోహనరావు పేర్లను, వెల్లంకి వెంకటప్పయ్య హైస్కూళ్లు తాడికొండలోను (మల్లెల రత్నమాంబగారి లక్షరూప్యముల విరాళముతో నిర్మింపబడినది) గోగినేని పిచ్చయ్య హైస్కూళ్లు మానికొండలోను, మద్దాలి వేణుగోపాల ఉన్నత పాఠశాల పునాదిపాడులోను, కొత్త వెంకయ్యచౌదరి స్మారక ఉన్నత పాఠశాల సంగంజాగర్లమూడిలోను, ఉంగుటూరి ఉన్నత పాఠశాలొకటియు, గారపాటి హైమవతి ఉన్నత పాఠశాల దెందులూరులోను యేర్పడెను. బాపట్ల తాలూకా పాలపర్రులోని నారసింహ ఉన్నత పాఠశాలను తమ తండ్రి పేర లక్షరూప్యముల వ్యయముతో శ్రీ ముద్దన చంచయ్యగారు నిర్మించిరి. శ్రీమతి పోపూరు అనంతమ్మగారు పాలపర్రు స్కూళ్లునకు యాభైవేల రూపాయలు విలువగల భూములనిచ్చిరి. ఇస్లేపల్లి నలబోతు రామనాధం ఉన్నత పాఠశాలొకటి కొణకంచిలో నేర్పడెను. ఇంకను కుల్లు పాపయ్య ఉన్నత పాఠశాలను, అక్కినేని నాగేశ్వరావు కాలేజి గుడివాడలోను, కవుతరంలో కానూరి దామోదరయ్య ఉన్నత పాఠశాలను, వెలగపూడి రామకృష్ణ ఉన్నత పాఠశాల తెనాలిలోను, యార్లగడ్డ వెంకన్నచౌదరిచే కారంచేడులో ఓరియంటల్ ఉన్నత పాఠశాలను నిర్మింపబడెను. శ్రీమతి అడుసుమల్లి యశోదమ్మ తాడికొండ ఉన్నత పాఠశాలకు 30 యకరము లను దానమిచ్చెను. ఈమె యింకా ననేక ధర్మములు కావించెను. వీనిలో తెనాలి కాలేజికి శ్రీ వెలగపూడి రామకృష్ణయ్య లక్షరూప్యములను, నిడుబ్రోలు కాలేజికి శ్రీ పాములపాటి బుచ్చినాయుడు $1\frac{1}{2}$ లక్షల రూప్యములను, శ్రీమతి కొల్లి మంగమ్మ యేబదివేల వెలగల భూమిని యిస్లే దామోదరయ్యగారు కవుతరం స్కూళ్లుకు కొన్నివేల రూప్యములను, పెదపాలెం స్కూళ్లుకు శ్రీ వాసిరెడ్డి

వెంకటప్పయ్యగారు 60 వేలును, శ్రీ కొత్త రఘురామయ్యగారు సంగంజాగర్లమూడి స్కూలుకు యిరువదివేలును, ఇచ్చి తక్కినచోట్ల వారును యిచ్చి తమకుగల విద్యాసక్తిని కార్యరూపమునజూపిరి. శ్రీ గుర్రాల రాజయ్య, కాకాని వెంకటరత్నంగార్లపేరిట వారి జిల్లా బోర్డు అధ్యక్షపాలనలో వారిపేరిట రెండు ఉన్నత పాఠశాలలు గౌరవార్థము నామకరణము చేయబడెను. తణుకులో శ్రీ జాస్తి సీతామహాలక్ష్మమ్మ తన పేరటి బాలికోన్నత పాఠశాలొకటి స్థాపించ గలదెను. గుడివాడ కాలేజీకి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆయన బంధుగులు కలిసి లక్షరూప్యములిచ్చి యాయన పేరుబెట్టించిరి. ఈరీతిని విద్యాభివృద్ధికై పలువురు కమ్మమహాజనులు సాయపడుట ప్రశంసనీయము.

బహుముఖదానములిచ్చినవారు.

యార్లగడ్డ రామనాథబాబు: వీరి జననం 1911 సం. పసుచూరు హైస్కూలు వీరి తండ్రిగారినిధితో నేర్పరచినట్లు లోగడ నుడివితిమి. ఇంకను ఈయన లైలాకాలేజీకి 25 వేలు, ఆంధ్రవిశ్వ విద్యాలయమునకు 25 వేలు, తెనాలి, చీరాల, నిడుబ్రోలు కాలేజీ లకు ఒక్కంటికి 10 వేలు వంతున, తాళ్ళరేవు హైస్కూలుకు 10 వేలు, బాపట్ల వ్యవసాయకళాశాలకు 6 వేలు, అచటనే గరల్సు హైస్కూలుకు 2 వేలు, సాల్వేషన్ ఆర్మీనైద్యశాలకు 5 వేలు, చీరాల దంతనైద్యాలయమునకు 3 వేలు, మంగళగిరి, చీరాలలలో యితర వైద్యాలయాలకు 3½ వేలు, హృషీకేశంలో నొక సత్రం గదికి 2½ వేలు, వరదలబాధితులకు 2 వేలు, తిరుపతిలో సత్రపు గదికి 6 వేలు, శ్రీశైలంలో సత్రపుగదికి 3 వేలు, భద్రాద్రి రామాలయమునకు 50 వేలు, కవుల గ్రంథప్రకటనలకు కొన్ని

నూటపదార్లు యిచ్చినోన్నె దానముచ్చి చిరయశస్వులైరి. వీరు సంకల్పించిన గుంటూరు యింజనీరింగుకాలేజీకి 2 లక్షల రూపాయలు వీరి వాగ్దత్తప్రకారం వీరి వారసకర్త శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్, బి. ఏ. గారిచ్చుటకు సమ్మతించిరి. రామనాధబాబు 1961 లో చనిపోయెను. ఇట్టివారు కమ్మవారిలోనుండుట శ్లాఘనీయము.

మరికొందరు దాతలు ప్రసిద్ధులు.

శ్రీమతి మాగంటి అన్నపూర్ణాదేవి స్మారక సదనమునకుఅచటి స్కూలునకు కలగర పిచ్చమ్మ, రామస్వామిగార్లు 6½ యకరముల భూమినిచ్చి పేరొందిరి. జంపాలవారును, వారిబంధువులును కలిసి జంపాల సుబ్బారాయుడుగారి యాధ్వర్యమున గొప్ప సత్రమును దుగ్గిరాలలో కట్టించిరి. అచటనే భాషాభిలాషిణీ గ్రంథాలయ భవనము శ్రీ యేర్లగడ్డ పేర్నీడుగారు నిర్మించిరి.

శ్రీ వాసిరెడ్డి వెంకటసుబ్బదాసు తుమ్మపూడిలోను, శ్రీ గోళ్ళ మూడి చంద్రయ్య వడ్లమూడిలోను, శ్రీ వెన్నం రామయ్య రావి అనంతవరమునను, శ్రీ వాసిరెడ్డి కోటయ్య పెదపాలెములోను, యింక ననేకు లనేక చోట్లను దేవాలయములను గట్టించి పోషించుచున్నారు. చాలమంది కవులకు, విద్యాసంస్థలకు రా॥బా॥ జాగర్లమూడి కుప్పు స్వామిచౌదరి విరాళములిచ్చుచున్నారు. శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్య మంగళగిరిలో పశువైద్యశాల కట్టించి పేరొందెను.

సహకార సంస్థల స్థాపన.

బ్రిటిషు ప్రభుత్వముచేసిన మేళ్లలో నిదియొకటి. సర్కారు వారు స్థాపించుచున్న వివిధ సహకార బ్యాంకులందు, సొసైటీలందు పలుపురు కమ్మవారున్నారు. ఆంధ్రరాష్ట్ర భూమితనఖా సహకార సంఘములకు శ్రీ బిక్కిని వెంకటరత్నంగారు ముఖ్యులు. ఈసంస్థలు

పాలించు కమ్మవారనేకులున్నను గ్రంథవిస్తరభీతి వివరించుటలేదు. గుంటూరు జిల్లాలో శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, ఆలపాటి వెంక ట్రామయ్యగార్లు మార్కెటింగు సొసైటీ, జిల్లా బ్యాంకులకు వరుసగా అధ్యక్షులు. ఇట్లే చాలచోట్లకలరు.

నేటిప్రముఖులుకొందరు.

పద్మశ్రీ నూతక్కి భానుప్రసాదుచౌదరి:- ఈయన రాయగడ లోని శ్రీ రామశేషయ్యగారి పుత్రులు. అమెరికాలో ఆటమిక్కు యింజనీర్శాస్త్ర మభ్యసించి, అణుశక్తి రీయాక్టరీ డిప్యూటీ చీఫ్ యింజనీరుగా పనిచేయుచు, రాష్ట్రపతిచే నిటీవల పద్మశ్రీ బిరుద మును 1960 లో పొందిన యువకుడు.

సాధు సుబ్రహ్మణ్యం:- గాంధీ నిర్మాణకార్యక్రమము ననుస రించి ప్రజాసేవసల్పుచున్న దిట్ట. వీరి అసలుపేరు యెర్నేని సుబ్ర హ్మణ్యంగారు. దండిసత్యాగ్రహయోధుడు. కొమరవోలు ఆశ్రమ నిర్మాణకుడు, నిర్వాహకుడు. వినోభాయోగి అనుచరుడు. ఈయనకే శ్రీ తుమ్మలవారు ఆత్మకథను కృతినిచ్చిరి. వీరి షష్టిపూర్త్యుత్స వము సర్వోదయ కార్యకర్త లిటీవల సల్పిరి. భూదానములనేకము సంపాదించెను.

చిరుమామిళ్ళ సుబ్బయ్యకవి:- ధర్మవరం. ఇతడు గోపాల శతకము, రమాధిపశతకములను రచించిన ప్రసిద్ధుడు. రాయలసీమ లోని కమ్మకవులలో నొకడు.

కొందరు దాతలు.

సెంటు జోసఫ్ ట్రైనింగుకాలేజి, గుంటూరునకు శ్రీ పాముల పాటి వెంకటకృష్ణయ్యగారు పదివేల రూపాయలిచ్చి తమకుగల విద్యాభిమానమును వెల్లడించిరి. వీరిదివరకు పొన్నూరులోని

హైస్కూళ్ళునకు తమ పరిపాలనలో 35 వేల రూపాయలు వెచ్చించెను. కృష్ణా, గుంటూరు జిల్లాలందు కొన్ని సంస్థలిటీవల శ్రీ గోగినేని రంగా, కల్లూరి చంద్రమౌళిగార్ల పేర నామకరణము చేయబడినవి. ఇవి వారియండలి గౌరవమును సూచించుచున్నవి. ఈశతాబ్దారంభమున కొత్త నరసయ్య, సుబ్బారాయుడుగార్లు సంగం జాగర్లమూడిలో శ్రీ వేణుగోపాల యాలయము నిర్మించిరి.

వాసిరెడ్డి శక్తీశ్వరుడుగారు గుంటూరులోని సీతారామ సంకీర్తన సంఘమునకు సహాయపడి పేరుగాంచెను.

యేట్సేడు వ్యాసాశ్రమమునకు చాలమంది కమ్మవారు సాయపడిరి. అంగలకుదురు ముసునూరి అనంతమ్మగారిపేర నొకదానము సంగం జాగర్లమూడి హైస్కూళున కీయబడెను. కొత్త అప్పయ్య చౌదరిగారు సంగం జాగర్లమూడి వైద్యశాలలో రోగులకు గొప్ప భవన నిర్మాణమునకై వారితండ్రి భుజంగయ్యగారిపేరిట పదివేల రూపాయలకు మించిన ధనమొసంగి దానిని కట్టించిరి. మరికొంద రచట వైద్యాలయమునకు, ఉన్నతపాఠశాలకు గొప్పచందాలిచ్చిరి. కొత్త వెంకటేశ్వర్లు 5 వేల నిచ్చెను. కన్నాపురములో కానుమల్లి జగ్గారాయుడుగారి సతీమణిగారనేక ధర్మములొనర్చి ప్రఖ్యాతిగాంచినది. ఈమె దాదాపు లక్షరూపాయలవరకు వ్యయమొనరించెను. తుమ్మపూడిలోని గ్రంథకర్త వాసిరెడ్డి వెంకటసుబ్బదాసుగారొక శ్రీరామాలయమును గట్టించెను. మైనేని తాతయ్యగారు కొమ్మూరులో పిచ్చివాండ్ర వైద్యమున ప్రసిద్ధుడు. 1861–1928 మధ్య జీవించెను. అశ్వ, పశువైద్యములగూడ జేయుచుండెను.

కొందరు ప్రముఖులు.

రా. రా. శ్రీ వెన్నం రామయ్యచౌదరి:- రావి అనంతవరం. గొప్ప భూస్వామి. రేపల్లి తాలూకాబోర్డు అధ్యక్షుడుగ 3 సం॥లును,

సభ్యుడుగ 15 సం॥లును ఉండి ప్రజాసేవ నొనర్చుటేగాక, వేణు గోపాల యాలయమొకటి కట్టించి 30 వేల విలువగల 16 యకరముల భూమినిచ్చి పేరొందెను. రేపల్లె మిడిల్ స్కూలునకు కొంత సాయమిచ్చెను.

శ్రీ వెనిగళ్ళ హనుమంతరావు చౌదరి:- వీరిది తెనాలి తా॥ దుగ్గిరాల కాపురము. డిప్యూటీ కలెక్టరుగాను, చివరకు జాయింటు హోం సెక్రటరీగాను పనిజేసి రిటైరుఅయి ప్రస్తుతము మదరాసులో నివసించుచున్నారు. వీరు కీర్తిశేషులైన తన కుమారుడు ఈశ్వరప్రసాదు దత్తాత్రేయ జ్ఞాపకార్థము బాలుర చికిత్సావైద్యాలయమునకు లక్షరూప్యముల విరాళమొసంగిన మహాదాత - గొప్ప భూస్వామి.

శ్రీ పాములపాటి బుచ్చినాయుడు:- ఈయన నిడుబ్రోలు కాపు రస్తుడు. భూస్వామి. అచటి కాలేజీకి ధర్మార్థముగా $1\frac{1}{2}$ లక్షల రూప్యముల విరాళమిచ్చి తనకుగల విద్యాసక్తిని వెల్లడించెను. వీరికీ మధ్య తెనాలిలో సన్మానము జరిగెను. ఈ కాలేజీ ఈయనపేరిటనే పిలువబడుచున్నది. వీరికి పండిత శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి మాయాభిక్షువను గ్రంథము కృతినిచ్చెను.

శ్రీ మాగంటి శీతయ్య, లక్ష్మణదాసులు:- వీరు మాగంటి రామదాసుగారి కుమార్తె. సీతయ్య మదరాసు శాసనసభాసభ్యుడుగను, ఏలూరు తాలూక్తాబోర్డు అధ్యక్షుడుగను, మెంబరుగను ప్రజాసేవ సల్పెను. ఈయనపేరిట బెజవాడలో గండికోట భవనమున (కమ్మవిద్యార్థి వసతిగృహము) గది నిర్మింపబడెను. దీనిని యీడుపు గంటి వెంకటప్పయ్యగారు నిర్మించిరి. లక్ష్మణదాసుగారు బందరు జాతీయకళాశాలకు రెండు యకరముల భూమినిచ్చిన వితరణశాలి.

విశ్వవిద్యాలయమునకు దానములు.

కమ్మవారి పోత్సాహము- శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు యెనిమిదివేల రూపాయల నిధినిచ్చి, ఆనిధి వడ్డీతో యేటేట యొక విద్యార్థికి సహాయమిచ్చులాగున నేర్పాటుచేసిరి.

శ్రీ జి. డి. నాయుడుగార్లో పరిశోధనల జేయుట్కై యొక రికి సాయపడుటకు పదివేల రూపాయల మూలధనమును ఆంధ్ర విశ్వ విద్యాలయమున కొసంగి పేరుగాంచిరి. పెదపాలెం శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్యగారు పదివేల రూపాయల విరాళమిచ్చిరి.

శ్రీ మాగంటి బాపినీడు, యం. యస్. సి. గారు తమసతీమణి శ్రీమతి శేషురాలు నగు అన్నపూర్ణాదేవిపేర నొక స్మారకనిధి నొసంగి యేటేట యొకరికి బహుమతి నిచ్చులాగున నియమించిరి.

శ్రీ కొత్త భావయ్యచౌదరి:- తమపేరిట యేటేట బి. ఏ. ఆనర్సులో ప్రథముడుగా గెలుపొందిన విద్యార్థిని బహూకరించుట్కై వేయిరూపాయల నిధినిచ్చి దాని వడ్డీతో నది జరుగునట్లు గావించిరి.

శ్రీ యార్లగడ్డ రంగనాయకులుగారు:- జ్యూబిలీ మహోత్సవ మున కిరువదియైదువేల రూపాయల దానమునిచ్చి తమకు గల విద్యాభిమానమును వెల్లడించిరి. వీరికి మారుడు రామనాథబాబు గారు చీరాలకాలేజీకి, విశ్వవిద్యాలయమునకు కొన్ని వేలరూపాయలు దానమిచ్చి, 2 లక్షలుతో యింజనీరింగు కాలేజీ నిర్మించనున్నారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగార్లో యిరువదియైదువేల రూపాయలు దానమిచ్చి పేరొందిరి. శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, జి. డి. నాయుడుగార్లో యొసంగి పేరొందిరి. ఈరీతిగా కమ్మవారు దేశములో విద్యాభివృద్ధికై హెచ్చు ప్రోత్సాహము నిచ్చుచున్నారు.

మరికొన్ని దానములు.

తెనాలి, వరంగల్లులలోని కాలేజీలకు లక్షరూప్యములు ప్రోగు చేయుటలో శ్రీ కొంగర జగ్గయ్య, అక్కినేని నాగేశ్వరరావు మున్నగు నాట్యబృందము నాటకములాడి తోడ్పడి, తమ యభిమానమును వెల్లడించిరి.

శ్రీ వంకినేని చినవెంకటసుబ్బయ్య:- ఏలూరులోని కట్టమంచి కళాశాలకు యిరవై ఆరువేలరూపాయలను దానమిచ్చి తన యౌదార్యమును వెల్లడించెను.

శ్రీ మారిన వీరన్నగారి పత్ని సత్తెమ్మ:- ఈమె 1942 లో పామర్రునందొక చలివేంద్ర సత్రమును నెలకొల్పి పేరొందెను.

శ్రీ కరుటూరి నారాయణమూర్తి:- ఈయన పామర్రునందు 1936లో పంచాయతీ ప్రెసిడెంటుగానుండి కేదారిచెర్వు తిరిగి త్రవ్వించెను.

దేవరపల్లివారు:- పామర్రు. వీరు పామర్రులో పట్టాభిరామాలయ మండపధ్వజస్తంభాదులు నెలకొల్పి పేరొందిరి. వీరికి వెంకన్న గారు ప్రతినిధిగా నిర్వహించిరి. సత్యనారాయణమూర్తి యొక పేటను గట్టించి పేరొందెను. శ్రీ చిట్టూరి సత్యనారాయణ, M.B.B.S. గారి ప్రోత్సాహమున నిచట ఉన్నతపాఠశాల నిర్మాణమయ్యెను.

మతాభివృద్ధి కార్యములు.

ఇతరులతోబాటు కమ్మవారు హెచ్చుమంది శైవ, వైష్ణవ మతములలో నుండి కొందరు దేవాలయములనుగూడ నిర్మించుచు వచ్చిరి. కమ్మవారిలో బ్రహ్మసూత్ర వేదాంతమును, భగవద్గీతను, ఉపనిషత్తులలోనిమతమును చాలమందికియిష్టముగానున్నది. అందుచే పెక్కుచోట్ల వానిని బోధించు గురువుల ఆశ్రమము లేర్పడెను.

విజయనగర పాలన కాలములో నేర్పడిన శైవవైష్ణవ మతగురుపులు నామమాత్రముగా పరంపరగానున్నను వారి బోధనలు తగ్గిపోయెను. దేవాలయములు మాత్రము క్రిమముగా పెరిగి యందుత్సవాలు, పూజలు, మ్రొక్కుబడులు వృద్ధియయ్యెను. బ్రాహ్మణులు విపరీతముగా నితరులను న్యూనత పరచుటనుజూచి గాయత్రిని నేర్చి కమ్మవారుకొందరు వైదికకర్మలను వేదోక్తముగ జేయుటలో శ్రద్ధనందిరి. ఈ తెగలో శ్రీ పాలడుగు శేషాచార్యులు, వీరమాచనేని ఆంజనేయులు, సూర్యదేవర రాఘవయ్య మున్నగువారు శ్రీ జి. యస్. బి. సరస్వతీస్వాముల తోడ్పాటుతో స్వసంఘ పౌరోహిత్యమును చాల చోట్ల వృద్ధిపరచిరి. శ్రీ పరమహంస బహ్మానందగిరిస్వాములు ఏలూరులో ఆశ్రమము నిర్మించుకొని వేదాంతబోధలు గావించుచున్నారు. ఇంకను మరికొందరు గలరు.

కమ్మవారిలో గ్రంథ రచనము.

ఈ శతాబ్దిలో కమ్మవారిలో గ్రంథరచనము హెచ్చయ్యెను. పల్వురు సంస్కృతాంధ్రాంగ్లేయ భాషల నభ్యసించుటయే దీనికి కారణము. లాయర్లు, డాక్టర్లు మున్నగు వృత్తి విద్యల నభ్యసించిన వారుగూడ పెక్కుగ్రంథమునారుగాని వారి నిచట వివరింపజాలము. ఈక్రింద ప్రఖ్యాతకవులు, వారిగ్రంథములు వివరింపబడుచున్నవి. 19వ శతాబ్దిని మేకా బాపన్నకవి ఆచంటలోని రామేశ్వర మదన గోపాలస్వామిపేరిట శతకములురచించెను. ఈయన తండ్రి నాగయ్య, తల్లి చల్లమ్మ.

1. "కవిరాజ" త్రిపురనేని రామస్వామిచౌదరి, బాకెట్లు: ఈయన సూతపురాణము నాలుగాశ్వాసములు, ఖూనీ, కురుక్షేత్ర సంగ్రామము, భగవద్గీత మున్నగు గ్రంథరచయిత. ఆంధ్ర మహాసభ

వారీయన కవితకుమెచ్చి కవిరాజబిరుదమిచ్చిరి. వీరికి గుడివాడలో గజారోహణాది యఖండసన్మానములు జరిగెను. 1942 లో చనిపో యెను. ఈయన మూఢవిశ్వాసముల దొలగించుటకే గ్రంథరచన గావించెను. ఈయన కవిత్వము మిక్కిలి మనోహరమైనది.

2. బౌద్ధవాఙ్మయబ్రహ్మ దుగ్గిరాల బలరామకృష్ణయ్య: బుద్ధపురాణము, మానవజీవితము, నిష్కామయోగము మొదలగు గ్రంథరచయిత, గొప్పవక్త. ఇప్పుడు పార్లమెంటు సభ్యుడు. ఆంధ్ర మహాసభవారీయనకు బిరుదమిచ్చిరి. ఈయన వాగ్ధోరణి యనుప మానము.

3. సచ్ఛాస్త్రి దుగ్గిరాల రాఘవచంద్రయ్య: విజయనగర సామ్రాజ్యం (నవల), ప్రజారాజ్యం, దేశనాయకుల చరిత్రలు రచిం చెను. అష్టాదశమహాపాపియగు బ్రాహ్మణునితో సహాయనిరాకరణ మొనర్పుము అను గ్రంథముగూడవ్రాసెను. వీరినవల విజ్ఞానచంద్రిక బహుమతినందెను.

4. "కవిబ్రహ్మ" యేటుకూరి నరసయ్య: సిద్ధాశ్రమము, పలనాటి వీరచరిత్ర, క్షేత్రలక్ష్మి, త్రివేణి, రుద్రమదేవి, మొదలగు గ్రంథరచయిత. కవిబ్రహ్మగా నుతింపబడినకవి, కీర్తిశేషుడు - చక్కని కవిత వెలార్చెను.

5. "అభినవతిక్కన" తుమ్మల సీతారామమూర్తి: మహాత్మ గాంధి ఆత్మకథ, రాష్ట్రగానము, పరిగపంట, శబల, ఆత్మార్పణము, ధర్మజ్యోతి మున్నగు గ్రంథరచయిత. ఈయనకు నిడుబ్రోలు, అప్పి కట్ల, నెల్లూరు, గుడివాడ మొదలగు చోట్ల ఘనసన్మానములు జరి గెను. కనకాభిషేక, గండపెండేరాదులిచ్చి, సన్మానసంచికలు ప్రక టించిరి. నిర్దుష్టమైన చక్కనికవిత వీరి సొమ్ము.

6. అభినవసహాదేవ యేజెళ్ళ శ్రీరాములు తెనాలి. పశు వైద్యగ్రంథములు పెక్కింటిని వ్రాసెను. ఇటీవల చనిపోయెను.

7. సాహిత్యరత్నగీతానిధి, హిందీభాషావిశారద, డాక్టరు కొత్త సచ్చిదానందమూర్తి, M.A., Ph.D., భగవద్గీత వ్యాఖ్యానము, నవ్వులు పువ్వులు, కారుమబ్బులు, Thought and the Divine, The rythem of the real, Evolution of Philosophy, Political Philosophy మున్నగు గ్రంథకర్త, ఆంధ్రవిశ్వవిద్యాలయ తత్వశాఖాధ్యక్షుడు.

8. త్రిపురనేని గోపాలకృష్ణయ్య - కీర్తిశేషుడు. సంయుక్త ప్రభాకరనాటకకర్త.

9. సూర్యదేవర రాఘవయ్య కొల్లూరు. ఆర్యకవికుతంత్రేము, బ్రాహ్మణేతరవిజయము, విప్రకులచరిత్ర, పంచముల చరిత్ర మొద లగు రచయిత, సంఘాభిమాని. అనేకసభలొనర్చి బ్రాహ్మణేతర సేవ నొనర్చిన ధీరుడు. బాహాటముగా బ్రాహ్మణుల కుతంత్రములను వెల్లడించెను. ఈయన 1937 లో చనిపోయెను. స్వసంఘ పౌరోహిత్య నిర్మాత.

10. చారిత్రక శిరోమణి కొడాలి లక్ష్మీనారాయణ. నాగార్జునచరిత్ర, భారతీయ గ్రంథాలయచరిత్ర, వ్యాసావళి, 1, 2 భాగములు, విస్మృతాంధ్రనాయకచరిత్ర, ప్రాచీనభారతీయ ప్రజాస్వామికము, రామాయణ విమర్శనము, భారతవిదుషీరత్నములు, ప్రాచీన యోగులు మొదలగు గ్రంథకర్త, మోపర్రువాస్తవ్యులు.

11. విద్వాన్ వడ్లమూడి వెంకటరత్నం. కులలక్ష్మి, సఫలత మొదలగు గ్రంథకర్త, మంచివక్త, కీర్తిశేషుడు.

12. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య జననం 1898. రంగాగారి చరిత్ర, ఘంటసాలచరిత్ర, సరోజినీచరిత్ర, శరత్ జీవితం, శరత్ దర్శ

నం, రామరాజభూషణుడు, భట్టుమూర్తి, అక్కరాభిషేకం, హంపీ పిలుపు మొదలగు రచయిత. తెలుగుభాషాసమితివారి బహూకృతి నందినకవి, ఘంటసాల.

13. పాలడుగు శేషాచార్యులు. వైదిక వివాహతత్త్వప్రకాశికాదిగ్గ్రంథకర్త - వైదికవాఙ్మయవేత్త, స్వసంఘపౌరోహిత్యనిర్వాహక.

14. కొత్త జగ్గయ్య - పన్నా, కళానిధి, పాపవినాశశతకము, సంగమేశ్వరతారావళి రచయిత. సంగంజాగర్లమూడి. కీర్తిశేషుడు.

15. జంగా హనుమయ్య - సత్యావివాహ గ్రంథకర్త. ఇది అచ్చుకానుగు కావ్యము.

16. కొత్త సత్యనారాయణ (ఉ. భా. ప్రవీణ) ఉభయభాషా ప్రవీణుడు. కలిఘ్నరాణం, నవభారతం, వైదికవాఙ్మయ చరిత్ర, మనుధర్మశాస్త్రము, కామశాస్త్రము అనేకకథలు, చరిత్రలు మొదలగు పెక్కుగ్రంథ రచయిత. వచనశైలి నీతడు మిక్కిలిపేరొందెను. పద్యరచనలోగూడ నాకితేరినకవి. 50 గ్రంథముల రచించిన మహాకవి. కావ్యములలో మహాభిక్షువును శీర్షికలపాటి బుచ్చినాయనికి కృతినిచ్చెను. ఇటీవల వీరు కావించిన విశ్వనాథరామాయణ విమర్శవల్ల వీరి పాండిత్యము బాగుగా వెల్లడియయ్యెను.

17. పరమహంస పరివ్రాజక బ్రహ్మానందగిరి స్వాములు. భగవద్గీత భాష్యం, ఈశావాస్యోపనిషత్తు, కనోపనిషత్తు, వాఖ్యాత, వేదాంతబాలబోధ, మొదలగు గ్రంథకర్త. బ్రహ్మవిద్య, కేసరి మున్నగు పత్రికా సంపాదకుడు. వేదాంతశాస్త్రమున గొప్పనిష్ణ, గురువు. వీరియాశ్రమ మిప్పుడు ఏలూరులోనున్నది. ఏటేట నచట వార్షికోత్సవములు జరుగును. బ్రహ్మానందస్మృతి, సాంఘిక సూత్రములు, దేహత్రయ వివరణలుగూడ రచించెను.

18. వాసిరెడ్డి వెంకటసుబ్బదాసు తుమ్మపూడి. వాసిరెడ్డి వంశచరిత్ర రచించెను. కీర్తిశేషులు.

19. ఉభయభాషాప్రవీణ జంపాల వెంకటనృసింహం దుగ్గిరాల. ఆమనిపూలు, విభీషణుడు మొదలగు గ్రంథముల రచించెను.

20. దేవరపల్లి చంద్రయ్య వడ్లమూడి. భక్తవిజయము, చంద్రమౌళీశ్వరాది శతకముల రచించెను. భక్తవిజయమింకను అముద్రితము, కీర్తిశేషుడు.

21. మాగంటి బాపినీడు, ఎమ్. ఎస్ సి., ఆంధ్రసర్వస్వము మొదలగు గ్రంథకర్త, కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసరు.

22. విద్వాన్, ఉ॥భా॥ప్రవీణ, కోగంటి చుర్లా మల్లికార్జున రావు, పామర్రు - మంగిపూడి వెంకటశర్మచరిత్ర, పుష్పవల్లి, రత్న మాల, ఆంధ్రసుత్రతారావళి, వయోజనవిద్య గీతాలు, ఆశ్చర్య చూడామణి మొదలగు గ్రంథకర్త. కవికోకిల, కవిమిత్ర బిరుదుల నొందెను. భారతీసమితి, లలితకళాసమితులకు కార్యదర్శి, పెక్కండ్రు కవిపుంగవులను సన్మానించుచున్నాడు. దాదాపు 80 గ్రంథములకు కర్త.

23. కొత్త భావయ్యచౌదరి, 1897 జననం. కమ్మవారి చరిత్ర, దేవరహస్యాలు, కాశ్మీరు, కాకతీయ, రెడ్డి, వేంగీచాలుక్య, పశ్చిమచాలుక్య చరిత్రలు, కల్పవల్లి, సంగభూపాలీయము, ప్రబోధ కుసుమావళి, శంకరగోపాల శతకములు, సగరపట్టాభిషేకము, పర శురామ నాటకము, నేపాలుదేశచరిత్ర మొదలగు గ్రంథకర్త. విమర్శకాగ్రేసరబిరుదము భారతీసమితిచే బడసెను. 1958 లో వీరి షష్టిపూర్తి సభజరిగెను. ఒక సంచిక ప్రకటితము.

24. ఉ॥భా॥ప్రవీణ, జా స్తి వెంకటనరసయ్య - ఖండక్రతులు, జాతీయకథలు, కాంగ్రెసు విజయము, జయభేరి, వైతాళికులు, ఉత్తమకథలు, ఆంధ్రసేవకులు, కవిత, వ్యాసవాణి, నవగీతాలు, వయోజనవిద్య, ప్రజ్ఞారాజ్యం, చలోఢిల్లీ, ఆచార్యరంగా, ఉపాధ్యాయుడు, (ఇందు కొన్ని డి. వి. సుబ్రహ్మణ్యంగారితో కలిసి వ్రాసినవి) మొదలగు జాతీయప్రబోధ గ్రంథక ర్త - శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారి మేనల్లుడై వారివల్ల శబలను, కాకతీయరాజ్యచరిత్ర శ్రీ కొత్త భావయ్యచౌదరివల్లను కృతినొందెను. భారత సన్మాన సంఘాధ్యక్షుడై చాలమందికవులను సత్కరించుచున్నాడు.

25. యడ్లపల్లి దేవయ్య- కాశ్మీరు, శ్రమజీవి మున్నగు గ్రంథక ర్త.

26. ముక్కామల రాఘవయ్య- విద్వాన్, కవితావిశారద మణిహారము, కొమ్మన, భక్తవిజయము మొ॥ గ్రంథరచయిత.

27. కవికోకిల, మధురకవి, కవితావిశారద- చిన్నము హనుమయ్య, సారధ్యశ్రీ, రత్నపేటిక, వీరపల్నాడు మున్నగు ఖండకావ్యాల రచయిత. ఈయనకుగల బిరుదులు- ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారొసగిరి.

28. నార్ల వెంకటేశ్వరరావు- కొత్తగడ్డ నాటికలు, స్వదేశ సంస్థానములు మొదలగు రచయిత. ఆంధ్రప్రభ దైనిక పత్రికా సంపాదకుడు. సాహిత్య అకాడమీ మెంబరు, చాల ప్రజ్ఞాశాలి.

29. కొత్త సూర్యనారాయణ- (రవి) నూతులపాటి నరసింహముగారి చరిత్ర, ప్రేమచందు కథలు, (అబ్బాస్ కథలు) నాటకములు మొ॥ అనువదించెను. రేడియోనాటకములు కొన్నిటిని రచించెను. సంగం జాగర్లమూడి.

30. పాతూరి నాగభూషణం- గ్రంథాలయ పాఠములు మొ॥ గ్రంథకర్త. (జగమెరిగిన గ్రంథాలయ సేవకుడు, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి. వక్త.

31. కొమ్మా శీతారామయ్య- పటమట- ఆంధ్రదేశ గ్రంథాలయ పరిచరణ ట్రస్టు మేనేజరు. శ్రీ గోకటి భోగిరాజుగారి వ్యవసాయశాస్త్ర గ్రంథములు, శ్రీ వీరేశలింగకృత గ్రంథములు మొ॥వి ప్రకటించిరి.

32. మిక్కిలినేని భగవంతరావు- సాహిత్య విద్యాపరీణ- అమృతలూరు. 1918 జననం. తెలుగు బుర్రకథ గేయాలు రచించిన కవి. తెలుగుబుర్రకథ ప్రథమఉపన్యాసమతినందినది. ఈయనకు అభినవ పతంజలీ బిరుదును కాంగ్రెసువారిచ్చిరి. కాంగ్రెసు సేవకుడు. వక్త. 1943లో క్విట్ ఇండియా ఉద్యమమున జైలుకేగిన కవి. 1959లో తెనాలిలో వీరిని సన్మానించి యొకసంచిక ప్రకటించిరి.

33. కొమ్మినేని వెంకటసుబ్బయ్య- నవభారత సందర్శనం- చక్కని వ్యవహారిక శైలిలో రచించెను.

34. పర్వతనేని వెంకటేశ్వరరావు- తెలుగురాణి, స్వాతంత్ర్య గీతాలు, రత్నాలవీధి, వజ్రపుతునకలు, చిట్టిముత్యాలు, తెలుగుజ్వాల, భారతీయ కర్షకచరిత్ర, ఈతడు తెనుగుతోట గ్రంథమండలిని విజయవాడనుండి నడుపుచున్నాడు.

35. విద్వాన్ శ్రీ సుంకర శివరామయ్య- అమృతఫలము మొ॥ గ్రంథకర్త.

36. శ్రీ కొండవీటి వెంకటకవి- ఉభయభాషాప్రవీణ శ్రీ నెల్లూరుచరిత్రము, దివ్యస్మృతులు మొ॥ పద్యకావ్యరచయిత, కవిరాజ బిరుదాంకుడు. త్రిశతి యను చక్కటి నీతిగ్రంథ మిటీవలవ్రాసెను.

37. పండిత గోపదేవు- కూచిప్రూడి. ఈయన వైదికవిద్యా విశారదుడు. కాశీలో షడ్దర్శనములను చక్కగా గొప్ప పండితులకడ నభ్యసించి, వానికన్నిటికిప్పుడు శాస్త్రీయ వ్యాఖ్యలు తెలుగులో రచించి, ప్రకటించినారు. అమరనాథలో (హిమాలయము) కొంత కాలముండి యోగాభ్యాస మొనరించిన ధీరుడు. ఆస్తికవాదమను గ్రంథ రచయిత. తపస్వి.

38. శ్రీ మోటూరు సత్యనారాయణ- దక్షిణభారత హిందీ మండలి ప్రధాన కార్యదర్శిగానుండి హిందీపరీక్షలను యేటేటా దీక్షతో నిర్వహించు హిందీభాషా పండితుడు. మంచి వక్త. కొన్ని హిందీ గ్రంథముల రచించెను. ఈయన యాధ్వర్యమున ఎ. రమేష్ చౌదరిచే దక్షిణభారత్ అను హిందీపత్రిక నడుపబడుచున్నది.

39. శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య- విద్వాన్, వాఙ్మయాధ్యక్ష- కవుతవరం. ఈయన వ్యాకరణవేత్త. వ్యావహారిక భాషా వ్యాకరణము, పూర్వకవుల వ్యావహారికభాషా ప్రయోగాలు, మానవుడు, మానవతి మొ॥ గ్రంథముల రచయిత. ఈయన స్వర్ణాభిషేక గండపెండేరాది సత్కారముల నందెను. ఆంధ్ర నలంద, గుడివాడ వారుగూడ నీయనను గొప్పగా సత్కరించిరి. ప్రస్తుతము ఆరాధన పత్రికాసంపాదకుడు. ఆంధ్రప్రదేశ పత్రిక సంపాదకుడుగా ఇటీవల పనిజేయుచున్నాడు.

40. శ్రీ వాసిరెడ్డి వెంకటసుబ్బయ్య- వడ్లమూడి. ప్రేమాంజలి, సేవాంజలి మొ॥ గ్రంథకర్త. గాథాసప్తశతి, భామినీవిలాసము అనువాదకుడు. ఇంకను బలిబంధము, వైశాలిని, విషాద దుర్యోధన మొ॥ గ్రంథములను కొన్నిరచించెను. మహతి పత్రికను కొంతకాలము నడపెను. ఈయన వడ్లమూడి పంచాయతీ అధ్యక్షుడుగా చాలకాల ముండి, కొమ్మనూరుకాల్వ వంతెనను గట్టించెను. ఇటీవల వీరిని సన్మానించిరి.

41. ముమ్మలనేని శివలింగకవి- శివధ్యాన సుధానిధి. గ్రంథ కర్త. కీర్తిశేషుడు- సంగం జాగర్లమూడి.

42. విద్వాన్ ముమ్మలనేని లక్ష్మీనారాయణ- అమృతలూరు ఈశావాస్యోపనిషత్తు, కేనోపనిషత్తు మున్నగు వానికి తెలుగు వ్యాఖ్యాత.

43. డాక్టరు అడుసుమిల్లి నారాయణరావు-యం.బి.బి.యస్. గుడివాడ- పండితకవి. సంస్కృతాంధ్రాంగ్లేయభాషలలోను, వైద్య శాస్త్రమునను ప్రవీణుడు. గీతానారాయణీయమను భగవద్గీత పద్య కావ్యమును పెనుమచ్చయోగిని కావ్యమును రచించెను. ఇంకను కొన్ని నాటకములను రచించెను. ఆంధ్ర నలందాధ్యక్షుడు. కవి పోషకుడు.

44. ఆరిగపూడి రమేష్‌చౌదరి- ప్రసిద్ధ హిందీభాషా పండితుడు, కవి. ఈయన రచించిన "ఖడెకోకే, దూర్ కె దోల్" నవలలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమువారి బహుమతులు లభించినవి. ఈయన దక్షిణభారత్ హిందీపత్రిక నడపుచున్నాడు. మరికొన్ని బహుమతులొందెను.

45. శ్రీ కల్లూరి చంద్రమౌళి- బి. యస్. సి., వేదామృతము, రామాయణ సారము, భారతీయ ప్రతిభ మున్నగు గ్రంథ రచయిత. మంత్రివర్యుడు- సనాతన వేద ధర్మాభిలాషి.

46. విద్వాన్ కొసరాజు బసవయ్య-బుక్కను వేదకాలపు స్త్రీ మొదట ఋగ్వేదము రచించెనని వాదించుచు నొక గ్రంథమువ్రాసెను. చక్కని కవిత్వము నల్లగల విద్వాంసుడు. శ్రీ జాషువాగారి గబ్బిలమువంటిదే యీయన యొక కావ్యము (ఈగ, గాలి) రచించెను. వీరి కవనము మృదుమధురము. కర్షకవేదనయను కావ్యం వ్రాసెను.

47. ఉభయభాషాప్రవీణ చిన్నం రామయ్య- ఖండకావ్యములు, కాదంబరి మున్నగు గ్రంథ రచయిత.

84. బల్లా స్వామికవి- మండపేట. భగవద్గీతను వచనమున రచించెను.

ప్రసిద్ధ సాంకేతిక నిపుణులు, గ్రంథ రచనలు.

మిక్కిలినేని రాఘవయ్యచౌదరి, యమ్. ఎస్సి. యమ్. ఏ., దుగ్గిరాల. మెకానికలు అసిస్టెంటు ఇంజనీయరుగా చేరొందినవారు. ఈయన రచించిన Maintenance of Steam Turbines, Maintenance of Water Turbines, అనే గ్రంథములకు వరుసగా 1947, 1955 సం॥ లలో ఆలిండియా మెకానికల్ యింజనీర్ల సంఘ మీాయనకు రొక్క బహుమతిని, గోల్డు మెడలును ప్రసాదించెను. ఇంకనీయన మెకానికలు విషయమై మరియేమి గ్రంథము లాంగ్లమున రచించి చేరొందెను.

కొత్తనాగమునీంద్రరావు,యల్.ఇ.ఇ.ప్రిన్సిపాలు, పోలీటెక్నికు కళాశాల, విజయవాడ. ఈయన యనుపమానమైన బోధనాశక్తివలన ప్రిన్సిపాలు కాగలైను. సంగం జాగర్లమూడి వీరి అసలుకాపురము.

జిల్లా పరిషత్తులు.

నూతనముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీమువారు జిల్లా పరిషత్తులను, పంచాయతీ సమితులను స్థాపించిరి. వానిలో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తుకు శ్రీ అల్లూరి బాపినీడును, కృష్ణాపరిషత్తుకు శ్రీయేర్ల గడ్డ శివరామప్రసాదును అధ్యక్షులుగానున్నారు. వారి పాలనక్రింద సమితు లభివృద్ధిలోనున్నవి.

మరికొందరు పండితులు. కవులు.

ఇంకను కొసరాజు రాఘవయ్య, తిపిర్నేని వెంకటసుబ్బయ్య, ఇనగంటి పున్నయ్య, మెడబలిమి సూరయ్య, సూరపనేని కాకుళయ్య,

వెలగపూడి దాసయ్య, కొఱ్ఱాలి ఆంజనేయులు, త్రిపురనేని చలమయ్య, వడ్లపట్ల రామచంద్రయ్య, అట్లూరి వెంకటశేషాచలదాసు, జొన్నలగడ్డ జగన్నాథం మున్నగు ప్రసిద్ధ కవిపండితులు కమ్మవారిలోనున్నారు. కాని వారి రచనలపేర్లిపుడు లభ్యముకాలేదు. కొసరాజు వారి పాటలు, మాటలు పెక్కుసినీమాలలో రికార్డులయినవి.

బోడెపూడి వెంకట్రావు: ఆంధ్రరాజము మొదలైన గ్రంథములు.

శతశిల్పి నూతులపాటి నరసింహం: ఈయన సిమెంటు విగ్రహముల తయారుచేయుటలో మేటి. సిమెంటు మొదలు నానావిధ లోహవిగ్రహాలను చేయగల శిల్పియితడు. 1916 లో నీయనకు గండపెండేరమునిచ్చి కమ్మమహాజనసభవారు సత్కరించిరి. ఈయన శిల్పవిద్యాభివృద్ధికి 10 వేల రూపాయలను వ్యయమొనరించెను.

జొన్నలగడ్డ శ్రీరాములు: కథామంజరి, అజయుడు, మేవాడపతనము మొదలగు గ్రంథకర్త. కూచిపూడి వాస్తవ్యుడు.

నూతులపాటి సుబ్బకవి: భద్రాద్రిరామశతకమును జోసపాటి కోటయ్య ప్రోత్సాహమున రచించెనట.

బొడ్డు లక్ష్మీనారాయణ: ఏలూరులోని వేణుగోపాలస్వామిపై నొక శతకము రచించినకవి. తండ్రి నరసింహయ్య. ఈతడు గొడవర్తి తిరువెంగళాచార్య శిష్యుడట.

కొల్లా కృష్ణారావు: రారాజు మున్నగు రచయిత.

గ్రంథరచనము గావించకపోయినను, ఉన్నతపాఠశాలలలో బోధకులుగానుండి ప్రసిద్ధిజెందిన పండితులనేకులు గలరు. విద్వాన్ శ్రీ మిక్కిలినేని వెంకటేశ్వర్రావు, శ్రీ సుంకర వెంకటరత్నం,

శ్రీ గోగినేని కనకయ్య మున్నగువారిట్టివారు. వెంకటేశ్వరరావు గారు కాకినాడ కాలేజీల్లో లెక్చరరుగ నున్నారు.

విద్వాన్ గోగినేని కనకయ్యగారు: తాడికొండ పంచాయతీ యధ్యక్షుడై, హైస్కూలు కమిటీ కార్యకర్తయై విద్యాసేవ గావించు చున్నాడు. ఇట్లనేకులున్నను, గ్రంథవిస్తరణభీతి వ్రాయుటలేదు. శ్రీ దాసరి బ్రాహ్మణయ్య గొప్ప వక్తయు, పండితుడునై యుండి హిందూ క్రైస్తవ మహమ్మదీయైక్యతకై బైబిలు, ఖురాను, భగవద్గీతలను సమన్వయపరచుచు దఅచు నుపన్యాసములిచ్చుచున్న వ్యక్తి.

వ్యావహారిక భాషారచయితలు.

శ్రీ గిడుగు రామమూర్తిగారి పుణ్యమాయని వ్యావహారిక భాషకు క్రమముగా నాంధ్రమున ప్రాముఖ్యము హెచ్చినది. దీనిని కమ్యూనిష్టుసోదరులు పోత్సహించిరి. కథాసాహిత్యము, నాటికలు, చరిత్రలు, గేయాలు వీనికి వ్యావహారికభాష ప్రధానమైనది. పెక్కండ్రు భాషావాదులుకూడ దీనిని సమర్థించి యిందులోనే గ్రంథములను వ్రాయుచున్నారు. కమ్మవారిలో యీ సాహిత్యములో వాసిన గ్రంథకర్తలు, వారి గ్రంథములను దిగువ వివరించెదను.

శ్రీ డా॥ త్రిపురనేని వెంకటేశ్వరరావు: గుడివాడ. భారతతత్వ శాస్త్రపరిశీలన - గొప్ప వ్యాసకర్త.

చలసాని వాసుదేవరావు: పరిణామవాదం.

వాఙ్మయాధ్యక్షు వడ్లమూడి గోపాలకృష్ణయ్య: కవుతరం. వ్యావహారిక భాషావ్యాకరణము మొ॥

కంభంపాటి సత్యనారాయణ: విజయవాడ. కవి, తార్కిక భౌతికవాదం.

పరుచూరి కోటేశ్వరరావు : మద్యపానసమీక్ష, క్విట్ గోవా.

సుంకర సత్యనారాయణ : ఈడుపుగల్లు. జననం 1909. బుర్రకథలు— కష్టజీవి, సీతారామరాజు, రుద్రిమదేవి, అమరజీవి. నాటికలు— భూమికోసం, గిత్తలబేరం, ప్రతిఫలం, వీరకుంకుమ.

వాసిరెడ్డి ఓ సుంకర : మాభూమి, ముందడుగు.

వాసిరెడ్డి భాస్కరరావు : 1919 జననం. వీరులపాడు— అపనింద, సమాధి, పోతుగడ్డ, సాహిత్యం, సమాజం మొ॥

కోగంటి గోపాలకృష్ణ : ఇంద్రజాలం.

గద్దె లింగయ్య : గుడివాడ. సింహసేనాపతి, హార్ట్ఫోనెస్ ఆదర్శమండలిని స్థాపించి చాల గ్రంథముల ప్రకటించెను.

నార్ల చిరంజీవి : తెలుగుపూలు, ఎర్రగులాబి, పెద్దలపాఠాలు, మారుకథలు, క్రొత్తచెప్పులు, బడిపంతులు, మండూకాలు, రాజుగారి జాబు.

కొసరాజు శేషయ్య : తారుమారు మొ॥

కొడాలి గోపాలరావు : పేదరైతు, దొంగవీరడు (నాటకము), నిరుద్యోగి, తిరుగుబాటు, సమ్మోహిలుపు, అగ్నిపరీక్ష, నాటకకళా పరిషత్తువారి మెప్పునుబొందినది దొంగవీరడు నాటకం.

ఆకూరి బైరాగి : 1925 జనసం. అయితానగరం— దివ్య భవనం, కవిత, చీకటినీడలు, నూతిలోగోతులు, త్రిశంకుస్వర్గం మొ॥

అడుసుమిల్లి : దాగనిసత్యం.

అలపర్తి వెంకటసుబ్బారావు : బాలానందం.

గవిని వెంకటకృష్ణారావు, బి. ఏ. : జననం 1915. చైత్రరథం, యుగసంధ్య, వరూధిని, కీలుబొమ్మలు, విగ్రహావ్యవర్తిని (పద్య

కమ్మవారిలో నిప్పటి ప్రముఖసాంఘికవర్గము, వారిచర్యలు కావ్యం), కావ్యజగత్తు, జేగంటలు, సునీత, ఆదర్శశిఖరాలు, కూచిపూడి.

త్రిపురనేని గోపీచందు, బి. ఏ., బి. యల్. : న్యాయవాదియయ్యాను, తదవ్యవృత్తిని స్వీకరించక నీయన మంచాల, తత్వమసి, తత్వవేత్తలు, సరేకానివ్వండి, భార్యల్లోనేవుంది, గీతాపారాయణం, దేశంఏమయ్యేట్టు, తండ్రులూ కొడుకులూ, ఇరుగుపొరుగు, దేవుని జీవితం, ధర్మాసుపత్రి, ఉభయకుశలోపరి, ఫోనుచెయ్యని వుత్తరాలు, ఆప్తమిత్రుడు, జీవయాత్ర మొదలగు గ్రంథములు రచించెను. ఈయన ఆంధ్రరాష్ట్ర పబ్లిక్‌రిలేషన్సు డైరెక్టరు. కొన్నిసినిమాలలో డైరెక్షను చేసెను.

గొట్టిపాటి కొండపనాయడు : మనల, మనదేశం గ్రంథములు.

వాసిరెడ్డి కురంగేశ్వరరావు : నాదొంగ.

వాసిరెడ్డి నారాయణరావు : జయభేరి మున్నగు సినిమా కథలు నవలగా వ్రాసిన కవి.

కొత్తపల్లి రంగారావు ఉ. భా. ప్ర. : పాలపుంత మొదలగు గ్రంథములు అరుణోదయ గ్రంథమాలలో ప్రచురించెను.

తుమ్మల వెంకట్రామయ్య : కొల్లూరు. జననం 1915. మాతృహృదయం, లెనిన్, కమ్యూనిష్టువాళ్ళ చరిత్ర మొ॥ రచించెను.

వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద్ : గీతామృతము, నీతినీరాజనము మొ॥ గ్రంథరచన గావించెను.

వేములపల్లి శ్రీకృష్ణ : జననం 1917. బేతపూడి తెలుగోడా, అన్నాచెల్లెలు, మాస్కో, పొలిమేరలో మొ॥ గేయాలు వ్రాసెను.

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, చలసాని వాసుదేవరావు: వీరు గొప్ప వ్యాసకర్తలు. విశాలాంధ్రిలో తఱుచు వీరి రచనలు కానవచ్చును.

ఆట్లూరి పిచ్చేశ్వరరావు: ప్రేమచంద్ గోదాన్ అనువాదం, మరికొన్ని కథానికలు, ఇల్లరికం మున్నగు సినిమాకథలు నవలలుగా వ్రాసెను.

దాసరి వెంకటకృష్ణయ్య: కాంతాకనకం.

గోకులచంద: అపశ్రుతులు, ఆదర్శశిఖరము మొ॥ రచయిత.

చదలవాడ పిచ్చయ్య: పరీక్ష మొదలగునవి. నవభారత సంపాదకుడు - విజయవాడ.

వీనిలో కొన్ని గేయాలు, కొన్ని బుర్రకథలు, కొన్ని నాటికలుగాగూడ నున్నవి. తక్కినవి వ్యావహారిక వచనమ్మైలి గలవిగా నున్నవి. కమ్మవారిలో యీరీతిగా కవులు, గ్రంథకర్తలు, అభ్యుదయగాములు తయారగుచుండుట గమనార్హము.

సన్మానములు, వర్ధంతులు, జన్మదినోత్సవాలు.

మహారాజులు పాలించుకాలములో కవులకు తదితర ప్రముఖులకు సన్మానములు జరగి, బిరుదులుగూడ ప్రసాదించెడివారు. ఇవి కొంతవరకిప్పు డధికారపూర్వకముగా పరీక్షలయందు ఉత్తీర్ణులైనవారికి విశ్వవిద్యాలయములు చేయుచున్నవి. అనధికారసంస్థలుకొన్ని కవి పండితులకు సన్మానములు చేయుటలో కృషిసల్సుచున్నవి. అట్టివానిలో కొన్ని తాత్కాలికముగను మరికొన్ని స్థిరముగను యేర్పడి కవిసన్మానాదుల గావించుచున్నవి. లలితకళా సమితియొకటి భారతీ సన్మానసంఘ మొకటి పామర్రునందేర్పడి యనేక కవి, పండిత, కళాశీలురకు పండితశాలువాలు, బహుమతులు, బిరుదుల

నిచ్చి, సత్కరించుచున్నది. షష్టిపూర్త్యుత్సవములు జరుపుచున్నది. ఇందు భారతీ సన్మాన సంఘములో ప్రధానులు కమ్మవారిలోని ఉ.భా.ప్ర. జాస్తి వెంకటనరసయ్యగారు అధ్యక్షుడుగను, విద్వాన్ కోగంటి దుర్గా మల్లిఖార్జునరావు కార్యదర్శిగనున్నారు. కుల, మత, విచక్షణలేకుండ వీరనేక కవిపండితులను గౌరవించిరి. ఇంతేగాక యీసంఘపక్షమున నేటేట ప్రముఖులవర్ధంతులు, జన్మదినోత్సవాలు, యితర సభలు జరుపబడుచున్నవి. సన్మానసంచికలుగూడ వేయబడుచున్నవి. ఆంధ్రనలంద, గుడివాడవారుగూడ యిట్టి సత్కారములనే యొనరించుచు, కొన్నిగ్రంథములను (తెలుగురాజు శిష్టవ్యాకరణం, గీతానారాయణీయము మొ॥) ప్రకటించియున్నారు. దీనికి కమ్మవారిలోని డాక్టరు అడుసుమల్లి నారాయణరావుగారధ్యక్షులు, వీరు స్వయముగ పండితులై యనేక గ్రంథములను రచించినవారు కీ. శే. త్రిపురనేనిని, తుమ్మలవారిని, వడ్లమూడి గోపాలకృష్ణగారలను వీరఖండముగ సన్మానించిరి. గుంటూరులో పొగాకు వర్తకులలో కమ్మవారు హెచ్చుమంది యొక సంఘముగానుండి కవికోకిల జాషువాగారి కఖండ స్వర్ణాభిషేక సన్మానము గావించిరి. అప్పికట్ల, నిమ్మబ్రోలులలో నిట్లే తాత్కాలికసంఘములుయేర్పడి శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారికి స్వర్ణాభిషేకాది సత్కారములొనర్చినవి. 1959 లో తెనాలిలో పండిత మిక్కిలినేని భగవంతరావుగారి కిట్లే యొక సంఘము చేసినది.

భాషాసమితి బహుమతులు.

మదరాసులోని తెలుగు భాషాసమితివారు 1948-49 నుండి ఉత్తమ గ్రంథ రచనలకు బహుమతులందిచ్చుచున్నారు. ఈక్రింది కమ్మగ్రంథకర్తలు బహుమతులను బొందగల్గిరి.

1948-49 సం॥లో పిల్లల బొమ్మల పుస్తకాలకు, శ్రీమాగంటి బాపినీడు, 1949-50 సం॥లో సరోజని జీవితచరిత్రకు, శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య పొందిరి. ఈభాషాసమితిలో 1953 లో శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య, మోటూరి హనుమంతరావు, కొత్త లక్ష్మీనరసు రామ్, బి. ఏ., గారలు మెంబర్లుగా నున్నారు.

సినేట్ మెంబర్లు.

ఈక్రిందివారు 1950-1953 లో ఆంధ్ర విశ్వవిద్యాలయమున సినేటు మెంబర్లుగానున్నారు. శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ రావు 50-52 మధ్య మెంబరు. శ్రీ యార్లగడ్డ రామనాధబాబు, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాదు, వై. ఇంద్రయ్య, పి. వి. సుబ్బారావు, పాములపాటి బుచ్చినాయుడుగార్లు 1953 లో సినేటు మెంబర్లుగనున్నారు. వీరీవిధముగా విద్యాసేవ నొనర్చుచున్నారు. ఇప్పుడు డా॥ అడుసుమల్లి నారాయణరావు మున్నగువారు ఎన్నుకోబడినారు.

చిత్తూరు జిల్లాలో పరుచూరి సుందరవరదులుగారచట ప్రసిద్ధులుగానుండి రైల్వే సలహాబోర్డు మెంబరుగనున్నారు.

మరికొన్ని సన్మానములు.

స్టేటు కౌన్సిలు మెంబరుగానుండిన శ్రీ యేర్లగడ్డ రంగనాయకులు తమషోడల షష్టిపూర్తి యుత్సవ సందర్భమున కవి పండితుల సత్కరించి యనేక దానములిచ్చిరి. విశ్వవిద్యాలయ రజితోత్సవమున కిరువదియైదువేల రూప్యములిచ్చిరి. డాక్టరు మూలుపూరి రంగయ్యగారు తమ షష్టిపూర్తి యుత్సవమున కవిపండితులను సత్కరించి పేరొందిరి. వీరు శ్రీ యేటుకూరి నరసయ్యగారి అలుగురాజు, రుద్రమదేవి గ్రంథములను కృతినంది ముద్రించిరి.

1959 లో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి షష్టిపూర్తి బందరులో వైభవముగా కాంగ్రెసువారిచే జరుపబడి, వారిపేరిట అర్హులైవేల రూపాయలతో కాంగ్రెసు భవనముపై యంతస్థువేయబడినది. ఒక సన్మాన సంచిక ప్రకటితమయ్యెను. ఈయన కొంతకాలము తూర్పు కృష్ణా జిల్లాబోర్డునకు, బందరు తాలూకా బోర్డునకు 1 సం॥ రము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు అధ్యక్షుడు - కాంగ్రెసుకు మూలస్తంభము.

కమ్మవారిలోని విదుషీమణులు.

ఈశతాబ్ది మధ్యనుండి కమ్మవారి స్త్రీలలో విద్యావ్యాప్తి హెచ్చెను. శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మ, బి.ఏ.ఎల్.ఏల్.బి. ప్లీడరై, మదరాసులో అడ్వకేటుగానుండి, అఖిలభారత మహిళా సంఘ సభ్యురాలై యిప్పుడు హైదరాబాదు శాసనసభా పెద్దల సభ్యురాలైనది. అదివరకు యమ్. ఎల్. ఏ. గా నొకపరివచ్చెను. శ్రీమతి మూల్పూరు చుక్కమ్మ పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు సభ్యురాలై, యనేక సేవాసంఘములందు పాల్గొనుచున్నది. కలగర పిచ్చమ్మగారొక దేశసేవికగానుండి కీర్తిశేషురాలైనది. ఈమె కుమార్తెయే మాగంటి అన్నపూర్ణ. గాంధిమహాత్ముని మన్ననలందిన మహిళాశిరోమణి. విద్వాన్ అట్లూరి సీతమ్మ వక్తయై జాతీయోద్యమప్రచారము సల్పుచున్నది. శ్రీమతి గోగినేని భారతీదేవి జగమెరిగిన దేశసేవాపరాయణ, రంగాగారి ధర్మపత్ని. ఇంకను వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, వాసిరెడ్డి హనుమాయమ్మ, లిల్లే ప్రజ్ఞనొందిన దేశసేవికలు.

శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి, పత్రికాసంపాదకురాలై, యిప్పుడు హైదరాబాదులో "తెలుగుదేశం" వారపత్రిక నడుపుచున్నది.

శ్రీమతి కొత్త లక్ష్మీరఘురాం, బి. ఏ. గ్రంథకర్త్రియై సింగినాదం, మనలోమనమాట, మొగలిపొట్లం మొదలగు గ్రంథములను రచించుటేగాక, మదరాసునుండి వెలువడు ఆంధ్రమహిళా పత్రికా సంపాదకత్వమువహించి, మహిళాసభా కార్యక్రమములలో నిర్విరామకృషి సల్పుచున్నది. ఈమెకు తోడుగ శ్రీ వెనిగళ్ళ లక్ష్మీపార్వతమ్మగారున్నారు. ఈమె లక్ష రూప్యములను కుమారుని పేర భర్తచే దానమిప్పించిన నారీమణి. లక్ష్మీరఘురాం ఢిల్లీ ఆంధ్ర సంఘాధ్యక్షత స్వీకరించి సంఘపు జ్యూబిలీసంచిక ప్రకటించినది.

భారతసేవక సమాజములు, మహిళాసమాజము లేర్పరచి చాలచోట్ల కమ్మవారిలోని నారీమణులు దేశసేవ సల్పుచు, హిందీ భాషను స్త్రీలలో వ్యాపింపజేయుచు, ననాథబాలల, వికలాంగుల బోషింపుచు, విద్యార్థినులకు వృత్తివిద్యలు నేర్పించుచునున్నారు.

ఇట్టివారిలో గుంటూరుసమాజములో శ్రీమతి ఆవుల జయపాద, జాగర్లమూడి గంగాదేవి, దుగ్గిరాలలో శ్రీమతి జంపాల రత్నమాణిక్యమ్మ, సంగంజాగర్లమూడిలో కొత్త బుచ్చెమ్మ, జంపాల పద్మావతీదేవి, గుడివాడ సంఘాధ్యక్షురాలు ఈడ్పుగంటి బాపమ్మ, పెదపూడిలో శరణు రామకోటయ్య భార్య కరుణాదేవి, యిట్లే యితరచోట్ల కొందరు, సత్తెనపల్లిలో శ్రీ సాధువమ్మ (త్రిపురనేని), ముఖ్యులున్నారు. పరుచూరి లలితకుమారి మున్నగువారు ఉభయ భాషాప్రవీణులై విద్యార్థుల కుపదేశించుచున్నారు. శ్రీమతి నూతేటి పద్మావతి, కొత్త సత్యవతి, జాన్సీబాబు, జాన్సీలక్ష్మీబాయి, జాన్సీ వాణిబాబు, మొదలగువారు వైద్యవిద్యలో నారితేరి స్త్రీలకు సేవ సల్పుచున్నారు.

కమ్మవారిలో చాలమంది మహిళలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో నుపాధ్యాయినులుగను, విద్యాశాఖలో ఇనస్పెక్టరులు

గనున్నారు. గాని వారిపేర్లన్నియు వివరింపజాలము. చాలమంది కమ్మసోదరులు ఆంధ్ర మహిళాసభకు విరాళములిచ్చి యందు శాశ్వతసభ్యులుగగూడ నున్నారు. ఈరీతిగా నీశతాబ్దిలో కమ్మవారి స్త్రీలలో విద్యాభివృద్ధియైనది. శ్రీమతి కొత్త రంగమ్మ (సుగుణ) యం. ఏ.. సుబ్రహ్మణ్యేశ్వరి బి. ఏ. పట్టములంది విద్యాశాఖలో పనిచేయుచున్నారు. ఇట్లే మరికొందరుద్యోగులు గలరు.

గ్రంథాలయ సంఘములు.

ఆంధ్రదేశ గ్రంథాలయమొకటి విజయవాడలో స్థాపింపబడి, దానికి చిరకాలమునుండి శ్రీ పాతూరి నాగభూషణంచౌదరి కార్యదర్శిగ సేవజేయుచున్నాడు. ఇట్లే గుంటూరుజిల్లా గ్రంథాలయాధ్యక్షులుగ శ్రీ శరణు రామస్వామిచౌదరి పనిజేసి పేరొందెను. పలుపురు కమ్మవారట్టిసంఘములందు వివిధప్రదేశములలో శాశ్వతసభ్యులైరి. కాని వారినందరి నిచట తెలుపజాలను. శ్రీ నాగినేని వెంకయ్య M. L. A., వల్లూరి కేశవరావు, ఆలపాటి రవీంద్రనాథ, కొమ్మా శీతారామయ్య, వాసిరెడ్డి శర్వేశ్వరుడు, రామినేని అచ్చయ్య, పాములపాటి బుచ్చినాయుడు, వెంకటసుబ్బలు మొదలగు ప్రముఖులు విజయవాడ సంఘమునకు ట్రస్టుభవనమునకు విడివిగా విరాళములిచ్చి పేరొందిరి. ఈ భవనపరివేశము 1949 లో వైభవముగ జరిగెను. అనేకసభలు పెక్కుచోట్లను వైజ్ఞానికులకిచట సత్కారములును జరుపబడుచున్నవి, జిల్లాలైబ్రరీ అధారిటీలు పరిభుత్వముచే యేర్పరుపబడినవి. వానిలోగూడ కొందరు కమ్మవారు అధ్యక్షులుగ, మెంబర్లుగ నున్నారు. శ్రీ పావులూరి వెంకయ్య గోవాడ రాజరాజ నరేంద్ర గ్రంథాలయమునకు భవనము నిర్మించిరి. ఇట్లే కొన్నిచోట్ల కమ్మవారు గ్రంథాలయములను స్థాపించిరి. శ్రీ నాగినేని వెంకయ్య

శాసనసభా మెంబరుగ ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షుడుగ నున్నారు.

పత్రికా సంపాదకులు.

కమ్మవారిలో నీక్రింది పత్రికా సంపాదకులున్నారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మదరాసు - ఆంధ్రదేశమంతటను మిక్కిలి ప్రసిద్ధిజెంది, గోయింకాగారి ఆంధ్రప్రభ దైనికవారపత్రికల కీయన ముఖ్య సంపాదకుడు. ఈయన కొత్తగడ్డ నాటికలను, స్వదేశి సంస్థానములు, నార్లవారిమాట, మాటామంతి, పిచ్చాపాటి, జగన్నాటకము మొదలగు గ్రంథములుగూడ రచించిరి. మంచివక్త, 1954లో విదేశసంచార మొనర్చిరి. తీవ్రజాతీయవాది. రాయలసీమ క్షామ నిధికి, గోదావరి వరదబాధితుల నిధికి లక్షరూప్యములు పోగుజేసిన ధీశాలి. 1935 నుండి వివిధ పత్రికలలో కార్యవర్గములోనుండి యిప్పుడాంధ్రప్రభ నడపుచున్నాడు - ఢిల్లీరాజ్య సభాసభ్యుడు ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమీ సభ్యుడు - పురాతత్వశాఖ సలహా సభ్యుడు. ఇటీవల ఆంధ్రజ్యోతి సంపాదకుడయ్యెను.

శ్రీ చక్రపాణి (ఆలూరి వెంకటసుబ్బారావు) చందమామ పత్రికా సంపాదకుడు, గొప్పకళారాధకుడు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ కంభంపాటి సత్యనారాయణ, శ్రీ మోటూరి హనుమంతరావు : వీరు విశాలాంధ్ర దినపత్రికా సంపాదకవర్గము, రచయితలు, వక్తలుగూడ - విజయవాడ.

శ్రీ బండి బుచ్చయ్యచౌదరి బెజవాడ - ములుకోలు పత్రికాధిపతి.

శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావు - వాహినీ పత్రికా సంపాదకుడు, విజయవాడ.

శ్రీ వాసిరెడ్డి వెంకటసుబ్బయ్య - మహతి మాసపత్రిక కొంత కాలమునడపిరి. ఇదిసారస్వత పత్రిక.

శ్రీ పాతూరి నాగభూషణం విజయవాడ -గ్రంథాలయ సర్వస్వ సంపాదకుడు. ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి, గొప్పవక్త, రచయిత.

శ్రీ దరువూరి వీరయ్య, గుంటూరు : యువకర్షక మాసపత్రికా సంపాదకుడు. రాజకీయములందు శ్రీ రంగా అనుచరుడు. ఈయన గుంటూరు సర్వస్వము ప్రకటించెను. పత్తిపాటి రంగప్పనాయడు ఆనంతపురం కర్షమహారాజు మాసపత్రిక కొంతకాలము నడపిరి.

శ్రీ గారపాటి ఆంజనేయులు - చౌదరి మాసపత్రిక నడపిన సంపాదకుడు. కమ్మకుల పత్రికనుగూడ కొంతకాలము నడపెను.

శ్రీమతి కొత్త లక్ష్మీరఘురాం, బి. ఏ., ఆంధ్ర మహిళా మాసపత్రిక సంపాదకురాలు వక్త, గ్రంథకర్త, సాంఘికసేవాతత్పర (విదుషీమణులుచూడుడు)

సూర్యదేవర రాజ్యలక్ష్మి - తెలుగుదేశం సంపాదకురాలు (హైదరాబాదు) ఇంకను జ్యోతి, సమీక్ష మొదలగు మాసపత్రికలు కొందరు కమ్మవారు పరిచురించుచువచ్చిరి గాని వారిపేర్లిపుడు లభ్యముకాలేదు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, బి. ఏ., బి. యల్., వీరు గొప్పవిమర్శకులు - వీరనేక గ్రంథములకు పీఠికలువ్రాసిరి. చాల సభలలో నుపన్యాసకులు. హ్యూమనిష్టు పత్రికావర్గములోనివారు. తెనాలి అడ్వకేటులలో నొకరు.

శ్రీ సూర్యదేవర సంజీవరాయడు, తుమ్మపూడి. ఈయన ప్రబుద్ధభారతి సహాయసంపాదకుడుగా నుండెను. చిత్రకళావిమర్శక

నైపుణ్యము. చాల పత్రికలలో నీయన చిత్రికళనుగురించి వ్రాసిన వ్యాసములు ప్రచురించబడెను.

శ్రీ కొసరాజు అమ్మయ్య, నిముబ్రోలు. పత్రికారచయిత. కొన్ని ఆంగ్లగ్రంథము లనువదించి పేరొందెను.

శ్రీ జాస్తి జగన్నాధం- ఆంధ్రప్రభ సహాయసంపాదకుడుగా నుండెను. అనువాదములలో పేరొందిన కొన్ని ఆంగ్లగ్రంథము లనువదించెను.

కళారాధకులు, పోషకులు.

కమ్మవారు కళారాధకులుగా పోషకులుగాకూడ ప్రశిద్ధిజెంది యున్నారు. వీరిలోని శ్రీ పొట్లూరి వీరరాఘవయ్య గొప్ప మార్దంగికులుగాను, శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి గాయకశిరోమణిగాను పేరొందిరి. శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు సినిమాతీయు డైరెక్టరుగానుండి చాల సాంఘికచిత్రములుతీసి ప్రజల మన్ననలను బొందుటయేగాక, చాలమంది కళారాధకులకు పనికల్పించి పోషించెను. ఈయన కొంతకాలము ప్రజామిత్ర సంపాదకుడుగాకూడ నుండెను. ఈయన కీర్తిశేషుడు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సినిమారంగములో దాదాపు నూరుఫిల్ములలో నటించిన గొప్ప కళాకారుడు. ఆంధ్రవిశ్వవిద్యాలయమున కిరువదిమైదువేల రూప్యములు కష్టార్జితమును దానమొసంగినదాత. లక్షరూప్యముల నీయనయు, నీయనబృందమును కలిసి గుడివాడ కాలేజీకి దానమిచ్చి దాని నీయనపేరిటనుండునట్లు గావించిరి.

శ్రీ యేర్లగడ్డ వెంకన్న, కారంచేడు. సినిమా స్టూడియో ప్రొప్రయిటరు. 50 వేల రూపాయలను కారంచేడు విద్యాలయమున

కెచ్చినదాత. వీరుగాక సినిమాడైరెక్టర్లుగాను, నటకులుగాను వ్యవహరించినవారిలో యల్. వి. ప్రసాద్, కోవెలమూడి ప్రకాశరావులు ముఖ్యులు. ఇంక తారాగణములో శ్రీ యన్. టి. రామారావు (నంబ్యాలవారు), యస్. వి. రంగారావు, కొంగర జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వర్లు, కోడూరి అచ్చయ్య, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, చదలవాడ కుటుంబరావు, దాసరి లక్ష్మయ్య, మున్నగు ప్రసిద్ధులు గలరు. వీరు నటించిన వివిధసినిమాల నిచట చెప్పజాలము. శ్రీ జగ్గయ్య కొంతకాలము రేడియోవక్తగాగూడ నుండెను. శ్రీ యేర్లగడ్డ రామకృష్ణప్రసాదుగారిప్పుడు హైదరాబాదులో నొక సారథిస్టూడియో నిర్మించిరి.

ఇంకను శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు నవయుగ ఫిలిమ్సును, అనుదినాలు వి. సుబ్బారావు ప్రసాద ఆర్టు పిక్చర్సును, దుక్కిపాటి మధుసూదనరావు అన్నపూర్ణాప్రొడక్షన్సును, నందమూరు త్రివిక్రమరావు నేషనల్ ఆర్టు థియేటర్సును స్థాపించి కళాసేవ నొనర్చుచున్నారు. తాతినేని ప్రకాశరావు, వి. మధుసూధనరావులు డైరెక్టరులలో ప్రసిద్ధులు. వేమూరు గగ్గయ్య, రామయ్యలు నాటక ప్రసిద్ధులు.

పత్రికా సంపాదకులలో పి. లక్ష్మయ్య బెంగుళూరులో ప్రజామతను, నెల్లూరు వెంకటాద్రిమానాయుడు నెల్లూరులో జమీన్ రైతును, నూతనముగా కానూరు లక్ష్మీనరసింహప్రసాదు ఆంధ్రజ్యోతి దైనికపత్రికాధిపతిగానుండియు సమర్థతతో నడపుచున్నారు.

శ్రీ కొల్లి రంగదాసు, వీరు వ్యాయామ కళాశాలాధ్యక్షులు. శ్రీ దండమూడి రాజగోపాలరావు. ఈయన వ్యాయామములోప్రసిద్ధి జెందెను. బరువును ఎత్తుటలో దేశమునందు మొదటి ఛాంపియన్‌గా పేరొందినవారు.

శ్రీ కామినేని ఈశ్వరరావు- ఈయన్నగూడ వ్యాయామకళా ప్రవీణుడు. బహువులెత్తులలో పేరొందెను. శ్రీ కోడి రామమూర్తి నాయుడుగారివలె వీరు భుజబల శౌర్యవంతులు, మాస్కోలోగూడ ప్రశంసనందిరి.

ఈరీతిగా కమ్మవారు విద్యా, వైద్య, కళారాధకాది వివిధ వృత్తులలోను, పోషణలోను యీశతాబ్దిని వర్ధిల్లుచున్నారు.

శ్రీ కాట్రగడ్డ గంగయ్య- చదరంగము ఆటలో ప్రవీణుడై యితరదేశస్థులతోగూడ పోటీలు సల్పుచున్నాడు.

శ్రీ కావూరి వెంకయ్య- నిర్మాణ కార్యక్రమాధ్యక్షుడు. ఈయన కార్యక్రమమునకు హరిజనసేవా త్యాగనిరతికి మెచ్చి 1952 లో మాచెర్లలో ఘనసన్మానము జరిగినది.

రాయలసీమ, మైసూరు ప్రాంతమందలి కమ్మప్రముఖులు.

శివమొగ్గజిల్లా, శికారపూర్ తాలూకాలో కప్పనహల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కె. హనుమంతప్పగారును, అనంతపురంజిల్లా గుత్తి డివిజనులో యమ్. యల్. ఏ. గానున్న రావి వెంకటప్పనాయడుగారును, గడీకల్లులోని కందిబేడల రామప్పగారును, బళ్లారిలో ముండ్లూరి తిమ్మప్పగారును, ఛాయాపురమున కాకర్ల రంగప్పచౌదరియు, కళ్యాణదుర్గం తాలూకా శీర్సికొట్టాలలో చల్లా యెర్రెప్పచౌదరియు, ఛాయాపురమున దరూరు లాలెప్పచౌదరియు, దొణేకల్లులో తమ్మినేని సుబ్బన్నచౌదరియు, అనంతపుర న్యాయవాదులైన అమిలినేని కొండప్ప, బి.ఏ., బి.యల్., అమిలినేని వెంకట స్వామి, యమ్.ఏ., బి.యల్., గార్లును, మరూరు చెర్లోపల్లి గ్రామమున మోదిపల్లె నాగప్పచౌదరియు, ప్రసిద్ధులుగా పేరొందిరి. వీరందరును కమ్రమహారాజు పత్రికను పోషించుచువచ్చిరి. మైసూరు

రాష్ట్రమున శివమొగ్గ, చిత్రదుర్గము, చిక్కమగలూరు, చిక్కబలాపూరు, మైసూరు, బెంగుళూరు జిల్లాలలో యిల్లువెల్లని కమ్మవారు కొందరు నివసించుచున్నారు. వీరు రమారమి 500 సంవత్సరాల క్రిందట ఆప్రాంతములకు వలసకేగిరట.

ఉపసంహారము.

లోగడనుడివినట్లు జమీందారీలు రద్దయిన కారణముగా, కమ్మవారిలోని అన్ని గొప్పకుటుంబములు తక్కువస్థాయికి వచ్చినవి. కమ్మవారిలోని విద్యావంతులందరు ఉద్యోగములపై వాంఛచే గ్రామములను వదలి పోవుచున్నారు. అందుచే కమ్మవారి భూములన్యాక్రాంతము లగుచున్నవి. దీనికితోడు కవులుదారీ చట్టములు, ప్రతిబంధకములైనవి. మధ్యతరగతి కుటుంబీకులలో ఉద్యోగము రెండవ యాదాయముగా దీసుకొనువారు పెక్కండ్రున్నారు. అట్టి వారికీ చట్టము ప్రాణాంతకముగనున్నది. దున్నేవానిదే భూమియని యింతవరకు కమ్యూనిష్టులవలెనే కేకలువేసిన కాంగ్రెసువారు సమిష్టి, సహకారసేద్యములను నినాదముజేయుచున్నారు. సోషలిష్టు సమాజమునకిది దారియనుచున్నారు. అధికారులచూపు వ్యవసాయ క్షేత్రములపై వారి భూములపై మాత్రమే బడినదిగాని కంపెనీలు, పరిశ్రమలు, యితరవృత్తుల యాదాయములపైబడలేదు. అందుచే వ్యవసాయమునే యింతవరకు నమ్మియున్న కమ్మవారికి సమిష్టి వ్యవసాయకుడన్న నేవగింపుగానున్నది. వ్యవసాయకుల కందరికట్లే యున్నది. ఒక్కయింట్లోనే రెండు పొయిలుండెడి మనదేశస్థులకు దీనిపై నమ్మకములేదు. క్షేత్రము చచ్చేవరకు దున్నుకొనని చో, భూమి పరులపాలగు నవకాశముకల్గినది. "కులవృత్తిమానకు, గువ్వల చెన్నా" అనుపద మీసందర్భమున స్మరింపవచ్చును. ఇతరవృత్తులు నేర్వని వ్యవసాయకుల కుటుంబములు పెరిగి దుర్భరదారిద్ర్యము

బొందుచున్నను, వారిని ఆదరించుపద్ధతులు కనబడుటలేదు. స్వరాజ్య సంపాదన వచ్చినపిమ్మట చిన్న వైతుల స్థితి అధోగతియైనది. 15 యేండ్లనైనను, వారు బాగుపడుదురనునాశ కనబడదు. వైతులు సమిష్టి సంఘములో దాసులో, మెంబర్లో, కూలీలో కావచ్చునని కొందరు పెద్దలు తలంచిరి. ఈస్థితిలో కమ్మ సంఘము మేల్కొని తమభూములను భద్రపరచుకొని, యన్యోన్యసహకారము గలిగి, తమ భావ్యభివృద్ధికి నిరంతరము కృషిచేయవలయును. "కృషితో నాస్తి దుర్భిక్షమ్, జపతోనాస్తి పాతకమ్". సాంఘికముగగూడ కమ్మవారిలో కొన్ని చిక్కులువచ్చినవి. విద్యావంతులగు కన్యలకు వైతము కట్నముల బాధ తగ్గుటలేదు. వైతుల స్థితికన్న విద్యావంతుల స్థితి కొంచెము మెరుగుగా నున్నందునను, వైతులు తమపిల్లలను వైతులకుగాక నుద్యోగస్తులకు, డాక్టర్లు మున్నగు సాంకేతిక నిపుణులకు నిచ్చుటకు హెచ్చు ఆసక్తిని జూపుచుండుటవల్లగూడ వీబాధలు హెచ్చయినవి. ఈవిషయమున శాసనములు నిరుపయోగమైనవి. బంధుత్వప్రేమలు, అన్యోన్యసహకారములు కృతజ్ఞతలు సంఘములో తగ్గిపోవుచున్నవి. స్వార్థము పెచ్చుపెరిగి సంపాదనమార్గము వక్రమార్గమునబడి త్యాగబుద్ధికి ప్రమాదముగల్గుచున్నది. పరస్పర ద్వేషాసూయలు, సోమరితనము గ్రామములలో నన్ని సంఘముల యందును వర్ధిల్లుచున్నవి. ఇట్టివానిని నిర్మూలించుటలో సంఘము కృషిచేసినగాని భావ్యభివృద్ధిరాదు. గ్రంథపఠనమునకు, విజ్ఞాన సంపాదనకు, చివరకు తమవృత్తి విద్యానిపుణత్వము సంపాదించుటకు కావలసిన గ్రంథములకు, పాఠశాలలకు: సంఘాభివృద్ధి కార్యములకు తెలిసియో తెలియకయో సంఘజులుదూరమై, యాలాభములను బడయజాలకపోవుచున్నారు. వీనిని ముఖ్యముగా గమనింపవలసి యున్నది. ఈగమనింపుకు యీచరిత్రలోని ప్రముఖుల నడకలు

మార్గగాములగుగాక. నైజాములో పోలీసుచర్య జరిగినపిమ్మట మధ్య తరగతి కుటుంబములు కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి నైజాములోని నిజామాబాదుజిల్లా బోధను ప్రాంతములకు వలసపోవుట శుభసూచకము. అచట చక్కెర ఫ్యాక్టరీ యుండుటయు, చెరకు, వరినైర్లకు కావలసిన నీటి సౌకర్యముండుట కారణముగా బీదరైతులు చాల మంది యచట భూముల నాక్రమించుచున్నారు. మొదట రూ. 200/- రూపాయలకు వచ్చిన భూమియిపుడు 2 వేల రూపాయలవరకు ధర చెల్లుచున్నది. ఆభూములు పంటముఖమునై దారిద్ర్యమును వారిలో కొంతవరకు సడలించుచున్నది. కోటగిరి, బోధను, ఎత్తొండ, పంట, రాకూరు, రుద్రూరు, బసవాపురం, బాన్సువాడ తాలూకా మొదలగు చోట్ల చాలమంది కమ్మవారిలో మధ్యతరగతి కుటుంబీకులు భూములు కొని మంచిపంటలను, చెరకుతోటలు, కూరగాయలను పండించు చున్నారు. ఇంకను కొన్ని నూతనప్రాజెక్టులక్రింద భూములను చౌకగాకొని వ్యవసాయముజేయ నభిలషించువారున్నారు. వీరికి సమిష్టి సహకార సంఘములు ప్రతిబంధకములుగ నేర్పడకుండుగాక. ఇట్టి రైతుల నిరంతర స్వాంతకృషివల్లనే దేశములో పంటలెచ్చయి యధికాహార సమస్య తొలగిపోగలదు. గాని వీరికి ప్రభుత్వ మన్ని విధముల నవీనశాస్త్ర ప్రయోగములు, పనిముట్లు అందుబాటులో నుంచుటకు తగిన సాయము జేయవలసియున్నది. అప్పుడే వారు మనసార యత్నింపగలరు. గాంధిమహాత్ముని యుద్బోధ కారణముగా జనులలో నస్పృశ్యతతగ్గి యేకభారత జాతీయతాభావము వృద్ధియగు చొలదిని కమ్మవారిలోగూడ నిట్టిభావములు వ్యాప్తికివచ్చి యచ్చటచ్చట వర్ణాంతర వివాహములు జరగుచున్నవి. అట్లే చాలవితంతువుల పరిణయములు జేయుచున్నారు. ఇవి నేటి సాంఘిక సంస్కరణ భావములుగానున్నవి. సాంఘిక ఐకమత్యము, త్యాగబుద్ధి, అన్యోన్య సంఘ సహకారము కమ్మవారిలో నింకను వృద్ధికావలెను.

పరిశిష్టము.

రావెళ్ళ తిమ్మానాయడు - కోటసీమ.

ఈయన 1660-1770 సంll ల మధ్యపాలకుడు. ఇతడు తనపేర తిమ్మానాయనిపాలె మొకటి కట్టించి, జరుగుమల్లి గ్రామమును బసివిరెడ్డి మున్నగు తాబేదారులచే నిర్మింపజేసెను. తనసీమలో వ్యవసాయము వృద్ధిజేసెను. సంతకాళహస్తిలో యీశ్వరదేవళము నిర్మించి, యచట నొక సంతనేర్పరచెను. పచ్చగుళ్ళపాడీయన రాజధాని. ఈయన తర్వాత కుమారుడు వెంకటాద్రి పాలకుడయ్యెను.

(N. I. D/35.)

ముసునూరి కాపయనాయనింగారి సామంతులు.

గురిజాల తెలుగుభూపతి త్రిపురాంతకమునందును, కాపయ పినతండ్రికొడుకు అనపోతానాయడు రాజమహేంద్రిపురి, తొయ్యేరు లందును, గురిజాల ముప్పన్నృపతి సబ్బినాడులోను, కోరుకొండలో కూనపనాయడును (మంచికొండ), ప్రోలయ వేమారెడ్డి అద్దంకిలోను 1336-1369 మధ్యకాలములో సామంతపాలకులుగా నుండిరి.

గృహనామములు, గోత్రములు.

కొండసాని - కళ్యాణం - అన్న.

అనుబంధము (1) కమ్మవారిలోని ప్రముఖుల పూర్వబిరుదావళి.

ముసునూరువారివి :

"ఆంధ్రిదేశాధీశ్వర, పరనారీసోదర, అనుమనగంటిపురవరాధీశ్వర, చోడరాయస్థాపనాచార్య, కాంచీరక్షపాలక, విషమదాడిపాంచాల, ఇరువెత్తుంగండ, గండగోపాల, మూరురాయజగదాళ, నాయనింగారు" మొదలైనవి.

పెమ్మసాని వారివి :

"హత్తుమువ్వరగండ, వాడిచేకండబిరుద, గండికోట దుర్గాధ్యక్ష, గండరగండ, గరుడనారాయణాంకవిహార, శాత్రవమదవిఘాల, హన్నిబ్బరగండ, చేపట్టుగండరసూర్యభదర్చిహ్న, గండరాదిత్య, మన్నెమూర్తాండ, నాయనింగారు" మొదలైనవి.

రావెళ్ళ వారివి :

"పట్టబెనుగంట బలశిలాటంక, పాండ్యరాజ్యపురహల్లకల్లోల, భువనభేతాళ, పరసైన్యభైరవ, భల్లాణరాయ, గండోగర్జగనొబ్బ గండ, పర్చండగండరగండ, కేళాదిరాయ, చౌరాశిదుర్గవిభాళ, గాయగోవాళ, రక్తచ్ఛత్ర, బసవశంకరనిశ్శంక, సంగడిరక్షపాల, చిత్రితాంగదభీమసింహతలాట, అశ్వరేవంత, రణధీరఘంటానిరాటంకమల్ల, పర్ణితసింహలలాట, పరబలభీమ, చలమర్తిగండ, ఆదవని దుర్గవిభాళ, హత్తుమువ్వరగండ, హార్యక్షశౌర్య, గగ్గోలురాయ"

ఆలూరివారి బిరుదులు :

"చలమర్తిగండ, శౌచగాంగేయ, సకలలక్ష్మీనివాస, వివేకకమలాసన, శిష్టసముద్ధరణ, పతికార్యసాధక, పరనారీదూర, పతిమెచ్చుగండ, దుర్జయకులవిభూషణ, వాగ్వర్ధనసుధాకర, స్వామిద్రోహరగండ, సహకారనివాస, పిడువరాదిత్య, సత్యరత్నాకర, ఆలూరిపురవరాధీశ్వర, తుంగభద్రానదీతీర చోడనారాయణదేవ దివ్య శ్రీపాదపద్మారాధక" మొదలగునవి.

ఏరువవారివి :

"మహామండలేశ్వర, వీరమహేశ్వర, కోమూర్పురవరేశ్వర, సూర్యవంశోద్భవకులతిలక, కాశ్యపగోత్ర, కరికాలాన్వయ, పూర్వసింహాసనాధీశ్వర" మొ॥

విప్పర్ల వారివి:

"సమధిగతపంచమహాశబ్దసామంత, తురగదేవంత, నన్ని దుర్జయకులవిభూషణ, పెరయతిగురజతిభట్టార దివ్యశ్రీపాదపద్మా రాధక, పరబలసాధక, స్వామిద్రోహకులాంతక, సంగ్రామభీమ, పపరివలస పరశురామ, శరణాగతజీవరక్ష, కృతయుగభాధారణ, పరనారీదూర, పరహితాది శరణాగతనారాయణ, సత్యసిపోత్ర, శౌచగాంగేయ, గిత్తంగోన రాచగుడియగోపులమారి, ఫులియ మారొక్కలువ, కటకమున్నెరువ మండలీకధూమకేతు".

మేదరమెట్ల వారివి:

"గొదమనాయంకులమగడు, కోటలగొంగ, సురుమాయి, గజ పతిమన్నీడు, రాజవేశ్యాభుజంగ, రాచూరి దుర్గాపహార, కేళాది రాయ, గగ్గోలురాయాంక, కమ్మకులాగ్ర్యక్ష, తమ్మలూరుసుగోత్ర, దానకర్ణ, ఘనకీర్తివిస్తార, ఫ్రఫ్రనూరిపురవరాధీశ్వర" ఇత్యాది.

అడపావారు:

"గజపతికుడిభుజము"

సాయపనేనివారు:

"సరుడహంవీర, నిశ్శంకసార్వభౌమ"

సూర్యదేవరవారివి:

"ఒరయూరి శ్రీపాదపద్మారాధక, ఒరయూరిపురవిహార, ఫులియతలాటరాయ, గండభేరుండ, ఫులియమారొక్కలుగండ, గండర గండ, కరవాలభైరవ, రాజీవచూరకార, కదనపరిసంగ, విశాఖ పట్టణతలగుండుగండర, కటకహాన్నిబ్బరగండ, సప్తదివిచూరకార, నడుమ నీపెక్కంద్రునాయకుల నక్కెత్తురగండ, మహిమతోఘోడి కరవాలభైరవ, దుష్టగోపగోగులమారిమర్దన, దర్పితారాతి ధూమ కేతు" మొ॥

వాసిరెడ్డివారివి:

"చాలుక్యనారాయణ, మన్నెసుల్తాన్, అప్పదుర్గానటీహం వీర, మన్నెహంవీర, గడిదుర్గ గండభేరుండ, రాజా, జన్నిగట్టడి గుత్త జట్టిమల్లు, సర్దేశముఖు, రెడ్డి, కర్నాటనృపరమాకమనుండు, బసవ శంకర, వీరశంకర, పరరాజభైరవ"

యేర్లగడ్డవారివి:

"శ్రీమంతు, మన్నెసుల్తాన్, బహదర్, జుబ్దాతుల్ఎక్కాన్, రాజా"

గోళ్లవారివి:

"ఉపనూరుసింహ, కొదమనాయంకరగండ, స్వామిద్రోహర గండ, నన్నెనందలిపురాధ్యక్ష, అచ్యుతదేవరాయకార్యధురంధర, దక్షిణబాహుదండాంక" మొదలైనవి.

మండాడివారివి:

తనరుంబర్తిపురవరాధీశ్వర, గండరగండ, గండమార్తాండ, అరిబిరుదమదద్విరదమదనివారణ, పహిండిసాలకులాచలమృగేంద్ర, గొంకనరేంద్రగంధవారణ" మొ॥

సాగివారివి:

"పులియమారొక్కలుగండ, కరవాలభైరవాధిప, రాజా, గండభేరుండ, నీతియుగంధర" మొ॥

ఆలమందలవారివి:

"త్రిభువనాభిరుద్రుల, వెన్నుసంబెఱు" మొ॥

మల్యాలవారివి:

పెదముత్తుగండ, సమరసమయాఖండల, దుష్టతురగరేఖా శేవంత, సంగరసమయాధినాథ, రిపుప్రబలమార్తాండ, సతత సదా

చార, నిజకులోత్తార, వారనారీయావనవనవపంత, రిపుకులభేద, చిరవితరణ గుణగణాలంకార, శ్రీ విశ్వనాథదేవ దివ్య శ్రీ పాద పద్మారాధక" మొ॥

వెలనాటి చోడరాజులవి:

"సమధిగతపంచమహాశబ్ద, మహామండలేశ్వర, ప్రతాపలంకేశ్వర, చాలుక్యరాజ్యభవనమూలస్తంభ, చలమర్తిగండ, సహకార వల్లభ, ఆహవరకసి, విక్రమకరకాశ, భండనభీమ, భువనాభిరామ, దాయగజసింహ, సాహసోత్తుంగ, త్రిశతోత్తర షట్సహస్రావనీనాథ సంపాదిత, పిఠువరాదిత్య" మొదలైనవి.

తెలుగు చోడరాజులవి:

"చరణసరోరుహ, విహితవిలోచన, త్రిలోచనపల్లవ ప్రముఖాఖిలపృథ్వీశ్వర, కారితకావేరీతీర, కరికాలకులరత్న ప్రదీపాహిత కునూరాంకుశ, శ్రీమన్మహామండలేశ్వర, పొత్తపిచోడ, కోడూర్పుర వరేశ్వర, కలకడిపురవరేశ్వర, ఒరయూరిపురవిహార, చోళస్థాపనాచార్య, పిఠువరాదిత్య, అనుజఘటంకార, కందుకూరి పురవరేశ్వర, పెంకణాదిత్య, జగనొబ్బగండ, కీర్తినారాయణ, భుజబలవీర, నిత్య సత్యప్రదాత, రాయగండగోపాల, గండగోపాల, విహితాహితమాన భంగ, రాజవేశ్యాభుజంగ, సేవణకటకవేణుకబలన, దావసాపికోప మాన, ద్రవిళబలవార్ధి పరిశోషనబడబానల, గుణ్ణైకాంభోనిదాన" మొదలైనవి.

కోటవారివి:

"ధాన్యకటకపురవరాధీశ్వర, పరబలసాధక, ప్రతాపలంకేశ్వర, కళగళమోళడక్క, బెట్టరగవక్క, గండరగండ, గండభేరుండ, చుట్టగండ, నన్నిమార్తాండ, అమరేశ్వరదేవ దివ్య శ్రీ పాద

పద్మారాధక, చోళ, చాలుక్యసామంత మదానేకపమృగేంద్ర, విభవామరేంద్ర, త్రినయనపల్లవ ప్రసాదాసాధిత కృష్ణవేణీ దక్షిణ సహస్రావనీవల్లభ" మొదలైనవి.

అనుబంధము (2) శాసనములు.

(1) ఆలూరి పోతినాయని శ్రీకాకొలను శాసనము.

(S. I. I. Vol. iv పుట 317)

"స్వస్తి, సకల భువనరాజ్య లక్ష్మీనివాస చలమత్తుగండ శౌచగాంగేయ సకల లక్ష్మీనివాస వివేక కమలాసన సిష్టసముద్ధరణ పతిక్రాయ్య సాధక పరనారీదూర పతిమెచ్చుగండ, దుర్జయకుల విభూషణ వార్ధివర్ధనసుధాకర సత్యరత్నాకర స్వామిద్రోహర గండ సహకారనివాస పిడువఱాదిత్య చతుర్థవంశ ఆ[లూరి] పుర వరాధీశ్వర తుంగభద్రానదీతీర శ్రీ చోడ నారాయణదేవ దివ్య శ్రీపాద పద్మారాధకులైన శ్రీమతు ఆలూరి మల్లినాయుని కొడుకు పోతినాయుడు శ్రీకాకొలని శ్రీవల్లభునికి దీపానకు సెటినమోదాలు అగి పఱుతిగడ పంద్రుము సేను వీనింజేకొని నివగెడ పోతనబోయుడు నిత్యమానెడు నెఱినడప కలవాడు శ్రీశ్రీశ్రీ."

---

(2) ఎఱువ తొండయరాజు భార్య మైలమదేవుల శ్రీ భీమేశ్వరాలయ శాసనము.

(S. I. I. Vol. iv పుట 420)

—: బులు గంర3 స్వస్తి సమస్త భువనాశ్రయ :—

మహారాజాధి రాజరాజ వరమేస్వర పరమభట్టరక సత్యాశ్రయకుల తిలక శ్రీమత్త్రిభువన మల్లదేవర ప్రవర్ధమాన విజయరాజ్య ముత్తరోత్తరాభివృద్ధిగా శ్రీ మచ్చాలుక్య విక్రమ సంవత్సర రఉ శార్వరి చైత్రబహుల అమావాస్యయు బుధవారమునాడు స్వస్తి

సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర వీరమహేశ్వర కోడూరు పురవరేశ్వర సూర్యవంశోద్భవకులతిలక కాశ్యపగోత్ర కరికాలా న్వయ నామాది సమస్త ప్రశస్త సహితం శ్రీమన్మహామండలేశ్వర ఎఱువ తొండయరాజుల మహాదేవి మయిలమదేవులు శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖండవర్తిలో హదండుదివియ ౧ దీనికి నాచంద్రక్కటము నెయిసరి యించ్చువారుగా శ్రీ భీమేశ్వర మహాదేవరకిలరమున నావబోల ప్రోలయయు నెటియబోల బాదయయుం గాటబోలపన్నయయు— తిరాసినావయ. ”

---

(3) [ఎఱువ] అన దేవమహారాజుల శ్రీ భీమేశ్వరాలయ శాసనము.

(S. I. I. Vol. iv పుట 474)

No. 1347

“స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౩౩౬ అగు నేంటి తారణ సం వత్సర శ్రావణశుద్ధ ౧౫ సో॥ సోమగ్రహణ పుణ్యకాలమునందు రాజాధిరాజ పరమేశ్వరపూర్వ సింహాసనాధీశ్వర పరమమాహేశ్వర చోడవంశోద్భవులైన భక్తిరాజుంగారి కుమారుడు అనదేవమహా రాజు శ్రీమద్రాక్షారామ పురాధీశ్వరుండైన శ్రీ భీమేశ్వర శ్రీమన్మహా దేవుని గుడిమ్రొందని సువర్ణఖచితముశే (సి) సువర్ణ వృషభము లాను సువర్ణ కలశమున్ను ఆచ. ”

(మిగత భాగము కట్టుబడిలో నున్నది.)

---

(4)

No. 1348

“సూర్యోద్య యస్యకులే (శ్వ) రో (గు) ణనిధి [ఃి] శ్రీచోడ భక్తఃి పితాసాత్తానాం శరణార్తి.....వనం షట్కాల మిశా

చ్ఛసం కిం చావా (ర్) తమన్న (దా) నమఖి (లై) నిత్య.....
భూభు 'జుః] ధన్యోయం [భృ] శమన్న దేవ నృపతిర్జ్ఞయా పదియ్ఞ
శ్ఞపతిః"

---

(5) విప్పర్ల అమరినాయకుని బెజవాడ శాసనము.
(S. I. I. Vol. vi పుట 243)

"స్వస్తి సమడిగత పంచ్ఛమహాశబ్ద సామంత్తతురగ రేవంత్త
నన్నిదుజ్జ్ఞయకుల విభూషణ దెలమ దంలినశాన పెఱియతి గురజతి
భట్టార దివ్య శ్రీపాద పద్మారాధక పరబలసాధక స్వామిద్రోహ
కులాంత్తక సంగ్రామభీమ పపరివలస పరశురామ శరణాగత జీవరక్ష
కృతయుగబాధారణ నరనారీమార పరహితాది శరణాగత నారా
యణ వెలంకోటి మత్తాన్వయ పవిత్ర సత్యనిపోత్రి శవుచ గాంగేయ
గోత్తంగోన రాచగుడియ గోప్పులమారి ఫులియమాకొక్కలువ కటక
మున్నెఱువ మండ్డలిక భూమగేతుర్లైన శ్రీమతు విడ్పల్లి అమరి
నాయకుండు శకవర్షంబులు గగిర గునేంట్టి ఫాల్గుణశుద్ధ పాడ్యమి
గురువారమున మల్లీశ్వర శ్రీ మహాదేవర కఖిండ్డదీపమునకిచ్చిన
మోదాలు అగి వీనింజేకొని గెతెబోయుండు తనపుత్రాన్ను పౌత్రి
కము నిత్య.....గలవాడు."

---

(6) సాగి మనుమచాగి గణపయరాజు అనుమంచిపల్లె శాసనభాగము.
(Ins No. 283 of 1924)

"లక్ష్మీవల్లభ నాభికామరసతోద్వి స్సప్తలోక ప్రజా
సర్గారంభ విదుత్సురావిర భవద్బ్రహ్మా చతుర్భిర్ముఖై
తస్యైవాస్స భుజోరుపాద విషయాదావిర్భ భూపుః కిల
బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రవి ధయావనాం చతుర్థాక్రమాత్
తత్రాస్థి బాహుజ కులాభరణం తపోభి
ర్విప్పల వంశఖతి విపత్కిరోపమానాత్."

---

(7) సాగి పోతరాజు బెజవాడ శాసనభాగము.

(S. I. I. Vol. vi పుట 244)

"శ్రీ॥ ఆసీద్దుర్జ్జయ వంశాబ్ధిరరాయో హరివిక్రమః
ప్రాగీశ సద్రిశః శ్రీమాం పశ్చిమాధీశ్వ రోపమాః ౧॥
తస్యాన్వవాయద భవత్ ధ్రీమాన్ ధీరమహీపతిః
తస్య పుత్రోభవద్రాజా భీమోభీమ పరాక్రమః ౨॥
తస్య భ్రాతాత్మ జోవీరస్త్యాగీ భోగపురందరః
శశాసనగరీం జిష్ణోన్నందన స్యేహసవ్వేదః ౩॥
తతః స్తస్యా గ్రజాద్భీమ పుత్రాదోర్వీరంద్రి సాద్భువి
జాతవాన్ పోతభూపాల స్త్యాగసాగర చంద్రమాః ర॥

---

(8) మల్యాల కాట చమూపతి కొండిపర్తి శాసనభాగము.

(తెలింగానా శాసనములు పుట 42)

"మల్యాయా, పరిపరి వృధ్ధోదుర్జ్జ యామాన్నాయవల్లీ
కుందద్యుతిని భయశోహాత దిక్కుంభి కుంభం
సిద్ధాసి కీ్తరిపు మృగలోచనః ఖేచరేంద్రిపేఖ్యా
పీ్ధనవిజయే సైన్యపోదన్న పాఖ్యా"

ఇందుగల అన్న సేనాధిపతియే మల్యాలవంశ మూలపురుషుడు.

---

(9) మల్యాల చౌండసేనాని కొండిపర్తి శాసనభాగము.

(తెలింగానా శాసనములు పుట 19)

"శ్రీమద్దుర్జ్జయ వంశవారిధి విధునిర్వ్యాజ బిందుస్సతాం
భూమోదం నప నామధేయ విదితు మర్మల్యాల నాధోభవత్
కీర్త్యా యస్య సితీకృతే దినకరే జాతే సుధాంసోస్సమం
భేదద్యోతక మస్య లక్షణ మభూదన్నక్షు మేతశ్చిరాత్"

---

(10) నిడుదప్రోలి మహాదేవ చక్రవర్తి కుమార్తె పినఉదయ మహాదేవి శ్రీరామేశ్వరాలయ శాసనభాగము.

No. 124

"శకవర్షంబులు గతంబు గునేంటి పవుష్య బ ఒ మంగళవరన శ్రీవిష్ణువర్ధన మహారాజులైన నిడుదప్రోలి మహాదేవసక్రివర్తి కూంతుఱు పినఒదయ మహాదేవి అమ్మంగారు తమ తల్లిదండ్రు లకు ధమ్మ్యవుగాను యుత్తరాయణ సంక్రాంత్తి నిమిత్యమున శ్రీరామిశ్వర శ్రీ మహాదేవరకుంబెట్టిన అఖండ్డదీపము పొలము ఖ 3 ఇ క్షేత్రము పానరాన విప్పఱుతను యురియుత్తరాన పొలాన సరియ్యలోన సేను ఖ తి అంద ఇనాన్యములను దేవర గుడి పడుమటను నివ్వేశనము ౧. అందగోష్టకము పడుమటను పెడలుస్తకకలేటి పొలనక్రొయేటి సొలమేర యుత్తరసేను ఖ ౧ బెరసి 3 సేనును పెడలును ఇల్లుపట్టును వీనించ్చేకొని లోకెబోఇని ఆన్యెబోఇని కొడుకు కొమ్మనబోయుండు నిత్య నంది మానిక మాన్యేండు నెఇ ఆచంద్రార్క్కస్థయిగా నడపంగలవాండు లి॥"

(S. I. I. Vol. v, పుటలు 46, 47 నుండి)

కమ్మవారి చరిత్ర సంపూర్ణము.

2071

Branch Library, Gundugolanu.
Under the Control of
LOCAL LIBRARY AUTHORITY
WEST GODAVARI DISTRICT.

కాయల ముద్రణాలయము, తణుకు — 1962.

తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	7	దశా	శతా
4	5	ైజైన	ైశైవ
4	18	పులకేశి	పులుమావి
5	9	పేర్లు	పేరున
7	12	బొజ్ఝారి	బొబ్బూరి
9	16	బ్రాహ్మణ	బ్రహ్మండ
11	24	Vol.	Vol. IV, Vol IV
13	7	అనవేమ	అనదేవ
4	3	నీయని	నాయని
16	3	రించు	రించి
75	10	జంపి	బంపి
	14	యాతని	యాతనిని
78	23	మార్చి	మాచ్చెను
79	14	కోన	కోట
82	21	గ్రామములు	గ్రామమును
04	11	10వ	ఆ
?7	23	అగును	అను
	27	ప్రథమభాగము	పూర్వముద్రణ ప్రథమభాగము
161	14	కుంకుమ	సంకుమ
172	6	కరమతి	కరమల
177	18	వెంకటపతి	వెంకటగిరి
179	14	తిరుమలుని	సలకముతిరుమలుని
185	18	వాడ	వారు
199	11	నెల	నెల్ల

99	12	రాళ్లన్ని	తాళ్లన్ని
01	17	హలకలోల	హల్లకల్లోల
14	25	వెల	సెల
18	22	హో	హోళి
22	24	1550	శక. 1550
27	20	క్ష్మామతి	క్ష్మాపతి
34	24	A. R.	L. R.
36	17	వజ్రాల	వజీర్ల
37	7	పేరు	సీమ
45	21	కారు	వారు
48	ఫుట్‌నోటు	A. R. Vol.	A. R. No.
72	14	అధారము	ఆధారము
73	18	జమీగా	జమీ
		స్థానము	స్థానముగా
93	10	క్లిలచుర్	క్లిలఉన్
05	12	1726	1926
10	5	బి. 44	బి. లిట్
14	16	శ్రీరాఘు	శ్రీ M. రాఘు
15	11	శ్రీ నాగే	శ్రీ వి. నాగే
18	16	బుచ్చె	బుల్లె
,,	22 } 23 }	బాబు	బాయి
49	17	సుబ్బ	సుబ్బమ్మ

RELH20462

	మవసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	REHBOO 462
పుస్తకం పేరు	తెలుగులో చదవడం
తారీఖు	10/02/24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	413
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CP, iv(b), xii, 4(b), 8, 144, 3
లేని పేజీలు	no
తయారు చేసినది	Lakshmi
పేజీలు విడదీసినది	Lakshmi
స్కాన్ చేసినది	Nandhu
పరీక్ష చేసినది	pragathi
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	Good